
తెలంగాణాలో నిర్వహించే అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే ప్రామాణిక పుస్తకం

# భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి మార్పు సమస్యలు

( Indian Econamy)











తెలుగు నేలపై వందలాది మంది ఐ.ఏ.ఎస్. లను
తయారు చేసిన మా మార్గదర్శి
గురువు గారు శ్రీ ఆర్.సి. రెడ్డి గారికి ప్రేమతో...

RIGHT CHOICE
IAS ACADEMY

## రైట్ ఛాయిస్ ఐఏఎస్ అకాడమీ

ఖమ్మం / భద్రాచలం / కరీంనగర్ / జగిత్యాల

Cell : 9014 069 069, 9014 079 079



# భారతదేశ ఆర్థికాభివృద్ధి

## స్టడీమెటీరియల్


RIGHT CHOICE ACADEMY
KHAMMAM | HYDERABAD | Ph : 89850 95599

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ప్రణాళికలు | 3-68 |
| 2. | జాతీయ ఆదాయం | 69-78 |
| 3. | ద్రవ్యోల్బణం | 79-86 |
| 4. | ద్రవ్యం | 87-95 |
| 5. | బ్యాంకింగ్ | 96-117 |
| | (కోశ విధానం, బ్యాంకింగ్‌లో కొన్ని మైలురాళ్ళు, డీమానిటైజేషన్) | |
| 6. | వ్యవసాయ రంగం | 118-126 |
| 7. | పారిశ్రామిక రంగం | 127-131 |
| 8. | బడ్జెట్ | 132-136 |
| 9. | అంతర్జాతీయ వ్యాపారం - సంస్థలు | 137-144 |
| 10. | స్టాక్ మార్కెట్ | 145-148 |
| 11. | విదేశీ వర్తకం | 149-155 |
| 12. | ఆర్థిక సంఘం | 155-159 |
| 13. | పేదరికం | 160-167 |
| 14. | నిరుద్యోగం | 168-171 |
| 15. | భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ నేపథ్యంలో నూతన సవాళ్ళు | 172-216 |
| 16. | ఆర్థికాభివృద్ధి | 217-220 |
| 17. | బీమా రంగం | 221-222 |
| 18. | సామాజిక రంగం | 222-225 |
| 19. | ప్రభుత్వ విత్తము | 226-231 |
| 20. | జనాభా | 232-253 |
| 21. | మానవాభివృద్ధి నివేదిక | 254-256 |


RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95590

# 1 ప్రణాళికలు




## ❖ ప్రణాళిక:

- కొంత నియమిత కాలంలో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి సత్ఫలితాలను సాధించే ప్రక్రియనే **"ప్రణాళిక"** అంటారు.

(లేదా)

- సాధించవలసిన లక్ష్యాలను, అందుబాటులో వున్న పరిమిత వనరులను ఒక ప్రాధాన్యతా క్రమంలో కేటాయిస్తూ రూపొందించుకున్న రూపకల్పననే **"ప్రణాళిక"** అంటారు.

### నిర్వచనాలు:

1. "కొన్ని ప్రభుత్వసంస్థలు ఉద్దేశపూర్వకంగాను, సుదీర్ఘ ఆలోచన తరువాత ఆర్థిక ప్రాధాన్యతలను ఎంపికచేసుకొనుటయే ప్రణాళికా రచన" : **శ్రీమతి బార్బారా ఊటన్**
2. "ఉత్పత్తి కార్యకలాపాలను ఒక కేంద్ర అధికార సంస్థ నడుపుటయే ప్రణాళిక" : **హెయక్ (Hayek)**
3. "లభ్యమవుతున్న వనరులను ఎంత సామర్థ్యంతో వీలయితే అంత సామర్థ్యంతోనూ ఉపయోగించి కొన్ని స్పష్టమైన లక్ష్యాలను సాధించాలని ఉద్దేశపూర్వకంగానూ జాగ్రత్తగా ఆలోచించిన తర్వాత ప్రభుత్వం తీసుకొనే చొరవే ప్రణాళిక" : **ప్రణాళికాసంఘం**
4. "ఎంత వస్తు పరిమాణం ఉత్పత్తి చేయాలి, ఏవిధంగా ఉత్పత్తిచేసి ఎవరికి ఎట్లా కేటాయించాలి అనే ముఖ్య నిర్ణయాలను, ఆర్థిక వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించాక నిర్ణయించే పద్ధతి. ఇది ఒక కేంద్ర అధికార సంస్థ. ఉద్దేశపూర్వకంగా నిర్ణయించే విధానమే ప్రణాళిక" : **ఆచార్య డికిన్సన్**
5. "భారతప్రజల జీవన ప్రమాణాన్ని పెంచాలంటే దేశంలో ఉన్న వనరులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిపరచాలి" అని 1931లో సూచించినది : **సర్ ఆర్థర్ సాల్టర్**

- **1917** లో **సోవియట్ రష్యా (USSR)** మొదటిసారి **"ప్రణాళికాయుత ఆర్థికవ్యవస్థ (Planned Economy)"** అను విధానంను ప్రవేశపెట్టి కేవలం **20 సం॥లలో అమెరికాకు** సమాన ప్రగతి సాధించుట మొదటి **"ప్రపంచ ఆర్థికమాంద్యం (1929)"** ప్రభావం నుండి బయటపడుట వలన ప్రపంచ వ్యాప్తంగా ప్రణాళికలకు ప్రాముఖ్యత లభించింది.
- **1917** వ సం॥ములో **లెనిన్** నాయకత్వంలో **రష్యాలో "కమ్యూనిస్ట్ ప్రభుత్వం"** ఏర్పడింది. రష్యా ఆర్థికవ్యవస్థను చక్కదిద్దడానికి **లెనిన్** ప్రవేశపెట్టిన మార్గాలు :
  1) **నిర్బంధ విధానం (Compulsory Procurement)**
  2) **నూతన ఆర్థిక విధానం (New Economy Policy)**
  3) **ప్రణాళికా వ్యవస్థ (Planning System)**

☛ **గమనిక :**
1) ప్రపంచంలో మొదటిసారిగా ప్రణాళికలను అమలుపరచిన దేశం : **రష్యా (1928)**
2) రష్యా దేశంలో ప్రణాళికలను రూపకల్పన చేసిన వ్యక్తి : **లెనిన్**
3) రష్యా ప్రణాళికా వ్యవస్థకు పితామహుడు : **లెనిన్**
4) రష్యాలో ప్రణాళికలను ప్రవేశపెట్టిన వ్యక్తి : **జోసెఫ్ స్టాలిన్**
5) రష్యా ప్రణాళికా వ్యవస్థకు గల పేరు : **గ్లాస్‌గౌ ప్రణాళిక (Glasgow Plan)**
6) సామ్యవాద తీర్మానంతో రష్యా మొదటి ప్రణాళికను అమలుపరచిన కాలం : **1928-1932**
7) ప్రపంచ ఆర్థికమాంద్యం సంభవించిన సంవత్సరం : **1929**
8) ప్రపంచ ఆర్థికమాంద్యం కోరలనుంచి తప్పించుకున్న దేశం : **రష్యా**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

## ❖ స్వాతంత్ర్యానికి పూర్వం ప్రణాళిక కోసం జరిగిన కృషి :

- భారతదేశంలో ప్రణాళికలను ఏర్పాటుచేసేందుకు ప్రభావితంచేసిన అంశాలు :
  1) తక్కువ కాలంలో రష్యా సాధించిన అభివృద్ధి
  2) 1929లో ప్రపంచంలో సంభవించిన ఆర్థిక మాంద్యం
  3) అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ ప్రవేశపెట్టిన న్యూడీల్ సంస్కరణలు.
- బ్రిటీష్ పాలనా కాలంలో ప్రభుత్వపరంగా ప్రణాళికాబద్ధమైన కృషి జరగలేదు.
- కొందరు ప్రముఖులు ఆర్థికవ్యవస్థలో అమలుజరపాల్సిన ప్రణాళికల స్వరూపం గూర్చి తమ ఆలోచనలను వ్యక్తపరచిరి.
- మనదేశానికి ప్రణాళికలు అవసరమని మొట్టమొదట ప్రస్తావించిన జాతీయ నాయకుడు : **"సుభాష్‌చంద్రబోస్" (1929 లాహోర్ సమావేశంలో)**
- భారతదేశానికి ప్రణాళికాబద్ధమైన ఆర్థికవ్యవస్థ వుండాలని తొలిసారిగా సూచించినది : **"మోక్షగుండం విశ్వేశ్వరయ్య"**

### ✣ మోక్షగుండం విశ్వేశ్వరయ్య (1860 సెప్టెంబర్ 15 -1962 ఏప్రిల్ 14):



- వృత్తిరీత్యా **ఇంజనీర్** మరియు గొప్ప **రాజనీతిజ్ఞుడు.**
- **బొంబాయి ప్రెసిడెన్సీ, హైదరాబాద్, మైసూర్ ప్రిన్స్‌లీ** రాష్ట్రాలలో సేవలనందించారు.
- **"మైసూర్ విశ్వవిద్యాలయాన్ని"** స్థాపించారు.
- **"కృష్ణసాగర్‌డామ్ రూపకల్పన", "భద్రావతి ఐరన్ వర్క్స్"**ని నెలకొల్పారు.
- ఈయన **జపాన్** యొక్క పారిశ్రామికాభివృద్ధిని, **రష్యా** పంచవర్ష ప్రణాళికలను, **రూజ్‌వెల్ట్ (అమెరికా అధ్యక్షుడు)** ప్రారంభించిన పథకాలను అధ్యయనం చేసి **1934** లో దేశం కోసం **10** సం॥ల నిడివిలో ఆర్థికాభివృద్ధిని సాధించడానికి అనువైన ప్రణాళికను రూపొందించెను.
- ఈ ప్రణాళికా లక్ష్యం : దేశరాబడిని **10 సం॥లలో రెండింతలు** చేయటం.
- అప్పటి సంవత్సర ఆదాయాన్ని సుమారుగా **రూ.2900** కోట్లుగా అంచనావేశారు. దీనిని గడువు లోపల **రూ. 5000** కోట్లుగా పెంచారు.
- బ్రిటీష్ ఇండియా సంఘటిత పరిశ్రమలలో స్వదేశీ మూలధన పెట్టుబడిని **రూ. 300** కోట్లు నుండి **రూ.1000** కోట్లుకు పెంచాలని, వార్షిక ఉత్పత్తిని అన్నితరగతుల పరిశ్రమలనుండి **రూ. 400** కోట్లు నుండి **రూ. 2000** కోట్లుకు పెంచాలని ప్రతిపాదించెను.
- క్రొత్త పరిశ్రమలకు, **10 సం॥ల** కాలనిడివి గల ప్రతిపాదనలో సుమారుగా **రూ. 700** కోట్లుగా వ్యయాన్ని లెక్కించారు.
- ఈయన రచించిన గ్రంథం : **"భారతదేశం – ప్రణాళికాబద్ధ ఆర్థికవ్యవస్థ" (Planned Economy for India–1934)**
- భారతదేశ ప్రణాళికా వ్యవస్థకు పితామహుడు : **మోక్షగుండం విశేశ్వరయ్య**
- ఇతని జన్మదినోత్సవం సెప్టెంబర్ 15ను **"ఇంజనీర్‌ల దినోత్సవం"**గా జరుపుకుంటారు.

☛ **గమనిక :** 1) సెప్టెంబర్ 14 : **హిందీ భాషా దినోత్సవం**
2) సెప్టెంబర్ 15 : **ఇంజనీర్‌ల దినోత్సవం**
3) సెప్టెంబర్ 16 : **ప్రపంచ ఓజోన్ దినోత్సవం**

## ❖ 1938 INC సమావేశం :

- ఈ సమావేశం **"సుభాష్ చంద్రబోస్"** అధ్యక్షతన **"హరిపుర"** అను ప్రదేశంలో జరిగింది.
- ఈ సమావేశంలో ఇతను **"భారతదేశానికి ప్రణాళికలు తప్పనిసరి అవసరం"** అని మొదటిసారిగా సూచించారు.
- ఈ సమావేశంలో జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన **"జాతీయ ప్రణాళిక కమిటీ"**ని ఏర్పరిచారు.
- దీనికి ముసాయిదాను తయారుచేసింది : **మేఘనాథ్‌సాహా**
- 1938లో **"భారత జాతీయ కాంగ్రెస్" 'జవహర్‌లాల్ నెహ్రూ'** అధ్యక్షతన **"జాతీయప్రణాళికా కమిటీ"**ని నియమించింది. **"రెండవ ప్రపంచయుద్ధం"** వల్ల ఈ కమిటీ తన నివేదికను తయారుచేయడంలో జాప్యం జరిగింది.
- ఈ కమిటీ తన నివేదికను సమర్పించిన సంవత్సరం : **1948**



సుభాష్‌చంద్రబోస్

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph : 89650 95599

## ❖ వ్యక్తిగత ప్రణాళికలు :

- 1943-45 సం॥లలో భారతదేశంలో వ్యక్తిగత ప్రణాళికలు రూపొందించబడ్డాయి. అవి :
  **1) బాంబే ప్రణాళిక (1943)** **2) గాంధేయ ప్రణాళిక (1944)** **3) ప్రజా ప్రణాళిక (1945)**

### 1. బాంబే ప్రణాళిక-1943 (Bombay Plan) :

- రెండవ ప్రపంచయుద్ధ కాలంలో స్వాతంత్ర్యానంతరం భారత ఆర్థికాభివృద్ధికి తీసుకున్న ప్రతిపాదనల సమాహారాన్ని బాంబే ప్లాన్ అంటారు.
- **1943** లో బాంబేలోని **8 మంది** పారిశ్రామికవేత్తలు **"Mr. Ardirshar Dalal"** అధ్యక్షతన **'Bombay Plan'** ను ప్రవేశపెట్టడం జరిగింది.
- దీనిని **"A Plan for Economic Development of India"** అనే పేరుతో 1944లో ముద్రించెను.
- మౌళిక పరిశ్రమలకు ప్రాధాన్యతను ఇచ్చెను.
- **లక్ష్యం** : 10,000 కోట్ల వ్యయంతో 15 సం॥లలో తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయటం.
- ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే వివిధ రంగాలు సాధించాల్సిన అభివృద్ధి క్రింది విధంగా ఉండాలి.
  ఎ) పరిశ్రమల రంగం - 500% బి) సేవల రంగం - 200% సి) వ్యవసాయ రంగం - 130%
- ఈ ప్రణాళిక మొత్తం రెండు ప్రచురణలుగా వెలువడింది.
  ఎ) మొదటిది - **జనవరి 1944**
  బి) రెండవది - **1945లో పురుషోత్తమ్‌దాస్ ఠాకూర్‌దాస్** సంపాదకీయంలో వెలువడింది.
- **బొంబాయి ప్రణాళికను రూపొందించిన వారు :**
  1) జహంగీర్ రతన్‌జీ దాదాభాయ్ టాటా 2) ఘనశ్యామ్‌దాస్ బిర్లా
  3) అర్దేషిర్ దలాల్ 4) శ్రీరామ్
  5) కస్తూరిభాయ్ లాల్‌భాయ్ 6) పురుషోత్తందాస్ ఠాగూర్‌దాస్
  7) అర్దేషిర్ దారాబ్షా ష్రాఫ్ 8) జాన్‌మత్తాయ్


అర్దేషిర్ దలాల్

### 2. గాంధేయ ప్రణాళిక (1944) (Gandhian Plan) :

- 'గాంధీ'గారి సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని **"శ్రీమన్నారాయణ అగర్వాల్"** 3,500 కోట్ల వ్యయంతో ఈ ప్రణాళికను రూపొందించెను.
- ఈ ప్రణాళికలో **"వ్యవసాయానికి, చిన్నతరహా పరిశ్రమలకు"** ప్రాధాన్యతనిచ్చెను.
- **"గ్రామీణ స్వయంసమృద్ధి, వికేంద్రీకరణ"** ఈ ప్రణాళిక ముఖ్య లక్షణాలు.

### 3. ప్రజా ప్రణాళిక (1945) (People's Plan) :

- భారత కార్మిక సమాఖ్యకు చెందిన **'M.N. రాయ్'** అనే సోషలిస్టు ప్రజాప్రణాళికను రూపొందించెను.
- 10 సం॥ల కాల పరిమితితో, 15000 కోట్ల రూపాయిలతో ఈ ప్రణాళికను రూపొందించెను.
- ఈ ప్రణాళికలో **వ్యవసాయానికి, వినియోగవస్తువుల పరిశ్రమలకు** అధిక ప్రాధాన్యతనిచ్చెను.

☛ **గమనిక** : 1) బాంబే ప్రణాళిక పెట్టుబడిదారీ లక్షణాలతో ఉండగా, ప్రజాప్రణాళిక సామ్యవాద లక్షణాలతో కూడుకొని ఉంది.
2) **M.N. రాయ్** స్థాపించిన పత్రిక పేరు : **వాన్‌గార్డ్**
3) **M.N. రాయ్** స్థాపించిన పార్టీ పేరు : **రాడికల్ డెమోక్రటిక్**
4) **M.N. రాయ్** 1920లో కమ్యూనిస్టు పార్టీని స్థాపించిన ప్రదేశం : **తాష్కెంట్**

- **1944** వ సం॥లో ఆర్థికవ్యవస్థ అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను తయారుచేయటానికి బ్రిటీష్ ప్రభుత్వం **"Department of Planning and Development"** ను **"సర్ అర్దేషిర్ దలాల్"** అధ్వర్యంలో ఏర్పాటుచేసింది. ఇతను **"బాంబేప్రణాళిక"** నిర్మాతల్లో ఒకరు.
- **1946** లో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం ప్రణాళికలు, అభివృద్ధి సమస్యలను అధ్యయనం చేయుటకు **"Highlevel Advisory Planning Board"** ను ఏర్పాటుచేసెను. ఇది **"స్థిర ప్రణాళికాసంఘాన్ని"** ఏర్పాటు చేయాలని సూచించింది.
- 1946లో **"కె.సి.నియోగి"** అధ్యక్షతన **ప్రణాళికా మరియు సలహా సంఘంను** ఏర్పాటుచేశారు. ఈ సంఘం ప్రణాళికను రూపొందించడానికి రాష్ట్రాల ప్రతినిధులుగా ఉన్న ఒక **శాశ్వతసంఘం** ఏర్పాటుచేయమని ప్రభుత్వానికి సూచించింది.

RIGHT CHOICE ACADEMY
K.V.AMMAM, HYDERABAD Ph : 99850 95590

### 4. కాగితపు ప్రణాళిక (Paper Plan) :

- స్వాతంత్ర్యానికి ముందు వివిధ వ్యక్తులు రూపొందించిన ప్రణాళికలను **"కాగితపు ప్రణాళిక"లు** అంటారు. దీనికి కారణం ప్రభుత్వంచే అమలుచేయక పోవటం.

### ❖ స్వాతంత్ర్యానంతరం ప్రణాళికల కొరకు జరిగిన కృషి :

- **1950 జనవరి 1న ఆచార్య వినోబాభావే** ఆశయాలకు అనుగుణంగా **శ్రీజయప్రకాష్ నారాయణ "సర్వోదయ ప్రణాళిక"**ను రూపొందించెను.
- **ఈ ప్రణాళిక లక్ష్యం :** గ్రామీణ వికేంద్రీకరణ, పేదవారికి తక్కువ ధరలకు నిత్యవసర వస్తువులను అందించడం.

## ప్రణాళికా సంఘం (Planning Commission)

- భారతదేశానికి ఒక ప్రణాళికా సంఘం ఉండాలని సూచించినది : **సుభాష్‌చంద్రబోస్**
- **1950 ఫిబ్రవరి** లో **'షణ్ముగంశెట్టి'** తన బడ్జెట్ ప్రసంగంలో **'ప్రణాళికా సంఘం'** స్వరూపం గూర్చి ప్రకటించెను.
- **"1950 మార్చి 15"** న **"నెహ్రూ"** అధ్యక్షతన గల **"కేంద్రమంత్రిమండలి"** తీర్మానం ద్వారా **'ప్రణాళికా సంఘం'** ఏర్పడింది.
- ప్రణాళికా సంఘం భవనం పేరు : **యోజనాభవన్**
- యోజన భవన్ గల ప్రదేశం : **న్యూఢిల్లీ**
- యోజనాభవనం ప్రచురించే అధికార పత్రిక పేరు : **యోజన**
- జవహర్‌లాల్ నెహ్రూ భవిష్యత్ దృష్టియే మన ప్రణాళికలకు మూలాధారం.




### ✤ ప్రణాళికా విధానం రాజ్యాంగం హోదా :


- ఇది **'రాజ్యాంగేతర మరియు శాసనేతర సంస్థ' (Extra constitutional and non-statutory body)** ప్రణాళికా సంఘానికి రాజ్యాంగంలో ప్రకరణలుగానీ, షెడ్యూళ్ళుగానీ లేవు.
- ఇది కేంద్రప్రభుత్వానికి **"సలహాసంస్థ"** మాత్రమే. ఇది ఒక **"స్వతంత్రసంస్థ"**.
- దీని ప్రధాన విధి : **ప్రణాళికలను తయారుచేయుట.**
- ప్రణాళికా సంఘానికి అధ్యక్షుడు : **ప్రధానమంత్రి (Ex-Officio Chairman)**
- క్రియాశీలంగా పనిచేస్తే వాస్తవ కార్యనిర్వహణాధికారి : **ఉపాధ్యక్షుడు.**
- ఉపాధ్యక్షుడికి కేంద్ర క్యాబినెట్ హోదా ఉంటుంది. కానీ క్యాబినెట్ మంత్రి కాదు.
- ప్రణాళికా సంఘం **"ఆదేశ సూత్రాలలోని 39వ ప్రకరణకు"** అనుగుణంగా ఏర్పాటుచేయబడింది. (ఆదేశ సూత్రాలలో దీని ప్రస్తావన కలదు)
- ఈ క్రింది క్లాజులను నెరవేర్చడానికి ప్రణాళికాసంఘం ఏర్పడింది.
  **39(బి)** – భౌతిక వనరులను సమానంగా పంపిణీ చేయాలి.
  **39(సి)** – సంపదను వికేంద్రీకరణ చేయాలి.
  **39(డి)** – స్త్రీ, పురుషుల మధ్య సమాన హోదా, సమాన వ్యత్యాసాలు కల్పించాలి.
- ఆర్థిక ప్రణాళికలు రాజ్యాంగంలోని **'ఉమ్మడి జాబితా'**కు చెందిన అంశం.
- ప్రణాళికా సంఘం మరియు దాని సభ్యులను **'కేంద్ర క్యాబినెట్'** నియమిస్తుంది. సభ్యులు **'క్యాబినెట్‌హోదా'**ను కలిగి ఉంటారు.
- ప్రణాళిక సంఘం ఎక్స్ అఫీషియో మెంబర్‌గా **'ప్రణాళికామంత్రి'** వ్యవహిస్తారు.
- **ప్రణాళికా సంఘం ముఖ్యవిధి :** వనరుల విచారణ జరిపి వివిధ ఏజెన్సీల ద్వారా వాటిని వెలికితీయించి ప్రాధాన్యతా రంగాల మధ్య వాటిని కేటాయిస్తూ ప్రణాళికా రచన చేయటం.
- ప్రణాళికలు రచించిన అనంతరం ఆ విధానపత్రాలను **'కేంద్ర క్యాబినెట్'**కు అందిస్తారు. వారు చేసిన సూచనలకు అనుగుణంగా మార్పులు చేసి మరలా ఆపత్రాలను ప్రణాళికా సంఘం **"జాతీయ అభివృద్ధిమండలి" (National Development Council - NDC)** కి పంపిస్తుంది.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

- **NDC** ఆమోదించిన తదుపరి ప్రణాళికా సంఘం దానిని **'ముసాయిదాపత్రం'** గా రూపొందించి **'గెజిట్'** లో ప్రచురించిన అనంతరమే అమలులోకి వస్తుంది.
- ప్రణాళికాసంఘం యొక్క అసలైన కార్యనిర్వహణాధికారి (Real Executive) : **ఉపాధ్యక్షుడు (Deputy Chairman)**. ఇతనిని **'Defacto officer'** గా పిలుస్తారు.
- ప్రణాళికాసంఘంలో **'కేంద్ర ఆర్థికమంత్రి, హోంమంత్రి, విదేశీ వ్యవహారాలమంత్రి'** హోదారీత్యా సభ్యులు.
- ప్రణాళికాసంఘంలో నియమింపబడే ఇతర సభ్యుల వయస్సుగానీ, విద్యార్హతలుగానీ, పదవీ కాలంగానీ నిర్దేశింపబడలేదు. ప్రధానమంత్రి విచక్షణపై ఆధారపడి నియమింపబడతారు.
- ప్రణాళికాసంఘంలోని **మంత్రులుగానీ, సభ్యులుగానీ, ప్రధానమంత్రి రాజీనామాతో** పదవి కోల్పోరు. పదవిలో అలాగే కొనసాగుతారు.
- ఒకవేళ ప్రణాళికా మంత్రిత్వశాఖ ఉంటే ఆ మంత్రిని **'Ex-officio Member'** గా పిలుస్తారు.
- ప్రణాళికాసంఘంలో సాధారణంగా **6 నుండి 7గురు సభ్యులు** ఉండవచ్చు లేదా **ఎక్కువ** కూడా ఉండవచ్చు.
- ప్రణాళికాసంఘాన్ని **ఆర్థిక క్యాబినెట్ లేదా సూపర్ క్యాబినెట్ (Economic Cabinet / Super Cabinet)** అంటారు.

☛ **గమనిక :**

| | | |
|---|---|---|
| 1) భారత ప్రణాళికా రూపశిల్పి | – | **జవహర్‌లాల్ నెహ్రూ** |
| 2) భారత ప్రణాళికల పిత | – | **మోక్షగుండం విశ్వేశ్వరయ్య** |
| 3) భారత IT పిత | – | **రాజీవ్‌గాంధీ** |
| 4) భారత పరిశ్రమల పిత | – | **జంషెడ్‌జీ టాటా** |
| 5) భారత విమానయాన పిత | – | **జె.ఆర్.డి.టాటా** |
| 6) భారత టెలికాం పిత | – | **శ్యాం పిట్రోడా** |
| 7) భారత క్షిపణి పిత | – | **A.P.J. అబ్దుల్ కలాం** |
| 8) భారత అణుపిత | – | **హోమి.జె.బాబా** |
| 9) భారత ఉపగ్రహ పిత | – | **విక్రమ్ సారాభాయ్** |
| 10) భారత శ్వేతవిప్లవ పిత | – | **వర్గీస్ కురియన్** |
| 11) భారత హరితవిప్లవ పిత | – | **ఎమ్.ఎమ్.స్వామినాధన్.** |



*A.P.J. అబ్దుల్ కలాం*

- మొదటి ప్రణాళికా సంఘానికి తాత్కాలిక ఉపాధ్యక్షుడు : **గుల్జారీలాల్ నందా.**
- మొదటి ప్రణాళికా సంఘానికి శాశ్వత ఉపాధ్యక్షుడు : **వి.టి.కృష్ణమాచారి.**
- ప్రణాళికా సంఘానికి చివరి అధ్యక్షుడు : **నరేంద్ర మోడీ.**
- ప్రణాళికా సంఘానికి చివరి ఉపాధ్యక్షుడు : **మాంటేక్ సింగ్ అహ్లువాలియా**
- ప్రణాళికా సంఘం ముఖ్య ఉద్దేశం : **భారతదేశానికి కావలసిన పంచవర్ష ప్రణాళికలను రూపొందించటం**
- ప్రణాళికలను రూపొందించేది **ప్రణాళికాసంఘం** కాగా, ప్రణాళికలను అంతిమంగా ఆమోదించేది **జాతీయ అభివృద్ధిమండలి.**
- ప్రణాళికా ముసాయిదా ఆమోద ప్రక్రియ వరుస క్రమం : **కేంద్ర క్యాబినెట్ – జాతీయ అభివృద్ధి మండలి – పార్లమెంట్.**

| | | |
|---|---|---|
| **Planning** | - | **PC (Planning Commission)** |
| **Approved** | - | **NDC (National Development Council)** |
| **Plan legality** | - | **Parliament** |
| **Implementation** | - | **GOI (Government of India)** |

- **2014 మే 29** న **ప్రణాళికాసంఘం** స్థానంలో కొత్త సంస్థను ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు.
- **2014 ఆగస్టు 17** న **ప్రణాళికా సంఘాన్ని రద్దు** చేశారు.
- **2014 డిసెంబర్ 7** న **ప్రణాళికా సంఘం** స్థానంలో **నీతి ఆయోగ్** ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రాథమికంగా నిర్ణయించారు.
- ఎన్.డి.ఎ. ప్రభుత్వం **1 జనవరి 2015** న ప్రణాళికా సంఘం స్థానంలో **"నీతి ఆయోగ్" (భారత జాతీయ పరివర్తన సంస్థ)** ను ఏర్పాటు చేసింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD PH : 89850 95599

### ప్రణాళికా సంఘం - డిప్యూటీ ఛైర్మన్లు

| క్ర.సం. | పేరు | పనిచేసిన కాలం |
|---|---|---|
| 1. | గుల్జారీలాల్‌నందా (ప్రణాళికా శాఖామంత్రి) | 17-02-53 to 21-06-60<br>22-06-60 to 21-09-63 |
| 2. | వి.టి.కృష్ణమాచారి | 17-02-53 to 21-06-60 |
| 3. | సి.ఎం.త్రివేది | 22-09-63 to 02-12-63 |
| 4. | అశోక్‌మెహతా | 03-12-63 to 01-09-67 |
| 5. | డా॥డి.ఆర్.గాడ్గిల్ | 02-09-67 to 01-05-71 |
| 6. | సి.సుబ్రహ్మణ్యం (ప్రణాళికా శాఖామంత్రి) | 02-05-71 to 22-07-72 |
| 7. | డి.పి.ధర్ (ప్రణాళికా శాఖామంత్రి) | 23-07-72 to 31-12-74 |
| 8. | పి.ఎన్.హక్సర్ | 04-01-75 to 31-05-77 |
| 9. | డా॥డి.టి.లక్డావాలా | 01-06-77 to 15-02-80 |
| 10. | ఎన్.డి.తివారి | 09-06-80 to 08-08-81 |
| 11. | ఎస్.బి.చవాన్ (ప్రణాళికా శాఖామంత్రి) | 09-08-81 to 19-07-81 |
| 12. | పి.సి.సేథీ (ప్రణాళికా శాఖామంత్రి) | 20-07-84 to 31-10-84 |
| 13. | పి.వి.నరసింహారావు (ప్రణాళికా శాఖామంత్రి) | 01-11-84 to 14-01-85 |
| 14. | డా॥ మన్మోహన్‌సింగ్ | 15-01-85 to 31-08-87 |
| 15. | పి.శివశంకర్ (ప్రణాళికా శాఖామంత్రి) | 25-07-87 to 29-06-88<br>(01-08-87 నుండి ఉపాధ్యక్షుడిగా) |
| 16. | మాదవ్‌సింగ్ సోలంకీ (ప్రణాళికా శాఖామంత్రి) | 30-06-88 to 16-08-89 |
| 17. | ఆర్.కె.హెగ్డే | 05-12-89 to 06-07-90 |
| 18. | ప్రొఫెసర్ మధుదండావతే (ఆర్థికమంత్రి) | 07-07-90 to 10-12-90 |
| 19. | మోహన్ ధారియా | 11-12-90 to 24-06-91 |
| 20. | ప్రణబ్ ముఖర్జీ | 24-06-91 to 15-05-96 |
| 21. | ప్రొ.మధుదండావతే | 01-08-96 to 21-03-98 |
| 22. | జశ్వంత్ సింగ్ | 25-03-98 to 04-02-99 |
| 23. | కె.సి.పంత్ | 05-02-99 to 17-06-04 |
| 24. | మాంటెక్‌సింగ్ అహ్లువాలియా | 04-07-2004 to 05-06-2009 |
| 25. | మాంటెక్‌సింగ్ అహ్లువాలియా | 06-06-2009 to 26-05-2014 |
| 26. | అరవింద్‌పనగారియా | ప్రస్తుత నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు |

### ❖ జాతీయాభివృద్ధి మండలి (National Development Council) :

- **'1952 ఆగస్టు 6'** న **"కేంద్రకార్యనిర్వాహక వర్గం ఉత్తర్వు"** ద్వారా ఏర్పడింది.
- ఇది కూడా **"రాజ్యాంగేతర / శాసనేతర సంస్థ (Non-Statutory Body)"**.
- రాష్ట్రాలకు, ప్రణాళికా సంఘానికి మధ్య సహకారాన్ని పెంపొందించుటకు దీనిని ఏర్పర్చారు.
- ప్రణాళికా నిర్మాణంలో ఇది **"రాష్ట్రాలకు ప్రాతినిధ్యం"** వహించును.
- జాతీయ అభివృద్ధి మండలి ప్రణాళికలను పరిశీలించి ఆమోదముద్ర వేసిన తరువాతే ప్రణాళికలు అమలవుతాయి.
- దీనికి కూడా ప్రధానమంత్రి **"అధ్యక్షుడు (Ex-officio Chairman)"**గా వ్యవహరించును.
- NDC సభ్యులందరూ పదవీరీత్యా **Ex-officio** సభ్యులే. మండలి కోసం పూర్తిగా పనిచేసే పూర్తికాల సభ్యులు లేరు.
- **1967** వరకు కేంద్ర ఆర్థికమంత్రి, రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రమే సభ్యులుగా ఉండేవారు. 1967లో **"పరిపాలనా సంస్కరణల సంఘం"** చేసిన సిఫార్సుల మేరకు దీనిని పునర్వ్యవస్థీకరించారు.

BEST CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89858 95999

- **దీనిలో సభ్యులు :** 1) రాష్ట్రాల ముఖ్యమంత్రులు
  2) కేంద్రపాలితప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు
  3) కేంద్ర క్యాబినెట్ మంత్రులు
  4) ప్రణాళికాసంఘం సభ్యులు
  5) క్యాబినెట్ సెక్రటరీలు.
- ఇందులో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులు కావడం వలన దీనిని **"Super Cabinet"** అని పిలుస్తారు.
- **'Super Cabinet'** అనే పదాన్ని ఉపయోగించిన వ్యక్తి : **కె.సంతానం (2వ ఆర్థికసంఘం అధ్యక్షులు)**
- జాతీయ అభివృద్ధి మండలి ప్రతి **2 సంవత్సరాల కొకసారి ప్రణాళికలను** సమీక్షిస్తుంది.
- జాతీయ అభివృద్ధి మండలి మొదటి సమావేశం జరిగిన సంవత్సరం : **1954**
- రాష్ట్ర ప్రణాళికా బోర్డు చైర్మన్ : **ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి**
- జిల్లా ప్రణాళికా బోర్డు చైర్మన్ : **జిల్లా కలెక్టర్.**

## నీతి ఆయోగ్ (NITI Aayog)

- పంచవర్ష ప్రణాళికల వైఫల్యాలవల్ల భారత ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసిన ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో **నీతి ఆయోగ్** (NITI Aayog - National Institution for Transforming India - భారత జాతీయ పరివర్తన సంస్థ) ను కేంద్ర ప్రభుత్వం **2015 జనవరి 1 న** ఏర్పాటుచేసింది.
- **NITI Aayog :** National Institution for Transforming India (హిందీలో దీని అర్థం : విధాన రూపకల్పన సంఘం)
- **'నీతి'** అనగా **పాలసీ, 'ఆయోగ్'** అనగా **కమీషన్** అని అర్థం.
- ఇది **రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన సంస్థ** కాదు. ఇది **కేవలం సలహా సంస్థ** మాత్రమే.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను రూపొందించే నీతి ఆయోగ్ అనేది **ఒక మేథోసంస్థ లేదా సలహాపూర్వక సంస్థ** మాత్రమే.
- **నినాదాలు : 1) "శక్తివంతమైన రాష్ట్రాలతోనే - శక్తివంతమైన దేశం"**
  **2) సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ (అందరితో కలిసి - అందరికీ వికాసం)**

### నిర్మాణము :

1) **అధ్యక్షుడు (Chairman)** : అధికార రీత్యా ప్రధానమంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తారు.
2) **ఉపాధ్యక్షుడు (Vice Chairman)** : ఇతనిని ప్రధాని నియమిస్తారు. ఇతడు కేంద్రమంత్రి హోదా కలిగి ఉంటాడు.
3) **ముఖ్యకార్యనిర్వాహణాధికారి (C.E.O.- Chief Executive Officer)** : ను ప్రధానమంత్రి నియమిస్తారు.
4) **గవర్నింగ్ కౌన్సిల్** : అన్ని **రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్‌లు**
5) పూర్తికాల సభ్యులు : **5 గురు (ప్రధానిచే నియామకం) ప్రస్తుతం ముగ్గురు కలరు.**
   1) **బిబేక్ దేబ్రాయ్** (పశ్చిమబంగా) - **ఆర్థికవేత్త**
   2) **వి.కె.సారస్వత్** (డి.ఆర్.డి.ఓ. మాజీ అధిపతి) - **మధ్యప్రదేశ్**
   3) **రమేశ్‌చంద్** (వ్యవసాయ నిపుణులు)
6) **ప్రత్యేక ఆహ్వానితులు** :
   ఎ) నితిన్ గడ్కరీ (రవాణాశాఖామంత్రి)
   బి) థావర్‌చంద్ గెహ్లోట్ (సామాజిక న్యాయం, సాధికారత మంత్రి)
   సి) ప్రకాశ్ జవదేకర్ (మానవవనరుల శాఖామంత్రి)
7) **ఎక్స్-అఫీషియో సభ్యులు** : నీతి ఆయోగ్‌లో కేంద్ర మంత్రిమండలి నుంచి నలుగురికి మించకుండా ప్రధానమంత్రిచే నియమించబడతారు.
   **1) రాజ్‌నాథ్ సింగ్ - హోంశాఖామంత్రి** **2) అరుణ్‌జైట్లీ - ఆర్థికశాఖామంత్రి**
   **3) సురేష్ ప్రభు - రైల్వే శాఖామంత్రి** **4) రాధామోహన్ సింగ్ - వ్యవసాయ శాఖామంత్రి**
8) పాక్షికకాల సభ్యులు : **ఇద్దరు (ప్రధానిచే నియామకం)**
9) **నీతి ఆయోగ్‌లో సలహాదారులు** : 1) అలోక్ (యు.పి.కి. చెందిన ఐ.ఎ.ఎస్.క్యాడర్‌కు చెందిన వ్యక్తి)
   2) జితేంద్రకుమార్ (ఉత్తరాఖండ్‌కు చెందిన ఐ.ఎఫ్.ఎస్. క్యాడర్‌కు చెందిన వ్యక్తి)
   3) రతన్ పటాల (ఆంధ్రప్రదేశ్ ఐ.ఎ.ఎస్.క్యాడర్ వ్యక్తి)

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph : 8985 25599

- నీతి ఆయోగ్ తొలి సమావేశం **ఫిబ్రవరి 6, 2015న న్యూఢిల్లీలో** జరిగింది.
- నీతి ఆయోగ్ తొలి పాలకమండలి సమావేశం **ఫిబ్రవరి 8, 2015న న్యూఢిల్లీలో** జరిగింది.

☛ **గమనిక :** 1) మొదటి మరియు ప్రస్తుత నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు : **అరవింద్ పనగారియా**
2) **అరవింద్ పనగారియా :** కొలంబియా విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర ఆచార్యుడు.
ఈయన రాసిన ముఖ్యమైన గ్రంథాలు :
**1) ఇండియా ది ఎమర్జింగ్ జయింట్ 2) వై గ్రోత్ మేటర్స్ (ఆర్థికవేత్త అయిన జగదీష్ భగవత్‌తో కలసి)**
**3) ఇండియాస్ ట్రస్ట్ విత్ డిస్టినీ : ది బంకింగ్ మిత్స్ దట్ అండర్ మైన్ ప్రోగ్రెస్ అండ్ అడ్రసింగ్ న్యూ ఛాలెంజెస్.**

- నీతి ఆయోగ్ మొదటి సి.ఇ.ఒ. : **సింధుశ్రీ ఖుల్లర్**
- నీతి ఆయోగ్ ప్రస్తుత సి.ఇ.ఒ. : **అమితాబ్ కాంత్**
- "మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఇన్‌క్రెడిబుల్ ఇండియా మరియు గాడ్స్ ఓన్ కంట్రీ" వంటి కార్యక్రమాల ప్రచార రూపకల్పనలో ప్రధానపాత్ర పోషించినది : **అమితాబ్ కాంత్**
- అమితాబ్ కాంత్ రచించిన పుస్తకం : **"బ్రాండింగ్ ఇండియా - ఇన్ క్రెడిబుల్ స్టోరీ"**
- నీతి ఆయోగ్ క్రింద కొన్ని **ప్రాంతీయ మండళ్లు** ఏర్పడతాయి.
- ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలకు లేదా ఒక ప్రాంతానికి సంబంధించిన నిర్దిష్ట అంశాలను ఈ ప్రాంతీయ మండళ్ళు పరిశీలిస్తాయి.
- ఈ ప్రాంతీయ మండలిలో ఆయా ప్రాంతాల **ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్‌లు** సభ్యులుగా ఉంటారు.
- నిపుణులు, ప్రత్యేక అనుభవం ఉన్నవారిని ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రధాని నియమిస్తాడు.

### ✤ నీతి ఆయోగ్ విధులు :

1. సహకార పోటీ సమైక్యగా భారతదేశం పరివర్తన చెందటానికి తోడ్పడుతుంది.
2. ఆర్థికాంశాలతో పాటు జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యం ఉన్న జాతీయ ఎజెండాను రూపొందించి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు అందజేస్తుంది.
3. కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వశాఖలకు సహాయపడేందుకు నిపుణులతో వాటి పరిధి సంబంధిత ప్రణాళికను వ్యూహాత్మక విధానాలను రూపొందిస్తుంది.
4. నవకల్పన కేంద్ర బిందువుగా నీతి ఆయోగ్ వ్యవహరిస్తుంది.
5. సత్వర ఆర్థిక అభివృద్ధి కోసం సమగ్ర సంపూర్ణ పద్ధతులను సంస్థ ప్రవేశపెడుతుంది.
6. అంతరాష్ట్ర వివాదాలను లేదా వివిధ రంగాల మధ్య వివాదాలను పరిష్కరిస్తుంది.
7. ప్రపంచ స్థాయి అందుబాటులో ఉన్న నైపుణ్య వనరులను ప్రయోజనకరంగా వినియోగించడానికి సమన్వయ సంస్థగా వ్యవహరిస్తుంది.
8. సాంకేతిక విజ్ఞాన ప్రమాణాలను ఉత్పాదకత శక్తుల నిర్మాణాలను పెంపొందించడానికి సహాయపడుతుంది.
9. ప్రభుత్వ విధానాలను, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది.
10. ప్రపంచ స్థాయిలో అందుబాటులో ఉన్న నైపుణ్యాలను వనరులను ప్రయోజనకరంగా వినియోగించడానికి సమన్వయ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.

### ✤ నీతి ఆయోగ్ లక్ష్యాలు :

1. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సుపరిపాలనను ప్రోత్సహించడం.
2. శాస్త్రీయ, మేధాపరమైన వ్యవస్థాపక శక్తులతో కూడిన మానవ మూలధనాన్ని పెంపొందించడం.
3. వ్యవసాయదారులకు ప్రయోజనం కల్పించే విధంగా వ్యవసాయ ఉత్పత్తులను, ఆహార భద్రతలను సమ్మిళితం చేయడం.
4. అభివృద్ధి ప్రక్రియల్లో విదేశాల్లో స్థిరపడిన భారతీయులను భాగస్వాములను చేయడం.
5. పెరుగుతున్న పట్టణ ప్రాంతాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89859 95599

6. మధ్యతరగతి ప్రజలను ఉత్పత్తి ప్రక్రియలో సమర్థవంతంగా ఉపయోగించడం.
7. ప్రపంచ సమస్యలకు సంబంధించిన చర్చల్లో భారతదేశాన్ని భాగస్వామిగా చేయడం.

### ✣ నీతి ఆయోగ్ స్వభావం :

1. స్థానిక సంఘం కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాలకు, సలహాలు, సూచనలు అందజేస్తుంది.
2. వ్యూహాత్మక సాంకేతిక సలహాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేసే మేధోకేంద్రంగా పనిచేస్తుంది.
3. రాష్ట్రాల ఆర్థిక శక్తికి దేశ నిర్మాణానికి సహాయపడుతుంది.
4. సమాజంలో అన్ని వర్గాల ఆర్థిక ప్రక్రియ ద్వారా ప్రయోజనం పొందడానికి ఈ సంస్థ కృషి చేస్తుంది.
5. ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడానికి వివిధ రంగాల శాఖల మధ్య పరిష్కారవేదికగా పనిచేస్తుంది.
6. గ్రామస్థాయి ప్రణాళికను ఉన్నతస్థాయి ప్రణాళికలకు అనుసంధానం చేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని నీతి అయోగ్ అభివృద్ధి చేస్తుంది.
7. నవ కల్పనలు, పరిజ్ఞానాన్ని, వ్యవస్థాపక మద్ధతును కల్పిస్తుంది.
8. ఉత్పాదక సామర్థ్యాన్ని నిర్మాణాన్ని సృష్టించడానికి పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలను పర్యవేక్షించి నిర్వహిస్తుంది.

## ❖ ప్రణాళికల అమలుకు కావలసిన వనరుల సేకరణ :

➻ మనదేశంలో ప్రణాళికల అమలుకు కావలసిన వనరులను ప్రధానంగా **మూడు మార్గాల** ద్వారా సమకూర్చుకోవడం జరుగుతుంది.
1) దేశీయ వనరులు 2) విదేశీ సహాయం 3) లోటు ద్రవ్యం

### 1. దేశీయ వనరులు :

❁ దేశీయ వనరులు ప్రధానంగా నాలుగు మార్గాల ద్వారా సమకూరుతాయి. దీనినే **"Domestic Budget Resources"** అని అంటారు. అవి :

ఎ) మార్కెట్ ఋణాలు, చిన్నమొత్తాల పొదుపు - పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్స్ ద్వారా అంతర్గత ప్రైవేట్ పెట్టుబడుల సేకరణ.
బి) ప్రభుత్వరంగ సంస్థల లాభాల ద్వారా సమకూర్చుట.
సి) ప్రభుత్వరంగ సంస్థల ఉత్పత్తుల ధరలను పెంచుట ద్వారా లభించే నిధులు.
డి) ప్రస్తుత రెవెన్యూ శేషం నుండి నిధులు సమకూర్చుకొనుట.

☛ **గమనిక :** పై మార్గాల ద్వారా ప్రణాళికలకు కావలసిన వనరులు సరిపోనట్లయితే విదేశీ సహాయం మరియు లోటుద్రవ్యం ద్వారా వనరులు సమీకరణ జరుపును.

### 2. విదేశీ సహాయం :

ఎ) ఇది ఎక్కువగా గ్రాంట్లు మరియు ఋణాల రూపంలో ఉంటుంది.
**ఉదా :** IMF, IBRD నుండి రుణాలు, విదేశీ సంస్థల నుంచి రుణాలు మరియు గ్రాంట్స్.
బి) విదేశీ సహాయం ఎక్కువ అవటం వల్ల అసలు మరియు వడ్డీలు చెల్లించాల్సి రావటంతో వడ్డీ భారం కూడా పెరిగే అవకాశం ఉంటుంది.

☛ **గమనిక :** 1) భారతదేశానికి అత్యధిక గ్రాంట్లను అందజేస్తున్న దేశాలు : **1) జపాన్ 2) బ్రిటన్.**
2) భారత్‌కు అధికంగా బహిర్గత రుణాన్ని అందజేస్తున్న సంస్థ : ప్రపంచబ్యాంక్
3) భారత ఆర్థికవ్యవస్థ : **మిశ్రమ ఆర్థికవ్యవస్థ**

### 3. లోటు ద్రవ్యం :

ఎ) దేశీయ వనరులు, విదేశీ సహాయం ద్వారా వనరులను సమకూర్చుకోలేని యెడల రిజర్వ్‌బ్యాంక్ నుంచి అప్పు ద్వారా లోటు ద్రవ్యాన్ని ఉపయోగించుకోవచ్చు. అనగా RBI అదనంగా కరెన్సీని ముద్రిస్తుంది.

☛ **గమనిక :** 1) లోటుద్రవ్యం వలన ద్రవ్యసరఫరా పెరిగి ద్రవ్యోల్బణ పరిస్థితులకు దారితీయును.
2) దేశీయ వనరులు మిగతా రెండింటి (విదేశీ సహాయం, లోటు ద్రవ్యం) కంటే ఉత్తమమైన బడ్జెట్ వనరులు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

| ప్రణాళిక | దేశీయ బడ్జెట్ వనరులు | శాతం (కోట్ల రూ.) | విదేశీ సహాయం (కోట్ల రూ.) | శాతం (కోట్ల రూ.) | లోటు ద్రవ్యం (కోట్ల రూ.) | శాతం | మొత్తం | శాతం |
|---|---|---|---|---|---|---|---|---|
| మొదటి ప్రణాళిక | 1440 | 73% | 190 | 10% | 330 | 17% | 1960 | 100% |
| రెండవ ప్రణాళిక | 2560 | 56% | 1090 | 24% | 950 | 20% | 4600 | 100% |
| మూడవ ప్రణాళిక | 5090 | 59% | 2390 | 28% | 1150 | 13% | 8630 | 100% |
| నాల్గవ ప్రణాళిక | 12010 | 74% | 2090 | 13% | 2060 | 13% | 16160 | 100% |
| ఐదవ ప్రణాళిక | 32120 | 82% | 5830 | 15% | 1183 | 3% | 39300 | 100% |
| ఆరవ ప్రణాళిక | 86610 | 78% | 8530 | 8% | 15680 | 14% | 110820 | 100% |
| ఏడవ ప్రణాళిక | 134190 | 75% | 16120 | 9% | 28260 | 16% | 178870 | 100% |
| ఎనిమిదవ ప్రణాళిక | 332100 | 86% | 19230 | 5% | 33040 | 9% | 384370 | 100% |
| తొమ్మిదవ ప్రణాళిక | 835644 | 88.8% | 62109 | 6.6% | 43288 | 4.6% | 941041 | 100% |
| పదవ ప్రణాళిక | 1421895 | 93.2% | 103744 | 6.8% | 0 | 0% | 1525639 | 100% |
| పదకొండవ ప్రణాళిక | - | 100% | 0 | 0% | 0 | 0% | - | 100% |
| పన్నెండవ ప్రణాళిక | - | 100% | 0 | 0% | 0 | 0% | - | 100% |

| ప్రణాళిక | దేశీయ వనరులు |
|---|---|
| మొదటి ప్రణాళిక | 8% |
| రెండవ ప్రణాళిక | 56% (దేశీయ వనరులు అత్యల్పం) |
| మూడవ ప్రణాళిక | 59% |
| నాల్గవ ప్రణాళిక | 74% |
| ఐదవ ప్రణాళిక | 82% |
| ఆరవ ప్రణాళిక | 78% |
| ఏడవ ప్రణాళిక | 75% |
| ఎనిమిదవ ప్రణాళిక | 86% |
| తొమ్మిదవ ప్రణాళిక | 88.8% |
| పదవ ప్రణాళిక | 93.2% (దేశీయ వనరులు అధికం) |
| పదకొండవ ప్రణాళిక | 100% |
| పన్నెండవ ప్రణాళిక | 100% |

### ✤ విదేశీ సహాయం :

➧ అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు నుండి రుణాలు, గ్రాంటులు, విరాళాలు మొదలగునవి దీనిలో ఉంటాయి.

| ప్రణాళిక | విదేశీ సహాయం |
|---|---|
| మొదటి ప్రణాళిక | 10% |
| రెండవ ప్రణాళిక | 24% |
| మూడవ ప్రణాళిక | 28% (విదేశీ సహాయం అధికంగా కోరిన ప్రణాళిక) |
| నాల్గవ ప్రణాళిక | 13% |
| ఐదవ ప్రణాళిక | 15% |
| ఆరవ ప్రణాళిక | 8% |
| ఏడవ ప్రణాళిక | 9% |
| ఎనిమిదవ ప్రణాళిక | 5% (విదేశీ సహాయం తక్కువగా కోరిన ప్రణాళిక) |
| తొమ్మిదవ ప్రణాళిక | 8.8% |
| పదవ ప్రణాళిక | 6.8% |

RIGHT CHOICE ACADEMY
PHAMMAM, HYDERABAD. PH: 8985095539

### ✣ లోటు ద్రవ్య విధానం :

➳ దీనిలో భాగంగా కరెన్సీ ముద్రణ చేపడతారు. కరెన్సీ ముద్రణ చేయటం వలన కరెన్సీ సప్లయ్ పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.

| ప్రణాళిక లోటు | ద్రవ్య విధానం |
|---|---|
| మొదటి ప్రణాళిక | 17% |
| రెండవ ప్రణాళిక | 20% |
| మూడవ ప్రణాళిక | 13% |
| నాల్గవ ప్రణాళిక | 13% |
| ఐదవ ప్రణాళిక | 3% (అతి తక్కువ లోటు ద్రవ్యంను వినియోగించిన ప్రణాళిక) |
| ఆరవ ప్రణాళిక | 14% |
| ఏడవ ప్రణాళిక | 16% |
| ఎనిమిదవ ప్రణాళిక | 9% |
| తొమ్మిదవ ప్రణాళిక | 4.6% |
| పదవ ప్రణాళిక | 0% (శూన్య లోటు ద్రవ్యంను వినియోగించిన ప్రణాళిక) |
| పదకొండవ ప్రణాళిక | శూన్యం |
| పన్నెండవ ప్రణాళిక | శూన్యం |

☛ **గమనిక :** రిజర్వుబ్యాంక్ Way andMeans అనే విధానం ద్వారా ఋణాలు ఇస్తుంది. తిరిగి చెల్లిస్తే మరలా ఋణం ఇస్తుంది Way andMeans ప్రకారం రిజర్వ్ కరెన్సీని ముద్రించదు, అందువలన 10వ ప్రణాళిక లోటు ద్రవ్యం శూన్యం అయింది.

➳ మొదటి ప్రణాళిక నుంచి దేశీయ వనరుల ద్వారా ప్రణాళికకు కావలసిన నిధులు సేకరణ పెరుగుతుంది.

➳ రెండవ ప్రణాళికలో అత్యధిక శాతం నిధులను లోటుద్రవ్య విధానం ద్వారా సేకరించడం జరిగింది.

➳ బడ్జెట్ వనరుల ద్వారా ఎక్కువ శాతం నిధులు సేకరించిన ప్రణాళిక 10వ ప్రణాళిక కాగా, తక్కువ శాతం 2వ ప్రణాళిక.

➳ విదేశీ సహాయం ద్వారా ఎక్కువ శాతం నిధులు సమకూర్చుకున్న ప్రణాళిక 3వ ప్రణాళిక కాగా తక్కువ శాతం మిగులు సమకూర్చుకున్నది 8వ ప్రణాళిక.

➳ లోటు ద్రవ్య విధానం ద్వారా ఎక్కువ శాతం నిధులు సేకరించిన ప్రణాళిక రెండవ ప్రణాళిక కాగా, తక్కువ శాతం 5వ ప్రణాళికలో సేకరించగా లోటు ద్రవ్యాన్ని అనుసరించని ప్రణాళిక 10వ ప్రణాళిక.

➳ బడ్జెట్ వనరుల ద్వారా ఎక్కువ నిధులు సేకరించిన ప్రణాళిక 10వ ప్రణాళిక కాగా, తక్కువ నిధులు మొదటి ప్రణాళికలో సేకరించడం జరిగింది.

➳ విదేశీ సహాయం ద్వారా ఎక్కువ నిధులు సేకరించిన ప్రణాళిక 10వ ప్రణాళిక కాగా, తక్కువ నిధులు మొదటి ప్రణాళికలో సేకరించడం జరిగింది.

➳ లోటు ద్రవ్య విధానం ద్వారా ఎక్కువ నిధులు సేకరించిన ప్రణాళిక 9వ ప్రణాళిక కాగా, తక్కువ నిధులు మొదటి ప్రణాళికలో సేకరించడం జరిగింది.

### ✣ ప్రణాళికల రకాలు :

**1. కాలపరిమితినిబట్టి మూడు రకాలు :**

ఎ) స్వల్పకాలిక ప్రణాళికలు  బి) మధ్యకాలిక ప్రణాళికలు  సి) దీర్ఘకాలిక ప్రణాళికలు

**ఎ) స్వల్పకాలిక ప్రణాళికలు (Short time Plannings) :**

❁ ఒక సంవత్సర కాలవ్యవధిలో రూపొందించే ప్రణాళికలు.

**ఉదా :** 1966-67, 1967-68, 1968-69.

**బి) మధ్యకాలిక ప్రణాళికలు (Midperiod Plannings) :**

❁ 3, 4, 5, 6 సంవత్సర కాలవ్యవధిలో రూపొందించే ప్రణాళికలు.

❁ భారతదేశ ప్రణాళికలను **మధ్యకాలిక ప్రణాళికలు** అంటారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95309

సి) **దీర్ఘకాలిక ప్రణాళికలు (Longperiod Plannings) :**

- 10, 15, 20 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించే ప్రణాళికలు.

☛ **గమనిక :** భారతదేశంలో 3వ, 7వ ప్రణాళికలను దీర్ఘదర్శిక ప్రణాళికలు అంటారు. ఎందుకనగా వీటి యొక్క ప్రాధాన్యత దీర్ఘకాలానికి సంబంధించినవి.

**2. ప్రజల భాగస్వామ్యాన్నిబట్టి రెండు రకాలు :**

ఎ) కేంద్రీకృత ప్రణాళికలు  బి) వికేంద్రీకృత ప్రణాళికలు

**ఎ) కేంద్రీకృత ప్రణాళికలు (Centralised Plannings) :**

- **కేంద్ర స్థాయిలో** ప్రణాళికను తయారుచేసి దానిని **రాష్ట్రాలకు, జిల్లాలకు, మండలాలకు, గ్రామాలకు** అమలుచేసే విధానాన్ని **కేంద్రీకృత ప్రణాళిక** అంటారు.

**ఉదా :** దేశం - రాష్ట్రం - జిల్లా - మండలం - గ్రామం.

**బి) వికేంద్రీకృత ప్రణాళికలు (Decentralised Plannings) :**

- గ్రామస్థాయిలో గ్రామ ప్రణాళికలు, మండల స్థాయిలో మండల ప్రణాళికలు, జిల్లా స్థాయిలో జిల్లా ప్రణాళికలు, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రణాళికలు, కేంద్ర స్థాయిలో కేంద్ర ప్రణాళికలను తయారుచేయు ప్రణాళికలను **వికేంద్రీకృత ప్రణాళికలు** అంటారు.

**ఉదా :** గ్రామం - మండలం - జిల్లా - రాష్ట్రం - దేశం

☛ **గమనిక :** మొదటిసారిగా వికేంద్రీకృత ప్రణాళికను అమలుచేసిన దేశం : **అమెరికా (1937).**

**3. ప్రభుత్వ పాత్రనిబట్టి ప్రణాళికలు రెండు రకాలు :**

ఎ) నిర్దేశనాత్మక ప్రణాళికలు  బి) సూచనాత్మక ప్రణాళికలు

**ఎ) నిర్దేశనాత్మక / ఆదేశాత్మక ప్రణాళికలు (Imperative Plannings) :**

- ప్రణాళికా రచన, అమలు, అన్ని అధికారాలున్న ఒక కేంద్ర సంస్థ చూస్తుంది.
- ఆర్థిక వ్యవస్థలోని వనరులు, ఆర్థిక కార్యకలాపాలన్నీ ప్రభుత్వ దిశా నిర్దేశం ప్రకారం జరుగును.
- వినియోగదారుడి ఆకాంక్షలకు చోటు ఉండదు.
- పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ప్రణాళికలు అమలుచేస్తే, వాటిని **నిర్దేశనాత్మక ప్రణాళికలు** అంటారు.

**ఉదా :** రష్యా వంటి సోషలిస్ట్ దేశాలలో ఇటువంటి ప్రణాళికలు ఉంటాయి.

**బి) సూచనాత్మక ప్రణాళికలు (Indicative Plannings) :**

- ప్రభుత్వం స్థూల అంశాలను నిర్ణయించి వాటిని సాధించుటకు ప్రైవేటు రంగానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించును. కానీ దిశా నిర్దేశం చేయదు.
- అనగా ప్రభుత్వ రంగానికి ప్రాధాన్యతను తగ్గిస్తూ, ప్రైవేటు రంగానికి ప్రాధాన్యతను పెంచే ప్రణాళికలు.
- ఎటువంటి నిర్బంధాలు లేని ప్రణాళికలను **సూచనాత్మక ప్రణాళికలు** అంటారు.

☛ **గమనిక :** 1) సూచనాత్మక ప్రణాళికను 1947-50లలో అవలంభించిన మొదటి దేశం : **ఫ్రాన్స్**
2) భారతదేశంలో 8, 9, 10, 11 ప్రణాళికలు : **సూచనాత్మక ప్రణాళికలు**

**4. సరళత్వాన్ని బట్టి ప్రణాళికలు రెండు రకాలు :**

ఎ) స్థిర ప్రణాళికలు  బి) నిరంతర ప్రణాళికలు

**ఎ) స్థిర ప్రణాళికలు (Static Plannings) :**

- కొన్ని సంవత్సరాల కాలాన్ని స్థిరంగా నిర్ణయించి, లక్ష్యాలు సాధించుటకు ప్రణాళికలు రూపొందిస్తారు. సాధారణంగా 4, 5, 6 లేదా 7 సంవత్సరాల కాలంగా నిర్ణయిస్తారు.

**ఉదా :** భారతదేశ మొదటి పంచవర్ష ప్రణాళిక : **1951-56.**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 8985095599

బి) **నిరంతర ప్రణాళికలు (Rolling Plannings) :**

❁ నూతనంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులను బట్టి ప్రణాళికా లక్ష్యాలను నిరంతరం మార్చుటకు అవకాశం కల్పించే ప్రణాళికలను **నిరంతర ప్రణాళికలు** అంటారు. దీనిలో గడిచిన సంవత్సరాన్ని తీసివేసి నూతన సంవత్సరాన్ని చేరుస్తారు.

☛ **గమనిక :** 1) నిరంతర ప్రణాళిక అనే భావనను ప్రవేశపెట్టినది : **గున్నార్ మిర్థాల్.**
2) గున్నార్ మిర్థాల్ **స్వీడన్ దేశానికి చెందిన ఆర్థికవేత్త.**
3) గున్నార్ మిర్థాల్ రచించిన గ్రంథం : **ఏషియన్ డ్రామా.**
4) ఏషియన్ డ్రామా అను గ్రంథం వివరించే అంశం : **ఆసియా ఖండంలో ఉన్న కరువు పరిస్థితులు.**
5) భారతదేశంలో నిరంతర ప్రణాళికలను ప్రవేశపెట్టినది : **లక్డావాలా**

❁ ఈ ప్రణాళికకు నిర్ణీత కాలవ్యవధి ఉండదు. సరళత్వం ఉంటుంది.

❁ ఈ ప్రణాళికకు **స్వల్పకాల, మధ్యకాల, దీర్ఘకాల ప్రణాళికలను** అనుసంధానం చేసి రూపొందిస్తారు.

❁ మనదేశంలో **5వ ప్రణాళికను** ఒక సంవత్సరం ముందుగానే **జనతా ప్రభుత్వం 1978** లో రద్దు చేసింది.

❁ 6వ ప్రణాళికగా నిరంతర ప్రణాళికను **1978లో లక్డావాలా** రూపొందించారు. ఈ ప్రణాళికను **1980లో ఇందిరాగాంధీ ప్రభుత్వం** రద్దు చేసింది.

**ఉదా :** మనదేశంలో **1978-80** కాలంలో **నిరంతర ప్రణాళికలు** అమలులో వున్నాయి.

**5. వనరుల కేటాయింపును బట్టి ప్రణాళికలు మూడు రకాలు :**

ఎ) భౌతిక ప్రణాళికలు  బి) ఆర్థిక ప్రణాళికలు  సి) సంపూర్ణ ప్రణాళికలు

ఎ) **భౌతిక ప్రణాళికలు (Physical Plannings) :**

❁ ప్రభుత్వం ఎంచుకున్న లక్ష్యాలలో భౌతిక అంశాలకు ప్రాధాన్యత ఇస్తే అటువంటి ప్రణాళికలను **భౌతిక ప్రణాళికలు** అంటారు.

**ఉదా :** మొదటి ప్రణాళికలో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 61 టన్నులు.

బి) **ఆర్థిక ప్రణాళికలు (Economic Plannings) :**

❁ నిర్ణయించిన ప్రణాళిక లక్ష్యాలను సాధించడానికి ద్రవ్య రూపంలో వనరులు ఎంత కావాలో అంచనావేసి రూపొందించే ప్రణాళికలు.

సి) **సంపూర్ణ ప్రణాళికలు (Complete Plannings) :**

❁ ప్రభుత్వం ఎంచుకున్న లక్ష్యాలలో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లయితే వాటిని సంపూర్ణ ప్రణాళికలు అంటారు.

**6. వ్యవస్థ స్వరూపాన్ని బట్టి ప్రణాళికలు :**

ఎ) **నిర్మాణాత్మక ప్రణాళిక (Structural Planning) :** ప్రస్తుతం వున్న ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్ని మార్చడానికి ప్రయత్నించేసే ప్రణాళిక.

బి) **కార్యాత్మక ప్రణాళిక (Functional Planning) :** ప్రాథమికంగా ఆర్థిక వ్యవస్థ నిర్మాణం మార్చకుండా ప్రస్తుతం వున్న ఆర్థిక వ్యవస్థలోనే ప్రణాళికలు అమలుపరచడానికి వీలయ్యే ప్రణాళిక.

☛ **గమనిక :** 1) **పాక్షిక ప్రణాళిక :** ఆర్థిక వ్యవస్థలో కొన్ని రంగాలకే ప్రణాళిక రూపొందిస్తే అది **పాక్షిక ప్రణాళిక.**
2) **సాధారణ ప్రణాళిక :** ఆర్థిక వ్యవస్థలో అన్ని రంగాలకు వర్తించేటట్లు రూపొందించే ప్రణాళిక.
3) **వార్షిక ప్రణాళిక :** ఒక సంవత్సర కాలవ్యవధిలో స్వల్పకాలిక లక్ష్యాలతో రూపొందించిన ప్రణాళిక. వీటినే **వార్షిక లేదా పిగ్మీ ప్రణాళికలు** అంటారు.
**ఉదా :** భారతదేశంలో అమలుపరిచిన వార్షిక ప్రణాళికల కాలం : **1966-69, 1990-92.**
4) **ప్రణాళికా విరామం :** పంచవర్ష ప్రణాళికకు, పంచవర్ష ప్రణాళికకు మధ్యగల కాలాన్ని ప్రణాళికా విరామం అంటారు.
**ఉదా :** 1966-69, 1990-92.

✣ **ఇతర ప్రణాళికలు :**

1. **ప్రాంతీయ ప్రణాళిక (Regional Planning) :** వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తే వాటిని ప్రాంతీయ ప్రణాళికలు అంటారు. సంతులిత ప్రాంతీయ అభివృద్ధి జరగాలంటే ప్రాంతీయ ప్రణాళికలను అమలుపరచాలి.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. PH: 89850 95599

2. **జాతీయ ప్రణాళిక (National Planning) :** జాతి మొత్తానికి ఆర్థిక ప్రణాళికను రూపొందించేది. దేశంలోని ఉత్పాదక వనరులను జాతీయ స్థాయిలో ఉపయోగించుకోవడం ఈ ప్రణాళిక లక్ష్యం.
3. **అంతర్జాతీయ ప్రణాళిక (International Planning) :** కొన్ని సాధారణ ప్రయోజనాల కోసం రెండూ లేదా అంతకంటే ఎక్కువ దేశాలు కలిసి స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న ప్రణాళికలు. **ఉదా :** కొలంబో ప్లాన్, మార్షల్ ప్లాన్ అనేవి అంతర్జాతీయ ప్రణాళికకు ఉదాహరణ.
4. **నియంతృత్వ ప్రణాళిక (Authoritarian Planning) :** ప్రభుత్వం చేతిలో ప్రణాళికా నియంత్రణ ఉండటం. రష్యాలాంటి దేశాలలో ఈ ప్రణాళిక అమలయినది.
5. **ప్రజాస్వామ్య ప్రణాళిక (Democratic Planning) :**

- ప్రణాళిక లక్ష్యాలు, వనరుల కేటాయింపు కేంద్ర అధికార సంస్థ చేయదు. ప్రజా ప్రతినిధులే లక్ష్యాలను నిర్ణయిస్తారు.
- ప్రణాళికా సంఘం తయారుచేసిన ప్రణాళికలను పార్లమెంటుకు మార్చే అధికారం ఉంటుంది. ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది.

6. **వ్యాపార చక్రాల నిరోధక ప్రణాళిక (Anticyclical Planning) :**

- వ్యాపార చక్రాలను నిరోధించడానికి రూపొందించిన ప్రణాళిక.
- ఈ ప్రణాళికా ముఖ్య ఉద్దేశ్యం ధరలను స్థిరముగా ఉంచటం.

7. **పెట్టుబడిదారీ ప్రణాళిక (Capitalist Planning) :**

- పెట్టుబడిదారీ ప్రణాళికలో ప్రభుత్వ జోక్యం ఎక్కువ ఉండదు. స్వేచ్ఛాయుతమైన మార్కెటింగ్ వ్యవస్థ కలదు.
- ఈ ప్రణాళికలో ప్రైవేట్ రంగానికి పూర్తి అవకాశం ఇవ్వబడతాయి. ఈ ప్రణాళిక మార్కెట్ శక్తులచేత ఆధారపడి ఉంటుంది.

**ఉదా :** అమెరికా

8. **సామ్యవాద ప్రణాళిక (Socialist planning) :** సామ్యవాద ప్రణాళిక అనేది ప్రభుత్వ రంగానికి అధిక ప్రాధాన్యత ఉంటుంది, ప్రైవేట్ రంగం నామమాత్రం ఉంటుంది. **ఉదా :** చైనా
9. **మిశ్రమ ప్రణాళిక (Mixed Planning):**

- ప్రభుత్వ ప్రైవేట్ రంగాలు ప్రక్కప్రక్కనే పనిచేసే విధానాన్ని మిశ్రమ **ఆర్థిక వ్యవస్థ** అంటారు.
- **జె.ఎం.కీన్స్** మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ప్రాధాన్యత ఇచ్చాడు.

☛ **గమనిక :** ఆధునిక అర్థశాస్త్ర పితామహుడు : **జె.ఎం.కీన్స్**



జె.ఎం.కీన్స్

- ప్రభుత్వం మార్గదర్శకాలను ప్రైవేట్ రంగం ఆచరిస్తుంది.

## ❖ నీతి ఆయోగ్ అనుబంధ సంస్థలు :

### 1. జాతీయ ప్రణాళిక మండలి (National Planning Council) :

- ఇది ప్రణాళిక సంఘానికి అనుబంధంగా **1965** లో ఏర్పాటు చేశారు.
- ప్రస్తుతం **నీతిఆయోగ్‌కు** అనుబంధంగా మారింది.
- దీనికి ఒకప్పుడు **ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు** అధ్యక్షత వహించేవారు. ప్రస్తుతం **నీతిఆయోగ్ ఉపాధ్యక్షుడు** దీనికి అధ్యక్షుడుగా ఉంటారు.

### 2. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (NIC) :

- సమాచార గణాంక సాంకేతిక పరికరాలను అందిస్తుంది.
- ఇది ప్రణాళికా సంఘ ఆధ్వర్యంలో పనిచేసే **శాస్త్ర సాంకేతిక వ్యవస్థ.**

### 3. ప్రోగ్రాం ఇవాల్యుయేషన్ ఆర్గనైజేషన్ (PEO) :

- **1952** ఆగస్టులో ఏర్పాటు చేయబడింది.
- **ఫోర్డ్ ఫౌండేషన్**, భారత ప్రభుత్వాలు కలసి ఏర్పాటు చేశాయి.
- ప్రణాళికల అమలుపై ఇది నివేదికలు రూపొందిస్తుంది.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph: 8985095599

**నీతి ఆయోగ్ Vs ప్రణాళికా సంఘం**

| అంశం | నీతి ఆయోగ్ | ప్రణాళికా సంఘం |
|---|---|---|
| నిర్మాణం | ప్రధాని చైర్మన్‌గా, వైస్‌చైర్మన్ వాస్తవ అధికారిగా ఉంటూ స్వల్ప, దీర్ఘకాల భవిష్యత్ ప్రణాళికల్ని రూపొందిస్తారు. | ప్రధానమంత్రి ఎక్స్ ఆఫీషియో చైర్మన్‌గా, క్యాబినెట్ మంత్రి హోదాకు సమానస్థాయిలో డిప్యూటీ చైర్మన్, ఇంకొందరు క్యాబినెట్ మంత్రులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. |
| డివిజన్‌లు | నాలుగు డివిజన్లు ఉంటాయి. అవి<br>1. అంతరాష్ట్ర మండలి (ఇంటర్ స్టేట్ కౌన్సిల్),<br>2. ప్రణాళిక మూల్యాంకనం (ప్లాన్ ఎవాల్యూయేషన్)<br>3. ఆఫీస్, యునిక్ ఐడెంటిఫికేషన్ ఆథారిటీ ఆఫ్ ఇండియా<br>4. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ | ఇవేమీ లేవు. |
| రాష్ట్రాలకు అధికారాలు | అభివృద్ధి పథకాల్లో రాష్ట్రాలది ప్రధాన పాత్ర. ప్రతిపాదిత ప్రణాళికల్లో రాష్ట్రాలకు అధికారం ఇవ్వడంతో ప్రణాళిక విజయవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. దీంతో ప్రణాళికల లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చు. | ఇందుకు విరుద్ధం. ప్రణాళికా రచనలో కేంద్రానికి మాత్రమే ప్రాధాన్యం ఉండేది. |
| కోఆపరేటివ్ ఫెడరలిజమ్ (సహకార సమాఖ్య) | కోపరేటివ్ ఫెడరలిజమ్ నీతి ఆయోగ్ ప్రధానాంశం. విధాన ప్రణాళిక ప్రక్రియ పై నుంచి కింది స్థాయికి, కింది నుంచి పై స్థాయికి మారాల్సిన అవసరం ఉంది. | ఇలాంటి దృక్పథం ప్రణాళికా సంఘంలో లేదు. ఫెడరల్ నిర్మాణతను పరిగణనలోకి తీసుకోలేదు. కేంద్రం నిర్ణయాలను రాష్ట్రాలు పాటించాలనే షరతు ఉండేది. |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

# భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలు

- భారతదేశ ప్రణాళికలలో **ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1**న ప్రారంభమై **మార్చి 31**తో ముగుస్తుంది.

## మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56)

- కాలం : **ఏప్రిల్ 1, 1951 నుండి మార్చి 31, 1956 వరకు.**
- మొదటి ప్రణాళిక ముసాయిదాను **ఎన్.డి.సి.** ఆమోదించిన సంవత్సరం : **1952 డిసెంబర్**
- మొదటి ప్రణాళిక నమూనా : **హరాడ్ & డోమర్**
- ప్రణాళికసంఘ అధ్యక్షుడు : **జవహర్‌లాల్ నెహ్రూ**
- ప్రణాళికా రూపకర్త : **మోక్షగుండం విశ్వేశ్వరయ్య**
- ఉపాధ్యక్షుడు : **గుల్జారీలాల్ నందా**
- **ఆర్థిక ప్రాధాన్యత :** వ్యవసాయ రంగం, నీటి పారుదల సౌకర్యాల విస్తరణ. (అందుకే దీనిని **"వ్యవసాయ ప్రణాళిక"** అంటారు).



హరాడ్ & డోమర్

✣ **లక్ష్యాలు :**

- జాతీయాదాయాన్ని **2.1%** పెంచడం. ప్రజల **జీవన ప్రమాణాన్ని** పెంచడం.
- **రెండో ప్రపంచ యుద్ధం** వల్ల, **దేశవిభజన** వల్ల చిన్నాభిన్నమైన పరిస్థితులు సరిచేయుట.

- **ఆహార ధాన్యాలకొరత, పారిశ్రామిక ముడిసరుకుల** కొరత తీర్చుట.
- **ద్రవ్యోల్బణ ఒత్తిడులు** అరికట్టుట.
- **పాలనా సంస్థలను** ఏర్పాటు చేసి అభివృద్ధి పరచటం.
- భవిష్యత్ తరాలు సాధించవలసిన అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు పునాది వేయటం.

| | | | | |
|---|---|---|---|---|
| **వ్యయం** | : | 1) అంచనా వ్యయం | : | 2069 కోట్లు |
| | | 2) వాస్తవ వ్యయం | : | 1960 కోట్లు |
| | | 3) ప్రభుత్వ పెట్టుబడి | : | 54% |
| | | 4) ప్రైవేటు పెట్టుబడి | : | 46% |
| **వనరుల సేకరణ** | : | 1) దేశీయ బడ్జెట్ వనరులు | : | 73% |
| | | 2) విదేశీ సహాయం | : | 10% |
| | | 3) లోటు ద్రవ్యం | : | 17% |
| **వనరుల కేటాయింపులు** | : | 1) వ్యవసాయం, నీటిపారుదలపై | : | 31% |
| | | 2) రవాణా, సమాచారం | : | 27% |
| | | 3) పరిశ్రమలు | : | 6% |
| **వృద్ధిరేటు** | : | 1) ఆశించిన వృద్ధిరేటు | : | 2.1% |
| | | 2) సాధించిన వృద్ధిరేటు | : | 3.6% |
| | | 3) తలసరి ఆదాయ వృద్ధిరేటు | : | 1.8% (పెరిగింది) |
| | | 4) ధరల శాతంలో తగ్గుదల | : | 13% |
| | | 5) ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యం | : | 61 మిలియన్ టన్నులు, (సాధించినది 65.8 మిలియన్ టన్నులు) |

- ప్రకృతి సహకరించడం వలన మొదటి ప్రణాళికలో లక్ష్యం కంటే సాధించినది ఎక్కువగా ఉంది.

**మొదటి పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు**

| అంశం | వాస్తవ వ్యయం (కోట్ల రూ।।లలో) | మొత్తం వ్యయం (శాతంగా) |
|---|---|---|
| వ్యవసాయం, భారీ, మధ్యతరహా నీటిపారుదల పథకాలు | 600 | 31 |
| శక్తి | 260 | 13 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 120 | 6 |
| ప్రసార, రవాణా సౌకర్యాలు | 520 | 27 |
| సామాజిక సేవలు, ఇతరాలు | 460 | 23 |
| **మొత్తం వ్యయం** | **1960** | **100** |

### సాధించిన ఫలితాలు :

1. వృద్ధి రేటు లక్ష్యం **10.5%** కాగా సాధించినది **18%** (ఏటా 3.6%)
2. వ్యవసాయ ఉత్పత్తులలో **14.7%**, చిన్నతరహా ఉత్పత్తులలో **18.2%** పెరుగుదలను సాధించుట.
3. ఆహారధాన్యాల ఉత్పత్తి **52.2 మిలియన్ టన్నులు** (1951-52) నుంచి **65.8% మిలియన్ టన్నులకు** (1955-56) చేరుట.
4. **జమీందారీ పద్ధతి రద్దు, కౌలుదారీ సంస్కరణలు** సత్ఫలితాలను ఇచ్చాయి.
5. పంటలు బాగా పండడం వలన ఆహారపదార్థాల కొరత తగ్గి ధరల సూచీ సంఖ్య **13% తగ్గి ద్రవ్యోల్బణం** తగ్గుముఖం పట్టింది.
6. ఈ ప్రణాళికా కాలంలో **తలసరి ఆదాయం 11%, తలసరి వినియోగం 9%** పెరగగా, **పెట్టుబడి రేటు 5%** నుంచి **7.5%** నికి పెరగడం గమనించదగ్గ విషయం.

RIGHT CHOICE ACADEMY KHAIRAMAM, HYDERABAD. Ph : 89850 95599

## ✣ మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- **1951** లో **"కుటుంబ నియంత్రణ"** కార్యక్రమం ప్రారంభించి, 1952 నుండి అధికారికంగా అమలుచేశారు.

☛ **గమనిక :** ప్రపంచంలో జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని అధికారికంగా అమలుచేసిన తొలి దేశం భారతదేశం.

- **జమిందారీ పద్ధతి** రద్దు చేయబడింది.
- **1951** లో చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధి చేయటానికి, ఉద్యోగాల రూపకల్పన కోసం **"స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చట్టం" (SFCA)** ను చేశారు.
- **1951** లో పారిశ్రామిక అభివృద్ధి నియంత్రణ చట్టం (IDRA- Industrical Development and Regulation at Act) చేయబడింది.
- **1951** లో **రాబర్ట్‌సన్, బౌలే** సూచనలపై జాతీయాదాయాన్ని లెక్కించడానికి **న్యూఢిల్లీలో "కేంద్ర గణాంకశాఖ" (Central Statistical Organisation - CSO)** ను ఏర్పాటుచేశారు.
- మహలనోబిస్ సూచనల ఆధారంగా **CSO** ఏర్పాటు చేయబడింది.

☛ **గమనిక :** మహలనోబిస్ జన్మదినోత్సవం అయిన జూన్ 29ను జాతీయ గణాంక దినోత్సవంగా జరుపుకుంటారు.

- **1951** లో భూదానోద్యమాన్ని **ఆచార్య వినోబాభావే** నల్గొండ జిల్లా **'పోచంపల్లి'**లో ప్రారంభించారు.
- **1952 అక్టోబర్ 2** న కృష్ణమాచారి కమిటీ సిఫార్సుల మేరకు పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన **"సామాజిక అభివృద్ధి పథకం"** (Community Development Programme) ప్రారంభించబడింది.
- ఈ పథకానికి సహాయం చేసిన విదేశీ సంస్థ : **ఫోర్డ్ ఫౌండేషన్ టీమ్**
- ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా **55 బ్లాకులలో (1 బ్లాకు = 100 గ్రామాలు)** ఏర్పాటుచేశారు. తదనంతరం దేశ వ్యాప్తంగా **5011 బ్లాకులను** ఏర్పాటుచేశారు.
- **1952 ఆగస్టు 6** న న్యూఢిల్లీలో **జాతీయ అభివృద్ధి మండలి (National Development Council)** ని ఏర్పాటుచేశారు.
- **1952** లో **మొదటి జాతీయ అటవీ విధానంను** అమలుచేశారు.

☛ **గమనిక :** 1952 జాతీయ అటవీ విధానం ప్రకారం విస్తీర్ణంపరంగా దేశంలో అడవులు ఉండాల్సిన శాతం : **33%**

- **1952** లో మొదటిసారిగా **'సాధారణ ఎన్నికలు'** జరిగాయి.
- **1952** లో Forward Marketing Regulation Act (FMRA) చేయబడింది.
- **1953 అక్టోబర్ 2** న సమాజ అభివృద్ధి కార్యక్రమంను విస్తరించడానికి **"జాతీయ విస్తరణా సేవల పథకం" (National Extension Service Scheme - N.E.S.S)** ప్రారంభించబడింది.

☛ **గమనిక :** CDP, NESS పనితీరును పరిశీలించడానికి 1957 జనవరి 16న కేంద్రప్రభుత్వం బల్వంతరాయ్ మెహతా కమిటీని ఏర్పాటుచేసింది.

- **1953** లో **'మలేరియా నిర్మూలన'** కార్యక్రమం ప్రారంభమైనది.
- **1953** లో **'టాటా ఎయిర్ లైన్స్'**ను జాతీయంచేసి **'ఎయిర్ ఇండియా'**ను ఏర్పాటుచేశారు.
- **1953** లో పంజాబ్‌లో **"మొదటి స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్"** ఏర్పాటుచేయబడింది.
- **1954** లో **"చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ"** (S.I.D.O-Small Industries Development Organisation) ఏర్పాటుచేయబడింది.
- **1954** లో **'శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ'** ని ప్రారంభించారు.
- 1955 లో **ICICI** (Industrial Credit and Investment Corporation of India), **NSIC** (National Small Industries Corporation) ఏర్పాటు చేయబడింది.
- 1921లో ఏర్పాటుచేయబడిన **'ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను', స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాగా 1955**లో పేరు మార్చారు.

☛ **గమనిక :** ప్రైవేటు రంగంలో ఏర్పాటుచేయబడిన అతిపెద్ద బ్యాంక్ : **ICICI** (బొంబాయి)

- **1955** లో **నిత్యవసర వస్తువుల** చట్టాన్ని చేశారు.
- **1955** డిసెంబర్‌లో **'నాగార్జునసాగర్ ప్రాజెక్టును జవహర్‌లాల్ నెహ్రూ'** జాతికి అంకితం చేశారు.
- **1955** లో చిన్నతరహా పరిశ్రమలపై **'కార్వే కమిటీ'**ని మొదటిసారిగా నియమించారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 83850 95599

### ✤ మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో స్థాపించిన ఆధునిక పరిశ్రమలు :

1) ఏంటిబయోటిక్స్ కర్మాగారం - **పింప్రి (మహారాష్ట్ర)**
2) లోకోమోటివ్ ఫ్యాక్టరీ - **చిత్తరంజన్ (పశ్చిమబెంగాల్)**
3) భారతీయ టెలిఫోన్ పరిశ్రమ - **బెంగళూరు (కర్ణాటక)**
4) హిందూస్థాన్ కేబుల్స్ పరిశ్రమ - **దుర్గాపూర్ (పశ్చిమబెంగాల్)**
5) హిందూస్తాన్ షిప్‌యార్డ్ - **విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్)**
6) ఇంటిగ్రెల్ కోచ్ ఫ్యాక్టరీ - **పెరంబుదూర్ (తమిళనాడు)**
7) హిందుస్తాన్ మెషిన్ టూల్స్ - **మైసూర్ (కర్ణాటక)**
8) సింధ్రీ ఎరువుల కర్మాగారం - **జార్ఖండ్**



**ఇంటిగ్రెల్ కోచ్ ఫ్యాక్టరీ**

☛ **గమనిక :** 1) సింధియా నావిగేషన్ కంపెనీ (1948) ని 1952లో నెహ్రూ జాతీయంచేసి **హిందూస్థాన్ షిప్‌యార్డ్‌గా** మార్చడం జరిగినది.
2) బెంగళూర్‌ను **"సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా"** అంటారు.
3) కంప్యూటర్‌చిప్‌ల తయారీకి వాడే మూలకం : **సిలికాన్.**

### ✤ మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో స్థాపించిన ప్రాజెక్టులు :

1. **భాక్రానంగల్ ప్రాజెక్టు** : సట్లెజ్ నదిపై నిర్మించారు.
2. **హీరాకుడ్ ప్రాజెక్టు** : మహానదిపై నిర్మించారు.
3. **దామోదర్‌వ్యాలీ** : దామోదర్ నదిపై నిర్మించారు.
4. **నాగార్జున సాగర్** : కృష్ణానదిపై నిర్మించారు.
5. **మాచ్‌ఖండ్ జలవిద్యుత్ ప్రాజెక్టు** : ఇది **ఆంధ్రప్రదేశ్, ఒడిషా ఉమ్మడి ప్రాజెక్టు.** ఇది ఒడిషా రాష్ట్రంలోని **'కొరాపుట్'** జిల్లాలో ఉంది.

➻ ఆంధ్రా, ఒడిషాల ఉమ్మడి ప్రాజెక్ట్ **"మచ్‌ఖండ్ జలవిద్యుత్ ప్రాజెక్టు"** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన **తొలి జలవిద్యుత్ ప్రాజెక్ట్.**

➻ 1956లో ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్ ప్రాజెక్టును **నెహ్రూ** స్వయంగా ప్రారంభించారు.

➻ **"బహుళార్థ సాధక ప్రాజెక్ట్"**లు (డామ్స్) **'ఆధునిక దేవాలయాలు'**గా నెహ్రూ అభివర్ణించి, వాటిని స్థాపించెను.

➻ **నూతన ప్రాజెక్టులు** : అయిన బహుళార్థక సాధక ప్రాజెక్టులు నెహ్రూకాలంలో ప్రారంభించబడ్డాయి.

➻ తొలి ప్రణాళిక ద్వారా ఎన్నో ప్రాజెక్టులు ప్రారంభించి, **"ఆధునిక భారతదేశ రూపశిల్పిగా"** నెహ్రూ ఖ్యాతి పొందెను.

### ✤ వైఫల్యాలు :

➻ పరిశ్రమలు **నిర్లక్ష్యం** చేయబడ్డాయి. **నిరుద్యోగం** పెరిగింది.

➻ **భౌతికవనరులు** కంటే **ద్రవ్యవనరులకు** ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చెను.

### ❖ అదనపు సమాచారం :



**జవహర్‌లాల్ నెహ్రూ (నవంబర్ 14, 1889 - మే 27, 1964)**

1) **'1889 నవంబర్ 14'**న ఉత్తరప్రదేశ్‌లోని **'అలహాబాద్'** వద్ద **"ఆనంద్‌భవన్"**లో జన్మించారు.
2) **'మోతీలాల్ నెహ్రూ'** నివాస భవనం పేరు : **ఆనంద్‌భవన్**
3) **'జవహర్‌లాల్ నెహ్రూ'** నివాస భవనం పేరు : **తీన్‌మూర్తి భవన్**

❁ **బిరుదులు : నవభారత నిర్మాత, చాచాజీ, ఆధునిక భారతదేశ రూపశిల్పి** (గాంధీజీ నెహ్రూకు చాచాజీ అనే బిరుదును ఇచ్చెను)

❁ **గ్రంథాలు :**
1) The Discovery of India
2) Glimpsus of World History
3) Letters to the Indira
4) Russia and Stalin
5) An Autobiography towards Freedom

❁ **నినాదాలు :**
1) ఆనకట్టలే ఆధునిక దేవాలయాలు
2) ఆరాం హరామ్ హై
3) ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు
4) గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు
5) ప్రతీ స్త్రీ యొక్క కంటి నుండి కారే అశ్రువులను తుడవడమే నా అంతిమ లక్ష్యం

RIGHT CHOICE ACADEMY
KHAMMAM HYDERABAD Ph : 89850 95599

### ✣ 1929-లాహోర్ - I.N.C. సమావేశం :

- దీనికి అధ్యక్షత వహించినది : **నెహ్రూ**
- నెహ్రూగారిచే **'పూర్ణ స్వరాజ్య'** తీర్మానం ఆమోదించబడింది.
- ఈ తీర్మానంలో **'1930 జనవరి 26'** న స్వతంత్ర్యాన్ని ప్రకటించి **'ఎర్రకోట'** పై మనదేశ పతాకాన్ని ఎగురవేయాలని నిర్ణయించారు.
- **1938లో జాతీయ ప్రణాళికా కమిటీకి** అధ్యక్షత వహించారు.
- **1936**లో లక్నో **ఐ.యన్.సి.** సమావేశానికి అధ్యక్షత వహించారు.
- **1937**లో మహారాష్ట్రలోని **"ఫైజాపూర్"**లో జరిగిన **ఐ.యన్.సి.** సమావేశంలో అధ్యక్షత వహించారు.

☛ **గమనిక :** గ్రామంలో జరిగిన ఏకైక ఐ.యన్.సి. సమావేశం **- ఫైజాపూర్ (1937)**

- ఇతను మొత్తం **6 ఐ.యన్.సి. సమావేశాలకు** అధ్యక్షత వహించారు.

### ✣ 1954 పంచశీల ఒప్పందం :

- చైనాదేశ ప్రధాని **"చౌ-ఎన్-లై"**తో నెహ్రూగారు **'పంచశీల ఒప్పందాన్ని'** కుదుర్చుకున్నారు.



నెహ్రూ&చౌ-ఎన్-లై

### ✣ 1955 - బాండుంగ్ సమావేశం :

- **1955**లో **'ఇండోనేషియా'** లోని **'బాండుంగ్'** లో జరిగింది.
- దీనికి అధ్యక్షత వహించినది : **అహ్మద్ జోజో.**
- ప్రపంచ దేశాలకు నాయకత్వం వహించింది : **జవహర్‌లాల్ నెహ్రూ.**
- అలీన విధానానికి నాంది పలికిన సమావేశం : **బాండుంగ్ సమావేశం.**

### ✣ 1961 - N.A.M. (అలీన విధానం) :



మార్షల్ టిటో

- యుగోస్లోవియాలోని **'బెల్‌గ్రేడ్'**లో ఏర్పడింది.
- మొదటి సమావేశం : **బెల్‌గ్రేడ్.**
- దీనికి అధ్యక్షత వహించింది : **మార్షల్ టిటో**
- N.A.M. ఏర్పాటుకు రూపశిల్పి : **జవహర్‌లాల్ నెహ్రూ**
- N.A.M. ఏర్పాటుకు కృషిచేసిన ఈజిప్ట్ అధ్యక్షుడు : **నాజర్**
- ఇతను **1869** లో మూసివేసిన సూయజ్ కాలువను **1956** లో జాతీయం చేశారు.

### ✣ 1956 పారిశ్రామిక తీర్మానం :

- దీనిని **"ఆర్థిక రాజ్యాంగం"** అని పిలుస్తారు.
- దీనిని ఏర్పాటు చేసింది : **జవహర్‌లాల్ నెహ్రూ**
- మొదటి పారిశ్రామిక తీర్మానం జరిగిన సంవత్సరం : **1948**
- నెహ్రూ 1964లో మరణించారు. ఇతని సమాధి : **శాంతివనం**
- అవిశ్వాస తీర్మానం ఎదుర్కొన్న తొలి ప్రధాని : **నెహ్రూ**

## రెండవ పంచవర్ష ప్రణాళిక

- **కాలం : ఏప్రిల్ 1, 1956 నుండి మార్చి 31, 1961 వరకు.**
- **నమూనా : 'మహలనోబిస్ నమూనా'** లేదా **'4 రంగాల నమూనా'**. దీనిని **"నెహ్రూ - మహల్‌నోబిస్ నమూనా"** అని కూడా అందురు.

ఈ ప్రణాళికకు ఆధారాలు :

1) **Big push** సిద్ధాంతం
2) ట్రికిల్ డౌన్ సిద్ధాంతం
3) అసంతులిత వృద్ధి సిద్ధాంతం
4) ఫీల్డ్‌మన్ నమూనా (రష్యా)

**1) Big push సిద్ధాంతం :**


ఎ) దీనిని రూపొందించిన ఆర్థికవేత్త : **రోడాస్టర్ రోడాన్**

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 8985095599

బి) ఆర్థికవ్యవస్థలో వనరులన్నీ పెద్ద మొత్తంలో ఒకే విభాగానికి కేటాయించినట్లయితే అక్కడ అభివృద్ధి జరుగుతుందని ఈ సిద్ధాంతం తెలుపుతుంది.


**2) ట్రికిల్ డౌన్ సిద్ధాంతం :**

ఎ) కేంద్ర స్థాయిలో పెట్టిన అధిక పెట్టుబడుల వలన అభివృద్ధి అనునది తనంతట తానుగా క్రిందిస్థాయి వర్గాలకు చేరుతుందని తెలిపే సిద్ధాంతం.



వి.టి. కృష్ణమాచారి

- ప్రణాళిక నమూనా రూపకర్త : **మహల్‌నోబిస్.**
- ప్రణాళికా సంఘ అధ్యక్షుడు : **జవహర్‌లాల్ నెహ్రూ**
- ఉపాధ్యక్షుడు : **వి.టి. కృష్ణమాచారి**
- **ఆర్థిక ప్రాధాన్యత : పారిశ్రామిక రంగానికి** ప్రాధాన్యతనిస్తూ **దేశంలో భారీపరిశ్రమల** స్థాపన.
- **ప్రత్యేకత :** వనరుల కేటాయింపును బట్టి రెండవ పంచవర్ష ప్రణాళికను **"పరిశ్రమ - రవాణా ప్రణాళిక"** అందురు. ఈ ప్రణాళికను **ధైర్యంతో కూడుకున్న ప్రణాళిక (Bold Plan)** గా అభివర్ణించడమైంది.



మహల్‌నోబిస్

**లక్ష్యాలు :**

- జాతీయాదాయాన్ని **25%**, తలసరి ఆదాయాన్ని **18%** పెంచటం.
- మౌళిక, భారీపరిశ్రమలుకు ప్రాధాన్యత ఇస్తూ **'సత్వర పారిశ్రామికీకరణ'** సాధించుట.
- పెద్దఎత్తున **'ఉపాధి అవకాశాలు'** కల్పించటం.
- సామ్యవాదరీతి ఆర్థికవ్యవస్థ స్థాపనతో **'ఆర్థిక అసమానతలు'** తొలగించుట.
- **జాతీయ ఆదాయం పెరుగుదలను** వేగవంతం చేయటం.
- **ఆదాయ అసమానతలను** తగ్గించటం.
- **ప్రాంతీయ అసమానతలను** తగ్గించటం.

| | | | | |
|---|---|---|---|---|
| **వ్యయం** | : | 1) అంచనా వ్యయం | : | 4800 కోట్లు |
| | | 2) వాస్తవ వ్యయము | : | 4672 కోట్లు |
| | | 3) ప్రభుత్వ పెట్టుబడి | : | 61% |
| | | 4) ప్రైవేటు పెట్టుబడి | : | 39% |
| **వ్యయం** | : | 1) దేశీయ వనరులు | : | 56% |
| | | 2) విదేశీ సహాయం | : | 24% |
| | | 3) లోటు ద్రవ్యం | : | 20% |
| **వనరుల కేటాయింపు** | : | 1) రవాణా సమాచార రంగం | : | 28% (ఎక్కువ) |
| | | 2) పరిశ్రమలు | : | 24% |
| | | 3) వ్యవసాయరంగం | : | 20% |
| | | 4) సాంఘిక సేవలు | : | 18% |
| | | 5) విద్యుత్ | : | 10% (తక్కువ) |

**రెండవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు**

| అంశం | వాస్తవ వ్యయం (కోట్ల రూ.లలో) | మొత్తం వ్యయం (శాతంగా) |
|---|---|---|
| వ్యవసాయం, భారీ, మధ్యతరహా నీటి వనరులు | 950 | 20 |
| శక్తి | 440 | 10 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 1080 | 24 |
| ప్రసార, రవాణా సౌకర్యాలు | 1300 | 28 |
| సామాజిక సేవలు, ఇతరాలు | 830 | 18 |
| **మొత్తం వ్యయం** | **4600** | **100** |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

| | | | | |
|---|---|---|---|---|
| ➳ వనరుల సమీకరణం | : | 1) దేశీయ బడ్జెట్ వనరులు | : | 56% |
| | | 2) విదేశీ సహాయం | : | 24% |
| | | 3) లోటుద్రవ్యం | : | 20% |
| ➳ వృద్ధిరేటు | : | 1) ఆశించిన వృద్ధిరేటు | : | 4.5% |
| | | 2) సాధించిన వృద్ధిరేటు | : | 4.1% |
| | | 3) తలసరి ఆదాయ వృద్ధిరేటు | : | 1.9% |
| | | 4) ధరల పెరుగుదల | : | 30% |

### ✣ సాధించిన ఫలితాలు :

- **20.5%** **'జాతీయ ఆదాయ వృద్ధిరేటు'** ను సాధించడం.
- ఆహారధాన్యాల ఉత్పత్తి **65.5 మి॥** టన్నుల నుండి **76 మి॥** టన్నులకు పెరిగింది.
- **సంస్థాగత పటిష్ఠతను, పారిశ్రామిక పునాదిని** అందించి **ఆర్థికవ్యవస్థను ప్లవనదశకు** చేర్చింది.
- వృద్ధిరేటు లక్ష్యం **4.5** కాగా, **3.4** సాధించబడింది.
- వ్యవసాయ యోగ్యమైన భూమికి నీటిపారుదల సౌకర్యాలు కల్పించటం ద్వారా **21 మిలియన్ల ఎకరాల భూమిని** సాగులోకి తేవటం జరిగింది.

### ✣ రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- **1956** లో **A.P. State Finance Corporation** ఏర్పడింది.
- **1956** లో ప్రైవేటు రంగంలో వున్న **LIB (Life Insurance Business)** ని **LIC (Life Insurance Corporation)** గా జాతీయం చేశారు.

☛ **గమనిక :** 1) LIC ప్రధాన కార్యాలయం గల ప్రదేశం : **ముంబాయి**
2) LIC ప్రస్తుత చైర్మన్ : **హేమంత్ భార్గవ**
3) LIC మేనేజింగ్ డైరెక్టర్స్ : **శ్రీమతి ఉషా సాంగ్వాన్**
4) LIC ముఖ్య ఉద్దేశం : **కుటుంబంలో ఆదాయం సంపాదించే వ్యక్తి అకాల మరణం జరిగితే ఆ కుటుంబంలో వ్యక్తులకు బీమా కల్పిస్తుంది.**
5) Website : www.licindia.in


హేమంత్ భార్గవ

- **1956** లో **'సామ్యవాద ఆర్థిక వ్యవస్థ'**కు ప్రాధాన్యత ఇస్తూ, **'రెండవ పారిశ్రామిక తీర్మానము'** ప్రకటించారు. దీనినే **'ఆర్థిక రాజ్యాంగము'** అని పిలుస్తారు.
- **1956** లో భారీ పరిశ్రమల అభివృద్ధి కోసం **ఖాదీ విలేజ్ ఇండస్ట్రియల్ కార్పోరేషన్ (KVIC)**ను స్థాపించారు. **1957 జనవరి 1** నుండి పనిచేయడం ప్రారంభించింది.
- **1956** లో **ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ (ONGC)**, **'డెహ్రాడూన్'** లో ఏర్పాటుచేశారు.

☛ **గమనిక :** అత్యధిక లాభాలు గడిస్తున్న ప్రభుత్వరంగ పరిశ్రమ : **ONGC**


కనిష్కుడు

- **1957** లో **కేంద్ర** మరియు **రాష్ట్ర** స్థాయిలో **గిడ్డంగుల సంస్థలను** ఏర్పాటుచేశారు.
- **1957 మార్చి 22** న **జాతీయ క్యాలెండర్‌ను** అమలులోకి తెచ్చారు.

☛ **గమనిక :** 1) జాతీయ క్యాలెండర్‌కు ఆధారమైన సంవత్సరం : **శక సంవత్సరం**
2) శక సంవత్సరాన్ని **క్రీ.శ.78** లో ప్రారంభించిన కుషాణుల రాజు : **కనిష్కుడు**

- **1957** లో వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ వసతులు కల్పించుటకు **AP MARKFED** ను **విజయవాడలో** ఏర్పాటుచేశారు. **1964** లో దీని కార్యాలయాన్ని **హైదరాబాద్** కి మార్చారు.
- **1957** లో **"రిజర్వ్ బ్యాంక్"** కరెన్సీ నోట్లను ముద్రించుటకు **"కనీస నిల్వల పద్ధతి"** ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతి ద్వారా కరెన్సీ నోట్లను ముద్రించాలంటే **115 కోట్ల బంగారపు నిల్వలు, 85 కోట్ల విదేశీ మారకపు నిల్వలు** ఉండాలి.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 93599

- **1957** లో **'అటామిక్ ఎనర్జీ కమీషన్'**ను ఏర్పాటుచేశారు.
- **1958 అక్టోబర్ 2** న వ్యవసాయ యంత్రాలను మరియు ఉత్పత్తిదారులకు పంపిణీ చేయుటకు జాతీయస్థాయిలో NAFED(National Agricultural Cooperative Marketing Federation of India Ltd) (నేషనల్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) ఏర్పాటుచేశారు.
- **1958** లో **రక్షణ రంగం**లో కీలకమయిన **DRDO (Defence Research Development Organisation)** ను న్యూఢిల్లీలో ఏర్పాటుచేశారు.

### ✤ రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో స్థాపించిన భారీ పరిశ్రమలు :

- **1959** లో ప్రభుత్వ రంగంలో **8 ఇనుము, ఉక్కు కర్మాగారాలు** ఏర్పాటుచేశారు.
  1) రూర్కెల (ఒడిశా) : **పశ్చిమ జర్మనీ సహకారం**
  2) భిలాయ్ (ఛత్తీస్‌ఘడ్) : **రష్యా సహకారం**
  3) దుర్గాపూర్ (పశ్చిమ బంగ) : **బ్రిటన్ సహకారం**



**రూర్కెల ఇనుము, ఉక్కు కర్మాగారం**

- వీటితో పాటు రెండవ ప్రణాళికా కాలంలో
  1) నైవేలీ లిగ్నైట్ కార్పోరేషన్ : **తమిళనాడు**
  2) రైల్వే కోచ్ ఫ్యాక్టరీ : **పెరంబూర్** (తమిళనాడు)
  3) **రాంచీ** భారీ ఇంజనీరింగ్ పరిశ్రమ : రాంచీ (జార్ఖండ్)
- **1959** లో SBI 8 అనుబంధ బ్యాంకులను ఏర్పాటు చేసుకుంది.

☛ **గమనిక :** 1) SBI అనుబంధ బ్యాంకులలో అతిపెద్ద బ్యాంక్ : **స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్**
2) SBI అనుబంధ బ్యాంకులలో చిన్న బ్యాంక్ : **సౌరాష్ట్ర బ్యాంక్**
3) ప్రస్తుతం SBI కి గల అనుబంధ బ్యాంకుల సంఖ్య : **5**

- **1959** లో విద్యుదుత్పత్తి మరియు సరఫరా చేయటానికి **APSEB (Andhra Pradesh State Electrical Board)** ఏర్పాటుచేశారు.
- **1999** లో విద్యుత్ సంస్కరణల ఫలితంగా (హీతెన్ భయ్యా కమిటీ సూచన ఆధారంగా) APSEBని రెండు భాగాలుగా వర్గీకరించారు.
  1) APGENCO : **విద్యుత్ ఉత్పత్తి**
  2) APTRANSCO : **విద్యుత్ సరఫరా**
- **2000** సం॥లో విద్యుత్ సరఫరాచేసే బాధ్యతను నాలుగు రకాలుగా వర్గీకరించారు.

| | | |
|---|---|---|
| 1) SPDCL (South Power Distribution Corporation Limited) | : | **తిరుపతి** |
| 2) EPDCL (East Power Distribution Corporation Limited) | : | **విశాఖపట్టణం** |
| 3) NPDCL (North Power Distribution Corporation Limited) | : | **వరంగల్** |
| 4) CPDCL (Centeral Power Distribution Corporation Limited) | : | **హైదరాబాద్** |

- **1960** లో **సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం (Intensive Agriculture District Programme)** ప్రారంభించబడింది.
- దీనిని ప్రయోగాత్మకంగా **7 రాష్ట్రాలలోని, 7 జిల్లాల**లో ప్రవేశపెట్టారు.
- వరి జిల్లాలు-4, గోధుమ జిల్లాలు-2, జొన్న-1
  1) తంజావూర్ (తమిళనాడు)
  2) పశ్చిమగోదావరి (ఆంధ్రప్రదేశ్)
  3) షాహాబాద్ (బీహార్)
  4) రాజ్‌పూర్ (మధ్యప్రదేశ్)
  5) ఆలీఘర్ (ఉత్తరప్రదేశ్)
  6) లూధియానా (పంజాబ్)
  7) పాలీ (రాజస్థాన్)



- సాంద్ర వ్యవసాయం అనగా ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయడం.

☛ **గమనిక :** 1) 1960లో ఆదాయ పంపిణీల్లో అసమానతలను పరిశీలించుటకు ఏర్పాటుచేసిన కమిటీ : **మహల్‌నోబిస్ కమిటీ**

RIDHI CIRCLE ACADEMY KHAMMAM HYDERABAD Ph: 9985095095

### ✣ 2వ ప్రణాళిక అనుకున్న వృద్ధిరేటు సాధించకపోవుటకు గల కారణాలు :

- **1957-1958, 1959-1960** సంవత్సరాలలో **'అనావృష్టి'** సంభవించటం.
- **1956** లో **'ఈజిప్ట్'**లో గల **సూయజ్ కాలువను మూసివేయడం** వలన **విదేశీ వ్యాపారం** దెబ్బతిని **దిగుమతి** చేసుకునే **యంత్రాలు, యంత్ర పరికరాల ఖర్చు** పెరిగిపోయింది.
- ఈ ప్రణాళికను **"రవాణా మరియు పరిశ్రమల ప్రణాళిక, ధైర్యంతో కూడిన ప్రణాళిక (బోల్డ్ ప్లాన్), నెహ్రూ మరియు మహల్‌నోబిస్ ప్రణాళిక"** అని పిలుస్తారు.
- మహల్‌నోబిస్ నమూనాను విమర్శించిన వారు : **వకీల్ మరియు బ్రహ్మానందం.**
- **వైఫల్యాలు** : శక్తికి మించిన ప్రణాళిక, వ్యవసాయోత్పత్తులు తగ్గినవి.

## మూడవ పంచవర్ష ప్రణాళిక



అశోక్ మెహతా


సి.ఎం.త్రివేది

- **కాలం** : ఏప్రిల్ 1, 1961 నుండి మార్చి 31, 1966.
- **నమూనా** : అశోక్ మెహతా, పీతాంబర్‌షేర్
- **అధ్యక్షుడు** : జవహర్‌లాల్ నెహ్రూ
- **ఉపాధ్యక్షుడు** : అశోక్ మెహతా మరియు సి.ఎం.త్రివేది
- **ప్రాధాన్యత** : వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ సంతులిత ప్రాంతీయ అభివృద్ధిని సాధించటం.

☛ **గమనిక** : అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయటాన్ని **సంతులిత ప్రాంతీయ అభివృద్ధి** అంటారు.

### ✣ లక్ష్యాలు :

- జాతీయాదాయంలో వృద్ధిరేటును **5.6%** సాధించటం, **ఆదాయ అసమానతల** తగ్గించడం.
- విద్యుత్, రవాణా వంటి **అవస్థాపన సౌకర్యాలను** అభివృద్ధి చేయటం.
- ఆహారధాన్యాల విషయంలో **స్వయం సమృద్ధి సాధించడం, మానవవనరులను** పూర్తిగా ఉపయోగించి **ఉద్యోగ అవకాశాలను విస్తృత పరచటం.**
- వ్యవసాయ, పరిశ్రమల ఆవశ్యకతను గుర్తించి **'సంతులన ప్రణాళిక'** ను ఏర్పాటుచేయుట.

| | | | | |
|---|---|---|---|---|
| **వ్యయం** | : | 1) అంచనా వ్యయం | : | 7500 కోట్లు |
| | | 2) వాస్తవ వ్యయం | : | 8577 కోట్లు |
| | | 3) ప్రభుత్వ పెట్టబడి | : | 65% |
| | | 4) ప్రవేటు పెట్టుబడి | : | 35% |
| | | 5) ఆశించిన వృద్ధిరేటు | : | 5.6% |
| | | 6) సాధించిన వృద్ధిరేటు | : | 2.8% (ఇది పూర్తిగా విఫలమయిన ప్రణాళిక) |
| | | 7) తలసరి ఆదాయ వృద్ధిరేటు | : | 0.2% |
| | | 8) ధరల పెరుగుదల | : | 36% |
| ☛ **గమనిక** : భారత ప్రణాళికలు అన్నింటిలో అతి తక్కువ తలసరి ఆదాయ వృద్ధిరేటు నమోదు చేసుకున్న ప్రణాళిక. | | | | |
| **కేటాయింపులు** | : | 1) రవాణా మరియు సమాచారం | : | 25% (ఎక్కువ) |
| | | 2) పరిశ్రమలు | : | 23% |
| | | 3) వ్యవసాయం & నీటిపారుదల | : | 21% |
| | | 4) సాంఘిక సేవలు | : | 17% |
| | | 5) విద్యుత్ | : | 14% (తక్కువ) |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM HYDERABAD. Ph: 8886695599

### మూడవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు

| అంశం | ఉద్దేశించిన వ్యయం (రూ.కోట్లలో) | వ్యయం శాతంగా | వాస్తవ వ్యయం (రూ.కోట్లలో) | వ్యయం శాతం |
|---|---|---|---|---|
| వ్యవసాయం, జాతీయఅభివృద్ధి | | | | |
| నీటిపారుదల | 1718 | 23 | 1750 | 21 |
| శక్తి | 1012 | 13 | 1250 | 14 |
| వ్యవస్థీకృత పరిశ్రమలు, గ్రామీణ | | | | |
| చిన్న పరిశ్రమలు, గనుక తవ్వకం | 1784 | 24 | 1970 | 23 |
| రవాణా కమ్యూనికేషన్లు | 1486 | 20 | 2120 | 25 |
| సాంఘిక సేవలు, ఇతరాలు | 1500 | 20 | 1490 | 17 |
| **మొత్తం వ్యయం** | **7500** | **100** | **8580** | **100** |

- **వనరుల సమీకరణ** : 1) దేశీయ వనరులు : 59%
  2) విదేశీ సహాయం : 28%
  3) లోటు ద్రవ్యం : 13%

☛ **గమనిక** : విదేశీ సహాయంను అధికంగా కోరిన ప్రణాళిక : **3వ ప్రణాళిక.**


### ✣ మూడవ ప్రణాళిక విఫలం కావడానికి కారణం :

- నలుగురు ప్రధాన మంత్రులు మారడం.
- ఇద్దరు ప్రధాన మంత్రులు మరణించడం. (జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి)
- **1964** వరకు నెహ్రూ ప్రధానిగా పనిచేసారు. **1964 మే 27** న మరణించారు.
- **1964-66** వరకూ లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానిగా పనిచేశారు, **1966 జనవరి 3** న లాల్‌బహదూర్‌శాస్త్రి మరణించారు.
- రెండు యుద్ధాలు సంభవించటం
  (1962 లో చైనాతో యుద్ధం, 1965 లో పాకిస్తాన్‌తో యుద్ధం)




☛ **గమనిక** : చైనా, భారత్‌ల మధ్య గల వివాదాస్పద ప్రాంతాలు :
**1) తవాంగ్ (అరుణాచల్‌ప్రదేశ్)**
**2) అక్సాయ్‌చిన్ (జమ్మూ & కాశ్మీర్)**

- 1964-65, 1965-66 సం॥లలో వర్షాభావ పరిస్థితులు. (ఋతుపవనాల వైఫల్యం)
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం.
- **1964-66** లలో తాత్కాలిక ప్రధానిగా **గుల్జారీలాల్ నందా** పనిచేశారు.
- **1966** నుండి ఇందిరాగాంధీ ప్రధానిగా పనిచేశారు.



గుల్జారీలాల్ నందా

☛ **గమనిక** : 1) 1వ, 2వ, 3వ ప్రణాళికలను **"వృద్ధికేంద్రిత ప్రణాళికలు"** అంటారు.
వీటిలో జాతీయ ఆదాయం పెరిగితే వృద్ధి సాధించవచ్చు అనే ధోరణి కన్పిస్తుంది.
2) ఇది దీర్ఘదర్శి ప్రణాళిక.

### ✣ మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- **1961** లో **IDPL** (ఇండియన్ డ్రగ్స్ ఫార్మాలిమిటెడ్) ను **'ఢిల్లీ'**లో ఏర్పాటుచేశారు.
- **1962** లో **కేంద్రీయ విద్యాలయాలను** ఏర్పాటుచేశారు.
- **1962** లో **'క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం'** ప్రారంభించారు.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

- **1962** లో గిరిజన ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెంపొందించటానికి **TADP (Tribal Area Development Corporation)** ని ఏర్పాటుచేశారు.
- **1963** లో వ్యవసాయ రంగానికి పరోక్షంగా ఋణాలను అందించుటకు **ARDC (Agricultural Refinance Development Corporation)** ని ఏర్పాటుచేశారు. దీనిని **'నాబార్డ్'** లో విలీనం చేశారు.
- **1963** లో **రాష్ట్ర సహకార బ్యాంకు APCOB (Andhra pradesh Co-Operative Bank)** ఏర్పాటుచేశారు.

☛ **గమనిక :** APCOB ప్రస్తుత చైర్మన్ : **పిన్నమనేని వెంకటేశ్వరావు.**

- **1963** లో దేశంలో **సహకార రంగమును** అభివృద్ధి చేయుటకు **NCDC (National Co-operative Development Corporation)** ని ఏర్పాటుచేశారు.
- **1968** లో వ్యవసాయదారులకు నాణ్యమైన విత్తనాలను సబ్సిడి రూపంలో అందించుటకు **NSC (National Seeds Corporation)** ను ఏర్పాటుచేశారు.
- **1964** లో పారిశ్రామిక బ్యాంకులలో అత్యుత్తమమైన బ్యాంకు **IDBI (Industrial Development Bank of India)**ని **ముంబాయి**లో ఏర్పాటుచేశారు.
- **1964** లో **"షరీఫ్ కమిటీ"** సిఫార్సుల ఆధారంగా **"UTI (Unit Trust Of India)"** ని **'ముంబాయి'**లో ఏర్పాటుచేశారు.

☛ **గమనిక :** 1) UTI మొట్టమొదటి మ్యూచువల్ ఫండ్ సంస్థ. అనగా ప్రజల వద్ద నుండి పొదుపును స్వీకరించి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతుంది.

- **2007** నుండి **UTI** ని **'Axis బ్యాంక్'**గా పిలుస్తున్నారు.

☛ **గమనిక :** 1) UTI ప్రస్తుత చైర్మన్ : **శిఖాశర్మ**
2) ప్రైవేటు రంగంలో మూడవ అతిపెద్ద బ్యాంక్ : **UTI**



**శిఖాశర్మ**

- **1964** లో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద ఇనుము ఉక్కుకర్మాగారం **'బొకారో (జార్ఖండ్)'** ను **'రష్యా'** సహకారంతో ఏర్పాటుచేశారు.
- **1965** లో **సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం IAAP (Intensive Agriculture Area Programme)** ను అమలుచేశారు.
- దేశ వ్యాప్తంగా **114 జిల్లాలు, ఉమ్మడి రాష్ట్రంలో 7-జిల్లాలు** ప్రస్తుతం **నవ్యాంధ్ర ప్రదేశ్‌లో 4 జిల్లాల**లో ఈ కార్యక్రమం అమలులో ఉంది.

| | | | | |
|---|---|---|---|---|
| **ఎ) ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలు :** | 1) పశ్చిమ గోదావరి | 2) తూర్పుగోదావరి | 3) కృష్ణా | 4) గుంటూరు |
| **బి) తెలంగాణాలోని జిల్లాలు :** | 1) వరంగల్ | 2) కరీంనగర్ | 3) మహబూబ్‌నగర్ | |

- **1965** లో ఆహార ధాన్యాలు నిల్వ చేయుటకు **"భారత ఆహార సంస్థ (FCI-Food Corporation of India)"** ను ఏర్పాటుచేశారు.
- **1965** లో **ఎగుమతులను ప్రోత్సహించుటకు మొదటి EPZ (Export Procesing Zone)** ను **'గుజరాత్'** లోని **'కాండ్లా'** అనే ప్రాంతంలో ఏర్పాటుచేశారు.

☛ **గమనిక :** EPZ కు గల ప్రస్తుతం పేరు : **SEZ (Special Economic Zone)**

- **1965** లో భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఫలితంగా **అధిక దిగుమతినిచ్చే విత్తనాల కార్యక్రమం "HYVP (High Yeilding Variety Programme)"** ను ప్రవేశపెట్టారు.
- దీని ఫలితముగా పంటకాలము తగ్గడంతోపాటు దిగుబడి కూడా పెరిగింది.
- **1965** లో **"వ్యవసాయధరల కమీషన్ (APC - Agriculture Price Commission)"** ఏర్పాటుచేశారు.
- **'వ్యవసాయ ఉత్పత్తులకు ధరల విధానం'** ప్రకటించాలని **1948** లో **కృష్ణమాచారి కమిటీ** తెలియజేసింది.
- **1965** లో ఏర్పడ్డ **'ఆర్థిక సంక్షోభం'** వలన **"మూల్య హీనీకరణ"** (రూపాయి విలువ తగ్గించటం) జరిగింది.

☛ **గమనిక :** మొదటిసారిగా రూపాయి మూల్యహీనీకరణ చేపట్టిన సంవత్సరం : **1949**

RIGHT CHOICE ACADEMY KHAMMAM HYDERABAD Ph : 89859 95555

- **1957** లో సమాజాభివృద్ధి పథకం, జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాల అమలుతీరును సమీక్షించేందుకు **"బల్వంతరాయ్ మెహతా కమిటీ"**ని ఏర్పాటుచేశారు.
- **1959** లో ఆహార సంక్షోభ సమయంలో గ్రాంట్ల మంజూరు తదితర కార్యక్రమాలకు **ఫోర్డ్ ఫౌండేషన్ టీమ్ (అమెరికా)** ఏర్పాటుచేశారు. ఇది $ **3,30,000** లను గ్రాంట్‌గా అందజేసింది.
- ఫోర్డ్ ఫౌండేషన్‌లో ముఖ్యపాత్ర వహించినవారు : **గోస్వామి, శషావతి.**
- **1964** లో **"L.K. ఝా (లక్ష్మీకాంత్ ఝా) కమిటీ"** ఏర్పాటుచేశారు. ఈ కమిటీ సిఫార్సులతో **₹ 2, 5, 10 & 100** ల నోట్లపై ఆయన సంతకంతో **మహాత్మాగాంధీ జయంతి** సందర్భంగా విడుదలచేయటం జరిగింది.
- **L.K. ఝా కమిటీ సిఫార్సుల** ఆధారంగా **1965** లో **"వ్యవసాయ ధరల కమీషన్"** ఏర్పాటుచేశారు.
- ప్రస్తుతం **26 రకాల పంటలకు మద్ధతు ధర** ప్రకటిస్తున్నారు.


లక్ష్మీకాంత్ ఝా

☛ **గమనిక** : L.K. ఝా గ్రంథాలు : 1) "Mr. Red Tape"
2) Economic Stratagy for the 80's : Priorities for the Seventh Plan

## వార్షిక ప్రణాళికలు / ప్రణాళికా విరామము (1966-69)

- **1962** లో **చైనాతో యుద్ధం, 1965** లో **పాకిస్థాన్‌తో యుద్ధం, 3వ పంచవర్షప్రణాళిక చివర అనావృష్టి పరిస్థితుల** వల్ల, పంచవర్ష ప్రణాళికలను **3 సం॥లపాటు** సెలవు ప్రకటించారు. దీనినే **"ప్లాన్ హాలిడే"** అంటారు.
- 3 వ ప్రణాళిక తరువాత **3 వార్షిక ప్రణాళికల** ను అమలుచేశారు.
- ఈ 3 వార్షిక ప్రణాళికల కాలములో **6626 కోట్లు** ఖర్చు చేశారు.
- ఈ వార్షిక ప్రణాళికలను **"పిగ్మీ ప్రణాళికలు"** అని పిలుస్తారు.
- **1966** లో **హరిత విప్లవంను ఖరీఫ్ (జూన్-అక్టోబర్)** సీజన్‌లో ప్రారంభించారు.
- **1966** లో రెండవసారి **రూపాయి మూల్యహీనీకరణను** చేపట్టారు. (మొదటిసారి 1949)
- **1967** లో **పర్యాటక రంగ అభివృద్ధి** కోసం **ITDC (Indian Tourism Development Corporation)**ను ఏర్పాటుచేశారు.
- **1968** లో **వస్త్రపరిశ్రమ అభివృద్ధి కోసం NTC(National Textile Corporation)** ని ఏర్పాటుచేశారు.
- **1969** లో **నారీమన్, గాడ్గిల్ కమిటీ సిఫార్సు** ఆధారంగా **లీడ్‌బ్యాంక్** ను ఏర్పాటుచేశారు.
- **లీడ్ బ్యాంక్ ముఖ్య ఉద్దేశ్యం** : వెనుకబడిన జిల్లాలను దత్తత తీసుకుని అక్కడ బ్యాంకులను ఏర్పాటుచేసి ప్రజలకు బ్యాంకు యొక్క అలవాట్లను పెంపొందించడం.
- **ఢిల్లీ, చండీఘర్** తప్ప అన్ని ప్రాంతాలలో **లీడ్‌బ్యాంక్ పథకం** అమలులో ఉంది.

| వార్షిక ప్రణాళికల కేటాయింపులు | |
|---|---|
| **సంవత్సరం** | **మొత్తం కేటాయింపులు** |
| 1966-67 | రూ. 2165 కోట్లు |
| 1967-68 | రూ. 2085 కోట్లు |
| 1968-69 | రూ. 2376 కోట్లు |
| **మొత్తం వ్యయం** | **రూ. 6626 కోట్లు** |

☛ **గమనిక** : రూపాయి మూల్యహీనీకరణ (Rupee Devalution)

| సంఖ్య | కాలం | ఆర్థికమంత్రి |
|---|---|---|
| మొదటిసారి | 1949 జనవరి 6 | జాన్ మథాయ్ |
| రెండవసారి | 1966 సెప్టెంబర్ 1 | సచ్చింద్ర చౌదరి |
| మూడవసారి | 1991 జూన్ 1 | మన్మోహన్ సింగ్ |
| నాల్గవసారి | 1991 జూన్ 8 | మన్మోహన్ సింగ్ |

- ఇప్పటి వరకు మూల్యహీనీకరణ **4 సార్లు** చేపట్టారు. దీనివలన **ఎగుమతులు పెరిగి, దిగుమతులు** తగ్గుతాయి.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599


### ✤ 1966 తాష్కంట్ ఒప్పందం :

- **1965** లో **పాకిస్థాన్, భారత్ మధ్య యుద్ధం** జరిగిన తర్వాత యుద్ధ సంధికోసం **రష్యాలోని ఉజ్బెకిస్థాన్‌లో తాష్కెంట్** అనే ప్రదేశం వద్ద భారత ప్రధాని **లాల్‌బహదూర్‌శాస్త్రికి,** పాకిస్థాన్ ప్రధాని **ఆయూబ్‌ఖాన్‌కు** మధ్య జరిగిన ఒప్పందం.
- లాల్‌బహదూర్‌శాస్త్రికి గల బిరుదులు : **ఇండియన్ లింకన్, శాస్త్రీజీ**
- విదేశంలో మరణించిన తొలి భారత ప్రధాని : **లాల్‌బహదూర్‌శాస్త్రి**
- **ఆయూబ్‌ఖాన్** : ప్రముఖ భారతీయ రన్నర్ **మిల్కాసింగ్** ను ఇతను **"ఫ్లయింగ్‌సిక్"** అను బిరుదుతో సత్కరించారు.

## నాల్గవ పంచవర్ష ప్రణాళిక




- **కాలం : ఏప్రిల్ 1, 1969 నుండి మార్చి 31, 1974**
- నమూనా : **డి.ఆర్.గాడ్గిల్**
- ప్రణాళిక సంఘ అధ్యక్షులు : **ఇందిరాగాంధీ.**
- ఉపాధ్యక్షులు : **డి.ఆర్.గాడ్గిల్ (అశోక రుద్ర, అలెన్‌మన్నె** తయారుచేసిన నమూనా ఆధారమైనది)
- **డి.ఆర్.గాడ్గిల్ ఫార్ములా** : కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య నిధులు పంపిణీ కోసం వేసిన ఫార్ములా.
- ఇతను బ్రిటీష్ వారి పరిపాలనను భారతదేశంలో **"ఆర్థిక పీల్చివేత"** గా పేర్కొన్నాడు.
- బ్రిటీష్ వారి పరిపాలనను **'సంపద దోపిడి'**గా వర్ణించి **"Drain Theory"** ను ప్రవేశపెట్టింది : **దాదాభాయి నౌరోజీ.**



దాదాభాయి నౌరోజీ

☛ **గమనిక :** దాదాభాయి నౌరోజీకి గల బిరుదు : **Grand Oldman of India**

- ప్రాధాన్యత : **స్థిరత్వంతో కూడిన వృద్ధి మరియు ఆర్థిక స్వావలంబన.**

☛ **గమనిక :** ఆర్థిక స్వావలంబన అనగా ప్రతీ దేశానికి దిగుమతులు ఉంటాయి. దిగుమతులకు చెల్లించే డబ్బు ఆ దేశానికి ఉండాలి.

| | | | |
|---|---|---|---|
| **వ్యయం** | 1) అంచనా వ్యయం | : | 15902 కోట్లు |
| | 2) వాస్తవ వ్యయం | : | 15779 కోట్లు |
| | 3) ప్రభుత్వ పెట్టుబడి | : | 64% |
| | 4) ప్రైవేటు పెట్టుబడి | : | 36% |
| **కేటాయింపులు** | 1) వ్యవసాయం మరియు నీటిపారుదల | : | 24% (ఎక్కువ) |
| | 2) పరిశ్రమలు | : | 23% |
| | 3) రవాణా | : | 20% |
| | 4) సాంఘిక సేవలు | : | 18% |
| | 5) విద్యుత్ | : | 15% (తక్కువ) |

### నాల్గవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు

| అంశం | ఉద్దేశించిన వ్యయం (రూ.కోట్లలో) | వ్యయం శాతంగా | వాస్తవ వ్యయం (రూ.కోట్లలో) | వ్యయం శాతం |
|---|---|---|---|---|
| వ్యవసాయం మరియు నీటిపారుదల, వరద నియంత్రణ | 3815 | 24 | 3674 | 23.3 |
| శక్తి | 2448 | 15.4 | 2932 | 18.6 |
| గ్రామీణ చిన్న పరిశ్రమలు | 293 | 1.8 | 243 | 1.5 |
| ఖనిజాలు, పరిశ్రమలు | 3338 | 21.0 | 2864 | 18.2 |
| రవాణా, కమ్యూనికేషన్లు | 3237 | 20.4 | 3080 | 19.5 |
| సాంఘిక సేవలు | 2771 | 17.4 | 2986 | 18.9 |
| **మొత్తం వ్యయం** | **15942** | **100** | **15779** | **100** |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

| | | | | |
|---|---|---|---|---|
| ➳ **వృద్ధిరేటు** | : | 1) ఆశించిన వృద్ధిరేటు | : | 5.7% |
| | | 2) సాధించిన వృద్ధిరేటు | : | 3.3% |
| | | 3) తలసరి ఆదాయ వృద్ధిరేటు | : | 1% |
| ➳ **వనరుల సమీకరణ** | : | 1) దేశీయ వనరులు | : | 74% |
| | | 2) విదేశీ సహాయం | : | 13% |
| | | 3) లోటు ద్రవ్యం | : | 13% |
| ➳ **4వ ప్రణాళిక వృద్ధిరేటు తగ్గుటకు కారణం :** | | 1) ఋతుపవనాల వైఫల్యం<br>2) చమురు ధరలు పెరగటం<br>3) అధిక ద్రవ్యోల్బణ రేటు<br>4) ఇండియా, పాక్ యుద్ధం (1971) | | |

➳ 4వ ప్రణాళిక కాలంలో **'PL – 480 ఒప్పందము'** రద్దు చేసుకున్నాము.

☛ **గమనిక :** 1) PL – 480 ఒప్పందం అనగా అమెరికా దేశం నుండి గోధుమల దిగుమతులకు సంబంధించిన ఒప్పందం.
2) PL – 480 ఒప్పందం 2వ ప్రణాళికలో చేసుకున్నాము. (PL అనగా Public Law).

➳ **BOP మిగులు :** ఎగుమతులు ఎక్కువగా ఉండి దిగుమతులు తక్కువగా ఉంటే వ్యాపార శేషంలో (BOP) మిగులు ఏర్పడుతుంది.
**ఉదా :** ఎగుమతుల ద్వారా 150 కోట్లు, దిగుమతుల ద్వారా 100 కోట్ల చెల్లించాం. అయితే BOP లో మిగులు 50 కోట్లు అవుతుంది.

➳ BOP (Balance of Payment) లో మిగులు రెండు సందర్భాల్లో జరిగింది. (వ్యాపార శేషం BOP)

1972-73 : **104 కోట్లు**

1976-77 : **69 కోట్లు**

➳ **BOP లోటు :** ఎగుమతులు తక్కువ దిగుమతులు ఎక్కువగా ఉంటే **BOP** లోటు ఏర్పడుతుంది.
**ఉదా :** ఎగుమతుల ద్వారా 200 కోట్ల దిగుమతుల ద్వారా చెల్లింపులు 250 కోట్ల అయితే BOP లో లోటు 50 కోట్లు అవుతుంది.

### ✤ లక్ష్యాలు :

➳ వార్షిక వృద్ధిరేటు **5.7%** సాధించటం.

➳ ధరలు పెరుగుదలను నియంత్రించటం.

➳ **'PL – 480'** క్రింద ఆహార ధాన్యాల దిగుమతులను నిలుపు చేసి ప్రణాళికా చివరి నాటికి విదేశీ సహాయాన్ని సగానికి తగ్గించుకోవడం ద్వారా **'స్వావలంబన'** సాధించటం.

➳ ఉపాధి కల్పన ద్వారా **సామాజిక న్యాయం** మరియు **సమానత్వం** సాధించటం.

➳ ఎగుమతుల వృద్ధిరేటును **7%** కు పెంచి, ఆ రేటును సుస్థిరపరచడం.

➳ ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలను సమర్థవంతంగా నిర్వహించి **'లాభాలు'** గడించే విధంగా చేయడం.

➳ **భూసంస్కరణలను**, ఇతర ప్రభుత్వ విధానాలను అమలుపరచడానికి **సహకార సంస్థలు**, ఇతర సంస్థల సహకారాన్ని ఉపయోగించుకోవడం.

### ✤ నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

➳ 1969 జూలై 19 న **'హజారియా కమిటీ'** సిఫార్సుల ఆధారంగా బ్యాంకుల మూలధనం **'50 కోట్లు'** పైబడిన **"14 బ్యాంక్"** లను **జాతీయం** చేయడం జరిగింది.

☛ **గమనిక :** 1) దీనిలో పెద్ద బ్యాంక్ : **పంజాబ్ నేషనల్ బ్యాంక్**
2) చిన్న బ్యాంక్ : **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

➳ **1980** లో **200 6** కోట్ల పైబడిన మూలధనం కల్గిన **బ్యాంకులను కూడా జాతీయం** చేసింది.

➳ **'ఇందిరాగాంధీ'** జాతీయం చేసిన మొత్తం బ్యాంకుల సంఖ్య : **20**

➳ ప్రస్తుతం ఉన్న జాతీయం చేసిన బ్యాంకుల సంఖ్య : **19**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 8985095599

- **పంజాబ్ నేషనల్ బ్యాంక్** లో **1993** లో **'న్యూ ఇండియా బ్యాంక్'** ను విలీనం చేయటం వలన ప్రస్తుతం **19 బ్యాంక్‌లు** కలవు.
- ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ బ్యాంక్‌ల సంఖ్య : **26** (19 + 6 + 1) (6 - SBI గ్రూప్ బ్యాంక్‌లు, 1 - IDBI బ్యాంక్)
- **1969** లో **ఏకస్వామ్య సంస్థలను** నియంత్రించుటకు **మహల్‌నోబిస్** మరియు **దత్ కమిటీ** సిఫార్సుల ఆధారంగా **MRTP యాక్ట్** ఏర్పాటుచేశారు.
- **1970** లో **MRTP (Monopoly Restrictive Trade Practices act)** అమలులోకి వచ్చింది.
- **1970** లో **HUDCO (Housing Urban Development Corporation)** ను ఏర్పాటుచేశారు.
- **1970** లో రాజభరణాలు రద్దు చేయబడ్డాయి. (26వ రాజ్యాంగ సవరణ)
- **1970** లో **వర్గీస్ కురియన్** నేతృత్వంలో **'గుజరాత్'**లోని **'ఆనంద్'** పట్టణంలో **'శ్వేత విప్లవం'** ప్రారంభం. పాల ఉత్పత్తుల పెరుగుదలకు సంబంధించినది.
- **AMUL** (Anand Milk Unit Limited) గల ప్రదేశం : **ఆనంద్ (గుజరాత్)**
- **1970** లో **గ్రామీణ ప్రాంతం**లో ఉపాధిని పెంచుటకు గ్రామీణ పనుల కార్యక్రమం (Rural Work Programme) ను ప్రారంభించారు.
- **1971** లో **రష్యా** సహకారంతోనే **'విశాఖ ఉక్కుకర్మాగారం'** కూడా ప్రారంభించబడింది.
- **1971** లో **ఖాయిలా పడిన పరిశ్రమలకు ఋణాలను** ఇచ్చుటకు గాను **IRCI (Industrial Reconstruction Corporation of India)** ని ఏర్పాటుచేశారు.

> ☛ **గమనిక :** 1985లో IRCI ని IRBI (Industrial Reconstruction Bank of India) గా మార్చారు.

- **1997** లో IRBI ని IIBI (Industrial Investment Bank of India) గా మార్చారు.
- ఖాయిలాపడిన పరిశ్రమ అనగా ఒక కంపెనీ యొక్క ఆస్తుల విలువ కంటే అప్పుల విలువ ఎక్కువగా ఉన్నట్లయితే అటువంటి పరిశ్రమలను ఖాయిలా పడిన పరిశ్రమలు అంటారు.

> ☛ **గమనిక :** 1) IRCI - 1971 (Industial Re-Construction Corporation Of India)
> 2) IRBI - 1985 (Industial Re- Construction Bank Of India)
> 3) IIBI - 1997 (Industial Investiment Bank Of India)

- **1971** లో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మండలి **(North - Eastern Council)** ని ఏర్పాటుచేశారు.
- **1971** లో **రాష్ట్ర ఆదాయము (Gross State Domestic Product)** ని అంచనా వేయుటకు **DES (Directarate of Economic Statistical)** ను 'హైదరాబాద్'లో ఏర్పాటుచేశారు.
- **1971 లో భారత్, పాక్** మధ్య యుద్ధం జరిగింది.

> ☛ **గమనిక :** 1) 1971 డిసెంబర్ 16న షేక్ ముజఫర్ రెహ్మాన్ కృషి ఫలితంగా బంగ్లాదేశ్ అనే కొత్త దేశం ఏర్పడింది.
> 2) షేక్ ముజఫర్ రెహ్మాన్‌కు గల బిరుదు : **బంగాబంధు.**
> 3) షేక్ ముజఫర్ రెహ్మాన్ స్థాపించిన పార్టీ : **అవామీలీగ్**
> 4) షేక్ ముజఫర్ రెహ్మాన్ కుమార్తె పేరు : **షేక్ హసీనా (ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రధాని)**
> 5) బంగ్లాదేశ్ విమోచనా దినోత్సవం : **డిసెంబర్ 16**

- **1972** లో **విచక్షణాత్మక వడ్డీరేటు (DIR)** ప్రవేశపెట్టుట.
- **1972-73** లో మహారాష్ట్రలో **"ఉపాధిహామీపథకం" (EGS)** ప్రారంభించబడింది. ప్రస్తుతం ఇది **"మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం"** (MGNREGP) గా మారింది.
- **1972 లో** సాధారణ బీమా పథకం (GIC - Genaral Insurance Corporation) జాతీయంచేశారు.
- చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ : **Alice Vaidyan**
- G.I.C. website : **www.gicofindia.com**

> ☛ **గమనిక :** 1) **GIC - 1978** నుంచి అమలులోనికి వచ్చింది.
> 2) దీని ముఖ్య ఉద్దేశ్యం : **ఆస్తినష్టం సంభవిస్తే బీమా కల్పిస్తుంది.**
> 3) దీని ప్రస్తుత చైర్మన్ : **Alice Vaidyan**
> 4) దీనికి **4 అనుబంధ బీమా కంపెనీలు** ఉన్నాయి.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

| S.No. | Company | Head Quarter | Established Year | C & C.M.D | Website |
|---|---|---|---|---|---|
| 1. | National Insurance Company | Kolkata | 1906 | K. Sanath Kumar | www.nationalinsuranceindia.com |
| 2. | United Insurance Company | Chennai | 1938 | Sri A. Hoda | uiic.co.in/home |
| 3. | Oriental Insurance Company | New Delhi | 1947 | Mr.Balwanth Singh & Mr.Gopakumar | www.orientialinsurance.org.in |
| 4. | New India Assurance Companey | Mumbai | 1919 | G.Srinivasan | www.newindia.co.in |

- పై **4 కంపెనీలను 2000** సం॥లో కలిపి **GIPSA (General Insurance Public Sector Association)** గా ఏర్పాటుచేశారు.
- **ముఖ్య ఉద్దేశ్యం :** బలహీనవర్గాల వారికి విధించే వడ్డీరేట్లు తక్కువగా ఉండాలి.
- **1972** లో **'వన్యప్రాణి సంరక్షణ చట్టం'**ను ఏర్పాటుచేశారు.
- **1972** లో ఇందిరాగాంధీ, జుల్ఫీకర్ ఆలీభుట్టోల మధ్య సిమ్లా ఒప్పందం జరిగింది.

**జుల్ఫీకర్ ఆలీభుట్టో :**

1) ఇతను స్థాపించిన పార్టీ పేరు : **పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ** (PPP)
2) ఇతని కుమార్తె పేరు : **బెనజీర్‌భుట్టో**
3) బెనజీర్‌భుట్టోకు గల బిరుదు : **తూర్పుదేశాల కూతురు** (Daughter of East)
4) బెనజీర్‌భుట్టో కుమారుడు పేరు : **బిలావల్ భుట్టో** (ప్రస్తుత PPP అధ్యక్షుడు)


బెనజీర్‌భుట్టో

- **1972-73** లో **CSRE (Crash Scheme Rural Employement)** పథకమును ప్రవేశపెట్టారు.
- **దీని ముఖ్య ఉద్దేశ్యం :** ప్రతీ జిల్లాలో **1000 మందికి 10 నెలలు** ఉపాధి కల్పించడం.
- **1973** లో **'మహారాష్ట్ర ఉపాధి హామీ పథకం'**ను ప్రవేశపెట్టారు.
- **1973** లో విదేశీ పెట్టుబడులను నియంత్రించుటకు **"విదేశీమారక ద్రవ్య నియంత్రణ చట్టం (Foreign Exchange Regulation Act)"** ను ప్రవేశపెట్టారు.
- FERA ను FEMA (Foreign Exchange Management Act) గా మార్చాలని 1988లో నిర్ణయించారు.
- 1999 లో FERA ను FEMA గా మార్చారు.

☛ **గమనిక :** FEMA అమలులోనికి వచ్చిన సంవత్సరం : **2000**

✣ **ముఖ్య ఉద్దేశ్యం :**

- విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించేది : **FEMA**
- విదేశీ పెట్టుబడులను నియంత్రించేది : **FERA**
- **1973** లో **కరువు ప్రాంతాల అభివృద్ధి కోసం DPAP (Drought Prone Area Programme)** ను ప్రవేశపెట్టారు.
- దేశవ్యాప్తంగా **16 రాష్ట్రాలు, 182 జిల్లాలను** ఎంపిక చేశారు. **ఆంధ్రప్రదేశ్** నుండి **11 జిల్లాలు** ఎంపిక అయ్యాయి.
- ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు **'50 : 50 నిష్పత్తి'**లో భరిస్తాయి.
- **1973** లో **ఉపాంత రైతులను** ఆదుకోవడానికి **MFAL (Marginal Formers Agriculture Labour Agency)** పథకాన్ని ఏర్పాటుచేశారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

☛ **గమనిక :** 1) ఉపాంత రైతు అనగా : **ఒక హెక్టారు కంటే తక్కువ భూమి కలిగి ఉండేవారు.**
2) 1 హెక్టారు : **2½ ఎకరాల భూమి.**

- **1973** లో **చిన్నరైతుల అభివృద్ధి** కోసం **"SFDA (Small Farmers Development Agency)"** ని ఏర్పాటుచేశారు.
- చిన్నరైతులు అనగా **1 హెక్టార్ నుంచి 2 హెక్టారుల** లోపు భూమిని కలిగి వుండేవారు.
- **1974** లో **ఇనుము, ఉక్కు కర్మాగారాలను,** నియంత్రించుటకు **"SAIL (Steel Authority of India Limited)"** ను **'న్యూఢిల్లీ'**లో ఏర్పాటుచేశారు.


**P.K సింగ్**

☛ **గమనిక :** SAIL ప్రస్తుత చైర్మన్ : **P.K సింగ్**

- **1974** లో కేంద్రం నిర్దేశించిన వెనుకబడిన ప్రాంతాలలో భారీ ప్రాజెక్టుల ద్వారా సాగునీటి వసతి కల్పించుటకు **"CADP (Command Area Development Programme)"** ను ప్రవేశపెట్టారు.

☛ **గమనిక :** 1) **గరీబీ హఠావో - దేశ్ బచావో** (1971) అనే నినాదాన్ని ఇచ్చిన ప్రధాని : **ఇందిరాగాంధీ**
2) **గరీబీ హఠావో** అనగా **"పేదరికంను పారద్రోలటం"**

- **1974** మే **18**న **'రాజస్థాన్'** లోని **'థార్ ఎడారి'**లో **'ఫోఖ్రాన్'** అనే ప్రదేశం వద్ద **మొదటిసారిగా అణుపరీక్షలు** నిర్వహించారు. దీని సంకేతం పేరు : **బుద్ధుడు నవ్వాడు. (Buddha is Laughing)**

✤ **ఫలితాలు :**

- వృద్ధిరేటు లక్ష్యం **5.7** కాగా సాధించినది **3.3.**
- **1972-73** సం॥లో మొదటిసారిగా **Balance of Trade** లో మిగులు కనిపించింది.

✤ **వైఫల్యాలు :**

- **1971** లో **పాకిస్థాన్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ కాందిశీకుల భారం, చమురు ధరలు పెరుగుదల, చివరి 3 సంవత్సరములు వాతావరణం అనుకూలంగా లేకపోవడం, విద్యుత్‌కొరత, పారిశ్రామిక అశాంతి** వలన ఆశించిన వృద్ధి సాధించలేకపోయాము.

## ఇందిరాగాంధీ (19-11-1917 నుండి 31-10-1984)



- ఈమె **1917 నవంబరు, 19**న జన్మించింది.
- **'నవంబర్, 19'** న ఈమె జన్మదినోత్సవాన్ని **"జాతీయ సమైక్యతా దినోత్సవం"**గా జరుపుకుంటారు.
- **బిరుదులు :**
  1) భారతదేశపు ఉక్కు మహిళ (Iron Lady of India)
  2) ప్రియదర్శిని
  3) దుర్గామాతా అని వాజ్‌పేయి సంభోధించారు.
- ప్రపంచ ఉక్కు మహిళ : **మార్గరేట్ థాచర్** - ఈమె **'బ్రిటన్'** దేశానికి **'మొదటి మహిళా ప్రధాని'** (బ్రిటన్ దేశ రెండవ మహిళా ప్రధాని : థెరిస్సామే)

☛ **గమనిక :** ప్రపంచ మొదటి మహిళా ప్రధాని : సిరిమావో బండారనాయికే (1960-65) (శ్రీలంక)

- మార్గరేట్ థాచర్ మరణించిన సంవత్సరం : **2012**
- **ఏంజెలా మెర్కల్ :** ఈమె **'జర్మనీ దేశపు ఉక్కు మహిళ'**, ఈమె ప్రస్తుత జర్మనీదేశ **'ఛాన్స్‌లర్'**. ఫోర్బ్స్ పత్రిక 2014లో విడుదలచేసిన ప్రపంచ శక్తివంతమైన మహిళలలో మొదటి స్థానంలో ఉంది.
- **ఎలెన్ జాన్ షర్లీఫ్ :** ఈమె **ఆఫ్రికాఖండపు ఉక్కు మహిళ**, ఈమె **'లైబీరియా'** కు ప్రధానిగా చేసింది. లైబీరియాలో ఇనుము ఎక్కువ దొరుకుతుంది.
- **మెరేలా ఎస్టెనాఫెరాన్** - ఈమె **"అర్జెంటీనా దేశపు ఉక్కు మహిళ"**.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 89850 95599

- **ఇందిరాగాంధీ నినాదాలు :**
  1) **1971** లో **"గరీబీ హఠావో"** 4వ పంచవర్షప్రణాళికలో భాగంగా ఇచ్చింది.
  2) **పొదుపు లేనిదే దేశానికి ఎదుగుదల లేదు.**
  3) ఈమె అక్టోబర్, 30న **"జాతీయ పొదుపు దినోత్సవం"** జరుపుకోవాలని ప్రకటించింది.
  4) ఈమె ఆత్మకథ : **మై ట్రూత్**
  5) ఈమె సమాధిపేరు : **శక్తిస్థల్**
- **1977** ఎన్నికలలో ఇందిరాగాంధీ **రాజ్‌నారాయణ్** చేతిలో ఓడిపోయింది. ఉత్తరప్రదేశ్‌లోని **రాయ్‌బరేలీ** నియోజకవర్గం నుండి పోటీ చేసింది.
- **1984** లో పంజాబ్‌లోని **అమృత్‌సర్** స్వర్ణదేవాలయంలో తీవ్రవాదులను ఏరివేయుటకు ఇందిరాగాంధీ చేపట్టిన ఆపరేషన్ పేరు : **ఆపరేషన్ బ్లూస్టార్.**
- ఆపరేషన్ బ్లూస్టార్ సందర్భంగా సిక్కు మతస్థులు ఇందిరాగాంధీని హత్యచేసిన సంవత్సరం : **అక్టోబర్ 31, 1984.**
- ఇందిరాగాంధీ హత్యపై విచారణకు వేయబడిన కమీషన్ : **టక్కర్ నటరాజన్ కమీషన్**
- ఇందిరాగాంధీ హత్య అనంతరం దేశంలో జరిగే అల్లర్లపై (సిక్కుల ఊచకోత) వేయబడిన కమీషన్ : **నానావతి కమీషన్.**

☛ **గమనిక : ఉక్కు మహిళలు :**

| | | |
|---|---|---|
| 1) భారతదేశపు ఉక్కు మహిళ | : | **ఇందిరాగాంధీ** |
| 2) ప్రపంచ ఉక్కు మహిళ | : | **మార్గరేట్ థాచర్ (బ్రిటన్)** |
| 3) జర్మనీ దేశపు ఉక్కు మహిళ | : | **ఏంజెలా మెర్కల్ (జర్మనీ)** |
| 4) ఆఫ్రికాఖండపు ఉక్కు మహిళ | : | **ఎలెన్ జాన్ షర్లీఫ్ (లైబీరియా)** |
| 5) అర్జెంటీనాదేశ ఉక్కు మహిళ | : | **మెరేలా ఎస్టెనా ఫెరాన్ (అర్జెంటీనా)** |

## ఐదవ పంచవర్ష ప్రణాళిక






సి.సుబ్రహ్మణ్యం

- **కాలం : ఏప్రిల్ 1, 1974 నుండి మార్చి 31, 1979**
- నిర్ణయించిన కాలం కన్నా **ఒక సంవత్సరం ముందుగా రద్దు చేయబడిన ప్రణాళిక.**
- సమూనా : **D.P ధర్**
- సలహాలు ఇచ్చినది : **సి.సుబ్రహ్మణ్యం**
- ప్రణాళికా సంఘ అధ్యక్షులు : **ఇందిరాగాంధీ**
- ఉపాధ్యక్షులు : **P.N హక్సర్**
- ప్రాధాన్యత : **పేదరిక నిర్మూలన మరియు ఆర్థిక స్వావలంబన**

| | | | | |
|---|---|---|---|---|
| **పెట్టుబడి వ్యయం** | : | 1) అంచనా వ్యయం | : | 37,250 కోట్లు |
| | | 2) వాస్తవ వ్యయం | : | 39,426 కోట్లు |
| | | 3) ప్రభుత్వ పెట్టబడి | : | 70% |
| | | 4) ప్రైవేటు పెట్టుబడి | : | 30% |
| **కేటాయింపులు** | : | 1) పరిశ్రమలు | : | 26% (అత్యధికం) |
| | | 2) వ్యవసాయ మరియు నీటి పారుదల | : | 22% |
| | | 3) విద్యుత్ | : | 19% |
| | | 4) రవాణా | : | 18% |
| | | 5) సాంఘిక సేవలు | : | 17% (అతి తక్కువ) |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 99850 95599

### ఐదవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు

| అంశం | కేటాయింపులు (కోట్ల రూ॥లలో) | శాతంగా |
|---|---|---|
| వ్యవసాయం, నీటిపారుదల, వరదల నిరోధం | 8742 | 22.2 |
| శక్తి | 7400 | 18.8 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 9581 | 24.3 |
| రవాణా - ప్రసార సౌకర్యాలు | 6870 | 17.4 |
| సాంఘిక సేవలు | 6833 | 17.3 |
| **మొత్తం వ్యయం** | **39,426** | **100** |

- **వృద్ధిరేటు** : 1) ఆశించినది : 4.4% (మొదట 5.5% గా నిర్ణయించి తరువాత తగ్గించారు)
  2) సాధించినది : 4.8%
  3) తలసరి ఆదాయ వృద్ధిరేటు : 2.7%
- **వనరుల సమీకరణ** : 1) దేశీయ వనరులు : 82%
  2) విదేశీ సహాయం : 15%
  3) లోటు ద్రవ్యం : 3%

☛ **గమనిక :** 5వ ప్రణాళికకు గల పేరు : **పేదరికపు ప్రణాళిక**

### ✣ లక్ష్యాలు :

- **పేదరిక నిర్మూలన.**
- **ఆర్థిక అభివృద్ధిని** వేగవంతం చేయడం.
- **ప్రాంతీయ అసమానతలను** తొలగించటం.
- **భూ సంస్కరణల అమలు** ద్వారా **వ్యవసాయ రంగ స్థితిగతులు** మెరుగుపరచడం.
- **చిన్న తరహా పరిశ్రమలను** ప్రోత్సహించడం.
- స్థూల జాతీయోత్పత్తిని **5.5%** నికి పెంచడం.
- **సాంఘిక సంక్షేమ సౌకర్యాలను** విస్తరించడం.
- **నిత్యవసర వస్తువులను** సేకరించి **అల్పాదాయ వర్గాల** వారందరికీ **చౌకధరల డిపోల** ద్వారా **పంపిణీ** చేయడం.
- **వ్యవసాయం, మౌలిక పరిశ్రమల** ప్రత్యేక సౌకర్యాలను కల్పించడంతో పాటు వినియోగ వస్తువుల పరిశ్రమలకు ప్రాతినిధ్యాన్ని కల్పించడం.

### ✣ ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- **1974-75** లో గ్రామీణ ప్రజలకు కనీస అవసరాలైన **సాగునీరు, విద్య, స్వేచ్ఛ** మొదలగు సౌకర్యాలు కల్పించుటకు **"కనీస అవసరాల కార్యక్రమం"** (MNP- Minimum Needs Programme) ను ప్రారంభించారు.
- **1975 అక్టోబర్ 2 "నరసింహం మరియు సరయూ కమిటీ"** సిఫార్సుల ఆధారంగా **మొదట 5 గ్రామీణ బ్యాంకులను** ఏర్పాటుచేశారు.
- ప్రస్తుతం వీటి సంఖ్య **56** కు పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో **3** కలవు.
  1) సప్తగిరి గ్రామీణ బ్యాంక్ : **చిత్తూరు**
  2) ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ : **కడప**
  3) చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ : **గుంటూరు**

☛ **గమనిక :** గ్రామీణ బ్యాంకుల ముఖ్య ఉద్దేశ్యం : **ఉపాంత రైతులు, చిన్నరైతులుకు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తుల వారికి మాత్రమే ఋణాలను కల్పించుట.**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

- **1975** లో గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం **ITDA (Integrated Tribal Development Agency)** ఏర్పాటుచేశారు.
- **1975** లో **ICDS (Integrated Child Development Scheme)** ఏర్పాటుచేశారు.

☛ **గమనిక** : ICDS ముఖ్య లక్ష్యం : **గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించుట.**

- **1975** లో **NTPC (National Thermal Power Corporation)** ని **'న్యూఢిల్లీ'** లో ఏర్పాటుచేశారు.
- **1975** లో **CIC (Coal India Company)** ని **'న్యూఢిల్లీ'** లో ఏర్పాటుచేశారు.
- **1975** లో ఈ ప్రణాళికా కాలంలోనే మన దేశంలో **"అంతరంగిక అత్యవసర పరిస్థితి"** విధించారు.
- **1975 జూలై 1** న పేదరికంను తగ్గించుటకు **ఇందిరాగాంధీ 20 సూత్రాల కార్యక్రమము (TPP - Twenty Points Programme)** ను ప్రారంభించారు.
- దీనిని ఇప్పటి వరకు **1982, 1986, 2006** లలో మొత్తం **3 సార్లు** సవరించారు.

☛ **గమనిక** : TPP పథకం అమలుచేయుటలో ఎంపికైన ఉత్తమ రాష్ట్రం : **గుజరాత్**

**20 సూత్రాలు**

1. పేదరిక నిర్మూలన
2. ప్రజల జీవన ప్రమాణమును పెంచటం.
3. కిసాన్ మిత్ర
4. కార్మిక సంక్షేమము
5. ఆహారభద్రత
6. గృహవసతి
7. త్రాగునీరు
8. ఆరోగ్యం
9. విద్య
10. ఎస్.సి., ఎస్.టి, బి.సి., మైనారిటీల సంక్షేమం
11. మహిళా ప్రగతి
12. శిశుసంక్షేమం
13. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి
14. యువశక్తిని ప్రోత్సాహించుట
15. మురికివాడల అభివృద్ధి
16. గ్రామాలలో రోడ్లు
17. గ్రామీణ విద్యుత్
18. ఈ-పరిపాలన
19. పేదవానికి వస్త్రాల పంపిణీ
20. వృద్ధులకు పెన్షన్

- **1975** లో ఇందిరాగాంధీ ప్రభుత్వం హయాంలో అప్పటి రాష్ట్రపతి **'ఫకృద్దీన్ ఆలీ అహ్మద్'** ఇందిరాగాంధీ సూచనల మేరకు **"అంతరంగిక అత్యవసర పరిస్థితి"** ని **ప్రకరణ 352** ప్రకారం విధించారు.
- **1976** సెప్టెంబర్‌లో ఈ ప్రణాళిక ముసాయిదాను **ఎమర్జన్సీ (1975)** కారణంగా **"జాతీయాభివృద్ధి మండలి"** ఆలస్యంగా ఆమోదించింది.
- **1976** లో **'సామాజిక అడవుల కార్యక్రమము'**ను ప్రారంభించారు.
- **1976** లో **APTDC (Andhra Pradesh Tourism Development Corporation)**, **కాకతీయ** మరియు **నాగార్జున విశ్వవిద్యాలయాలు** ప్రారంభమయ్యాయి.
- **1976** లో **"మొదటి జాతీయ జనాభా విధానం" (INPP-Indian National Population Policy)** ప్రకటన చేశారు.
- **1976** లో **'నిర్భంద కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని'** ప్రారంభించారు.
- **1977** లో వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ పేదవారికి ఉపాధిని కల్పించుటకు **పనికి ఆహార పథకము (Food for Work)** ను ప్రవేశపెట్టారు.
- **1977** లో ప్రైవేటు రంగంలో **రెండవ అతిపెద్ద బ్యాంక్ HDFC (Housing Development Finance Corporation)** ని ఏర్పాటుచేశారు.
- **1977** లో **హైదరాబాద్** లోని **రాజేంద్రనగర్** లో **"జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ"**ను (NIRD) ఏర్పాటు చేశారు.
- **1977** లో **జనతాపార్టీ పారిశ్రామిక తీర్మానమును** ప్రకటించింది. ఈ తీర్మానము **చిన్నతరహా కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యత** ఇచ్చింది. ఈ తీర్మానం మేరకు దేశంలో **నిరంతర ప్రణాళికలను** ప్రవేశపెట్టారు.
- **1977** లో ఎడారి ప్రాంతాలలో ఉపాధిని కల్పించుటకు **ఎడారి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం DDP (Desert Development Programme)** ను దేశవ్యాప్తంగా **7 రాష్ట్రాలు, 40 జిల్లాలలో** ప్రవేశపెట్టారు.
- ఈ ప్రణాళికా కాలంలోనే **"చమురు సంక్షోభం"** సంభవించింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 98850 95599

☛ **గమనిక :** 1) DDP క్రింద ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన జిల్లా : **అనంతపురం**
2) DDP పథకానికి అయ్యే ఖర్చు కేంద్ర, రాష్ట్రాలు **75 : 25** నిష్పత్తిలో భరిస్తాయి.

- **1977** లో **అసైన్డ్ భూముల చట్టమును** ఆమోదించారు. అనగా ప్రభుత్వము పేదవానికి ఇచ్చే భూములను క్రయ విక్రయాలు జరపరాదు. ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం దేశంలో భూమిలేని పేదవారు లేకుండా చేయటం
- **1977** లో పేదవారి కోసం **రాజస్థాన్** ప్రభుత్వం **'అంత్యోదయ పథకాన్ని'** ప్రవేశపెట్టింది. దీనిని **2000, డిసెంబర్ 25 నుండి "అంత్యోదయ అన్న యోజన"** గా పిలుస్తున్నారు.
- ఈ పథకం క్రింద దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు **'35 కిలోల బియ్యం'** అందిస్తారు.

☛ **గమనిక :** 1) 5వ ప్రణాళిక ప్రారంభంలో ప్రధానమంత్రి : **ఇందిరాగాంధీ.**
2) ఈ ప్రణాళిక చివరలో ప్రధానమంత్రి : **మొరార్జీదేశాయ్.**


✣ **విశేషాలు :**

- **భారీపరిశ్రమల వ్యూహం** నుండి **వేతన వస్తునమూనాకు మారింది. ఇది మహల్‌నోబిస్ నమూనాకు** భిన్నమైనది.
- జనతాప్రభుత్వం **5వ ప్రణాళిక (1974-79) ను ఒక సంవత్సరం ముందుగానే అనగా 1978**లో రద్దుచేసింది.


☛ **గమనిక :** భారతదేశ పంచవర్ష ప్రణాళికల చరిత్రలో ఒక సంవత్సరం ముందుగా రద్దు చేయబడిన ప్రణాళిక : **5వ ప్రణాళిక**

- ఈ ప్రణాళిక వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉపాధి అవకాశాల మెరుగుదలకు కృషిచేసింది.

## నిరంతర ప్రణాళికలు (ROLLING PLANS) - (1978-80)


మొరార్జీదేశాయ్

- **కాలం : 1978 ఏప్రిల్ 1 నుంచి 1980 మార్చి 31.**
- పంచవర్ష ప్రణాళికలను రద్దుచేసి నిరంతర ప్రణాళికలను ప్రవేశపెట్టిన ప్రధాని : **మొరార్జీదేశాయ్.**
- నిరంతర ప్రణాళికా సంఘ అధ్యక్షుడు : **మొరార్జీదేశాయ్**
- ఉపాధ్యక్షుడు : **లక్డావాలా**
- భారతదేశంలో నిరంతర ప్రణాళికలను ప్రవేశపెట్టిన ఆర్థికవేత్త : **లక్డావాలా**
- నిరంతర ప్రణాళికల రూపకర్త : **స్వీడన్ దేశస్థుడైన గున్నార్ మిర్డాల్**
- గున్నార్ మిర్డాల్ ప్రచురించిన గ్రంథం : **ఏషియన్ డ్రామా**
- గున్నార్ మిర్డాల్ **"Asian Drama"** అనే తన గ్రంథంలో భారత ఆర్థికవ్యవస్థలను క్రింది విధంగా వ్యాఖ్యానించారు. **"భారతదేశం రత్నగర్భ కాని భారతీయులు మాత్రం గర్భ దరిద్రులు". (India is Rich Country with poor people) "భారతదేశంలో వ్యవసాయం ఋతుపవనాలతో జూదం వంటిది". (Indian Agriculture is a Gambling with Monsoons).**


గున్నార్ మిర్డాల్

- నిరంతర ప్రణాళికలను అమలుచేసిన మొదటి దేశం : **నెదర్లాండ్**
- గడిచిన సంవత్సరమును వదిలివేస్తూ రాబోయే సంవత్సరాన్నికలుపుతూ నిరంతరం కొనసాగే ప్రణాళికను **"నిరంతర ప్రణాళిక (రోలింగ్ ప్లాన్) / చుట్టబడిన ప్రణాళిక / బంగారు ప్రణాళిక"**లు అంటారు.
- ఎప్పుడు చూసినా **5 సం।లు** కనిపిస్తూ ప్రతీ సంవత్సరం మారుతున్న ప్రణాళికలను **"నిరంతర ప్రణాళికలు"** అంటారు.

**నిరంతర ప్రణాళికలకు ఉదాహరణ :**
1) 1978-83
2) 1979-84
3) 1980-85
4) 1981-86
5) 1982-87

- భారతదేశంలో నిరంతర ప్రణాళికలు అమలులో ఉన్న కాలం : **1978-80**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 8985095599

- **1980 లో జనతా ప్రభుత్వం** అధికారం కోల్పోవడం వలన **ఇందిరాగాంధీ 1980 లో నిరంతర ప్రణాళికలను రద్దుచేసి పంచవర్ష ప్రణాళికలను** ప్రవేశపెట్టింది.

### ✣ నిరంతర ప్రణాళికల కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- **1978 లో జిల్లా పారిశ్రామిక కేంద్రాలు DIC (District Industrial Centres)** ఏర్పాటుచేశారు.
- DIC ముఖ్య ఉద్దేశ్యం : **జిల్లాస్థాయిలో పరిశ్రమలు స్థాపించే వారికి సలహాలు, బ్యాంకు నుంచి ఋణాలు, పరిశ్రమ అనుమతులు లభిస్తాయి.**
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో **23 జిల్లాలకు DIC** లు కలవు.
- **1978** లో **IRDP (Integrated Rural Development Programme)** ను ప్రయోగాత్మకముగా **2300 బ్లాక్‌లలో** ప్రవేశపెట్టారు.
- **1980 అక్టోబర్ 2** దేశవ్యాప్తంగా **5011 బ్లాక్‌లలో** ప్రారంభించారు.
- **IRDP ముఖ్య ఉద్దేశ్యం : గ్రామీణ అభివృద్ధి ద్వారా పేదరిక నిర్మూలన.**
- **IRDP** పథకం అమలుకు అయ్యే ఖర్చులో కేంద్ర, రాష్ట్రాల వాటా : **50 : 50 నిష్పత్తి**

☛ **గమనిక :** IRDP పథకాన్ని అమలుచేయడం వలన 48% వున్న పేదరికమును 37% కి తగ్గించబడింది.

### ✣ TRYSEM (Training for Rural Youth Self Employement) 1979 :

- స్వయంసమృద్ధి పేదరిక నిర్మూలనా పథకాలలో మొదటిసారిగా ప్రారంభించిన పథకం : **TRYSEM**
- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న గ్రామీణులలో విద్యావంతులైన 18-35 సం॥ యువకులకు స్వయంఉపాధి కోసం **'స్టైఫండ్'** తో కూడిన శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకొన్న యువకులకు **DRDA (District Rural Development Agency)** ద్వారా సబ్సిడీతో కూడిన ఋణసౌకర్యం కల్పించబడుతుంది. దీనికయ్యే ఖర్చు కేంద్ర రాష్ట్రాలు **50 : 50** నిష్పత్తిలో భరిస్తాయి.
- **1999 ఏప్రిల్ 1** నుండి ఈ పథకాన్ని **SJSY (Swarna Jayanthi Swarajgar Yojana)** లో విలీనం చేశారు.
- **1979** లో **ప్రణాళికా సంఘం** పేదరికమును నిర్వచించింది.
- **గ్రామీణ ప్రాంతం**లో ఒక వ్యక్తి ఒక రోజుకు **2400 క్యాలరీల** ఆహారం తీసుకోవాలి. **పట్టణాలలో** అయితే **2100 క్యాలరీల ఆహారం** తీసుకోవాలి. ఇంతకంటే తక్కువ ఆహారం తీసుకున్నవారందరినీ **పేదవారు** అని నిర్వచించినది.
- ఈ నిర్వచనం రూపొందించినవారు : **NIN (National Institute of Nutrition) - Hyderabad**
- **ICMR (Indian Council for Medical Research)** గల ప్రదేశం : **New Delhi**


## ఆరవ పంచవర్ష ప్రణాళిక (1980-85)



ఎన్.డి.తివారీ

- **కాలం : ఏప్రిల్ 1, 1980 నుండి మార్చి 31, 1985**
- రెండుసార్లు రూపొందించబడిన ప్రణాళిక.
- ఈ ప్రణాళికను **"నిరుద్యోగ నిర్మూలన పథకం"** ప్రణాళిక అంటారు.
- **అధ్యక్షులు :** ఇందిరాగాంధీ
- **ఉపాధ్యక్షులు :** ఎన్.డి.తివారీ, వై.బి.చవాన్

☛ **గమనిక :** 1) రెండు రాష్ట్రాలకు ఒకేసారి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఏకైక వ్యక్తి : **ఎన్.డి.తివారీ**
**(ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ - నవంబర్ 9, 2000)**
2) భారతదేశపు మొట్టమొదటి ప్రతిపక్షనేత : **వై.బి.చవాన్**




వై.బి.చవాన్

- **నమూనా :** లక్డావాలా.
- **ప్రాధాన్యత :** నిరుద్యోగ నిర్మూలన.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 89850 95599

| | | | |
|---|---|---|---|
| ➳ **పెట్టుబడి** | : 1) అంచనా వ్యయం | : | 97,500 కోట్లు |
| | 2) వాస్తవ వ్యయం | : | 1,09,290 కోట్లు |
| | 3) ప్రభుత్వ పెట్టుబడి | : | 61% |
| | 4) ప్రైవేటు పెట్టుబడి | : | 39% |
| ➳ **కేటాయింపులు** | : 1) ఇంధనము శక్తి | : | 28% |
| | 2) వ్యవసాయము | : | 24% |
| | 3) సాంఘిక సేవలు | : | 16% |
| | 4) రవాణా | : | 16% |
| | 5) పరిశ్రమలు మరియు సమాచారం | : | 16% |

**ఆరవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు**

| అంశం | ఉద్దేశించిన వ్యయం (రూ.కోట్లలో) | వ్యయం శాతం | వాస్తవ వ్యయం (రూ.కోట్లలో) | వ్యయం శాతం |
|---|---|---|---|---|
| వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలు, నీటిపారుదల వరద నియంత్రణ | 24699 | 25.4 | 26130 | 23.9 |
| శక్తి | 26535 | 27.2 | 30750 | 28.1 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 15,018 | 15.4 | 16948 | 15.5 |
| రవాణా మరియు ప్రసార సౌకర్యాలు | 15546 | 15.9 | 17677 | 15.2 |
| సైన్స్ & టెక్నాలజీ | 865 | 0.9 | 1020 | 0.9 |
| సాంఘిక సేవలు | 14035 | 14.4 | 15917 | 14.6 |
| ఇతరులు | 802 | 0.8 | 848 | 0.8 |
| **మొత్తం వ్యయం** | **97500** | **100** | **1,09290** | **100** |

| | | | |
|---|---|---|---|
| ➳ **వృద్ధిరేటు** | : 1) ఆశించిన వృద్ధిరేటు | : | 5.2% |
| | 2) సాధించిన వృద్ధిరేటు | : | 5.7% |
| | 3) తలసరి ఆదాయ వృద్ధిరేటు | : | 3.2% |
| ➳ **వనరుల సమీకరణ** | : 1) దేశీయ వనరుల సమీకరణ | : | 78% |
| | 2) విదేశీ సహాయం | : | 8% |
| | 3) లోటు ద్రవ్యం | : | 14% |

➳ మొదటిసారిగా **"శక్తి వనరులకు"** అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రణాళిక : **6వ ప్రణాళిక**

➳ **లక్షకోట్ల పెట్టుబడి దాటిన మొదటి ప్రణాళిక.**

➳ తొలిసారిగా **5% వృద్ధిరేటు** అధిగమించిన ప్రణాళిక.

➳ **ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ** ప్రకారం **హిందూ వృద్ధిరేటును** అధిగమించబడిన ప్రణాళిక.

☛ **గమనిక** : హిందూ వృద్ధిరేటు అనగా **1951-80** మధ్యకాలంలో మనదేశంలో నమోదైన జాతీయాభివృద్ధిరేటు **8.4%**. తలసరి ఆదాయ వృద్ధిరేటు **1.2%**, ఈ వృద్ధిరేటును హిందూ వృద్ధిరేటుగా **ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ** అభివర్ణించారు.

➳ హిందూ వృద్ధిరేటు అనగా **అత్యల్ప వృద్ధిరేటు** అని అర్థం.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89850 95590

### ✤ లక్ష్యాలు :

- నిరుద్యోగ నిర్మూలన.
- పేదవారి జీవన ప్రమాణస్థాయిని పెంచటం.
- ఆదాయ అసమానతలు తగ్గించటం.
- ప్రాంతీయ అసమానతలు తొలగించటం.
- ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించటం.

☛ **గమనిక :** స్వయంసమృద్ధి అనగా గతంలో దిగుమతి చేసుకున్న వస్తువులను ప్రస్తుతం మనం ఉత్పత్తి చేయటం.

- జనాభా అభివృద్ధిని అరికట్టి చిన్నకుటుంబ ప్రమాణాన్ని ఆచరించేటట్లు ప్రోత్సహించడం.
- సాంకేతిక రంగంలో **స్వావలంబన** సాధించడం.
- వనరులను సమర్థతతో వినియోగించి ఉత్పాదకతను పెంచుట.

### ✤ ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- **1980** లో **జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం NREP(National Rural Employment Programme)** ను ప్రవేశపెట్టారు.

☛ **గమనిక :** 1) **NREP (1980)** అనేది **ఒక వేతన ఉపాధి హామీ పథకం.**
2) **DWACRA (1982)** అనేది **ఒక స్వయం సమృద్ధి పథకం.**
3) **RLEGP (1983)** అనేది **ఒక భూమిలేని పేదలకు ఉపాధిని ఖచ్చితంగా అందించే పథకం.**

- ఉద్యోగిత్వ లక్షణాలు లేని గ్రామీణ పేదవారికి వేతన ఉద్యోగిత కల్పించి గ్రామీణుల ఆదాయాలను మరియు పోషకాహార స్థితిని మెరుగుపరుచుటకు గతంలో ఉన్న **పనికి ఆహార పథకం** కొద్ది మార్పులతో **NREP** ని ప్రారంభించారు.
- **50%** నిధులను **కేంద్రం ఆహారధాన్యాల రూపంలో** అందచేస్తుంది.
- పని దినాలలో సగం వేతనం **ఆహారధాన్యాల రూపంలో, మిగిలినది నగదు రూపంలో** చెల్లిస్తారు.
- **1989** లో **NREP** ని **RLEGP (Rural Landless Employment Gurantee Programme)** తో కలిపి **JRY (Jawahar Rojgar Yojana)** ని ప్రారంభించారు.
- **1980 ఏప్రిల్ 15** న రెండవసారి **బ్యాంకుల అధీకృత మూలధనం 200 కోట్లు పైబడిన 6 బ్యాంకులను జాతీయం** చేశారు.

☛ **గమనిక :** 1) దీనిలో పెద్ద బ్యాంక్ : **ఆంధ్రాబ్యాంక్**
2) దీనిలో చిన్న బ్యాంక్ : **OBC (Oriental Bank of Commerce)**

- **1980** లో దేశవ్యాప్తంగా **"సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం" IRDP(Integrated Rural Development Programe)** ప్రారంభించారు.
- **1981** లో **FSI ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా** ఏర్పాటుచేశారు.
- **1982** లో **గ్రామీణ మహిళ, శిశు అభివృద్ధిపథకం DWACRA (Development of Women and Childern in Rural Areas)** ను ప్రారంభించారు.
- దీనిలో ఉండాల్సిన కనీస సభ్యుల సంఖ్య : **10**, గరిష్ట సభ్యుల సంఖ్య : **15**
- దీనికి ప్రారంభంలో **యునిసెఫ్ సంస్థ 20% నిధులు** సమకూర్చేది.
- **1996** నుంచి **యునిసెఫ్** తమ నిధులను నిలిపివేయగా ప్రస్తుతం ఈ పథకానికి అయ్యే ఖర్చులను **కేంద్ర, రాష్ట్రాలు 50 : 50 నిష్పత్తిలో** భరిస్తున్నాయి.
- యునిసెఫ్ ప్రధాన కార్యాలయం గల ప్రదేశం : **న్యూయార్క్ (1946 డిసెంబర్ 11)**
- గ్రామీణ **మహిళల, శిశువుల** జీవనంలో గుణాత్మకమైన మార్పు తేవడంకోసం ఉత్పాదక విషయాలలో స్త్రీలకు శిక్షణను ఇవ్వడం వారికి స్వయం ఉపాధిని కల్పించడం ద్వారా మహిళల **సామాజిక, ఆర్థిక జీవన స్థాయిని** పెంచడంకోసం **IRDP**లో అంతర్భాగంగా **DWACRA** ను ప్రారంభించారు.
- **10-15** మంది మహిళలు ఒక బృందంగా ఏర్పడితే వారికి స్వయం ఉపాధికోసం **25,000** వరకు **Revolving Fund** ను ఏర్పాటుచేస్తారు. సబ్సిడితో కూడిన **ఋణ సౌకర్యాన్ని** కల్పిస్తారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM HYDERABAD Ph: 89850 95599

- గ్రూపుల సంఖ్య దృష్ట్యా **సంయుక్త ఆంధ్రప్రదేశ్** దేశంలో **మొదటిస్థానంలో** ఉండేది.
- **1999 ఏప్రిల్ 1** నుండి **DWACRA** ను **SGSY** లో **విలీనం** చేశారు.
- **1982 జూలై 12** న **శివరామన్ కమిటీ** & **"CRAFICARD"** సిఫార్సులపై వ్యవసాయ బ్యాంకులలో **అత్యున్నతమైన బ్యాంక్ NABARD (National Bank for Agriculture and Rural Development)** ను **ముంబాయిలో** ఏర్పాటుచేశారు.

☛ **గమనిక :** 1) NABARD ప్రస్తుత ఛైర్మన్ : **హర్షకుమార్ బన్వాలా**
2) దేశంలో వ్యవసాయ రుణాలను ఇచ్చే బ్యాంకులలో శిఖరాగ్ర **(APEX)** బ్యాంక్ : **NABARD**


**హర్షకుమార్ బన్వాలా**

- **1982** లో ఎగుమతులు, దిగుమతులను ప్రోత్సాహించుటకు **EXIM BANK** ను ఏర్పాటుచేశారు.
- **1983** లో **భూమిలేని గ్రామీణుల ఉపాధి హామీ పథకం RLEGP (Rural Landless Employment Gurantee Programme)** ను ప్రారంభించారు.
- భూమిలేని గ్రామీణ కుటుంబంలో ఒకరికి సంవత్సరంలో **100 రోజులపాటు** పని కల్పించుటకు **RLEGP** ని ప్రారంభించారు.
- పని కావలసినవారు తమ **తహసీల్దార్ ఆఫీసులో** పేరు నమోదు చేసుకుంటే **15 రోజులలోపల** తమ నివాసానికి **5 కి.మీ** పరిధిలోపల పనికల్పిస్తూ బలహీన వర్గాల **గృహనిర్మాణం, రోడ్ల నిర్మాణం, సామాజిక అడవుల పెంపకం** వంటి పనులను కేంద్రప్రభుత్వ నిధులతో చేపడతారు.

☛ **గమనిక :** RLEGP లో నిధుల కొరత వలన ఈ పథకంలో హామీ అనే భాగం అమలుకాలేదు.

- **1989** లో **RLEGP** ని **NREP** తో కలిపి **JRY (Jawahar Rojgar Yojana)** గా మార్చారు.
- **1983** లో పట్టణ ప్రాంతంలో విద్యావంతులైన నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించుటకు **SEEUY (Self Employment for Educated Unemployed Youth)** అనే పథకాన్ని ప్రారంభించారు.
- **10,000** లోపు జనాభా గల పట్టణాలలోని, **10,000** లోపు సంవత్సరిక ఆదాయం గల **18-35 సం॥లు** పట్టణ విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు కేంద్ర ప్రభుత్వ సహాయంతో **25% సబ్సిడీతో** కూడిన ఋణాలను ఇచ్చి **స్వయం ఉపాధిని** కల్పిస్తారు.
- SEEUY → PMRY → REGP → PMEGP
  1983 1993 1995 2008
- **SEEUY** : Self Employment Educated Unemployed Youth
- **PMRY** : Prime Minister Rojgar Yojana
- **REGP** : Rural Employment Generation Programme
- **PMEGP** : Primeminister Employment Generation Programme
- **1983** లో **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రగతి పథకము, సబ్సిడి బియ్యం పథకాలను** ప్రారంభించారు.
- **1983** లో ఆంధ్రప్రదేశ్‌లో **కిలో రూ. 2 బియ్యం పథకంతో** దేశంలో మొట్టమొదటిసారిగా **సబ్సిడి బియ్యం పథకం** ప్రారంభించారు.
- **1984** లో విద్యార్థులలో నిలుపుదల **(Dropout)** ను తగ్గించడానికి, పోషక పదార్థాలను సమకూర్చి **మధ్యాహ్న భోజనం (Mid Day Meals) పథకాన్ని** ప్రారంభించారు. (1995 లో కేంద్రం కూడా ప్రారంభించింది)
- **1984** లో **న్యూఢిల్లీలో GAIL (Gas Authority of India Limited)** ను ఏర్పాటుచేశారు.
- **1985** లో ఖాయిలా పడిన పరిశ్రమల కంపెనీ చట్టాన్ని SICA (Sick Industry Companies Act) **ఎన్.డి.తివారీ కమీషన్** సూచనల మేరకు ఏర్పాటుచేశారు.
- **1985** లో టెక్నాలజీ మిషన్‌లో భాగంగా **"ఇమ్యునైజేషన్ టెక్నాలజీ మిషన్"** ను ప్రారంభించారు.
- **1985** లో **"సమగ్ర పంటల బీమా పథకం"** (CCI - Comprehensive Crop Insurance) ను ప్రారంభించారు.
- **1985** లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి **గృహనిర్మాణం కోసం IAY (Indira Awas Yojana)** ను ప్రారంభించారు.
- **1971** నాటి **IRCI** (Industrial Reconstruction Corportion of India) ను **1985** లో **IRDI** (Industrial Reconstruction Bank of India) గా పేరు మార్చారు.
- **1997** లో **IRBI** తిరిగి **IIBI** (Industrial Investment Bank of India Ltd) గా పేరు మార్చారు.

✣ **ఫలితాలు :**

- **1980** సం॥లో దారిద్ర్య రేఖకు దిగువన సుమారుగా **48%** మంది జీవిస్తుండగా ఈ ప్రణాళికా అంతానికి **37%** నికి తగ్గినది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

- ఈ ప్రణాళికా కాలంలో **3 పెద్ద తరహా ఇనుము ఉక్కు కర్మాగారాలను** స్థాపించారు.
  1) విశాఖపట్నం - **ఆంధ్రప్రదేశ్** 2) సేలం - **తమిళనాడు** 3) విజయ్‌నగర్ - **కర్ణాటక**
- **రాజ్‌కృష్ణ** పేర్కొన్న **"హిందూ వృద్ధిరేటు"** ను అధిగమించి **5.7 వృద్ధి** కి సాధించడమైనది.
- తలసరి ఆదాయ వృద్ధిరేటు **3.2%** పెరిగింది.
- ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం **152 మిలియన్ టన్నులు** కాగా **154 మిలియన్ టన్నులకు** పెరిగింది.
- **ప్రత్యేకత** : అనుకున్న వృద్ధిరేటు కంటే ఎక్కువ వృద్ధి సాధించడమైంది.
- **6వ ప్రణాళిక** విజయవంతమైన ప్రణాళిక. పేదరికంపై ప్రత్యక్షదాడి చేసిన ప్రణాళిక ఇదే.

## 7వ పంచవర్ష ప్రణాళిక (1985-90)

- **కాలం : ఏప్రిల్ 1, 1985 నుండి మార్చి 31, 1990**
- **నమూనా : వకీల్** మరియు **బ్రహ్మానందం** (వీరు ప్రతిపాదించిన వ్యూహం వేతన వస్తు వ్యూహం)
- **వ్యూహం** : పారిశ్రామిక రంగానికి తక్కువ ప్రాధాన్యం ఇచ్చి అవస్థాపనా సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చెను. దిగుమతులకు ప్రత్యామ్నాయపనా వ్యూహాన్ని సమీక్షించి, క్రమంగా సరళీకరించడం ప్రారంభమైంది. లైసెన్సుల సరళీకరణ జరిగింది దీనినే **రాజీవ్ వ్యూహం** అందురు.
- **అధ్యక్షుడు** : రాజీవ్‌గాంధీ
- **ఉపాధ్యక్షుడు** : మన్మోహన్‌సింగ్
- ✧ **ముసాయిదా రూపకర్త** : ఈ ప్రణాళికా ముసాయిదాను **పి.సి.నిధి** అనే **ఆర్థికవేత్త** రూపొందించారు.
- **ప్రాధాన్యత** : ఆహారము - పని - ఉత్పాదకత.


మన్మోహన్‌సింగ్

| | | | |
|---|---|---|---|
| **పెట్టుబడి వ్యయం** | : | 1) అంచనా వ్యయం | : 1,80,000 కోట్లు |
| | | 2) వాస్తవ వ్యయం | : 2,18,730 కోట్లు |
| | | 3) ప్రభుత్వ పెట్టుబడి | : 52% |
| | | 4) ప్రైవేటు పెట్టుబడి | : 48% |
| **కేటాయింపులు** | : | 1) శక్తి లేదా ఇంధనము | : 28% |
| | | 2) వ్యవసాయము | : 22% |
| | | 3) రవాణా & సమాచారం | : 19% |
| | | 4) సాంఘిక సేవలు | : 18% |
| | | 5) పరిశ్రమలు | : 13% |

☛ **గమనిక** : శక్తికి అంచనా వ్యయంలో **31%** కేటాయించారు, వాస్తవముగా **28%** ఖర్చు పెట్టారు. కావున ఈ ప్రణాళికలను **శక్తి ప్రణాళిక** అంటారు.

**ఏడవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు**

| అంశం | ఉద్దేశించిన వ్యయం (రూ.కోట్లలో) | వ్యయం శాతం | వాస్తవ వ్యయం (రూ.కోట్లలో) | వ్యయం శాతం |
|---|---|---|---|---|
| వ్యవసాయం, నీటిపారుదల వరదలు | 39,212 | 21.8 | 48100 | 22 |
| శక్తి | 55,129 | 30.6 | 61690 | 28.1 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 22,108 | 12.3 | 29220 | 13.4 |
| రవాణా సౌకర్యాలు | 22,645 | 12.5 | 29548 | 13.5 |
| కమ్యూనికేషన్లు | 4,474 | 2.5 | 84208 | 3.9 |
| శాస్త్ర సాంకేతిక రంగాలు | 2,463 | 1.4 | 3020 | 1.4 |
| సాధారణ ఆర్థిక సేవలు | 1,396 | 0.8 | 2250 | 1.0 |
| సాంఘిక సేవలు | 31,545 | 17.5 | 34960 | 16.0 |
| సాధారణ సేవలు | 1,028 | 0.6 | 1510 | 0.7 |
| **మొత్తం వ్యయం (కోట్ల రూ.లలో)** | **1,80,000** | **100** | **218730** | **100** |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD PH: 89850 95599

| | | | | |
|---|---|---|---|---|
| ➳ **వృద్ధిరేటు** | : | 1) ఆశించిన వృద్ధిరేటు | : | 5.0% |
| | | 2) సాధించిన వృద్ధిరేటు | : | 6.0% |
| | | 3) తలసరి ఆదాయ వృద్ధిరేటు | : | 8.6% |
| ☛ **గమనిక :** తొలిసారిగా ఆరుశాతం వృద్ధిరేటును నమోదు చేసిన ప్రణాళిక | | | | |
| ➳ **వనరుల సమీకరణ** | : | 1) దేశీయ వనరులు | : | 75% |
| | | 2) విదేశీ సహాయం | : | 9% |
| | | 3) లోటు ద్రవ్యం | : | 16% |

## ✤ లక్ష్యాలు :

- వార్షిక వృద్ధిరేటు **5%** సాధించటం.
- వ్యవసాయ రంగ వృద్ధిరేటు లక్ష్య శాతం : **4%**
- పారిశ్రామిక వృద్ధిరేటు లక్ష్యం : **8%**
- దారిద్ర్యరేఖకు దిగువన వున్న జనాభాను తగ్గించటం.
- **40 మిలియన్ల** మందికి **ఉపాధి అవకాశాలు** కల్పించటం.
- ఆహారధాన్యాలు, ఉపాధి అవకాశాల కల్పన, ఉత్పాదకత పెంచుట, అవస్థాపనా సౌకర్యాల విస్తరణ.

## ✤ ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- **1985-86** లో **ఇందిరా ఆవాస్ యోజన (IAY)** ప్రారంభించారు. **ఎస్.సి., ఎస్.టి.లకు, వెట్టిచాకిరీ** నుండి **విముక్తి** పొందినవారికి, **BPL (Below Poverty Line)** వారికి **ఇంటి వసతిని కల్పించుటయే** దీని ఉద్దేశ్యం.

> ☛ **గమనిక :** 1) IAY పథకం ద్వారా అధిక గృహాలను నిర్మించిన మొదటి రాష్ట్రం : **బీహార్**
> 2) IAY పథకం ద్వారా అధిక గృహాలను నిర్మించిన రెండవ రాష్ట్రం : **ఉత్తరప్రదేశ్**
> 3) IAY పథకం ద్వారా అధిక గృహాలను నిర్మించినమూడవ రాష్ట్రం : **ఆంధ్రప్రదేశ్**

- **1985** లో **సమగ్ర పంటల బీమా పథకం (CCI - Comprehensive Crop Insurance)** ను ప్రారంభించారు.
- **1986** లో **జాతీయ విద్యావిధానాన్ని (National Education Policy)** ప్రకటించారు.
- **1986** లో పట్టణ పేదలకు **స్వయం ఉపాధినందించేందుకు** ఉద్దేశించబడిన **SEPUP (Self Employment Programme for Urban Poor)** పథకంను ప్రారంభించారు.
- **1986** లో **జవహర్ నవోదయ పాఠశాలలు, జిల్లా విద్యా శిక్షణసంస్థ (DIET)** లను ప్రారంభించారు.
- **1986** లో **Central Rural Sanitation Programme** ను ప్రారంభించారు.
- **1986** లో **బాలకార్మిక నియంత్రణ నిషేధ చట్టం** చేయబడింది.
- **1986** లో **ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్** ప్రారంభించబడింది.
- **1986** లో **CAPART (Council for Advancement of Peoples Action And Rural Technology)** ను స్థాపించారు.

> ☛ **గమనిక :** 1) CAPART ప్రధాన కార్యాలయం గల ప్రదేశం : **న్యూఢిల్లీ**
> 2) ఇది గ్రామీణాభివృద్ధికి ఆర్థిక సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది.
> 3) ఇది గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

- **1987** లో **గిరిజన ఉత్పత్తులను** మార్కెటింగ్ చేసేందుకు **TRIFED(Tribal Co-Operative Marketing Development Federation)** ను ఏర్పాటుచేశారు.
- **1987** లో **ఖాయిలాపడ్డ పరిశ్రమలను** పరిశీలించేందుకు **BIFR(Board for Industrial Financial Reconstruction)** ను ఏర్పాటుచేశారు.
- **1987** లో **చిన్నతరహా సంస్థలకు** ఋణసహాయం చేసేందుకు **NEF (National Equity Fund)** ను ఏర్పాటుచేశారు

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89850 95599

- **1987-88** లో ప్రాథమిక విద్యకై స్కూళ్ళల్లో మౌళిక వసతులు కల్పించేందుకు **OBB (Operation Black Board)** ను ఏర్పాటుచేశారు.
- ప్రతీ పాఠశాలలో కనీస వనరులైన **బ్లాక్ బోర్డ్, చాక్‌పీస్‌లు, బల్లలు, కుర్చీలను** దేశం మొత్తం మీద పంపిణీ చేయడానికి **రాజీవ్‌గాంధీ గారిచే OBB** ప్రారంభించబడింది.

## 1988 - మిలియన్ బావుల పథకం MWS (Million Wells Scheme) :

- గ్రామీణ ప్రాంతాలలో **చిన్న రైతులు, ఉపాంత రైతులు, ఎస్.సి., ఎస్.టి.లు, వెట్టిచాకిరీ** విముక్తులకు నీటి పారుదల వసతులను కల్పించుటకు మిలియన్ బావులను ఉచితంగా త్రవ్వించే కార్యక్రమం.
- దీనికయ్యే ఖర్చులను **కేంద్ర, రాష్ట్రాలు 80 : 20 నిష్పత్తిలో** భరిస్తాయి.
- **1999 ఏప్రిల్ 1** నుండి **MWS** ను **SGSY** లో **విలీనం** చేశారు.
- **1988** లో **స్టాక్ మార్కెట్లను** నియంత్రించుటకు **షేర్వాణీ కమిటీ** సిఫార్సులతో **SEBI(Security Exchange Board of India)** కార్యాలయాన్ని **ముంబాయిలో** ఏర్పాటుచేశారు.




> ☛ **గమనిక :** 1) ప్రస్తుత SEBI ఛైర్మన్ : **యు.కె.సిన్హా**
> 2) SEBI వెబ్‌సైట్ : **www.sebi.gov.in**

- **1992** లో **SEBI (Security Exchange Board of India)** కి **చట్టబద్ధత** కల్పించారు. దీనికి **2002** నుండి విస్తృతమైన అధికారాలు కల్పించారు.
- **1988** లో **గృహనిర్మాణంలో అత్యున్నతమైన సంస్థ NHB (National Housing Bank)** ను **న్యూఢిల్లీలో** ఏర్పాటుచేశారు.
- NHB ఆధ్వర్యంలో రెసిడెక్స్‌ను విడుదల చేస్తుంది.
- **1988** లో **జాతీయ రహదారుల అభివృద్ధికోసం NHAI (National Highway Authority of India)** ని ఏర్పాటుచేశారు.
- **1988** లో దారిద్ర్యరేఖ దిగువన నివసించే వారికి **ఒక విద్యుత్ బల్బు** సదుపాయం కల్పించే ఉద్దేశ్యంతో **కుటీర జ్యోతి పథకాన్ని KJP (Kutira Jyothi Programme)** ప్రవేశపెట్టారు.
- **1988 మే 5** న దేశ అక్షరాస్యతను పెంచుటకు **జాతీయ అక్షరాస్యత మిషన్‌ను** ప్రవేశపెట్టారు.
- **1988** లో కంపెనీల నాణ్యతను తెలియజేసే సమాచారమును అందించుటకు **CRISIL (Credit Rating Information Service of India Ltd.,)** ను ఏర్పాటుచేశారు.
- **1988** లో **భూసమస్యలను** లేదా **భూ తగాదాలను** పరిష్కరించుటకు **CLR (Computerised Land Record)** ను ప్రవేశపెట్టారు.

> ☛ **గమనిక :** CLR ముఖ్య ఉద్దేశ్యం : **భూమి యొక్క సరిహద్దులను కంప్యూటర్లో చిత్రీకరించుట.**

- **1988** లో **టెక్నాలజీ మిషన్‌లో** భాగంగా **NLM(National Literacy Mission)** ను **15 నుంచి 30 సంవత్సరాల** మధ్యగల వయోజనులకు విద్యను నేర్పించడానికి ఏర్పాటుచేశారు.
- **1989** లో మహిళల్లో సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ అవగాహన పెంపొందించడానికై **"మహిళా సమాఖ్య"**ను ఏర్పాటుచేశారు.
- **1989-90** లో **సమగ్ర బంజరు భూముల అభివృద్ధి పథకం IWDP (Integrated Wasteland Development Programme)** ను ఏర్పాటుచేశారు.

## JRY (Jawahar Rojgar Yojana) 1989 :

- గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాలను కల్పిస్తూ వేతన ఉద్యోగిత ద్వారా ప్రతి గ్రామపంచాయితీలో **440 కుటుంబాల**లో కనీసం కుటుంబానికి ఒకరికి సంవత్సరంలో **100 రోజులు పని కల్పిస్తూ,** సామాజిక ఆస్తులను నిర్మిస్తూ గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి గతంలో వున్న **NREP, RLEGP** పథకాలను కలుపుతూ **JRY**ని ప్రారంభించారు.
- దీనికయ్యే వ్యయాన్ని **కేంద్ర, రాష్ట్రాలు 80 : 20 నిష్పత్తిలో** భరిస్తాయి.
- నిధులు నేరుగా **గ్రామ పంచాయతీలకే** అందజేస్తారు.
- వేతన ఉపాధిని అందించడంలో **మహిళలకు 30% రిజర్వేషన్** వర్తింపజేస్తారు.
- **1999** లో **కేంద్ర, రాష్ట్రాల నిధుల వాటాను 75:25** గా మారుస్తూ **JRY**ని **JGSY (Jawahar Gramina Samridhi Yojana)** గా మార్చారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95559

- 2001 సెప్టెంబర్ లో **JGSY (Jawahar Gram Samridhi Yojana)** ని, **EAS (Employment Assurance Scheme)** ని కలిపి, **SGRY (Sampoorna Grameen Rozgar Yojana)** గా మార్చారు.

### ✣ NRY (Nehru Rojgar Yojana) 1989 :

- పట్టణ పేదలు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి, వేతన ఉపాధి, గృహవసతిని కల్పించి వారి **జీవన పరిస్థితులను** మెరుగుపరుచుటకు **NRY**ని **1989** లో **JRY**తో పాటుగా ప్రకటించి **1990** నుండి అమలుచేస్తున్నారు. ఇది **3 పథకాల కలయిక.**

అవి :

1) **Scheme of Urban Micro Enterprises (SUME)** : **చిన్న వ్యాపారులను ప్రోత్సహించుటకు తోడ్పడే పథకం.**
2) **Scheme of Wage Employment (SUWE)** : **వేతనంతో కూడిన ఉపాధిని కల్పిస్తూ సామాజిక ఆస్తులను నిర్మించుటకు తోడ్పడే పథకం.**
3) **Scheme of Housing and Shelter Upgradation (SHASU)** : **గృహవసతిని కల్పించుటకు మరియు మెరుగుపరుచుటకు తోడ్పడే పథకం.**

☛ గమనిక : **NRY** ని **1997** డిసెంబర్ **1** నుండి **SJSRY (Swarna Jayanti Sehari Rozgar Yojana)** గా మార్చారు.

### ✣ ఫలితాలు :


- వృద్ధిరేటు లక్ష్యం **5%** కాగా **6%** సాధించడం జరిగింది.
- పారిశ్రామిక రంగం పనితీరు సంతృప్తికరంగా ఉండి, ఆ రంగం **9%** **వృద్ధిరేటు** సాధించింది.
- **7వ** పంచవర్ష ప్రణాళిక **"ఉపాధి కల్పనా ప్రణాళిక"**గా పేరుగాంచింది.

### ✣ ప్రత్యేకత :

- ఈ 7వ పంచవర్ష ప్రణాళిక 15 సంవత్సరాల **"దీర్ఘదర్శి ప్రణాళిక"** గా రచించబడింది. **2000** సం॥ల నాటికి స్వయం నియంత్రిత అభివృద్ధి సాధించి, అందరికీ కనీస అవసరాలు తీర్చడం లక్ష్యాలుగా పెట్టుకున్నాము.

### ❖ అదనపు సమాచారం :

## రాజీవ్‌గాంధీ (ఆగస్టు 20, 1944 - మే 21, 1991)



- రాజీవ్‌గాంధీ **1944 ఆగస్టు 20న ముంబైలో** జన్మించారు.
- **ఆగస్టు 20** ఇతని జన్మదినోత్సవాన్ని **"సద్భావనా దినోత్సవం"**గా జరుపుకుంటారు.
- ఇతని సమాధి : **వీరభూమి.**
- నినాదం : **బికారి హఠావో.**
- 1986 దేశంలో **శాస్త్రసాంకేతిక పరిజ్ఞానానికి** (టెక్నాలజీ) పునాదులు వేసిన ప్రధానమంత్రి.
- **శ్యామ్‌పిత్రోడా** సలహా మేరకు **7 టెక్నాలజీ మిషన్‌లు** ప్రారంభించారు.
- జాతీయ ఆదాయంలో **విద్యకోసం 6% నిధులు** ఖచ్చితంగా కేటాయించాలని చెప్పారు.
- **1985** లో **52వ రాజ్యాంగ సవరణ** ద్వారా **10వ షెడ్యూల్‌ను** ఏర్పాటుచేసి **"పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టాన్ని"** తీసుకువచ్చారు.
- **1989** లో **61వ రాజ్యాంగ సవరణ** ద్వారా **వయోజన ఓటింగ్ హక్కును 21 సం॥ల నుండి 18 సం॥లకు** తగ్గించారు.
- **1987 భోఫోర్స్ కుంభకోణం** : స్వీడన్‌కు చెందిన రక్షణ లేదా ఆయుధ కంపెనీ నుండి భారతదేశానికి ఆయుధాల దిగుమతి ఒప్పందంలో **ఇటలీ** కి చెందిన **ఖత్రోచి** అను వ్యక్తి **70 కోట్లు** లంచం తీసుకొని **రాజీవ్‌గాంధీచే** ఈ ఒప్పందంపై సంతకం చేయించారు. దీనికి మూల్యంగా **1989** ఎన్నికల్లో **కాంగ్రెస్‌పార్టీ** ఓటమి పాలైంది.
- **1976** లో **శ్రీలంక**లో ఉన్న **తమిళుల అభివృద్ధి కోసం LTTE (Liberation Tigers of Tamil Eelam)** అనే సంస్థను **వేలుపిళ్ళై ప్రభాకరణ్** స్థాపించారు.
- **LTTE 1991 మే 21**న తమిళనాడులోని **శ్రీపెరంబుదూర్‌లో రాజీవ్‌గాంధీని మానవబాంబుతో** హత్యచేసింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89350 95599

☛ **గమనిక : మే 21** : ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం, మలేరియా దినోత్సవం.

- వైమానిక స్థావరం కలిగిన ఏకైక ఉగ్రవాద సంస్థ : **LTTE**
- రాజీవ్‌గాంధీ హత్యపైన వేసిన కమీషన్ : **జైన్ కమీషన్**
- రాజీవ్‌గాంధీ హత్య అనంతరం చెలరేగిన అల్లర్ల పై వేసిన కమీషన్ : **వర్మ కమీషన్.**
- అత్యధికసార్లు మంత్రివర్గ విస్తరణ (13 సార్లు) చేసిన ప్రధాని : **రాజీవ్‌గాంధీ**

## వార్షిక ప్రణాళికలు (1990-92)

- దేశంలో ఏర్పడ్డ రాజకీయ అస్థిరత, ప్రధానమంత్రులు తరుచుగా మారుతూ ఉండటం, ద్రవ్యోల్బణం, చమురు సంక్షోభం, విదేశీమారకనిల్వల కొరత, ఆర్థిక సంక్షోభం వంటి సమస్యలు వలన ఈ రెండు సంవత్సరాలకు వార్షిక ప్రణాళికలు అనివార్యమైనాయి.
- **1990-92** వార్షిక ప్రణాళికలను **"ప్రణాళిక విరామం (Plan Holiday)"** గా పిలుస్తారు.
- ఈ కాలమును ప్రణాళికా అనధికార సెలవుగా గుర్తిస్తారు. ఈ కాలంలోనే భారత్‌లో నూతన ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు.
- **1990** లో **చిన్నతరహా పరిశ్రమలలో అత్యున్నతమైన బ్యాంక్ SIDBI (Small Industrial Development Bank of India)** ని లక్నోలో ఏర్పాటుచేశారు.

☛ **గమనిక** : చిన్నతరహా పరిశ్రమలకు ఋణాలను ఇవ్వడానికి తోడ్పడే శిఖరాగ్ర (APEX) సంస్థ : **SIDBI**




- **1990** లో పట్టణ ప్రాంతంలో మౌళిక వసతులను కల్పించుటకు **UBSP (Urban Basic Service for the Poor)** ను ప్రవేశపెట్టారు.
- **1990** లో రాష్ట్రాల మధ్య సహకారానికి **అంతరాష్ట్ర మండలి (Interstate Council)** ఏర్పాటుచేశారు.
- **1991** లో **రాజీవ్‌గాంధీ నేషనల్ డ్రింకింగ్ వాటర్ మిషన్** ప్రారంభించారు.
- **1991** లో **మన్మోహన్‌సింగ్** ఆధ్వర్యంలో **నూతన ఆర్థిక సంస్కరణలను** ప్రవేశపెట్టారు.
- **1991** లో **పి.వి.నరసింహారావు** ప్రధానిగా, **మన్మోహన్‌సింగ్** ఆర్థికమంత్రిగా దేశంలో **"నూతన ఆర్థిక సంస్కరణలు"** ప్రవేశపెట్టబడ్డాయి.

☛ **గమనిక** : 1) ఆర్థిక సంస్కరణలలో భాగంగా పారిశ్రామిక తీర్మానం చేయడం జరిగింది.
2) రూపాయి మూల్యహీనీకరణ (విలువ తగ్గించడం) ను రెండుసార్లు చేయడం జరిగింది.

- **1991** లో **నరసింహం కమిటీ** ఆధ్వర్యంలో బ్యాంకింగ్ రంగ సంస్కరణలను ప్రవేశపెట్టారు.
- **1991** లో **రాజా చెల్లయ్య** ఆధ్వర్యంలో పన్నుల వ్యవస్థపై కమిటీని నియమించారు.
- **1991** లో తొలిసారిగా **"మానవ అభివృద్ధి సూచిక" (Human Development Index)** రూపొందించడం జరిగింది.
- **1992 డిసెంబర్ 10** న **వాఘుల్ వర్కింగ్ గ్రూప్** సలహా మేరకు **రెపోరేట్‌ను** ప్రవేశపెట్టారు.
- **వాణిజ్య బ్యాంకులు, రిజర్వ్‌బ్యాంక్** వద్ద తీసుకునే స్వల్పకాలిక ఋణాలపైన చెల్లించే వడ్డీరేటును **రెపోరేట్** అంటారు. ప్రస్తుతం **రెపోరేట్ 6.25%** ఉంది.
- **1992** లో **రాజా చెల్లయ్య** సిఫార్సులను అనుసరించి సంభావన పన్నును ప్రవేశపెట్టారు.
- చిల్లర వ్యాపారుల పైన తక్కువ మొత్తంలో పన్ను విధిస్తే పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పేర్కొన్నాడు. ఈ పన్నును **3 సంవత్సరాలు అమలుచేసి 1995 లో** రద్దుచేశారు.
- **1992** లో **ఎయిడ్స్ నిర్మూలన కార్యక్రమం** ప్రారంభించారు.
- ఈ ప్రణాళికా కాలంలో **ముగ్గురు ప్రధానమంత్రులు** పనిచేశారు.

☛ **గమనిక** : 1) **1989** - వి.పి. సింగ్ ప్రధాన మంత్రి (జనతాదళ్) : **డిప్యూటీ చైర్మన్** - **రామకృష్ణ హెగ్డే**
2) **1990** - చంద్రశేఖర్ ప్రధాన మంత్రి (జనతాపార్టీ) : **డిప్యూటీ చైర్మన్** - **మోహన్ దాలియా**
3) **1991** - పి.వి.నరసింహారావు ప్రధాన మంత్రి (కాంగ్రెస్ పార్టీ) : **డిప్యూటీ చైర్మన్** - **ప్రణభ్‌ముఖర్జీ**

- భారతదేశం మార్కెట్ ఆర్థికవ్యవస్థ దిశగా పయనాన్ని సాగించింది. ఇందులో భాగంగా **మన్మోహన్‌సింగ్ LPG (Liberalization, Privatization & Globalization) ఆర్థిక సంస్కరణలు, రాజాచెల్లయ్య పన్ను సంస్కరణలు, నరసింహం కమిటీ బ్యాంకింగ్ సంస్కరణలు** ప్రారంభమయ్యాయి.

RIGHT CHOICE ACADEMY
RAMMAM, HYDERABAD. Ph: 8985095599

### ✣ బ్యాంకింగ్ సంస్కరణలు :

- **నరసింహం కమిటీ** సిఫార్సుల మేరకు బ్యాంకింగ్ సంస్కరణలు చేయబడ్డాయి.
- ప్రాధాన్యతా రంగాలకు **40%** మించి ఋణాలను ఇవ్వరాదు అని చెప్పింది.
- **బాసెల్-1, బాసెల్-2, బాసెల్-3** అనేవి **బ్యాంకింగ్ రంగ సంస్కరణలు**.


### ✣ బీమా సంస్కరణలు (1991) :

- **మల్హోత్రా కమిటీ** సిఫార్సుల మేరకు ఇవి చేయబడ్డాయి.

### ✣ పన్నుల సంస్కరణలు (1991) :

- **రాజా చెల్లయ్య** అధ్యక్షతన కమిటీ వేయడం జరిగింది.


## ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక (1992 -1997)



పి.వి.నరసింహారావు

- **కాలం : ఏప్రిల్ 1, 1992 నుండి మార్చి 31, 1997**
- నూతన ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిన తరువాత అమలు చేయబడిన మొదటి ప్రణాళిక.
- **అధ్యక్షుడు** : పి.వి.నరసింహారావు.
- **ఉపాధ్యక్షుడు** : ప్రణబ్‌ముఖర్జీ (ప్రణాళికా ముసాయిదాను ప్రణబ్‌ముఖర్జీ రూపొందించారు)
- **ప్రణాళికా రూపకర్త** : ఎస్.కె.పి.సాల్వే.
- **నమూనా** : పి.వి.నరసింహారావు - మన్మోహన్‌సింగ్‌ల L.P.G. నమూనా.
- **ప్రాధాన్యత** : మానవ వనరుల అభివృద్ధి మరియు ఉత్పాదిత ఉద్యోగిత.

☛ **గమనిక** : 1) 8వ ప్రణాళిక నుండి భారతదేశములో సూచనాత్మక ప్రణాళికలు అమలుచేస్తున్నారు.
2) భారతదేశం అవలంభించిన సూచనాత్మక ప్రణాళికకు మూలం : **ఫ్రాన్స్**.
3) ప్రభుత్వ రంగమునకు ప్రాధాన్యత తగ్గిస్తూ ప్రైవేటు రంగమునకు ప్రాధాన్యత పెంచే ప్రణాళికలను సూచనాత్మక ప్రణాళికలు అంటారు.



రామకృష్ణ హెగ్డే

- **పెట్టుబడి వ్యయం** :
  1) అంచనా వ్యయం : 3,61,000 కోట్లు
  2) వాస్తవ వ్యయం : 4,85,460 కోట్లు
  3) ప్రభుత్వ రంగ పెట్టుబడి : 50%
  4) ప్రైవేటు రంగ పెట్టుబడి : 50%

☛ **గమనిక** : వాస్తవంగా ప్రభుత్వ వ్యయం కంటే ప్రైవేట్ వ్యయం అధికంగా వున్న ప్రణాళిక

- **కేటాయింపులు** :
  1) శక్తి : 27%
  2) సాంఘిక సేవలు : 22%
  3) వ్యవసాయం & నీటిపారుదల : 21%
  4) రవాణా, సమాచారం : 21%
  5) పరిశ్రమలు : 10%

**ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు**

| అంశం | వాస్తవ వ్యయం (కోట్ల రూ.లలో) | మొత్తం వ్యయం (శాతంగా) |
|---|---|---|
| వ్యవసాయం, నీటిపారుదల | 101150 | 20 |
| శక్తి | 128900 | 27 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 47890 | 10 |
| రవాణా మరియు సమాచారం | 101550 | 21 |
| సామాజిక మరియు ఇతర సేవలు | 105570 | 22 |
| **మొత్తం వ్యయం** | **485460** | **100** |

RIGHT CHOICE ACADEMY
KHAJAMAM, HYDERABAD Ph : 89850 95599

| | | | | |
|---|---|---|---|---|
| ➳ **వృద్ధిరేటు** | : | 1) ఆశించిన వృద్ధిరేటు | : | 5.6% |
| | | 2) సాధించిన వృద్ధిరేటు | : | 6.8% (పూర్తిగా విజయవంతమైన ప్రణాళిక) |
| | | 3) తలసరి ఆదాయ వృద్ధిరేటు | : | 4.6% |
| ➳ **వనరుల సమీకరణ** | : | 1) దేశీయ వనరులు | : | 86% |
| | | 2) విదేశీ సహాయం | : | 5% |
| | | 3) లోటు ద్రవ్యం | : | 9% |

### ✣ లక్ష్యాలు :

- ➳ దారిద్ర్యరేఖకు దిగువన వున్న జనాభాను **10%** తగ్గించటం.
- ➳ **15 నుండి 35 సం॥లోపు** వారిలో నిరక్షరాస్యతను నిర్మూలించడం.
- ➳ అందరికీ పరిశుభ్రమయిన నీటిని అందుబాటులోకి తేవడం.
- ➳ అందరికి **ప్రాథమిక విద్యను** అందుబాటులోకి తేవడం.

### ✣ ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- ➳ **1992 జూలై 1** న **కులవృత్తులను ప్రోత్సహించుటకు SITRA (Supply of Improved Toolkits for Rural Artisans)** ను ప్రవేశపెట్టారు.
- ➳ గ్రామీణ ప్రాంతాలలోని చేతివృత్తుల వారు వారి ఉత్పత్తుల నాణ్యతను పెంచుకుని అధిక ఆదాయాన్ని పొందుటకు ఆధునిక పనిముట్లను పంపిణీ చేసే కార్యక్రమం : **SITRA**
- ➳ ప్రారంభంలో **IRDP** లో అంతర్భాగంగా వున్న దీనిని **1999 ఏప్రిల్ 1** నుండి **SGSY** లో విలీనంచేశారు.
- ➳ **1992** లో **పెట్టుబడుల ఉపసంహరణ (Dis-Investment)** కొరకు **రంగరాజన్ కమిటీ** ఏర్పాటుచేశారు.
- ➳ **1992** లో ముంబాయిలలో **NSE (National Stock Exchange)** ని ఏర్పాటుచేశారు.
- ➳ **1992** ఆర్థిక సంస్కరణల వలన నష్టపోయిన పారిశ్రామిక సంస్థలకు, వ్యక్తులకు సాయం చేయడం కోసం **"జాతీయ పునర్నిర్మాణ నిధి" NRF(National Reconstruction Fund)** ని ఏర్పాటుచేశారు.

### ✣ EAS (Employment Assurance Scheme - 1993) :

- ➳ దేశంలో మొట్టమొదటిసారిగా **1972-73** లో మహారాష్ట్రలో ప్రారంభించబడిన **Employment Gurantee Scheme of Maharastra** ను ఆదర్శంగా తీసుకుని **కేంద్ర, రాష్ట్రాలు 75 : 25 నిష్పత్తిలో** నిధులు సమకూర్చే విధంగా **EAS** ను ప్రారంభించారు.
- ➳ ఆసక్తిగల గ్రామీణులకు సంవత్సరంలో **100 రోజులకు తగ్గకుండా** లాభదాయకమైన ఉపాధిని కల్పించే ఈ పథకాన్ని **DRDA** వారు అమలుచేస్తారు.
- ➳ **2001 సెప్టెంబర్ 25** నుండి **EAS** ను **JGSY** తో కలిపి **SGRY** గా మార్చారు.

### ✣ MSY (1993, Oct 2) (Mahila Samridhi Yojana) :

- ➳ గ్రామీణ మహిళలలో పొదుపు ప్రవృత్తిని పెంచి వారికి ఆర్థిక భద్రతను కల్పించి అభివృద్ధిపరుచుటకు **MSY (మహిళా సమృద్ధి యోజన)** ప్రారంభించబడింది.
- ➳ **18 సం॥లు వయస్సు** దాటిన మహిళలు తమ దగ్గరలోని **పోస్టాఫీసులో రోజుకు 1/-** తగ్గకుండా పొదుపుచేసి ఆ డబ్బును సంవత్సర కాలం పాటు నిల్వ ఉంచితే **కేంద్ర ప్రభుత్వం 25%** ప్రోత్సాహకాన్ని జమచేస్తుంది.
- ➳ **2001 జూలై 12** నుండి **MSY** ని **MSSY (మహిళా స్వయం సమృద్ధి యోజన)** గా పేరు మార్చారు.

### ➳ PMRY (1993, Oct 2) :

- ➳ విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు **స్వయం ఉపాధిని** ఒక లక్ష నుండి **2 లక్షల** వరకు **(పార్టనర్స్ వుంటే 10 లక్షల వరకు)** ఋణాలను మంజూరు చేస్తారు.
- ➳ **2008 PMRY** ని **PMEGP (Prime Minister Employment Generation Programme)**గా మార్చారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 89850 05599

- **1993** లో పార్లమెంట్ వ్యక్తి తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి **ప్రధాని పి.వి.నరసింహారావు** సంవత్సర కాలానికి **ఒక కోటి రూపాయలు** జారీచేస్తూ **MPLADS (Member of Parliament Local Area Development Scheme)** ప్రారంభించారు.
- **1998** లో **వాజ్‌పేయ్ MPLADS** ను **1 కోటి నుండి 2 కోట్లకు** పెంచారు.
- **2011** లో మన్మోహన్‌సింగ్ **MPLADS** ను **2** నుంచి **5 కోట్లకు** పెంచారు.
- ప్రస్తుతం **MPLADS** సంవత్సరమునకు **5 కోట్లు.**
- ఒక పనికి ప్రస్తుతం **50 లక్షలకు** మించకుండా (మొదట్లో 10 లక్షలకు మించకుండా) **MP** సిఫార్సు చేస్తే నిధులను **జిల్లా కలెక్టర్** మంజూరు చేస్తారు.
- ఈ పథకంపై వచ్చిన వివాదాల కారణంగా **2010 ఫిబ్రవరి** నుండి రద్దు చేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ **సుప్రీంకోర్టు** జోక్యంతో ఇప్పటికీ అమలులోనే వుంది.
- **1992** లో **జాతీయ పునర్నిర్మాణ నిధి (National Renewal Fund)** నిధిని ఏర్పాటుచేశారు. (2000 సం॥లో రద్దుచేశారు).
- **1993** లో **గ్రామీణ అభివృద్ధికి ఆర్థిక సహాయం** అందించుటకు **DRDA (District Rural Development Agency)** ని ఏర్పాటుచేశారు.
- **1993** లో **పట్టణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా** కోసం **AUWSP (Accelerated Urban Water Supply Programme)** ను ఏర్పాటుచేశారు.
- **1994** లో **బాలకార్మికుల తొలగింపు పథకమును** ప్రవేశపెట్టారు.
- ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం ప్రమాదకరమైన పరిశ్రమలలో పనిచేసే బాల కార్మికులను పాఠశాలలకు పంపించే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.
- **1994** లో జనాభా నియంత్రణ కోసం **యం.ఎస్.స్వామినాథన్** అధ్యక్షతన **జనాభా నియంత్రణ కమీషన్**ను ఏర్పాటుచేశారు.
- **1994** లో **"జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం" D.P.E.P(District Primary Education Programme)** ను ఏర్పాటుచేశారు.
- **1994-95** లో **కరెంట్ అకౌంట్ కన్వర్టబులిటీ** ని ప్రారంభించారు.
- **1995** లో పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కోసం **ప్రధానమంత్రి సమీకృత పట్టణ పేదరిక నిర్మూలన పథకం PMIUPEP (Prime Minister Integrated Urban Poverty Eradication Programme)** ను ప్రారంభించారు.
- **1995** లో గ్రామీణ ప్రాంతాలలో అవస్థాపనా సౌకర్యాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణ సదుపాయం కల్పించే ఉద్దేశ్యంతో **RIDF (Rural Infrastracture Development Fund)** ను **నాబార్డ్** ఏర్పాటుచేసింది.
- **1995**లో **గ్రామీణ ఉపాధి హామీ పథకం REGP(Rural Employment guarantee Programme)** ను ప్రారంభించారు.
- **1996-97** లో వ్యవసాయోత్పత్తి పెంచడానికి అవసరమైన ఆధునిక దృక్పథాన్ని రైతులలో పెంచడానికి **"కృషి విజ్ఞాన కేంద్రాలు" AIBP(Accelerated Irrigation Benifit Programme)** ప్రారంభం.
- **1996-97** లో వ్యవసాయోత్పత్తి పెంచడానికి అవసరమైన ఆధునిక దృక్పథాన్ని రైతులలో పెంచడానికి **"కృషి విజ్ఞాన కేంద్రాలు"** (KVK) స్థాపించారు.
- **1989** నాటి **NRY,** మరియు **1995** నాటి **PMIUPEP** లను కలిపి **1997** లో **SJSRY పథకం** ప్రారంభించారు.

### ✣ NMMS (National Midday Meals Scheme) - (1995, Aug 15) :

- ప్రభుత్వ పాఠశాలలో నమోదు నిష్పత్తిని, హాజరు శాతాన్ని పెంచుతూ పిల్లలలో పోషకార స్థితిని మెరుగుపరుచుటకు మరియు సమానత్వపు భావనను కల్పించుటకు ఈ పథకాన్ని ప్రారంభించారు.
- **1** నుండి **8 వ తరగతి** వరకు చదివే పిల్లలకు రోజుకు **450 కాలరీల** నుండి **700 కాలరీల** వరకు శక్తిని ఇవ్వగలిగే ఆహారాన్ని మధ్యాహ్నభోజన సమయంలో పాఠశాలలో ఉచితంగా అందజేస్తారు.

### ✣ NSAP (National Social Assistance Programme) - (1995, Aug 15) :

- ఆర్థిక సహాయం అందించడం ద్వారా దేశవ్యాప్తంగా పేదలకు **సాంఘిక భద్రతను అందించే కార్యక్రమం** ఇది.
- దీనిలో భాగంగా **ఏ దిక్కులేని (Destitute) 65 సం॥లు** దాటిన పేద వృద్ధులకు **నెలకు రూ.200 చొప్పున పెన్షన్** ఇచ్చే National Old Age Pension Scheme అమలుపరచబడింది.

☛ **గమనిక :** 1) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం **ఎన్.టి.ఆర్.భరోసా** పేరుతో వృద్ధులకు నెలకు ఇస్తున్న పెన్షన్ : **రూ.1000/-**
2) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం **ఎన్.టి.ఆర్.భరోసా** పేరుతో వికలాంగులకు నెలకు ఇస్తున్న పెన్షన్ : **రూ.1500/-**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95595

- **1996 నవంబర్ 1 వాఘుల్ వర్కింగ్ గ్రూప్** సలహామేరకు **రివర్స్ రెపో రేటు**ను ప్రవేశపెట్టారు.

> ☛ **గమనిక** : ప్రస్తుతం ఉన్న రివర్స్ రెపో రేటు : **5.75%**

- **రిజర్వ్‌బ్యాంక్ వాణిజ్య బ్యాంకుల** వద్ద తీసుకునే స్వల్పకాలిక ఋణాలపైన చెల్లించే వడ్డీరేటును **రివర్స్ రెపోరేటు** అంటారు.
- **1996** లో వ్యవసాయానికి సాగునీటిని అందించే ఉద్దేశ్యంతో **AIBP (Accelerated Irrigation Benefits Programme)** ని ఏర్పాటుచేశారు.
- **1997** లో **భూగర్భ జలాల** నుండి నీటిని వెలికితీసే రైతులకు **సబ్సిడీ రూపంలో ఋణాలను** అందించుటకు **GKY (Ganga Kalyan Yojana)** పథకంను ప్రవేశపెట్టారు.
- ఈ పథకానికి అయ్యే ఖర్చు **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 80 : 20 నిష్పత్తిలో** భరిస్తాయి.
- **1999** లో **గంగా కళ్యాణ్ యోజనను SGSY(Swarnajayanti Gram Swarojgar Yojana)** లో విలీనంచేశారు.
- **1997** లో దేశంలో టెలికాం రంగంలో ప్రైవేటు రంగం యొక్క సేవలను నియంత్రించుటకు **TRAI (Telecom Regulatory Authority of India)** ను ఏర్పాటుచేశారు.


### ✤ విశేషాలు :

- ప్రణాళికల స్వభావం **"కేంద్రీకృత"** నుండి **"సూచనాత్మక ప్రణాళిక"**కు మారింది.
- మొదటిసారిగా ప్రైవేటు రంగ పెట్టుబడుల కంటే ప్రభుత్వరంగ పెట్టుబడులు తక్కువగా నిర్ణయించెను.
- ఈ ప్రణాళిక నుండి **"ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమం"** ప్రారంభమయ్యెను.
- ఆర్థికాభివృద్ధి సహజవనరుల వల్లే కాకుండా మానవవనరులపై కూడా ఆధారపడునని ఈ ప్రణాళిక నొక్కి చెప్పింది.

### ✤ వైఫల్యాలు :

- **1991** సెప్టెంబర్ లో **16.3%** వున్న **ద్రవ్యోల్బణం, 1997 నవంబర్** నాటికి **3.8%** కి తగ్గింది.
- వృద్ధిరేటు **లక్ష్యం 5.6%**, సాధించినది **6.8%**

## తొమ్మిదవ ప్రణాళిక (1997-2002)




- **కాలం : ఏప్రిల్ 1, 1997 నుండి మార్చి 31, 2002 వరకు.**
- **ప్రణాళికా సంఘ అధ్యక్షుడు** : H.D. దేవెగౌడ
- **ఉపాధ్యక్షుడు** : మధు దండావతే
- **నమూనా** : మధు దండావతే
- **ప్రాధాన్యత** : సాంఘిక న్యాయంతో కూడిన అభివృద్ధి
- **దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం** : ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని పథకాలు అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంచడం, దేశంలో ఉపాధి అవకాశాలను పెంచటం.

| | | | |
|---|---|---|---|
| **పెట్టుబడి వ్యయం** | : | 1) అంచనా వ్యయం | : 8,59,200 కోట్లు |
| | | 2) వాస్తవ వ్యయం | : 9,41,041 కోట్లు |
| | | 3) ప్రభుత్వ పెట్టుబడి | : 48% |
| | | 4) ప్రైవేటు పెట్టుబడి | : 52% |
| **వృద్ధిరేటు** | : | 1) ఆశించిన వృద్ధిరేటు | : 6.5% (మొదట 7% గా నిర్ణయించి తర్వాత తగ్గించారు) |
| | | 2) సాధించిన వృద్ధిరేటు | : 5.4% |
| | | 3) తలసరి ఆదాయ వృద్ధిరేటు | : 3.4% |
| **కేటాయింపులు** | : | 1) రవాణా మరియు సమాచారం | : 25% (ఎక్కువ) |
| | | 2) శక్తి | : 23.3% |
| | | 3) వ్యవసాయం | : 21.4% |
| | | 4) సాంఘిక సేవలు | : 20.7% |
| | | 5) పరిశ్రమలు | : 8% (తక్కువ) |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. PH : 8985695599

### తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు

| అంశం | వాస్తవ వ్యయం (కోట్ల రూ॥లలో) | మొత్తం వ్యయం (శాతంగా) |
|---|---|---|
| వ్యవసాయం, అనుబంధ రంగాలు, నీటిపారుదల, వరదలు నియంత్రణ | 201442 | 21.4 |
| శక్తి | 219243 | 23.2 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 22695 | 4.7 |
| రవాణా | 143249 | 15.2 |
| సమాచారం | 92836 | 9.9 |
| విజ్ఞానం, సాంకేతిక జ్ఞానం పర్యావరణం | 15667 | 1.7 |
| సాధారణ ఆర్థిక సేవలు | 13734 | 1.5 |
| సాంఘిక సేవలు | 194529 | 20.7 |
| సాధారణ సేవలు | 15646 | 1.7 |
| **మొత్తం వ్యయం** | **941041** | **100** |

### ✤ లక్ష్యాలు :

- పారిశ్రామిక రంగంను వేగవంతం చేయటం.
- వార్షిక వృద్ధిరేటు 6.5% సాధించటం.
- ధరలను నియంత్రించటం.
- జనాభా పెరుగుదలను నియంత్రించటం.
- ఆహార ధాన్యాలలో స్వయం సంవృద్ధిని సాధించటం.
- పేదరికంను తగ్గించటం.

### ✤ తొమ్మిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- **1997**లో గ్రామీణ ప్రాంతాలలో పట్టణసదుపాయాలు కల్పన PURA **(Providing Urban Amenities to Rural Areas)**
- ఈ PURA కార్యక్రమం **ఎ.పి.జె అబ్దుల్ కలాం** గారిచే సూచించబడింది.
- **1997**లో **"కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయ (KGBV)"** పథకం ప్రారంభించారు.
- **1997** పట్టణ ప్రాంతాలలో ఉపాధిని కల్పించుటకు స్వర్ణజయంతి సహారీ రోజ్‌గార్ యోజన (SJSRY) పథకంను ప్రవేశపెట్టారు.
- ఈ పథకానికి అయ్యే ఖర్చు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75 : 25 నిష్పత్తిలో భరిస్తాయి.
- ఈ పథకంలో 3 పథకాలను కలిపివేశారు.

NRY + UBSP + PMIUPEP
↓ ↓ ↓
1989 1990 1995

- పట్టణ ప్రాంత నిరుద్యోగులకు, అల్ప ఉద్యోగులకు ఈ పథకం క్రింద స్వయం ఉపాధిని మరియు వేతన ఉపాధిని కల్పిస్తారు.
- దీనికయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్రాలు **75 : 25** నిష్పత్తిలో భరిస్తాయి.
- లబ్ధిదారుల ఎంపికలో **మహిళలకు 30%, వికలాంగులకు 8%**, ఎస్.సి., ఎస్.టి.లకు ఆయా పట్టణ జనాభాలో వారి నిష్పత్తిని బట్టి రిజర్వేషన్ వర్తింపచేస్తారు.
- **2011** లో పథకాన్ని NULM(National Urban Livelyhood Mission) గా పేరు మార్చారు.
- **1997** లో **అబిద్ హుస్సేన్** సూచనల మేరకు చిన్నతరహా పరిశ్రమల పెట్టుబడి పరిమితిని **1 కోటి నుండి 3 కోట్లకు** పెంచారు.

☛ **గమనిక :** ప్రస్తుతం చిన్నతరహా పరిశ్రమల పెట్టుబడి : **5 కోట్లు**

- **1998** ఆగస్టులో **కిసాన్ క్రెడిట్ కార్డ్** పథకము ప్రవేశపెట్టుటకు రైతు పరపతి కార్డు పథకంను ప్రవేశపెట్టారు.
- దీని ముఖ్య ఉద్దేశ్యం రైతులకు సంబంధించి సకాలంలో అవసరమైన స్వల్పకాలిక ఋణాలను అందించటం.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

☛ **గమనిక :** 1) కిసాన్ క్రెడిట్ కార్డులను మొట్టమొదటిగా జారీ చేసిన రాష్ట్రం : **రాజస్థాన్**
2) కిసాన్ క్రెడిట్ కార్డులను అత్యధికంగా జారీ చేసిన రాష్ట్రం : **ఆంధ్రప్రదేశ్.**
3) కిసాన్ క్రెడిట్ కార్డుల కాలపరిమితి : **3 సం॥లు.**
4) కిసాన్ క్రెడిట్ కార్డులను తొలిసారిగా ప్రవేశపెట్టిన బ్యాంక్ : **ఆంధ్రాబ్యాంక్** (నాబార్డ్ ఆధ్వర్యంలో)
5) కిసాన్ క్రెడిట్ కార్డులను జారీచేయుటలో మొదటి స్థానంలో వున్న బ్యాంక్‌లు : **సహకార బ్యాంక్‌లు**
6) కిసాన్ క్రెడిట్ కార్డులను జారీచేయుటలో రెండవ స్థానంలో వున్న బ్యాంక్‌లు : **వాణిజ్య బ్యాంక్‌లు**
6) కిసాన్ క్రెడిట్ కార్డులను జారీచేయుటలో మూడవ స్థానంలో వున్న బ్యాంక్‌లు : **ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌లు**
7) కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఉపాంత, చిన్నరైతులకు ఎకరానికి మంజూరుచేసే ఋణం : **రూ.5000/-**

- **1998 అక్టోబర్ 19** న **భాగ్యశ్రీ బాలికా కళ్యాణ్ యోజన (BSBKY)** పథకంను ప్రారంభించారు.
  **ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం :** పేద బాలికల తల్లితండ్రులు అకాల మరణం సంభవిస్తే ఆ బాలికకు ఈ పథకం ద్వారా **రూ.20,000** ఆర్థిక సహాయాన్ని అందిస్తారు.
- **1998 అక్టోబర్ 19** న **రాజరాజేశ్వరి మహిళా కళ్యాణ్ యోజన పథకం** ను ప్రారంభించారు.
  **ముఖ్య ఉద్దేశ్యం :** పేదమహిళ **భర్త అకాల మరణం** సంభవిస్తే ఆ మహిళకు ఈ పథకం ద్వారా **రూ.20,000** ఆర్థిక సహాయం చేస్తారు.
- **1998** లో అధిక సిబ్బందిని తొలగించుటకు ప్రభుత్వం స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (VRS) ను ప్రవేశపెట్టింది. దీనినే **"Golden Shakehand Scheme"** అంటారు.
- **1998** లో సంక్షేమ అర్థశాస్త్రంలో కృషి చేసినందుకు **అమర్త్యసేన్‌కు నోబెల్ బహుమతి** లభించింది.

☛ **గమనిక :** 1) అర్థశాస్త్రంలో మొట్టమొదటి నోబెల్ బహుమతి గ్రహీత : **రాగ్నార్ ఫ్రిష్ (నార్వే)**
2) 2016 అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీతలు : **ఓలివర్ హార్ట్ (బ్రిటన్), బెంగ్ట్ హోంస్ట్రోమ్ (ఫిన్‌లాండ్)**

- **1999** లో బీమా కంపెనీలను నియంత్రించుటకు **మల్హోత్రా కమిటీ సిఫార్సుల** మేరకు **IRDA(Insurance Regulatory and Development Authority)** ని హైద్రాబాద్‌లో ఏర్పాటుచేశారు.
- **ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీని** ప్రస్తుతం **IRDA of India** గా పిలుస్తున్నాము.



☛ **గమనిక :** IRDA of India ప్రస్తుత చైర్మన్ : **Subhash Chandra Khuntia**

- **1999** లో **"అన్నపూర్ణ యోజన"** పథకం ప్రారంభం. ఇది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలలో వృద్ధులకు నెలకు **10 కిలోల బియ్యం** పంపిణీ కార్యక్రమం.
- **1999** లో జవహర్ గ్రామ సమృద్ధియోజన (JGY) ను ప్రవేశపెట్టారు.
- **ఈ పథక ముఖ్య ఉద్దేశ్యం :** గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిని కల్పించటం.
- **2001** లో ఈ పథకమును **SGRY** (సంపూర్ణ గ్రామ రోజ్‌గార్ యోజన) లో విలీనం చేశారు.

### ✣ SGSY(Swarnajayanti Gram Swarojgar Yojana) - (1999, April 1) :

- గతంలో వున్న **IRDP, TRYSEM, DWACRA, SITRA, MWS, GKY** వంటి పథకాలన్నింటినీ విలీనం చేసి **SGSY** పథకాన్ని ప్రారంభించారు.
- ఈ పథకం అమలుకు నిధులను **కేంద్ర, రాష్ట్రాలు 75 : 25** గా భరిస్తాయి.
- లబ్ధిదారులకు **30%-50%** వరకు సబ్సిడి గల రుణాలను బ్యాంకుల ద్వారా అందజేస్తారు.
- లబ్ధిదారుల ఎంపికలో **ఎస్.సి., ఎస్.టి.లకు 50%, మహిళలకు 40%, వికలాంగులకు 3%** రిజర్వేషన్ కల్పిస్తారు.
- ఈ పథకం యొక్క అమలును **DRDA** వారు పర్యవేక్షిస్తారు.
- **2011** లో దీనిని జాతీయ గ్రామీణ **జీవనోపాధి మిషన్ NRLM(National Rural Livelihood Mission)** (లేదా) **"అజీవక పథకం"**గా మార్చారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89859 95599

### ✤ PMGY (2000, April 1) :

- గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం గల **ఆరోగ్యం, ప్రాథమిక విద్య, త్రాగునీరు, గృహవసతి, గ్రామీణ రోడ్లు** అనే **5 అంశాల** అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రజల జీవన స్థితి గతులను మెరుగుపరుచుటకు **100% కేంద్ర ప్రభుత్వ నిధులతో** ఈ పథకాన్ని అమలుచేయుటకు కృషి చేస్తారు.

### ✤ PMGSY (2000, Oct 02 ) :

- 500 జనాభాకు మించిన గ్రామాలన్నింటిని అనుసంధానం చేయుటకు గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం **2000 అక్టోబర్ 2** న PMGSY ప్రకటించి **2001 డిసెంబర్ 25** నుండి అమలులోకి తెచ్చారు.

### ✤ SGRY (2000, Sep 25) :

- అప్పటికే అమలులో ఉన్న JGSY, EAS లను కలుపుతూ SGRYని ప్రారంభించారు.
- అదనంగా వేతన ఉపాధిని కల్పిస్తూ ఆహారభద్రతను కల్పించడం కోసం గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో శాశ్వత ఆస్థులు నిర్మిస్తారు.
- **50%** నిధులను కేంద్ర ప్రభుత్వం ఆహారధాన్యాల రూపంలో అందజేస్తుంది.
- ఈ పథకానికి అయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు **75 : 25** నిష్పత్తిలో భరిస్తాయి.
- **2006 ఫిబ్రవరి 2** నుండి **SGRY**ని **NREGS**లో అంతర్భాగంగా అమలుపరుస్తున్నారు.
- **2000-2001** లో **ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన PMGSY**ని ప్రవేశపెట్టారు.
- **దీని ఉద్దేశ్యం :** గ్రామీణ జనాభా 1000 మంది ఉంటే రహదారులను ఏర్పాటు చేయడం, గిరిజన, కొండ ప్రాంతాలు అయితే 500 మంది జనాభా వున్నా రహదారుల ఏర్పాటుచేయడం.
- **2001** లో **ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్యలో** సంస్కరణలు తీసుకురావడానికి **BJP** ప్రభుత్వం దేశవ్యాప్తంగా **SSA (సర్వశిక్ష అభియాన్)** పథకంను ప్రవేశపెట్టారు.
- **2001** డిసెంబర్‌లో పట్టణ ప్రాంతాలలో మురికి వాడలలో నివసించే పేదవారికి ఉచిత గృహాలు, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం కొరకు **VAMBAY (Valmiki Ambedkar Awas Yojana) (వాల్మీకీ అంబేద్కర్ ఆవాస యోజన)**ను ప్రవేశపెట్టారు.
- **2005** నుండి **JNNURM (Jawaharlal Nehru National Urban Renewal Mission)** లో భాగంగా **IHSDP (Integrated Housing and Slum Development Programme)** గా మార్చారు.
- దీనికి అయ్యే ఖర్చు కేంద్ర, రాష్ట్రాలు **50 : 50** నిష్పత్తి లో భరిస్తాయి.
- **2000** లో సరళీకరణ ఫలితంగా చేతివృత్తులు కోల్పోయిన చేనేత కార్మికుల సంక్షేమంకై **"జనశ్రీ బీమాయోజన (JBY)"** పథకంను ప్రారంభించారు.
- **2000** లో **నూతన జనాభా విధానాన్ని** రూపొందించడం జరిగింది.
  (మొదటి జాతీయ జనాభా విధానం - 1976)
- **2000** లో **"సి.రంగరాజన్ ఆధ్వర్యంలో నేషనల్ స్టాటిస్టికల్ కమీషన్ (NSC)"** ను ఏర్పాటుచేయడం జరిగింది.
- **2001** లో గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని వ్యవసాయ కార్మికుల అభివృద్ధి కోసం **"కృషి శ్రామిక్ సామాజిక సురక్షా యోజన (KSSY)"** పథకాన్ని ప్రారంభించారు.
- **2001** లో TATA వారి ఆర్థిక సహకారంతో బీదరిక నిర్మూలనకోసం **"సమగ్ర, నూతన మరియు సుస్థిర సాంకేతిక అభివృద్ధితో పేదరిక నిర్మూలన (INSTEP)"** పథకాన్ని ప్రారంభించారు.


సి.రంగరాజన్

- **2001** లో ప్రాథమిక విద్యావ్యాప్తి కోసం **UNO** కు చెందిన **UNDP, UNESCO** సహకారంతో **"జనశాల"** పథకాన్ని ప్రారంభించారు.
- **2000 డిసెంబర్ 25** న **అంత్యోదయ అన్నయోజన పథకం** ను ప్రారంభించారు.
- **2002 ఏప్రిల్** నుండి పేదవారిలో అత్యంత పేదవారికి **35 కేజీల ఆహార ధాన్యాలను ప్రభుత్వ సబ్సిడీ** ద్వారా అందిస్తున్నారు.

☛ **గమనిక :** 1) **2000, నవంబర్‌లో 3 కొత్త రాష్ట్రాలను** ఏర్పాటుచేశారు.
- ఎ) **ఛత్తీస్‌ఘడ్** (మధ్యప్రదేశ్ నుంచి విడిపోయింది) - **1 నవంబర్, 2000**
- బి) **ఉత్తరాఖండ్** (ఉత్తరప్రదేశ్ నుంచి విడిపోయింది) - **9 నవంబర్, 2000**
- సి) **జార్ఖండ్** (బీహార్ నుంచి విడిపోయింది) - **15 నవంబర్, 2000**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

- **2001** లో దేశ అక్షరాస్యతను పెంచుటకు **స్వీడన్** దేశ సహకారం (SIDA) తో **"లోక్ జుంబిష్"** అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- **2001** లో చేనేత కార్మికులకు బీమా కల్పించుటకు **"కేత్రి మజుందార్ బీమా యోజన"** (KTMBY) ను ప్రారంభించారు.
- **2001** లో వ్యవసాయ రంగంలో ఎగుమతులను ప్రోత్సాహించుటకు **"అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్ జోన్"** (AEZ) ఏర్పాటుచేశారు.
- **2001** లో పేద జిల్లాలలో ఉపాధి అవకాశాలు కల్పించుటకు **జయప్రకాష్ నారాయణ రోజ్‌గార్ గ్యారంటీ యోజన** (JPNRGY) ను ప్రవేశపెట్టారు.
- **2002** లో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సౌకర్యం కల్పించుటకు **"స్వజల ధార పథకం"** ను ప్రారంభించారు.
- **2002** లో **"జాతీయ ఆరోగ్యవిధానం"** ప్రారంభం.
- 9వ ప్రణాళిక విఫలం కావడానికి కారణాలు : **కార్గిల్ యుద్ధం, ఒడిషా తుఫాన్, గుజరాత్ భూకంపం.**


✤ **ఫలితాలు :**

- వృద్ధిరేటు లక్ష్యం **6.5%**, కాగా సాధించింది **5.4%**. పేదరికం **26%** తగ్గింది.
- రెండు సంవత్సరాలు ఆలస్యంగా ప్రారంభం కావడం (రాజకీయ అస్థిరత కారణంగా), **ఒరిస్సాలో వరదలు రావడం, కార్గిల్ యుద్ధం లాంటి కారణాల వల్ల అనుకున్న లక్ష్యాలు సాధించలేకపోయినా, అనేక పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు** చేపట్టారు.

☛ **గమనిక :** వ్యవసాయంపై జాతీయ విధానాన్ని తొలిసారిగా ఈ ప్రణాళికలోనే ప్రకటించారు.

## పదవ పంచవర్ష ప్రణాళిక (2002-2007)

- **ప్రణాళికా అధ్యక్షుడు** : వాజ్‌పేయి
- **ఉపాధ్యక్షుడు** : కృష్ణ చంద్రకాంత్ పంత్
- **నమూనా** : కె.సి.పంత్
- **ప్రాధాన్యత** : గ్రామీణాభివృద్ధి



కె.సి.పంత్

| | | | |
|---|---|---|---|
| **వ్యయం** | 1) పెట్టుబడి వ్యయం | : | 15,25,639 కోట్లు |
| | 2) వాస్తవ వ్యయం | : | 16,18,460 కోట్లు |
| | 3) ప్రభుత్వ పెట్టుబడి | : | 23% |
| | 4) ప్రైవేటు పెట్టుబడి | : | 77% |
| **వృద్ధిరేటు** | 1) ఆశించిన వృద్ధిరేటు | - | 8.0% |
| | 2) సాధించిన వృద్ధిరేటు | - | 7.8% |
| | 3) తలసరి ఆదాయ వృద్ధి | - | 5.9% |

- **కేటాయింపులు** :

| రంగం | అంచనా కేటాయింపులు | వాస్తవ కేటాయింపులు (వాస్తవ వ్యయం) |
|---|---|---|
| వ్యవసాయరంగం | 20% | 20.2% |
| శక్తి | 26.5% | 22.5% |
| పరిశ్రమలు, గనులు | 3.9% | 4.0% |
| సైన్స్ & టెక్నాలజీ, పర్యావరణం | 2.0% | 1.8% |
| రవాణా మరియు సమాచారం | 21.3% | 21.4% |
| సాధారణ ఆర్థిక సేవలు | 25% | 1.9% |
| సాంఘిక సేవలు | 22.8% | 27.0% |
| సాధారణ సేవలు | 1.0% | 1.2% |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

☛ **గమనిక :** ప్రణాళికలో అంచనా కేటాయింపులు శక్తిరంగానికి కేటాయించగా వాస్తవంగా వ్యయం సాంఘిక సేవలకు చేశారు.

✣ **లక్ష్యాలు :**

- రాబోవు 10 సంవత్సరాలలో తలసరి ఆదాయం రెట్టింపుచేయాలి.
- జాతీయ వృద్ధిరేటు 8% సాధించాలి.
- పేదరిక నిష్పత్తికి 2007 నాటికి 5 పాయింట్లు, 2012 నాటికి 15 పాయింట్లు తగ్గించాలి.
- 2007 నాటికి సార్వత్రిక ప్రాథమిక విద్యను అందించాలి. అక్షరాస్యతను 75%కు పెంచాలి.
- 2001-11 మధ్య దశాబ్ది జనాభావృద్ధిరేటు ప్రస్తుతం ఉన్నస్థితి నుండి 16.2%కి తగ్గించాలి.
- ప్రతీ 1000 సజీవ జననాలకు శిశుమరణాలరేటును 2007 నాటికి 45%నికి, 2012 నాటికి 28%కి తగ్గించాలి.
- 2007 నాటికి కలుషితమైన ప్రధాన నదులను 2012 నాటికి శుభ్రం చేయాలి.
- చెట్లు, అడవులు భూవిస్తీర్ణం 2007 నాటికి 25%నికి 2012 నాటికి 33%కు విస్తరించాలి.
- 2012నాటికి గ్రామాలన్నింటికీ రక్షిత త్రాగునీరు అందించాలి.

✣ **ఫలితం :**

| | | |
|---|---|---|
| ❁ సాధించిన వృద్ధిరేటు | : | 7.6% |
| ❁ వ్యవసాయ రంగ వృద్ధిరేటు | : | 2.13% |
| ❁ పారిశ్రామిక రంగ వృద్ధిరేటు | : | 8.74% |
| ❁ సేవారంగ వృద్ధిరేటు | : | 9.28% |
| ❁ GDP లో పొదుపు రేటు | : | 23.31% |
| ❁ GDPలో పెట్టుబడి రేటు | : | 28.1% |

- **1993-94** లో **36%** వున్న పేదరికం **2004-2005** లో **28%** తగ్గింది.

✣ **10వ ప్రణాళికకాలంలో వార్షిక వృద్ధిరేటు :**

- ❁ 2002-03 : 3.8%
- ❁ 2003-04 : 8.5%
- ❁ 2004-05 : 7.7%
- ❁ 2005-06 : 9.2%
- ❁ 2006-07 : 9.1%

✣ **పదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :**

- 2003 లో బాలికా విద్యా ప్రోత్సాహం కోసం **NPEGEL (National Programme of Education for Girls at Elementary Level)** ప్రారంభించారు.
- **2003** లో **UTI** ను **UTI -1, UTI-2** గా విభజించారు. **UTI-1** ని ప్రభుత్వ నియంత్రణలోను, **UTI-2** ని **LIC, SBI, Punjab National bank** నియంత్రణలో కొనసాగిస్తున్నారు.
- **2045** నాటికి దేశజనాభా స్థిరీకరణ కోసం **2003** లో **"జనాభా స్థిరీకరణ నిధి"** ఏర్పాటుచేశారు.
- **2003** లో **VAT (Value Added Tax)** విలువ ఆధారిత పన్నును ప్రవేశపెట్టారు.

☛ **గమనిక :** 1) VAT ను అధికారికంగా అమలుచేసిన మొదటి రాష్ట్రం : **హర్యానా.**
2) కేంద్ర స్థాయిలో ఎక్సైజ్ పన్ను, రాష్ట్ర స్థాయిలో అమ్మకపు పన్ను స్థానంలో VAT ను ప్రవేశపెట్టారు.

- **2004 ఫిబ్రవరి 14** న **అబ్దుల్ కలాం సిఫార్సుల** మేరకు **PURA (Providing Urban Amenities to Rural Areas)** పథకం ప్రయోగాత్మకంగా **ఆంధ్రప్రదేశ్‌తో సహా 7 రాష్ట్రాలలో** ప్రవేశపెట్టారు.
- **దీని ముఖ్య ఉద్దేశ్యం :** గ్రామీణ వలసలను నియంత్రించటం అనగా పట్టణ ప్రాంతంలో లభ్యమయ్యే మౌళిక సౌకర్యాలన్నీ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంచితే గ్రామీణ వలసలను నియంత్రించవచ్చు.


RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

- ఒక మున్సిపాలిటీని ఎంపిక చేసి దానిచుట్టూ వున్న **15 కి.మీ** పరిధిలోగల గ్రామాలకు **మున్సిపాలిటీలో** గల సౌకర్యాలను కల్పిస్తారు.

> ☛ **గమనిక :** 1) ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ నుంచి బెస్ట్ మున్సిపాలిటీగా ఎంపికైన పట్టణం : **పులివెందుల**
> 2) పురా నమూనాకు మరొక పేరు : **నవ్యగాంధీ నమూనా**

- ఇందుకోసం దేశవ్యాప్తంగా **5000 బ్లాకులలో ప్రతీ బ్లాకుకు 20,000 కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని** భావించారు.
- **2004** లో **గర్భిణీ స్త్రీల సంరక్షణ కొరకు వందేమాతర పథకం**ను ప్రారంభించారు.
- **2004** లో **కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ యోజన** పథకాన్ని ప్రారంభించారు.
- **2004 ఫిబ్రవరి** లో **సోంపోల్ శాస్త్రి అధ్యక్షతన జాతీయ రైతు కమీషన్‌ను** ఏర్పాటుచేశారు. దీనిని **2004 నవంబర్ 18న** పునర్‌వ్యవస్థీకరణ గావించారు.

> ☛ **గమనిక :** 1) పునర్‌వ్యవస్థీకరణ తరువాత జాతీయ రైతు కమీషన్‌కు అధ్యక్షత వహించినది : **ఎమ్.ఎస్.స్వామినాథన్.**
> 2) భారతదేశ హరితవిప్లవ పితామహుడు : **ఎమ్.ఎస్.స్వామినాథన్.**



ఎమ్.ఎస్.స్వామినాథన్

- **2004** లో **"జాతీయ పనికి ఆహారపథకం"** ఏర్పాటుచేశారు.
- **2005 ఏప్రిల్** లో **National Rural Health Mission** ను ప్రారంభించారు.
- **2005** లో **"జాతీయ ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ సంస్థ"** (NDMA) ఏర్పాటుచేశారు.
- **ఎస్.సి., ఎస్.టి., ఒ.బి.సి, మైనారిటీ వర్గాలకు** చెందిన **బాలికల** కోసం **ప్రాథమికోన్నత స్థాయిలో గురుకుల పాఠశాలలను పూర్తి కేంద్ర ప్రభుత్వ నిధులతో** ఏర్పాటుచేశారు.

### ✣ రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన (RGGVY) :

- గ్రామీణ పేద కుటుంబాల వారికి ఉచితంగా విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వడం ద్వారా ప్రతీ ఇంట్లో విద్యుత్ దీపం వెలిగించే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ఏర్పాటుచేశారు.
- ఇందుకోసం ప్రతీ బ్లాక్‌లో ఒక సబ్‌స్టేషన్‌ను ఏర్పాటుచేశారు.

- 2004 లో **యం.ఎస్.స్వామినాథన్** అధ్యక్షతన **జాతీయ రైతుల కమీషన్** ఏర్పాటుచేశారు.

### ✣ భారత్ నిర్మాణ్ ప్రోగ్రాం (BNP) 2005 డిసెంబర్ 16 :




- **2005 డిసెంబర్ 16** న **భారత్ నిర్మాణ్ ప్రోగ్రాం (BNP)** ప్రారంభించారు.
- ఈ పథకం కాలపరిమితి **4 సం॥లు**. (2005-2009)
- ఈ పథకానికి **1,74,000 కోట్లు** కేటాయించారు.
- **దీని ప్రధాన ఉద్దేశ్యం :** గ్రామీణ ప్రాంతంలో 6 రకాల అవస్థాపనా సౌకర్యాలు కల్పించటం.

| | | | |
|---|---|---|---|
| అవి : | 1. గ్రామీణ త్రాగునీరు | : | 74,000 గ్రామాలకు కల్పించడం. |
| | 2. గ్రామీణ రహదారులు | : | 1000 మంది జనాభా గల ప్రతి గ్రామానికి రహదారి ఏర్పాటు చేయడం. |
| | 3. గ్రామీణ సాగునీరు | : | ప్రతీ సంవత్సరం కోటి ఎకరాల భూమికి నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం. |
| | 4. గ్రామీణ విద్యుత్ | : | 125000 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం. |
| | 5. గ్రామీణ గృహవసతి | : | 60 లక్షల అదనపు గృహాలను నిర్మించటం. |
| | 6. గ్రామీణ టెలిఫోన్ | : | 66,822 గ్రామాలకు అదనంగా టెలిఫోన్ సౌకర్యం కల్పించడం. |

### ✣ JSY(Janani Suraksha Yojana) - 2005 April 11 :

- దారిద్ర్యరేఖ దిగువన వున్న కుటుంబాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలతో పాటు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తారు. ఆడ శిశువు జన్మిస్తే ఆమె పేరుతో 5000/- బ్యాంకులో డిపాజిట్ చేస్తారు.

### ✣ NRHM (National Rural Health Mission) - 2005 April 12 :

- గ్రామీణ ఆరోగ్యస్థాయి అద్వానంగా గల 18 రాష్ట్రాలలో (వీటిలో సంయుక్త ఆంధ్రప్రదేశ్ లేదు) ప్రజలకు సమర్థవంతమైన ప్రాథమిక ఆరోగ్యాన్ని కల్పించుటకు **National Common Minimum Programme** లో భాగంగా **NRHM** ను ప్రారంభించారు.

RISHI CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

- దీనిలో గ్రామీణ పేద కుటుంబాలకు అవసరమైన ఆరోగ్య సేవలను గుర్తించదగిన స్థాయిలో స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో అందజేస్తారు.

## JNNRUM (Jawaharlal Nehru National Urban Renewal Mission) - 2005 Dec 03 :

- పట్టణాల పునరుద్ధరణకు JNNRUM లో అంతర్భాగంగా రెండు పథకాలను ప్రారంభించారు.
  1. దేశంలో ఎంపిక చేయబడిన 63 పట్టణాలలో
     (ఆంధ్రప్రదేశ్ నుండి 3 : 1) హైదరాబాద్ 2) విజయవాడ 3) వైజాగ్)
     7 సం॥ల వ్యవధిలో పేదవారికి కనీస సౌకర్యాలు కల్పించడం కోసం
     **BSUP (Basic Services for Urban Poor)** ను ప్రారంభించారు.
  2. ఇతర పట్టణాలలో గతంలో వున్న VAMBAYను మార్చుతూ గృహ నిర్మాణం, మురికివాడల అభివృద్ధికోసం **IHSDP (Integrated Housing and Slum Development Programme)** ను ప్రారంభించారు.
- JNNRUM ను 2015 జూన్‌లో **AMRUT (Atal Mission for Rejuvenation and Urban Transformation)** గా మార్చారు.
- కేంద్ర ప్రభుత్వం 21 జనవరి 2015న సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను పరిరక్షించడానికి ప్రవేశపెట్టిన పథకం : **HRIDAY**

## HRIDAY : National Heritage Development and Augmentation Yojana :

- ప్రారంభంలో **HRIDAY** పథకంలో భాగంగా చోటు దక్కించుకున్న వారసత్వ నగరాల సంఖ్య : **12**

అవి : 1) వారణాసి 2) అమృత్‌సర్ 3) వరంగల్ 4) అజ్మీర్ 5) గయ 6) మధుర
7) కాంచీపురం 8) వెల్లంకిని 9) అమరావతి 10) బాదామి 11) ద్వారక 12) పూరి

- 2005 చైనా ఆర్థికవృద్ధిని గమనించి భారతదేశంలో ప్రత్యేక ఆర్థిక మండలాలు (SEZ) ఏర్పాటుచేయాలని చట్టం చేశారు.

## NREGP/NREGS (National Rural Employment Gurantee Programme/Scheme) -2006, Feb 02):

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.

> ☛ **గమనిక :** 1) దేశంలో చట్టబద్ధత కలిగిన ఏకైక పథకం : **NREGP**
> 2) NREGP Act ను చేసిన సంవత్సరం : **2005 సెప్టెంబర్ 07**

- గతంలో వున్న NFFWP, SGRY పథకాలను NREGS కి అంతర్భాగంగా చేస్తూ మొదట ఆంధ్రప్రదేశ్‌లోని **అనంతపురం జిల్లా బండ్లపల్లి** గ్రామంలో అప్పటి ప్రధానమంత్రి **డా॥ మన్మోహన్‌సింగ్‌చే 2 ఫిబ్రవరి, 2006** లో ప్రారంభించబడింది.
- ప్రారంభంలో సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో మొదలై 2008 నాటికి అన్ని జిల్లాలకు (హైదరాబాద్ మినహా) విస్తరింపబడి వుంది.
- సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చెంచులు & ఇతర గిరిజనులకు నెలకు రూ. 1000 కు తగ్గకుండా ఆదాయాన్ని కల్పించే ఉద్దేశ్యంతో ఇది అమలుపరచబడింది.
- దేశవ్యాప్తంగా 200 జిల్లాలలో మొదలైన ఈ పథకం 2008 ఏప్రిల్ నాటికి దేశంలోని అన్ని జిల్లాలకు (హైదరాబాద్ లాంటి 100% పట్టణ జనాభా గల జిల్లాలు తప్ప) విస్తరింపబడింది.
- 2014-15 నాటికి NREGS 619 జిల్లాలలో అమలువుతుంది.
- ఉద్యమిత్వ లక్షణాలు లేని గుర్తింపు పొందిన శ్రామికులకు సంవత్సరంలో కనీసం 100 రోజులు వేతన ఉపాధిని కల్పించడం ద్వారా గ్రామీణ సామాజిక ఆస్తులను వృద్ధిచేస్తారు.
- కూలీలను ఎంపిక చేసేటప్పుడు 1/3 వ వంతు మహిళలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటారు.
- కూలీలుగా పేరు నమోదు చేసుకున్న 15 రోజులలోపు ఉపాధిని కల్పించాలి. పని కల్పించలేకపోతే ప్రభుత్వం హామీగా 50% వరకు వేతనాన్ని నష్టపరిహారంగా చెల్లించాలి. (మొదటి 30 రోజులు - 25%, ఆ తరువాత 50%).
- ఈ పథకం యొక్క అమలులో నిర్లక్ష్యం చేసిన అధికారులపై చట్టరీత్యా రూ. 1000 వరకు జరిమానా విధిస్తారు.
- పని కల్పించే స్థలం, కూలీల నివాసానికి 5 కి.మీ దాటితే రవాణా & ఇతర ఖర్చుల కోసం 10% వేతనం అదనంగా చెల్లిస్తారు.
- పని దినాల సంఖ్య ప్రారంభంలో సం॥నికి 100 రోజులు ఉండగా, క్రమంగా పెంచి 150 రోజులకు చేశారు.
- ప్రారంభంలో రోజువారి వేతనం రూ. 80 వుండేది. అనంతరం రూ. 100 కి, తరువాత రూ. 120 కి, తరువాత రూ. 140 కి, 2014 ఏప్రిల్ 1 నుండి తమిళనాడు & ఆంధ్రప్రదేశ్‌లలో రూ. 180 కి, 2016 ఏప్రిల్ 01 నుండి రూ. 194 కి పెంచారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 09850 95599

☛ **గమనిక :** 1) ప్రస్తుతం దేశంలో NREGS నందు ఎక్కువ వేతన రేటు గల రాష్ట్రం : **హర్యానా (రోజుకి రూ.250)**
2) తక్కువ వేతన రేటు గల రాష్ట్రం : **ఛత్తీస్‌ఘడ్ & మధ్యప్రదేశ్ (రోజుకి రూ.159).**
3) NREGS ద్వారా దేశంలో అధిక అభివృద్ధిని సాధించిన రాష్ట్రం : **గుజరాత్**
4) NREGS ద్వారా అధికంగా ఉపాధిని కల్పించిన రాష్ట్రాలు : **1) రాజస్థాన్ 2) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్**
5) ఎస్.సి.లకు అధికంగా ఉపాధిని కల్పించిన రాష్ట్రం : **పంజాబ్**
6) ఎస్.టి.లకు అధికంగా ఉపాధిని కల్పించిన రాష్ట్రం : **మధ్యప్రదేశ్**
7) మహిళలకు అధికంగా ఉపాధిని కల్పించిన రాష్ట్రం : **కేరళ**

- నిధులను కేంద్ర, రాష్ట్రాలు **90 : 10** నిష్పత్తిలో భరిస్తాయి.
- పథకాన్ని అమలుచేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలది.
- 2014-15 నాటికి దేశవ్యాప్తంగా సుమారు **13 కోట్ల జాబ్ కార్డ్స్** జారీచేశారు.

### ✣ విజయాలు - వైఫల్యాలు :

- వృద్ధిరేటు లక్ష్యం **8%** అయినప్పటికి **7%** వరకు సాధించాం.

☛ **గమనిక :** పంచవర్ష ప్రణాళికల చరిత్రలోనే అత్యధిక వార్షిక వృద్ధిరేటును కనబరిచిన ప్రణాళిక : **10వ ప్రణాళిక.**

- వ్యవసాయ వృద్ధిరేటు లక్ష్యం **4%** కాగా సాధించింది **1.8%** మాత్రమే.
- పొదుపురేటు స్థూలజాతీయోత్పత్తిలో **26.8%** ఉండాలనేది లక్ష్యం కాగా సాధించింది **28.2%**.
- పెట్టుబడి రేటు స్థూలజాతీయోత్పత్తిలో **28.4%** ఉండాలనేది లక్ష్యం కాగా సాధించింది **27.5%**.

## ❖ ఇండియా విజన్ 2020 :

- **ఇండియా విజన్ 2020 :** రాబోయే 20 సంవత్సరాలలో భారత ఆర్థికవ్యవస్థ పురోగతిని అంచనావేస్తూ రూపొందించిన ప్రకటన.
- 10వ ప్రణాళికలో భాగంగా 2003 జనవరి 23 న విజన్ 2020 ను రూపొందించారు.
- ఇండియా విజన్ 2020 రూపకర్తలు : **కె.సి.పంత్, శ్యాంప్రసాద్ గుప్తా.**
- ఇండియా విజన్ 2020 యొక్క నినాదం : **"Think Globally - Act Locally"**

### ✣ ముఖ్యాంశాలు :

1. భారతదేశ వార్షిక వృద్ధిరేటు 9% ఉండాలి.
2. తలసరి ఆదాయాన్ని 2 రెట్లు పెంచాలి.
3. 6 నుండి 14 సం॥రాల పిల్లలు 100% పాఠశాలలో నమోదు అయ్యేటట్లు చూడడం.
4. వ్యవసాయరంగం మీద ఆధారపడిన జనాభాను 56% నుండి 40% తగ్గించాలి.
5. పట్టణ జనాభాను 25% నుండి 40% నికి పెంచడం.
6. ప్రతి ఏటా 2% ఉద్యోగ అవకాశాలు పెంచాలి. 2020 నాటికి 20 కోట్ల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.
7. 2020 నాటికి పెరిగే 1.35 మి॥ల జనాభాకు కనీస వసతులను కల్పించాలి.
8. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్‌లో ఇధనాల్ కలపడానికి చర్య తీసుకోవాలి.
9. అసంఘటిత రంగంలో అదనంగా ఉపాధి పెంచాలి.
10. మహానగరాల్లో నీటి సమస్య ఇప్పటిలాగానే కొనసాగకుండా చూడడం.
11. 2020 నాటికి నిరుద్యోగం, నిరక్షరాస్యత మరియు పేదరిక నిర్మూలనను చేపట్టడం.

### ✣ విజన్ 2020 లక్ష్యాలు (%) :

- దారిద్ర్యరేఖకు దిగువ గల జనాభా : 13%
- నిరుద్యోగిత రేటు : 6.8%
- వయోజన అక్షరాస్యత రేటు : 96%
- విద్య వ్యయం : 4.9%

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 99350 95599

- సగటు ఆయుఃప్రమాణం (సంవత్సరాలు) : 69
- శిశుమరణాల రేటు : 22.5%
- ఆరోగ్య వ్యయం : 3.4%
- టెలిఫోన్ లభ్యత (1000 మందికి) : 2003
- వ్యవసాయ రంగం : 6%
- జిడిపిలో పారిశ్రామిక రంగం : 34%
- జిడిపిలో సేవారంగం : 60%
- పెట్టుబడి : 15,25,639 కోట్లు

## పదకొండవ పంచవర్ష ప్రణాళిక (2007-2012)

- **కాలం : ఏప్రిల్ 1, 2007 నుండి మార్చి 31, 2012 వరకు.**
- ప్రణాళికా ముసాయిదాను ఎన్.డి.సి. 54వ సమావేశములో ఆమోదించిన తేది : **2007 డిసెంబర్ 19**
- **అధ్యక్షుడు :** మన్మోహన్‌సింగ్.
- **ఉపాధ్యక్షుడు :** మాంటేగ్ సింగ్ అహ్లువాలియా.
- **సమూనా :** యం.ఎస్. అహ్లువాలియా.
- **ప్రాధాన్యత :** సమ్మిళితవృద్ధి – సత్వర ప్రగతి (Faster and Inclusive Growth)



**మాంటేగ్ సింగ్ అహ్లువాలియా**

☛ **గమనిక : సమ్మిళిత వృద్ధి :** ఎస్.సి., ఎస్.టి. మైనారిటీలు, మహిళలు, వెనుకబడిన వర్గాలవారిని కలుపుకునిపోయి అభివృద్ధిని సాధించుట.

- 11వ ప్రణాళిక అంచనా వ్యయంలో **కేంద్ర ప్రణాళిక వాటా 59.2%. రాష్ట్రాల వాటా 40.8%.**

| | | | |
|---|---|---|---|
| **వ్యయం** | 1) అంచనా వ్యయం | : | 36,44,718 కోట్లు |
| | 2) వాస్తవ వ్యయం | : | 36,74,936 కోట్లు |
| | 3) ప్రభుత్వ పెట్టుబడి | : | 23% |
| | 4) ప్రైవేటు పెట్టుబడి | : | 77% |
| **వృద్ధిరేటు** | 1) ఆశించిన వృద్ధిరేటు | : | 8.1% (ముందుగా 9% నిర్ణయించి తర్వాత మార్చారు) |
| | 2) సాధించిన వృద్ధిరేటు | : | 7.94% |
| | 3) తలసరి ఆదాయ వృద్ధిరేటు | : | 6.0% |
| | ☛ **గమనిక :** అత్యధిక తలసరి ఆదాయ వృద్ధిరేటు (6%) నమోదు చేసిన ప్రణాళిక : **పదకొండవ ప్రణాళిక.** | | |
| **రంగాలవారీగా వృద్ధిరేటు** | 1) వ్యవసాయరంగ వృద్ధిరేటు లక్ష్యం | : | 4% |
| | 2) సాధించినది | : | 3.6% |
| | 3) పారిశ్రామిక వృద్ధిరేటు లక్ష్యం | : | 10.1% |
| | 4) సాధించినది | : | 6.6% |
| | 5) సేవారంగ వృద్ధిరేటు లక్ష్యం | : | 9.9% |
| | 6) సాధించినది | : | 9.8% |
| **కేటాయింపులు** | 1) సాంఘిక సేవలు | : | 30.3% |
| | 2) శక్తి | : | 23.4% |
| | 3) వ్యవసాయము మరియు నీటిపారుదల | : | 18.5% |
| | 4) రవాణా మరియు సమాచారము | : | 18.3% |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 99850 95590

| | | |
|---|---|---|
| 5) | పరిశ్రమలు | : 4.2% |
| 6) | సాంకేతిక పరిజ్ఞానము మరియు పర్యావరణము | : 2.4% |
| 7) | ఇతర సేవలు | : 3% |
| 8) | జి.డి.పి లో పొదుపు | : 34.80% |
| 9) | జి.డి.పి లో పెట్టుబడి | : 36.70% |
| 10) | ఎగుమతుల వృద్ధి | : 22.50% |
| 11) | దిగుమతుల వృద్ధి | : 38.50% |

**పదకొండవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు**

| అంశం | వాస్తవ వ్యయం (కోట్ల రూ॥లలో) | మొత్తం వ్యయం (శాతంగా) |
|---|---|---|
| వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, గ్రామీణాభివృద్ధి, ప్రత్యేక ప్రాంతాల కార్యక్రమాలు, నీటిపారుదల, వరదల నియంత్రణ | 6,74,105 | 18.5 |
| శక్తి రంగం | 8,54,123 | 23.4 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 1,53,600 | 4.2 |
| రవాణా సౌకర్యాలు | 5,72,413 | 15.7 |
| కమ్యూనికేషన్స్ | 95,380 | 2.6 |
| విజ్ఞానం, సాంకేతిక విజ్ఞానం పర్యావరణం | 87,933 | 2.4 |
| సాధారణ ఆర్థిక సేవలు | 62523 | 1.7 |
| సాంఘిక సేవలు | 11,02,327 | 30.3 |
| సాధారణ సేవలు | 42,283 | 1.2 |
| **మొత్తం వ్యయం** | **36,44,718** | **100** |

✤ **11వ ప్రణాళిక వార్షిక వృద్ధిరేట్లు :**

| | | |
|---|---|---|
| 2007-08 | : | 9.3% |
| 2008-09 | : | 6.7% |
| 2009-10 | : | 8.6% |
| 2010-11 | : | 8.9% |
| 2011-12 | : | 6.7% |

➻ 11వ ప్రణాళికలో 6 రంగాలు 27 అంశాలకు ప్రాధాన్యతను ఇచ్చారు.

1. ఆదాయము - పేదరికము (6 అంశాలు)
2. విద్య (5 అంశాలు)
3. ఆరోగ్యం (5 అంశాలు)
4. స్త్రీలు - పిల్లలు (3 అంశాలు)
5. అవస్థాపనా సౌకర్యాలు (4 అంశాలు)
6. పర్యావరణం (4 అంశాలు)

**1. ఆదాయము - పేదరికము (6 అంశాలు) :**

1) జి.డి.పి.వృద్ధిరేటును 9% సాధించటం.
2) వ్యవసాయరంగ వృద్ధిరేటును 4% సాధించటం.
3) 58 మిలియన్ల మందికి కొత్తగా ఉపాధిని కల్పించటం.
4) విద్యావంతులలో నిరుద్యోగం 5% కంటే తక్కువ ఉండేలా చూడటం.
5) నైపుణ్యం లేని శ్రామికుల వేతనాలు 20% పెరిగే విధంగా చూడటం.
6) ప్రణాళిక చివరి నాటికి పేదరికమును 10 పాయింట్లకు తగ్గించేందుకు కృషి చేయటం.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 89850 95599

**2. విద్య (5 అంశాలు) :**

1) ప్రాథమిక విద్యను అభ్యసించే వారిలో డ్రాప్ అవుట్ రేటును 52.2% నుండి 20% కి తగ్గించటం.
2) ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచటం.
3) 7 సంవత్సరాలు పైబడిన వారిలో అక్షరాస్యత రేటును 25% పెంచటం.
4) స్త్రీ, పురుషుల మధ్య అక్షరాస్యత వ్యత్యాసమును 10% తగ్గించటం.
5) ఉన్నత విద్యను అభ్యసించే వారి శాతమును 10% నుంచి 15% పెంచటం.

**3. ఆరోగ్యము (5 అంశాలు) :**

1) 2012 నాటికి శిశుమరణాల రేటును 28 కి తగ్గించటం. (1000 : 28)
2) ప్రసూతి మరణాలను 1000 కి 1 కి తగ్గించటం. (1000 : 1)
3) 2012 నాటికి సంతాన ఉత్పత్తి రేటును 21%కి తగ్గించటం.
4) 2009 నాటికి అందరికి పరిశుభ్రమయిన త్రాగునీరు అందించటం.
5) పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నపిల్లల సంఖ్య ప్రస్తుతస్థాయి నుండి సగానికి తగ్గించటం.

**4. స్త్రీలు - పిల్లలు (3 అంశాలు) :**

1) స్త్రీ పురుష నిష్పత్తిని 950 కి పెంచటం. (1000 : 950), (0-6 సం॥ల లోపు పిల్లలు స్త్రీ, పురుష నిష్పత్తి)
2) ప్రభుత్వ పథకాలలో లబ్దిదారులలో స్త్రీలు 33% ఉండేలా చూడాలి.
3) బాల కార్మికులు లేకుండా చూడటం అనగా పిల్లలు తమ బాల్యమును పూర్తిగా ఆనందించాలి.

**5. అవస్థాపనా సౌకర్యాలు (Infrastructure Facilities) (5 అంశాలు) :**

1) 2009 నాటికి అన్ని గ్రామీణ పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం.
2) 2009 నాటికి అన్ని గ్రామాలలో రోడ్లను నిర్మించటం.
3) 2007 నాటికి అన్ని గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యాలు, 2012 నాటికి అన్ని గ్రామాలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించటం.
4) 1000 మంది జనాభా వున్న ప్రతీ గ్రామానికి (గిరిజన ప్రాంతాలలో 500 మంది ప్రజలు). 2009 నాటికి పక్కారోడ్లు, 2016-17 నాటికి పక్కా గృహాలు ఏర్పాటుచేయాలి.
5) 2012 నాటికి తాగునీటి సౌకర్యం కల్పించాలి.

**6. పర్యావరణం (4 అంశాలు) :**

1) అదనంగా 5% అడవులను పెంచటం.
2) 2012 నాటికి పట్టణాలలో వాయు కాలుష్యం లేకుండా చూడటం.
3) 2012 నాటికి అన్ని నదులను పరిశుభ్రంగా ఉంచటం.
4) 2016-17 నాటికి ఇంధన సామర్థ్యమును 20% పెంచటం.

☛ **గమనిక :** 11వ ప్రణాళికలో 27 అంశాలలో 13 అంశాలను రాష్ట్రాలకు నిర్దేశించారు.

### ✣ పదకొండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు :

- **'2007 అక్టోబర్ 2'** న భూమిలేని పేదవారికి బీమా కల్పించుటకు **"ఆమ్ ఆద్మీ బీమా యోజన"** ను ప్రవేశపెట్టారు.
- సంవత్సరానికి 200 రూపాయలు ఎల్.ఐ.సి కి ప్రీమియం చెల్లిస్తే ప్రమాద బీమా రూ. 75,000, అంగవైకల్యం సంభవిస్తే రూ. 37,500, సహజ మరణం సంభవిస్తే రూ. 30,000లను అందజేస్తారు. ఈ పథకానికి అయ్యే ఖర్చు కేంద్ర, రాష్ట్రాలు 75 : 25 నిష్పత్తిలో భరిస్తాయి.
- **2007 అక్టోబర్ 1 "రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన"** పథకాన్ని ప్రవేశ పెట్టారు.
- అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు ఆరోగ్య బీమా కల్పిస్తారు. సంవత్సరానికి రూ. 750, ఎల్.ఐ.సి. కి ప్రీమియం చెల్లిస్తే రూ. 30,000 ల వరకు ఆరోగ్యబీమా ఉంటుంది. లబ్దిదారులకు ఒక కార్డును జారీ చేస్తారు.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89856 95599

### ✣ రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (RKVY) :

- **2007 నవంబరు 19** NOAPSను (ఇగ్నో APS) IGNOAPS గా ఇందిరా గాంధీ నేషనల్ ఓల్డ్ ఏజ్ పెన్షన్ స్కీమ్ ను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో దీనిని ఎన్.టి.ఆర్. భరోసాగా వృద్ధులకు రూ.1000 పింఛను అందజేస్తున్నారు.

### ✣ జాతీయ ఆహార భద్రతా మిషన్ (NFSM) :

- 2007 మే 29 న **"జాతీయ ఆహార భద్రత మిషన్"**ను ప్రారంభించారు.
  **దీని ముఖ్య ఉద్దేశం** : 2011-12 అనగా 11వ ప్రణాళికా చివరి నాటికి
  1. వరి ఉత్పత్తిని 10 మిలియన్ల టన్నులకు పెంచటం.
  2. గోధుమల ఉత్పత్తిని 8 మి॥ట లకు పెంచటం.
  3. పప్పుధాన్యాల ఉత్పత్తిని 2 మి॥ట లకు పెంచటం
  4. 12వ ప్రణాళికా కాలంలో మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తిని 25 మి॥టలకు పెంచటం
- **2007లో** వ్యభిచార వృత్తి నుండి విముక్తి పొందిన వారికి పునరావాసం కల్పించుటకు **ఉజ్వల పునరావాస కార్యక్రమాన్ని** ప్రారంభించారు. (Ujjawala- A Scheme for Prevention of Trafficking and Rescue, Rehabilitation and Reintegration)
- **2008 మార్చి 8 ధనలక్ష్మి పథకం** : దీని ఉద్దేశ్యం విద్యాపరంగా వెనుకబడిన రాష్ట్రాలలో బాలికలకు ఉపకార వేతనాలు అందించటం.
- **2008 మే 27 న** ఒడిశా రాష్ట్రంలో **సంబల్‌పూర్‌లో యశోధ పథకం** ప్రవేశపెట్టారు.
  **దీని ముఖ్య ఉద్దేశం** : ప్రసూతి మరణాల రేటు, శిశు మరణాల రేటును తగ్గించడం.
- 2008 లో పట్టణ ప్రాంతాలలో విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించుటకు **"ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్"**ను ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా 37 లక్షల మందికి ఉపాధి కల్పన.
- 2008లో యశోధ పథకాన్ని ప్రవేశపెట్టారు.
  **దీని ముఖ్య ఉద్దేశం** : ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, నర్సులు పురుడుపోసేందుకు ఉద్దేశించిన పథకం.
- 2009లో వయోజనులైన మహిళలకు అక్షరాస్యులను చేయడం కోసం జాతీయ మహిళా అక్షరాస్యతా కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- 2009లో మార్చి 1 మాధ్యమిక విద్యను విస్తరించుటకు రాష్ట్రీయ మాధ్యమిక శిక్షణ అభియాన్ (RMSA)ను ప్రారంభించారు.
- 2009 సాక్షర్ భారత్ మిషన్‌ను ప్రవేశపెట్టారు.
  **దీని ముఖ్య ఉద్దేశం** : దేశంలో 7 కోట్ల మందిని అక్షరాస్యులుగా చేయడం.
- 2010 లో **కిషోర బాలికల** కోసం **సబల పథకం** ప్రవేశపెట్టారు.
  **దీని ముఖ్య ఉద్దేశం** : 11 నుండి 18 సం॥ల మధ్య వయస్సు గల కౌమార బాలికలలో పోషక విలువలు, ఆర్థిక స్థాయిని పెంచడం.

### ✣ విద్యాహక్కు చట్టం (Right to Education Act) :

- దీనిని 2009 ఆగస్టు 26 న ప్రవేశపెట్టారు.
- ఇది 2010 ఏప్రిల్ 1 నుండి అమలులోనికి వచ్చింది.
  **దీని ముఖ్య ఉద్దేశం** : 6-14 సం॥ల బాలబాలికలందరికీ ఉచిత నిర్భంద సార్వత్రిక ప్రాథమిక విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత.

### ✣ స్వావలంబన 2010 ఏప్రిల్ 1 :

- స్వావలంబన 2010 ఏప్రిల్ లో ప్రకటించి 2011 ఏప్రిల్ నుండి లబ్ధిదారుల పేర్లు నమోదును ప్రారంభించారు.
- అసంఘటిత రంగంలో పనిచేసే శ్రామికులలో పొదుపు ప్రవృత్తిని పెంచి ఆర్థిక భద్రత కల్పించడానికి వృద్ధాప్యంలో పెన్షన్ చెల్లించడం ఈ పథకం ఉద్దేశ్యం.
- అసంఘటిత రంగంలో ఉన్న 30 కోట్ల మంది కార్మికుల పొదుపు అలవాట్లను పెంచేందుకు ఉద్దేశించినది.
- కొత్త జాతీయ పెన్షన్ పథకంలో పేరు నమోదుచేసుకుని సంవత్సరానికి 1000 నుండి 12 వేల వరకు పొదుపుచేస్తే దానికి ప్రతీ సంవత్సరానికి కేంద్రప్రభుత్వం 1000 జమచేస్తుంది.
- దీనిని 2015 జూన్ 01 నుండి **అటల్ పెన్షన్ యోజన (APY)** లో విలీనం చేశారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph : 89350 95599

### ✣ రాజీవ్ ఆవాస్ యోజన (RAY) పథకం :

- 2011 జూన్ 3 న **రాజీవ్ ఆవాస్ యోజన పథకం** ప్రవేశపెట్టారు.
  **దీని ముఖ్య ఉద్దేశ్యం** : దేశవ్యాప్తంగా పేదవారికి 15 లక్షల గృహాలను నిర్మించడం.

### ✣ JSS (Janani Suraksha Yojana) - (2011 June 1st) :

- శిశు మరణాలు ప్రసూతి మరణాలను తగ్గించే ఉద్దేశ్యంతో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా పౌష్టికాహారం మరియు మందులు అందజేయడంతో పాటు ప్రసవ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుంది.

### ✣ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (NRLM) :

- 2011 జూన్ 1 న **జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (National Rural Livelihood Mission)** పథకంను రాజస్థాన్ రాష్ట్రంలోని **బన్స్‌వారా** అనే గ్రామంలో ప్రవేశపెట్టారు.
  **ఈ పథక ముఖ్య ఉద్దేశ్యం** : 7 కోట్ల మంది పేద మహిళలకు స్వయంసహాయక బృందాలను ఏర్పాటుచేసి సూక్ష్మఋణాలను అందజేసి ఉపాధి అవకాశాలను కల్పిస్తారు.
- ఈ పథకానికి అయ్యే ఖర్చు కేంద్రం, రాష్ట్రాలు 75 : 25 నిష్పత్తిలో భరిస్తాయి.
- గతంలో గల SGSY పథకాన్ని **National Rural Livelihood Mission** గా పునర్‌వ్యవస్థీకరించారు.

### ✣ రాజీవ్‌గాంధీ ఈక్విటీ పొదుపు పథకం :

- ఈ పథకాన్ని 2012 సెప్టెంబర్‌లో ప్రారంభించారు.
  **ముఖ్య ఉద్దేశ్యం** : ఈక్విటీ మార్కెట్‌లో తొలిసారిగా పెట్టుబడులు పెట్టే మదుపరులకు ఈ పథకం టాక్స్ బ్రేక్‌లను ఆఫర్ చేస్తుంది.

## పన్నెండవ పంచవర్ష ప్రణాళిక (2012-17)

- **కాలం : 2012, ఏప్రిల్ 1 నుండి 2017, మార్చి 31.** (నీతి ఆయోగ్ రావడంతో కాలం కుదింపు)
- 12వ ప్రణాళిక ముసాయిదాను 2012 డిసెంబర్ 7న 57వ సమావేశములో (NDC) ఆమోదించింది.
- 12వ ప్రణాళికలో కేంద్ర, రాష్ట్రాల ప్రణాళికల వాటా **52 : 48.**
- **ప్రణాళికా సంఘ అధ్యక్షుడు** : మన్మోహన్‌సింగ్
- **ఉపాధ్యక్షుడు** : మాంటేగ్‌సింగ్ అహ్లువాలియా.
- **నమూనా** : మాంటేగ్ సింగ్ అహ్లువాలియా.

☛ **గమనిక** : వరుసగా రెండు ప్రణాళికలకు ఉపాధ్యక్షులుగా పనిచేసిన వ్యక్తి : **మాంటేగ్‌సింగ్ అహ్లువాలియా**

- **ప్రాధాన్యత** : వేగంగా మరింత సమ్మిళితంగా, సుస్థిరాభివృద్ధితో కూడిన అభివృద్ధిని సాధించడం.

| | | | |
|---|---|---|---|
| **వ్యయం** | 1) అంచనా వ్యయం | : | 76,69,807 కోట్లు |
| | 2) వాస్తవ వ్యయం | : | - |
| | 3) ఆశించిన వృద్ధిరేటు | : | 8% |
| | 4) సాధించిన వృద్ధిరేటు | : | - |
| **రంగాల వారీగా వృద్ధిరేటు :** | 1) వ్యవసాయ రంగ వృద్ధిరేటు లక్ష్యం | : | 4% |
| | 2) పారిశ్రామిక రంగ వృద్ధిరేటు లక్ష్యం | : | 8.1% |
| | 3) సేవారంగ వృద్ధిరేటు లక్ష్యం | : | 9.1% |
| **కేటాయింపులు** : | 1) సాంఘిక సేవలు | : | 34.07% |
| | 2) శక్తి | : | 18.08% |
| | 3) రవాణా మరియు సమాచారం | : | 16.8% |
| | 4) గ్రామీణ అభివృద్ధి | : | 6.0% |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

| | | |
|---|---|---|
| 5) వ్యవసాయం మరియు నీటిపారుదల | : | 10.2% |
| 6) పరిశ్రమలు మరియు ఖనిజాలు | : | 4.9% |
| 7) సాంకేతిక పరిజ్ఞానం | : | 4.0% |
| 8) పర్యావరణం | : | 1.4% |

### పన్నెండవ పంచవర్ష ప్రణాళిక వనరుల కేటాయింపు

| అంశం | వాస్తవ వ్యయం (కోట్ల రూ।।లలో) | మొత్తం వ్యయం (శాతంగా) |
|---|---|---|
| వ్యవసాయం | 3,63,273 | 4.7% |
| గ్రామీణాభివృద్ధి | 4,57,464 | 6.0% |
| ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి | 80,370 | 1.0% |
| నీటిపారుదల | 4,22,012 | 5.5% |
| విద్యుత్ | 14,38,466 | 18.8% |
| పరిశ్రమలు, ఖనిజాలు | 37,07,302 | 4.9% |
| రవాణా | 120,41,172 | 15.7% |
| సమాచారం | 80,984 | 1.0% |
| సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం | 1,67,350 | 2.2% |
| ఆర్థికసేవలు | 3,05,612 | 4.0% |
| సాంఘికసేవలు | 26,64,843 | 34.7% |
| సాధారణ సేవలు | 1,07,959 | 1.4% |
| **మొత్తం వ్యయం** | **76,69,807** | **100** |

### లక్ష్యాలు :

- విద్యుత్ ఉత్పత్తి : **82,000 మెగావాట్లకు** పెంచాలి.
- ఉన్నత విద్య : **2016-17** నాటికి **18-25%**, **2020** నాటికి **30%** నికి పెంచాలి.
- GDS (Gross Domestic Saving) : **36.2 శాతానికి** పెంచాలి.
- GDI (Gross Domestic Investment) : **38.7%** నికి పెంచాలి. (11వ ప్రణాళిక - 36.4%)
- ద్రవ్యోల్బణం : **4.5-5%** మధ్యలో ఉంటుందని ఆశించారు. (11వ ప్రణాళిక - 6%)
- మూలధన ఖాతాలో మిగులు : **5%** ఉండాలని నిర్దేశం (11వ ప్రణాళిక - 3.8%)
- పేదరికం : **10%** తగ్గించాలి.
- వ్యవసాయేతర రంగాల్లో ఉద్యోగావకాశాలు : **50 మిలియన్ల మందికి** కల్పించాలి.
- శిశుమరణాలు : 50 నుంచి **25** కు తగ్గించాలి.
- MMR (Mother Mortality Rate) : **254** నుంచి **100** కు తగ్గించాలి. (1000 కి, 1 లక్షకు 100)
- TFR (Total Mortality Rate) : ప్రత్యుత్పత్తి రేటును **2.9** నుంచి **2.1** కు తగ్గించాలి.
- స్త్రీ, పురుష నిష్పత్తి (0-6 సం।।) : **950** కి పెంచాలి.
- G.D.P. లో అవస్థాపనా వ్యయం : **9%** నికి పెంచాలి.
- స్థూల సాగుభూమిని : **90 మి।।హె।।** నుంచి **103 మి।।హె।।** లకు పెంచటం.
- విద్యుత్ నష్టాలు : **20%** నికి తగ్గించటం.
- గ్రామీణ టెలిఫోన్ సాంద్రత : **70%** నికి పెంచాలి.
- ఏటా ఒక మి।। హెక్టార్ల భూమిలో మొక్కలు నాటాలి.
- 30,000 మెగావాట్ల పునరుత్పత్తి విద్యుత్‌ను సాధించాలి.
- 90% బ్యాంకింగ్ సేవలు కుటుంబాలకు అందించాలి.
- ఆధార్‌కార్డ్ ద్వారా ప్రత్యక్ష సబ్సిడీని కల్పించాలి.

RIGHT CHOICE ACADEMY KHAMMAM HYDERABAD. Ph : 89850 95599

### ✤ 12వ ప్రణాళికలో వార్షిక వృద్ధిరేటు :

- 2012-13 : 4.9%
- 2013-14 : 6.6%
- 2014-15 : 7.5%
- 2015-2016 : 7.6%
- 2016-17 : 7.5% (ముందస్తు అంచనా)

➵ 12 వ ప్రణాళికలో **7 రంగాలు 25 అంశాలకు** ప్రాధాన్యం ఇచ్చారు.

1) ఆర్థికవృద్ధి (4 అంశాలు) 2) పేదరికము-ఉద్యోగిత (2 అంశాలు) 3) విద్య (3 అంశాలు)
4) ఆరోగ్యం (3 అంశాలు) 5) అవస్థాపనా సౌకర్యాలు (8 అంశాలు)
6) పర్యావరణము (3 అంశాలు) 7) సేవలు (2 అంశాలు)

### 1. ఆర్థికవృద్ధి (4 అంశాలు) :

1) జి.డి.పి. వృద్ధిరేటు : 8%
2) వ్యవసాయ వృద్ధిరేటు : 4%
3) పారిశ్రామిక రంగం : 8.1%
4) **11వ ప్రణాళిక** సాధించిన **వృద్ధిరేటు** కంటే **12వ ప్రణాళిక** ఎక్కువ **వృద్ధిరేటు** సాధించాలి.

### 2. పేదరికము-ఉద్యోగిత (2 అంశాలు) :

1) పేదరికమును **10 పాయింట్లకు** తగ్గించడం.
2) వ్యవసాయేతర రంగాలలో కొత్తగా **50 మిలియన్ల** మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలి.

### 3. విద్య (3 అంశాలు) :

1) ప్రణాళిక చివరినాటికి అక్షరాస్యతను **100%** సాధించాలి.
2) ఉన్నత విద్యకు వెళ్ళేవారి శాతాన్ని పెంచటం.
3) ప్రణాళిక చివరినాటికి పాఠశాలలో లింగ వ్యత్యాసమును నిర్మూలించటం.

### 4. ఆరోగ్యము (3 అంశాలు) :

1) శిశు మరణాల రేటును 25 కి తగ్గింపు, ప్రసూతి మరణాల రేటును 1 కి తగ్గించటం.
2) ప్రణాళిక చివరికి సంతాన ఉత్పత్తి రేటును తగ్గించటం.
3) పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లల సంఖ్యను ప్రస్తుతస్థాయి నుండి సగానికి తగ్గించటం.

### 5. అవస్థాపనా సౌకర్యాలు (8 అంశాలు) :

1) ప్రణాళిక చివరినాటికి అవస్థాపనా సౌకర్యాల పెట్టుబడిని. 9% కి పెంచటం.
2) స్థూల నీటిపారుదల భూమిని **90 మిలియన్ల హెక్టార్ల** నుండి **108 మిలియన్ల హెక్టార్లకు** పెంచడం.
3) ప్రణాళిక చివరి నాటికి అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం, ప్రణాళిక చివరినాటికి అన్ని గ్రామాలకు రహదారులను ఏర్పాటు చేయడం.
4) జాతీయ రహదారులను అభివృద్ధిపరచటం.
5) ప్రణాళిక చివరినాటికి విద్యుత్ సామర్థ్యం ఒక **లక్ష మెగావాట్లకు** పెంచటం.
6) పర్యావరణ పరిరక్షణ - కలుషితమయిన నదులను శుభ్రపరచటం.
7) ఓడరేవులు, ప్రస్తుతం ఉన్న రోడ్లు, రైల్వే నెట్‌వర్క్ మధ్య పూర్తి అనుసంధానం ఉండేలా చూడటం.
8) మూలధన సాంద్రత, రవాణా ప్రాజెక్టులకు కావలసిన వనరుల కోసం ప్రైవేటు రంగం పెట్టుబడులను ప్రోత్సహించడం.

### 6. పర్యావరణం (3 అంశాలు) :

1) ప్రణాళికా కాలంలో ఏటా **1 మిలియన్ మొక్కలను** నాటడం.
2) పునరావృత విద్యుత్ సామర్థ్యాన్ని అదనంగా **30,000 మెగావాట్లకు** పెంచడం.
3) **2020** నాటికి ప్రస్తుతం ఉన్న వాతావరణ కలుషితాలను **2005** స్థాయితో పోల్చినప్పుడు **20%** నుంచి **25%** తగ్గించడం.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM. HYDERABAD. Ph : 89850 95599

**7. సేవలు (2 అంశాలు) :**

1) ప్రణాళిక చివరినాటికి దేశంలో **90%** కుటుంబాలకు **బ్యాంకింగ్ సేవలు** అందించటం.

2) ప్రణాళిక చివరినాటికి **ఆధార్ కార్డులు, బ్యాంక్‌ఖాతాల** ద్వారా సబ్సిడీ ఇతర సంక్షేమ కార్యక్రమాల చెల్లింపులు అందించటం.

➡ పై లక్ష్యాల సాధనకు జాతీయాభివృద్ధి మండలి ఆమోదించిన **12వ ప్రణాళికా ముసాయిదా 12 కీలక అంశాలకు** చెందిన సవాళ్ళకు పటిష్ట పథకాలను రూపొందించి లక్ష్యాలు సాధించాలని నిర్ణయించింది. అవి :

1. **ఆర్థిక వ్యవస్థ నిర్మాణ సామర్థ్య పెంపుదల :** 9 నుంచి 10% GDP వృద్ధి లక్ష్యసాధనకు అవసరమైన పెట్టుబడులు, సమకూర్చుకోవటానికి సమర్థవంతమైన మూలధన మార్కెట్లు, అవస్థాపనాభివృద్ధికి, పబ్లిక్, ప్రైవేటు పార్టనర్‌షిప్ (PPP), పబ్లిక్ రంగ వనరులు మరింత సమర్థవంతంగా ఉపయోగించే మార్గదర్శకాలు రూపొందించడం.
2. **ఉపాధి అవకాశాలు, శ్రామిక నైపుణ్య సత్వర విస్తరణ :** వృద్ధిరేటు ఉపాధి అవకాశాల విస్తరణకు తోడ్పడటం లేదని, అనేక కీలక రంగాలలో నిపుణుల కొరత తీవ్రంగా ఉందని గుర్తించి మెరుగైన విద్య, శిక్షణావకాశాలు కల్పించటం, తగిన నిపుణులు అందుబాటులో ఉండే సమర్థవంతమైన శ్రామిక మార్కెట్లు కల్పించటం మరియు చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు మార్గాలు సుగమనం చేయటం.
3. **పర్యావరణ నిర్వహణ :** పర్యావరణం, జీవ వైవిధ్యం క్షీణతను అరికట్టటంతోపాటు అభివృద్ధిని కుంటుపరచని జీవనసరళిని ప్రజలు అమలుపరచుకునే మార్గదర్శకాలు రూపొందించడం.
4. **వనరుల సమర్థవంత వినియోగం :** సమీకృతాభివృద్ధి, నిలకడగల ఆర్థికాభివృద్ధి సాధించటానికి భూమి, శ్రమ, మూలధనం, వస్తువులు, సేవల మార్కెట్లను సమర్థవంతంగా తయారుచేయడం. ఈ లక్ష్యాలు సాధించడానికి వివిధ రంగాలలో ఇప్పటివరకు లేనటువంటి మార్కెట్లు అభివృద్ధి చేయటం.
5. **వికేంద్రీకరణ, సాధికారికత మరియు సమాచారం :** దేశ పౌరులందరు ముఖ్యంగా సమాజంలో విచక్షణకు గురైన వర్గాల ప్రజలు జవాబుదారీతనంతోపాటు పౌరహక్కులు అమలుపరచుకుంటూ, తమకి చెందవలసిన అవకాశాలు పొందగలగటం.
6. **సాంకేతిక విజ్ఞానం, నవకల్పనలు :** అధిక ఉత్పాదకత, పోటీతత్వం పెంచుతూ నవకల్పనలకు ప్రోత్సాహకాలు, విభిన్నస్థాయిలలో విద్యావకాశాలు, ప్రభుత్వరంగంలో పరిశోధనా సంస్థలు ఏర్పాటుచేయటం.
7. **శక్తివనరుల భద్రత :** సమీకృతాభివృద్ధి, సత్వర ఆర్థికవృద్ధి సాధించడానికి అమలుపరచే వివిధ పథకాలు శక్తివనరులకు డిమాండ్ పెంచుతాయి. పర్యావరణానికి హానికలగని విధంగా శక్తివనరుల పంపకంలో సమానత్వం సాధించటం.
8. **రవాణా సదుపాయాల సత్వర అభివృద్ధి :** రవాణా సదుపాయాల కొరత, అల్పస్థాయి సామర్థ్యం, ఉత్పాదకతోపాటు వాణిజ్య వ్యయాలను పెంచుతాయి. ఉత్పత్తి అయిన వస్తువులు జాతీయ మార్కెట్‌లోని అన్ని ప్రాంతాలకు చేరవు. రవాణా సదుపాయాల కొరత తీర్చటానికి సమర్థవంతమైన బహుళ రకాల రవాణా సదుపాయాలు కల్పించటం.
9. **గ్రామీణ అవస్థాపన :** గ్రామీణ ప్రాంతాలలో అవస్థాపనా సదుపాయాలు అభివృద్ధి చెందకపోవటం కారణంగా వ్యవసాయ రంగం ఉత్పత్తి అల్పస్థాయిలో ఉంది. ఆహారధాన్యాల కొరత, పౌష్టికాహార లోపం వల్ల శ్రామిక సామర్థ్యం తక్కువగా ఉంది.
10. **పట్టణీకరణ :** పట్టణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటంతో గ్రామీణ పేదలు పట్టణాలకి వలసపోతున్నారు.
    - పట్టణ ప్రాంతాలు, నగరాలలో సాంఘిక, భౌతిక అవస్థాపనా సదుపాయాల కొరత ఏర్పడి మురికివాడలు, కాలుష్యం వంటి సమస్యల తీవ్రత పెరుగుతోంది.
    - పట్టణాలు, నగరాలలో ప్రజావసరాలకు తగిన సాంఘిక, భౌతిక అవస్థాపనాభివృద్ధి మరియు చిన్న పట్టణాలు, నగరాలలో ఈ సమస్యల తీవ్రత పెరగకుండా చర్యలే చేపట్టడం.
11. **నాణ్యత గల విద్యావకాశాలు పెంపొందించటం :** డిమాండ్‌తోపాటు విద్యా సంస్థలు, శిక్షణా సంస్థలు త్వరితగతిన స్థాపిస్తున్నారు.
    - మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు అల్పస్థాయిలో ఉండి అధిక ఫీజులు వసూలుచేస్తున్న ఈ సంస్థలు నాణ్యత, ఉపయోగిత, సమానత్వంతోపాటు అందరికి అందుబాటులో ఉండే విధంగా మార్గదర్శకాలు అమలుచేయటం.
12. ఆరోగ్య సంబంధిత సూచికలో మనదేశం చాలా వెనుకబడి ఉంది. ఆరోగ్య రంగం ప్రజలను రోగాల బారినపడకుండా కాపాడటంతో పాటు, అనారోగ్యం నుంచి ఆరోగ్యవంతులను చేసే దిశన కృషి చేయవలసి ఉంటుంది.
    - వైద్యసదుపాయాలు, వైద్యులు, జనాభాకు తగినంతగా లభించకపోవటం, ప్రజలందరికి ముఖ్యంగా స్త్రీలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్యసేవల లభ్యత, మెరుగుదలకు చర్యలు చేపట్టడం.

## ❖ 12వ పంచవర్ష ప్రణాళిక (2012-17) ప్రగతి :

➡ 12వ పంచవర్ష ప్రణాళిక పురోగతిని పర్యవేక్షిస్తున్నది : **నీతి ఆయోగ్**.

➡ IMF అంచనా ప్రకారం **2016-17** సం॥నికి భారత వృద్ధిరేటు : **7.4%**

➡ ప్రణాళిక తొలి నాలుగేళ్ళలో వ్యవసాయ రంగ సగటు వృద్ధిరేటు : **1.6%**

➡ **2013-14** లో వ్యవసాయానుబంధరంగాల వృద్ధిరేటు : **4.2%**

LIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 99859 95599

- **2014** లో భారత సేవారంగం ఆధారిత వృద్ధి : **10.3%**
- **2015-16** లో విద్యుత్ అదనపు సామర్థ్య లక్ష్యం **20037.1** మె॥వా॥ కాగా **2015 డిసెంబర్ 31** నాటికి సాధించి విద్యుత్ ఉత్పత్తి : **11,226** మె॥వా, తద్వారా **మేక్ ఇన్ ఇండియా** కార్యక్రమానికి చేయూత లభించింది.
- స్థూల పొదుపు మార్కెట్ ధరల వద్ద **2012-13** లో **GDP** లో **33.8%** కాగా **2014-15** నాటికి **33%** తగ్గింది.
- ప్రణాళికలోని మొదటి నాలుగేళ్ళలో తలసరి స్థూలదేశీయోత్పత్తి **4.3%, 5.3%, 5.9%, 6.2%**గా నమోదయింది.
- ప్రణాళిక తొలి మూడేళ్ళలో వినియోగంలో వృద్ధి సగటు **5.8%** కాగా, స్థిరపెట్టుబడి సగటు వృద్ధి - **4.4%.**
- **2012-13** లో **292** బి॥డా॥ గా ఉన్న విదేశీమారక నిల్వలు **2015-16** నాటికి **349.6** బి॥డా॥ లకు చేరాయి.

## ❖ సాంఘిక సేవలు :

- ప్రణాళికా తొలి నాలుగేళ్ళలో సాంఘికసేవలకు ప్రభుత్వం వ్యయంచేసిన

| | | |
|---|---|---|
| మొత్తం | : | GDP లో 27-28% |
| విద్యపై వ్యయం | : | GDP లో 3% |
| ఆరోగ్యంపై వ్యయం | : | GDP లో 1.3% |

- ఐదేళ్ళలోను శిశుమరణాలు **1990** లో ప్రతీ **1000 జననాలకు 126** ఉండగా, **2013** నాటికి **49** కు తగ్గింది.
- 2014 అక్టోబర్ 2 నుండి 2015 అక్టోబర్ 2 మధ్యకాలంలో స్వచ్ఛభారత్ మిషన్ కింద 88 లక్షల టాయ్‌లెట్‌ల నిర్మాణం జరిగింది.

## ❖ మహిళా సాధికారత :

- **2012** నాటికి **24.2%** **మహిళలు** షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల్లో ఖాతాలను ప్రారంభించారు.
- గ్రామీణ ప్రాంతాల్లో **25.5%**, పట్టణ ప్రాంతాల్లో **23.6%** మంది మహిళలు బ్యాంక్ ఖాతాలను నిర్వహిస్తున్నారు.
- **2015** మానవాభివృద్ధి నివేదిక ప్రకారం **2014** మానవాభివృద్ధి సూచీ విలువ **0.525** కాగా, **పురుషుల్లో 0.660** గా నమోదైంది.

## ❖ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI) :

- ఈ ప్రణాళికా కాలంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం పెరిగింది.
  - **2012-13** లో దేశంలోకి వచ్చిన **FDI** లు : **22.4** బి॥డా.
    **అక్టోబర్ 2014 - జూన్ 2015** వచ్చిన **FDI** లు : **40%** పెరిగాయి.
- **2011-12 నుండి 2015-16 (నవంబర్) FDI ల వివరాలు :**

సేవారంగంలో

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | జపాన్ | : 20% | 2) | అమెరికా : | 19% |
| 3) | మారిషస్ | : 18.9% | 4) | సింగపూర్: | 18.6% |
| 5) | నెదర్లాండ్ | : 15.4% | | | |

- దేశంలోకి ప్రవేశించిన **FDI** లలో అధిక వాటాను దక్కించుకున్న రాష్ట్రాలు (సుమారు 70%)
  **1) ఢిల్లీ 2) హర్యానా 3) మహారాష్ట్ర 4) కర్నాటక 5) తమిళనాడు 6) గుజరాత్ 7) ఆంధ్రప్రదేశ్**

## ❖ రంగాల వారీగా విశ్లేషణ :

### 1. వ్యవసాయరంగం :

- ప్రణాళిక తొలి నాలుగేళ్ళలో వ్యవసాయరంగ సగటు వృద్ధి : **1.6%**
- **2014-15** లో వ్యవసాయానుబంధ రంగాలపై పెట్టుబడి : **2,56,495 కోట్లు.**
- **2013-14** లో ఋతుపవనాల అనుకూలత వల్ల వ్యవసాయ అనుబంధ రంగాల్లో వృద్ధి **4.2%**గా నమోదైంది.
- **2014-15** లో కరువు వలన వ్యవసాయానుబంధ రంగాల వృద్ధి : **0.2%** గా నమోదైంది.

### 2. పారిశ్రామిక రంగం :

- 12వ పంచవర్ష ప్రణాళిక తయారీ రంగ వృద్ధి లక్ష్యం : **10%**
- తయారీరంగాన్ని ప్రోత్సహించుటకు ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు
  1) Invest India 2) Make in India 3) Easy of doing Business 4) e-Biz mission mode project
- తయారీ రంగానికి షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులిచ్చిన పరపతిలో వృద్ధి 2014-15లో 13.2% కాగా, 2015-16 నాటికి 2.5% నికి తగ్గింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

### 3. సేవా రంగం :

- 2014లో భారత్‌లో సేవారంగ వృద్ధిరేటు : **10.3%**
- అంతర్జాతీయ పర్యాటకులకు సంబంధించి **2013** లో 7 మి॥ మంది భారత్‌ను సందర్శించగా **2014** లో **7.7 మి॥లకు** పెరిగింది.
- 2013-14లో మొత్తం సేవలరంగం ఎగుమతుల వృద్ధి : **4%.**

### పంచవర్ష ప్రణాళికలు - ముఖ్యాంశాలు :

- భూసంస్కరణలను ప్రవేశపెట్టిన ప్రణాళిక : 1
- ఈ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టిన ప్రణాళిక : 10
- ఏకస్వామ్య వ్యాపార పద్ధతుల నియంత్రణ చట్టం రూపొందించిన ప్రణాళిక : 6
- కనీస అవసరాల కార్యక్రమంను ప్రారంభించిన ప్రణాళిక : 5
- ఇందిరాగాంధీ గరీబీ హఠావో నినాదాన్ని ఇచ్చిన ప్రణాళిక : 4
- హరిత విప్లవం ప్రారంభమైన ప్రణాళిక : వార్షిక ప్రణాళిక (1966)
- విద్యాహక్కు చట్టాన్ని ప్రవేశపెట్టిన ప్రణాళిక : 11
- వ్యవసాయంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిన ప్రణాళిక : 1
- చైనా, పాకిస్థాన్‌లతో యుద్ధాలు జరిగిన ప్రణాళిక : 3
- అసంతులిత వృద్ధి వ్యూహం ఆధారంగా ఏర్పడిన ప్రణాళిక : 2
- గాంధేయవాద సిద్ధాంతంతో గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇచ్చిన ప్రణాళిక : నిరంతర ప్రణాళిక (1978-80)
- సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి మరియు సమానత్వం లక్ష్యం గల ప్రణాళిక : 9
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రణాళిక : 10
- భారత్ నిర్మాణ్ కార్యక్రమాన్ని అమలుపరచిన ప్రణాళిక : 10
- ఆశించిన వృద్ధిరేటు కన్నా సాధించిన వృద్ధిరేటు ఎక్కువ సాధించిన ప్రణాళికలు : 1, 5, 6, 7, 8
- ఆశించిన వృద్ధిరేటు కన్నా సాధించిన వృద్ధిరేటు తక్కువ సాధించిన ప్రణాళికలు : 2, 3, 4, 9, 10, 11
- అత్యధిక వృద్ధిరేటు సాధించిన ప్రణాళిక : 11 (7.94%)
- పూర్తిగా విజయవంతమైన ప్రణాళికలు : 8, 1
- విఫలమైన ప్రణాళికలు : 3, 4
- శక్తికి ప్రాధాన్యత ఇచ్చిన మొదటి ప్రణాళిక : 6
- శక్తి ప్రణాళిక అని 7వ ప్రణాళికను పిలుస్తారు.
- సూచనాత్మక ప్రణాళికలు : 8, 9, 10, 11, 12
- దీర్ఘదర్శిక ప్రణాళికలు : 3, 7
- ధైర్యంతో కూడిన ప్రణాళిక : 2
- హిందూ వృద్ధిరేటును అధిగమించిన ప్రణాళిక : 6
- తొలిసారిగా 5% వృద్ధిరేటు దాటిన మొదటి ప్రణాళిక : 6
- తొలిసారిగా 6% వృద్ధిరేటు నమోదు చేసిన మొదటి ప్రణాళిక : 7
- విద్యాప్రణాళిక : 11
- నిరంతర ప్రణాళికలు : 1978-80
- పిగ్మీ ప్రణాళికలు : 1966-69
- ఒక సంవత్సరం ముందుగా రద్దుచేయబడిన ప్రణాళిక : 5
- రెండుసార్లు రూపొందించబడిన ప్రణాళిక : 6
- తొలిసారిగా లక్షకోట్ల దాటిన మొదటి ప్రణాళిక : 6
- అంచనా వ్యయం వాస్తవ వ్యయం ఇంచుమించుగా సమానంగా వున్న ప్రణాళిక : 6వ
- ఆర్థిక సంస్కరణల తరువాత ప్రారంభించిన మొదటి ప్రణాళిక : 8
- మూడవ ప్రణాళిక తరువాత మూడు వార్షిక ప్రణాళికలు అమలు చేశారు.
- పి.ఎల్.-480 ఒప్పందం చేసుకున్న ప్రణాళిక : 2వ ప్రణాళిక
- పి.ఎల్-480 ఒప్పందం రద్దు చేసుకున్న ప్రణాళిక : 4వ
- ప్రణాళిక, పేదరికం తగ్గించుటకు దాడి చేసిన ప్రణాళిక : 5

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

# 2 జాతీయ ఆదాయం (NATIONAL INCOME)

## ☞ జాతీయ ఆదాయం :

- ఒక దేశంలో ఒక సంవత్సర కాలంలో ఆ దేశ ప్రజల ద్వారా ఉత్పత్తి అయిన మొత్తం అంతిమ వస్తు సేవల (Goods & Services) నికర విలువయే జాతీయాదాయం.
- **"ఒక దేశంలో, నిర్ణీత కాలంలో సాధారణ నివాసితులచే ఉత్పత్తి చేయబడిన అంతిమ వస్తుసేవల మార్కెట్ విలువనే"** జాతీయ ఆదాయం అంటారు. ఇది దేశంలో లోపల గాని, దేశం వెలుపల గానీ ఉత్పత్తి కాబడవచ్చు.

## ☞ ప్రముఖుల నిర్వచనాలు :

- **పిగూ నిర్వచనం :** ద్రవ్యంతో కొలవడానికి వీలైన, విదేశాల నుంచి వచ్చే ఆదాయంతో సహా సంఘానికి ప్రాప్తించే ఆదాయమే జాతీయాదాయం.
- **మార్షల్ నిర్వచనం :** ఒక దేశంలో శ్రమ, మూలధనాన్ని ఉపయోగించి, సహజ వనరుల సహాయంతో ప్రతి సంవత్సరం ఉత్పత్తి చేసే భౌతిక, అభౌతిక వస్తు సేవలతో కూడుకున్న నికర వస్తు సేవల మొత్తమే ఆ దేశ వాస్తవిక నికర వార్షిక ఆదాయం.
- **సైమన్ కుజ్నెట్స్ నిర్వచనం :** దేశంలోని ఉత్పాదక వనరుల ద్వారా జనితమై, ఏటా తుది వినియోగదారులను చేరే వస్తు సేవల మొత్తం నికర విలువను లేదా మూలధన రాశికి జత చేయబడే నికర విలువను జాతీయాదాయం అందురు.
- **National Income Committee (NIC) :** ఒక నిర్ణీత కాలంలో ఒక వస్తువును రెండు సార్లు విలువ కట్టకుండా జాగ్రత్త పడుతూ తయారైన అన్ని వస్తువుల విలువను అంచనా వేస్తే అది జాతీయాదాయం.
- **Central Statistical Organisation (CSO) :** ఒక సంవత్సర కాలంలో వేతనాలు భాటకం, వడ్డీ, లాభాల రూపంలో ఒక దేశ నివాసితులు **(Normal Residents)** సృష్టించే ఉత్పత్తి కారకాల ఆదాయంను జాతీయాదాయం అంటారు.
- **ఇర్వింగ్ ఫిషర్ :** "జాతీయ డివిడెండ్ లేక ఆదాయంలో కడపటి వినియోగదారులు పొందిన సేవలు మాత్రమే ఉంటాయి". ఈ వినియోగాన్ని ఆధారంగా చేసుకుని జాతీయాదాయాన్ని ఫిషర్ నిర్వచించారు.
- **ఐ.రా.స (UNO) :** ఒక సం॥ కాలంలో దేశంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తు సేవల విలువల మొత్తాన్ని జాతీయాదాయం అంటారు.
- భారతదేశంలో జాతీయాదాయాన్ని మొదటిసారిగా అంచనా వేసిన వారు : **దాదాభాయ్ నౌరోజీ**
- 1867-68లో దాదాభాయ్ నౌరోజీ దేశంలో మొదటిసారిగా జాతీయాదాయాన్ని లెక్కించారు.
- దాదాభాయ్ నౌరోజీ రచించిన గ్రంథాలు : **1) Poverty and Unbritish Rule in India 2) Drain Theory**
- భారతదేశంలో జాతీయాదాయాన్ని శాస్త్రీయ పద్ధతిలో తొలిసారిగా లెక్కగట్టిన వారు : **ప్రొ॥ వి.కె.ఆర్.వి.రావు (1931-32)**

**జాతీయ ఆదాయం - అంచనాలు**

| ఆర్థికవేత్త | అంచనా సం॥ | జాతీయ ఆదాయం (కోట్లలో) | తలసరి ఆదాయం (రూ.లలో) |
|---|---|---|---|
| 1. దాదాభాయ్ నౌరోజీ | 1867-68 | 340 | 20/- |
| 2. అట్కిన్సన్ | 1875-76 | 574 | 31/- |
| 3. బేరింగ్ & బార్బర్ | 1882-83 | 525 | 27/- |
| 4. లార్డ్ కర్జన్ | 1897-98 | 675 | 30/- |
| 5. విలియం డిగ్బి | 1899-1900 | 390 | 17/- |
| 6. ఫిండ్లేషిర్రస్ | 1911-12 | 1942 | 80/- |
| 7. వాడియా & జోషి | 1913-14 | 1087 | 44/- |
| 8. ఆర్నాల్డ్ లిప్టన్ | 1919-20 | 2854 | 144/- |
| 9. కె.టి.షా & కంబట్ట | 1921-22 | 2364 | 74/- |
| 10. వి.కె.ఆర్.వి.రావు | 1931-32 | 1689 | 62/- |
| 11. ఆర్.సి.దేశాయ్ | 1931-32 | 1200 | 64/- |
| 12. నటరాజన్ | 1938-39 | 1482 | 67/- |

- **1949 ఆగష్టు 4** న జాతీయాదాయాన్ని అంచనా వేయటానికి P.C. మహలనోబిస్ అధ్యక్షతన **"జాతీయాదాయ కమిటీ (NIC)"** ని భారత ప్రభుత్వం నియమించింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95595

- జాతీయ ఆదాయ కమిటీ (NIC) కి గల మరొక పేరు : **High Power Expert Commitee**
- High Power Expert Commitee లో గల సభ్యులు : **1) P.C. మహలనోబిస్-అధ్యక్షుడు 2) V.K.R.V. రావు 3) D.R. గాడ్గిల్**
- High Power Expert Commitee తన తొలి నివేదికను 1951లో సమర్పించగా చివరి నివేదికను సమర్పించిన సంవత్సరం : **1954**

### ప్రస్తుత, స్థిర ధరల వద్ద జాతీయాదాయం :

- జాతీయాదాయ భావనలైన స్థూల జాతీయోత్పత్తి, స్థూల దేశయోత్పత్తి, నికర జాతీయోత్పత్తి, నికర దేశీయోత్పత్తిని మార్కెట్ ధరలలో లెక్కించినప్పుడు వచ్చే విలువను 'మార్కెట్ ధరలలో జాతీయాదాయం' అంటారు.
- మార్కెట్ ధరలలో జాతీయాదాయం భావనలను ప్రస్తుత, ధరల వద్ద రెండు రకాలుగా లెక్కిస్తారు.
- వర్తమాన సంవత్సరంలో ఉండే ధరల ఆధారంగా లెక్కించిన భావనలను ప్రస్తుత ధరల వద్ద జాతీయాదాయంగా భావిస్తారు.
- ధరలు నిలకడగా ఉన్న సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా తీసుకుని లెక్కిస్తే, స్థిర ధరల వద్ద ఆదాయాన్ని లెక్కిస్తారు.
- కేంద్ర గణాంక సంస్థ నూతన శ్రేణుల ఆధారంగా జాతీయాదాయాన్ని గణించే క్రమంలో ఆధార సంవత్సరంగా 2004-05 తీసుకుంది. 2013-14 వరకు జాతీయ ఆదాయాన్ని 2004-05 ఆధార సంవత్సరంగా తీసుకొని లెక్కించారు.
- 2014-15 నుండి 2011-12ను ఆధార సంవత్సరంగా తీసుకుని జాతీయాదాయాన్ని గణిస్తున్నారు.

## కేంద్ర గణాంక సంస్థ (Central Statistical Organisation)

- జాతీయాదాయ అంచనాల కమిటీ సిఫార్సు మేరకు జాతీయాదాయాన్ని లెక్కించటానికి 1951లో కేంద్ర గణాంక సంస్థను ఏర్పాటు చేశారు.
- సి.యస్.ఓ ప్రధాన కార్యాలయం గల ప్రదేశం : **న్యూఢిల్లీ**
- సి.యస్.ఓ ప్రాంతీయ కార్యాలయం గల ప్రదేశం : **కలకత్తా**
- కేంద్ర గణాంక సంస్థ 1954 నుంచి ఇప్పటి వరకు కాలానుగుణంగా ఆధార సంవత్సరాలను మారుస్తూ జాతీయాదాయ అంచనాలను తయారుచేస్తుంది.
- జాతీయాదాయ అంచనాలు మూడు శ్రేణుల్లో లభిస్తాయి.
  1) సంప్రదాయక శ్రేణులు 2) సవరించిన శ్రేణులు 3. నూతన శ్రేణులు.

### 1. సంప్రదాయక శ్రేణులు :

- సంప్రదాయక శ్రేణుల్లో 1948-49 ధరలను స్థిరం చేసుకుని అంటే 1948-49 సంవత్సరాన్ని (1948-49 = 100) ఆధార సంవత్సరంగా చేసుకుని 1948-49 నుంచి 1964-65 వరకు జాతీయాదాయ అంచనాలను కేంద్ర గణాంక సంస్థ రూపొందించింది. వీటిని స్థిర ధరల వద్ద జాతీయాదాయ అంచనాలు అంటారు.
- 1948-49 నుంచి 1964-65 వరకు అప్పటి ప్రస్తుత ధరల వద్ద కూడా జాతీయాదాయ అంచనాలను రూపొందించారు.
- సంప్రదాయ శ్రేణుల్లో ఆర్థిక వ్యవస్థను 13 రంగాలుగా విభజించారు. వీటిలో...
  వ్యవసాయం, పశుపోషణ, అడవులు, గనులు, మత్స్య పరిశ్రమ, పరిశ్రమల లాంటి రంగాలను ఉత్పత్తి మదింపు పద్ధతి ద్వారా
- చిన్నతరహా సంస్థలు, బ్యాంకింగ్, బీమా రంగం, రవాణా- వాణిజ్యం, చేతి వృత్తులు- కళలు- గృహసేవలు, ప్రభుత్వ పాలనా సంబంధిత సేవలు, గృహ సంబంధ ఆస్తులు, విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం- విదేశాల నుంచి నికర ఆదాయం మొదలైన రంగాలలో ఆదాయ మదింపు పద్ధతి ద్వారా జాతీయాదాయాన్ని లెక్కించారు.

### 2. సవరించిన శ్రేణులు :

- జాతీయాదాయ గణనలో వచ్చిన మార్పులకు అనుగుణంగా గణించిన జాతీయాదాయ అంచనాలను 'సవరించిన శ్రేణులు' అంటారు.
- మొదటిసారి సవరించిన శ్రేణుల్లో 1960-61 వ సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా తీసుకుని స్థిర ధరల వద్ద (1960-61) ప్రస్తుత ధరల వద్ద 1975-76 వరకు జాతీయాదాయాన్ని లెక్కించారు.
- రెండోసారి సవరించిన శ్రేణుల్లో ఆర్థిక వ్యవస్థను 15 రకాలుగా విభజించి 1970-71ని ఆధార సంవత్సరంగా తీసుకున్నారు. ఇలా 1979-80 వరకు జాతీయాదాయాన్ని ప్రస్తుత ధరల్లోను, 1970-71 (స్థిర ధరలు) ధరల్లోను లెక్కించారు.
- మూడోసారి సవరించిన శ్రేణుల్లో 1980-81 సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా తీసుకుని ప్రస్తుత ధరల్లోనూ 1980-81 స్థిర ధరల్లోనూ జాతీయాదాయ గణాంకాలను కేంద్ర గణాంక సంస్థ రూపొందించింది.

### 3. నూతన శ్రేణులు (1993-94 = 100)

- కేంద్ర గణాంక సంస్థ 1993-94 సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా తీసుకుని నూతన శ్రేణులను ప్రవేశపెట్టింది. 1980-81 స్థానంలో 1993-94 ధరలను స్థిర ధరలుగా చేసుకుని జాతీయాదాయాన్ని అంచనా వేసింది.
- కేంద్ర గణాంక సంస్థ 'జాతీయ పద్దుల గణాంకాలు' అనే కొత్త ప్రక్రియను ప్రారంభించింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM. HYDERABAD. Ph : 8985095599

✤ స్థూల జాతీయోత్పత్తి పరిధిని విస్తృతపరుస్తూ వ్యవసాయ అనుబంధ ఆర్థిక కార్యకలాపాలలో కొత్తగా హార్టికల్చర్, ఫ్లోరికల్చర్‌ను చేర్చారు.
✤ కేంద్ర గణాంక సంస్థ జాతీయ పద్దుల గణాంకాలు రూపొందించడానికి ఆధార సంవత్సరాన్ని ప్రతి 5 సంవత్సరాల కొకసారి మార్చాలని పేర్కొంది.
✤ తదుపరి 1999-2000ని ఆధార సంవత్సరంగా తీసుకుని జాతీయాదాయ గణాంకాలను రూపొందించారు.
2004-05 ఆధార సంవత్సరంగా 2013-14 వరకు జాతీయాదాయాన్ని రూపొందించారు.
2014-15 నుంచి 2011-12ను ఆధార సంవత్సరంగా తీసుకుని జాతీయాదాయాన్ని కేంద్ర గణాంక సంస్థ రూపొందిస్తుంది.

☛ **గమనిక :** స్థిర ధరల ప్రకారం ఆధార సంవత్సరములు : **1948-49, 1960-61, 1970-71, 1980-81, 1993-94, 1999-2000, 2004-05, 2011-12**

### ➡ NSSO (National Sample Survey Organization) :




✤ NSSO స్థాపన : **1950**
✤ NSSO కార్యాలయం : **న్యూఢిల్లీ**
✤ NSSO జాతీయాదాయ లెక్కల్లో CSO కు సహాయపడుతుంది.
✤ NSSO పేదరికం, నిరుద్యోగులను అంచనా వేస్తుంది.
✤ CSO- NSSO ను విలీనం చేసి 2006లో NSO ను ఏర్పాటు చేయాలని సురేష్ టెండూల్కర్ సూచించాడు. కాని ఇది అమలు కాలేదు.

### ➡ NSO(National Statistical Organization) (జాతీయ గణాంక సంస్థ) :



✤ ప్రస్తుతం భారతదేశంలో జాతీయాదాయాన్ని లెక్కించేది CSO
✤ రాష్ట్ర ఆదాయాన్ని అంచనా వేసేది DES (Directorate of Economics and Statistics)
✤ **DES స్థాపన : 1971** (ఆర్థిక గణాంక డైరెక్టరేట్) ప్రధాన కార్యాలయం : **హైదరాబాద్**
✤ కేంద్ర గణాంక సేవ భారత ఆర్థిక వ్యవస్థను స్థూలంగా మూడు రకాలుగా వర్గీకరించింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89850 95595

## భారతదేశ ఆర్థిక వ్యవస్థ - రంగాలు

➳ భారతదేశ ఆర్థికవ్యవస్థను **"అభివృద్ధిచెందుతున్న ఆర్థికవ్యవస్థ"** అంటారు.
➳ భారతదేశ ఆర్థికవ్యవస్థను అధ్యయనం చేయడానికి **3 ప్రధాన రంగాలుగా, 13 ఉపరంగాలుగా** వర్గీకరించారు.
1) ప్రాథమిక రంగం (వ్యవసాయ రంగం) 2) ద్వితీయ రంగం (పారిశ్రామిక రంగం) 3) తృతీయ రంగం (సేవల రంగం)

☛ **గమనిక :** 1) ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకరంగం : **వ్యవసాయరంగం**
2) పారిశ్రామికరంగం, సేవారంగాల అభివృద్ధికి మూలాధారం : **వ్యవసాయరంగం**

### ☞ ప్రాథమిక రంగం (వ్యవసాయ రంగం) (Agricultural Sector) :

➳ వ్యవసాయరంగంలో ప్రధానంగా **4 ఉపరంగాలు** ఉంటాయి.
1) వ్యవసాయం 2) మత్స్య పరిశ్రమ 3) గనుల త్రవ్వకం 4) అటవీ సంపద

### ☞ ద్వితీయ రంగం (పారిశ్రామిక రంగం) (Industrial Sector) :

➳ దీనిలో ప్రధానంగా **3 ఉపరంగాలు** ఉంటాయి.
1) నమోదు అయిన, నమోదుకాని ఉత్పత్తులు 2) నిర్మాణం 3) విద్యుత్, గ్యాస్, నీటిసరఫరా

### ☞ తృతీయ రంగం (సేవల రంగం) (Service Sector) :

➳ దీనిలో ప్రధానంగా **6 ఉపరంగాలు** ఉంటాయి.
1) రవాణా, నిల్వసమాచారం 2) వర్తకం, రెస్టారెంట్స్, హోటల్స్ 3) బ్యాంకింగ్, బీమా రంగం
4) రియల్ ఎస్టేట్, గృహసంబంధ ఆస్తులు 5) ప్రభుత్వ సేవల రంగం, రక్షణ 6) ఇతర సేవలు.

### ➳ ముఖ్యాంశాలు :

✤ 2015-16 (AE) సంవత్సరానికి గాను మన దేశ GDPలో ప్రాథమిక రంగ వాటా : **18.38%**
✤ 2014-15 సంవత్సరానికి గాను 2011-12 ఆధార సంవత్సరం ఆధారంగా జాతీయాదాయంలో సేవా రంగం వాటా : **53.3%**

✤ 2015-16లో మార్కెట్ ధరలలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జి.డి.పి) వృద్ధి రేటు : **7.6 శాతం**

✤ 2014-15లో భారత వ్యవసాయం దాని అనుబంధ రంగాల వృద్ధి రేటు : **- 0.2 శాతం**

✤ 2014-15లో భారత పారిశ్రామిక వృద్ధిరేటు : **5.9 శాతం**

✤ భారత ఆర్థిక వ్యవస్థ తొలిసారిగా ఏ తేదీన ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించింది : **2007, ఏప్రిల్ 25న 1.0026 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంది.**

✤ ప్రణాళికా కాలంలో మొదటి మూడు దశాబ్దాల కాలం (1950-80) వరకు గల కాలంలో సగటు వార్షిక జాతీయ ఆదాయ వృద్ధి రేటు **3.4 శాతం** మాత్రమే ఉంది. దీనిని హిందూ రేట్ ఆఫ్ గ్రోత్‌గా చెప్పినవారు : **ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ**

✧ వినియోగ వస్తుసేవల విలువ, మూలనిధి వస్తువుల విలువ, ప్రభుత్వం ఉత్పత్తి చేసిన వస్తుసేవల విలువ మరియు విదేశాల నుండి వచ్చే ఆదాయంలో జిడిపిలో కలవనిది ఏది : **విదేశాల నుండి వచ్చే ఆదాయం**

### ➨ Stock and Flow Variables :

✧ నిల్వ (Stock) ప్రవాహం (flow) అనే పదాల మధ్య తేడా ఉంది.

✧ స్టాక్ అనే భావన ఒక నిర్దిష్ట కాలానికి చెందినది.

✧ ఇది point of time ని సూచించును.

✧ Flow అనే భావన నియమిత కాలానికి చెందినది.

✧ ఇది Period of Time ని సూచిస్తుంది.

✧ అలాగే సంపద అనేది Stock కాగా జాతీయ ఆదాయం Flow అవుతుంది."

### ➨ మధ్యంతర వస్తువులు

✧ ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొని ఇతర వస్తువుల ఉత్పత్తికి దోహదపడే వస్తువులను మధ్యంతర వస్తువులు అంటారు. వీటిని ఉత్పత్తిదారులు ఉపయోగిస్తారు.

✧ జాతీయాదాయ గణనలో మధ్యంతర వస్తువుల విలువను లెక్కించరాదు.

### ➨ అంతిమ వస్తువులు

✧ మానవుల కోర్కెలను ప్రత్యక్షంగా సంతృప్తి పరుస్తాయి. అనగా అంతిమ వినియోగదారులకు అమ్మే వస్తువులను అంతిమ వస్తువులు అంటారు.

### ➨ నికర పరోక్ష పన్నులు

✧ పరోక్ష పన్నుల నుండి సబ్సిడీలను మినహాయిస్తే వచ్చేదే నికర పరోక్ష పన్నులు.

✧ నికర పరోక్ష పన్నులు = పరోక్ష పన్నులు - సబ్సిడీలు

### ➨ పరోక్ష పన్నులు

✧ వస్తు సేవల పై విధించే పన్నులు. పరోక్ష పన్నుల భారాన్ని ఇతరులపైకి బదిలీ చేయవచ్చు. ఇవి వస్తువుల ధరలను పెంచుతాయి.

### ➨ సబ్సిడీలు

✧ ప్రభుత్వం వస్తు సేవలను కొనుగోలు చేయకుండానే ఉత్పత్తి సంస్థలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని సబ్సిడీ అంటారు.

✧ దీనివల్ల ఉత్పత్తి వ్యయం కంటే తక్కువ ధరకు వినియోగదారులకు వస్తువులను అందించవచ్చు.

### ➨ జి.డి.పి. అంతరం (GDP gap)

✧ ఆర్థిక వ్యవస్థ వనరులను సంపూర్ణంగా వినియోగించి ఉత్పత్తి చేయగల గరిష్ట ఉత్పత్తికి, వాస్తవంగా చేసిన ఉత్పత్తికి మధ్యగల తేడాను GDP అంతరం అంటారు.

### ➨ Green GDP : పర్యావరణ నష్టానికి GDP ని సర్దుబాటు చేస్తే దానిని Green GDP అంటారు.

### ➨ మిశ్రయ ఆదాయం

✧ కార్పొరేటు సంస్థలు కాకుండా సొంత వ్యాపారం చేసేవారు ఒక్కోసారి తమ సంస్థలో మేనేజరుగా తామే పనిచేయవచ్చు.

✧ తన కుటుంబ సభ్యులనే ఆ సంస్థలో పని చేయించవచ్చు. మేనేజరుగా చేస్తే వచ్చే జీతం, అదే కుటుంబ సభ్యులకు చెల్లించవలసిన జీతాలు, వేతనాలను కలిపి మిశ్రమ ఆదాయం అని పిలుస్తారు.

LIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

## ☞ జాతీయాదాయ భావనలు :

✧ జాతీయాదాయాన్ని అధ్యయనం చేసేటప్పుడు దానికి సంబంధించిన వివిధ భావనలు చర్చించవలసిన అవసరం ఉంది.

### 1. స్థూల జాతీయోత్పత్తి (Gross National Product) :

✧ నిర్ణీత కాలంలో ఒక దేశ పౌరుల ద్వారా ఉత్పత్తి అయిన అంతిమ వస్తు సేవలను వాటి మార్కెట్ ధరలతో హెచ్చించగా వచ్చిన మొత్తాన్ని **స్థూలజాతీయోత్పత్తి (G.N.P)** అంటారు. దీనిలోని అంశాలు

1) వినియోగదారులు కొనే వస్తుసేవల విలువ.
2) ప్రభుత్వ ప్రైవేట్ రంగాల పెట్టుబడి ఖర్చు (దీనినే సమగ్ర దేశీయ పెట్టుబడి అంటారు).
3) పరిపాలన, రక్షణ, సాంఘిక విధుల నిర్వహణ మొదలైన వాటిపై ప్రభుత్వం చేసే వినియోగం.
4) మన దేశ పౌరులు ప్రపంచంలో ఎక్కడ ఉత్పత్తి చేసినా, వారి ద్వారా వచ్చే ఆదాయాన్ని GNP లెక్కిస్తుంది.

✧ GNP ని రెండు రకాలుగా లెక్కిస్తారు. అవి :

1) మార్కెట్ ధరలలో GNP($GNP_{MP}$)
$(GNP_{MP}) = C + I + G + (X - M) + (R - P)$
2) ఉత్పత్తి కారకాల దృష్ట్యా GNP ($GNP_{PC}$)
$(GNP_{PC}) = C + I + G + (X - M) + (R - P) - IT + S$

| | |
|---|---|
| C = వినియోగం | (Consumption) |
| I = సమగ్ర లేదా స్థూల దేశీయ పెట్టుబడి | (Investment) |
| G = ప్రభుత్వ వ్యయం | (Government Expenditure) |
| X = ఎగుమతులు | (Exports) |
| M = దిగుమతులు | (Imports) |
| R = విదేశాల నుండి వచ్చే ఆదాయం | (Receipts) |
| P = విదేశాలకు చేసే చెల్లింపులు | (Paymesnts) |
| IT = పరోక్షపన్నులు | (Indirect Taxes) |
| S = సబ్సిడీలు | (Subsidies) |

✧ మార్కెట్ ధరకు, ఉత్పత్తి కారకాలకు మధ్య తేడాను నికర పరోక్ష పన్నులు అని అంటారు.

✧ మార్కెట్ ధరలలో జాతీయాదాయాన్ని లెక్కించేటప్పుడు పరోక్ష పన్నులను కలిపి లెక్కిస్తారు.

✧ ఉత్పత్తి కారకాల దృష్ట్యా జాతీయాదాయాన్ని లెక్కించేటపుడు పరోక్ష పన్నులు తీసివేస్తారు.

✧ ఈ భావనలో జాతీయాదాయాన్ని ఎవరు ఉత్పత్తి చేశారు అనేది ముఖ్యం. అంటే దేశపౌరుల ద్వారా ఉత్పత్తి జరగాలి. ఎక్కడ ఉత్పత్తి అయింది అనేది ప్రధానం కాదు.

### 2. స్థూల దేశీయోత్పత్తి (Gross Domestic Product) :

✧ ఒక సంవత్సర కాలంలో ఒక దేశ భౌగోళిక సరిహద్దు లోపల ఉత్పత్తి అయిన వస్తు సేవల మార్కెట్ విలువల మొత్తం **స్థూల దేశీయోత్పతి**

✧ GDP కి దేశీయులు, విదేశీయుల ద్వారా ఉత్పత్తి జరగవచ్చు.

✧ GDP లో వ్యక్తుల కంటే ప్రదేశానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

✧ GDP ని రెండు రకాలుగా లెక్కిస్తారు. అవి :

1) మార్కెట్ ధరలలో GDP($GNP_{MP}$)
$(GNP_{MP}) = C + I + G + (X - M)$
2) ఉత్పత్తి కారకాల దృష్ట్యా GNP ($GNP_{PC}$)
$(GNP_{PC}) = C + I + G + (X - M) - IT + S$

***GDP, GNP* ల మధ్య తేడాలు**

| GDP | GNP |
|---|---|
| 1. దేశీయ భూభాగంలో జరిగే ఉత్పత్తిని తెలుపును. | ఆ దేశ ప్రజలచే జరపబడే ఉత్పత్తిని తెలుపును. |
| 2. దీనిని దేశీయులుగాని, విదేశీయులుగాని చేయవచ్చు | దేశ పౌరుడై వుండి ప్రపంచంలో ఎక్కడైనా ఉత్పత్తి చేయబడవచ్చు. |
| 3. ఇది ప్రదేశానికి ప్రాధాన్యత ఇచ్చును | ఇది పౌరులకు ప్రాధాన్యత ఇచ్చును. |
| 4. GDP = GNP – NFIA | GNP = GDP + NFIA |
| 5. NFIA విలువ రుణాత్మకమైతే GDP > GNP | NFIA విలువ ధనాత్మకమైతే GNP > GDP |
| 6. NFIA విలువ శూన్యం అయితే GDP = GNP | NFIA విలువ శూన్యం అయితే GNP = GDP |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

**3. నికర జాతీయోత్పత్తి (Net National Product) :**

✧ నికర జాతీయోత్పత్తి = స్థూల జాతీయోత్పత్తి – మూలధనం తరుగుదల

NNP = GNP – D

D = తరుగుదల (Depreciation)

✧ NNP రెండు రకాలు

1) మార్కెట్ ధరలలో NNP

$NNP(NNP_{MP}) = C + I + G + X - M + R - P - D$

2) ఉత్పత్తి కారకాల దృష్ట్యా NNP

$NNP\ (NNP_{PC}) = C + I + G + X - M + R - P - IT + S - D$

**4. నికర దేశీయోత్పత్తి :**

✧ స్థూల దేశీయోత్పత్తి (GNP) తరుగుదలను తీసివేస్తే నికర దేశీయోత్పత్తి వస్తుంది. NDP = GDP

✧ NDP రెండు రకాలు

1) మార్కెట్ ధరలలో NDP

$NDP_{MP} = C + I + G + X - M - D$

2) ఉత్పత్తి కారకాల దృష్ట్యా NDP

$NDP_{PC} = C + I + G + X - M - IT + SUB - D$

**5. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి లేదా జాతీయాదాయం (Net National Product at factor cost or National Income) :**

✧ ఉత్పత్తి కారకాల ధరల వద్ద NNP = మార్కెట్ ధరల వద్ద NNP – పరోక్ష పన్నులు + సబ్సిడీలు.

✧ పై సమీకరణంలో ఉత్పత్తి కారకాల ధరలు, మార్కెట్ ధరలు అనే పదాలను అర్థం చేసుకోవటానికి అభ్యర్థులు ఇబ్బంది పడుతుంటారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం వాటిని కింద వివరించడం జరిగింది.

✧ ఒక వస్తువు ఉత్పత్తికి అయిన వ్యయం ఆ వస్తువ ఉత్పత్తిలో పాల్గొన్న కారకాలకు చెల్లించే ప్రతిఫలాల విలువకు సమానం.

✧ ఉత్పత్తి కారకాలను (ఉదా॥ కూలీలు) సప్లై చేసేవారు ప్రతిఫలాలను ద్రవ్యరూపంలో పొందుతారు.

✧ ఉత్పత్తి కారకాలకు చెల్లించే ప్రతిఫలాలు ఇవి : భూమిపై భాటకం, శ్రమకు వేతనం, మూలధనంపై వడ్డీ, వ్యవస్థాపనకు లాభం. ఈ విధంగా ఉత్పత్తి కారకాలకు చెల్లించిన మొత్తం సంస్థల ఉత్పత్తి అవుతుంది. దీనినే **ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా (At Factor cost) జాతీయాదాయమని** అంటారు.

✧ ఒక వస్తువు ఉత్పత్తికి అయిన వ్యయం కంటే, ఆ వస్తువు మార్కెట్‌లో ఎక్కువ ధరకు లభిస్తుంది.

✧ ఆ వస్తువుపై అమ్మకం పన్నులు, ఎక్సైజ్ పన్నులు మొదలైన పరోక్ష పన్నులను విధిస్తుంది. పన్నులు విధించడం వలన మార్కెట్ ధరలలో హెచ్చుతగ్గులు ఉంటాయి. దీనినే **మార్కెట్ ధర (Market cost)** అని అంటారు.

**6. మార్కెట్ ధరలలో జాతీయాదాయం** (National Income at Market Prices) : ఏ సంవత్సరంలో జాతీయాదాయాన్ని గణిస్తున్నారో ఆ సంవత్సర ధరల ప్రకారం జాతీయాదాయాన్ని లెక్కగడితే **మార్కెట్ ధరలలో జాతీయాదాయం** అంటారు.

**7. స్థిర ధరల వద్ద జాతీయాదాయం (National Income at constant prices) :** ఎలాంటి ఒడిదుడుకులు లేని ఒక సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకొని ప్రతి సంవత్సరం ఉత్పత్తి అయిన వస్తు సేవల విలువను ప్రాతిపదిక సంవత్సర ధరలలో చెప్పారు. ప్రస్తుతం 2011-12 సంవత్సరానికి ప్రామాణికంగా తీసుకుంటున్నారు.

**8. తలసరి ఆదాయం (Per capital Income) :**

జాతీయాదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే వచ్చేదే తలసరి ఆదాయం

$$\text{తలసరి ఆదాయం (PCI)} = \frac{\text{జాతీయాదాయం}}{\text{సం॥ మధ్య జనాభా}}$$

✧ జాతీయాదాయం పెరిగినా, జనాభా తగ్గినా, రెండూ జరిగినా, తలసరి ఆదాయం పెరుగును. PCI అనేది ప్రజల జీవన ప్రమాణాన్ని సూచించును.

✧ ప్రస్తుత ధరలలో తలసరి ఆదాయాన్ని గణిస్తే నామమాత్రపు తలసరి ఆదాయం వచ్చును.

$$\text{నామమాత్రపు తలసరి ఆదాయం} = \frac{\text{ప్రస్తుత ధరలలో జాతీయాదాయం}}{\text{జనాభా}}$$

✧ స్థిర ధరలలో తలసరి ఆదాయాన్ని గణిస్తే వాస్తవ తలసరి ఆదాయం వచ్చును.

$$\text{వాస్తవ తలసరి ఆదాయం} = \frac{\text{స్థిర ధరలలో (వాస్తవ) జాతీయాదాయం}}{\text{జనాభా}}$$

వాస్తవ తలసరి ఆదాయం పెరిగితే ప్రజల జీవన ప్రమాణ స్థాయి వృద్ధి చెందును.

RIGHT CHOICE ACADEMY
K.HANUMAN, HYDERABAD PH: 89850 95599

✧ ప్రస్తుత ధరలలో తలసరి ఆదాయాన్ని స్థిర ధరలు (వాస్తవ) లోకి మార్చవచ్చు.

స్థిర ధరలలో తలసరి ఆదాయం = $\frac{\text{ప్రస్తుత ధరలలో తలసరి ఆదాయం}}{\text{ధరల సూచీ}} \times 100$

☛ **గమనిక :** 1) 2017-18 సం॥లో భారతదేశ తలసరి ఆదాయం : **రూ.1,12,764**
2) భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రం : **గోవా**
3) భారతదేశంలో అతి తక్కువ తలసరి ఆదాయం గల రాష్ట్రం : **బీహార్**
4) 2017-18 సం॥నికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఆదాయం : **రూ.1,42,054**
5) ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక తలసరి ఆదాయం గల జిల్లా : **కృష్ణా**
6) ఆంధ్రప్రదేశ్ అత్యల్ప తలసరి ఆదాయం గల జిల్లా : **శ్రీకాకుళం**

## ➡ తలసరి ఆదాయ వృద్ధి :

✤ జాతీయాదాయ వృద్ధిరేటు నుండి జనాభా వృద్ధిరేటు తీసి వేస్తే తలసరి ఆదాయ వృద్ధిరేటు వస్తుంది.

**తలసరి ఆదాయం వృద్ధిరేటు = జాతీయాదాయ వృద్ధిరేటు - జనాభా వృద్ధిరేటు**

**ఉదా :** జాతీయాదాయ వృద్ధిరేటు : **10%** ఉండి, జనాభా వృద్ధిరేటు : **6%** అయితే తలసరి ఆదాయం వృద్ధిరేటు : **4%**

✤ మొదటి ప్రణాళికలో తలసరి ఆదాయ వృద్ధిరేటు : **1.8%**
రెండవ ప్రణాళికలో తలసరి ఆదాయ వృద్ధిరేటు : **1.9%**

✤ భారతదేశంలో అత్యధిక జాతీయాదాయవృద్ధి రేటు నమోదు చేయబడిన సం॥రం 1988-89 : **10.5%**
ఋణాత్మక వృద్ధి రేటు 1979-80 : **5.9%**

✤ తలసరి ఆదాయంలో వృద్ధి ధోరణి కూడా జాతీయాదాయ ధోరణిలానే ఉంది.

1) 5వ ప్రణాళిక పూర్తయ్యే నాటికి 1951-79 మధ్యకాలంలో వాస్తవిక తలసరి ఆదాయం వృద్ధిరేటు 2 శాతంలోపే ఉండగా... ఆరో ప్రణాళిక తర్వాత కాలంలో వాస్తవిక తలసరి ఆదాయ వృద్ధిరరేటు 3 శాతంపైగా ఉంది.
2) 1980వ దశకం నుంచి భారత్‌లో జనాభా పెరుగుదల వేగం తగ్గడం వల్ల తలసరి ఆదాయ వృద్ధిరేటు పెరిగింది. దీంతో పాటు జాతీయాదాయ వృద్ధిరేటు, తలసరి ఆదాయ వృద్ధిరేటు మధ్య వ్యత్యాసం కొంత మేర తగ్గింది.
3) 10వ ప్రణాళికలో సగటు తలసరి ఆదాయ వృద్ధిరేటు 5.9% గా నిలిచింది. **2007-08** లో అత్యధిక తలసరి ఆదాయ వృద్ధి రేటు 8.1% గా నమోదైంది.
4) 11వ ప్రణాళికలో సగటు తలసరి ఆదాయ వృద్ధిరేటు స్థిర ధరల వద్ద 6% నమోదైంది.
5) ఇటీవల కాలంలో భారత్ ముఖ్యంగా గత ఆరేళ్ల కాలంలో జాతీయ, తలసరి ఆదాయ వృద్ధిరేటు అధికమై చైనా తర్వాత ప్రపంచంలో అత్యంత వేగవంతమైన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచింది.

✤ 2014-15 లో జాతీయాదాయ వృద్ధిరేటు : **7.5%**
2015-16 లో జాతీయాదాయ వృద్ధిరేటు : **7.9%**
2016-17 లో జాతీయాదాయ వృద్ధిరేటు : **7.1%**
2017-18 లో జాతీయాదాయ వృద్ధిరేటు : **6.1%**

✤ 1950-51 నుండి 1980-81 వరకు 3 దశాబ్దాలు వరకు జాతీయాదాయ వృద్ధిరేటు : **3.5%**

✤ 1980-81 నుండి 2011-12 దశాబ్దాల వరకు జాతీయాదాయం వృద్ధి రేటు : **5.9%**

✤ 1990-91 నుండి సంస్కరణల తర్వాత : **6.4%**

✤ భారతదేశంలో 9% కంటే ఎక్కువ నమోదైన సం॥రాలు : **6**

| సంవత్సరం | వృద్ధిరేటు | సంవత్సరం | వృద్ధిరేటు | సంవత్సరం | వృద్ధిరేటు |
|---|---|---|---|---|---|
| 1975-76 | **9.6** | 1988-89 | **9.8** | 2005-06 | **9.2** |
| 2006-07 | **9.1** | 2007-08 | **10.1** | 2010-2011 | **9.8** |

## ➡ వ్యష్టి ఆదాయం (Personal Income) :

✤ వ్యక్తులు (గృహరంగం) సంపాదించిన ఆదాయానికి, వాస్తవంగా చేతికొచ్చిన ఆదాయానికి తేడా ఉంటుంది.

✤ ప్రైవేటు ఆదాయం వ్యక్తులు వివిధ ఆధారాల ద్వారా ఆర్జించిన ఆదాయాన్ని తెలుపగా, వ్యష్టి ఆదాయం వ్యక్తులు లేదా గృహాలు వాస్తవంగా పొందిన ఆదాయాన్ని తెలుపును.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

✤ వ్యక్తులు సంపాదించిన ఆదాయంలో కొంత భాగం వారి చేతికి రాదు.

ఎ) సంస్థలు సంపాదించిన ఆదాయంలో కొంత భాగం వాటాదారులకు పంచిపెట్టరు. భవిష్యత్ పెట్టుబడులకై దీన్ని ఉంచుతారు. ఈ భాగాన్ని పంచిపెట్టబడని లాభాలు (Undistributed Profits or retained earnings) అందురు.

బి) సంస్థల ఆదాయంలో కొంత భాగం కార్పోరేట్ పన్నులుగా చెల్లించబడును. ఈ కార్పోరేట్ పన్నులు ప్రభుత్వానికి పోవును.

సి) అదే విధంగా భారతదేశంలో ఉన్న విదేశీ కంపెనీల పంచి పెట్టబడని లాభాలు (Retained Earning) ప్రైవేటు ఆదాయంలో భాగమే కానీ వ్యష్టి ఆదాయంలో భాగం కాదు. అందుచే వీటిని కూడా తీసివేస్తే వ్యష్టి ఆదాయం వస్తుంది.

**వ్యష్టి ఆదాయం** = ప్రైవేటు ఆదాయం – పంచిపెట్టబడని లాభాలు
– కార్పోరేట్ పన్నులు
– Retained earnings of Foreign companies

✤ ఇది వ్యక్తుల మధ్య ఆదాయ పంపిణీ ఎట్లా ఉంది? వైయుక్తిక పన్ను భారాన్ని తెలుపును.

☛ **గమనిక :** వ్యష్టి ఆదాయాల మొత్తం జాతీయాదాయం కాదు. ఎందుకనగా వ్యష్టి ఆదాయంలో బదిలీ చెల్లింపులు కలిసి ఉంటాయి. ఈ బదిలీ చెల్లింపు జాతీయాదాయంలో భాగం కాదు. అదేవిధంగా జాతీయాదాయమంతా వ్యక్తుల మధ్య పంపిణీ కాదు. **ఉదా :** పంచిపెట్టబడని లాభాలు, ప్రభుత్వ పొదుపులు.

## ➡ వ్యయార్హ వ్యష్టి ఆదాయం (Personal disposable Income) :

✤ వ్యక్తులకు వచ్చిన ఆదాయంతో కొంత భాగాన్ని పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లించిన తర్వాత మిగిలిన దానిని వ్యయార్హ ఆదాయం అంటారు.

✤ వ్యక్తుల చేతికొచ్చిన ఆదాయమంతా వ్యయం చేయవీలుకాదు. దీనిలో ఆదాయపు పన్ను, సంపద పన్ను, వృత్తి పన్ను లాంటి వ్యష్టి పన్నులు చెల్లించగా మిగిలిన భాగమే వ్యయం చేయబడడానికి లభ్యమగును.

✤ ప్రభుత్వ పరిపాలనా విభాగానికి చెందిన ఇతర రాబడులైన ఫీజు, పెనాల్టీ వంటివి కూడా మినహాయించాలి. వీటిని గృహాలు చెల్లించును.

✤ వ్యష్టి పన్నులు, గృహాలు చేసే ఇతర చెల్లింపులు మినహాయించగా, మిగిలిన భాగం వ్యయం చేయడానికి అందుబాటులో ఉంటుంది.

✤ కాబట్టి వ్యష్టి ఆదాయం నుంచి వ్యష్టి పన్నులు, ఇతర చెల్లింపులు పోగా మిగిలిన దానిని వ్యయార్హ వ్యష్టి ఆదాయమందురు.

✤ Personal Disposable Income = Personal Income - Personal Taxes
- Miscellaneous Receipts of the Govt. admn. Dept.

✤ వ్యయార్హాదాయం = వ్యష్టి ఆదాయం – వ్యష్టి పన్నులు
– ప్రభుత్వ పరిపాలనా విభాగ ఇతర రాబడులు (ఫీజు, పెనాల్టీ మొ॥వి)

☛ **గమనిక :** వ్యయార్హ ఆదాయం ఎల్లప్పుడూ వ్యష్టి ఆదాయం కంటే తక్కువ ఉంటుంది.

✤ జాతీయాదాయ అంచనా వల్ల కలిగే ప్రయోజనం : **ఆర్థిక వ్యవస్థ దిశాగమనాన్ని తెలుసుకోవడంతోపాటు, ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాల ప్రాధాన్యతలను, వివిధ వర్గాల ప్రజల మధ్య ఉన్న ఆదాయ వ్యత్యాసాలను అంచనా వేయడం సాధ్యమవుతుంది.**

✤ జాతీయాదాయాన్ని నిర్ణయించే ముఖ్యమైన కారకాలు (Factors) : **ప్రకృతి వనరులు, శ్రమ, మూలధనం, వ్యవస్థాపన, బ్యాంకింగ్, విద్యా ప్రమాణాలు, రవాణా సౌకర్యాలు తదితర కారకాలు.**

✤ భారతదేశంలో ఆర్థిక సంవత్సరం ప్రారంభం మరియు ముగింపు తేదీలు : **ఏప్రిల్ 1న ప్రారంభమై మార్చి 31న ముగుస్తుంది.**

✤ ఒక దేశ ఆర్థికాభివృద్ధికి నిజమైన సూచిక : **స్థూల జాతీయోత్పత్తి (GNP)**

✤ జాతీయాదాయ కొలతకు ప్రమాణాలు : **జాతీయాదాయాన్ని ప్రస్తుత ధరల ఆధారంగా గానీ, స్థిర ధరల ఆధారంగా గానీ కొలుస్తారు.**

☛ **గమనిక :** 1) 2013-14 వరకు జాతీయాదాయాన్ని 2004-05 ఆధార సంవత్సరంగా తీసుకొని లెక్కించేవారు.
2) 2014-15 నుండి 2011-12ను ఆధార సంవత్సరంగా తీసుకొని జాతీయ ఆదాయాన్ని గణిస్తున్నారు.

✤ ఆర్థిక వ్యవస్థ ఉత్పాదనాశక్తికి వాస్తవమైన గీటురాయి : **స్థూల జాతీయోత్పత్తి (GNP)**

✤ స్థూల జాతీయోత్పత్తి : **పరోక్ష పన్నులను మినహాయించి, ఒక ఏడాదిలో దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తువులు సేవల ద్రవ్యవిలువనే స్థూ జాతీయోత్పత్తి అంటారు.**

✤ జాతీయ ఆదాయంలో వాస్తవమైన ప్రగతిని తెలుసుకునేందుకు తోడ్పడేది : **నిలకడ ధరల ఆధారంగా జాతీయాదాయం (N.I. at Constant Prices)**

✤ ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తికి గల పేరు : **జాతీయాదాయం**

✤ జిఎన్‌పికి, జిడిపికి గల తేడా : **జిడిపికి నికర విదేశీ ఆదాయాన్ని కలిపితే జి.ఎస్.పి. వస్తుంది.**

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph: 8985095599

## ధరల సూచీ (Price Index)

✧ ధరల సూచీ = నామమాత్రపు జాతీయ ఆదాయం/నిజ జాతీయాదాయం

✧ ఆర్థిక వ్యవస్థలో నిజ జాతీయ ఆదాయాన్ని తెలుసుకోవాలంటే ఆధార సంవత్సరమైనా అందుబాటులో ఉండాలి లేదా ధరల సూచీ అయినా అందుబాటులో ఉండాలి. కాబట్టి ఆధార సంవత్సరం ముఖ్య ఉద్దేశం నిజ జాతీయాన్ని తెలుసుకోవడం. అదే విధంగా ధరల సూచీ ముఖ్య ఉద్దేశం కూడా నిజ జాతీయ ఆదాయాన్ని తెలుసుకోవడమే. ఒకవేళ ధరల పెరుగుదల చోటు చేసుకున్నట్లయితే ధరల సూచీ పెరుగుతుంది. కాబట్టి ద్రవ్యోల్బణానికి, ధరల సూచీకి అనులోమ సంబంధం ఉంటుంది.

☛ **గమనిక :** ప్రపంచంలో తలసరి ఆదాయంలో **స్విట్జర్లాండ్ ప్రథమ స్థానం** లో ఉంది.

✧ ఏ దేశ జాతీయ ఆదాయం 1000 బిలయన్ డాలర్లు (ట్రిలియన్) దాటుతుందో ఆ దేశాలను ట్రిలియన్ డాలర్ క్లబ్ (TDC)లో సభ్యులుగా గుర్తిస్తారు. TDC లు దాటిన దేశాల్లో అమెరికా ప్రథమ స్థానంలో ఉండగా, ఇండియా **11వ** స్థానంలో ఉంది. దేశంలో లక్ష కోట్ల ఆదాయ పరిధిని ప్రథమంగా ముఖేష్ అంబానీ అధిగమించగా, తర్వాత అనిల్ అంబానీ అధిగమించారు.

✧ సీఎస్ఓ ప్రకారం GSDP (Gross State Domestic Product)ని సత్వరంగా పెంచుకుంటున్న రాష్ట్రాలు ఢిల్లీ, పశ్చిమబెంగాల్, కర్ణాటక, గుజరాత్ అయితే దీనికి వ్యతిరేకంగా GSDPని నెమ్మదిగా పెంచుకుంటున్న రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా ఉన్నాయి.

## పొదుపు - పెట్టుబడి

✧ ప్రస్తుతం ప్రభుత్వరంగం 31.7%, ప్రైవేటురంగం 29.7% పొదుపులను కలిగి ఉన్నాయి. అంటే పొదుపుల్లో ప్రైవేటురంగం ప్రభుత్వరంగాన్ని అధిగమించింది. అదేవిధంగా ప్రైవేట్ రంగంలో కుటుంబాలు 23.7% ఉండగా, కార్పొరేటురంగం 6% కలిగి ఉన్నాయి. అంటే భారత ఆర్థిక వ్యవస్థలో అత్యధిక పొదుపులు ప్రైవేటురంగంలో ఉన్నాయి. అదేవిధంగా ప్రైవేటురంగంలో కుటుంబాలు పొదుపులో ఆధిక్యతను కలిగి ఉన్నాయి.

## జాతీయాదాయ మదింపు పద్ధతులు :

✤ ఐక్యరాజ్య సమితి అభిప్రాయంలో జాతీయాదాయాన్ని లెక్కించడానికి
1) ఉత్పత్తి మదింపు పద్ధతి 2) ఆదాయ మదింపు పద్ధతి 3) వ్యయ మదింపు పద్ధతులను ఉపయోగిస్తారు.

✤ అభివృద్ధి చెందిన దేశాల్లో జాతీయాదాయాన్ని లెక్కించడానికి ఆదాయ, వ్యయ మదింపు పద్ధతిని ఉపయోగిస్తారు.

✤ అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉత్పత్తి, ఆదాయ మదింపు పద్ధతుల ద్వారా జాతీయాదాయాన్ని లెక్కిస్తారు. భారతదేశంలో జాతీయాదాయాన్ని లెక్కించడానికి ఉత్పత్తి, ఆదాయ, వ్యయ పద్ధతులు మూడింటిని ఉపయోగిస్తారు.

## ఉత్పత్తి మదింపు పద్ధతి :

✤ ఈ పద్ధతిలో ఆర్థిక వ్యవస్థలో ఒక సంవత్సర కాలంలో ఉత్పాదక ప్రక్రియ ద్వారా తయారైన వస్తు, సేవల మొత్తాన్ని **స్థూల జాతీయోత్పత్తి** అంటారు. వస్తు, సేవల పరిమాణాన్ని, నాణ్యతను దృష్టిలో ఉంచుకుని వాటి ధరలను సమీకరించి వస్తు సేవల పరిమాణాన్ని వాటి ధరలతో గుణించగా వచ్చేది స్థూల జాతీయోత్పత్తి.

✤ ఈ పద్ధతిని విలువ జమ పద్ధతి లేదా నికర ఉత్పత్తి పద్ధతి లేదా **ఇన్వెంటరీ పద్ధతి** అని కూడా అంటారు.

### మినహాయింపులు :

1) ముడి పదార్థాలను, మాధ్యమిక వస్తువులను ఈ పద్ధతి ద్వారా జాతీయాదాయాన్ని లెక్కించడానికి పరిగణనలోకి తీసుకోరాదు.
2) ఒక వస్తువు విలువను రెండుసార్లు పరిగణనలోకి తీసుకోరాదు.

## ఆదాయ మదింపు పద్ధతి :

✤ ఒక దేశంలో ఒక సంవత్సర కాలంలో ఉత్పాదక ప్రక్రియ ద్వారా తయారైన ఆదాయం మొత్తాన్ని **జాతీయాదాయం** అంటారు. ఈ ప్రక్రియ ద్వారా లెక్కించిన జాతీయాదాయాన్ని ఉత్పత్తి కారకాల రాబడి కింద చెబుతారు. తద్వారా జాతీయాదాయాన్ని ఉత్పత్తి కారకాల ఖర్చు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి రూపంలో వెల్లడిస్తారు.

✤ ఈ పద్ధతిని కారక చెల్లింపు పద్ధతి లేదా వాటాల పంపిణీ పద్ధతి అని కూడా అంటారు.

### మినహాయింపులు :

1) ఆదాయం వైపు గడిచిన కాలాల్లో జరిగిన ఉత్పత్తి ద్వారా, వాహనాలు, భవనాలు లాంటివి అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రస్తుత సంవత్సర ఆదాయంలో కలుపరాదు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM HYDERABAD Ph : 89859 95599

2) బాండ్లు, షేర్ల లావాదేశీల వల్ల వచ్చిన ఆదాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోరు. వీటి విషయంలో ఉత్పాదక ప్రక్రియ జరగలేదు కాబట్టి వీటిని పరిగణనలోకి తీసుకోరాదు.

3) చట్ట వ్యతిరేక కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని, స్వచ్ఛంద సంస్థల ఆదాయాన్ని, బిచ్చగాళ్ల ఆదాయాన్ని పరిగణన లోకి తీసుకోరాదు.

### ➡ వ్యయాల మదింపు పద్ధతి :

- ✤ ఈ పద్ధతిలో ఒక సంవత్సర కాలంలో వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వం చేసే వ్యయాన్ని జాతీయాదాయాన్ని లెక్కించడానికి పరిగణనలోనికి తీసుకోవాలి.
- ✤ వ్యక్తులు చేసే వ్యయాన్ని వ్యక్తిగత వినియోగ వ్యయం గాను, సంస్థలు చేసే వ్యయాన్ని పెట్టిబడి వ్యయంగాను, ప్రభుత్వం చేసే వ్యయాన్ని వస్తు, సేవల కొనుగోలుపై చేసే వ్యయంగా లెక్కించి ఆ మొత్తానికి విదేశీ వ్యాపారంలో ఎగుమతులు, దిగుమతుల మధ్య అంతరాన్ని కలుపుకోగా వచ్చిన మొత్తాన్నే జాతీయాదాయంగా పరిగణించాలి.
- ✤ జాతీయాదాయం (NI) = C+I+G+(X-M)

### ➡ జాతీయాదాయ అంచనాల ఉపయోగాలు :

- ✤ వివిధ దేశాల్లోని ప్రజల జీవన ప్రమాణాలను అంచనా వేయడానికి తలసరి ఆదాయం ఉపయోగపడుతుంది. తలసరి ఆదాయాన్ని తెలుసుకోవాలంటే ఆయా దేశాల జాతీయాదాయ గణాంకాలు తప్పనిసరి.
- ✤ స్థూల దేశీయోత్పత్తిని ఆధారంగా చేసుకుని దేశంలోని ఆర్థిక వృద్ధిరేటును అంచనా వేయవచ్చు.
- ✤ ఉత్పత్తి కారకాల మధ్య ఆదాయ పంపిణీ ఏ విధంగా జరిగిందో తెలుసుకోవాంటే జాతీయాదాయ గణాంకాలు అవసరం. తద్వారా ఆదాయ అసమానతలను అంచనా వేసి వాటిని తగ్గించడానికి తగిన చర్యలు చేపట్టాలంటే ప్రభుత్వానికి జాతీయాదాయ గణాంకాలు ఉపయోగపడతాయి.
- ✤ జాతీయాదాయంలో వివిధ రంగాల ప్రగతిని అంచనా వేయడానికి జాతీయాదాయ గణాంకాలు ఉపకరిస్తాయి.
- ✤ ప్రణాళికల రూపకల్పనలో లక్ష్యాలను నిర్దేశించేందుకు, వివిధ రంగాల మధ్య వనరుల కేటాయింపునకు జాతీయాదాయ గణాంకాలు అవసరం.
- ✤ ప్రభుత్వానికి బడ్జెట్ రూపకల్పనలో, పన్నుల విధానాలను రూపొందించుకునే క్రమంలో జాతీయాదాయ గణాంకాలు ఉపయోగపడతాయి.
- ✤ ఒక ఆర్థిక వ్యవస్త స్వరూపాన్ని తెలుసుకోవాలంటే ఆ ఆర్థిక వ్యవస్థ జాతీయాదాయ గణాంకాలు అవసరం.
- ✤ ఆర్థిక సమస్యల నిర్మూలనకై (పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ప్రాంతీయ అసమానతలు) వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం అవలంభించాలంటే జాతీయాదాయ గణాంకాలు అవసరమవుతాయి.
- ✤ అంతర్జాతీయ ఆర్థిక సంస్థలైన ఐఎంఎఫ్‌లో వివిధ దేశాలకు కోటాలు, ప్రపంచ బ్యాంకు షేర్లను నిర్ణయించడానికి ఆయా దేశాల ఆర్థిక ప్రగతిని అంచనా వేసే క్రమంలో అంతర్జాతీయ సంస్థలకు వివిధ దేశాల జాతీయ గణాంకాలు అవసరం.

### ➡ భారతదేశంలో జాతీయాదాయ అంచనాల్లో ఎదురయ్యే సమస్యలు :

- ✤ జాతీయాదాయ గణాంకాల వల్ల అనేక ప్రయోజనాలున్నప్పటికీ అంచనాలు రూపొందించే క్రమంలో అనేక సమస్యలు ఎదురవుతాయి.
- ✤ నిరక్షరాస్యత అధికంగా ఉండే వ్యవసాయదారులు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తిదారులు, చేతివృత్తుల వారి నుంచి వివిధ ఉత్పత్తులకు సంబంధించిన గణాంకాలు సక్రమంగా లభించడం లేదు.
- ✤ వస్తు మార్పిడి పద్ధతి గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ అమలులో ఉండడం వల్ల భారతదేశంలో జాతీయాదాయ అంచనాలకు గురవుతున్నాయి.
- ✤ చట్టవ్యతిరేక కార్యకలాపాల నుంచి లభించే ఆదాయాన్ని వ్యక్తులు, సంస్థలు లెక్కల్లో చూపించనందున జాతీయాదాయ విలువ తగ్గిపోతూ ఉంది.
- ✤ ఒక వస్తువు విలువను ఒకసారి కంటే ఎక్కువసార్లు లెక్కించడం జాతీయాదాయ లెక్కింపులో ఎదురయ్యే ప్రధాన సమస్య.
- ✤ దేశంలో నివసించే ప్రజల్లో ఎక్కువ శాతం అనేక వృత్తులకు ఏకకాలంలో నిర్వహిస్తూ ఉన్నారు. జాతీయాదాయ గణనలో వివిధ వృత్తుల ద్వారా లభించిన ఆదాయాన్ని తీసుకోవాలి. కానీ ప్రజలు ఏదో ఒక పనిలో సంపాదించిన ఆదాయాన్నే వెల్లడి చేస్తున్నందువల్ల జాతీయాదాయ విలువ తగ్గిపోతూ ఉంది.
- ✤ సరైన శిక్షణ లేని గణాంక శోధకుల కారణంగా కచ్చితమైన జాతీయాదాయ అంచనాలను రూపొందించలేకపోతున్నాం.

RIGHT CHOICE ACADEMY
K-HAMMAM, HYDERABAD. Ph : 89850 95599

# 3 ద్రవ్యోల్బణం (INFLATION)

✤ నిరవధికంగా సాధారణ ధరల స్థాయిలో పెరుగుదల లేదా రూపాయి విలువలో క్షీణతను **"ద్రవ్యోల్బణం"** అంటారు.

☞ **ప్రముఖుల నిర్వచనాలు :**

| | | | |
|---|---|---|---|
| 1. | **హాట్రే** | : | అధికంగా కరెన్సీ నోట్లను జారీ చేయటమే ద్రవ్యోల్బణం |
| 2. | **డాల్టన్** | : | అధిక ద్రవ్యం అతి తక్కువ వస్తువులను వెంటాడటమే ద్రవ్యోల్బణం |
| 3. | **గార్డెన్ అక్లే** | : | 'సాధారణ లేదా సగటు ధరల స్థాయిలోని నిరంతరం గమనించదగ్గ ద్రవ్యోల్బణం'. |
| 4. | **ఇర్వింగ్ ఫిషర్** | : | 'వస్తుసేవలను కొనడానికి ఉపయోగించే ద్రవ్యరాశి అందుబాటులో ఉన్న వస్తురాశి కంటే త్వరితగతిన పెరడంవల్ల ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది' అని సూత్రీకరించారు. |
| 5. | **మిల్టన్ ఫ్రీడమన్** | : | "ద్రవ్యోల్బణం ఎప్పుడైనా, ఎక్కడైనా ఒక ద్రవ్యసంబంధమైన దృగ్విషయం". |
| 6. | **క్రౌథర్** | : | "ద్రవ్యోల్బణం స్థితిలో ద్రవ్య విలువ తగ్గి, ధరలు పెరుగుతాయి" |
| 7. | **కెమ్మరర్** | : | "ఒక ఆర్థిక వ్యవస్థలో, వ్యాపార వ్యవహారాలు తక్కువగానూ, ద్రవ్యం ఎక్కువగాను ఉన్న పరిస్థితే ద్రవ్యోల్బణం. |
| 8. | **కీన్స్** | : | సంపూర్ణ ఉద్యోగిత తరువాత పెరిగే ధరలను మాత్రమే ద్రవ్యోల్బణంగా పేర్కొన్నాడు. ద్రవ్య సప్లయ్ పెరిగితే ధరలు పెరగవచ్చు కాని నిరుద్యోగ వనరులు ఉన్నంతవరకూ ఈ ధరల పెరుగుదలను ద్రవ్యోల్బణంగా అనలేము. పెరిగిన ద్రవ్యం ఉద్యోగితను, ఉత్పత్తిని పెంచుతుంది. కాని ధరలను పెంచదు. అదే సంపూర్ణ ఉద్యోగిత సాధించిన తర్వాత పెరిగే ద్రవ్యం మాత్రం ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దీనినే **జె.ఎమ్.కీన్స్ "నిజ ద్రవ్యోల్బణం"** అని పేర్కొన్నాడు. |

✤ సగటు టోకు ధరల ఆధారంగా (WPI) ద్రవ్యోల్బణంను లెక్కించే రంగాలు మరియు వస్తువులు : **ప్రాథమిక, ఉత్పత్తి, ఇంధన, శక్తి రంగాలకు చెందిన 676 వస్తువులు (2004-05 ఆధారంగా)**

1) ప్రాథమిక వస్తువులు (primary articals) : **102**
2) ఇంధనాలు, కందెనలు, శక్తి (fuels, lubricants, energy) : **19**
3) ఉత్పత్తి చేయబడిన వస్తువులు (Manufactured products) : **555**

✤ భారతదేశంలో ద్రవ్యోల్బణ గణనకు ఆధారం : **టోకు ధరల సూచిక** (Wholesale Price Index) (WPI)

✤ ప్రస్తుతం అనుసరిస్తున్న కొత్త టోకు ధరల సూచీ సంవత్సరం : **2004-05**

✤ అంతర్జాతీయ స్థాయిలో ద్రవ్యోల్బణ గణనకు ఆధారం : **వినియోగ ధరల సూచిక** (CPI)

☛ **గమనిక :** 1) భారతదేశంలో ప్రస్తుతం అభిలషణీయ ద్రవ్యోల్బణరేటు : **5%-5.5%**
2) దేశ ఆర్థిక వ్యవస్థకు ఆరోగ్యకరమైన ద్రవ్యోల్బణరేటు : **3%**

✤ టోకు ధరల సూచికను లెక్కించుటకు ప్రస్తుతం తీసుకుంటున్న భారాలు (Weightages) :

1) ప్రాథమిక వస్తువులు భారం (primary articals Weight) : **20.12%**
2) ఇంధనాలు, కందెనలు, శక్తి భారాలు (fuels, lubricants, energy Weightages) : **14.19%**
3) ఉత్పత్తి చేయబడిన వస్తువుల భారం (Manufactured products Weightage) : **64.97%**

✤ టోకు ధరల ఆధార సూచీ సంవత్సరాన్ని 2000-01కి మార్చాలని సిఫార్సు చేసినది : **అభిజిత్ సేన్ గుప్తా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్.**


అభిజిత్ సేన్ గుప్తా


RIMT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

## ➡ శాతం బట్టి ద్రవ్యోల్బణం రకాలు (Kent) :

| | | |
|---|---|---|
| 1. | **ప్రాకుతున్న ద్రవ్యోల్బణం (Creeping Inflation)** | : వార్షిక ద్రవ్యోల్బణ రేటు **2-3%** లోపు |
| 2. | **నడిచే ద్రవ్యోల్బణం (Walking Inflation)** | : వార్షిక ద్రవ్యోల్బణ రేటు **3-4%** లోపు |
| 3. | **పరిగెత్తే ద్రవ్యోల్బణం** (Running Inflation) | : వార్షిక ద్రవ్యోల్బణ రేటు **4-10%** లోపు |
| 4. | **అతి ద్రవ్యోల్బణం** (Hyper Inflation) | : దీనిని దూకుతున్న ఉరకలు వేస్తున్న ద్రవ్యోల్బణం అంటారు. వస్తువు యొక్క ధరలు **10%** కంటే ఎక్కువ పెరిగితే దానిని **అతి ద్రవ్యోల్బణం** అంటారు. |
| 5. | **అణచబడిన ద్రవ్యోల్బణం** (Suppressed Inflation) | : ధరల పెరుగుదలను ప్రభుత్వం ద్రవ్యపరమైన, కోశపరమైన చర్యల ద్వారా ధరలను నియంత్రణ చేస్తే దానిని **అణచబడిన ద్రవ్యోల్బణం** అంటారు. |

## ➡ ద్రవ్యోల్బణం రకాలు :

### 1. డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం (Demand Full Inflation) :



*J. M. Keynes*

- ✧ దీనిని **జె.ఎం.కీన్స్ (John Maynard Keynes)** సూచించారు.
- ✧ వస్తువులకు డిమాండ్ పెరగటం వలన వాటి ధరలు పెరిగినట్లయితే దానిని **డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం** అంటారు.
- ✧ సాధారణంగా ఇలాంటి ద్రవ్యోల్బణం జనాభా ఎక్కువగా ఉన్న దేశాలలో కనిపిస్తుంది. దీని నియంత్రణ కోసం సప్లయ్‌ని పెంచవలసి ఉంటుంది.

### 2. వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం (Cost Push Inflation) :

- ✧ దీనిని **Windi Shindy Trab**, హెరాల్డ్ సూచించారు.
- ✧ ఒక వస్తువు ఉత్పత్తి వ్యయం (ఖర్చు) పెరగడం వలన ధరలు పెరిగి, ద్రవ్యోల్బణం ఏర్పడితే దానిని **వ్యయ ప్రేరణ ద్రవ్యోల్బణం** అంటారు. దీనినే **ఆధునిక ద్రవ్యోల్బణం** అంటారు.

### 3. మిశ్రమ ద్రవ్యోల్బణం (Mixed Inflation) :

- ✧ దీనిని **"ఛార్లెస్ షుల్జ్"** సూచించాడు.
- ✧ ఒక వస్తువు యొక్క ధరలు పెరగడానికి డిమాండ్ వైపు కారకాలు మరియు సప్లయ్ వైపు కారణాలు రెండూ దోహదపడితే దానిని **మిశ్రమ ద్రవ్యోల్బణం** అంటారు.
- ✧ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ వలన మరియు వ్యయం వలన రెండు ఆర్థిక కారకాలు ఒకేసారి ఏర్పడితే అది **మిశ్రమ ద్రవ్యోల్బణం.**

  డిమాండ్ ప్రేరిత + వ్యయ ప్రేరిత = మిశ్రమ ద్రవ్యోల్బణం.



*Charles Schulz*

☛ **గమనిక :** 1) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం : **John Maynard Keynes**
2) వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం : **Windi shindy Trab**
3) మిశ్రమ ప్రేరిత ద్రవ్యోల్బణం : **Charles Schulz**

### 4. విదేశీ వ్యాపార ప్రేరిత ద్రవ్యోల్బణం :

- ✧ దేశంలో ఎగుమతులు ఎక్కువగా ఉన్నప్పుడు స్వదేశంలో సప్లయ్ తగ్గి ధరలు పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడటాన్ని **విదేశీ వ్యాపార ప్రేరిత ద్రవ్యోల్బణం** అంటారు.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph. 89850 95599

**5. ద్రవ్యోల్బణ విరామం (Inflation gap) :**

✧ సమిష్టి డిమాండ్ ఎక్కువగాను, సమిష్టి సప్లయ్ తక్కువగా ఉన్నప్పుడు ఈ రెండింటి మధ్య కొరత ఏర్పడటాన్ని **ద్రవ్యోల్బణ విరామం అంటారు. (John Maynard Keynes)**

✧ ధరల పెరుగుదల స్వల్ప కాలంలో వుంటే దానిని **ద్రవ్యోల్బణ విరామం** అంటారు. అదే విధంగా ధరల పెరుగుదల దీర్ఘ కాలంలో ఉంటే అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది.

**6. ప్రతి ద్రవ్యోల్బణ విరామం (Deflation Gap) :**

✤ సమిష్టి డిమాండ్ తక్కువగాను, సమిష్టి సప్లయ్ ఎక్కువగాను ఉన్నప్పుడు ఈ రెండింటి మధ్య కొరత ఏర్పడటాన్ని **ప్రతి ద్రవ్యోల్బణ విరామం** అంటారు.

☛ **గమనిక :** ద్రవ్యోల్బణ విరామం, ప్రతి ద్రవ్యోల్బణ విరామం అనే పదాలను **1940** లో **జె.ఎం.కీన్స్** **"How to pay for the war"** అనే గ్రంథంలో పొందుపరిచాడు.

✤ ధరల తగ్గుదల స్వల్పకాలంలో ఉంటే దానిని ద్రవ్యోల్బణ విరామం అంటారు. అయితే ధరల తగ్గుదల దీర్ఘకాలంలో అంటే ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుంది. ఇది ఆర్థిక వ్యవస్థకు నష్టము.

**7. ఆర్థిక మాంధ్యము (Economic Depression) :**

✤ వస్తువుల ధరలు అనుహ్యంగా పతనం కావడాన్ని **"ఆర్థిక మాంద్యం"** అంటారు. **1929-30** లో రష్యా తప్పా అన్ని దేశాలలో ఆర్థిక మాంధ్యం సంభవించింది.

✤ ఆర్థిక మాంద్యాన్ని **"లోటు బడ్జెట్"** ద్వారా నివారించిన వ్యక్తి : **జె.ఎం.కీన్స్.**

**8. ద్రవ్యోల్బణ పంధా (Inflation Path) :**

✤ ధరల పెరుగుదలకు ప్రభుత్వం ప్రయత్నిస్తే దానిని **"ద్రవ్యోల్బణ పంధా"** అంటారు. దీనిని ప్రతి ద్రవ్యోల్బణ కాలంలో ప్రయత్నం చేస్తుంది.

**9. ప్రతి ద్రవ్యోల్బణ పంధా (Deflation Path) :**

✤ ధరల తగ్గుదలకు ప్రభుత్వం ప్రయత్నిస్తే దానిని **"ప్రతి ద్రవ్యోల్బణ పంధా"** అంటారు. దీనిని ద్రవ్యోల్బణ కాలంలో ఈ ప్రయత్నం చేస్తుంది.

**10. ద్రవ్య ద్రవ్యోల్బణం (Money Inflation) :**

✤ దేశంలో ద్రవ్య సప్లయ్ పెరగటం వలన వస్తువులకు డిమాండ్ పెరిగి ధరలు పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడితే దానిని **ద్రవ్య ద్రవ్యోల్బణం** అంటారు.

**11. ధర ద్రవ్యోల్బణం (Price Inflation) :**

✤ ధరలు క్రమంగా పెరుగుతున్నప్పుడు భవిష్యత్‌లో ధరలు ఇంకా పెరుగుతాయి అని ప్రజలు అదనపు కొనుగోళ్ళకు ప్రయత్నించడం వలన ధరలు పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడితే దానిని **ధర ద్రవ్యోల్బణం** అంటారు.

**12. స్థంభన ద్రవ్యోల్బణం (Stag Flation) :**

✤ ఉత్పత్తిలో పెరుగుదల లేకుండా ధరలు మాత్రమే పెరగడం అనగా ధరలు మాత్రమే పెరిగి ఉత్పత్తిలో పెరుగుదలలో ఎలాంటి మార్పు ఉండదు. అనగా ఉత్పత్తి పెరుగుదల శూన్యం. దీనినే **"స్థంభన ద్రవ్యోల్బణం"** అంటారు.

✤ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణంతో పాటు నిరుద్యోగం కూడా పెరిగితే **Stag Flation** అంటారు. ఇది **1973** లో ఏర్పడింది.



***Samuelson***

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

- ✤ **"Stagflation"** అనే పదాన్ని ఉపయోగించినది : **శామ్యూల్‌సన్**
- ✤ ద్రవోల్బణానికి, నిరుద్యోగానికి మధ్య విలోమ సంబంధం ఉంటుంది.
- ✤ ద్రవ్యోల్బణానికి ఉద్యోగితకు మధ్య అనులోమ సంబంధం ఉంటుంది.
- ✤ ద్రవ్యవేతనాలకు, నిరుద్యోగమునకు విలోమ సంబంధం ఉంటుంది అని **ఫిలిప్స్** తెలియజేశాడు.

## 13. నిర్మాణ సంబంధ ద్రవ్యోల్బణం (Constructive Inflation) :

- ✤ ప్రాధమిక రంగంలో వ్యవసాయ ఉత్పత్తి తగ్గిన కారణంగా, ద్వితీయ రంగంలో పారిశ్రామిక ఉత్పత్తి తగ్గ వాటి ధరలు పెరగడాన్ని **నిర్మాణ సంబంధ ద్రవ్యోల్బణం** అంటారు.

## 14. లాభ ప్రేరిత ద్రవ్యోల్బణం (Cost Pull inflation) :

- ✤ అమ్మకం దారులు లాభాలను పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో ధరలను పెంచి ద్రవ్యోల్బణంను సృష్టిస్తే దానిని **"లాభ ప్రేరిత ద్రవ్యోల్బణం"** అంటారు.

## 15. ప్రతి ద్రవ్యోల్బణం :

- ✤ ధరలు నిరంతరం తగ్గడాన్ని ప్రతి ద్రవ్యోల్బణం అంటారు.
- ✤ **1. ద్రవ్యోల్బణ కాలంలో లాభపడేవారు (అనుకూలం)** : ఋణగ్రహీతలు, అమ్మకం దారులు, ఉత్పత్తి దారులు, వ్యాపారస్తులు, వ్యవసాయదారులు

  **2. ద్రవ్యోల్బణ కాలంలో నష్టపోయేవారు (ప్రతికూలం)** : ఋణదాతలు, కొనుగోలుదారులు, శ్రామిక వర్గం, పొదుపులపై ఆధారపడేవారు, పెన్షన్‌దారులు.

## 16. నిజ ద్రవ్యోల్బణం :

- ✤ సంపూర్ణ ఉద్యోగిత సాధించిన తరువాత కూడా ధరలు పెరిగే దానిని **నిజ ద్రవ్యోల్బణం అంటారు.**
- ✤ **ద్రవ్యోల్బణం కొలిచే పద్ధతులు : 2**

  1) టోకు ధరల సూచిక (WPI) Whole Sale Price Index

  2) చిల్లర ధరల సూచిక (CPI) Consumer Price Index
- ✤ ప్రస్తుతం ఇండియాలో ద్రవ్యోల్బణాన్ని వీటి ద్వారా కొలుస్తారు.
- ✤ **2010 ఏప్రిల్** నుంచి **ఆధార సం॥ 2004-05** ద్వారా **676 వస్తువులను** పరిగణలోనికి తీసుకుని లెక్కిస్తున్నారు. (గతంలో 435 వస్తువులు)
- ✤ ఇండియాలో ద్రవ్యోల్బణాన్ని **నెలకు ఒకసారి** అంచనా వేస్తారు. **ఆహార ద్రవ్యోల్బణాన్ని వారానికి** ఒకసారి **శుక్రవారం** లెక్కిస్తారు.

### ➡ ద్రవ్యోల్బణ కారణాలు :

- ✤ ద్రవ్యోల్బణం రావడానికి 2 కారణాలు ఉన్నాయి.

  1) డిమాండ్ పెరుగుదల కారణాలు  2) సప్లయ్ తగ్గుదల కారణాలు

## 1. డిమాండ్ పెరుగుదల కారణాలు :

ఎ) జనాభా పెరగటం  బి) ప్రజల ఆదాయం పెరగటం

సి) ప్రజల వినియోగం పెరగటం  డి) ఎగుమతులు పెరగటం

ఇ) ప్రభుత్వ వ్యయం పెరగటం  ఎఫ్) ప్రత్యక్ష పన్నులు తగ్గటం

## 2. సప్లయ్ తగ్గుదల కారణాలు :

ఎ) ప్రకృతి వైపరీత్యాలు  బి) ముడి పదార్థాల కొరత

సి) సహజ వనరుల కొరత  డి) నైపుణ్యం గల శ్రామికుల కొరత

ఇ) అవస్థాపన సౌకర్యాల కొరత  ఎఫ్) పరోక్ష పన్నులను పెంచటం

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 8985095599

## ➡ ద్రవ్యోల్బణ ప్రభావాలు :

✤ **ద్రవ్యోల్బణ కాలంలో లాభపడేవారు :** ఋణగ్రహీతలు, వ్యాపారస్తులు, ఉత్పత్తిదారులు, అమ్మకందారులు, షేర్‌హోల్డర్స్, స్వంత వ్యవసాయం చేసే పెద్ద భూస్వాములు, అంచనా వ్యాపారం చేసేవారు, బ్లాక్‌మార్కెట్ చేసేవారు, ధనికులు, చర ఆదాయం పొందేవారు.

✤ **ద్రవ్యోల్బణ కాలంలో నష్టపోయేవారు :** ఋణదాతలు, వ్యవసాయకూలీలు, చిన్నరైతులు, పెన్షన్‌లపై బతికేవారు, ఉద్యోగులు, దినసరి కూలీలు, స్థిర ఆదాయం పొందేవారు, బాండ్లు, సెక్యూరిటీలు, డిబెంచర్‌లు కొనుగోలు చేసినవారు, మధ్యతరగతి మరియు పేదవారు.

## ➡ ద్రవ్యోల్బణం వలన ఆర్థిక వ్యవస్థపై ప్రభావం :

- ద్రవ్యోల్బణకాలంలో వినియోగం, పొదుపు తగ్గును.
- వినియోగవస్తువుల కొరత ఏర్పడును
- విదేశీ పెట్టుబడులు తగ్గును
- వ్యాపారంలో అనిశ్చితి ఏర్పడును
- అంచనా వ్యాపారం పెరుగును
- ధరల యంత్రాంగం దెబ్బతినును
- దేశీయంగా ద్రవ్యవిలువ తగ్గడంతో విదేశీ పెట్టుబడికి ఆకర్షితులవుతారు.
- ఉత్పత్తి ప్రక్రియలో ప్రారంభంలో అనుకూలంగా ఉండి ఒక దశలో ప్రతికూల ప్రభావం ఉంటుంది.
- పేద, మధ్యతరగతుల వర్గాలనుండి ద్రవ్యం ధనిక వర్గాలకు బదిలీ అవ్వటం వలన ఆదాయ అసమానతలు మరింత పెరగును.

## ➡ నివారణ చర్యలు :

✤ ద్రవ్యోల్బణంను నియంత్రించుటకు ప్రభుత్వం **ద్రవ్యవిధానం, కోశవిధానం, ఉత్పత్తి విధానం, ఆదాయ విధానం** చేపడుతుంది.

✤ ద్రవ్యపరమయిన చర్యలు : **1) పరిమాణాత్మక చర్యలు 2) గుణాత్మక చర్యలు**

### 1. పరిమాణాత్మక చర్యలు :

#### 1. బ్యాంకు రేటు (Bank Rate) :

✤ వాణిజ్య బ్యాంకులు **RBI** నుండి దీర్ఘకాలిక రుణం తీసుకున్నందుకు చెల్లించే వడ్డీ రేటును బ్యాంకు రేటు అంటారు.
ద్రవ్యోల్బణ కాలంలో **RBI** బ్యాంకు రేటును పెంచుతుంది. 2016 జూన్ నాటికి బ్యాంక్ రేటు **7%**

#### 2. నగదు నిల్వల నిష్పత్తి CRR (Cash Reserve Ratio) :

✤ వాణిజ్య బ్యాంకులు స్వీకరించిన డిపాజిట్‌లలో **RBI** నిర్ణయించిన మేరకు కొంత నగదును **RBI** వద్ద నిలువ ఉంచటంను **CRR** అంటారు.

✤ ద్రవ్యోల్బణ కాలంలో **RBI, CRR** ని పెంచుతుంది. 2016 జూన్ నాటికి నగదు నిల్వల నిష్పత్తి **4%**

#### వ్యవహారాలు / బహిరంగ చర్యలు (Open Market Operation) :

✤ **RBI** తమ దగ్గర వున్న వాటాలను వాణిజ్య బ్యాంక్‌లకు అమ్మడాన్ని (లేదా) కొనడాన్ని బహిరంగ మార్కెట్ చర్యలు అంటారు.

✤ ద్రవ్యోల్బణ కాలంలో **RBI** వాణిజ్య బ్యాంకులకు వాటాలను అమ్ముతుంది.

#### చట్టబద్ధ ద్రవ్యత్వ నిష్పత్తి SLR (Statutory Liquidity Ratio) :

✤ వాణిజ్య బ్యాంకులు స్వీకరించిన డిపాజిట్‌లలో రిజర్వ్‌బ్యాంక్ నిర్ణయించిన మేరకు తమ వద్దనే ఉంచుకునే వాటిని **SLR** అంటారు.

✤ ద్రవ్యోల్బణ కాలంలో **SLR** ను పెంచుతుంది.

**గమనిక :** బ్యాంక్ రేటు, **CRR**, బహిరంగ మార్కెట్ చర్యలు, **SLR** లలో మార్పులు తీసుకురావటం **ద్రవ్యపరమైన చర్యలు** అంటారు.

✤ ద్రవ్యపరమైన చర్యలు రిజర్వ్ బ్యాంక్ చేపడుతుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 09850 95599

## 2. గుణాత్మక చర్యలు (లేదా) విప్లవాత్మక చర్యలు :

### 1. మార్జిన్‌లను నిర్ణయించటం :

- ✤ బ్యాంక్ రుణాలను ఇచ్చేటపుడు హామీగా ఉంచుకునే వస్తు విలువకు బ్యాంక్ ఇచ్చే ఋణానికి మధ్య గల తేడాను అనగా ఆస్తి విలువకు ఇచ్చే ఋణానికి మధ్య వ్యత్యాసంను మార్జిన్ అంటారు.
- ✤ ద్రవ్యోల్బణ కాలంలో రిజర్వ్ బ్యాంక్ మార్జిన్‌లను పెంచుతుంది.

**ఉదా :** ఒక లక్ష రూపాయలు విలువ కలిగిన బంగారంపై **30%** మార్జిన్ అంటే ఇచ్చే ఋణం **70,000** అవుతుంది.

### 2. వినియోగదారుల పరపతి నియంత్రణ :

- ✤ వినియోగదారుల మన్నిక గల విలాస వస్తువులను కొనుగోలు చేసినపుడు వాయిదాల సంఖ్యను తగ్గించడం, డౌన్‌పేమెంట్‌ని పెంచటం, ద్వారా ద్రవ్యోల్బణం నియంత్రిస్తుంది.
- ✤ ద్రవ్యోల్బణ కాలంలో డౌన్ పేమెంట్‌ని పంచి వాయిదాల సంఖ్యని తగ్గిస్తుంది.

### 3. పరపతి రేషనింగ్ :

- ✤ ఏయే రంగాలకు ఎంతవరకు ఋణాలు ఇవ్వాలో రిజర్వ్‌బ్యాంక్ గరిష్ట పరిమితిని నిర్ణయించడాన్ని **రేషనింగ్** అంటారు.
- ✤ ఈ గరిష్ట పరిమితిని దాటి ఋణాలను ఇచ్చే అధికారం **వాణిజ్య బ్యాంకులకు** లేదు.

### 4. నైతిక చర్య :

- ✤ దీనిని **1949** లో ప్రవేశపెట్టినప్పటికి **1969** తరువాత భారతదేశంలో బాగా పనిచేసింది.
- ✤ అనవసరమైన వాటికి ఋణాలు ఇవ్వవద్దు. తన నుండి ఋణాలను కోరవద్దు అని రిజర్వ్‌బ్యాంక్ వాణిజ్య బ్యాంకులకు ఇచ్చే సలహాను **నైతిక చర్య** అంటారు.

### 5. ప్రత్యక్ష చర్యలు :

- ✤ పై వాటిని వాణిజ్య బ్యాంకులు పాటించకపోతే రిజర్వ్‌బ్యాంక్ వాటిపైన ప్రత్యక్షంగా చర్యలు తీసుకుంటుంది.

## ➡ కోశపరమైన చర్యలు :

- ✤ పన్నుల విధానం, వ్యయ విధానం, ఋణ విధానంలో మార్పులు తీసుకురావటంని కోశపరమైన చర్యలు అంటారు.

| | | |
|---|---|---|
| **1. పన్నులు** | : | ద్రవ్యోల్బణ కాలంలో ప్రభుత్వం ప్రత్యక్ష పన్నులను పెంచాలి, పరోక్ష పన్నులను తగ్గించాలి. |
| **2. ప్రభుత్వ వ్యయం** | : | ద్రవ్యోల్బణ కాలంలో ఉత్పాదక వ్యయంను ప్రభుత్వం పెంచాలి, పరోక్ష పన్నులను తగ్గించాలి.<br>✤ సాధారణంగా ద్రవ్యోల్బణ కాలంలో ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలి. కాబట్టి వ్యయాన్ని ద్రవ్యోల్బణ కాలంలో మిగులు బడ్జెట్ అనుసరించాలి. |
| **3. ప్రభుత్వ ఋణం** | : | ద్రవ్యోల్బణ కాలంలో ప్రభుత్వం ప్రజల నుండి ఇంతకు ముందు ఇచ్చిన రుణాలను వసూలు చేస్తుంది. |
| **4. ఉత్పత్తి విధానం** | : | వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తులను పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఎగుమతులపై నిషేధం దిగుమతుల అనుమతి ఉంటుంది. |
| **5. ఆదాయ విధానం** | : | ద్రవ్యోల్బణ కాలంలో శ్రామికుల వేతనాలు పెంచాలి. |

## ➡ ఆహార ద్రవ్యోల్బణం (FOOD INFLATION)

- ✤ ఆహారధాన్యాలు, పండ్లు, కూరగాయల లాంటి వాటి ధరల పెరుగుదలకు సంబంధించింది ఆహార ద్రవ్యోల్బణం.
- ✤ భారతదేశంలో ఉన్న జనాభా అవసరాలకు కావలసిన ఆహార వస్తువుల సరఫరా దేశంలోని ఆహార ధాన్యాల ఉత్పత్తి కంటే ఎక్కువగా ఉండటంతో **'ఆహార ద్రవ్యోల్బణం'** ఏర్పడుతుంది.
- ✤ ప్రణాళికా సంఘ వివరణ ప్రకారం దేశంలో ప్రజల ఆదాయం పెరిగి ఎక్కువ రేటులో ఆహార పదార్థాలను డిమాండు చేయడం వల్ల ఆహార ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.
- ✤ ఆహార ద్రవ్యోల్బణం ఏర్పడటానికి ప్రధానంగా నాలుగు కారణాలున్నాయి.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

- ✤ **చక్కెర, పప్పు ధాన్యాలు, ఉల్లిపాయలు** లాంటి నిత్యావసర వస్తువుల అక్రమనిల్వ
- ✤ ఆహార, వ్యవసాయ వస్తువుల వ్యాపారంలో బహుళజాతి సంస్థలు ప్రవేశించి భావివ్యాపారాన్ని నిర్వహించడం
- ✤ వ్యవసాయ రంగంలో సమస్యలవల్ల దేశజనాభాకు తగినంత ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయలేకపోవడం
- ✤ సబ్సిడీల తగ్గింపు, వ్యవసాయ ఉత్పత్తులైన డీజిల్, ఎరువుల ధరలు పెరగడం.

## ➡ ఆహార ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి చర్యలు :

ఎ. **ద్రవ్య సంబంధమైన చర్యలు :** ద్రవ్య విధాన సమీక్షలో భాగంగా ఆర్‌బీఐ, ధరల పెరుగుదల లేకుండా వ్యవస్థ వృద్ధిని నిర్వహించడానికి గానూ ఆర్థిక వ్యవస్థ సామర్థ్యానికి అనుకూలమైన స్థాయిలకు డిమాండ్‌ను తగ్గించడానికి తగిన చర్యలు చేపట్టింది.

- ✤ ఆర్‌బీఐ ఇప్పటికే చాలాసార్లు తన కీలక విధాన రేట్లను పెంచింది. రేట్ల భాష్పశీలతను తగ్గించడానికి **ద్రవ్యత్వ సర్దుబాటు సదుపాయం (ఎల్‌ఏఎఫ్) కారిడార్**ను తగ్గించింది. 2010 మార్చి నుంచి ఆర్థిక వ్యవస్థ, తీవ్రమైన కాఠిన్యాన్ని చవిచూసింది.
- ✤ **2012 మార్చి 9న** ప్రకటించిన ఆర్‌బీఐ ద్రవ్య పరపతి సమీక్ష ప్రకారం **రెపోరేటు 8.50 శాతం, రివర్స్ రెపోరేటు 7.50** గా ఉంది.

బి. **ఆర్థిక సంబంధం :** బియ్యం, గోధుమలు, పప్పు దినుసులు, ఖాద్య తైలాలు, వెన్న, నెయ్యి మీద దిగుమతి సుంకాలను సున్నా స్థాయికి తగ్గించడమైంది. **రిఫైన్డ్, హైడ్రోజనీకృత తైలాలు, వనస్పతుల** మీద ఈ సుంకాలను **7.5 శాతానికి** తగ్గించడమైంది.

సి. **పాలనాపరమైన చర్యలు :** దిగుమతి చేసుకొనే ముడి చక్కెర, తెల్ల/ రిఫైన్డ్ చక్కెరకు సంబంధించిన లెవీ బాధ్యతను తొలగించడమైంది.

- ✤ బాస్మతీయేతర బియ్యం, ఖాద్య తైలాలు, పప్పుధాన్యాలు (కొబ్బరినూనె, అటవీ ఆధారిత నూనె తప్ప, కాబూలీ చన తప్ప) ఎగుమతిని నిషేధించడమైంది.
- ✤ ఉల్లి (2010 డిసెంబర్‌లో టన్ను ఒక్కింటికి 1200 డాలర్లు), బాస్మతి బియ్యం (మెట్రిక్ టన్ను ఒక్కింటికి 900 డాలర్లు) ఎగుమతులను క్రమబద్ధం చేయడానికి కనీస ఎగుమతి ధర (ఎమ్ఈపీ)ను వాడటమైంది.
- ✤ ఫార్వర్డ్ మార్కెట్ కమీషన్ బియ్యం, ఉల్లి, కంది పప్పులలో ఫ్యూచర్ ట్రేడింగ్‌ను సస్పెండ్ చేయడమైంది.
- ✤ **2011 సెప్టెంబరు 30** వరకు, పప్పు దినుసులు, వరి, బియ్యం విషయంలో స్టాక్ పరిమితి ఆదేశాలను పొడిగించడమైంది. వంట నూనెలు, వంట నూనె గింజల విషయంలో ఈ ఆదేశాలను **2011, మార్చి 31** వరకు పొడిగించడమైంది. తదుపరి ఆదేశాల మేరకు **2010, డిసెంబరు 22** నుంచి (అన్ని రకాల) ఉల్లి ఎగుమతిని అనుమతించలేదు.
- ✤ **2010 డిసెంబరు 21** నుంచి ఉల్లిగడ్డలకు మౌలిక కస్టమ్స్ సుంకం, ప్రత్యేక అదనపు సుంకం, విద్యా సెస్‌ల నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వడమైంది. వివిధ ప్రాంతాల్లో ఉన్న తమ చిల్లర అంగళ్ల ద్వారా కిలో ఒక్కింటికి రూ.35/- చొప్పున ఉల్లిపాయల అమ్మకాన్ని చేపట్టడానికి **నాఫెడ్ (NAFED) , ఎన్‌సీసీఎఫ్ (NCCF)** లకు అప్పగించడమైంది.
- ✤ మొత్తం ద్రవ్యోల్బణ పరిస్థితిని ముఖ్యంగా ప్రాథమిక ఆహార వస్తువుల విషయంలో ద్రవ్యోల్బణ పరిస్థితిని సమీక్షించడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రధాన ఆర్థిక సలహాదారు అధ్యక్షతన **ఇంటర్-మినిస్టీరియల్ గ్రూప్ (ఐఎమ్‌జీ)** ని ఏర్పాటు చేయడమైంది. ఈ **ఐఎమ్‌జీ,** ఇతర విషయాలతో పాటు, ఉత్పత్తి/ వర్షపాత వైఖరులను సమీక్షిస్తుంది. హెచ్చరిక సంకేతాలను పంపడానికి సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పరుస్తుంది.
- ✤ అంతర్జాతీయ ధోరణులు అంచనా వేస్తుంది. ధరల పెరుగుదలను నివారించడానికి **కోశపరమైన, ద్రవ్య, ఉత్పత్తి, మార్కెటింగ్, పంపిణీ, మౌలిక** సదుపాయాల రంగాలలో తీసుకోవలసిన సిఫార్సు చేస్తుంది. దత్తాంశ సేకరణను విశ్లేషణలో పటిష్టం చేయడానికి తగిన చర్యలను సూచిస్తుంది.
- ✤ క్యాబినెట్ కార్యదర్శి అధ్యక్షతన గల కార్యదర్శుల కమిటీ, వైయక్తిక రాష్ట్రాలలోని ధరల పరిస్థితిని సమీక్షిస్తుంది. శీఘ్రగతిన పరిష్కార చర్యలు చేపట్టే దృష్టితో నేరుగా సమాచారాన్ని తెలుసుకోవడానికి రాష్ట్ర ఏజెన్సీలతో కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత శాఖలకు సలహా ఇస్తుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 89850 95599


### భారత్‌లో వివిధ సంవత్సరాల్లో నమోదైన ద్రవ్యోల్బణ రేట్లు

| సంవత్సరం | ద్రవ్యోల్బణం | సంవత్సరం | ద్రవ్యోల్బణం |
|---|---|---|---|
| 1950's | 1.7% | 2009 | -1.5% |
| 1960's | 6.4% | 2010 | 8.5% |
| 1970's | 9.0% | 2011 | 9.35% |
| 1980's | 8.0% | 2012 | 7.55% |
| 1991's | 16.7% | 2013 | 7.18% |
| 1991-1995 | 11% | 2014-15 | 5.9% |
| 1995-2000 | 5.9% | 2015-16 | 4.8% |
| 2000-2007 | 4.3% | (April - Dec) | |

## ➡ ఇన్‌ఫ్లేషనరీ టార్గెటింగ్ : ఊర్జిత్ పటేల్ కమిటీ నివేదిక

- మానిటరీ పాలసీ (ద్రవ్య విధానం) ఫ్రేమ్ వర్క్‌ను పటిష్టపరచడానికి తగిన సరవణలను సూచించడానికి రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ **ఊర్జిత్ ఆర్. పటేల్** అధ్యక్షతన నిపుణుల కమిటీని **సెప్టెంబర్ 2013**లో **ఆర్.బి.ఐ. గవర్నర్ రఘురామ్‌రాజన్** నియమించారు.
- ఈ కమిటీ **జనవరి 2014**లో నివేదిక సమర్పించింది. ఇటీవల కాలంలో భారత్‌లో ద్రవ్యోల్బణం **జి-20** దేశాలన్నింటిలోనూ అధికమని నివేదిక పేర్కొంది. **2008-12** మధ్య కాలంలో **టోకు ధరల సూచీ** సగటు **7.5%** గాను మరియు పారిశ్రామిక కార్మికులకు సంబంధించి **వినియోగదారుని ధరల సూచీ 10.1%** గా నమోదయిందని కమిటీ అభిప్రాయపడింది. తద్వారా భారత్‌లో క్రింది పరిణామాలు సంభవించాయని కమిటీ పేర్కొంది.
- అధిక ద్రవ్యోల్బణం కారణంగా **2008 ఆర్థిక సంక్షోభం** తదుపరి అధిక కాలంలో వాస్తవిక వడ్డీ రేటు మదుపరులకు ఋణాత్మకంగా ఉన్నందువలన స్వదేశీ ఫైనాన్షియల్ సేవింగ్స్ తగ్గాయి.
- వాణిజ్య సంబంధాలున్న ఇతర దేశాలకన్నా భారత్‌లోనే ద్రవ్యోల్బణం అధికంగా ఉన్నందు వలన భారత్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో అనువైన వాతావరణం ఏర్పడలేదు.
- ద్రవ్యోల్బణం కారణంగా ఏర్పడే నష్టభయాన్ని నివారించే సాధనంగా బంగారంకు అధిక డిమాండ్ ఏర్పడినందు వలన ఫైనాన్షియల్ సేవింగ్స్‌లో తగ్గుదల ఏర్పడి కరెంటు అకౌంటులోటు పెరిగింది.
- వినిమయ రేటులో ఏర్పడిన క్షీణత కారణంగా విదేశీ కరెన్సీలో ఋణాలు పొందిన సంస్థల బ్యాలెన్స్‌షీట్‌పై ఒత్తిడి పెరిగింది. తద్వారా ఆయా సంస్థల లాభదాయకత తగ్గి **రీఇన్వెస్ట్‌మెంట్స్** క్షీణించాయి.
- అధిక ద్రవ్యోల్బణం కారణంగా వనరుల పంపిణీలో సమర్థత లోపించింది. తద్వారా స్థూలదేశీయోత్పత్తి వృద్ధి రేటు క్షీణించింది.
- అధిక ద్రవ్యోల్బణం కారణం ఆదాయ పునఃపంపిణీ వేద వర్గాల ప్రజలకు అనుకూలంగా లేనందువలన దేశంలో ఆదాయ అసమానతలు పెరిగాయి.
- అధిక ద్రవ్యోల్బణం కారణంగా సంభవించిన పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి ప్రాధాన్య మివ్వాలని కమిటీ అభిప్రాయ పడింది. ఈ నేపథ్యంలో కమిటీ **ఇన్‌ఫ్లేషన్ టార్గెటింగ్ (లక్షిత ద్రవ్యోల్బణం)** విధానాన్ని సూచించింది. ఈ విధానం ద్వారా ద్రవ్య విధానం ధరల స్థిరత్వ సాధన లక్ష్యాన్ని సాధింపగలదని కమిటీ పేర్కొంది.
- **ఇన్‌ఫ్లేషన్ టార్గెటింగ్** విధానాన్ని ప్రజలు సులభంగా అర్థం చేసుకోగలరని మరోవైపు ప్రైవేటు రంగం భవిష్యత్తు ద్రవ్యోల్బణ అంచనాల కనుగుణంగా తగిన వ్యూహాలను రూపొందించుకోగలరని కమిటీ అభిప్రాయపడింది. అల్ప మరియు స్థిర ద్రవ్యోల్బణ అంచనాలు ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి దోహదపడగలవని కమిటీ ఆశాభావాన్ని వెలిబుచ్చింది.

## ➡ ఫిలిప్స్ వక్రరేఖ (Phillips Curve) :




- ఫిలిప్స్ వక్రరేఖ ద్రవ్యవేతన రేటు పెరుగుదలకు నిరుద్యోగిత రేటుకు గల సంబంధాన్ని వివరిస్తుంది. ఈ రేఖను **A.W. ఫిలిప్స్, 1958** లో వివరించాడు. ఈ రేఖ ప్రకారం ఒక ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణం లేకుండా ధర స్థిరత్వాన్ని సాధించాలంటే ఆ ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ శాతం నిరుద్యోగిత వుండాలని సూచిస్తుంది.
- ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగులు ఎక్కువగా ఉంటే ద్రవ్యవేతనాలలో మార్పు తక్కువగా ఉంటుంది. అనగా నిరుద్యోగితా రేటుకి, ద్రవ్యవేతనాలలో మార్పు రేటుకి విలోమసంబంధం ఉంటుంది.
- **ఫిలిప్స్ రచించిన గ్రంథం :** "Their relationship between unemployment and rate of change in money wages in **U.K.**"

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 09850 955990

# 4 ద్రవ్యం (MONEY)

## ☞ వస్తు మార్పిడి పద్ధతి (Barter System) :

- ✤ వస్తువును ఇచ్చి దానికి బదులుగా కావలసిన మరొక వస్తువును పొందడాన్ని **వస్తు మార్పిడి** (లేదా) **వస్తు వినిమయ పద్ధతి (Barter System)** అంటారు.
- ✤ రోమన్ ప్రజలు BISANT అనే బంగారు నాణెములను ఉపయోగించారు.
- ✤ మౌర్యులు PANA అనే వెండి నాణేలను ఉపయోగించారు.
- ✤ ఉత్తర అమెరికాలో **పొగాకు,** ఆఫ్రికాలో **ఏనుగు దంతాలు,** ఇండియాలో **ధాన్యం, మేకలు** మొదలగునవి వస్తు ద్రవ్యంగా వాడేవారు.

## ➡ వస్తు మార్పిడిలో లోపాలు :

- ✤ వస్తువును రవాణా చేయడానికి ఇబ్బందిగా ఉండేది.
- ✤ ఇద్దరు వ్యక్తుల మధ్య కోర్కెలు సమన్వయం లేకపోవడం.
- ✤ విలువలను కొలిచే కొలమానం లేకపోవడం.
- ✤ సంపదను నిల్వ చేయటానికి వీలు లేకపోవడం.
- ✤ వస్తువులను విభజించడానికి వీలు లేకపోవడం.
- ✤ వాయిదా చెల్లింపులకు వీలుగా లేకుండుట. ఋణం ఇచ్చిపుచ్చుకోవటంలో కష్టం.

## ☞ ద్రవ్యం - పరిచయం :

- ✤ **Money** అనే ఆంగ్ల పదం **Junomaneta** అనే **లాటిన్ పదం** నుండి పుట్టింది.
- ✤ Maneta అనగా **రోమన్ దేవత** పేరు. ఈ ఆలయంలో మొదటిసారిగా నాణెంలను ముద్రించుట వలన Money అనే పదం ఏర్పడింది.

✧ ద్రవ్య పరిణామ క్రమంలో చెలామణి లోనికి వచ్చిన ద్రవాలు : **వస్తు ద్రవ్యం, లోహ ద్రవ్యం, కాగితపు ద్రవ్యం**

✧ కాగితపు ద్రవ్యంను మొదటి సారిగా ముద్రించిన దేశం : **చైనా**

✧ ప్రస్తుతం చెలామణిలో ఉన్న ద్రవ్యం : **కాగిత ద్రవ్యం**

✧ ఇప్పుడిప్పుడే పరిచయమవుతున్న ద్రవ్యం : **ప్లాస్టిక్ ద్రవ్యం**

✧ ప్లాస్టిక్ ద్రవ్యంను ముద్రించిన తొలి దేశం : **ఆస్ట్రేలియా**

✧ **"వినిమయ సాధనంగా అందరూ అంగీకరించి విలువల కొలమానంగా ఉపయోగపడేదే ద్రవ్యం"** అని పేర్కొన్నది : **క్రౌధర్**

✧ మన దేశంలో ప్రామాణికమైన ద్రవ్యం : **రూపాయి.**

✧ మన దేశంలో రూపాయి నాణెములను ప్రవేశపెట్టిన సం॥ : **1835**

✧ ద్రవ్యం తయారీలో బంగారం, వెండి, నికెల్, రాగి, వెండి, అల్యూమినియం వంటి లోహాలు వాడే ద్రవ్యం : **లోహ ద్రవ్యం.**

✧ భారత్‌దేశంలో మొట్టమొదటి సారిగా నాణెములను రూపొందినది : **షేర్షా (1542లో రూపియా పేరుతో వెండి నాణెం)**

✧ **'రూపీ'** అను పేరుతో బ్రిటీష్ ప్రభుత్వం కరెన్సీని ప్రవేశపెట్టిన సంవత్సరం : **1834**

✧ **1953** వరకు భారత్‌లో చెలామణిలో ఉన్నవి : **బ్రిటన్ పార్లమెంట్, బ్రిటన్‌రాణి ముద్రణ గల కాగితపు నోట్లు**

✧ **1953** తర్వాత భారత్‌లో చెలామణిలో ఉన్నవి : **ఇండియా పార్లమెంట్, అశోకచక్రం గల కాగితపు నోట్లు**

✧ ఏ సం॥ నుండి మహాత్మాగాంధీ సిరీస్ పేరుతో 'గాంధీ' గల ముద్రణ నోట్లను ప్రవేశ పెట్టారు : **1996**

✧ **2010వ** సం॥లో భారత కరెన్సీ రూపాయిని ప్రతిబింబించే గుర్తును రూపొందించిన వ్యక్తి : **డి.ఉదయ్‌కుమార్ (IIT Mumbai)**

✧ భారత కరెన్సీ నోట్ల వెనుక వైపు ఆనోట్ విలువ ఎన్ని భాషల్లో రాయబడి ఉంటుంది. : **15**

✧ ఇతర దేశాల కరెన్సీలతో రూపాయి విలువను ఉద్దేశ పూర్వకంగా తగ్గించడాన్ని ఏమంటారు : **మూల్యహీనీకరణ**

RIGHT CHOICE ACADEMY KRAMNAM. HYDERABAD. Ph : 89850 95599

✧ స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం ఎన్ని సార్లు మూల్యహీనీకరణను చేపట్టింది : **4 సార్లు (1949, 1966, 1991 జులై 1, 1991 జులై 3)**

✧ 500, 1000 నోట్ల ముద్రణకు వాడే పేపర్‌ను భారతదేశం జర్మనీ నుంచి దిగుమతి చేసుకుంటున్నది.

## ☞ ద్రవ్యం - నిర్వచనం :



*D.H. రాబర్ట్ సన్*


✤ ప్రతి శాస్త్రంలో ముఖ్యమైన కల్పన ఒకటి ఉంది. అది యంత్ర శాస్త్రంలో చక్రం, విజ్ఞానశాస్త్రంలో నిప్పు, రాజనీతి శాస్త్రంలో ఓటు, అర్థశాస్త్రంలో ద్రవ్యం అని ద్రవ్యంపై **క్రౌధర్** వ్యాఖ్యానించెను.

✤ **F.A. వాకర్** : ఏదైతే ద్రవ్యంగా పనిచేస్తుందో అదే ద్రవ్యం **(Money is what money does)**

✤ **D.H. రాబర్ట్ సన్** : వస్తువుల చెల్లింపులకు, వ్యాపార వ్యవహారాలకు అందరు అంగీకరించేదే ద్రవ్యం (లేదా) ఏదైతే వస్తువుల యొక్క క్రయ, విక్రయాల్లో జన ఆమోదాన్ని అధికంగా పొందుతుందో దానిని **ద్రవ్యం** అంటారు.

✤ **సెలిగ్‌మన్** : ఏ వస్తువుకైతే సర్వాంగీకారం వుంటుందో దానినే **ద్రవ్యం** అంటారు. అనగా సర్వాంగీకారం పొందిన వస్తువే ద్రవ్యం

✤ **J.M. కీన్స్** : ఋణ ఒప్పందాలు, ధర ఒప్పందాలను పరిష్కరించగలిగి, కొనుగోలు శక్తిని కలిగి ఉన్న దానినే ద్రవ్యం అంటారు.



*John Dalton*

✤ **దాల్టన్** : చట్టం దేనిని ద్రవ్యం అంటుందో అదే ద్రవ్యం.

✤ **మిల్టన్ ఫ్రిడ్‌మన్** : తాత్కాలిక కొనుగోలు శక్తి నిలయాన్ని **ద్రవ్యం** అని అంటారు.

☛ **గమనిక** : 1976లో ఫ్రిడ్‌మన్‌కు అర్థశాస్త్రంలో నోబెల్ అవార్డు లభించింది. ఇతని ప్రముఖ గ్రంధం **"Restatement of Quantity Theory of Money"**

✤ **గుర్లే మరియు ఎడ్వర్డ్ షా** : ఆర్థిక వ్యవస్థలో పరపతి రూపంలో లభ్యమయ్యే మొత్తం ద్రవ్యం.

✤ **క్రౌధర్** : వినిమయ సాధనం, విలువల కొలమానం, విలువల నిధిగ ఉపయోగపడేదే ద్రవ్యం.

## ☞ ద్రవ్యం - విధులు (Money Functions) :

✤ ద్రవ్యం విధులను ప్రాధమిక, ద్వితీయ, అగంతుక విధులుగా వర్గీకరించినది జె.ఎం.కీన్స్.

### 1. ప్రాధమిక విధులు (Primary Functions) :

ఎ) **వినిమయ మాధ్యమం (Medium of Exchange) :** ద్రవ్యం, వస్తువుకి మధ్య మధ్యవర్తిగా అమ్మకాలు కొనుగోలు చేయటంలో ఉపయోగపడును.

బి) **విలువల కొలమానం (Measure of value) :** అన్ని రకాల వస్తు సేవలను ద్రవ్యంతో కొలుస్తారు.

### 2. ద్వితీయ/ గౌణ విధులు (Secondary Functions) :

ఎ) **విలువల నిధి (Store of Value) :** ద్రవ్యాన్ని నిల్వచేయడానికి మరియు పొదుపు చేయటానికి వీలు ఉంటుంది.

బి) **వాయిదా చెల్లింపుల ప్రమాణం (Standard Defeffed Payments) :** ద్రవ్యం అప్పులు చేయడానికి మరియు తీర్చడానికి ఉపయోగపడుతుంది.

### 3. అగంతుక/ అనుషంగిక/ అనుబంధ (Contigency Functions) :

ఎ) **జాతీయాదయ మదింపు మరియు పంపిణీ :** జాతీయాదాయాన్ని గుర్తించడంలోను, దానిని దేశ ప్రజలకు పంపిణీ చేయడం నందు ద్రవ్యం ఒక సాధనంగా ఉపయోగపడుతుంది.

బి) **పరపతి సృష్టి :** ఋణ సౌకర్యం కల్పించేందుకు ద్రవ్యం, బ్యాంకులకు ప్రధాన ఆధారంగా ఉపయోగపడుతుంది.

సి) **ద్రవ్యత్వం (Liquidity) :** ద్రవ్యత్వం అనగా విత్త సంబంధం కలిగిన ఆస్తులను సులభంగా నగదు రూపంలోకి మార్చుకోగలిగే సామర్థ్యం.

డి) ఆదాయ పంపిణి.

ఇ) ఉపాంత ప్రయోజనం.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

## పాల్ ఎన్‌జింగ్ వర్గీకరణ :


1. **నిశ్చల/ సాంకేతిక/సాంప్రదాయ (Static Function) :** వినిమయ సాధనం, కొలువల కొలమానం, విలువల నిధి, వాయిదాల చెల్లింపు వీటిని నిశ్చల విధులు అంటారు.
2. **చలన విధులు (Dynamic Function) :** ఉత్పత్తి, వినియోగం, పంపిణీ ధర మొదలగునవి.

## మంచి ద్రవ్యానికి ఉండవలసిన లక్షణాలు :

1. సులభంగా తీసుకుని పోయేందుకు వీలుండుట (Portability)
2. ఆమోదయోగ్యత (Acceptablity)
3. మన్నిక (Durability)
4. విభాజ్యత (Divisibility)
5. సజాతీయత (Homegenity)
6. వ్యాకోచత్వం (Elasticity)
7. అల్పబరువు (Low Weight)
8. స్థిరత్వం (Stability)
9. తేలికగా గుర్తించుట (Congnisability)

## ద్రవ్యం - రకాలు :

✤ ఆమోదయోగ్యతను బట్టి ద్రవ్యం 2 రకాలు అవి : **1) న్యాయాత్మక/ చట్టబద్ధమైన ద్రవ్యం 2) చట్టబద్ధం కాని ద్రవ్యం.**




## 1. కాగితపు ద్రవ్యం (Paper Money) :

✤ కరెన్సీ నోట్లకు కాగితపు ద్రవ్యం అంటారు. ఈ కాగితపు ద్రవ్యాన్ని 2 రకాలుగా వర్గీకరించారు.

**ఎ) పరివర్తనీయ కాగితపు ద్రవ్యం బి) అపరివర్తనీయ కాగితపు ద్రవ్యం**

### ఎ) పరివర్తనీయ కాగితపు ద్రవ్యం (Convertable Paper Currency) :

- ఈ విధానంలో ద్రవ్య చలామణికి సమానమైన లోహాలు నిల్వగా ఉంచుతారు.
- 100% లోహపు నిల్వ ఆధారంగా ముద్రించే కరెన్సీ
- లోహాలను కరెన్సీలోకి మరియు కరెన్సీని లోహ రూపంలోకి 100%గా మార్చుకోవటానికి వీలయ్యే కరెన్సీ
- ప్రపంచ యుద్ధానికి పూర్వం ఈ విధానం అమలులో ఉండేది.
- బంగారం, వెండిలోకి మార్చుకోవడానికి వీలుండే కరెన్సీని పరివర్తనీయ ద్రవ్యం అంటారు.

### బి) అపరివర్తనీయ కాగితపు ద్రవ్యం (Non convertable Paper Currency) :

- ఈ విధానంలో లోహపు నిల్వల కంటే ఎక్కువ కరెన్సీని ముద్రించి వాడతారు.
- లోహపు నిల్వలు **100%** కంటే తక్కువ ఉంటాయి.
- **100%** కన్నా తక్కువ లోహ నిల్వల ఆధారంగా జారీ చేయబడే ద్రవ్యాన్ని పరివర్తనీయ **కాగితపు ద్రవ్యం** అంటారు.
- బంగారాన్ని కరెన్సీలోకి, కరెన్సీని బంగారంలోకి మార్చుకోవటానికి వీలు కాదు.
- మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత దీనిని అమలు చేశారు.
- **వెండి, బంగారంలోకి** మార్చుకోవటానికి వీలులేని కరెన్సీ నోట్లను అపరివర్తనీయ ద్రవ్యం అంటారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 99850 95599

## 2. నాణాలు/ లోహ ద్రవ్యం :

✤ లోహంతో తయారు చేయబడే ద్రవ్యాన్ని **లోహద్రవ్యం** అంటారు.

✤ లోహ ద్రవాన్ని రెండు రకాలుగా వర్గీకరించారు.

1. ప్రామాణిక నాణెం/ ద్రవ్యం (Standard Coin/Money)
2. కృతిక నాణెం/ ద్రవ్యం (Token Coin/Money)

### 1. ప్రామాణిక నాణెం/ ద్రవ్యం (Standard Coin/Money)

✤ నాణెం యొక్క అంతర్గత, బహిర్గత విలువలు సమానంగా వుంటే దానిని ప్రామాణిక నాణెం. (ముఖవిలువ = నిజవిలువ)

✤ మనదేశంలో **1835** నుండి **1893** వరకు ఈ నాణేలు అమలులో ఉన్నాయి. ఉదా: **వెండి, బంగారు నాణేలు.** ఇవి ప్రస్తుతం చలామణిలో లేవు.

**ఉదా:** 5 రూ॥లు నాణెం తయారీకి 5 రూ॥లు విలువ ఉన్న వెండి వాడితే దాన్ని **'ప్రమాణ ద్రవ్యం'** అంటారు.

### 2. కృతిక నాణెం/ ద్రవ్యం (Token Coin/Money)

✤ దీనిని తక్కువ ప్రామాణిక ద్రవ్యం అంటారు.

✤ నాణెం యొక్క అంతర్గత విలువ కంటే బహిర్గత విలువ ఎక్కువగా ఉన్నట్లయితే దానిని కృతిక నాణెం అంటారు.

**ఉదా** : ప్రస్తుతం చలామణిలో ఉన్న **రూ.1, రూ.5, రూ.10** మొదలగునవి.

☛ **గమనిక** : రిజర్వు బ్యాంకు జారీ చేసిన ద్రవ్యాన్ని చట్టబద్ధమైన ద్రవ్యం అంటారు. దీనికి చట్టం యొక్క సమ్మతి ఉంటుంది.

✤ చట్టబద్ధమైన ద్రవ్యం/కృతిక నాణెంలు 2 రకాలు -

1) పరిమిత చట్టబద్ధ ద్రవ్యం 2) అపరిమిత చట్టబద్ధ ద్రవ్యం.

**1) పరిమిత చట్టబద్ధ ద్రవ్యం** : దీని పరిమితిని ప్రభుత్వం నిర్ణయిస్తుంది. చిన్న నాణాలైన 5 పైసలు, 10 పైసలు, 25 పైసలు నాణేలను గరిష్టంగా రూ.25 వరకు మాత్రమే సేకరించవచ్చు. (2011 లో ఆర్.బి.ఐ 25 పైసల నాణెంను రద్దు చేసింది.)

**2) అపరిమిత చట్టబద్ధ ద్రవ్యం** : ఎలాంటి పరిమితి లేకుండా ఎంత మొత్తమైన వినిమయానికి అంగీకరిస్తారు. మిగిలిన అన్ని రకాల ద్రవ్యాన్ని గరిష్టంగా ఎంత వరకైన అంగీకరించి తీరాలి. దీనికి పరిమితి లేదు.

**ఉదా : 50 పైసలు, రూ.1, రూ.2, రూ.10** మొదలగునవి అపరిమితమైన చట్టబద్ధమైన ద్రవ్యం క్రిందకు వస్తాయి.

## ➡ చట్టబద్ధం కాని ద్రవ్యం :

✤ దీనినే **ఐచ్ఛిక ద్రవ్యం, బ్యాంకు ద్రవ్యం, సమీప ద్రవ్యం, నియర్ మనీ, ఇచ్ఛాపూర్వక ద్రవ్యం** అంటారు. చట్ట ప్రమేయం లేకుండా ఇష్టాన్ని బట్టి కొన్నింటిని ద్రవ్యం అంగీకరించవచ్చు.

ఉదా : బ్యాంకులు జారీచేసే **చెక్కులు, డ్రాఫ్టులు, డిపాజిట్లు** మొదలగునవి.

## ☞ ద్రవ్యం - వివిధ రకాలు :

### 1. సులభ ద్రవ్యం (Cheap Money) :

✤ తక్కువ వడ్డీ రేటుకు లభ్యమయ్యే ద్రవ్యం.

✤ ద్రవ్య సప్లయ్ ఎక్కువగా ఉన్నప్పుడే ఏర్పడే ద్రవ్యం.

✤ ద్రవ్యోల్బణ కాలంలో ఉండే ద్రవ్యం.

✤ వడ్డీ రేటు తక్కువగా ఉన్నప్పుడు ద్రవ్య సప్లై పెరగటం వల్ల ద్రవ్యం విలువ పడిపోతుంది.

✤ విలువ తక్కువగా ఉండే ద్రవ్యం. దీనినే **సులభ ద్రవ్యం** అంటారు.

☛ **గమనిక** : ద్రవ్య విధానంలో భాగంగా **CRR, SLR,Repo, Reverse Repo** లు తగ్గించబడినపుడు బ్యాంకులు తక్కువ వడ్డీ రేట్లకే రుణాలను అందిస్తాయి. ఈ సమయంలో ద్రవ్యం సులభంగా అందుబాటులోకి వస్తుంది. ఈ సమయంలో లభించే ద్రవ్యాన్నే **"సులభ ద్రవ్యం"** అంటారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

**2. ప్రియమైన ద్రవ్యం / విలువైన ద్రవ్యం (Dear Money) :**

- ✤ విలువ ఎక్కువగా ఉండే ద్రవ్యం.
- ✤ తక్కువ చలామణి కలిగి ఉండే ద్రవ్యం.
- ✤ ప్రతి ద్రవ్యోల్బణం కాలంలో వుండే ద్రవ్యం.
- ✤ ఎక్కువ వడ్డీ రేటుకు లభ్యమయ్యే ద్రవ్యం.

☛ **గమనిక :** ద్రవ్య విధాన సాధనాల ద్వారా రిజర్వుబ్యాంకు, CRR, SLR, Repo, Reverse Repo రేటుకు పెంచినపుడు బ్యాంకులిచ్చే రుణాలపై వడ్డీరేట్లు కూడా పెరుగుతుంది. ఈ సమయంలో లభించే ద్రవ్యాన్నే ప్రియమైన ద్రవ్యం అని అంటారు. దీనినే **Tight Money** అంటారు.

**3. పిలుపు ద్రవ్యం (Call Money) :**

- ✤ ఒక బ్యాంకు, మరో బ్యాంకుకు **1-14 రోజుల** వ్యవధిలో తిరిగి చెల్లించాలనే ఒప్పందంతో ఇచ్చే ఋణాలనే **పిలుపు ద్రవ్యం** అంటారు.
- ✤ ద్రవ్య నిల్వలు అధికంగా ఉన్న బ్యాంకు, ద్రవ్య నిల్వలు కొరతను ఎదుర్కొంటున్న బ్యాంకులకు ఈ రకమైన రుణాలను అందిస్తూ ఉంటాయి.
- ✤ ఒక రోజు కాల పరిమితి కల్గిన రుణాలను అతి స్వల్పకాలిక రుణాలని, 14 రోజుల పాటు కాలపరిమితి కలిగిన రుణాలను స్వల్ప కాలిక రుణాలని అంటారు.

**4. ఆవర్జ/ ఆర్జిత ద్రవ్యం (Account/Ledger Money) :**

- ✤ జమ ఖర్చుల లెక్కలను, ఆదాయ, వ్యయాలను ఏ ద్రవ్య యూనిట్‌ల రూపంలో వ్రాస్తారో ఆ ద్రవ్యంను **ఆర్జిత ద్రవ్యం** అంటారు.
  **ఉదా :** ఇండియా ఆవర్జ ద్రవ్యం రూపాయి, అమెరికా **డాలర్, బ్రిటన్ పౌండ్.**

**5. సాధికారిత ద్రవ్యం (Fiat Money) :**

- ✤ యుద్ధాలు వచ్చినప్పుడు ముద్రించే ద్రవ్యం, ప్రభుత్వం తన అవసరాల కోసం ముద్రించే ద్రవ్యం.
- ✤ ప్రభుత్వం ఎలాంటి లోహపు నిల్వలు లేకుండా తన అధికారం చేత కరెన్సీ పత్రాలను ముద్రించి చలామణిలోకి తీసుకొస్తుంది.
  **ఉదా :** 1) లోహపు నిల్వలు లేకుండా ముద్రించే ద్రవ్యం
  2) రెండవ ప్రపంచ యుద్ధంలో ఈ కరెన్సీని వాడారు.
- ✤ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు రిజర్వ్‌బ్యాంకు ముద్రించే ద్రవ్యాన్ని **Fiat Money** అంటారు.
- ✤ దీనినే **ప్రభుత్వ ద్రవ్యం** అంటారు.

**6. అతికష్టమైన ద్రవ్యం (Hot Money / Hedge Found Money) :**

- ✤ **FII (Foreign Institutional Investment)** ద్వారా **Stock Market** లోకి వెళ్లే పెట్టుబడులను **Hot Money** అంటారు.
- ✤ ఒక దేశం నుండి మరొక దేశానికి ప్రవహించే ద్రవ్యం.
- ✤ ఒక దేశంలో వడ్డీ రేట్లు తగ్గుట వల్ల, అధిక వడ్డీ రేట్లు గల దేశంలోకి పెట్టుబడులు తగ్గిపోవును. ఈ రకమైన ద్రవ్యం Hot Money
- ✤ వడ్డీరేట్లతో తేడాల వల్ల ఒక దేశం నుంచి మరొక దేశానికి వెళతాయి.
- ✤ మంచి అనుకూలమైన వడ్డీరేట్లు లాభం పొందటానికి మన దేశంలోకి దిగుమతి అవుతున్న ధనమును **హాట్‌మని** అంటారు.
- ✤ ఎక్కువ లాభాలను ఆశించి స్వదేశీ కరెన్సీ విదేశీ పెట్టుబడులకు తరలించడాన్ని **హాట్ మనీ** అంటారు.

**7. వ్యవహారిక ద్రవ్యం (Actual Money) :**

- ✤ వస్తు సేవల కొనుగోలు వ్యవహారాలను (లేదా) వ్యాపార వ్యవహారాలను నమోదు చేసే ద్రవ్య యూనిట్లను **వ్యవహారిక ద్రవ్యం** అంటారు.

**8. బ్యాంకు ద్రవ్యం (Bank Money) :**

- ✤ ద్రవ్యం యొక్క లక్షణాలను కలిగి ఉండి సులభంగా ద్రవ్య రూపంలోకి మార్చుకోగల **చెక్కులు, D.D.(Demand Draft)**, బాండ్లు, మొదలగునవి **బ్యాంకు ద్రవ్యం.**

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

**9. రిజర్వ్ మనీ (Reserve Money) :**

✤ ప్రజల వద్ద ఉన్న ద్రవ్యం మరియు బ్యాంకుల వద్ద ఉన్న ద్రవ్యాన్ని కలిపి **రిజర్వ్ మనీ** అంటారు.

➡ **గ్రేషమ్ సూత్రం :**

✤ **ఎలిజబెత్-1** రాణి వద్ద ఆర్థిక సలహాదారుడుగా ఉన్న **గ్రేషమ్** ఈ సూత్రం చెప్పటం వలన దీనిని **గ్రేషమ్ సూత్రం** అంటారు.

✤ **"చెడు ద్రవ్యం - మంచి ద్రవ్యమును మార్కెట్ చెలామణి నుండి తరిమివేస్తుంది." "Bad Money Drives Good Money Out of Market Circulation"**

☞ **ద్రవ్యం ప్రమాణాలు (MONEY MEASURES) :**

✤ ద్రవ్యాన్ని రూపొందించే విధానాన్ని **"ద్రవ్య ప్రమాణాలు"** అంటారు. ఇవి 3 రకాలు.

**1. ఏకలోహ ప్రమాణం (Monometallism) :**

✤ **వెండి (లేదా) బంగారంతో** తయారుచేయబడిన నాణెములను అనగా ఒకే ఒక లోహాన్ని ఉపయోగించి తయారుచేసిన నాణెములను చలామణిలో వుంచడాన్ని **ఏకలోహ ప్రమాణం** అంటారు.

**2. ద్విలోహ ప్రమాణం (Bimetallism) :**

✤ **వెండి మరియు బంగారు** నాణెములను చలామణిలో వుంచడాన్ని **ద్విలోహ ప్రమాణం** అంటారు. బంగారు నాణెములను వాడినట్లయితే **Gold standared** అని, **వెండి నాణెములను** వాడినట్లయితే **Silver Standared** అని అంటారు.

**3. బహుళ లోహ ప్రమాణం (Multimetallism) :**

✤ రెండు కంటే ఎక్కువ రకాల నాణెములను చలామణిలో ఉంచడాన్ని బహుళ లోహ ప్రమాణం అంటారు.

☞ **భారతదేశంలో ద్రవ్య సప్లయ్ (Money Stock in India) :**

✤ మార్కెట్‌లో అందుబాటులో ఉన్న డబ్బు మొత్తాన్ని **ద్రవ్య సప్లయ్** అంటారు.

➡ **ద్రవ్య సప్లయ్ నిర్వచనాలు :**

**1. ఫ్రిడ్‌మన్ (చికాగో అర్థ శాస్త్రవేత్త) :**

✤ ప్రజల వద్ద ఉన్న కరెన్సీ, డిమాండ్ డిపాజిట్లు, కాలపరిమితి డిపాజిట్లు ద్రవ్యసప్లయ్‌లో చేర్చాలి. (C+DD+TD)

**2. గుర్లే మరియు షా :**

✤ ప్రజల వద్ద ఉన్న కరెన్సీ, డిమాండ్ డిపాజిట్, టైమ్ డిపాజిట్‌లతో పాటుగా బ్యాంకుల పొదుపు డిపాజిట్లు, బాండులు కూడా ద్రవ్య సప్లయ్‌లో చేర్చిరి.

**3. రాడ్‌క్లిఫ్ :**

✤ దీనిని **ద్రవ్యత్వ పద్ధతి** అంటారు. దీనిలో కరెన్సీ, అన్ని రకాల బ్యాంకు డిపాజిట్లు, పోస్టాఫీసు వద్ద ఉన్న డిపాజిట్లు సమీప ద్రవ్య నిల్వలు, ప్రజలకు అందుబాటులో ఉన్న రుణ సౌకర్యాలను కూడా ద్రవ్య సప్లయ్‌లో చేర్చిరి.

✤ **1967-68** వరకు ఒకే ద్రవ్య సప్లయ్ కొలమానాన్ని ప్రకటించేవారు. (C+DD)

✤ **1968** తర్వాత **సమిష్టి ద్రవ్య వనరులు (Aggregate Monetary Resources)** అనే కొలమానాన్ని కూడా ప్రకటిస్తున్నారు. దీనిలో Time Deposit చేర్చటం జరిగింది. ($M_1$= C+D.D.+T.D)

✤ **1977** నుంచి రిజర్వ్‌బ్యాంక్ **4 రకాల ద్రవ్య సప్లయ్ కొలమానాలను** సూచించింది. అవి **$M_1$, $M_2$, $M_3$, $M_4$**

1) M1 = C+D.D. + O.D.

C = ప్రజల వద్ద గల కరెన్సీ మరియు నాణెములు

D.D. = బ్యాంకుల వద్ద డిమాండ్ డిపాజిట్లు

O.D. = రిజర్వ్ బ్యాంక్ వద్ద గల ఇతర డిపాజిట్లు

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89559 95599

- $M_1$ను సంకుచిత ద్రవ్యం (Narrow Money) అంటారు. సామాన్య ప్రజల దృష్టిలో ద్రవ్యం అంటే $M_1$
- $M_1$ అత్యధిక ద్రవ్యత్వం కలిగిన ద్రవ్యం.
- భారతదేశం ద్రవ్యం అనగా $M_1$ భావిస్తారు.

2) $M_2$ = C+D.D + O.D + Post Office వద్ద ఉన్న పొదుపు డిపాజిట్లు
(or) $M_1$ + Post Office వద్ద ఉన్న పొదుపు డిపాజిట్లు

3) $M_3$ = $M_1$ + బ్యాంకుల వద్ద ఉన్న కాలపరిమితి డిపాజిట్లు (or) $M_3$ = $M_1$ + T.D.
$M_3$ ని **విశాల ద్రవ్యం (Broad Money)**. దీనినే **సమిష్టి ద్రవ్య వనరులు** అంటారు.

4) $M_4$ = $M_3$ + Post Office వద్ద ఉన్న మొత్తం డిపాజిట్లు (NSC- National Saving Certificate తప్ప) **ఇందిరా వికాస్, కిసాన్ వికాస్ పత్రాలు** $M_4$ తక్కువ ద్రవ్యత్వం కల్గిన ద్రవ్యం.

✤ ద్రవ్యత్వం దృష్ట్యా ఆరోహణ క్రమం : $M_4<M_2<M_3<M_1$

✤ ద్రవ్యత్వం దృష్ట్యా అవరోహణ క్రమం : $M_1>M_3>M_2>M_4$

☛ **గమనిక :** 1) $M_1$, $M_2$ల మధ్య ప్రధాన తేడా పోస్టోఫీసు వద్ద ఉన్న పొదుపు డిపాజిట్లు
2) $M_2$, $M_3$ల మధ్య ప్రధాన తేడా బ్యాంకుల వద్ద ఉన్న కాలపరిమితి డిపాజిట్లు
3) $M_3$, $M_4$ల మధ్య ప్రధాన తేడా పోస్టోఫీసు వద్ద ఉన్న మొత్తం డిపాజిట్లు

## ➡ నూతన ద్రవ్యం - ద్రవ్యత్వ వనరులు :

✤ **1997- 1998** లో **వై.వి. రెడ్డి** అధ్యక్షతన నియమించబడిన **వర్కింగ్ గ్రూప్ ద్రవ్య సప్లయ్**పై అధ్యయనం చేసి **1998** లో నివేదికను సమర్పించింది. **3 నూతన ద్రవ్య కొలమానాలు, 3 ద్రవ్యత్వ కొలమానాలను** సూచించారు.

✤ దీనిలో **$M_2$ లో పోస్టాఫీసు వద్ద సేవింగ్ డిపాజిట్. $M_4$ లో పోస్టాఫీసు వద్ద ఉన్న మొత్తం డిపాజిట్లను ద్రవ్య సప్లయ్ పరిధి** నుండి తొలగించడం జరిగింది.

$M_1$ = పాత వర్గీకరణకు, కొత్త వర్గీకరణకు ఎలాంటి మార్పు లేదు. $M_1$ = C+D+O.D.

$M_2$= $M_1$ + సంవత్సరం లోపు కాలపరిమితి గల కాలపరిమితి డిపాజిట్లు (T.D.)

$M_3$ = $M_2$ + సంవత్సరం కంటే ఎక్కువ కాలపరిమితి కలిగిన డిపాజిట్లు + స్వల్ప, దీర్ఘకాల బ్యాంకుల ఋణాలు.

$M_4$ను ఉపసంహరించటం జరిగింది. దీనిలో $M_3$ని విశాల ద్రవ్యంగా పిలుస్తారు.

☛ **గమనిక :** దీనిలో $M_4$ను తొలగించారు.

## ➡ ద్రవ్యత్వ వనరులు :

✤ $L_1$, $L_2$, $L_3$ అని ప్రవేశపెట్టారు.

✤ RBI Working Group నూతనంగా 3 రకాల ద్రవ్యత్వ వనరులను ప్రవేశపెట్టారు.

1. $L_1$= నూతన $M_3$ + పోస్టాఫీసు వద్ద ఉన్న అన్ని రకాల డిపాజిట్లు NSC
2. $L_2$ = $L_1$ + వితత సంస్థల కాలపరిమితి డిపాజిట్లు + వితత సంస్థలు జారీ చేసిన డిపాజిట్ సర్టిఫికెట్ + దీర్ఘకాల రుణాల డిపాజిట్లు
3. $L_3$= $L_2$ + బ్యాంకేతర వితత సంస్థల దగ్గర ఉన్న ప్రజల డిపాజిట్లు.

**అధిక శక్తి ద్రవ్యం ($H_0$ or $M_0$) High Power Money :**

$$H = C + OD + CR$$

✤ ఇది నేరుగా రిజర్వ్ బ్యాంక్ ఆధీనంలో ద్రవ్యాన్ని సూచిస్తుంది.

C = ప్రజల వద్ద ఉన్న కరెన్సీ

OD = రిజర్వ్ బ్యాంక్ వద్ద అదనపు నిల్వలు

CR = బ్యాంకుల వద్ద ఉన్న కరెన్సీ

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

✤ రిజర్వ్ బ్యాంక్ సృష్టించి జారీ చేయబడిన ప్రజల వద్ద, బ్యాంకుల వద్ద గల నిల్వలను **అధిక శక్తివంతమైన ద్రవ్యం** అంటారు.

☛ **గమనిక :** వాణిజ్య బ్యాంకుల వద్ద నగదు నిల్వలు రెండు రకాలు
1) రిజర్వ్ బ్యాంక్ వద్ద వాణిజ్య బ్యాంకులు ఉంచవలసిన నిల్వలు
2) ఖాతాదారుల అవసరాల కోసం వాణిజ్య బ్యాంకులు తమ వద్ద ఉంచుకునే నగదు.

## ➨ కరెన్సీ ముద్రణ పద్ధతులు :

### 1. పూర్తి నిల్వల పద్ధతి (Full Reserve System) :

✤ ఈ పద్ధతిని ప్రపంచంలో మొదటిసారిగా **ఇంగ్లాండ్** లో అమలు చేసింది.

✤ ముద్రింపబడిన **కాగితపు కరెన్సీ**కి సమాన విలువ గల **బంగారాన్ని నిల్వ** ఉంచుతారు.

**ఉదా :** 100 కోట్ల రూపాయలను ముద్రిస్తే 100 కోట్ల విలువ గల బంగారాన్ని నిల్వ ఉంచాలి.

✤ కాగితపు కరెన్సీని కేంద్ర బ్యాంకుకు ఇస్తే సమాన విలువ గల బంగారాన్ని చెల్లిస్తారు.

✤ బంగారపు కొరత, కాగితపు కరెన్సీకి అదరణ పెరగడంతో నైష్పత్తిక నిల్వల పద్ధతిని ప్రవేశపెట్టారు.

### 2. నైష్పత్తిక నిల్వల పద్ధతి (Proportional Reserve System) :

✤ ఈ పద్ధతిలో కరెన్సీ నోట్ల ముద్రణ ఒక నిర్ణీత పరిమితిని విధించడం జరుగుతుంది. ఈ కరెన్సీ ముద్రణకు కేంద్ర బ్యాంకు **సెక్యూరిటీ**లు హామీగా ఉంటాయి.

✤ ముద్రింపబడిన కరెన్సీలో నిర్ధిష్ట శాతం వరకు **బంగారాన్ని** నిల్వ చేస్తారు.

✤ 1950 వరకు అమెరికా **25%, 1956 డిసెంబరు** వరకు ఇండియా **40%** నైష్పత్తిక నిల్వల పద్ధతిని అనుసరించింది.

**ఉదా : 10 వేల కోట్ల కాగితపు కరెన్సీ**ని ముద్రిస్తే **4 వేల కోట్ల బంగారం నిల్వ** చేయాలి. **(40%)**

### 3. కనీస నిల్వల పద్ధతి (Minimum Reserve System) :

✤ ఈ పద్ధతిలో కరెన్సీ ముద్రణకు కనీస నిల్వలు హామీగా ఉంచాలి.

✤ **1956 డిసెంబరు**లో ఇండియా **కనీస నిల్వలుగా 515 కోట్లు** నిర్ణయించారు.

✤ **1957 ఏప్రిల్** నుండి కనీస నిల్వగా **200 కోట్లు** నిర్ణయించారు.

✤ 115 కోట్లు బంగారం + 85 కోట్లు విదేశీ కరెన్సీ

### 4. ఫిడ్యూటరి పద్ధతి (Fedutary System) :

✤ **1950** లో ఇంగ్లాండ్‌లో ప్రవేశపెట్టారు. కనీస నిల్వలు అవసరం లేదు.

✤ ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా కరెన్సీని ముద్రించవచ్చు.

✤ కాగితపు కరెన్సీని కేంద్ర బ్యాంకు తిరిగి ఇస్తే బంగారం చెల్లించవలసిన అవసరం ఉండదు. కానీ మానవ విలువ గల ఇతర వస్తువులను రిజర్వ్‌బ్యాంక్ చెల్లిస్తుంది.

## ➨ ద్రవ్య ప్రసార వేగం :

✤ ఒక నిర్ణీత కాలంలో ఒక యూనిట్ ద్రవ్యం ఎన్నిసార్లు వస్తు సేవలు కొనడానికి చేతులు మారునో తెలియజేసే దానిని ద్రవ్య ప్రసార వేగం అంటారు.

✤
$$\text{ద్రవ్య సప్లయ్} = \text{ద్రవ్యం} - \text{చలామణి వేగం}$$

$$\text{ద్రవ్యం} = \frac{\text{ద్రవ్య సప్లయ్}}{\text{చలామణి వేగం}}$$

$$\text{చలామణి వేగం} = \frac{\text{ద్రవ్య సప్లయ్}}{\text{ద్రవ్యం}}$$

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

✤ ద్రవ్య ప్రసార వేగం క్రింద అంశాలపై ఆధారపడును.

| | | |
|---|---|---|
| **1) ద్రవ్య సప్లయ్** | : | అవసరమైన ద్రవ్య సప్లయ్ కంటే తక్కువ ద్రవ్య సప్లయి ఉంటే ద్రవ్య ప్రసార వేగం పెరుగును. |
| **2) పరపతి సంస్థలు** | : | పరపతి సంస్థల సంఖ్య పెరిగే కొలదీ ద్రవ్య ప్రసార వేగం పెరుగును. |
| **3) నగదు వ్యవహారాలు** | : | నగదు వ్యవహారాలు ఎక్కువగా పెరిగే కొలదీ ద్రవ్య ప్రసార వేగం పెరుగును. |
| **4) వినియోగ ప్రవృత్తి** | : | కీన్స్ ప్రకారం వినియోగ స్థాయి పెరిగే కొలదీ ద్రవ్య ప్రసార వేగం పెరుగును. |
| **5) ఆదాయ పంపిణీ** | : | ఆదాయ, అసమానతలు ఎక్కువగా ఉంటే ద్రవ్య ప్రసార వేగం తక్కువగా ఉండును |
| **6) వేతన విధానం** | : | ఎక్కువ వేతన చెల్లింపు జరిగితే ప్రసార వేగం పెరుగును. |
| **7) పారిశ్రామిక అభివృద్ధి** | : | అభివృద్ధి చెందిన దేశాలలో పారిశ్రామిక అభివృద్ధి జరిగితే ప్రసార వేగం ఎక్కువ. |

## ☞ సెక్యూరిటీలు నాణేలు మరియు ముద్రణా కేంద్రాలు :

1. **భారత సెక్యూరిటీ ప్రెస్ (నాసిక్ - మహారాష్ట్ర)** :తపాలాశాఖ సామాగ్రి, తపాలా టికెట్లు, జ్యుడీషియల్ మరియు ఇతర రకాల స్టాంపులు, చెక్కులు, బాండ్ పేపర్లు, కిసాన్ వికాస్ పత్రాలు, రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ఆర్థిక సంస్థల సెక్యూరిటీలు.
2. **సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ (హైదరాబాద్ - తెలంగాణ)** : 1982లో ఏర్పడింది. దక్షిణాది రాష్ట్రాలకు అవసరమయ్యే సామాగ్రిని ఉత్పత్తి చేస్తుంది. కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ స్టాంపులను కూడా తయారు చేస్తుంది.
3. **కరెన్సీ నోట్ల కట్టల ప్రెస్ (నాసిక్-మహారాష్ట్ర)** : ఈ ప్రెస్ 1,5,10 రూపాయి నోట్లను ముద్రిస్తుంది. 1991 నుంచి ఈ ప్రెస్‌పై నోట్లతో పాటు 50, 100 రూపాయిల నోట్లను కూడా ముద్రిస్తోంది.
4. **బ్యాంక్ నోట్స్ ప్రెస్ (దేవాస్- మధ్యప్రదేశ్)** : 20, 50, 100, 500, 1000 రూపాయల నోట్లను ఇక్కడ ముద్రిస్తారు.
5. **అధునాతన కరెన్సీ నోట్స్ ప్రెస్** : రెండు అత్యాధునిక కరెన్సీ నోట్ల ప్రెస్‌లను **మైసూర్ (కర్నాటక)** మరియు **సోల్బని (పశ్చిమ బెంగాల్)** ఉన్నాయి. మైసూర్‌లో నూతన **రూ. 2000** నోట్ల ముద్రణ జరుగుతుంది.
6. **సెక్యూరిటీ పేపర్ మిల్స్ (హోషంగాబాద్ - పశ్చిమ బెంగాల్)** : పశ్చిమ బెంగాల్‌లోని ఈ ప్రెస్ 1967-68 లో ఏర్పాటు చేయబడింది. ఇది బ్యాంక్ మరియు కరెన్సీ నోట్లకు వాడే కాగితాన్ని ఉత్పత్తి చేస్తుంది.
7. **మింట్స్** : ముంబాయి, కోల్‌కత్తా, హైదరాబాద్, నోయిడాలలోని 4 మింట్స్ నాణేలను ముద్రిస్తాయి.

✤ భారత్‌లో కరెన్సీ ముద్రణకు వాడే ఇంకును దేవాస్ ఇంక్ ఫ్యాక్టరీ తయారుచేస్తుంది.

## ☞ రూ.500, 1000 నోట్ల రద్దు :

✤ **2016,** నవంబర్ 8న రూ. 500, రూ. 1000 నోట్లు మొత్తాన్ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నోట్లు ఉన్నవారు డిసెంబరు 30 లోగా బ్యాంకుల్లో, తపాలా కార్యాలయాల్లో మార్చుకోవాలి.

✤ రూ. 500, రూ. వెయ్యి నోట్ల చలామణీని రద్దుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఇదే మొదటిసారి కాదు. అధిక విలువ కలిగిన కరెన్సీ నోట్లను గతంలో రెండుసార్లు ప్రభుత్వం రద్దుచేసింది.

✤ 1946లో వెయ్యి, రూ. 10 వేల నోట్లను ఉపసంహరించారు.

✤ 1954లో రూ. 1000, రూ. 5 వేలు, రూ. 10 వేల నోట్లను తిరిగి ప్రవేశపెట్టారు. 1978లో ఈ నోట్లను రద్దు చేశారు. 1970ల ఆరంభంలో నల్లధనంపై ఏర్పాటైన వాంఛూ కమిటీ కొన్ని నోట్లను ఉపసంహరించాలని సూచించింది. దీనిపై ప్రభుత్వం అప్పట్లో స్పందించలేదు. నాడు ఈ సిఫార్సు గురించి బాగా ప్రచారం జరగడంతో నల్లధనాన్ని దాచినవారు ఈ నోట్లను వదిలించుకున్నారు. 1978లో జనతా పార్టీ ప్రభుత్వం రూ. వెయ్యి రూ. 5 వేలు, రూ. 10 వేల నోట్లను రద్దు చేసింది.

✤ రూ. వెయ్యి నోటు 2000 నవంబరులో తిరిగొచ్చింది. రూ. 500 నోటు మళ్లీ 1987 అక్టోబరులో జీవం పోసుకుంది. ద్రవ్యోల్బణం కారణంగా చలామణిలో ఉన్న బ్యాంకు నోట్ల పరిమాణాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది.

✤ రూ. 2 వేల నోటును ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి. భారత రిజర్వు బ్యాంకు ఇప్పటివరకూ ముద్రించిన కరెన్సీలో అధిక విలువ కలిగిన నోటు రూ. 10 వేలు, వీటిని తొలిసారిగా 1938లో ముద్రించారు.

## ➡ నవంబర్ 10 నుంచి కొత్త నోట్లు :

✤ రూ. 500, 2000 కొత్త నోట్లు అమలులోనికి వచ్చినరోజు : 10 నవంబర్, 2016.

✤ మహాత్మాగాంధీ న్యూ సిరీస్ పేరుతో విడుదల చేసిన రూ. 2000 నోటుపై అరుణగ్రహంపై ఇస్రో చేసిన "మిషన్ టు మార్స్" యాత్ర మంగళయాన్‌ను, స్వచ్ఛభారత్ లోగోను ముద్రించారు. (మహాత్మాగాంధీ సిరీస్ నోట్లను 1996 నుంచి ముద్రించటం మొదలుపెట్టారు)

✤ రూ. 2000 నోటు మాజెంటా రంగులో 66 మి.మీ. - 166 మి.మీ. సైజులో ఉంటుంది.

✤ రూ. 500 నోటు స్టోన్ గ్రే రంగులో 63 మి.మీ. - 150 మి.మీ. సైజులో ఉంటుంది. దీనిపై ఢిల్లీలోని ఎర్రకోట చిహ్నం ముద్రించారు.

WIN WIN CIVIL ACADEMY
CHAITANYAM HYDERABAD Ph: 89859 95599

# 5 బ్యాంకింగ్ (BANKING)

✤ ప్రపంచ బ్యాంకులకు తల్లి వంటిదిగా పరిగణించబడే బ్యాంక్ : **బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్**

✤ **Bank** అనే పదానికి అర్థం : **ద్రవ్యాన్ని మారకం చేయటం.**

✤ **Bank** అనే పదం **Banko, Banque** అనే **గ్రీకు** పదాల నుంచి వచ్చింది. ఈ పదాలకు అర్థం **బల్ల** అని **'రెవిల్ పౌట్'** అనే **ఫ్రెంచి** రచయిత చెప్పాడు.

✤ **1949 Banking Regulation Act :** ప్రకారం రుణాలిచ్చే ఉద్దేశ్యముతోగాని, పెట్టుబడి చేసే ఉద్దేశ్యంతో గాని ప్రజల వద్ద డిపాజిట్లను స్వీకరించి, తిరిగి వారు కోరినప్పుడు నగదు చెల్లించే సంస్థనే **Banking** అంటారు.

✤ **Crowther ప్రకారం :**

ఆధునిక బ్యాంకులకు ముగ్గురు పూర్వికులు

1) వర్తక వ్యాపారి 2) వడ్డీ వ్యాపారస్థుడు 3) స్వర్ణకారుడు

## ➡ బ్యాంక్ - రకాలు :

✤ బ్యాంకుల పని తీరును లక్ష్యాల ఆధారంగా వీటిని 2 రకాలుగా వర్గీకరించారు.

**నోట్ :** రిజర్వ్ బ్యాంక్ నియంత్రణలో పని చేసే బ్యాంకులను 2 రకాలుగా చెప్పవచ్చు.

1) షెడ్యూల్డు బ్యాంకులు 2) నాన్ షెడ్యూల్డు బ్యాంకులు

### 1. షెడ్యూల్డ్ బ్యాంకులు :

✤ 'రిజర్వ్ బ్యాంకు చట్టం- 1934'లోని **రెండవ షెడ్యూల్** నందు పేరు నమోదు చేసుకున్న బ్యాంకులను **'షెడ్యూల్డ్ బ్యాంకులు'** అంటారు.


➳ **అర్హతలు :**

1. బ్యాంకింగ్ వ్యాపారం చేస్తూ ఉండాలి.
2. ఇండియాలో కనీసం 10 బ్రాంచ్‌లతో లావాదేవీలు జరుపుతూ ఉండాలి.
3. కనీసం డిపాజిట్లు 5 లక్షలకు మించి ఉండాలి.
4. డిపాజిటర్ల క్షేమానికి హాని కలిగించరాదు.

☛ **గమనిక :** షెడ్యూల్డ్ బ్యాంకులు రిజర్వ్ బ్యాంకుల నుండి ఋణాలు పొందుతారు.

### 2. నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు :

✤ **'రిజర్వ్ బ్యాంక్ చట్టం-1934'** లో **2వ షెడ్యూల్డ్** లో చేరని వాటిని **'నాన్ షెడ్యూల్డ్ బ్యాంక్'** లు అంటారు. అయితే ఆ బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ నుండి ఋణ సౌకర్యం ఉండదు.




RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

## ☞ వాణిజ్య బ్యాంకులు :

- ✤ భారతదేశంలో మొట్టమొదటి వాణిజ్య బ్యాంకు **"బ్యాంక్ ఆఫ్ హిందూస్తాన్-1770 కలకత్తా".** దీనిని **"అలెగ్జాండర్ & కంపెనీ ఇంగ్లీష్ ఏజన్సీ హౌస్"** చేత స్థాపించారు. **'1782'** లో మూసివేశారు.
- ✤ భారతీయ యాజమాన్యంతో ఏర్పాటు చేసిన మొదటి బ్యాంక్ **ఔద్ కమర్షియల్ బ్యాంక్ (ఆగ్రా. 1881)** ఇది మూసివేతకు సిద్ధంగా ఉంది.
- ✤ రెండవ భారతీయ వాణిజ్య బ్యాంక్ **'పంజాబ్ నేషనల్ బ్యాంక్ (1894)'** చండీఘర్‌లో స్థాపించారు. ప్రస్తుతం దీని కార్యాలయం **'న్యూఢిల్లీ'** లో ఉంది.
- ✤ వాణిజ్య బ్యాంకులలో అతిపెద్దది : **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
- ✤ వాణిజ్య బ్యాంకుల ముఖ్య నిధి : **డిపాజిట్లు సేకరణ**
- ✤ వాణిజ్య బ్యాంకుల ముఖ్య లక్షణం : **లాభార్జన**
- ✤ ఏజన్సీ హౌస్‌తో సంబంధం లేకుండా ప్రభుత్వ సహాయంతో 3 ప్రెసిడెన్సీ బ్యాంకులు స్థాపించారు.
  **1) 1806 - బ్యాంక్ ఆఫ్ కలకత్తా  2) 1840-బ్యాంక్ ఆఫ్ ముంబాయి  3) 1843-బ్యాంక్ ఆఫ్ మద్రాస్**
- ✤ పై మూడింటిని కలిపి **1921**లో **'ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా'** ను స్థాపించారు. ఇది **1935** వరకు **భారత్‌లో కేంద్ర బ్యాంకు** చేసే పనులను నిర్వర్తించింది. అంతకు ముందు **'బ్యాంక్ ఆఫ్ హిందూస్థాన్- కలకత్తా'** కేంద్రబ్యాంకు పనులను నిర్వహించింది.
- ✤ **1953** లో **ఇంపీరియల్ బ్యాంకు**ను జాతీయంచేసి పేరు మార్చాలని **'గోర్వాల కమిటీ సిఫార్సు'** చేసింది.
- ✤ **గోర్వాల కమిటీ సిఫార్సుల** ఆధారంగా **1955 జూలై 1 ఇంపీరియల్ బ్యాంకును** జాతీయం చేసి **"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా"**గా ఏర్పాటు చేశారు.
- ➳ **SBI - (State Bank of India)**  ✤ SBI Act : **1954**  ✤ SBI స్థాపన : **1955 జూలై 1**
- ✤ SBI కేంద్ర కార్యాలయం : **ముంబాయి**
- ✤ SBI నినాదం : **The Banker to Every Indian** దీనికి పూర్వం **with you all the way**
- ✤ వాణిజ్య బ్యాంకులలో అతిపెద్దది మరియు ఎక్కువ బ్రాంచ్‌లు 32 దేశాలలో 84 బ్రాంచ్‌లు కలది : **SBI**
- ✤ ప్రస్తుత చైర్మన్ : **Rajnish Kumar**
- ➳ **1959 అక్టోబరు 1 న SBI 8 అనుబంధ బ్యాంకులను స్థాపించింది.**
- ✤ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్)  ✤ స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ (రాజస్థాన్)
- ✤ స్టేట్ బ్యాంక్ ఆఫ్ జైపూర్ (రాజస్థాన్)  ✤ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్ (కేరళ)
- ✤ స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాల (పంజాబ్)  ✤ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ (మధ్యప్రదేశ్)
- ✤ స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ (కర్ణాటక)  ✤ స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర (గుజరాత్)
- ✤ **1963 బికనీర్ బ్యాంకు** ను **'జైపూర్ బ్యాంకు'** లో విలీనం చేశారు. కావున అనుబంధ బ్యాంకుల సంఖ్య **7** కు తగ్గింది.
- ✤ **2008 సౌరాష్ట్ర బ్యాంకును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** లో విలీనం చేశారు. కావున అనుబంధ బ్యాంకుల సంఖ్య **6** కు తగ్గింది.
- ✤ **2010లో ఇండోర్ బ్యాంకును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**లో విలీనం చేశారు. కావున అనుబంధ బ్యాంకుల సంఖ్య **5** కు తగ్గింది.

☛ **గమనిక** : ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అనుబంధ బ్యాంకులు 5.

| S.No | Bank | Branch | Established |
|---|---|---|---|
| 1. | SBH | Hyd | 1941 |
| 2. | State Bank of Mysore | Bangalore | 1913 |
| 3. | Travancore | Trivandrum | 1945 |
| 4. | Patiala | Patiala | 1917 |
| 5. | SB Bikaneer & Jaipur | Jaipur | 1963 |

## ➳ జాతీయ బ్యాంకులు / జాతీయం చేయబడిన బ్యాంకులు :

- ✤ ప్రైవేటు రంగంలో ప్రారంభించబడి ప్రజా సంక్షేమంకై 100% ప్రభుత్వం స్వాధీన పరుచుకొను విధానం
- ✤ **1950-69** మధ్య కాలంలో బ్యాంకింగ్ వ్యవస్థ తీవ్ర సమస్యలను ఎదుర్కొంది. డిపాజిట్ దారులను మోసగించుట, కేవలం పట్టణాలకు మాత్రమే పరిమితమై, రైతులకు, చిన్న వ్యాపారులకు పరపతి అందించటంలో విఫలం మొదలగు లోపాల వలన **శ్రీమతి ఇందిరాగాంధీ** మొదటి దశ బ్యాంకుల జాతీయకరణ ప్రకటించింది.
- ✤ **నరసింహ కమిటీ సిఫార్సుల** మేరకు బ్యాంకుల సంఖ్య తగ్గింపు. బలహీనమైన బ్యాంకులను బలమైన బ్యాంకులలో విలీనం చేసి అంశాలలో భాగంగా అనుబంధ సంస్థలను స్టేట్ బ్యాంక్ ఇండియాలో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- ✤ భారతదేశంలో అత్యధికంగా లాభాలు గడిస్తున్న బ్యాంకులు ర్యాంకుల వారీగా
  1) SBI  2) ICICI  3) PNB (Punjab National Bank)  4) CANARA

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD, Ph : 89850 95599

## ☞ జాతీయ బ్యాంకులు / జాతీయం చేయబడిన వాణిజ్య బ్యాంకులు :

### ➡ Nationalised Commercial Banks :

✤ **1967 హాజారే కమిటీ** : పారిశ్రామిక ప్రగతి, వ్యవసాయ అనుబంధ ప్రగతికై బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ, ప్రభుత్వ అధీనంలో ఉండాలని సిఫార్సు చేసింది.

✤ **'1969 జూలై 19'** న **శ్రీమతి ఇందిరాగాంధీ** 50 కోట్లకు మించి మూలధనం మరియు నగదు నిల్వలు గల **14 బ్యాంకులను** మొదటి దశలో జాతీయం చేశారు.

### ➡ ముఖ్య ఉద్దేశ్యం :

✤ సాధారణ ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించుట, ప్రైవేట్ బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించుట.

### ➡ జాతీయ బ్యాంకులు 14. (1969)

| S.No | Bank | Branch | Established |
|---|---|---|---|
| 1. | Central Bank of India | Mumbai | 1911 |
| 2. | Bank of India | Mumbai | 1906 |
| 3. | Allahabad Bank | Kolkata | 1865 |
| 4. | Dena Bank | Mumbai | 1938 |
| 5. | Syndicate Bank | Manipal | 1928 |
| 6. | Canara Bank | Banglore | 1906 |
| 7. | United commercial Bank | Kolkata | 1943 |
| 8. | Punjab National Bank | New Delhi | 1894 |
| 9. | United Bank of India | Kolkata | 1950 |
| 10. | Union Bank of India | Mumbai | 1919 |
| 11. | Indian Overseas Bank | Chennai | 1937 |
| 12. | Bank of Maharastra | Pune | 1935 |
| 13. | Bank of Baroda | Baroda | 1908 |
| 14. | Indian Bank | Chennai | 1907 |

✤ పెద్ద బ్యాంకు : **పంజాబ్ నేషనల్ బ్యాంక్**

✤ చిన్న బ్యాంక్ : **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

✤ **1980 ఏప్రిల్ 15** న **200 కోట్లు** అంతకు మించి మూలధనం నగదు నిల్వలు గల 6 బ్యాంకులను రెండవ దశలో జాతీయం చేశారు.

| S.No | Bank | Branch | Established |
|---|---|---|---|
| 1. | Andhra Bank | Hyd | 1923 |
| 2. | Punjab & Sindh Bank | New Delhi | 1908 |
| 3. | New Bank of India | | |
| 4. | Vijaya Bank | Bangaluru | 1931 |
| 5. | Corporation Bank | Manguluru | 1906 |
| 6. | Oriental Bank of Commerce | New Delhi | 1943 |

✤ **6** బ్యాంకులలో పెద్దది : **ఆంధ్రా బ్యాంకు**

✤ **6** బ్యాంకులలో చిన్నది : **ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్**


✤ **1993** సెప్టెంబర్ **4**న **న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియాను పంజాబ్ నేషనల్ బ్యాంక్** లో విలీనం చేశారు. ప్రస్తుతం జాతీయం చేయబడిన బ్యాంకులు : **19**.

**నోట్ :**

| | | |
|---|---|---|
| ప్రస్తుతం జాతీయం చేయబడిన బ్యాంకులు | - | 19 |
| SBI | - | 01 |
| SBI అనుబంధ బ్యాంకులు | - | 05 |
| IDBI | - | 01 |
| BMB | - | 01 |
| **మొత్తం ప్రభుత్వ బ్యాంకులు** | - | **27** |

✤ 2004లో IDBI ని ప్రభుత్వ బ్యాంకుగా మార్చటం జరిగింది.

RIGHT CHOICE ACADEMY
Ph : 8985695599
THANWAM, HYDERABAD




## 1. ప్రాథమిక విధులు :

### 1. డిపాజిట్లు స్వీకరించుట :

ఇవి రెండు రకాలు 1.డిమాండ్ డిపాజిట్లు 2.టైమ్ డిపాజిట్లు

**1. డిమాండ్ డిపాజిట్లు :**

✾ ఖాతాదారుడు కోరిన వెంటనే (డిమాండ్ చేసిన వెంటనే) తిరిగి చెల్లిస్తానని హామీ మేరకు స్వీకరించే డిపాజిట్.

ఇవి రెండు రకాలు : ఎ) కరెంటు డిపాజిట్లు బి) సేవింగ్ డిపాజిట్లు

**ఎ) కరెంట్ డిపాజిట్లు :**

✾ వ్యాపార వాణిజ్య పారిశ్రామిక వేత్తలకు సంబంధించినది.

✾ ఖాతాదారుడు కోరిన వెంటనే చెల్లిస్తారు.

✾ ఈ ఖాతాదారులకు **Over Draft** సౌకర్యం ఉంటుంది.

**బి) పొదుపు డిపాజిట్లు :**

✾ ప్రజల యొక్క మిగులు ఆదాయాన్ని ఆకర్షించుటకు బ్యాంకులు పొదుపు డిపాజిట్లును స్వీకరిస్తాయి. వీటిపై వడ్డీ **4%** ఉంటుంది.

✾ చెక్కుల ద్వారా గాని (లేదా) నగదు ఉపసంహరణ పత్రాల ద్వారా గాని డిపాజిట్‌దారులు తమ సొమ్మును తీసుకోవచ్చు.

**2) టైమ్ డిపాజిట్లు :**

✤ వీటిని ఖాతాదారులు బ్యాంకులలో నిర్ణీత కాలానికి డిపాజిట్ చేస్తారు. నిర్ణీత కాలం లోపల తిరిగి తీసుకోవడానికి వీలు అవ్వదు.

a) Fixed Deposit b) Recuring Deposit

**A) స్థిర డిపాజిట్ / Fixed Deposit**

✾ ఒక నిర్ణీత కాలానికి ఒకే మొత్తంలో డిపాజిట్ చేస్తే దానిని ఫిక్స్‌డ్ డిపాజిట్ అంటారు. కాలం పెరిగే కొద్దీ దీనిపై వచ్చే వడ్డీ రేటు పెరుగును.

✾ భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో అధికంగా (సుమారు **75%**) ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు ఉంటాయి.

**B) రికరింగ్ డిపాజిట్/ పునరావృత డిపాజిట్ :**

✾ దీనిలో ఒకేసారి పెద్ద మొత్తంగా కాకుండా అంగీకరించిన వాయిదా మొత్తాలలో సొమ్మును జమ చేయడం జరుగును.

✾ స్థిర ఆదాయ వర్గాల వారిలో పొదుపులను ప్రోత్సాహించేందుకు ఇవి ఉపయోగపడును.

✾ ఈ డిపాజిట్‌లపై వడ్డీ రేటు సేవింగ్ డిపాజిట్ కంటే ఎక్కువ. ఫిక్స్‌డ్ డిపాజిట్ కంటే తక్కువ.

### 2. ఋణాలను మంజూరు చేయుట :

✤ వాణిజ్య బ్యాంకులు సేకరించిన డిపాజిట్లను ఋణాలుగా మంజూరు చేయును.

**a) Over Draft :**

✾ ఖాతాదారులు తమ కరెంట్ ఖాతాలో ఉన్న నిల్వ మొత్తం కంటే అధిక మొత్తాన్ని వాడుకున్న సౌకర్యాన్ని అంటారు.

✾ ఖాతాదారుని కరెంట్ ఉన్న సొమ్ము కంటే అదనంగా తీసుకోవడానికి బ్యాంకు అనుమతి వస్తే Over Draft దానిని అంటారు.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95595

**b) Cash Credit :**

- ఇలాంటి రుణాలకు కూడా పూచీ అవసరం. ఐతే మంజూరు చేయబడిన రుణం మొత్తంలో ఉపయోగించిన నగదుపై మాత్రమే వడ్డీ విధించబడును.
- నిర్ధిష్ట సమయంలో ఒక నిర్ధిష్ట మొత్తాన్ని మించకుండా నగదును ఉపయోగించు సౌకర్యాలు గల రుణాన్ని **క్యాష్ క్రెడిట్** అంటారు.

**c) ప్రత్యక్ష ఋణాలు :**

- ఖాతాదారుని స్థిర-చర ఆస్తుల హామీ మీద ఋణాలు ఇస్తుంది.

**d) వాణిజ్య బిల్లులను డిస్కౌంట్ చేయుట :**

- క్రయ, విక్రయాలలో గడువు చెల్లింపునకు హామీ ఇవ్వబడే పత్రాన్ని **బిల్లు** (లేదా) **Bill of Exchange** అంటారు. ఇలాంటి హామీ పత్రాన్ని అంతర్జాతీయ భాషలో **Bill of Exchange** అని, ఏదైనా ప్రాంతీయ భాషలో రాస్తే **'హుండి'** అంటారు.
- వాణిజ్య బ్యాంక్‌లు వివిధ రకాలైన బిల్లులను స్వీకరించి, డిస్కౌంట్ చేసి రుణాలను ఇస్తారు. (లేదా)
- ఖాతాదారుల వద్ద ఉన్న బిల్లులపై కాలపరిమితికి ముందుగానే వడ్డీ మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని చెల్లించడాన్ని **Bill Discount** అంటారు. సాధారణంగా బిల్లుల గడువు **90 రోజులు . 3 రోజులు.**

### 3. పరపతిని సృష్టించుట :

- ప్రజల వద్ద నుంచి సంస్థల వద్ద నుంచి నేరుగా నగదుగా వచ్చే డిపాజిట్‌లను **ప్రాథమిక డిపాజిట్‌లు** అంటారు.
- రుణాలు ఇచ్చేటపుడు బ్యాంకులు సృష్టించే డిపాజిట్లు **ఉత్పన్న/పరోక్ష డిపాజిట్** అంటారు.
- వాణిజ్య బ్యాంకులు **ఉత్పన్న డిపాజిట్** ద్వారా పరపతిని సృష్టిస్తాయి.

### 4. చెక్కు పద్ధతిని ప్రోత్సహించుట :

- ఖాతాదారులు తమ డిపాజిట్‌ను వాపస్ తీసుకోవడానికి వీలుగా బ్యాంకులు చెక్కుల పద్ధతిని ప్రవేశపెట్టును.
- చెక్కులు రెండు రకాలు :

**ఎ) బేరర్ చెక్కు :** ఈ చెక్కు కలిగియున్న వ్యక్తికి ఆ చెక్కును బ్యాంకు సమర్పించి తక్షణమే డబ్బు చెల్లించబడును.

**బి) క్రాస్డ్ చెక్కు :** చెక్కు ఎడమవైపు పై భాగంలో రెండు సమాంతర రేఖలు గీయుట (//)ను **చెక్కును క్రాస్ చేయుట** అంటారు. క్రాస్డ్ చెక్కు ద్వారా చెల్లింపులు ఖాతాదారుని ఖాతాలో మాత్రమే జమ చేస్తారు. ఈ చెక్కు బ్యాంకుకు సమర్పిస్తే ఆ చెక్కు మొత్తాన్ని చెక్కుదారు పేర జమచేయును.

### ➡ అనుషంగిక విధులు :

- ఇవి రెండు రకాలు : 1) ఏజన్సీ విధులు 2) సాధారణ ప్రజా ఉపయోగ విధులు

**1. ఏజన్సీ విధులు :**

- వాణిజ్య బ్యాంకులు ఖాతాదారుని తరపున ఏజంట్‌గా వ్యవహరిస్తూ నిర్వర్తించే పనులను ఏజన్సీ విధులు అంటారు.
  ఉదా: ఋణాలు చెల్లించుట, ఋణాలు వసూలు చేయుట, బీమా ప్రీమియంలు చెల్లించుట.

**2. సాధారణ ప్రజా ఉపయోగ విధులు**

- బ్యాంకులు తమ ఖాతాదారులకు అనేక రకాల సౌకర్యాలను అందించును. వీటిని సాధారణ ప్రజోపయోగ సేవలు అంటారు.
  1. లాకర్ల సౌకర్యం కల్పించటం.
  2. ఎ.టి.ఎం. సౌకర్యం
  3. పరపతి పత్రాలు జారీ చేయటం
  4. డి.డి.లను జారీ చేయును.

### ☞ వాణిజ్య బ్యాంకుల పరపతి సృష్టి :

- వాణిజ్య బ్యాంకులు తమ వద్ద గల నగదుకు కొన్ని రెట్లు రుణాలను ఇవ్వగలవు. ఇలా రుణాల మంజూరులో వాటికి సమాన స్థాయిలో డిపాజిట్ సృష్టిస్తాయి. దీనినే పరపతి సృష్టి.
  1. ప్రజల వద్ద నుండి (లేదా) సంస్థల వద్ద నుండి నేరుగా బ్యాంకులకు వచ్చే నగదు డిపాజిట్లను **ప్రాథమిక డిపాజిట్లు** అంటారు.
  2. బ్యాంకులు రుణాలు ఇచ్చేటపుడు వాణిజ్య బ్యాంకులు సృష్టించే డిపాజిట్లను **ఉత్పన్న డిపాజిట్ (లేదా) పరోక్ష డిపాజిట్** అంటారు.
- వాణిజ్య బ్యాంకులు ఉత్పన్న డిపాజిట్ల ద్వారా **పరపతి** సృష్టిస్తాయి. ఉత్పన్న డిపాజిట్లకు ఆధారం **ప్రాథమిక డిపాజిట్లు.**
- వాణిజ్య బ్యాంకులు తమ వద్ద గల నగదుకు కొన్ని రెట్లు రుణాలను ఇవ్వగలదు. ఎన్నిరెట్లు అనేది పరపతి గుణకం విలువపై ఆధారపడి ఉంటుంది.

**ఉదా :** పరపతి గుణకం విలువ 10 వుంటే 10 రెట్లు అని అర్థం. పరపతి గుణకాన్ని డిపాజిట్ గుణకం/ ద్రవ్య గుణకం అంటారు.

BRILLIANT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

✤ పరపతి గుణకం విలువ నిర్ణయించేది CRR

పరపతి గుణకం $= \frac{1}{CRR} (or) K = \frac{1}{R}$

✤ CRR మార్పును బట్టి పరపతి సృష్టి అధారపడును.

1. CRR = 25% అయితే పరపతి గుణకం = 4
   = 1/25/100 = 1×100/25 = 4
2. CRR =20% అయితే పరపతి గుణకం = 5
   = 1/20/100 = 1×100/20 = 5
3. CRR =10% అయితే పరపతి గుణకం = 10
4. CRR =5% అయితే పరపతి గుణకం = 20

✤ దీనిని బట్టి పరపతి గుణకానికి, CRR కి రుణాత్మక/విలోమ సంబంధం ఉంటుంది.

CRR ↑ పరపతి ↓

CRR ↓ పరపతి ↑

### ☞ పరపతి సృష్టి - పరిమితులు :

✤ పరపతి సృష్టి అనేది **నగదు నిల్వల నిష్పత్తిపై** ఆధారపడును. CRR(Cash Reserve Ratio) పెరిగే కొద్ది పరపతి సృష్టి తగ్గును.

✤ **దేశంలో నగదు** : రిజర్వ్ బ్యాంక్ ఎక్కువ ద్రవ్యాన్ని చలామణిలో వుంచితే బ్యాంకులు కూడా ఎక్కువ డిపాజిట్లను సృష్టించగలవు.

✤ **వ్యాపార పరిస్థితులు** : ద్రవ్యోల్బణ కాలంలో పరపతి సృష్టి ఎక్కువగాను, మాంద్య పరిస్థితుల్లో పరపతి సృష్టి తక్కువగా ఉంటుంది.

✤ **ద్రవ్యత్వ అభిరుచి** ఎక్కువగా వుంటే పరపతి సృష్టి తక్కువగా ఉండును.

✤ ప్రజల వద్ద గల పూచీ ఆస్తులు పెరిగే కొద్ది బ్యాంకు పరపతి పెరుగును.

✤ బ్యాంకింగ్ అలవాట్లు. ప్రజల నగదుకు బదులు చెక్కులతో లావాదేవీలు నిర్వహిస్తే పరపతి పెరుగును.

✤ రిజర్వ్ బ్యాంక్ అనుసరించే ద్రవ్య విధానంపై కూడా పరపతి సృష్టి ఆధారపడును.

### ➡ విమర్శ :

✤ **'వాల్టర్, లీఫ్, కానెన్'** పండితులు బ్యాంకులు పరపతిని సృష్టించలేవని అనెను.

✤ **కానెన్‌ను,** బ్యాంకును **సామాన్ల గది (క్లాక్‌రూం)** తో పోల్చెను.

✤ **క్రౌథర్** సిద్ధాంతం పరంగాను, అనుభవరీత్యా బ్యాంకులు ద్రవ్యాన్ని సృష్టిస్తాయని విశ్లేషణ చేసెను.

### ➡ కేంద్ర బ్యాంకు పాటించే నియమాలు :

✤ వాణిజ్య బ్యాంకుల ప్రధాన లక్ష్యం - **లాభాలను ఆర్జించుట.**

✤ ప్రజల వద్ద నుంచి సేకరించిన డిపాజిట్లను బ్యాంకులు వివిధ రూపాలలో పెట్టుబడులు పెట్టును. దీనినే **పోర్ట్‌ఫోలియో పెట్టుబడి** అంటారు.

✤ బ్యాంకులు పెట్టుబడి పెట్టేటపుడు **ద్రవ్యత్వం, లాభదాయకత, భద్రత** అనే **3 సూత్రాలను** దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టును.

ఎ) **ద్రవ్యత్వం** : డిపాజిట్‌దారులు కోరిన నగదును వెంటనే ఇవ్వగల బ్యాంకుల సామర్థ్యాన్ని ద్రవ్యత్వం అంటారు.

బి) **లాభదాయకత** : బ్యాంకులు తమ డిపాజిట్లలో కొంత భాగం పెట్టుబడులు పెట్టవలసి ఉంటుంది. ఋణాలు కూడా ఇచ్చును. అప్పుడే బ్యాంకులకు లాభాలు వస్తాయి. అయితే ఎక్కువ భాగాన్ని లాభాలు ఆర్జించుటకు ఉపయోగిస్తే బ్యాంకుల **ద్రవ్యత్వ శక్తి** తగ్గిపోవును.

సి) **భద్రత** : భద్రత వున్న ఆస్తులలోనే బ్యాంకులు ప్రజల సొమ్మును పెట్టుబడి పెట్టాలి.

### ➡ ప్రాధాన్యత రంగాలు :

✤ **1969 బ్యాంకుల జాతీయకరణ** తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆదేశానుసారం కేంద్ర బ్యాంకులు ఋణాలు ఇవ్వడం ప్రారంభించెను.

✤ **సన్న, ఉపాంత రైతులు, చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి**ని చేపట్టే నిరుద్యోగ విద్యావంతులు మొదలగువారికి ఋణాలు ఇవ్వడం వంటివి ప్రాధాన్యత రంగాల క్రిందికి వస్తాయి.

✤ **1980**లో **రిజర్వ్‌బ్యాంక్** ప్రాధాన్యత రంగాలకు **40% రుణాలు** ఇవ్వవలెను. **1991-92**లో **40%** నుండి **10%** తగ్గించారు. విదేశీ బ్యాంకులు **32%**

☛ **గమనిక** : 2016 జూన్ 15 SBI లో 5 భాగస్వామ్య బ్యాంకులను విలీనానికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.

✤ BMB (భారతీయ మహిళా బ్యాంక్) కూడా SBI లో విలీనం చేసే ప్రతిపాదన కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

✤ ఈ విలీనంలో 22,500 బ్యాంకు బ్రాంచీలు, సుమారు 60,000 లకు చెందిన మొత్తము 37 లక్షల కోట్ల రుణాల ఆస్తులు ఒకతాటి మీదకు వస్తాయి.

✤ ఈ విలీనంతో ప్రపంచంలోని **టాప్-50 బ్యాంకుల జాబితాలో** చోటు దక్కించుకోనుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 8985195599

## భారత్‌లో గల వాణిజ్య బ్యాంకులు

| బ్యాంక్ | స్థాపించిన సంవత్సరం | కార్యాలయం | ప్రధాన | నినాదం విశేషాలు |
|---|---|---|---|---|
| 1. అలహాబాద్ బ్యాంక్ | 1865 | కోల్‌కత్తా | ఏ ట్రెడిషన్ ఆఫ్ ట్రస్ట్ | భారతదేశంలో పురాతన బ్యాంక్ |
| 2. ఆంధ్రా బ్యాంక్ | 1923 | హైదరాబాద్ | ఫర్ ఆల్ యువర్ నీడ్స్, మచ్ మోర్ టు డూ విత్ యు ఇన్ ఫోకస్ | క్రెడిట్ కార్డులను ప్రారంభించిన బ్యాంక్ |
| 3. బ్యాంక్ ఆఫ్ బరోడా | 1908 | ముంబయి | ఇండియా ఇంటర్నేషనల్ బ్యాంక్ | విదేశాలలో అధిక శాఖల (బ్రాంచ్‌ల)ను ఏర్పాటు చేసిన బ్యాంక్ |
| 4. బ్యాంక్ ఆఫ్ ఇండియా | 1906 | ముంబయి | ది గైడింగ్ స్టార్ | విదేశాలలో బ్రాంచ్‌ను ఏర్పాటు చేసిన మొదటి బ్యాంక్ |
| 5. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | 1935 | పూణె | ఒక కుటుంబం, ఒక బ్యాంక్ | – |
| 6. కెనరా బ్యాంక్ | 1906 | బెంగళూరు | సర్వింగ్ టు గ్రో, గ్రోయింగ్ టు సర్వ్ | UNEP భాగస్వామ్యంతో సోలార్ లోన్ కార్యక్రమమును చేపట్టినది. |
| 7. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 1911 | ముంబయి | సెంట్రల్ టు యు సిన్స్ 1911 | – |
| 8. కార్పోరేషన్ బ్యాంక్ | 1906 | మంగళూర్ | లెండ్స్ ఎ హ్యాండ్ అక్షయపాత్ర | తన ఆర్థిక ఫలితాలను పబ్లిక్ చేసిన మొదటి బ్యాంక్ |
| 9. దేనా బ్యాంక్ | 1938 | ముంబయి | ట్రస్టెడ్ ఫ్యామిటీ బ్యాంక్ | – |
| 10. ఇండియన్ బ్యాంక్ | 1907 | చెన్నై | టేకింగ్ బ్యాంకింగ్ టెక్నాలజీ ద కామన్ మ్యాన్ | – |
| 11. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ | 1937 | చెన్నై | గుడ్ పీపుల్ టు గ్రో విత్ | – |
| 12. ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ | 1943 | న్యూఢిల్లీ | వేర్ ఎవ్రీ ఇండివిజువల్ కమిటెడ్ | ప్రైవేట్ రంగం నుండి మూలధనం సమకూర్చుకున్న మొదటి బ్యాంక్ |
| 13. పంజాబ్ సింధ్ బ్యాంక్ | 1908 | న్యూఢిల్లీ | వేర్ సర్వీస్ ఈజ్ ఏ వే ఆఫ్ లైఫ్ | – |
| 14. పంజాబ్ నేషనల్ బ్యాంక్ | 1895 | న్యూఢిల్లీ | ది నేమ్ యుకెన్ బ్యాంక్ అపాన్ | రెండవ అదిపెద్ద ప్రభుత్వ వాణిజ్య బ్యాంక్ |
| 15. సిండికేట్ బ్యాంక్ | 1925 | కర్ణాటక | ఫెయిత్‌ఫుల్, ఫ్రెండ్లీ | ఇండియాలో మొట్టమొదటి ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్‌ను స్పాన్సర్ చేసినది. |
| 16. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | – | ముంబయి | గుడ్ పీపుల్ టు బ్యాంక్ విత్ | మహాత్మాగాంధీ చేత ప్రారంభించబడిన బ్యాంక్ |
| 17. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 1950 | కోల్‌కత్తా | ది బ్యాంక్ దట్ బిగిన్స్ విత్ యు | – |
| 18. యూకో బ్యాంక్ | 1943 | కోల్‌కత్తా | హానర్స్ యువర్ ట్రస్ట్ | – |
| 19. విజయా బ్యాంక్ | 1931 | బెంగళూర్ | ఏ ఫ్రెండ్ యు కెన్ బ్యాంక్ ఆఫ్ ఆన్ | – |
| 20. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 1955 | ముంబయి | విత్ యు ఆల్ ద వే, ఫ్యూర్ బ్యాంకింగ్ నథింగ్ ఎల్స్ | భారతదేశంలో అతి పెద్ద వాణిజ్య బ్యాంక్ |
| 21. స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా | 1917 | పాటియాలా | బండింగ్ మెర్రనిటీ విత్ ట్రెడిషన్ | – |
| 22. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ | 1941 | హైదరాబాద్ | యు కెన్ ఆల్‌వేస్ బ్యాంక్ ఆన్ ఆస్ | – |
| 23. స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ & జైపూర్ | 1963 | జైపూర్ | | – |
| 24. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెంకోర్ | 1945 | తిరువనంతపురం | ఏ లాంగ్ ట్రెడిషన్ ఆఫ్ ట్రస్ట్ | – |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 8985095595

| | | | | |
|---|---|---|---|---|
| 25. స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ | 1913 | బెంగళూరు | వర్కింగ్ ఫర్ ఏ బెటర్ టుమారో | - |
| 26. ఐడిబిఐ | 1964 | ముంబయి | బ్యాంకింగ్ ఫర్ ఆల్ 'ఆవో సోచిన్ బడా' బ్యాంక్ ఏసియా దోస్తీ జిసా | - |
| 27. భారత్ మహిళా బ్యాంక్ | 2013 | న్యూఢిల్లీ | ఎంపవరింగ్ విమెన్, ఎంపవరింగ్ ఇండియా | పార్లమెంట్ చట్టం ద్వారా ప్రత్యేకంగా మహిళల కోసం స్థాపించబడిన బ్యాంక్ |

## RRB (REGIONAL RURAL BANKS)

- దేశంలో ప్రాంతీయ సమాన వృద్ధి సాధించటానికి విత్త సంస్థల వికేంద్రీకరణ అవసరమని **నరసింహం & సరయు కమిటీ** పేర్కొన్నాయి.
- **20 సూత్రాల పథకం**లో భాగంగా **RRB** లను ఏర్పాటు చేశారు.
- **1975 అక్టోబర్ 2న** మొదట **5 RRB** లను స్థాపించారు.

**వ్యవస్థాపక బ్యాంకులు :**

1. గోరఖ్‌పూర్ (ఉత్తరప్రదేశ్) - SBI
2. మొరదాబాద్ (ఉత్తరప్రదేశ్) - Syndicate Bank
3. జైపూర్ (రాజస్థాన్) - United Commercial Bank
4. బివాని (హర్యానా) - PNB
5. మల్దా (పశ్చిమబంగ) - United Bank of India

- RRB లో వాటాదారులు ఉంటారు.
  - కేంద్ర ప్రభుత్వం - **50%**
  - రాష్ట్ర ప్రభుత్వం - **15%**
  - స్పాన్సర్డ్ బ్యాంక్ - **35%**
- ఒక RRB స్థాపన **100 లక్షలు (1 కోటి)** అవసరం. దీనిలో
  - RRB లు ఒక జిల్లా (లేదా) కొన్ని జిల్లాల (లేదా) ప్రాంతానికి విస్తరించి వుండవచ్చు.
  - RRB లు ఉపాంత, చిన్న, చేతివృత్తులు, వ్యవసాయ కూలీలు, వివిధ పథకాలకు ఋణాలను మంజూరు చేస్తుంది.
  - RRB లను పర్యవేక్షించేది : **నాబార్డ్**
- **RRB** రక్షణ కోసం **Income Tax Act - 1961** నుంచి మినహాయింపు ఇచ్చారు.
- **1989 ఎ.ఎం.ఖుస్రో కమిటీ సిఫారుసు** మేరకు **RRB** లను **C.B.** లలో విలీనం చేయమని సూచించారు. ఎందుకనగా చాలా RRB లు రుణాలు వసూలు చేయడంలో విఫలం అయ్యి బలహీనపడ్డాయి.
- **భందారీ కమిటీ (1994-95) బసు కమిటీ (1995-96)** RRB లను పునఃసమీకరించడానికి సూచనలు చేశారు.
- **విజయ్ కేల్కర్ కమిటీ** సూచనల మేరకు **1987 ఏప్రిల్** తర్వాత నుంచి కొత్త **RRB** ల ఏర్పాటు చేయలేదు.
- **2004** నాటికి RRB లు **196**
- RRB లలో ఎక్కువగా నిరార్ధక ఆస్తులు (Non- Performance Assets) గురికావటం వలన బ్యాంకుల విలీనంను **వ్యాస్ కమిటీ** సూచించినది. అందువలన దేశంలో వీటి సంఖ్య **196 నుంచి 96** కు తగ్గించారు. **2007** నాటికి **96, 2011-12 నాటికి 82.**
- ప్రస్తుతం RRB లు **56.**
- RRB లు ఎక్కువ : **ఉత్తరప్రదేశ్ (10), బీహార్ (4)**
- RRB డిపాజిట్‌లు ఎక్కువ : **ఉత్తరప్రదేశ్, బీహార్**
- RRB రుణాలు ఎక్కువ : **ఉత్తరప్రదేశ్, కర్ణాటక**
- RRB లు లేని రాష్ట్రాలు : **గోవా, సిక్కిం**
- మణిపూర్-1, మేఘాలయ-1, నాగాలాండ్-1, మిజోరాం-1, అరుణాచల్‌ప్రదేశ్-1, ఆంధ్రప్రదేశ్-3 RRB లు కలవు.

- APGVB (Andhra Pradesh Grameena Vikas Bank, Warangal) - SBI
- APDGB (Andhra Pradesh Deccan Grameena Bank, HYD) - SBI
- APPGB (Andhra Pradesh Pragathi Grameena Bank, Kadapa) - Syndicate
- APSGB (Andhra Pradesh Saptagiri Grameena Bank, Chittor) - India Bank
- APCGB (Andhra Pradesh Chaitanya Grameena Bank, Guntoor) - Andhra Bank
- ఆంధ్రప్రదేశ్‌లో మొదటి RRB - Nagarjuna Grameena Bank (1976)

☛ **గమనిక :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత APGVB మరియు APDGB ని కలిపి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేశారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

# RBI / APEX / CENTRAL BANK

- దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ నియంత్రణ, ద్రవ్య ముద్రణ, సరఫరా, వడ్డీరేట్లను నియంత్రణ అధికారం గల ప్రత్యేక వ్యవస్థను **సెంట్రల్ బ్యాంక్** అంటారు.
- భారత్‌లో కేంద్ర బ్యాంక్ పేరు : **RBI**
- బ్యాంకులకు బ్యాంకు మరియు అంతిమ ఋణదాతగా పిలవబడే బ్యాంక్ : **RBI**
- RBI స్థాపనకు ముందు కేంద్ర బ్యాంకు చేసే పనులను **ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** నిర్వహించేది.
- ప్రపంచంలో మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ **క్రీ.శ.1656 లో స్వీడన్‌లో** స్థాపించబడిన : **Ricks Bank**

**RBI కి ముందున్న పురాతన కేంద్ర బ్యాంకులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. Ricks Bank of Swedon | - | 1656 | 2. Bank of England | - | 1694 |
| 3. Nepolian Bank of France | - | 1800 | 4. Bank of Nederland | - | 1814 |
| 5. Bank of Australla | - | 1817 | 6. Bank of Denmark | - | 1818 |
| 7. Bank of Spain | - | 1856 | 8. Bank of Jermany | - | 875 |
| 9. Bank of Japan | - | 1882 | 10. Italy Central Bank | - | 1893 |
| 11. Federal Reserves (USA) | - | 1914 | 12. Canada Central Bank | - | 1934 |

- **1926** లో కరెన్సీ మరియు ఫైనాన్స్‌పై నియమించబడిన **రాయల్ కమీషన్** దీనినే **Hilton Young Commission** అంటారు. మనదేశంలో ఒక **కేంద్ర బ్యాంకును స్థాపించాలని** సలహా ఇచ్చింది.
- **1931**లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన **Central Banking Enquity Committee** కూడా **RBI** ని ఏర్పాటు చేయాలని సూచించింది. దీని సిఫారసుల మేరకు **1933** లో **RBI** బిల్లు ప్రవేశపెట్టగా **1934 RBI Act** గా మారింది. (చట్టం వేశారు)
- **1935 ఏప్రిల్ 1 కోట్ల** అధికృత మూలధనంతో **RBI** కార్యాలయం ఏర్పాటు. (రూ.100 చొప్పున 5 లక్షల వాటాలతో వాటాదారుల బ్యాంకుగా ఏర్పడింది.)
- దీనిలో **2.22 కోట్లు** గవర్నమెంట్ వాటా, **2.78 కోట్లు** ప్రైవేట్ వాటాగా ఉంది.
- వాటాలు కొద్ది మంది చేతిలో కేంద్రీకృతం కావటం న్యాయం కాదని భావించింది. **1949 జూన్ 1 న** RBI ని జాతీయం చేశారు.
- మొత్తం **20 మంది**తో కూడిన డైరెక్టర్‌ల బోర్డ్ ఉంటుంది.

☛ **గమనిక :** 1) భారతీయ రిజర్వుబాంకు **గవర్నర్** ను మరియు **4 గురు డిప్యూటీ గవర్నర్లు** ను నియమించేది ఎవరు? **కేంద్రప్రభుత్వం**

2) ఏ చట్టం ప్రకారం ఈ నియామకం జరుపబడును ? **భారతీయ రిజర్వుబ్యాంకు చట్టం 1934 Section8 (1)(a)**

- ప్రస్తుత గవర్నర్ : **శక్తికాంత్‌దాస్**
- **నలుగురు డిప్యూటీ గవర్నర్లు :**

1) విరల్ ఆచార్య 2) ఎన్.ఎస్.విశ్వనాధన్ 3) ఆర్.గాంధీ 4) ఎస్.ఎస్.ముంద్రా, 14 మంది డైరెక్టర్లు, ఒక కేంద్ర ఆర్థిక శాఖ

## ☞ ప్రాంతీయ కార్యాలయాలు :

- 1) కోల్‌కతా 2) చెన్నై 3) ఢిల్లీ 4) హైదరాబాద్
- ప్రాంతీయ కార్యాలయాలకు డిప్యూటీ గవర్నర్‌లు డైరెక్టర్‌లుగా ఉంటారు.

**RBI Branch :** 1) Kolkata 2) Chennai 3) Delhi 4) Hyderbad 5) Bangalore 6) Puna 7) Nagpur

- **1949** బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం, భారత బ్యాంకింగ్ వ్యవస్థపై **RBI** కి అధికారం ఉంటుంది.
- ప్రపంచంలో మొదటి కేంద్ర బ్యాంక్ : **రిక్స్ బ్యాంక్ ఆఫ్ స్వీడన్ (1656)**.
- 1694 లో ఇంగ్లాండ్ యొక్క కేంద్ర బ్యాంక్ : **బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ స్థాపన.**
- 1913 లో అమెరికా యొక్క కేంద్ర బ్యాంక్ అయిన **ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్** ను ఏర్పాటు చేశారు.

☛ **గమనిక :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కేంద్రం : **ముంబాయి.**

- **1937లో RBI** కార్యాలయాన్ని కోల్‌కత్తా నుంచి ముంబయికి మార్చారు
- RBI స్థాపించక పూర్వం **ఇంపీరియల్ బ్యాంక్** భారతదేశ **కేంద్ర బ్యాంకుగా** పనిచేస్తుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

- ✧ **1947 ఏప్రిల్ 1** వరకు RBI **పాకిస్తాన్** కు కూడా **కేంద్ర బ్యాంకుగా** పనిచేసింది.
- ✧ దేశ విభజన వల్ల RBI వద్ద గల నిల్వలు 30% పాకిస్తాన్‌కు, 70% భారతదేశానికి పంచబడ్డాయి.
- ✧ RBI మొదటి గవర్నర్ : **సర్ అబ్స్‌బార్నె అర్కుల్ స్మిత్.**
- ✧ RBI మొదటి భారతీయ గవర్నర్ : **సర్ సి.డి.దేశముఖ్ (1943-49).**
- ✧ RBI కి అత్యధిక కాలం గవర్నర్‌గా పనిచేసిన వ్యక్తి : **బెనెగల్ రామారావు (1949-57).**
- ✧ అతి తక్కువ కాలం RBI గవర్నర్‌గా పనిచేసిన వ్యక్తి **అమితవ్ ఘోష్** (15 జనవరి 1985 నుండి 4 ఫిబ్రవరి 1985).
- ✧ RBI కి 15 వ గవర్నర్ : **మన్మోహన్ సింగ్.**
- ✧ RBI కి 21 వ గవర్నర్ : **వై.వేణుగోపాలరెడ్డి** (మొదటి ఆంధ్రప్రదేశ్ వ్యక్తి).
- ✧ RBI కి 22 వ గవర్నర్ : **దువ్వూరి సుబ్బారావు.**
- ✧ RBI ప్రస్తుత మరియు 25 వ గవర్నర్ : **శక్తికాంత్‌దాస్**
- ✧ RBI జాతీయ చేయబడిన సం॥ : **1949 జనవరి 1.** (**ప్రణాళిక : జె.ఎమ్.కీన్స్** ప్రణాళిక ఆధారంగా)
- ✧ RBI ని బ్యాంకులకు బ్యాంక్ మరియు దేశంలో అత్యున్నతమైన బ్యాంకు.
- ✧ సాధారణంగా RBI గవర్నర్ పదవీకాలం : **3 సం॥లు.**
- ✧ RBI యొక్క ఆర్థిక సంవత్సరం : **జులై 1** నుండి **జూన్ 30** వరకు.
- ✧ RBI చిహ్నం : **ఖర్జూరపు చెట్టు క్రింద నిలబడి ఉన్న పులి.**
- ✧ 15 రోజులకు ఒకసారి RBI ప్రచురించే పత్రిక : **న్యూస్ లెటర్.**
- ✧ RBI లో ఒక గవర్నర్ మరియు నలుగురు డిప్యూటీ గవర్నర్లు ఉంటారు.
- ✧ RBI ప్రాంతీయ కార్యాలయాలు 4 నగరాలలో ఉన్నాయి. **1) చెన్నై 2) హైదరాబాద్ 3) ఢిల్లీ 4) కోల్‌కతా**
- ✧ ప్రాంతీయ కార్యాలయాలకు డిప్యూటీ గవర్నర్లు డైరెక్టర్లుగా ఉంటారు.
- ✧ అతిచిన్న వయస్సులో RBI కి గవర్నర్ అయిన వ్యక్తి : **రఘురామ్ రాజన్** (50 సం॥).
- ✧ RBI డిప్యూటీ గవర్నర్ గా పనిచేసిన తొలి మహిళ **: K.J. ఉదోషి.**
- ✧ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి RBI **1995** లో **అంబుడ్స్‌మన్ పథకాన్ని** ప్రవేశపెట్టింది.

☛ **గమనిక** : దేశంలో మొట్టమొదటి బ్యాంకింగ్ జిల్లా : **పాలక్కడ్ (కేరళ).**

- ✧ RBI తాను ముద్రించిన కరెన్సీ నోటుపైన **"I PROMISE TO PAY THE BEARER THE SUM RUPEES"** అనే వాగ్దానం ఉంటుంది.
- ✧ **RBI పాలసీ విధానాలులోని రకాలు :**

1) రేపో రేట్ 2) రివర్స్ రెపో రేట్ 3) మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (MSF) రేట్
4) బ్యాంకు రేట్ 5) కేష్ రిజర్వు రేషియో (CRR) 6) స్టాట్యుటరీ లిక్విడిటి రేషియో (SLR)

☛ **గమనిక** : 1) వాణిజ్య బ్యాంకులు, ప్రభుత్వ సెక్యురిటీ లను RBI వద్ద గ్యారంటిగా పెట్టి RBI తీసుకున్న రుణాలకు RBI, బ్యాంకుల నుంచి వసూలు చేసే వడ్డీ మొత్తంను ఏమని అంటారు? **- రెపో రేట్**

2) వాణిజ్య బ్యాంకులు, ప్రభుత్వ సెక్యురిటి లను RBI వద్ద డిపాజిట్ చేసినప్పుడు RBI, వాణిజ్య బ్యాంకులకు చెల్లించే వడ్డీ రేటును ఏమని అంటారు? **- రివర్స్ రెపో రేట్** .

3) అత్యవసర పరిస్థితులలో, ఆగస్మాత్తు అవసరాలకు, వాణిజ్య బ్యాంకులు, RBI నుంచి తీసుకున్న రుణాలపై, RBI, వాణిజ్య బ్యాంకుల నుంచి వసూలుచేసే వడ్డీ రేటును ఏమని పిలుస్తారు? **- మార్జినల్ స్టాండింగ్** శాతం తమ వద్ద ఉంచుకోవాలని RBI నిర్దేశిస్తుందో ఆ రేటును ఏమని పిలుస్తారు?
**- స్టాట్యుటరీ లిక్విడిటి రేషియో (SLR)**

- ✧ RBI పాలసీ విధానాలు **-** ప్రస్తుత రేట్లు

| పరపతి | ప్రస్తుత రేటు |
|---|---|
| 1. రేపో రేట్ | 6% |
| 2. రివర్స్ రెపో రేట్ | 5.75% |
| 3. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (MSF) రేట్ | 6.25% |
| 4. బ్యాంకు రేట్ | 6.25% |
| 5. కేష్ రిజర్వు రేషియో (CRR) | 4% |
| 6. స్టాట్యుటరీ లిక్విడిటీ రేషియో (SLR) | 19.5% |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

☛ **గమనిక :** 1) వాణిజ్య బ్యాంకులలో జరిగే ఆర్థిక కార్యకలాపాలు లాభనష్టాల నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలని RBI ఇటీవల ప్రారంభించిన ప్రామాణికాలు ఏవి ? – **ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind AS)**

2) ఎప్పటికప్పుడు ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind AS) అమలు వాయిదా వేయాలన్న విన్నపాన్ని ఇటీవల RBI వ్యతిరేకించింది. – **2019 ఏప్రియల్ వరకు**

3) ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind AS) ను వాణిజ్య బ్యాంకులు ఎప్పటి నుండి అమలు చేయవలసి వున్నది. – **2018 ఏప్రియల్ 1**

4) ఏ కారణంతో వాణిజ్య బ్యాంకులు, ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind AS) ల అమలును 2019 ఏప్రియల్ వరకు అనగా ఒక ఏడాది వాయిదా వేయాలని RBI కోరుచున్నవి.
– **వాటి అమలుకు వాణిజ్య బ్యాంకులు సిద్ధంగా లేకపోవడం**

## ☞ RBI ఆర్థిక విధులు :

### I. సాంప్రదాయ విధులు :

**1. కరెన్సీ నోట్ల జారీ :**

✧ తమిళపదమైన **"కాసు"** నుండి కరెన్సీ పదాలు ఉద్భవించాయి.

✧ **1540-45 ఢిల్లీని** పరిపాలించిన **షేర్షూరి రూపయ** అనే పేరుతో వెండి నాణెం ముద్రించాడు.

✧ కరెన్సీ నోట్లను జారీ చేయడం **1934** లో **ఆర్‌బీఐ చట్టం సెక్షన్ 22** ప్రకారం కరెన్సీ నోట్లు జారీచేసే గుత్తాధిపత్య అధికారం ఉంది.

✧ ద్రవ్య సుస్థిరతను కాపాడటం, చెలామణిలో ఉన్న కరెన్సీ నోట్లను, బ్యాంకు డిపాజిట్లను, వాణిజ్య వ్యాపార అవసరాలకు అనుగుణంగా సరిదిద్దడం ఆర్‌బీఐ విధులు.

✧ ఒక రూపాయి నోట్లను తప్ప ఇతర కరెన్సీ నోట్లు అన్నింటిని ఆర్‌బీఐ ముద్రించి పంపిణీ చేస్తుంది.

✧ ఒక రూపాయి నోట్లను, నాణేలను భారతదేశ ఆర్థిక మంత్రిత్వశాఖ ముద్రణ చేస్తుంది. అందుకే ఒక రూపాయి నోటుపై ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి సంతకం ఉంటుంది.

✧ 1956 నుంచి కనీస నిల్వ పద్ధతి (Minimum Reserve System)ని అనుసరిస్తుంది. అనగా **100 కోట్ల జారీలో 40% గోల్డు నిల్వలు 60% విదేశీ మారక ద్రవ్య నిల్వలు** ఉంచాలి.

✧ 1957 నుండి కనిష్ట నిల్వల పద్ధతిలో భాగంగా **200 కోట్ల** విలువైన మొత్తాన్ని నిల్వగా చూపించాలి. దీనిలో **115 కోట్లు బంగారపు** నిల్వలు మరియు మిగిలిన **85 కోట్లు మొత్తాన్ని విదేశీ మారకపు** నిల్వలు వుంచాలి.

✧ RBI జారీ చేసే ద్రవ్యాన్ని **IOU** అని పిలుస్తారు. **I Owe You (నేను నీకు రుణపడ్డాను అని అర్థం)**

✧ నాణేలను ముద్రించే వాటిని **టంకశాలలు** అంటారు. మనదేశంలో టంకశాలలు **4** ఉన్నాయి. అవి

1) హైదరాబాద్‌లో ముద్రించిన నాణెంపైన చిన్న చుక్క (Small Star) ఉంటుంది.
2) నొయిడాలో ముద్రించిన నాణెంపైన పెద్ద చుక్క (Big Star) ఉంటుంది.
3) ముంబయిలో ముద్రించిన నాణెంపైన డైమండ్ గుర్తు (Diamond) ఉంటుంది.
4) కోల్‌కత్తాలో ముద్రించిన నాణెంపైన ఎటువంటి గుర్తు ఉండదు.

## ➨ కరెన్సీ నోట్లను ముద్రించే ప్రాంతాలు :

**1. Indian Security Press - Nasik (M.H.) - 1928 :** ఇక్కడ రూ. 1 నుండి రూ. 100 నోటు వరకు ముద్రిస్తారు.

☛ **గమనిక :** ఒక రూపాయి నుండి రూ. 10 వరకు (2009 జనవరి నుండి రూ. 50, రూ. 100)

**2. Devas Note Press - Devas - 1991 :** రూ. 20, 50, 100, 500, 1000 నోట్లు ముద్రిస్తారు.

**3. Mysore Note Press - 2005 :** రూ. 1000 నోట్లు ముద్రిస్తారు.

**4. Solbani Note Press - (W.B. - 1995) :** రూ. 100 నోట్లు ముద్రిస్తారు.

☛ **గమనిక :** 1) భారత్‌లో కరెన్సీ ముద్రణకు వాడే పేపర్ **హోషంగాబాద్ (మధ్యప్రదేశ్) సెక్యూరిటీ పేపర్ మిల్** తో తయారవుతుంది. (గతంలో అమెరికా నుండి దిగుమతి)

2) ప్రస్తుతం రూ. 500, రూ. 1000 కరెన్సీ నోట్లకు వాడే పేపర్‌లో మాత్రం జర్మనీ నుండి దిగుమతి చేసుకుంటున్నాయి.

3) కరెన్సీ ముద్రణకు వాడే ఇంక్ **"Devans Ink Factory"** నందు (ఉత్తరప్రదేశ్) తయారవుతుంది.

RIGHT CHOICE ACADEMY
KPHB,MYAM, HYDERABAD PH.: 89850 95599

## రూపాయి విశిష్ట చిహ్నం (₹)

✧ భారత కరెన్సీ రూపాయిని ప్రతిబింబించే విశిష్ట చిహ్నానికి కేంద్ర క్యాబినెట్ **2010 జులై 15** న ఆమోదముద్ర వేసింది.

✧ దేవనాగరి లిపిలోని **'6'**, రోమన్ అక్షరం **'R'** ల మేళవింపుతో ఇది కనిపిస్తుంది.

✧ ఈ చిహ్నంలో ఉన్న రెండు సమాంతర రేఖలు దీని విలువ రూపాయికి సమానమని సూచిస్తాయి.

✧ ఈ డిజైన్‌ను బాంబే ఐఐటి పూర్వ విద్యార్థి **డి. ఉదయ్ కుమార్** రూపొందించారు.

✧ ఇప్పటి వరకు ప్రపంచంలో **అమెరికా - డాలర్, బ్రిటన్ - స్టెర్లింగ్ పౌండ్, యురోపియన్ యూనియన్ - యూరో, జపాన్ - యెన్** లకు మాత్రమే విశిష్ట చిహ్నం ఉంది. ఇప్పుడు భారత్ కూడా ఈ ప్రధాన ఆర్థికవ్యవస్థల సరసన చేరింది.

✧ ఇప్పటి వరకు భారత కరెన్సీని Re లేదా Rs తో సూచిస్తున్నాం.

✧ పొరుగు దేశాలైన **పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక, ఇండోనేషియాల** కరెన్సీ కూడా రూపాయే. వారు కూడా Re లేదా Rs తోనే సూచిస్తున్నారు. మనం గుర్తు రూపొందించుకోవడం వల్ల వాటి కరెన్సీల నుండి వేరుగా గుర్తించవచ్చు.

**2. ప్రభుత్వానికి బ్యాంకు/ ఏజంట్ / సలహాదారు :**

✧ RBI కేంద్ర ప్రభుత్వానికి బ్యాంకర్‌గా, ప్రతినిధిగా, సలహాదారుగా వ్యవహరిస్తుంది.

✧ RBI ప్రభుత్వానికి బ్యాంకింగ్ సౌకర్యాలను కల్పిస్తుంది. నగదు నిల్వలను డిపాజిట్లుగా ఉంచుతుంది. ప్రభుత్వం తరపున చెల్లింపులు చేస్తుంది. ప్రభుత్వం రుణాలు ఆర్బీఐ ద్వారా జారీ చేయడం జరుగుతుంది.

✧ RBI ప్రభుత్వానికి ద్రవ్యోల్బణం, ప్రతి ద్రవ్యోల్బణం, కరెన్సీ మూల్య హీనికరణ, కరెన్సీ పునర్ మూల్యాంకనం, లోటు ద్రవ్య విధానం, చెల్లింపుల శేషం సంబంధమైన విషయాలు, ద్రవ్యసంబంధమైన విషయాల్లో సలహాలు ఇస్తుంది.

✧ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వాలకు O.D. సౌకర్యం కలిగిస్తుంది.

✧ 90 రోజులకు కాల పరిమితితో కూడిన రుణాలను అందజేస్తుంది. దీనినే **Way and Means Advances** అంటారు.

**3. బ్యాంకుల బ్యాంకర్, అంతిమ రుణదాత**

✧ రిజర్వ్‌బ్యాంకు చట్టం 1934 ప్రకారం, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్-1949 ప్రకారం RBI, అన్ని ప్రభుత్వ బ్యాంకులకు షెడ్యూల్డ్, వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి వాటి కార్యకలాపాలను తీర్చిదిద్దే అధికారం RBI కి ఉంటుంది.

✧ బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం 1949 ప్రకారం వాణిజ్య బ్యాంకులు తమ డిపాజిట్లలో కొంత భాగాన్ని RBI వద్ద నగదు నిల్వలుగా ఉంచుతుంది. దీనినే నగదు నిల్వల నిష్పత్తి (Cash Reseve Ratio) అంటారు.

✧ అత్యవసర పరిస్థితిలో వాణిజ్య బ్యాంకులకు రుణ సౌకర్యం కల్పించి RBI అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది.

**4. రుణ నియంత్రణ**

✧ పరిమాణాత్మక, గుణాత్మక చర్యల ద్వారా వాణిజ్యబ్యాంకులిచ్చే రుణ పరిమాణాన్ని అవసరాలకు అనుగుణంగా నియంత్రిస్తుంది.

✧ పరపతి నియంత్రణ RBI ప్రధాన విధి. వాణిజ్య బ్యాంకులు సృష్టించే నియంత్రణ, పరపతి సృష్టికరణపై కేంద్ర బ్యాంకు వివిధ పద్ధతులలో నియంత్రణ చర్యలు చేపడుతుంది. అవి రెండు రకాలు

1. ధనాత్మక పద్ధతి 2. గుణాత్మక పద్ధతి

✧ ధనాత్మక పద్ధతిలో ఎంత మొత్తాన్ని రుణాలుగా మంజూరు చేయాలో నిర్ధారిస్తుంది.

**5. విదేశీ మారక నిల్వలు సంరక్షణ కర్త :** బంగారం, వెండి, విదేశీ కరెన్సీలు మొదలైన విదేశీ మారకాన్ని రిజర్వ్ బ్యాంక్ వద్ద నిల్వ చేస్తారు. అన్ని దేశాల కరెన్సీలను తమ వద్ద ఉంచుకుంటుంది.

**6. పరపతి నియంత్రణ :** వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతిని **రిజర్వ్‌బ్యాంక్** నియంత్రిస్తుంది. పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులైన గుణాత్మక పరపతి నియంత్రణ **మార్జిన్, పరపతి రేషనింగ్** మొదలగు ధరల స్థిరీకరణకు కృషి చేస్తుంది.

**7. క్లియరింగ్ హౌస్‌లు నిర్వహించుట :** బ్యాంకులు ఇతర బ్యాంకులకు చెల్లించవలసినవి, ఇతర బ్యాంకుల నుండి వసూలు చేసుకోవలసిన మొత్తాలను రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన క్లియరింగ్ హౌస్‌ల ద్వారా పరిష్కరించుకోవచ్చు. క్లియరింగ్ హౌస్ లేనిచోట **రిజర్వ్‌బ్యాంక్‌కు** ప్రతినిధిగా స్టేట్ బ్యాంక్ పనిచేయును.

## II. అభివృద్ధిపరమైన నిధులు :

✧ **బ్యాంకింగ్ వ్యవస్థను అభివృద్ధి పరచడం:** బ్యాంకుల కార్యకలాపాలకు, బ్యాంకుల అభివృద్ధికి సంబంధించి ప్రత్యేకంగా బ్యాంకింగ్ కార్యకలాపాల శాఖను RBI ఏర్పాటు చేసింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

✧ **వ్యవసాయ పరపతిని ప్రోత్సహించడం:** 1982లో వ్యవసాయ పరపతి కోసం RBI నాబార్డును స్థాపించింది. నాబార్డు మూలధనంలో 50 శాతం RBI కల్పిస్తుంది.

✧ **పారిశ్రామికాభివృద్ధి పరపతిని అందించడం:** చిన్నతరహా, భారీ పరిశ్రమలకు కావాల్సిన ద్రవ్య సహాయాన్ని RBI అందిస్తుంది. ఇందుకుగాను కొన్ని విత్త సహాయ సంస్థలను RBI స్థాపించింది. IDBI, SFC, SIDBI ల స్థాపనలో RBI ప్రముఖ ప్రాత్ర పోషించింది.

☛ **గమనిక :** 1) Fincare Small Finance corporation 2) Kookmin Bank లను పూర్తి స్థాయి బ్యాంకులుగా RBI రెండవ షెడ్యూల్‌లో చేర్చింది.

✧ **బిల్ మార్కెట్‌ను అభివృద్ధి పరచడం:** 1952లో బిల్ మార్కెట్ పథకాన్ని ప్రారంభించి ద్రవ్య మార్కెట్‌ను అభివృద్ధి పరిచింది.

✧ IMF లో భారత ప్రభుత్వం ప్రతినిధిగా వ్యవహరిస్తుంది.

✧ **సమాచార సేకరణ, ప్రచురణ, శిక్షణ కళాశాలల ఏర్పాటు:** RBI బులిటెన్ రిపోర్ట్ ఆఫ్ కరెన్సీ అండ్ బ్యాంకింగ్, బ్యాంకులకు సంబంధించిన గణాంక పట్టికలు మొదలైన పుస్తకాలను RBI ప్రచురిస్తుంది.

✧ RBI బ్యాంకుల్లో పనిచేసే సిబ్బందికి శిక్షణను ఇవ్వడానికి మూడే శిక్షణ కళాశాలలను నిర్వహిస్తుంది.

1) బ్యాంకర్ల శిక్షణ కళాశాల- **ముంబై**
2) వ్యవసాయ బ్యాంకింగ్ కళాశాల- **పుణె**
3) రిజర్వ్ బ్యాంక్ సిబ్బంది కళాశాల- **చెన్నై**

☛ **గమనిక :** RBI 1974 నుంచి **న్యూస్ లెటర్** అనే పక్షపత్రికను ప్రచురిస్తుంది.

## III. RBI పర్యవేక్షణ విధులు

✧ బ్యాంకింగ్ రంగం ఆర్థిక పరిపుష్టికి పర్యవేక్షణతో కూడిన ఆర్థికేతర కార్యకలాపాలను కూడా RBI నిర్వహిస్తుంది.

1. సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకుల స్థాపనలో లైసెన్స్‌లను మంజూరు చేయడంలో, శాఖలను విస్తృతపరచడంలో, ద్రవ్యత్వ ఆస్తుల నిర్వహణలో, బ్యాంకుల సంయోగంలో, పునర్‌నిర్మాణంలో, పరిసమాప్తి విషయంలో RBI విస్తృత అధికారాలను కలిగి ఉంటుంది.
2. అనేక ఆర్థిక సంస్థలను నిర్దిష్ట కాలవ్యవధిలో తనిఖీ చేసి వాటికి చెందిన రికార్డుల రిటర్న్స్‌ను సమర్పించమనే అధికారం RBIకి ఉంది.
3. భారతీయ బ్యాంకింగ్ రంగానికి ప్రామాణికతతో కూడిన విలువలను అందజేయడానికి బ్యాంకింగ్ సంస్థల ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి RBI పాలుపంచుకుంటుంది.

### ➡ సహకార బ్యాంకులు (Co-operative Banks) :

✧ ఈ బ్యాంకులు సహకార సూత్రంపై ఆధారపడి పనిచేస్తాయి.

✧ వీటిపై RBI కి పాక్షిక నియంత్రణ మాత్రమే ఉంటుంది.

✧ సహకార బ్యాంకులలో వ్యవసాయ, వ్యవసాయేతర బ్యాంకులున్నాయి.

✧ సహకార బ్యాంకులు 3 అంచెలలో పనిచేస్తాయి.

అవి : రాష్ట్ర స్థాయిలో **స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్**
జిల్లా స్థాయిలో **సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంక్**
గ్రామ స్థాయిలో **ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు**

### ✣ ప్రాథమిక సహకార పరపతి సంఘాలు (PACS) :

✧ సహకార రంగంలో **PACS** లే కీలకం.

✧ ఒక గ్రామానికి చెందిన పదిమందికి లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులతో ప్రాథమిక సహకార సంఘం ఏర్పడుతుంది.

### ✣ జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్

✧ జిల్లాలోని సహకార బ్యాంకులకు మార్గదర్శిగా ఉండి నియంత్రిస్తుంది.

### ✣ రాష్ట్ర సహకార బ్యాంక్

✧ రాష్ట్ర సహకార బ్యాంక్ వ్యవస్థలో ఇదే అత్యున్నత బ్యాంక్.

✧ ఇది జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు రుణాలను ఇచ్చి వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది.

✧ ఈ బ్యాంక్ RBI నుండి రుణాలను తీసుకుంటుంది.

✧ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ (APCOB) ప్రధాన కేంద్రం : **విజయవాడ**.

RIGHT CHOICE ACADEMY
THAMMA. HYDERABAD. Ph. 89850 95599

| | | | |
|---|---|---|---|
| ✾ 1904 | – ఎడ్వర్డ్ కమిటీ సిఫార్సులు<br>– సహకార పరపతి వ్యవస్థ చట్టం | ✾ 1975 | – ఆర్.కె.హజరీ కమిటీ<br>– సహకార సంస్థల పునర్వ్యవస్థీకరణ |
| ✾ 1912 | – రెండవ సహకార సంస్థల చట్టం | ✾ 1989 | – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగిల్ విండో విధానం ప్రవేశపెట్టింది. |
| ✾ 1914 | – మాక్లగాన్ కమిటీ సిఫార్సులు<br>– సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ | ✾ 1991 | – చౌదరి బ్రహ్మప్రకాశ్ కమిటీ<br>– సహకార సంస్థల పునర్వ్యవస్థీకరణ |
| ✾ 1963 | – జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ఏర్పాటు | ✾ 1991 | – వైద్యనాథన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా సహకార సంస్థల పునర్వ్యవస్థీకరణ |
| ✾ 1966 | – సహకార బ్యాంకుల స్థాపన | | |

✧ సహకార బ్యాంకుల శాఖలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం : **ఉత్తరప్రదేశ్.**

✧ గ్రామీణ బ్యాంకులపై నియంత్రణ కలిగి ఉన్న బ్యాంకు : **నాబార్డ్.**

✧ మొదటి డెబిట్ కార్డును విడుదల చేసిన ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు : **కాశీ గోమతి సంయుక్త గ్రామీణ బ్యాంకు.**

## ➡ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గల గ్రామీణ బ్యాంక్‌లు :

✧ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (రాష్ట్రంలో అతిపెద్ద గ్రామీణ బ్యాంక్). దీనికి స్పాన్సర్డ్ బ్యాంక్ – **SBI**

| | | |
|---|---|---|
| ✧ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ | – **కడప** | ✾ దీనికి స్పాన్సర్డ్ బ్యాంక్ – **సిండికేట్ బ్యాంక్** |
| ✧ దక్కన్ గ్రామీణ బ్యాంక్ | – **హైదరాబాద్** | ✾ దీనికి స్పాన్సర్డ్ బ్యాంక్ – **స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్** |
| ✧ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ | – **చిత్తూరు** | ✾ దీనికి స్పాన్సర్డ్ బ్యాంక్ – **ఇండియన్ బ్యాంక్** |
| ✧ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ | – **గుంటూరు** | ✾ దీనికి స్పాన్సర్డ్ బ్యాంక్ – **ఆంధ్రా బ్యాంక్** |

## ➡ నాబార్డ్ (NABARD) :

✧ NABARD అనగా **National Bank for Agriculture and Rural Development**.

✧ నాబార్డ్ ప్రధాన కేంద్రం : **ముంబాయి.**

✧ నాబార్డ్ స్థాపించిన తేదీ : **1982 జులై 12.**

✧ నాబార్డ్‌ను **బి.శివరామన్ కమిటీ సిఫార్సుల** ప్రకారం ఏర్పాటు చేశారు.

✧ నాబార్డ్ చట్టం చేయబడిన సంవత్సరం : **1981.**

✧ నాబార్డ్ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి పరోక్షంగా రుణాలను అందిస్తుంది.

✧ నాబార్డ్ ప్రారంభ కార్పస్ ఫండ్ : **రూ. 100 కోట్లు.**

✧ రీ ఫైనాన్స్‌తో పాటు నాబార్డ్ రాష్ట్ర సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు టర్మ్ లోన్లు అందిస్తుంది.

✧ వ్యవసాయ రుణానికి సంబంధించినంత వరకు నాబార్డ్ శిఖరాగ్ర (Apex) సంస్థ.

✧ నాబార్డ్‌కి కేంద్రం, RBI 50:50 నిష్పత్తిలో నిధులు ఇస్తాయి.

✧ నాబార్డ్ ప్రస్తుత చైర్మన్ : **హర్షకుమార్ బన్వాలా.**

## ➡ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (NHB) :

✧ ఇది రిజర్వ్ బ్యాంక్ యొక్క అనుబంధ సంస్థ.

✧ NHB స్థాపించబడిన సంవత్సరం : **1988, జులై 9**

✧ NHB ప్రధాన కేంద్రం : **న్యూఢిల్లీ.**

✧ NHB స్థాపన ఉద్దేశ్యం దేశంలో గృహాల నిర్మాణానికి రుణాలు ఇవ్వడానికి స్థాపించారు.

## ➡ ప్రాధాన్యతా రంగాలు :

✧ 1969లో బ్యాంకుల జాతీయీకరణ తర్వాత RBI ఆదేశాలకు అనుగుణంగా వాణిజ్య బ్యాంకులు ప్రాధాన్యతా రంగాలకు రుణాలు ఇవ్వడం ప్రారంభించారు.

✧ సన్నకారు రైతులు, ఉపాంత రైతులు, చిన్న పరిశ్రమల ఉద్యమదారులు, స్వయం ఉపాధిని చేపట్టే నిరుద్యోగ విద్యావంతులు మొదలైన వారికి రుణాలు ఇవ్వడం మొ॥నవి ప్రాధాన్యతా రంగాల కిందకు వస్తాయి.

✧ ప్రాధాన్యతా రంగాలకు 40% రుణాలు ఇవ్వాలని 1980లో ప్రకటించారు.

✧ ప్రాధాన్యతా రంగాన్ని పునర్ నిర్వచించాలని, మొత్తం బ్యాంకు పరపతిలో దీని వాటాను 40% నుండి 10 శాతానికి తగ్గించాలని 1991 లో నరసింహం కమిటీ సిఫార్సు చేసింది.

NEW CHOICE ACADEMY
KHAMMAM HYDER/BAD. Ph : 09850995599

✧ నరసింహం కమిటీ సిఫార్సుల ప్రకారం విదేశీ బ్యాంకులకైతే ప్రాధాన్యతా రంగం వాటా : **32%**.

✧ ప్రాధాన్యతా రంగానికిచ్చే రుణాలపై మార్గదర్శకాలను 2007 లో సవరించారు. దీని ప్రకారం ప్రాధాన్యతా రంగంలో ఉన్న అంశాలు
1) వ్యవసాయం 2) రిటైల్ వ్యాపారం 3) చిన్న సంస్థలు 4) విద్యా రుణాలు 5) సూక్ష్మ పరపతి 6) గృహ రుణాలు

## ➡ SIDBI (Small Industries Development Bank of India)

✧ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధిలో శిఖరాగ్ర సంస్థ : **SIDBI.**

✧ SIDBI ప్రధాన కేంద్రం : **లక్నో**

✧ SIDBI ని స్థాపించినది : **ఏప్రిల్ 2, 1990**.

✧ ఈ బ్యాంకు **సూక్ష్మ, చిన్న, మధ్యతరహా** పరిశ్రమలకు రుణాలు మంజూరు చేస్తుంది.

☛ **గమనిక :** 1) వ్యవసాయం తరువాత భారతదేశంలో అతి ఎక్కువ ఉపాధి కల్పిస్తున్న రంగం ఏది ? **-MSME**
2) MSME అనగా **- మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజస్**
3) భారతదేశంలో పారిశ్రామిక రంగం కల్పిస్తున్న ఉపాధిలో MSME రంగం ఎంత శాతం ఉపాధిని కల్పిస్తుంది? **- 80%**
4) భారతదేశం ఎగుమతులలో MSME రంగం ఎంత శాతం వాటా కలిగి ఉంది? **- సుమారు 45%**

## ➡ MUDRA Bank :

✧ **MUDRA** అనగా **Micro Units Development and Refinance Agency.**

✧ ముద్రా బ్యాంక్ ని **2015 ఏప్రిల్ 8** న **20 వేల కోట్ల కార్పస్ ఫండ్‌తో ప్రధాని మోడి** ప్రారంభించారు.

✧ ముద్రా బ్యాంక్ ముద్రా యోజన కింద రీఫైనాన్స్ అందిస్తుంది.

✧ ముద్రా బ్యాంక్ స్థానికంగా ఉన్న బ్యాంకులతో భాగస్వామిగా వ్యవహరించి సూక్ష్మ, చిన్న వ్యాపారానికి విత్తాన్ని అందిస్తుంది.

✧ విద్యావంతులైన యువత, నైపుణ్యం కలిగిన పనివారు, వ్యాపారం ప్రారంభించే వ్యవస్థాపకులు ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుంటుంది. చిన్న వ్యాపారానికి వివిధ దశలలో ఈ పథకం క్రింద రుణాన్ని అందిస్తారు.
1) శిశు - వ్యాపారంలో ఇది మొదటి దశ..
- దీనిలో రూ. 50 వేల వరకు రుణాలను అందిస్తారు.
2) కిశోర్ - దీనిలో 50 వేల నుంచి 5 లక్షల వరకూ రుణం అందిస్తారు.
3) తరుణ్ - ఈ దశలో 10 లక్షల వరకూ రుణం అందిస్తారు.

## ➡ పేమెంట్ బ్యాంకులు (Payment Banks) :

✧ కొన్ని పరిమితమైన విధులు నిర్వర్తించేందుకు 1949 బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం ప్రకారం ఇవి ఏర్పడ్డాయి.

✧ డిపాజిట్ల స్వీకరణ, చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఇతర బ్యాంకులకు బిజినెస్ కరస్పాండెంట్‌గా వ్యవహరించడం.

✧ ద్రవ్య బదిలీ, బీమా, మ్యూచువల్ ఫండ్స్ అమ్మకాలు మొదలగు వాటిని నిర్వహించును.

✧ పేమెంట్ బ్యాంకులు డెబిట్ లేదా ATM కార్డులను జారీ చేయవచ్చు. కాని క్రెడిట్ కార్డులను జారీ చేయరాదు. రుణాలు ఇవ్వరాదు. డిపాజిట్లు కూడా లక్ష వరకే అనుమతించబడును.

✧ ఇవి కరెంట్, సేవింగ్ డిపాజిట్లు మాత్రమే స్వీకరిస్తాయి. కాలపరిమితి డిపాజిట్లు స్వీకరించరాదు.

✧ సాంప్రదాయ బ్యాంకింగ్ వ్యవస్థతో పోలిస్తే పేమెంట్ బ్యాంకులు కొంత భిన్నమైనవి.

✧ వీటికి ఆదాయం లావాదేవీల రుసుము (Transaction fee) ద్వారా లభించును.

☛ **గమనిక :** భారతదేశంలో తొలి పేమెంట్స్ బ్యాంక్‌ను **భారతీ ఎయిర్‌టెల్ 2017 మార్చి** లో స్థాపించారు.

✧ ప్రస్తుతం భారత్‌లో ఉన్న పేమెంట్ బ్యాంక్‌లు - **11**. అవి :

| | | |
|---|---|---|
| 1) వోడాఫోన్ M-Pesa | 5) చోళమండలం డిస్ట్రిబ్యూషన్ సర్వీసెస్ | 9) Paytm |
| 2) ఎయిర్‌టెల్ M-కామర్స్ సర్వీసెస్ | 6) Fino Pay Tech | 10) Tech Mahindra |
| 3) ఆదిత్య బిర్లా మ్యానో | 7) National Securities Depository | 11) Sun Pharmaceuticals |
| 4) ఇండియా పోస్ట్ | 8) Reliance Industries | |

☛ **గమనిక :** Paytm వ్యవస్థాపకుడు : **విజయశేఖర్ శర్మ.**

## ➡ ఇస్లామిక్ బ్యాంకింగ్ (Islamic Banking) :

✧ ఖురాన్ ప్రకారం రుణాలపై వడ్డీ వసూలు చేయుట నిషేధించబడింది.

✧ ఇస్లాం ప్రధాన మతంగా గల అనేక దేశాలలో బ్యాంక్‌లు మంజూరుచేసే రుణాలకు వడ్డీ వసూలు చేయవు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 09850 95599

✧ కానీ రుణం పొందిన వ్యక్తి లాభాల్లో కొంత భాగాన్ని బ్యాంకకు చెల్లించాలి.
✧ కొన్ని సందర్భాల్లో ప్రభుత్వమే బ్యాంక్‌కు నష్టపరిహార రూపంలో నిధులు సమకూరుస్తుంది.

## ➡ లీడ్ బ్యాంక్ పథకం (1969) :

✧ ప్రతీ జిల్లాకు ఒక లీడ్ బ్యాంక్‌ను ఎంపిక చేస్తారు.
✧ లీడ్ బ్యాంక్ తనకు సంబంధించిన జిల్లాలో సర్వే నిర్వహించి, అక్కడి సాంఘిక, ఆర్థిక పరిస్థితులనుబట్టి వనరుల లభ్యత, ఉత్పత్తి కార్యక్రమాలను అనుసరించి ఆ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పథకాలను తయారు చేస్తుంది.
✧ లీడ్ బ్యాంక్ పథకాన్ని సిఫార్సు చేసిన కమిటీ : **నారిమన్ కమిటీ**.
✧ లీడ్ బ్యాంక్ పథకాన్ని జిల్లా స్థాయిలో అమలుచేస్తారు.

## ➡ విదేశీ బ్యాంక్లు (Foreign Banks) :

✧ విదేశాలలో ప్రధాన కేంద్రం ఉండి, భారత్‌లో వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థలను **విదేశీ బ్యాంక్‌లు** అంటారు.
✧ భారతదేశంలో ఎక్కువ శాఖలు గల విదేశీ బ్యాంక్ : **స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్.**
✧ **2018 జనవరి 1** నాటికి దేశంలో ఉన్న విదేశీ బ్యాంక్‌ల సంఖ్య : **44**.

**కొన్ని ముఖ్యమైన విదేశీ బ్యాంక్లు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్ | UK | 5. | BNP Paribas | ఫ్రాన్స్ |
| 2. | HSBC | హాంకాంగ్ | 6. | Barclays Bank | UK |
| 3. | సిటీ బ్యాంక్ | USA | 7. | Scotia Bank | కెనడా |
| 4. | ABN Amro | నెదర్లాండ్స్ | 8. | Mizuho | జపాన్ |

## ➡ ఎక్జిమ్ బ్యాంక్ (Exim Bank) :

✧ ఎక్జిమ్ బ్యాంక్ స్థాపించిన సంవత్సరం : **1982**.
✧ ఎగ్జిమ్ బ్యాంకు యొక్క ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉన్నది? – **న్యూఢిల్లీ**
✧ విదేశీ వాణిజ్యాన్ని అభివృద్ధిచేయడానికి ఈ బ్యాంకు కృషి చేస్తుంది.

☛ **గమనిక :** 1) భారతదేశానికి చెందిన ఎగ్జిమ్ బ్యాంకు ఇటీవల ఏ దేశానికి రుణాన్ని మంజూరు చేసింది? – **బంగ్లాదేశ్**
2) ఎగ్జిమ్ బ్యాంకు అనగా – **ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ బ్యాంకు ఆఫ్ ఇండియా**
3) భారతదేశానికి చెందిన ఎగ్జిమ్ బ్యాంకు ఇటీవల బంగ్లాదేశ్ సామాజిక, మౌలిక సదుపాయాల రంగం అభివృద్ధి కొరకు ఎంత రుణాన్ని మంజూరు చేసింది? – **4.5 బిలియన్ డాలర్లు (సుమారు 29,200 కోట్ల రూపాయలు)**
4) భారతదేశం యొక్క విదేశీ వాణిజ్యంను అభివృద్ధి చేయుటకు భారత ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన బ్యాంకు ఏది? – **ఎగ్జిమ్ బ్యాంకు (EXIM Bank)**

## ➡ బ్యాంక్స్ బోర్డ్ బ్యూరో (Banks Board Bureau) :

✧ 2016 ఏప్రిల్ 1 నుండి ఇది పనిచేయుచున్నది.
✧ ప్రభుత్వ నిర్వహణలోని బ్యాంకులకు ఇది హోల్డింగ్ కంపెనీగా పనిచేయును. ఇది ఒక స్వతంత్ర సంస్థ.
✧ ప్రభుత్వరంగ బ్యాంకుల అధిపతులను నియమించడంలో సలహాలను ఇస్తుంది.
✧ ప్రభుత్వం అమలుచేస్తున్న ఇంద్రధనుష్ పథకంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు.

☛ **గమనిక :** ప్రభుత్వ రంగ బ్యాంకుల సమస్యలను పరిష్కరించి పనితీరును మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం 7 అంశాలతో కూడిన **ఇంద్రధనుష్ పథకాన్ని 2015 ఆగస్టులో** ప్రకటించింది.

## ➡ బాసెల్ నిబంధనలు :

✧ స్విట్జర్లాండ్‌లోని బాసెల్ వద్ద 1988 లో జరిగిన కేంద్ర బ్యాంకుల సమావేశంలో క్యాపిటల్ అడిక్వసీ రేషియో (CAR) కు సంబంధించి కొన్ని అంశాలపై ఒక అవగాహనకు వచ్చారు.
**ఉదా :** మూలధన నష్టభయం, మార్కెట్ నష్టభయం, నిర్వహణ నష్టభయం మొదలైన అంశాల పైన ఒక అవగాహనకు రావడం జరిగింది.
✧ వీటినే బాసెల్ నిబంధనలు అంటారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

✧ దీని ఉద్దేశ్యం ప్రకారం ఊహించని నష్టాలు వచ్చినపుడు విత్త సంస్థలు వాటిని ఎదుర్కొనే శక్తిని కలిగి ఉంటాయి.
✧ బాసెల్-1 నిబంధనల ప్రకారం ప్రతీ బ్యాంకు CAR ని 8% కలిగి ఉండాలి.
✧ బాసెల్-3 మార్గదర్శకాలను 2015 లో RBI విడుదల చేసింది. 2018 జనవరి నాటికి Net Stable Funding Ratio (NSFR) ని బ్యాంకులు నిర్వహించాలి.
✧ NSFR అనగా స్థిరీకరణకు అవసరమైన నిధులు, స్థిరీకరణకు అందుబాటులో ఉన్న నిధుల మధ్య సంబంధాన్ని తెలియజేసేది.

## ➡ నిరర్ధక ఆస్తి (Non Performing Asset) :

✧ ఆదాయాన్ని సంపాదించుటకు భౌతిక రూపంలో ఉపయోగపడు అంశాలను **ఆస్తి** అంటారు.
✧ బ్యాంక్‌ల ఆస్థి బ్యాంక్ మంజూరు చేయు రుణము.
✧ దేశీయ బ్యాంక్‌లు మొండి బకాయిలను వసూలు చేయుటలో వైఫల్యం చెంది తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి.
✧ గడువు తేదీ నుండి 90 పని దినాల వరకు చెల్లించబడని రుణమును **నిరర్ధక ఆస్తి** అంటారు.
✧ నిరర్ధక ఆస్థులను తగ్గించడానికి 2002 లో కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం చేసింది.
✧ ఈ చట్టం ప్రకారం ప్రతీ రాష్ట్ర రాజధానిలో **Debt Recovery Tribunals** ను ఏర్పాటు చేశారు.
✧ ఈ చట్టం ప్రకారం వాణిజ్య బ్యాంకులు ఉమ్మడిగా **ARC (Asset Reconstruction Company)** ని స్థాపించాయి.
✧ ARC మొండి బకాయిలను వసూలు చేయటకు విశేష అధికారాలను కలిగి ఉంటుంది.
✧ వాణిజ్య బ్యాంకులు NPA లను ARC కి రెండు విధాలుగా బదిలీ చేయవచ్చు.
1) బకాయిలను వసూలు చేసి కమీషన్‌కు చెల్లించుట.
2) బకాయిలను ARC కి విక్రయించుట. దీనినే సెక్యూరిటైజేషన్ (Securitisation) అంటారు.
✧ ఈ చర్య వలన వాణిజ్య బ్యాంకుల NPA తగ్గింది.

### భారతదేశ బ్యాంకింగ్ రంగంపై నియమించబడిన ముఖ్యమైన కమిటీలు

| | | | |
|---|---|---|---|
| 1. ఎ.సి. షా కమిటీ | NBFC | 6. గోపోరియా కమిటీ | బ్యాంకుల్లో కస్టమర్ సేవలు |
| 2. A.ఘోష్ కమీటీ | బ్యాంకుల్లో అవినీతి | 7. హతీ కమిటీ | పాత కరెన్సీ (చిరిగిపోయిన) నోట్లు |
| 3. అబిద్ హుస్సేన్ కమిటీ | మూలధన మార్కెట్ల అభివృద్ధి | 8. నరసింహం కమిటీ | బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు |
| 4. బి.శివరామన్ కమిటీ | నాబార్డ్ ఏర్పాటు | 9. నారిమన్ కమిటీ | లీడ్ బ్యాంక్ పథకం |
| 5. దండేకర్ కమిటీ | ప్రాంతీయ అసమానతలు | 10. హిల్టన్ యంగ్ కమీషన్ | రిజర్వ్ బ్యాంక్ స్థాపన |

## ➡ ATM :

✧ ATM అనగా **Automated Teller Machine**.
✧ ATM ను **జాన్ షెపర్డ్ బారన్** అనే బ్రిటీష్ శాస్త్రవేత్త 1967 లో కనుగొన్నాడు.
✧ ప్రపంచంలో తొలిసారిగా ATM ను ఉపయోగించిన బ్యాంక్ : **బార్‌క్లేస్ బ్యాంక్ (ఇంగ్లాండ్).**
✧ భారతదేశంలో ATM ను ప్రవేశపెట్టిన తొలి బ్యాంక్ **: HSBC.**

☛ గమనిక : HSBC అనగా **Hongkong and Shanghai Banking Corporation**.

✧ HSBC 1987 లో ముంబాయిలోని అంధేరి ఈస్ట్‌లో దేశంలోనే మొదటి ATM ను ప్రారంభించింది.
✧ దేశంలో ఎక్కువ ATM లు గల బ్యాంక్ : **SBI**

☛ గమనిక : SBI కి గల బ్రాంచ్‌లు **13,000**, ATM లు **21,000**.

✧ దేశంలో ఎత్తైన ప్రాంతంలో గల ATM సిక్కింలోని **నాధులా కనుమ** లో **2003** లో స్థాపించిన UTI బ్యాంక్ ATM.
✧ దేశంలో ఎక్కువ ATM లు గల రాష్ట్రం : **మహారాష్ట్ర**
✧ ATM పనిచేయు సూత్రం : **సెంట్రలైజ్డ్ డేటాబేస్ సిస్టమ్.**
✧ దేశంలోనే అంధుల కోసం తొలి ATM ను అహ్మదాబాద్‌లో **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** ప్రారంభించింది.
✧ దేశంలో తొలి మిల్క్ ATM ను గుజరాత్‌లో అమూల్ డైరీ ప్రారంభించింది.
✧ దేశంలో తొలి వాటర్ ATM ను హైదరాబాద్‌లో ప్రారంభించారు.
✧ సౌర విద్యుత్‌తో నడిచే ATM ను ప్రారంభించిన తొలి బ్యాంక్ **ఇండస్ ఇండ్ బ్యాంక్ (ముంబాయిలో).**

## ➡ బ్యాంకింగ్ ఆంబుడ్స్‌మన్ పథకం

✧ ఈ పథకాన్ని 2006 లో ప్రారంభించారు.
✧ ఒక సీనియర్ అధికారిని బ్యాంకింగ్ ఆంబుడ్స్‌మన్‌గా **RBI** నియమిస్తుంది.

RAM'S CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 09850 95599

✧ బ్యాంక్ వినియోగదారులు చేసిన ఫిర్యాదులను స్వీకరించి, విచారించడం, తప్పుచేసిన బ్యాంకు ఉద్యోగులకు శిక్షలను సిఫార్సు చేయడం బ్యాంకింగ్ ఆంబుడ్స్‌మన్ బాధ్యత.

✧ అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు ఈ బ్యాంకింగ్ ఆంబుడ్స్‌మన్ క్రిందికి వస్తాయి.

## కోశ విధానం (FISCAL POLICY)

✤ **'కీన్స్' ద్రవ్య విధానం** కంటే **కోశ విధానానికి** అధిక ప్రాధాన్యమిచ్చెను. **1929-30 ఆర్థిక మాంద్యం, 1936 కీన్స్** రచనతో **కోశ విధానం** ప్రాధాన్యత పెరిగింది.

✤ **ఆర్థిక మాంద్య కాలంలో** ద్రవ్య విధానం కంటే **కోశ విధానమే** సమర్థవంతంగా పని చేయును.

✤ ఉత్పత్తి, ఉద్యోగితపై ప్రభుత్వ పన్నులు, వ్యయం, రుణాల స్థూల ప్రభావమే కోశ విధానం.

✤ **ద్రవ్య విధానం ఆర్‌బిఐ** చేపడితే, **కోశ విధానం కేంద్ర ప్రభుత్వానికి** చెందినది.

➡ **కోశ విధానం - లక్ష్యాలు :** 1. ఆర్థికాభివృద్ధి సాధించుట. 2. పొదుపు, పెట్టుబడులను పెంపొందించుట 3. ధరల స్థిరత్వాన్ని సాధించుట 4. ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుట 5. వనరుల సమీకరణ 6. సమర్థవంతమైన వనరుల కేటాయింపు 7. ఆదాయ పునఃపంపిణీ

➡ **కోశ విధానం - సాధనాలు :** 1) ప్రభుత్వ పన్నులు 2) ప్రభుత్వ వ్యయం 3) ప్రభుత్వ రుణం 4) లోటు బడ్జెట్

### 1. పన్నులు :

✤ సాంప్రదాయ ఆర్థిక వేత్తల ప్రకారం పన్నులు రాబడి సాధనాలు మాత్రమే.

✤ ఆధునిక ఆర్థిక వేత్తల ప్రకారం పన్నులు రాబడి సాధనాలే కాక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఉపయోగపడతాయి.

✤ పన్నులు రాబడిని సమకూర్చును మరియు ఆదాయ అసమానత తగ్గించును.

### 2. ప్రభుత్వ వ్యయం :

✤ ప్రభుత్వ వ్యయం అనేది ఆర్థికాభివృద్ధికి ప్రజా సంక్షేమానికి, గ్రామీణాభివృద్ధికి, సుస్థిర ఆర్థికాభివృద్ధికి దోహదపడును.

### 3. ప్రభుత్వ రుణం :

✤ ఋణం అనేది భారీ పరిశ్రమల స్థాపన, ఆర్థిక వ్యవస్థలో అదనంగా ఉన్న ద్రవ్యరాశిని స్వీకరించడం ద్వారా ద్రవ్యోల్బణం తగ్గించుటకు ఉపయోగపడును.

### 4. లోటు బడ్జెట్ :

✤ ఆర్థిక మాంద్యంలో ఆర్థిక సుస్థిరతకు లోటు బడ్జెట్ ఉపయోగపడును.

| కోశ సాధనాలు | ద్రవ్యోల్బణ కాలం | ప్రతిద్రవ్యోల్బణ కాలం |
|---|---|---|
| పన్నులు | ప్రత్యక్ష పన్నులు పెంచును | ప్రత్యక్ష పన్నులు తగ్గించును |
| ప్రభుత్వ వ్యయం | ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించును | ప్రభుత్వ వ్యయాన్ని పెంచును |
| ప్రభుత్వ ఋణం | ప్రజల నుండి ఋణాల స్వీకరణ | పాత ఋణాలు ప్రజలకు చెల్లించాలి. |
| బడ్జెట్ | మిగులు బడ్జెట్ అవలంభించుట | లోటు బడ్జెట్ అవలంభించుట |

### 1. ప్రైవేట్ బ్యాంకులు :

✤ బ్యాంకు మూలధనంలో కనీసం **51% వాటా** ప్రైవేటు వ్యక్తులు లేదా సంస్థలకు ఉన్నట్లయితే అటువంటి బ్యాంకులను **ప్రైవేట్ బ్యాంకులు** అంటారు.

✤ ప్రస్తుతం భారతదేశంలో ఉన్న ప్రైవేట్ రంగ బ్యాంకుల సంఖ్య **23.** వీటిలో అతిపెద్దది **ICICI**

### 2. ప్రభుత్వ రంగ బ్యాంకులు :

✤ బ్యాంకు మూలధనంలో కనీసం **51%** వాటా ప్రభుత్వానికి ఉన్నట్లయితే అటువంటి బ్యాంకులను ప్రభుత్వ రంగ బ్యాంకులు అంటారు.

✤ ప్రస్తుతం భారతదేశంలో ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులు **27.** వీటిలో అతి పెద్దది **SBI**

### 3. విదేశీ బ్యాంకులు :

✤ బ్యాంకు మూలధనంలో కనీసం **51%** వాటా విదేశీ వ్యక్తులు లేదా సంస్థలకు ఉన్నట్లయితే అటువంటి బ్యాంకులను విదేశీ బ్యాంకులు అంటారు.

✤ ప్రస్తుతం విదేశీ బ్యాంకులు **46.** దీనిలో పెద్దది **Standard Charted Bank.**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

☞ **బ్యాంకులు - నినాదాలు (Sloghans / Taglines) :**

| | | | |
|---|---|---|---|
| 1. | Andhra Bank | - | First in service Best in Banking |
| 2. | S.B.I. | - | With you all the way, |
| 3. | Punjab National Bank | - | The name you can Bank Upon |
| 4. | V.T.I | - | Solution for a life time |
| 5. | Allahabad Bank | - | A fredition of Trust |
| 6. | Kottak Mahindra Bank | - | Lets make money simpled & Think investment Think |
| 7. | Industrial Bank | - | Care at every stage of life |
| 8. | Axis Bank | - | Everything is the same, expect name |
| 9. | Bank of Rajastan | - | Dare to dream |
| 10. | Cathelic synan Bank | - | Support all the way |
| 11. | Centurean Bank of Punjab | - | To rejoice working Join us |
| 12. | Citi union Bank | - | Trust and excellence since 1904 |
| 13. | Dhana Lakshmi Bank | - | Tann. Mann. Dhan |
| 14. | Federal Bank | - | Your Perfect Banking partner |
| 15. | HDFC Bank | - | We understand your world |
| 16. | ICICI Bank | - | Hum hain na! |
| 17. | Indus Ind. Bank | - | We make you feel richer |
| 18. | ING Vysya Bank | - | Jiyo Casy |
| 19. | Jammu & Kashmir Bank | - | Serving to power |
| 20. | Karnataka Bank | - | You family Bank across India |
| 21. | Karur Vysya Bank | - | Smart way to Bank |
| 22. | Lakshmi Vilas Bank | - | The changing face of Prosperity |
| 23. | Nainital Bank | - | Banking with personal touch |
| 24. | Saraswath Bank | - | Service to the common man |
| 25. | South Indian Bank | - | Experience Next generation Banking |
| 26. | Yes Bank | - | Experience expertise |
| 27. | SBH | - | You can always Bank on us |
| 28. | Bank of Maharastra | - | One family on Bank |
| 29. | Union Bank of India | - | Good People to Bank with |
| 30. | United Bank of India | - | The Bank that begins with you |
| 31. | Canara Bank | - | Serving to groul, growing to serve |
| 32. | Bank of Baroda | - | Indian International Bank |
| 33. | Bank of India | - | The guiding Star |
| 34. | Syndicate Bank | - | Faithful, Friendly |
| 35. | Indian overseas Bank | - | Good people to grous with |
| 36. | Vijaya Bank | - | A friend you can Bank upon |
| 37. | Oriental Bank of commerce | - | Where every individual committed. |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph: 89850 95599

## బ్యాంకింగ్ రంగంలో కొన్ని మైలు రాళ్లు

- ✤ **జనవరి 1, 1949** : పార్లమెంటు చట్టం ద్వారా భారతీయ **రిజర్వ్ బ్యాంక్‌ను** జాతీయం చేశారు.
- ✤ **సెప్టెంబరు 4, 1951** : ప్రపంచ బ్యాంకు నుండి రుణాలను తీసుకుని అభివృద్ధి చేయాలని భారత ప్రభుత్వ ప్రకటన.
- ✤ **జులై 1, 1995** : **ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా** పేరు మార్పు
- ✤ **జులై 1956** : **భారత జీవిత బీమా సంస్థ (LIC)** జాతీయం మరియు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహణ
- ✤ **జులై 3, 1964** : **భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (IDBI)** ఏర్పాటు
- ✤ **జులై 19, 1969** : **14 బ్యాంకులు జాతీయం** (అలహాబాద్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనడా బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేనా బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సిస్ బ్యాంక్, ఇండియన్, ఇండియన్ బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంక్ మరియు యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- ✤ **జులై 1973** : **విదేశీ మారకద్రవ్య నిరోధక చట్టం (FERA)** అమలులోకి వచ్చింది.

- ✤ **జనవరి 11, 1978** : **వెయ్యి, ఐదువేలు, పదివేల రూపాయల** నోట్లను చాలామణి నుంచి తొలగించారు.
- ✤ **ఏప్రిల్ 15, 1980** : **ఆరు బ్యాంకులు జాతీయం** (ఆంధ్రా బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్, న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ మరియు విజయా బ్యాంక్)
- ✤ **ఏప్రిల్ 1982** : **నాబార్డ్ (NABARD)** ఏర్పాటు
- ✤ **జులై 9, 1988** : **నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (NHB)** ఏర్పాటు
- ✤ **నవంబర్ 1991** : బ్యాంకింగ్ రంగ సంస్కరణలపై **ఎమ్. నరసింహం కమిటీ** మొదటి నివేదిక, ఈ నివేదిక ప్రకారం మూడు సంవత్సరాలలో **25 శాతానికి** తగ్గింపు, నాలుగు సంవత్సరాలలో **CRR 10, SLR 25** శాతానికి తగ్గింపు.
- ✤ **జనవరి 1993** : **విదేశీ మారక ద్రవ్య నిరోధక చట్టాన్ని సవరింపు**
- ✤ **జనవరి 1993** : ప్రైవేట్ రంగంలో బ్యాంకుల ఏర్పాటుకు నియమ నిబంధనలు జారీ.
- ✤ **సెప్టెంబరు 1993** : **పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా** విలీనం.
- ✤ **మార్చి 1994** : ప్రైవేట్ రంగంలో మొట్టమొదటి బ్యాంక్‌గా **యుటిఐ బ్యాంక్**
- ✤ **జులై 1996** : బీమారంగాన్ని ప్రైవేటీకరించేందుకు **ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ** (IRA) ఏర్పాటు
- ✤ **నవంబర్ 19, 1999** : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **బంగారు బాండ్లు (Gold Bank Scheme)** పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశంలో బంగారం యొక్క డిమాండ్‌ను తట్టుకోవడానికి, బంగారం దిగుమతులను తగ్గించడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.
- ✤ **అక్టోబరు 21, 2000** : **ఇండియా మిలినియం డిపాజిట్ల** (IMD) పథకాన్ని **2000 అక్టోబర్ 21 నుండి నవంబర్ 26** వరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** నిర్వహించింది. ఈ పథకం ద్వారా **5.25 బిలియన్ డాలర్ల వసూళ్ళు** జరిగాయి.
- ✤ **నవంబర్ 14, 2002** : కేరళకు చెందిన **నెడుంగడి బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్** లో విలీనమైంది.
- ✤ **సెప్టెంబరు 2003** : దేశంలోని పెద్ద బ్యాంకులు కలిసి నెలకొల్పిన **ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీ (అస్సెట్ రీ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్)** పని చేయడం ప్రారంభించింది. ఆర్థిక సంబంధ ఆస్తుల పునర్నిర్మాణానికి సెక్యూరిటైజేషన్‌కు అనుమతి ఇచ్చే చట్టాన్ని **2002** లోనే ప్రభుత్వం తీసుకురాగా, ఆ చట్టం కింద ఈ ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీ ఏర్పాటు అయ్యింది.
- ✤ **సెప్టెంబరు 2004** : నిరర్థక ఆస్తుల్ని పూర్తిగా తొలగించుకున్న తొలి ప్రభుత్వ రంగ బ్యాంకుగా **'ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్'** నమోదయ్యింది.
- ✤ **జులై 26, 2004** : **గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్**లో విలీనమైంది.
- ✤ **జూన్ 4, 2005** : **భారతీయ స్టేట్ బ్యాంక్** (IBI) 200 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని మన్మోహన్‌సింగ్ **2005 జూన్ 4న బ్యాంక్ ద్విశత ఉత్సవాలను** ప్రారంభించారు.
- ✤ **జూన్ 20, 2005** : బ్యాంక్ ఆఫ్ పంజాబ్, సెంచూరియన్ బ్యాంక్‌ల విలీనం (సెంచూరియన్ బ్యాంక్ ఆఫ్ పంజాబ్‌గా ఆవిర్భవించాయి.)
- ✤ **జనవరి 19, 2006** : మహారాష్ట్ర చెందిన గణేష్ బ్యాంక్, కేరళకు చెందిన ఫెడరల్ బ్యాంకులో విలీనం
- ✤ **ఫిబ్రవరి 14, 2006** : భారత్ ఓవర్సీస్ బ్యాంక్‌కు అరు బ్యాంకుల్లో ఉన్న **70 శాతం** వాటాను **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** టెకోవర్ చేసింది.
- ✤ **ఆగష్టు 20, 2006** : **సెంచూరియన్ బ్యాంక్ ఆఫ్ పంజాబ్, లార్డ్ క్రిష్ణా బ్యాంకులు** విలీన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం **2006, సెప్టెంబర్ 5న** విలీనానికి ఆమోదముద్ర వేశారు.
- ✤ **2009** : బ్యాంకులను జాతీయం చేసి **2009 సం॥నికి 40 సంవత్సరాలు** అయింది.
- ✤ **2010** : మే 18న బ్యాంక్ ఆఫ్ రాజస్థాన్ ఐసీఐసీఐలో విలీనం అయినది.
- ✤ **2010** : జులైలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం అయినది.
- ✤ **2013** : న్యూఢిల్లీ ప్రధాన కేంద్రంగా **'భారతీయ మహిళా బ్యాంక్'** స్థాపన
- ✤ **ఏప్రిల్ 8, 2015** : ప్రధానమంత్రి ముద్రాబ్యాంక్
- ✤ 2014 లో భారతదేశ స్థాయిలో బ్యాంకు అకౌంట్లు కలిగిన మహిళల శాతం **27.5** శాతానికి పెరిగింది.
- ✤ గ్రామీణ ప్రాంతాల్లో **26.9** శాతానికి, పట్టణ ప్రాంతాల్లో **27.2** శాతానికి చేరింది.
- ✤ మెట్రోపాలిటన్ ప్రాంతాల్లో **29.7** శాతం మహిళలు మాత్రమే షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులలో అకౌంట్లు కలిగి ఉన్నారు.

☛ **గమనిక** : 1) **ఏప్రియల్ 1, 2017**న ఈ క్రింది బ్యాంకులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేశారు.

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ మరియు జైపూర్ (SBB)
2. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (SBH)
3. స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ (SBM)
4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా (SBP)
5. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్ (SBT)
6. భారతీయ మహిళా బ్యాంక్ (BMB)

2) **సెప్టెంబర్ 17 2018** న దేనాబ్యాంక్+ బ్యాంక్ ఆఫ్ బరోడా+ విజయాబ్యాంక్ లను కలిపి 1 బ్యాంక్ గా ఏర్పాటు చేశారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 9959086593

# డీమానిటైజేషన్ (DEMONETISATION)

✧ డీమానిటైజేషన్ అనగా చలామణిలో ఉన్న నిర్దేశిత కరెన్సీని చలామణి నుండి తొలగించడం.
✧ డీమానిటైజేషన్ అనగా విముద్రీకరణము అని అర్థం. మన భారతదేశంలో ఎన్నోసార్లు డీమానిటైజేషన్‌ను అమలు చేశారు.
✧ భారతదేశంలో తొలిసారిగా డీమానిటైజేషన్‌ను 1946 జనవరిలో అమలుచేశారు. రూ. 1,000, రూ. 5,000, రూ. 10,000 నోట్లను చలామణి నుండి తొలగించారు.

☛ **గమనిక :** 1) భారత రిజర్వ్ బ్యాంకు (RBI) చే ముద్రించబడిన అతిపెద్ద కరెన్సీ నోటు విలువ రూ. 10,000.
2) రూ. 10,000 నోటును తొలిసారిగా ప్రవేశపెట్టిన సంవత్సరం 1938.

✧ 1970 లలో ప్రత్యక్ష పన్నులపై నియమించబడిన వాంఛూ కమిటీ నల్లధనమును నియంత్రించాలంటే డీమానిటైజేషన్ ఒక్కటే మార్గమని సూచించింది.
✧ 1977 లో మొరార్జీదేశాయ్ నాయకత్వంలోని జనతాపార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.
✧ ప్రధాని మొరార్జీదేశాయ్ 1978 జనవరి 16 న రూ. 1,000, రూ. 5,000, రూ. 10,000 నోట్లను చలామణి నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇది భారతదేశంలో జరిగిన రెండవ డీమానిటైజేషన్.

☛ **గమనిక :** 1978 లో డీమానిటైజేషన్ సమయంలో రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ **I.G.పటేల్.**

✧ 2016 నవంబర్ 8 అర్ధరాత్రి నుంచి మొదలుకొని రూ. 500, రూ. 1,000 నోట్లు చట్టబద్ధమైన మారక విలువను కోల్పోతాయి - అని భారతప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. ప్రకటనలో మోడీ 500, 1,000 రూపాయిల నోట్లను చెల్లనివిగా ప్రకటించి కొత్త 500, 2,000 రూపాయల నోట్లను చలామణిలోకి తెచ్చినట్లు ప్రకటించారు.
✧ ఉగ్రవాదులకు ఆర్థిక వనరుగా మారిన దొంగనోట్ల మాఫియాను, దేశంలోని నల్లధనాన్ని దెబ్బతీసేందుకు డీమానిటైజేషన్‌ను చేపట్టామని మోదీ ప్రకటించారు.
✧ 2016 లో డీమానిటైజేషన్ సమయంలో RBI గవర్నర్ : **ఊర్జిత్ పటేల్.**
✧ డీ మానిటైజేషన్ తర్వాత కరెన్సీ నోట్ల కొరత ఏర్పడింది. ప్రజలు నిత్యావసరాలు కొనుగోలుకు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు.
✧ నగదు కొరతను నివారించడానికి ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని నిర్ణయించింది.
✧ 2016 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం BHIM (భారత్ ఇంటర్ ఫేస్ ఫర్ మనీ) అనే ఒక యాప్‌ను ప్రారంభించింది. ఈ భీమ్ యాప్ యునిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేస్ అనే దృగ్విషయంపై ఆధారపడి పనిచేస్తుంది.
✧ డీమానిటైజేషన్ అనంతరం భారత రిజర్వ్ బ్యాంక్ కొత్త కరెన్సీ నోట్లను విడుదల చేసింది. వాటి వివరాలు :

| క్ర.స. | నోటు విలువ | నోటు రంగు | ముద్రించబడిన విషయం |
|---|---|---|---|
| 1. | రూ. 2,000 | మెజెంటా | మంగళయాన్ ఉపగ్రహం |
| 2. | రూ. 500 | స్టోన్ గ్రే | ఎర్రకోట (ఢిల్లీ) |
| 3. | రూ. 200 | పసుపు | సాంచీ స్థూపం |
| 4. | రూ. 50 | నీలం | హంపిలోని విఠలాలయం |
| 5. | రూ. 10 | చాక్లెట్ బ్రౌన్ | కోణార్క్‌లోని సూర్యదేవాలయం |

✧ దేశంలో తొలి డిజిటల్ గ్రామం : **అకోదర (గుజరాత్).**
✧ దేశంలో తొలి డిజిటల్ పట్టణం : **థానే (మహారాష్ట్ర).**
✧ దేశంలో తొలి నగదు రహిత రాష్ట్రం : **గోవా.**
✧ దేశంలో తొలి నగదు రహిత రైల్వే స్టేషన్ : **జబల్‌పూర్.**
✧ దేశంలో తొలి నగదు రహిత జిల్లా : **హైలకండి (అసోం).**
✧ ఆంధ్రప్రదేశ్‌లో తొలి డిజిటల్ గ్రామం: **మోరి(తూ॥గోదావరి)**
✧ దేశంలో తొలి డిజిటల్ గ్రామ పంచాయితీ : **పంపాకూడ (ఎర్నాకులం జిల్లా, కేరళ)**
✧ దేశంలో తొలి నగదు రహిత కేంద్రపాలిత ప్రాంతం : **డామన్ డయ్యు.**
✧ దేశంలో తొలి నగదు రహిత, డిజిటల్ గిరిజన కాలనీ : **నెడుంకాయం (కేరళ).**
✧ దక్షిణ భారతదేశంలో తొలి నగదు రహిత గ్రామాలు : **ఇబ్రహీంపూర్, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ.**
✧ దేశంలో తొలి e-అసెంబ్లీ నియోజకవర్గం : **పాలంపూర్ (హిమాచల్‌ప్రదేశ్).**
✧ నగదు రహిత లావాదేవీలపై నియమించబడిన కమిటీలు
**1. అమితాబ్‌కాంత్ కమిటీ** **2. చంద్రబాబు నాయుడు కమిటీ** **3. నీరజ్ కుమార్ గుప్తా కమిటీ**

✧ దేశంలో తొలి డిజిటల్ జిల్లా : **నాగపూర్ (మహారాష్ట్ర).**
✧ దేశంలో తొలి డిజిటల్ రాష్ట్రం : **కేరళ.**
✧ దేశంలో తొలి నగదు రహిత నగరం : **చండీఘర్.**
✧ దేశంలో తొలి నగదు రహిత మెట్రో : **ముంబయి.**
✧ దేశంలో తొలి నగదు రహిత దీవి : **కరంగ్ (మణిపూర్)**
✧ దేశంలో తొలి నగదు రహిత గ్రామం : **దాసాయి (మహారాష్ట్ర).**
✧ దేశంలో తొలి కాగిత రహిత అసెంబ్లీ : **హిమాచల్‌ప్రదేశ్.**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 09850 055599

# 6 వ్యవసాయరంగం (AGRICULTURE SECTOR)

- **Agriculture** అనే ఆంగ్ల భాషా పదం మరియు **Agri & Culture** అనే లాటిన్ భాషా పదాల కలయిక వలన ఏర్పడింది.
- **Agri** అనగా మట్టి, **Culture** అనగా సాగుచేయుట. (మట్టిని సాగు చేయుట అని అర్థం.)
- ప్రస్తుతం భారత్‌లో **54%** జనాభా వ్యవసాయాన్ని మరియు దాని అనుబంధ రంగాలను నమ్ముకుని జీవిస్తున్నారు.
- ప్రపంచ భూభాగంలో భారత భూభాగం వాటా **- 2.4%**
- ప్రపంచ జనాభాలో భారత జనాభా వాటా **- 17.5%**
- ప్రపంచ నీటిపారుదలలో భారత నీటిపారుదల విస్తీర్ణం **- 4%**
- భారత్‌లో స్వాతంత్ర్యం నాటి నుండి నేటి వరకు వ్యవసాయ అభివృద్ధి కొరకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను (సంస్థలను) ఏర్పాటు చేసింది.
- భారత్‌లో వ్యవసాయం ప్రధానంగా **ఋతుపవనాలపై** ఆధారపడి ఉంది.
- భారత్ నైరుతి ఋతుపవనాల నుండి **80% వర్షపాతాన్ని,** ఈశాన్య ఋతుపవనాల నుండి **20% వర్షపాతాన్ని** పొందుతుంది.
- భారత్‌లో నైరుతి ఋతుపవనాల కాలం జూన్ నుండి సెప్టెంబరు మధ్య, ఈశాన్య ఋతుపవన కాలం సెప్టెంబరు - అక్టోబరు మధ్య ఉంటుంది.
- భారత్‌లో మూడు కాలాలలో పంటలను పండిస్తున్నారు.
  1. ఖరీఫ్- వర్షాకాలపు పంట-జూన్-అక్టోబర్ : **ముఖ్య పంట - వరి**
  2. రబీ- శీతాకాలపు పంట - నవంబర్ - ఫిబ్రవరి : **ముఖ్య పంట - గోధుమ**
  3. జయాద్ - వేసవి కాలపు పంట - మార్చి- మే : **ముఖ్య పంట - మొక్కజొన్న, పుచ్చకాయ, దోసకాయ**

## 1. హరిత విప్లవం - వ్యవసాయ విధానాలు (Green Revolution) :

- స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో భారత్‌లో కరువు కాటకాలు చోటుచేసుకుని ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది.
- ఇలాంటి సమయంలో భారత్- అమెరికాలో **PL - 480 అనే స్కీమ్ ద్వారా** గోధుమలను దిగుమతి చేసుకుంది.
- **1959**లో అమెరికా భారత్‌లో వ్యవసాయ అభివృద్ధికై **ఫోర్డ్ ఫౌండేషన్‌ను** పంపించింది.
- **ఫోర్డ్ ఫౌండేషన్** ఆధ్వర్యంలో భారత్‌లో పలు వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. అవి:

### 1. IADP : (సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం - 1960)

- భారత్‌లో నీటిపారుదల సౌకర్యాలు, సారవంతమైన వ్యవసాయ భూములు కలిగిన **7 జిల్లాలను** ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేశారు. అవి
- గోధుమ పంట కోసం ఎంపిక చేసిన జిల్లాలు
  **1) లూధియానా** (పంజాబ్) **2. అలీఘర్** (ఉత్తరప్రదేశ్)
- జొన్న పంట కోసం ఎంపిక చేసిన జిల్లా-**పాళి (రాజస్థాన్)**
- **వరి పంట కోసం ఎంపిక చేసిన జిల్లాలు**
  1. పావాపురి (బీహార్) 2. రాయ్‌పూర్ (ఛత్తీస్‌ఘడ్) (అప్పట్లో మధ్యప్రదేశ్)
  3. పశ్చిమగోదావరి (ఆంధ్రప్రదేశ్) 4. తంజావూరు (తమిళనాడు)
- కార్యక్రమం ద్వారా గోధుమ పంటలో **50%**, జొన్న పంటలో **20%**, వరి పంటలో **25%** అదనంగా ఉత్పత్తి పెరిగింది.

### 2. IAAP (Intensive Agriculture Area Programme) :

- సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం : **1965**
- ఈ కార్యక్రమంలో భాగంగా **114** జిల్లాలలోని ప్రాంతాలను ఎంపిక చేశారు.
  విభజిత ఆంధ్రప్రదేశ్ 4 జిల్లాలు : 1) తూర్పు గోదావరి 2) పశ్చిమ గోదావరి 3) కృష్ణా 4) గుంటూరు

### 3. HYVP :

- అధిక దిగుబడినిచ్చే వంగడాల కార్యక్రమం : **1966**
- భారత్‌లో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ప్రపంచంలో అభివృద్ధి పరచబడిన విత్తనాలను భారత్‌లో సాగుచేయడం ద్వారా ఆహార ధాన్యాలను పెంచాలని నిర్ణయించారు.
- HYVP కి తోడుగా భారత్‌లో నూతన వ్యవసాయ వ్యూహం అనే పేరుతో హరిత విప్లవాన్ని ప్రారంభించారు.

☛ **గమనిక :** హరిత విప్లవం అనే పదాన్ని మొదటిగా వాడినది : **విలియం ఎస్.గాండ్ (1968- జర్మనీ)**

- ప్రపంచంలో హరిత విప్లవం మొదటి సారిగా చోటు చేసుకున్న దేశం : **మెక్సికో**
- మెక్సికోలో హరిత విప్లవం కోసం కృషి చేసిన సంస్థ : **రాక్‌ఫిల్లర్ ఫౌండేషన్ (అమెరికా)**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 89850 95595

- ప్రపంచ హరిత విప్లవ పితామహుడు : **నార్మన్ బోర్లాగ్ (అమెరికా)**
- భారత్ హరిత విప్లవ పితామహుడు : **యం.ఎస్. స్వామినాధన్**
- భారతదేశ గోధుమ విప్లవ పితామహుడు : **మంగిన వెంకటేశ్వరరావు**
- ప్రపంచ హైబ్రిడ్ వరి పితామహుడు : **యువాన్ లాంగ్‌పింగ్ (చైనా)**
- ఆంధ్రప్రదేశ్‌లో హరిత విప్లవ పితామహుడు : **ఎన్.జి.రంగా**
- మెక్సికోలో అభివృద్ధి పరచబడిన విత్తనాలు : **మిరాకిల్ లిటో, IR-18, లెర్మారాజు - 64, సోనార్- 64**
- మలేషియాలో అభివృద్ధి పరచబడిన వరి వంగడం : **మసూరి** ✤ తైవాన్ : **తైచుంగ్ నేటింగ్** ✤ శ్రీలంక : **H4**
- భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఢిల్లీ) IARI వారు అభివృద్ధి చేసిన విత్తనాలు : **జయ, పద్మ, జగన్నాధ్**
- హైదరాబాద్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు అభివృద్ధి పరచబడిన వంగడం. HR-1, HR-2 (హైబ్రిడ్ రైస్)

## విప్లవాలు (Revolutions) :

1. **హరిత విప్లవం (Green Revolution)** – వ్యవసాయ, ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచటం.



*M.S.* స్వామినాధన్

- మొదటి హరిత విప్లవం : ***1966-67***
- రెండవ హరిత విప్లవం : ***2006* నుండి ప్రారంభం**
- *Father of Green Revolution* : **నార్మన్ బోర్లాగ్ (మెక్సికో)**
- *Father of Indian Green Revolution* : ***M.S.* స్వామినాధన్.**
- హరిత విప్లవం అనే పదాన్ని మొదటగా ఉపయోగించింది : **విలియం గాట్**
- దేశంలో హరితవిప్లవం ద్వారా **పంజాబ్, హర్యానా రాష్ట్రాలు, పశ్చిమ ఉత్తరప్రదేశ్** అధికంగా ప్రయోజనం పొందాయి.
- హరితవిప్లవం వల్ల అధికంగా ప్రయోజనం పొందిన పంటలు : **గోధుమ, వరి, జొన్నలు, మొక్కజొన్న**
- హరితవిప్లవం ద్వారా తక్కువ ప్రయోజనం పొందిన పంటలు : **పప్పుధాన్యాలు, నూనెగింజలు**

2. **శ్వేత విప్లవం / క్షీర విప్లవం (White Revolution)** – పాలు మరియు దాని ఉత్పత్తులను పెంచటం.






- పాల విప్లవ (శ్వేత విప్లవ) పితామహుడు – **వర్గీస్‌కురియన్**
- **ఉద్దేశం:** గ్రామాలను పట్టణాలతో అనుసంధానించడం. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తులను, పట్టణ ప్రాంతాల్లో పాల వినియోగతను పెంచడం
- దేశంలో ప్రముఖ పాల కంపెనీ : **Amul (ఆనంద్ మిల్క్ యూనియన్ లిమిటెడ్)**
- జాతీయ పాల పరిశోధనా కేంద్రం : **కర్నాల్ (హర్యానా)**
- నవంబర్ 26 – జాతీయ పాల దినోత్సవం : (డాక్టర్ వర్గీస్ కురియన్ జన్మదినోత్సవం)
  - భారత రాజ్యాంగ పరిరక్షణ దినం
  - వరకట్నం నిషేధ చట్ట దినం

3. **పసుపు విప్లవం (Yellow Revolution)** – నూనెగింజలు ఉత్పత్తిని పెంచటం.
   - పసుపు విప్లవ పితామహుడు – **శ్యాంపిట్రోడా**
4. **ఎరుపు విప్లవం (Red Revolution)** – మాంసం, టమోటాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచటం
   - ఎరుపు విప్లవ పితామహుడు – **VISHAL TEWARI**
5. **గులాబి విప్లవం (Pink Revolution)** – ఫార్మా స్యూటికల్స్ మరియు రొయ్యలు, ఉల్లి ఉత్పత్తిని పెంచటం.
   - గులాబి విప్లవ పితామహుడు – **DURGESH PATEL**
6. **వెండి విప్లవం (Silver Revolution)** – కోడిగుడ్ల ఉత్పత్తిని పెంచటం



   - వెండి విప్లవ పితామహుడు – **INDIRA GANDHI**
7. **బూడిద విప్లవం (Grey Revolution)** – ఎరువులు, ఉన్ని ఉత్పత్తులను వృద్ధి చేయడం
8. **బంగారు విప్లవం (Golden Revolution)** – పండ్లు (ఆపిల్), హార్టీకల్చర్, తేనె ఉత్పత్తిని పెంచటం
   - బంగారు విప్లవ పితామహుడు – **NIRPAKH TUTEJ**
9. **నీలి విప్లవం (Blue Revolution)** – చేపల ఉత్పత్తిని పెంచటం
   - నీలి విప్లవ పితామహుడు – **DR.ARUN KRISHNAN**
10. **గుండ్రటి విప్లవం (Round Revolution)** – బంగాళాదుంపల ఉత్పత్తిని పెంచటం




☛ **గమనిక :** బంగాళదుంపకు పుట్టినిల్లు : **పెరూ**


RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph: 99850 95599

☛ గమనిక : **2000, జనవరి 28** న మొదటిసారిగా భారత ప్రభుత్వం **జాతీయ వ్యవసాయ విధానాన్ని** ప్రకటించింది. ఇందులో భాగంగా **పై 10 విప్లవాలన్నింటిని ఏకీకృతం** చేస్తూ **ఇంద్రధనస్సు విప్లవం (Rainbow Revolution)** ను ప్రవేశపెట్టింది. ఈ విప్లవంలో మిశ్రమ వ్యవసాయం కూడా ఒక భాగం.

11. **బంగారు నార విప్లవం (Goldenfibre Revolution)** – జనపనార (జూట్) ఉత్పత్తిని పెంచటం
    - బంగారు నార విప్లవ పితామహుడు – **NIRPAKH TUTEJ**
12. **ఆపరేషన్ గ్రీన్ గోల్డ్ (Operation Green Gold)** – వెదురు మొక్కల పెంపకం.
13. **గోధుమ విప్లవం (Brown Revolution)** – తోళ్ళు & మసాలా దినుసులు & కోకోనట్ ఉత్పత్తిని పెంచటం
    - గోధుమ విప్లవ పితామహుడు – **HIRLAL CHAUDRI**
14. **నలుపు విప్లవం/కృష్ణ విప్లవం (Black Revolution)** – క్రూడాయిల్ ఉత్పత్తిని పెంచటం.
15. **సస్య విప్లవం (Evergreen Revolution)** – పర్యావరణంనకు హాని కల్గకుండా ఉత్పాదకత, సంపద వృద్ధి.
16. **సిల్వర్ ఫైబర్ రివల్యూషన్ (Silverfibre Revolution)** – పత్తి (తెల్ల బంగారం) ఉత్పత్తి
17. **కాషాయ విప్లవం (Saffron Revolution)** – సోలార్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచటానికి
18. **ఆరెంజ్ విప్లవం (Orange Revolution)** – ఉద్యానవన పంటల ఉత్పత్తులు
19. **Food Chain Revolution** – To put a check on destroying food grains, vegetables & fruits

## ➡ పెంపకాలు (Cultures) :

1. సెరీ కల్చర్ – పట్టు పురుగుల పెంపకం
2. ఎపీ కల్చర్ – తేనెటీగల పెంపకం
3. పిసీ కల్చర్ – చేపల పెంపకం
4. లాక్ కల్చర్ – లక్క పురుగుల పెంపకం
5. క్రాబ్ కల్చర్ – పీతల పెంపకం
6. ప్రాన్ / ష్రింప్ కల్చర్ – రొయ్యల పెంపకం
7. పాడీఫాం పిసీ కల్చర్ – పంట పొలాలలో చేపల పెంపకం
8. హార్టి కల్చర్ – ఉద్యానవన మొక్కల పెంపకం
9. మోరీ కల్చర్ – మల్బరీ చెట్ల పెంపకం
10. వర్మీ కల్చర్ – వానపాముల పెంపకం
11. విటీ కల్చర్ – ద్రాక్షతోటల పెంపకం
12. టిష్యూ కల్చర్ – పరీక్షనాళికలో మొక్కల పెంపకం
13. మష్రూమ్ కల్చర్ – పుట్టగొడుగుల పెంపకం
14. మారీ కల్చర్ – ఉప్పునీటిలో జలచర జీవుల పెంపకం
15. ఒలెరీ కల్చర్ – కూరగాయల పెంపకం
16. సిల్వీ కల్చర్ – కలపనిచ్చే మొక్కల పెంపకం
17. ఫ్లోరీ కల్చర్ – పుష్పాలనిచ్చే మొక్కల పెంపకం
18. పోమీ కల్చర్ – పండ్లనిచ్చే మొక్కల పెంపకం
19. అగ్రికల్చర్ – వ్యవసాయం
20. పెరల్ కల్చర్ – ముత్యపు చిప్పల పెంపకం
21. సీవీడ్ కల్చర్ – సముద్రపు కలుపుమొక్కల పెంపకం
22. పిగ్గరీ – పందుల పెంపకం
23. పౌల్ట్రీ – కోళ్ళ పెంపకం
24. ఆర్బోరీ కల్చర్ – వృక్షాలు పెంపకం
25. అక్వా కల్చర్ – జలచర జీవుల పెంపకం
26. ఆల్గల్ కల్చర్ – శైవలాల పెంపకం



ఆక్వాకల్చర్



ఎపీ కల్చర్





మష్రూమ్ కల్చర్







## ➡ హరిత విప్లవం సత్ఫలితాలను పొందిన రాష్ట్రాలు :

1) పంజాబ్ 2) హర్యానా 3) ఉత్తరప్రదేశ్

- హరిత విప్లవం సత్ఫలితాలను ఇచ్చిన పంటలు 1) గోధుమ 2) వరి 3) మొక్కజొన్న 4) జొన్న
- హరిత విప్లవం వల్ల సత్ఫలితాలనిచ్చిన వాణిజ్య పంట – 1) వేరుశెనగ 2) పత్తి 3) చెరకు

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

- హరిత విప్లవం వల్ల అభివృద్ధి చెందిన కూరగాయల పంటలు - 1) బంగాళదుపం 2) క్యాబేజి 3) కాలిఫ్లవర్
- హరిత విప్లవం వల్ల దుష్ప్రభావాన్ని ఎదుర్కొన్న పంట : **పప్పు ధాన్యాలు**
- చాలా మంది ఆర్థిక వేత్తలు హరిత విప్లవాన్ని **రసాయనిక ఎరువుల విప్లవం, పురుగు మందుల విప్లవం** అని వ్యాఖ్యానించారు.
- హరిత విప్లవంలో భాగంగా రసాయనిక ఎరువులను ఎక్కువగా ఉపయోగించిన రాష్ట్రాలు : 1) ఆంధ్రప్రదేశ్ 2) పంజాబ్ 3) హర్యానా.

**జాతీయ వ్యవసాయ విధానం : 1993 మే 14.**

- 1990 దశకంలో వ్యవసాయరంగ వృద్ధిరేటును **2% - 3.5%** మధ్య ఉండేలా చూడాలి.
- వ్యవసాయాభివృద్ధికై భూగర్భ జల మట్టాన్ని పెంచుతూ నీటి పారుదల సౌకర్యాలను కల్పించాలి.
- వ్యవసాయంలో ఉత్పాదకతను పెంచి రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలను అభివృద్ధి చేయాలి.

**నూతన వ్యవసాయ విధానం : 2000 జూలై 28.**

- రెండు దశాబ్దాల కాలంలో వ్యవసాయ రంగ వృద్ధిరేటును **4%** సాధించాలి.
- అందుకై భూ సంస్కరణలను సక్రమంగా అమలు చేయాలి. లక్ష్యాలను సాధించాలి.
- కమతాల ఏర్పాటును లాభసాటిగా ఉండేలా ప్రతీ గ్రామంలో చర్యలు తీసుకోవాలి.
- ఒకే వ్యవస్థ ద్వారా పంటల భీమా సౌకర్యం రైతులకు కల్పించాలి.
- నూతన విత్తనాల కొరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి.
- భూమి, నీరు జీవ వైవిధ్యం దెబ్బతినకుండా వ్యవసాయ రంగంలో బయోటెక్నాలజీని తీసుకురావాలి.
- నూతన వ్యవసాయ విధానంలో భాగంగా **లూనిశ్రీ** మరియు **శ్రీ వరి** సాగు వంటి నూతన వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టారు.
- **లూనిశ్రీ, శ్రీవరి** సాగు అనేవి మెట్ట ప్రాంతాలలో నీటి ఎద్దడిని తట్టుకుని పెరిగే అల్పకాలపు వరి పంటలు.
- **2000** సం॥లో ప్రకటించిన నూతన వ్యవసాయ విధానాల లక్ష్యాలను సాధించుటకు **2004** లో ప్రభుత్వం **యం.ఎస్.స్వామి నాధన్** అధ్యక్షతన కమిటీని నియమించెను.
- ఈ కమిటీ భారత్‌లో వ్యవసాయాభివృద్ధికై 5 సూచనలు తెలిపెను.
  1. వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతూ మెట్ట ప్రాంత వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలి.
  2. **BNY** లో భాగంగా అదనంగా **10 మిలియన్ హెక్టార్లకు** నీటి సదుపాయం కల్పించాలి.
  3. వ్యవసాయ దారులకు పంట బీమాను కల్పిస్తూ వ్యవసాయ **నష్టభయ నిధిని** ఏర్పాటు చేయాలి.
  4. రైతులలో చైతన్యం తెస్తూ వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని, నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేయాలి.
  5. ఉత్పత్తి, వినియోగం, వాణిజ్యం దెబ్బతినకుండా ఈ మూడింటిని సమన్వయం పరుస్తూ అభివృద్ధి చేయలి.
- **యం.ఎస్.స్వామినాధన్** సూచించిన **5** సూచనలకు అప్పటి భారత ప్రధాని మరో రెండు సూచనలను జత చేసిన రెండు అంశాలు.
  1. విత్తన శుద్ధి, విత్తన నాణ్యత మరియు నూతన మొక్కల అభివృద్ధికై **బయోటెక్నాలజీ** మరియు **సైన్స్ అండ్ టెక్నాలజీ** ఉపయోగించాలి.
  2. ఇతర దేశాలలో ఉండే మేలైన జాతి **పశువులను** భారత్ పశువులతో సంకరం చేసి భారత్‌లో **పశుసంపద** పెంచాలి. అందుకై **సైన్స్ & టెక్నాలజీని** ఉపయోగించాలి.

## ➡ కమతాలు - వాటి స్వరూపం (Land Holding) :

- ఒక రైతు సేద్యం చేస్తున్న భూమిని కమతం అంటారు. కమత పరిమాణం ఎంతైనా ఉండవచ్చు.
- కమత పరిమాణాన్ని బట్టి కమతాలు **5 రకాలు**
  1. ఉపాంత కమతం : **1 హెక్టారు** కన్నా తక్కువ సేద్యపు భూమి
  2. చిన్న కమతం : **1 హెక్టారు నుండి 2 హెక్టార్లు** మధ్య సేదపు భూమి
  3. దిగువ మధ్య తరహా కమతం : **2 హెక్టార్లు నుండి 4 హెక్టార్లు** మధ్య గల సేద్యపు భూమి
  4. మధ్యతరహా కమతం : **4 హెక్టార్లు నుండి 10 హెక్టార్లు** మధ్య గల సేద్యపు భూమి
  5. పెద్ద కమతం : **10 హెక్టార్లు కన్నా ఎక్కువ సేద్యపు** భూమి గల కమతం
- ఉపాంత కమతాన్ని సేద్యము చేసే రైతును **ఉపాంత రైతు (లేదా) సన్నకారు రైతు** అంటారు. చిన్న కమతాన్ని సేద్యం చేస్తున్న రైతును **చిన్న రైతు** అంటారు.
- భారత్‌లో **1969** లో చిన్న మరియు సన్నకారు రైతుల అభివృద్ధి కొరకు **SFDA, MFAL** అనే పధకాలు ప్రారంభించారు.
- **SFDA - Small Farmers Development Agency** (చిన్న రైతుల అభివృద్ధి ఏజన్సీ)
- **MFAL - Marginal Farmers and Agricultural Labour** (ఉపాంత రైతుల వ్యవసాయ కూలీల పధకం)
- పెద్ద కమతాన్ని సేద్యం చేస్తున్న రైతును **పెద్ద రైతు** అంటారు.
- భారత్‌లో మొత్తం కమతాల సంఖ్య - **137.8 మి॥**
- **2010-11** కమతాల గణన ప్రకారం భారత సగటు రేటు కమత పరిమాణం **1.16 హెక్టార్లు** (3 ఎకరాలు)
- విభజన ఆంధ్రప్రదేశ్‌లో సగటు కమత పరిమాణం - **1.06 హెక్టార్లు.**

RIGHT CHOICE ACADEMY KHAMMAM HYDERABAD Ph: 8985095599

✤ మొత్తం కమతాల సంఖ్య- **76.21 లక్షలు**

✤ 1956లో సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం కమతాల సంఖ్య - **42.5 లక్షలు**

✤ సగటు కమతా - **2.43 హెక్టార్లు**

☛ **గమనిక :** తెలంగాణ సగటు కమత పరిమాణం - **1.11 హెక్టార్లు**

మొత్తం కమతాల సంఖ్య : **55.54 లక్షలు**

✤ ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకి కమతాల సంఖ్య పెరుగుతుంది.
సగటు కమత పరిమాణం తగ్గుతుంది.

***భారత్ మరియు ఆంధ్రప్రదేశ్‌లో కమతాలు మరియు వాటి సంఖ్య***

| | భారత్‌లో | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఉమ్మడి ఆంధ్ర |
|---|---|---|---|---|
| 1. ఉపాంత కమతాలు | 67% | 62% | 65.4% | 63.95% |
| 2. చిన్న కమతాలు | 18% | 23.9% | 20.9% | 22.15% |
| 3. దిగువ మధ్యతరహా కమతాలు | 10% | 10.8% | 10.44% | 10.62% |
| 4. మధ్యతరహా కమతాలు | 4.2% | 3% | 3% | 3% |
| 5. పెద్ద కమతం | 0.8% | 0.28% | 0.25% | 0.27% |

➡ **భారత్‌లో కమతాల సంఖ్య పెరగడానికి కారణాలు :**

1. జనాభా పెరుగుదల
2. భూమిపై మక్కువ ఎక్కువ కావటం
3. భూమి కల్గి వుండటం ఒక సాంఘిక హోదాగా భావించడం
4. వ్యవసాయంపై ఎక్కువ మంది ఆధారపడి జీవించటం.

✤ కమతాల విఘాతన అనగా ఒక రైతు వేరువేరు చోట వ్యవసాయ భూమి కలిగి ఉంటుంది.

✤ ప్రపంచంలో సగటు కమతా పరిమాణాలు ఎక్కువగా గల దేశాలు
1. ఆస్ట్రేలియా - 199.3 హెక్టార్లు 2. అమెరికా - 186.9 హెక్టార్లు 3. యు.కె - 70.2 హెక్టార్లు

✤ భారత్‌లో సగటు కమత పరిమాణం ఎక్కువగా గల రాష్ట్రాలు
1. నాగాలాండ్ - 5 హెక్టార్లు 2. పంజాబ్ - 3.77 హెక్టార్లు 3. రాజస్థాన్ - 3.07 హెక్టార్లు 4. హర్యానా - 2.25 హెక్టార్లు

✤ భారత్‌లో కమతాల విఘటన సమస్యను తగ్గించడానికి కొన్ని ప్రయత్నాలు

**1. లాభసాటి కమతాల ఏర్పాటు :**

✤ **1960-61** ధరలలో సంవత్సరానికి **రూ. 1200** ఆదాయాన్నిచ్చే లాభసాటి కమతంగా గుర్తించి రైతులకు అందజేయాలని నిర్ణయించారు.

✤ లాభసాటి కమతం అనగా 5 ఎకరాలు (కాని ఇది ఇండియాలో అమలులోనికి రాలేదు)

**2. కమతాల సమీకరణ :**

✤ ఒక రైతుకు వేరువేరు చోట ఉన్న వ్యవసాయ భూమిని సేకరించి కళాఖండంగా ఏక మొత్తంగా ఒకే చోట రైతుకు భూమికి ఇచ్చుటకై **1951** నుండి కమతాల సమీకరణ ఏర్పాటు చేస్తారు.

✤ **1991** నాటికి భారత్‌లో **49%** కమతాల సమీకరణ పూర్తవుతుంది.

✤ **మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, జమ్మూ & కాశ్మీర్** కమతాలు విజయవంతం కాగా **ఒడిషా, బీహార్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్** వంటి రాష్ట్రాలలో కమతాల సమీకరణం నామమాత్రం.

**3. సహకార వ్యవసాయం :**

✤ గ్రామంలోని రైతులందరూ వారి వ్యవసాయ భూములను ఒకే చోటుకు చేర్చి అందరూ కలిసి కట్టుగా వ్యవసాయాన్ని చేయడమే సహకార వ్యవసాయం.

✤ ప్రపంచంలో సహకార వ్యవసాయాన్ని అమలు చేసిన మొదటి దేశం - **జర్మనీ.** ప్రస్తుతం **ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, ఇటలీ, స్పెయిన్, డెన్మార్క్** వంటి దేశాలలో సైతం సహకార వ్యవసాయం అమలులో వుంది.

✤ భారత వ్యవసాయాభివృద్ధికి సహకార వ్యవసాయం ఉత్తమమైనదని
1. 1891లో జరిగిన నాగ్‌పూర్ సమావేశం. 2. 1926 రాయల్ కమీషన్, 3. 1928 గాంధీజీ, 4. 1949లో జె.సి. కూమరప్ప కమిటీ

➡ **సహకార వ్యవసాయ రకాలు :**

**1. సహకార మేలు రకపు వ్యవసాయం :**

✤ రైతులు ఎవరి వ్యవసాయ భూములలో వారి సేద్యం చేసుకుంటూ ప్రక్కవారికి సహకారం అందించటమే సహకార మేలు రకపు వ్యవసాయం.

RIGHT CHOICE ACADEMY KOTHAPET, HYDERABAD. Ph: 89850 95599

2. **సహకార కౌలు రకపు వ్యవసాయం :**

✤ కౌలు రైతులందరూ భూస్వాముల వద్ద భూమిని కౌలుకు తీసుకుని ఆ భూమిని అందరూ సమానంగా పంచుకుని సేద్యం చేయటమే కౌలు రకపు వ్యవసాయం.

3. **సహకార ఉమ్మడి వ్యవసాయం :**

✤ రైతులు తమ వ్యవసాయ భూమిని, పశువులను, వ్యవసాయ యంత్రాలను ఎన్నుకోబడిన వర్గాల వారికి అప్పగించి రైతులు సేద్యంలో పాల్గొనాలి. ఎన్నుకోబడిన వర్గం వారు సేద్యం చేయిస్తారు. పండిన పంటలో యజమానుల వాటాలను బట్టి పంపిణీ చేస్తారు.

4. **సహకార సామూహిక వ్యవసాయం :**

✤ రైతులు తమ వ్యవసాయ భూములను, పశువులను శాశ్వత సంఘానికి అప్పగించి పండిన పంటను తమ భూమి యొక్క వాటాను బట్టి అందరూ సమానంగా పంచుకుంటారు.

✤ రైతులు వేతనంపై నియమించబడి వ్యవసాయ పనులలో పాల్గొంటారు.

✤ భారత్‌లో సహకార ఉమ్మడి వ్యవసాయం ఉత్తమమైన మార్గమని అమలు చేసారు.

✤ భారత్‌లో 2.41 లక్షల మంది రైతులు 8,819 సహకార వ్యవసాయ సంఘాలుగా ఏర్పడి 4.75 లక్షల ఎకరాలలో సహకార ఉమ్మడి వ్యవసాయాన్ని చేశారు.

✤ ఇది మొత్తం భారత భూభాగంలో **0.4%** మాత్రమే

✤ భారత్‌లో సహకార ఉమ్మడి వ్యవసాయం విఫలం కావడానికి ప్రధాన కారణం

1) భూస్వాములు వ్యతిరేకత 2) రాజకీయ ఇచ్ఛ లేకపోవడం 3) నిరక్షరాస్యత

## ➡ వ్యవసాయ మార్కెట్ :

✤ **1937** లో వ్యవసాయం ఉత్పత్తుల నాణ్యతను తెలియజేయడానికి **AGMARK** ప్రవేశపెట్టారు.

✤ **1957** లో రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే ఉద్దేశ్యంతో **Market Marketing Federation** సంస్థను ఏర్పాటు చేశారు.

✤ 1958లో జాతీయ స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే ఉద్దేశ్యంతో **NAFED (National Agriculture Co-operative Marketing Federation of India)** సంస్థను స్థాపించారు.

✤ **1963** లో వ్యవసాయ ధరలపై అధ్యయనం చేయటానికి **ఎల్.కె.ఝా కమిటీని** నియమించారు.

✤ **1965** లో దేశ స్థాయిలో ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి భద్రపరచడానికి **FCI (భారత ఆహార సంస్థ)**ను ఏర్పాటు చేశారు.

✤ **1966-67** నుండి మనదేశంలో **"కనీస మద్దతు ధర"** ను ప్రవేశపెట్టారు.

✤ 1987 లో **TRIFED (Tribal Co-operative Marketing Development Federation of India)** ను ఏర్పాటు చేశారు.

✤ **TRIFED యొక్క ఉద్దేశ్యం** : గిరిజన ప్రాంతాలలో వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయటం.

## ➡ ధరల విధానం :

1. **కనీస మద్దతు ధర (MSP- Minimum support Price - 1996) :**

✤ రైతు పంట వేయటానికి ముందే ప్రభుత్వం ప్రకటించే ధరను **కనీస మద్దతు** ధర అంటారు.

✤ రైతులు ఎంత పంట పండించిన ప్రభుత్వం తాను కొనుగోలు చేయటానికి ఇవ్వజూపిన ధర.

✤ కనీస మద్దతు ధరను వ్యవసాయ వ్యయాల ధరల కమీషన్ **ACPC (1985)** నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంది. **ACPC - Agriculture Cost & Price Commission**

✤ ప్రస్తుతం **26 రకాల పెద్ద** పంటలకు కనీస మద్దతు ధర ఇస్తున్నారు.

2. **సేకరణ ధర (Procurment Price / Collective Price)**

✤ ఆహార ధాన్యాలను రైతుల నుండి సేకరించడానికి **ప్రభుత్వ ఏజన్సీలు** (FCI) చెల్లించే ధరనే **సేకరణ/లెవీ/ప్రొక్యూర్‌మెంట్ ధర** అంటారు.

✤ సేకరణ ధర సాధారణంగా మార్కెట్ ధర కన్నా తక్కువ, కనీస మద్దతు ధర (MSP) కన్నా ఎక్కువ ఉంటుంది.

☛ **గమనిక** : పంటను ప్రభుత్వం రైతుల వద్ద నుండి సేకరించేటప్పుడు చెల్లించే ధరనే సేకరణ ధర అంటారు.

3. **జారీ ధర (Issue Price)**

✤ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే ఆహార ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ ధరకైతే అందిస్తుందో దానిని జారీ ధర అంటారు. అనగా ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం భరించే సబ్సిడీ.

4. **పాలిత ధర (Administral Price)**

✤ ప్రభుత్వ రంగ సంస్థల ఉత్పత్తులకు నిర్ణంచే ధరను **పాలిత ధర** అంటారు. ఇది వ్యవసాయ రంగానికి వర్తించదు.
**ఉదా** : పెట్రోల్, డీజిల్ మొదలయినవి.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph : 98850 95599

# భూసంస్కరణలు (Land Reforms)

- ✤ వ్యవసాయరంగంలో ఉత్పాదకత పెంచేందుకు అవసరమయిన మార్పులు తీసుకురావడమే భూ సంస్కరణలు
- ✤ **UNO నిర్వచనం :** కౌలుదారులు, ఉపాంత రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాల దృష్ట్యా భూమిని పునఃపంపిణీ చేయడమే భూ సంస్కరణలు.
- ✤ **ప్రణాళిక సంఘం :** వ్యవసాయాభివృద్ధి కోసం భూమి మీద చేపట్టే ఏ సంస్కరణలైనా భూ సంస్కరణలే
- ✤ భూ సంస్కరణల నినాదం : **"దున్నేవాడికే భూమి హక్కు కల్పించడం."**
- ✤ భూ సంస్కరణల లక్ష్యం : **"సాంఘిక న్యాయం"**
- ✤ 1949లో కుమారప్ప సిఫార్సు ఆధారంగా తీసుకోబడిన చర్యలు :

  భూ సంస్కరణలు 3 రకాలు : 1) మధ్యవర్తుల తొలగింపు కార్యక్రమం 2) కౌలు సంస్కరణలు 3) కమతాల గరిష్ట పరిమితి

## I. మధ్యవర్తుల తొలగింపు కార్యక్రమం :

- ✤ స్వాతంత్రానంతరం మధ్యవర్తులను తొలగించాలనే ఉద్దేశ్యంతో **1948** లో **మధ్యవర్తుల తొలగింపు చట్టం** చేశారు. **1960** నాటికి దేశమంతటా మధ్యవర్తులను తొలగించుట వల్ల **2 కోట్ల మంది కౌలుదారులు భూమికి** యజమానులయ్యారు.

### 1. జమిందారీ / శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతి :

- ✤ జమిందారీ పద్ధతిని **1793** బ్రిటీష్ గవర్నర్ జనరల్ **కారన్‌వాలీస్** ప్రవేశపెట్టెను.
- ✤ దీని రూపకర్త - **సర్ జాన్‌షోర్**
- ✤ దీనిని ప్రారంభంలో **బెంగాల్, బీహార్, ఒడిశా** లలో ప్రవేశపెట్టినారు.
- ✤ మొత్తం సేద్యపు విస్తీర్ణంలో **జమిందారీ పద్ధతి క్రింద 57%** భూమి సేద్యం జరిగేది.
- ✤ భూమి శిస్తు **20 నుండి 30 సం**।। కాలానికి నిర్ణయించి దానిని వసూలు చేయటానికి వేలం పాట ద్వారా జమిందార్లను నియమించారు. రైతులు సకాలంలో భూమిశిస్తు చెల్లించకపోతే వారి భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోనేవారు.

  **ప్రభుత్వం → జమిందారులు → మధ్యవర్తులు → ప్రజలు**

### 2. మహల్వారీ పద్ధతి :

- ✤ మహల్వారీ పద్ధతి అనగా **గ్రామ పెద్ద** అని అర్థం. (మహల్ అనగా గ్రామం)
- ✤ ముస్లిం సాంప్రదాలకనుగుణంగా దీనిని **1833** లో బ్రిటీష్ గవర్నర్ **జనరల్ విలియం బెంటింక్ కాలంలో ఆగ్రా, అయోధ్య, పంజాబ్‌లో** ప్రవేశపెట్టారు.
- ✤ రూపకర్త - **R.M.Bird**
- ✤ ఆ కుటుంబ సమూహాల పెద్ద భూమిశిస్తు వసూలు చేసి, ప్రభుతానికి చెల్లించి కొంత కమీషన్ పొందుతాడు (5%)
- ✤ మొత్తం సేద్యం భూమిలో **5%** ఈ విధానంలో ఉండేది. ✤ గ్రామంలో భూమి చిన్న, చిన్న కుటుంబాల ఆధీనంలో ఉండేది.

### 3. రైత్వారీ పద్ధతి :

- ✤ **1792** మద్రాస్ రాష్ట్రంలో సేలం జిల్లా ప్రాంతంలో **'కెప్టెన్ రీడ్'** ప్రవేశపెట్టారు. **1820 లో థామస్ మన్రో** భారతదేశంలో ప్రవేశ పెట్టాడు.
- ✤ రైతులే నేరుగా ప్రభుత్వానికి శిస్తు చెల్లించే వ్యవస్థ **రైత్వారీ పద్ధతి.**
- ✤ దీనిని **1792** లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ **లార్డ్ హేస్టింగ్** కాలంలో **మద్రాస్, ముంబాయి** ప్రాంతంలో ప్రవేశపెట్టారు.
- ✤ రూపకర్త - **థామస్ మన్రో** మరియు **కల్నల్ రీడ్.**
- ✤ మొత్తం సేద్యపు విస్తీర్ణంలో **38%** భూమి రైత్వారీ పద్ధతి క్రింద సేద్యం జరిగింది.

## II. కౌలు సంస్కరణలు :

కౌలుదార్లు **3** రకాలు

- ✤ 1) జిరాయితీ హక్కులున్న కౌలుదారులు/ శాశ్వత కౌలుదారులు 2) ఉపకౌలుదారులు 3) ఏ హక్కులు లేని కౌలుదారులు

**1) జిరాయితీ హక్కులున్న కౌలుదారులు :** వీరినే **శాశ్వత కౌలుదార్లు** అని అంటారు. వీరు ఇంచుమించు యజమానిలాగా ఉంటారు. భూస్వాముల వద్ద పెద్ద మొత్తంలో భూమిని కౌలుకి తీసుకొని సేద్యం చేస్తారు. కౌలు సక్రమంగా చెల్లిస్తున్నంత కాలం ఇతనిని తొలగించే అధికారం భూస్వామికి లేదు.

**2) ఉపకౌలుదారులు :** కౌలుదార్ల వద్ద కౌలుకు తీసుకొని సేద్యం చేసే వారికి **ఉపకౌలుదార్లు** అని అంటారు.

**3) ఏ హక్కులు లేని కౌలుదారులు :** నోటిమాట ద్వారా కౌలుకు తీసుకొని సేద్యం చేసేవారికి ఎలాంటి హక్కులు లేని కౌలుదార్లు అంటారు.

- ✤ వీరిలో 2,3 వర్గాల వారికి ఎలాంటి రక్షణా ఉండదు.
- ✤ కౌలుదార్లు సమస్యలు పరిష్కరించేందుకు 3 రకాల సంస్కరణలు చేపట్టారు (1956)

  ఎ) కౌలు పరిమాణం బి) కౌలు భద్రత/కాలపరిమితి సి) కౌలుదార్లకు యాజమాన్య హక్కు కల్పించడం

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. PH: 89850 95599

**ఎ) కౌలు పరిమాణం**

✾ మొత్తం పంట ఉత్పత్తిలో కౌలు పరిమాణం 1/4 - 1/5 (20,25% మించి ఉండరాదని ప్రణాళిక సంఘం సూచనకు అనుగుణంగా చట్టం చేశారు)

1. అసోం, కర్ణాటక, మణిపూర్, త్రిపుర 1/5 నుండి 1/4
2. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ 1/6 నుండి 1/4
3. ఒడిషా, బీహార్ 1/4
4. కేరళ 1/4
5. పశ్చిమ బంగా, హర్యానా, జమ్మూ& కాశ్మీర్- 1/3
6. తమిళనాడు - 1/3
7. ఆంధ్రప్రదేశ్ - 1/4, 1/5 **ఉదా :** మాగాణి భూమి 1/4 (లేదా) 25%, మెట్టభూమి 1/5 (లేదా) 20%

**బి) కౌలు భద్రత :**

✾ కౌలుదారుడు సకాలంలో శిస్తు చెల్లిస్తున్నంత కాలం తొలగించే వీలు లేకుండా చట్టాలు చేశారు.

✾ అయితే సొంత సేద్యానికి కౌలు దారుడి నుండి భూమి తీసుకోవచ్చు.

**సి) కౌలుదార్లకు యాజమాన్యపు హక్కులు కల్పించటం :**

✾ భూ సంస్కరణల ప్రధాన ఉద్దేశం : **దున్నేవాడికి భూమినందించుట.**

✾ భూస్వామి భూమిని అమ్మేటపుడు మొదటి ప్రాధాన్యత కౌలుదారుడికి ఇవ్వాలి. కావున భూమికి కౌలుదారుడు కొనుగోలుపై చేస్తే యాజమాన్యపు హక్కు పొందుతాడు.

✾ కౌలుదారుడు భూమిపై యాజమాన్యపు పొందే చట్టాలు చేశారు.

✾ **పశ్చిమబంగా** ప్రభుత్వం కౌలుదార్లకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించింది. అయితే **ఆంధ్రప్రదేశ్**లో ఇది అమలు కాలేదు.

✾ వ్యాప్తంగా **6 మిలియన్ 32 లక్షల** హెక్టార్ల భూమిపై **12.4 మిలియన్ కౌలుదార్ల** కు **యాజమాన్య హక్కులు** సంక్రమించాయి.

## III. కమతాల గరిష్ట పరిమితి :

✤ దేశంలో భూ గరిష్ట పరిమితి చట్టం అమలుచేసిన తొలి రాష్ట్రం : **కేరళ**

✤ ఆంధ్రప్రదేశ్‌లో భూగరిష్ట పరిమితి చట్టం **1973** లో చేయబడి **1975** జనవరి 1న అమల్లోకి వచ్చింది. ఇది 4 రకాలు :

**ఎ) గరిష్ట పరిమితి :**

✾ సం॥కు ఒకే పంట పండే భూమికి గరిష్ట పరిమితి **27 ఎకరాలు.**

✾ నీటిపారుదల సౌకర్యాలు ఉండి సం॥కు రెండు పంటలు పండే భూమికి గరిష్ట పరిమితి 18 ఎకరాలు.

✾ మెట్టభూముల గరిష్ట పరిమితి : **54 ఎకరాలు.**

✾ ఇసుక నేలలు విషయంలో మెట్టభూముల గరిష్ట పరిమితి **54 ఎకరాలు** మించివచ్చు.

**బి) గరిష్ట పరిమితి వర్తించే యూనిట్ :**

✾ ఒక కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొని గరిష్ట పరిమితి నిర్ణయిస్తారు. కుటుంబంలోని ఐదుగురు సభ్యులు కలిసి ఒక యూనిట్‌గా నిర్ణయిస్తారు. (భార్య, భర్త అవివాహిత సంతానం)

✾ కుటుంబ సభ్యులు 5 గురిని మించితే ప్రతి సభ్యునికి 1/5 వంతు చొప్పున పరిమితి పెంచవచ్చు.

**సి) మిగులు భూమి పంపిణీ :** భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రాధన్యమివ్వాలి. దీనిలో **ఎస్.సి, ఎస్.టి.లకు** ప్రాధాన్యత ఇవ్వాలి.

**డి) మినహాయింపులు :**

✾ టీ,కాఫీ, రబ్బరు తోట పంటలకు వర్తించదు. ✾ సహకార వ్యవసాయ క్షేత్రాలు ✾ మత - విద్య ట్రస్టుల భూములు

✾ పంచదార పరిశ్రమ ఆధీనంలో ఉన్న చెరకు పండించే భూములకు మినహాయింపు ఇచ్చారు.

✾ దేశంలో భూసంస్కరణలు అన్నింటిలోకి అమల్లో ముందున్న రాష్ట్రాలు

1) పంజాబ్ 2) హర్యానా 3) మధ్యప్రదేశ్ 4) ఉత్తరప్రదేశ్ 5) పశ్చిమబంగ

## IV. కమతాల సమీకరణ :

✤ చిన్న కమతాల వల్ల ఏర్పడే సమస్యల పరిష్కారానికి ఇదొక మార్గం.

✤ ఒక వ్యక్తికి వేర్వేరు ప్రదేశాల్లో ఉన్న భూమిని ఏకఖండంగా ఒక దగ్గరకు సమీకరించుటయే కమతాలు సమీకరణ

✤ దీనిని రైతులు స్వచ్ఛందంగా / ప్రభుత్వం జ్యోకంతో చేయవచ్చు.

✤ భారత్‌లో కమతాలు సమీకరణ **1951-52** లో ప్రారంభం అయింది.

✤ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో కమతాల సమీకరణ కార్యక్రమం పూర్తయింది.

### ➡ భూసంస్కరణల అమలులో వైఫల్యానికి గల కారణాలు :

✤ రాజకీయ సంకల్పం కొరత ✤ పేద వర్గం నుండి ఒత్తిడి లేకపోవడం ✤ కోర్టుల జ్యోకం

✤ ఉద్యోగి బృందం భూస్వాములకు సహకరించుట ✤ భూమి రికార్డులు సక్రమంగా లేకపోవడం ✤ పరిపాలన యంత్రాంగం కొరత.

RIGHT CHOICE ACADEMY KHAMMAM HYDERABAD. Ph : 8985095599

# 7 పారిశ్రామిక రంగం (INDUSTRIAL SECTOR)

- పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనుసరించే వ్యూహం లేదా పద్ధతినే **పారిశ్రామిక విధానం** అంటారు. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక విధానాలను ప్రకటించింది.
- పారిశ్రామిక తీర్మానాలను అమలు చేయడానికి ప్రధాన కారణం బ్రిటిష్ పాలనలో కుటీర పరిశ్రమలు నాశనమవడం, భారీ పరిశ్రమలు అభివృద్ధి చెందకపోవడం.
- దేశంలో పారిశ్రామిక తీర్మానాలు **1948, 1956, 1973, 1977, 1986, 1991** లలో ప్రకటించారు.
- దేశంలో మొదటి పారిశ్రామిక తీర్మానాన్ని 1948 ఏప్రిల్ 6 న ప్రకటించారు. (అప్పటి పరిశ్రమల శాఖా **మంత్రి శ్యాంప్రసాద్ ముఖర్జీ**)

## పారిశ్రామిక తీర్మానాలు (INDUSTRIAL POLICY) :

- ప్రస్తుతం పరిశ్రమలకు సంబంధించి ఎలాంటి పరిశ్రమలు స్థాపించాలి. అందులో ఎవరు పెట్టుబడులు పెట్టాలి, పరిశ్రమలను ఏ ప్రాంతంలో ఏర్పాటుచేయాలి అనే అంశానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని **పారిశ్రామిక తీర్మానం** అంటారు.

### 1. 1948 మొదటి పారిశ్రామిక తీర్మానం :

- అప్పటి పరిశ్రమల మంత్రి **ఎస్.పి.ముఖర్జీ 1948 ఏప్రిల్ 06న** మొదటి పారిశ్రామిక తీర్మానాన్ని ప్రకటించారు.
- భారత ఆర్థిక వ్యవస్థను **"మిశ్రమ ఆర్థిక వ్యవస్థ"**గా పేర్కొని పరిశ్రమలను ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో స్థాపించడం.
- ఈ తీర్మానంలో పరిశ్రమలకు 4 రకాలుగా వర్గీకరించారు.

  1) ప్రభుత్వ పరిశ్రమలు 2) మిశ్రమ పరిశ్రమలు 3) ప్రభుత్వ నియంత్రణలో ఉండే పరిశ్రమలు 4) ప్రైవేట్ పరిశ్రమలు

  **1) ప్రభుత్వ పరిశ్రమలు : ఉదా :** ఆయుధాలు, అణుశక్తి, రైల్వేలు మొదలగునవి

  **2) మిశ్రమ పరిశ్రమలు :**

  **ఉదా :** ఇనుము, ఉక్కు, బొగ్గు కర్మాగారాలు, విమానాల తయారీ, నౌకా తయారీ, టెలిఫోన్ పరికరాల తయారీ, ఖనిజ నూనెలు

  **3) ప్రభుత్వ నియంత్రణలో ఉండే పరిశ్రమలు : ఉదా :** పంచదార పరిశ్రమ, కాగితం, ఎరువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు

  **4) ప్రైవేట్ పరిశ్రమలు :** మిశ్రమ రంగంలో ప్రైవేట్ పరిశ్రమలను ప్రభుత్వం 10 సం॥ తర్వాత జాతీయం చేస్తుంది.

### 2. 1956 : రెండవ పారిశ్రామిక తీర్మానం :

- **1956 ఏప్రిల్ 30న** రెండవ పారిశ్రామిక తీర్మానం ప్రకటించారు.
- ప్రభుత్వరంగానికి (సామ్యవాద సమాజ స్థానం) అధిక ప్రాధాన్యత ఇస్తూ భారీ, కీలక పరిశ్రమలను ప్రభుత్వ రంగంలోనే స్థాపించటం, కావున దీనిని **"ఆర్థిక రాజ్యాంగం"**గా పిలుస్తారు.
- ఈ తీర్మానంను 3 జాబితాలుగా ప్రకటించారు.

  1) **జాబితా ఎ** : 17 పరిశ్రమలు 2) **జాబితా బి** : 12 పరిశ్రమలు 3) **జాబితా సి** : ప్రైవేట్ పరిశ్రమలు

  1) **జాబితా ఎ** : జాబితా-ఎలో 17 పరిశ్రమలు కలవు. వీటిని అభివృద్ధిచేసే బాధ్యత ప్రభుత్వానిదే.
  **ఉదా :** ఆయుధాలు, అణుశక్తి, రైల్వేలు, ఇనుము, బొగ్గు, విమానం, నౌక, టెలిఫోన్ మొదలగునవి.

  2) **జాబితా బి** : ఇందులో 12 పరిశ్రమలు ఇవి ప్రభుత్వ నిబంధనలతో నడిచేవి.
  **ఉదా :** పంచదార, కాగితం, ఎరువులు మొదలగునవి.

  3) **జాబితా సి** : ఎ,బి జాబితాలో ఉన్న పరిశ్రమలు పోను మిగిలిన పరిశ్రమలను ప్రైవేట్ రంగానికి వదిలేశారు.

### 3. మూడవ పారిశ్రామిక తీర్మానం :

- ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగాలు **"సంయుక్తం"**గా కొన్ని రకాల పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- **ఆర్.సి.దత్ కమిటీ సిఫార్సు** ఆధారంగా **"సంయుక్త రంగం"** అనే భావనను ప్రవేశపెట్టారు.

### 4. 1977 జనతా పారిశ్రామిక తీర్మానం :

- ఈ తీర్మానం **జనతా ప్రభుత్వ** ప్రవేశపెట్టింది. (ప్రధానమంత్రి : **మొరార్జీ దేశాయ్**)
- ఇది చిన్న తరహా పరిశ్రమలు, చేతి వృత్తుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చింది.
- ఈ తీర్మానం సూచనల మేరకు మన దేశంలో **నిరంతర ప్రణాళికలను** ప్రవేశపెట్టారు.
- **లఘు/ సూక్ష్మ** (Tiny) అను పదాన్ని ప్రవేశపెట్టింది.
- 1 లక్ష కంటే తక్కువ పెట్టుబడి కలిగిన పరిశ్రమలను **లఘు పరిశ్రమలు** అంటారు.
  - 1977 - 1 లక్ష పెట్టుబడి
  - 1980 - 2 లక్షల పెట్టుబడి
  - 1991 - 5 లక్షల పెట్టుబడి
  - 1997 - 25 లక్షలు (ప్రస్తుతం)

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD, PH : 89850 95599

**5. 1980- పారిశ్రామిక తీర్మానం :**

✤ దీనిని **శ్రీమతి ఇందిరాగాంధీ** ప్రకటించింది. ప్రభుత్వ రంగానికి ప్రాధాన్యత ఇచ్చిన **రెండవ పారిశ్రామిక తీర్మానం.**

✤ లఘు పరిశ్రమలు పెట్టుబడిని **1 లక్ష నుంచి 2 లక్షలకు** పెంచడం జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చింది.

**6. 1985 పారిశ్రామిక తీర్మానం :**

✤ దీనిని **రాజీవ్ గాంధీ** ప్రారంభించారు. దీనిని పాక్షికంగా ప్రవేశపెట్టారు. (L=సరళీకరణ, P=ప్రైవేటీకరణ, G=ప్రపంచీకరణ)

**7. 1991 - నూతన పారిశ్రామిక తీర్మానం (New Industrial Policy) :**

✤ దీనిని LPG నమూనా అంటారు. 1991 జూలై 24న ప్రవేశపెట్టారు. ప్రైవేట్ రంగానికి ప్రాధాన్యత

✤ ఈ తీర్మానంలో **"ఆర్థిక సంస్కరణలు"** ప్రారంభం అయ్యాయి.

1) లైసెన్సింగ్ విధానం రద్దు (5 పరిశ్రమలకు లైసెన్స్ అవసరం) ఉదా: ఆల్కహాల్, పొగాకు ఉత్పత్తులు, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, హానికర రసాయనాలు

2) విదేశీ పెట్టుబడులకు స్వేచ్ఛ (51%) 3) నమూనా

4) స్థల నిర్ణయంలో స్వేచ్ఛ (10 లక్షల జనాభా దాటితే 25 కి.మీ. దాటి పరిశ్రమల స్థాపన)

5) MRTP చట్టం (Monopoly Restrictive Trade & Practice (ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం)

✤ MRTP ACT : **1969** ✤ MRTP ACT అమలు : **1970** ✤ MRTP ACT రద్దు : **1991**

✤ **2002 రాఘవన్ కమిటీ సిఫారసు** ఆధారంగా **CCI** ని ప్రవేశపెట్టారు. **(Competition commission of India)** పోటీ విధాన చర్య.

✤ **2015 ఏప్రిల్ 1న 2015-20 వాణిజ్య** విధానాన్ని కేంద్ర మంత్రి **నిర్మలా సీతారామన్** ప్రకటించారు.

✤ వస్తు, సేవల ఎగుమతులను **2020 నాటికి 900 బిలియన్ డాలర్లకు** చేర్చాలన్నది దీని లక్ష్యం. ఇవి **2013-14** లో **465.9 బిలియన్ డాలర్లుగా** ఉన్నాయి.

## పారిశ్రామికోత్పత్తి సూచీ (Index of Industrial Production-IIP) :

✤ పారిశ్రామిక ఉత్పత్తి ధోరణులను తెలిపేందుకు ఉపయోగించే సూచీని **"పారిశ్రామికోత్పత్తి సూచీ"** అంటారు.

✤ దీన్ని 1951 నుంచి క్రమం తప్పకుండా నెలవారీగా ప్రచురిస్తున్నారు. ✤ ఈ సూచీని మొదట 1937లో ప్రారంభించారు.

✤ పారిశ్రామిక ఉత్పత్తి సూచిక పరిశ్రమకు సంబంధించిన **మైనింగ్, తయారీ, విద్యుచ్ఛక్తి** అనే మూడు మూలకాలను కలిగి ఉంటుంది.

✤ పారిశ్రామికోత్పత్తి సూచీని కొలిచేందుకు ఉపయోగించే ప్రాతిపదిక సంవత్సరాన్ని (1993-94)ను (20004-05)కు మార్చారు.

✤ 1993-94లో IIP లో 543 వస్తువులుండగా 2004-05లో ఆధారిత సూచీలో వీటిని 682 వస్తువులకు పెంచారు.

✤ 2008-09వ సం॥లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం వల్ల వృద్ధిరేటు మందగించింది.

✤ పారిశ్రామికరంగం 2009-10 మరియు 2010-11లో అతి తక్కువ వృద్ధిరేటు అయిన 5.3% నుంచి 8.2%కు పెరిగింది.

✤ 2009-10 మరియు 2010-11 లో పెరిగిన పారిశ్రామిక వృద్ధిరేటు 2011-12 నుంచి తగ్గటం ప్రారంభించింది.

✤ 2013-14 సం॥ వరకు పారిశ్రామిక వృద్ధిరేటు ఇంకా తగ్గిపోయి -0.1% గా ఉంది.

✤ పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (IIP) ఆధారంగా 2017-18 ఏప్రిల్-నవంబర్‌లో పారిశ్రామికరంగ వృద్ధిరేటు కేవలం 3.2 శాతంగా నమోదు అయింది. 2016-17లో 4.6 శాతంగా ఉండేది. 2017-18లో మైనింగ్ రంగం 3.0%, తయారీ రంగం 8.1%, విద్యుత్ 5.2% వృద్ధిని సాధించాయి. గత సంవత్సరంలో (2016-17)లో మైనింగ్‌లో 5.3%, తయారీ రంగం 4.4%, విద్యుత్ 5.8% వృద్ధిని సాధించాయి.

## సూక్ష్మ, చిన్న, మాధ్యమ పరిశ్రమల అభివృద్ధి చట్టం - 2006

✤ భారతదేశ ప్రభుత్వం 2006 సం॥లో మాధ్యమతరహా పరిశ్రమలను, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలతో అనుసంధానం చేసి కొత్త సూక్ష్మ, చిన్న, మాధ్యమ పరిశ్రమ అభివృద్ధి చట్టం-2006ను తెచ్చింది.

✤ ఈ చట్టం ప్రకారం మూడంతస్తుల వ్యవస్థ ఉన్న వ్యాపార సంస్థకు చట్టబద్ధత కల్పించడం జరిగింది.

**సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం 2006 లోని ముఖ్య లక్షణాలు :**

✤ ఉత్పత్తి, సేవా రంగాలతో కూడిన **"వ్యవస్థాపన"** భావనను గుర్తించడానికి ఇది ప్రప్రథమంగా చట్టబద్ధమైన చట్టాన్ని సమకూరుస్తుంది. ఈ పరిశ్రమలను సూక్ష్మ, చిన్న, మధ్యతరహా అని మూడంచెలుగా సంఘటితం చేస్తుంది.

✤ ఈ చట్టం ప్రకారం, పరిశ్రమలను స్థూలంగా

1. ఉత్పత్తి తయారీ 2. సేవలు సమకూర్చడం/అందించడంలో నిమగ్నమై ఉన్న పరిశ్రమలనూ వర్గీకరించడమైంది.

✤ ఈ రెండు వర్గాలను తిరిగి (తయారీ/ఉత్పత్తి సంస్థలయితే) ప్లాంటు, యంత్ర సామగ్రిలో పెట్టుబడి (సేవలు సమకూర్చే/అందించే సంస్థలయితే) యంత్ర పరికరాలలో పెట్టుబడి మీద సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలుగా వర్గీకరించడమైంది.

**పరిశ్రమల వర్గీకరణ :** పరిశ్రమలను స్థూలంగా కింది విధంగా విభజించడమైంది.

1. ఏదయినా - పరిశ్రమకు సంబంధించిన వస్తువుల తయారీ / ఉత్పత్తిలో నిమగ్నమైన పరిశ్రమలు.

LIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 8985095599

2. సేవలు సమకూర్చడం/అందించడంలో నిమగ్నమైన పరిశ్రమలు.

ఎ) **తయారీ పరిశ్రమలు :** (భూమి, భవనాలు మినహాయించి) ప్లాంటు, యంత్రసామగ్రిలో పెట్టుబడి రూపంలో నిర్వచించడమైంది. వీటిని తిరిగి కింది విధంగా వర్గీకరించడమైంది.

- **సూక్ష్మ పరిశ్రమలు :** రూ. 25 లక్షల వరకు పెట్టుబడి.
- **చిన్న తరహా పరిశ్రమలు :** రూ. 25 లక్షల నుంచి రూ. 5 కోట్ల వరకు పెట్టుబడి.
- **మధ్యతరహా పరిశ్రమలు :** రూ. 5 కోట్ల నుంచి రూ. 10 కోట్ల వరకు పెట్టుబడి.

బి) **సేవా పరిశ్రమలు :** పరికరాలలో పెట్టుబడి పరంగా నిర్మించడమైంది. వీటిని తిరిగి కింది విధంగా వర్గీకరించడమైంది.

- **సూక్ష్మ పరిశ్రమలు :** రూ. 10 లక్షల వరకు పెట్టుబడి.
- **చిన్నతరహా పరిశ్రమలు :** రూ. 10 లక్షలకు మించి రూ. 2 కోట్ల వరకు పెట్టుబడి.
- **మధ్యతరహా పరిశ్రమలు :** రూ. 2 కోట్లకు మించి రూ. 5 కోట్ల వరకు పెట్టుబడి.

## నూతన కంపెనీల చట్టం-2013

- 1956ను పూర్తిగా కొత్త హంగులతో రూపొందించడానికి పార్లమెంటులో ఆమోదం పొందిన కంపెనీ చట్టం 1956ను కంపెనీల చట్టం 2013గా ఆచరణలోకి తీసుకువచ్చారు. ఇది 2013 ఆగస్టు 30 మండి అమలులోకి వచ్చింది.
- ఈ కంపెనీల చట్టంలో 470 సెక్షన్లు కలిగి ఉండి 29 చాప్టర్లుగా, 7 షెడ్యూళ్లుగా విభజించారు. 2013 కంపెనీల చట్టం అమలులోకి రావడం వలన 1956 చట్టం రద్దు పరిచారు.
- 2013 కంపెనీ చట్టం ద్వారా ఏక వ్యక్తి కంపెనీ (One Person Company) అనే పదాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.
- ప్రైవేట్ కంపెనీలు గరిష్టంగా కలిగి ఉండవలసిన సభ్యుల సంఖ్య 50 నుండి 200 వరకు పెంచడం జరిగింది.
- సంస్థ ఏర్పడిన 18 నెలలలోపుగా వార్షిక సాధారణ సమావేశాన్ని నిర్వహించాలనే నిబంధన సవరించి 9 నెలలకు కుదించారు.
- 1956 చట్టం ప్రకారం నెలకొల్పబడిన **"నేషనల్ అడ్వయిజరీ కమిటీ ఆన్ అకౌంట్స్ స్టాండర్స్" (NACAS)** ను కంపెనీలు చట్టం 2013 ప్రకారం **"నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ" (NFRA)** గా పేరును మార్చడమైనది.
- కంపెనీల చట్టం 2013లో సెక్షన్ 149 ప్రకారం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లలో ఒకరు తప్పనిసరిగా స్త్రీ అయి ఉండాలి.
- కంపెనీల చట్టం 2013 ప్రకారం ప్రతి కంపెనీలో ఉండవలసిన గరిష్ట డైరెక్టర్ల సంఖ్యను 12 నుండి 15 కు పెంచారు. అలాగే ఒక డైరెక్టర్ గరిష్టంగా 20 కంపెనీలకు డైరెక్టరుగా వ్యవహరించవచ్చు.
- ఈ 20 కంపెనీలలో ఒకేసారి పది పబ్లిక్ కంపెనీలకు మించి డైరెక్టరుగా వ్యవహరించకూడదు.
- కంపెనీల చట్టం 2013 ప్రకారం ఒక కంపెనీ యొక్క గత మూడు సంవత్సరాల సగటు నికర లాభంలో రాజకీయ పార్టీలకు ఇచ్చే చందా 5% నుండి 7.5% వరకు పెంచడమైనది.
- వాణిజ్య వ్యవహారాల నిర్వహణ మాధ్యమంగా ఇంటర్నెట్‌ను ఉపయోగించి కొత్త సాంకేతిక పరిజ్ఞాన వాడుకకు పునాది వేయడమైనది.
- కొత్త కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 398, 399, 400 ప్రకారం ఈ నూతన పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ దరఖాస్తుల ఫైలింగ్‌ను, ఇతర పత్రాల ఫైలింగ్‌ను, తనిఖీని కంపెనీల రిజిస్ట్రారు వద్ద ఉంచవలసిన పత్రాల వివరాలు పొందుపరచడమైంది.

## దుగ్గల్ కమిటీ

- 2013 కంపెనీల చట్టాన్ని సమీక్షించేందుకోసం భారత ప్రభుత్వం **2015, జూన్ 6** న 8 మంది సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించింది.
- ఈ కమిటీకి కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి **అన్ జుబై ఛిబ్ దుగ్గల్** నేతృత్వం వహించారు.
- తన నివేదికను సమర్పించడానికి 6 నెలలు కాల వ్యవధిని కేంద్రం విధించింది.

## నూతన కాంపిటీషన్ చట్టం-2013

- గత యాభయ్యేళ్లుగా అమల్లో ఉన్న కంపెనీ చట్టంలో సమూల మార్పులుచేస్తూ రూపొందించిన బిల్లును పార్లమెంట్ ఆమోదించింది.
- రూ. 500 కోట్లకు పైగా మార్కెట్ పెట్టుబడులు సేకరించిన కంపెనీలు తమ వార్షిక లాభాల్లో 2% తప్పనిసరిగా సామాజిక బాధ్యతలు లేదా ఛారిటీ కార్యకలాపాలకు వెచ్చించాలని బిల్లు నిర్దేశిస్తుంది.
- రుణ సదుపాయం పొందేందుకు ఏ వ్యక్తి అయినా తప్పుడు కారాన్ని బ్యాంకులకు సమర్పిస్తే కఠిన శిక్ష విధించేందుకు బిల్లు వీలు కల్పిస్తుంది.
- ఒక వ్యక్తి ఆడిటర్‌గా వ్యవహరించే కంపెనీల గరిష్ట సంఖ్య 20కి పరిమితం చేసింది. ప్రైవేట్ కంపెనీ డైరెక్టర్ల సంఖ్య 12 నుంచి 15 కి పెంచారు.

## మేక్ ఇన్ ఇండియా

- ప్రధానమంత్రి నరేంద్రమోదీ **'మేకిన్ ఇండియా'** ను మొట్టమొదటి సారిగా **2014, సెప్టెంబర్ 25** న ప్రారంభించారు.

**లక్ష్యాలు:**

- ఉపాధి కల్పన, కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం, నైపుణ్యాల అభివృద్ధి, మేధోసంపత్తి పరిరక్షణ.
- ఆర్థిక వ్యవస్థలో ద్వితీయ, తృతీయ రంగాలకు ప్రాధాన్యం.
- దేశాన్ని అత్యుత్తమ తయారీ కేంద్రంగా మార్చడం.
- విదేశీ పెట్టుబడులను పెంచడం.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 8500 025593

## కేంద్ర ప్రభుత్వ సంస్థలు :

- 1951వ సంవత్సరంలో ప్రభుత్వరంగ సంస్థలు 5 మాత్రమే ఉండేవి. వీటి పెట్టుబడి రూ.29 కోట్లుగా ఉండేవి. 2016 నాటికి వీటిలో 235 నిర్వహింపబడుతుండగా, 63 నిర్మాణంలో ఉన్నాయి. వీటిలో పెట్టుబడి రూ.10,96,057 కోట్లు.
- అర్జున్ సేన్ గుప్తా కమిటీ సిఫార్సుల మేరకు 1986వ సం॥లో MOU (మెమోరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్) విధానాన్ని ప్రవేశపెట్టారు. 2012 సంవత్సరం నాటికి మొత్తం 202 Public Sector Enterprises ఈ MOU పై సంతకం చేయడం జరిగింది.

### SEZ (Special Economic Zone ) :

- **2000** సం॥లో **SEZ** పాలసీ ఏర్పాటు
- **2005 SEZ** చట్టాన్ని ప్రవేశపెట్టగా **2006 ఫిబ్రవరి 10 న** అమలులోకి వచ్చింది.
- **SEZ** లను నిషేధించిన రాష్ట్రం : **గోవా**
- దేశ వ్యాప్తంగా **196 SEZ** లు వున్నాయి.
- భారతదేశంలో అత్యధిక సెజ్‌లు కల్గిన రాష్ట్రం : **తమిళనాడు (36)**
- చైనా ఆర్థికాభివృద్ధిని గమనించి మనదేశంలో **SEZ** లను ఏర్పాటు చేశారు.
- SEZల అభివృద్ధి కోసం 1973లో **APIIC(Andhrapradesh Industrial Infrastructure corporation)** ని ఏర్పాటుచేశారు.

### EPZ (Export Processing Zone) : (ఎగుమతులను ప్రోత్సహించే మండలాలు)

- 1965లో మనదేశంలో EPZ లను ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా 8 EPZ లను ప్రవేశపెట్టారు. అవి

1. కాండ్లా - గుజరాత్ (1965) మొదటిది
2. శాంతాక్రాజ్ - మహారాష్ట్ర (1973) రెండవది
3. కొచ్చిన్ - కేరళ
4. చెన్నై - తమిళనాడు
5. ఫాల్టా - పశ్చిమబంగ
6. నోయిడా - ఉత్తరప్రదేశ్
7. విశాఖ - ఆంధ్రప్రదేశ్
8. సూరత్ - గుజరాత్ (1998) చివరిది

### నవరత్నాలు :

- ప్రభుత్వ రంగ సంస్థలలో కొన్ని **'నవరత్నాలు'** గా వర్ణించబడ్డాయి.
- 1997 సం॥లో **నవరత్న, మినీరత్న** భావనలు ప్రవేశపెట్టారు.
- వరుసగా 3 సం॥ లాభాలు గడిస్తూ ఉండేవి.
- అప్పటి పరిశ్రమ మంత్రి **"మురసోలి మారన్"** సూచనల మేరకు ప్రభుత్వరంగ సంస్థలను నవరత్నాలుగా గుర్తించారు. ప్రారంభంలో **9 సంస్థలు** ఉండటం వలన దీనిని నవరత్న అన్నారు.
- నవరత్న హోదాను పొందిన కంపెనీలు రూ.1000 కోట్ల వరకు పెట్టుబడులకు సంబంధించిన స్వయం నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది.
- 1997లో 11 సంస్థలను గుర్తించారు. అవి- BHEL, BPCL, GAIL, HPCL, IOC, IPCL, MTNL, NTNL, NTPC O N G C , SAIL, VSNL. IPCL, VSNL ప్రైవేటీకరించడం వల్ల నాటికి నవరత్నల సంఖ్య 9 అయింది.
- ప్రస్తుతం నవరత్న హోదా పొందిన ప్రభుత్వరంగ సంస్థలు 16 ఉన్నాయి.

### మినీరత్న :

- లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వం మినీరత్నాలుగా ప్రకటించింది.
- గత 3 సంవత్సరాల్లో నికర లాభం గడిస్తూ ఏదో ఒక సంవత్సరంలో లాభం రూ.30 కోట్లు దాటిన సంస్థలు మినీరత్నాలు-1
- 3 సంవత్సరాలలో నికర లాభం గడించిన సంస్థలను మినీరత్న- II అనీ రెండు వర్గాలుగా వర్గీకరించారు.
- మినీరత్న- I లో **56** పరిశ్రమలు ఉన్నాయి. మినీరత్న- II లో **17** పరిశ్రమలు కలవు.

### మహారత్న :

- **2009** లో పరిశ్రమల మంత్రిగా ఉన్న **"విలాస్ రావ్ దేశ్‌ముఖ్" మహారత్న పథకాన్ని** ప్రవేశపెట్టారు.
- నవరత్న హోదాలో ఉన్న ప్రభుత్వరంగ దిగ్గజ కంపెనీలలో కొన్నింటిని మరింత స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం మహారత్న హోదాను 2010లో ప్రవేశపెట్టింది.
- ప్రభుత్వ రంగ కంపెనీ ఏదైనా గత మూడు సంవత్సరాలలో రూ.25 వేల కోట్ల టర్నోవర్‌తో పాటు రూ.15 వేల కోట్ల విలువ కలిగిన ఆస్తులను మరియు రూ.5000 కోట్ల నికర లాభాలను సాధించిన కంపెనీలు మాత్రమే మహారత్న హోదాను పొందడానికి అర్హమైనవిగా ఉన్నాయి.
- అయితే గత మూడు సంవత్సరాలలో రూ.20 వేల కోట్ల టర్నోవర్‌ను సాధించిన కంపెనీలు మహారత్నకు అర్హమైనవిగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిబంధనలను సరళీకరించింది.
- మహారత్న హోదా పొందిన ప్రభుత్వరంగ సంస్థలు-**8**.

☛ **గమనిక :** కేంద్ర ప్రభుత్వం 2017, సెప్టెంబర్‌లో **భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL)** కు మహారత్న హోదాను కల్పించింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

ప్రస్తుతం మహారత్న నవరత్న, మినీరత్న హోదా పొందిన ప్రభుత్వరంగ సంస్థల సంఖ్య

1. మహారత్న : **8** 2. నవరత్న : **16**
3. మినీరత్న : **1. మినీరత్న క్యాటగిరీ-1 56 73 2. మినీరత్న క్యాటగిరీ-2 17**

## ➡ ఫారిన్ ఎక్స్చేంజ్ మేనేజిమెంట్ చట్టం (FEMA)

- ✤ ఫెరా(1973) స్థానంలో **2002, జూన్ 1** నుంచి మరింత సరళమైన **ఫారిన్ ఎక్స్చేంజ్ మేనేజ్‌మెంట్ చట్టం(ఫెమా)** అమలులోకి వచ్చింది.
- ✤ విదేశీమారక ద్రవ్య నియంత్రణ ఉల్లంఘన **'ఫెరా'** చట్టం కింద ఒక క్రిమినల్ నేరం. ఇప్పుడది **"ఫెమా"** కింద సివిల్ నేరం మాత్రమే.
- ✤ విదేశీ వాణిజ్యం, చెల్లింపులను ప్రోత్సహించడం ఫెమా లక్ష్యం.
- ✤ ఈ చట్టం ద్వారా విదేశాలలో పర్యటించేవారు కాలండర్ ఇయర్‌లో ఐదువేల డాలర్ల విదేశీ మారక ద్రవ్యంను వినియోగించుకునే అవకాశం కల్పించారు.
- ✤ విదేశీ మారక ద్రవ్య లావాదేవీల్లో నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించేందుకు వీలుగా రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) అధికారమిస్తూ సవరణలు చేశారు.

## ➡ పెట్టుబడుల ఉపసంహరణ (Dis Investment):

- ✤ వేసిన కమిటీలు : **1) రంగరాజన్ కమిటీ (1992), 2) సి.వి.రామకృష్ణ కమిటీలు (1996), 3) ఆర్.హెచ్.పటేల్ కమిటీ (2001)**
- ✤ పెట్టుబడి ఆధారంగా పరిశ్రమలు 5 రకాలు

1. సూక్ష్మ పరిశ్రమలు : **25 లక్షలు**
2. చిన్న తరహా పరిశ్రమలు : **5 కోట్లు**
3. మధ్య తరహా పరిశ్రమలు : **5-10 కోట్లు**
4. భారీ తరహా పరిశ్రమలు : **10-100 కోట్లు**
5. మెగా తరహా పరిశ్రమలు : **100 కోట్లుపైన**

## పరిశ్రమలు

- ✤ **1907** లో **TISCO (Tata iron & Steel Company)** జంషెడ్‌పూర్ (జార్ఖండ్)లో స్థాపించబడింది.
- ✤ **1919** లో **IISCO (Indian Iron & Steel Company)** ను **బర్నాపూర్ (పశ్చిమబంగ)** లో స్థాపించారు. దీనిని **1972** లో జాతీయం చేశారు.
- ✤ **1923** లో **భద్రావతి** (కర్నాటక) వద్ద **VISCO - విశ్వేశ్వరయ్య ఉక్కు కర్మాగారం స్థాపించారు.** దీనిని **1962** లో జాతీయం చేశారు. భారతదేశంలో ప్రభుత్వం రంగంలో స్థాపించిన మొదటి ఉక్కు కర్మాగారం
- ✤ **1954లో రూర్కెల ఉక్కు కర్మాగారం** (ఒడిశా) **జర్మనీ** సహకారంతో నిర్మించారు.
- ✤ **1955లో భిలాయ్ ఉక్కు కర్మాగారం** (ఛత్తీస్‌ఘడ్) **రష్యా** సహకారంతో నిర్మించారు.
- ✤ **1956లో దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం** (పశ్చిమబెంగాల్) **బ్రిటన్/ఇంగ్లాండ్** సహకారంతో స్థాపించారు.

☛ **గమనిక :** 1959లో 3 ఉక్కు కర్మాగారాలు ఉత్పత్తి ప్రారంభించాయి. (రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభించారు)

- ✤ **1964** లో **బొకారో ఉక్కు కర్మాగారం (జార్ఖండ్)** రష్యా సహకారంతో స్థాపించారు. (మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభించారు)
  1) 1971 - **హొస్పేట్** 2) 1972 - **సేలం** (తమిళనాడు)
  3) 1972 - **విశాఖ** (ఆంధ్రప్రదేశ్) లలో ఉక్కు కర్మాగారాలను రష్యా సహకారంతో స్థాపించారు.
- ✤ విశాఖ కర్మాగారం **1972** లో శంకుస్థాపన చేయగా **1982** లో ఉత్పత్తి ప్రారంభించారు. దీనికి కావలసిన బొగ్గు **"ఆస్ట్రేలియా"** నుండి దిగుమతి అవుతుంది.
- ✤ ఇనుప ఖనిజం **విశాఖ** ప్లాంట్ ద్వారా **జపాన్-దక్షిణ కొరియా** కు ఎగుమతి అవుతుంది.
- ✤ విశాఖ కర్మాగారానికి ముడి ఇనుము **ఛత్తీస్‌ఘడ్** రాష్ట్రంలోని **"బైలుదిల్లా"** నుండి వస్తుంది.
- ✤ ఇనుము ఉత్పత్తిలో ఇండియా 4వ స్థానం - **1) చైనా 2) జపాన్ 3) యు.ఎస్.ఎ**
- ✤ **రూ.54,000 కోట్లు** పెట్టుబడితో దక్షిణ కొరియాకు చెందిన సంస్థ **POSCO ఉక్కు కర్మాగారాన్ని** ఒడిశా రాష్ట్రంలో **జగత్ సింగపూర్ (జిల్లా)లో** నిర్మిస్తున్నారు.
- ✤ POSCO పోహంగ్ స్టీల్ కంపెనీ
- ✤ దేశంలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో నిర్వహిస్తున్న ప్రాజెక్టు
- ✤ POSCO ఉక్కు కర్మాగారం **దక్షిణ కొరియా** నిర్మిస్తుంది.
- ✤ ఉక్కు కర్మాగారాల నియంత్రణ కోసం **1974** లో **SAIL (Steel Authority of India)** ను స్థాపించారు.
- ✤ దీని ప్రధాన కార్యాలయం : **ఢిల్లీ**
- ✤ ప్రస్తుత ఛైర్మన్ : **సి.ఎస్.వర్మ**
- ✤ భారత పరిశ్రమల పిత : **జంషెడ్ జి టాటా**
- ✤ ప్రైవేట్ రంగంలో అతిపెద్ద ఇనుము ఉక్కు కర్మాగారం : **టిస్కో**
- ✤ ప్రభుత్వ రంగంలో అతిపెద్ద ఇనుము ఉక్కు కర్మాగారం : **బొకారో**
- ✤ ప్రభుత్వ ప్రైవేట్ రంగాలు కలిపి చూస్తే అతిపెద్దది : **బొకారో**

☛ **గమనిక :** 1830లో తమిళనాడులోని PORTNOVO వద్ద తొలి ఇనుము ఉక్కు కర్మాగారం స్థాపించారు. కాని 1866లో PORTNOVO ప్లాంట్ మూసి వేయబడింది.

RIGHT CHOICE ACADEMY
HIMAMAM HYDERABAD PH: 93850 95599

# 8 బడ్జెట్ (BUDGET)

- బడ్జెట్ అనేది **Bougette** అనే ఫ్రెంచి పదం నుండి ఉద్భవించింది.
- **బోగెట్టే** అనగా **తోలు సంచి** అని అర్థం.
- సాధారణ భాషలో, వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ రాబడి, వ్యయ అంచనాలను **బడ్జెట్** అంటారు.
- భారత రాజ్యాంగంలోని **112 వ** ఆర్టికల్లో **'బడ్జెట్'** అనే పదానికి బదులు **Amual Financial Statement** అనే పదాన్ని వాడారు.

☛ **గమనిక :** Annual Financial Statement అనగా **వార్షిక ఆర్థిక నివేదిక** అని అర్థం.

- ఆర్టికల్ 112 ప్రకారం కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి లోక్‌సభలో ప్రవేశపెడతారు.
- ఆర్టికల్ 202 ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థికమంత్రి శాసనసభలో ప్రవేశపెడతారు.
- ప్రపంచంలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన దేశం : **ఇంగ్లాండ్**
- భారత్‌లో మొదటిసారిగా **జేమ్స్‌విల్సన్ 1860** లో **బెంగాల్** ప్రాంతంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టాడు.
- 1909 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ సంవత్సరం పూర్తి స్థాయిలో వార్షిక బడ్జెట్‌లను ప్రవేశపెట్టడం ప్రారంభించారు.
- 1921 లో **ఆక్‌వర్త్ కమిటీ** సిఫారసుల మేరకు సాధారణ బడ్జెట్ నుండి రైల్వే బడ్జెట్‌ను వేరుచేయడం జరిగింది.

☛ **గమనిక :** 1) బడ్జెట్‌లో మొత్తం 109 డిమాండ్లు కలవు.
2) రక్షణకు సంబంధించిన డిమాండ్లు 6.
3) 109 డిమాండ్లను 26 రోజుల లోపు ఆమోదించాలి.

- 1867కు ముందు మనదేశంలో ఆర్థిక సంవత్సరం మే 1 నుండి ఏప్రిల్ 30 వరకు ఉండేది. దీనిని 1867లో ఏప్రిల్ 1 నుండి మార్చి 31కి మార్చారు.
- 1999-2000 నుండి బడ్జెట్‌ను ఉదయం 11 గంటలకు ప్రవేశపెట్టే విధానాన్ని **యశ్వంత్ సిన్హా** ప్రారంభించారు.
- గతంలో దీనిని సాయంత్రం 5 గంటలకి సమర్పించేవారు.
- సాధారణంగా ఎన్నికలు జరిగే సంవత్సరం, ప్రభుత్వం విశ్వసనీయతను కోల్పోవడం, ఇతర ప్రత్యేక సందర్భాలలో వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.
- ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో రాబడికి సంబంధించిన సమాచారం ఉండదు. మరియు 2 నుండి 6 నెలల వరకు కేవలం ఈ వ్యయానికి సంబంధించిన అంశాలను మాత్రమే చూపిస్తారు.
- ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సంవత్సరంలో మరలా పూర్తిస్థాయి సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టవలెను.

## బడ్జెట్ లక్ష్యాలు

- ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం మరియు ధరల స్థిరీకరణ.
- పన్ను రేట్లను మార్చుతూ నిధులను సేకరించుట.
- ప్రభుత్వరంగ సంస్థల నియంత్రణ.
- దేశ ఆర్థిక, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ నిధులను కేటాయించుట.

☛ **గమనిక :** 1924-25 నుండి రైల్వే బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్ నుండి వేరుచేశారు.

- ఇటీవలి కాలంలో రైల్వే బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్‌తో కలిపేందుకు నియమించిన కమిటీ : **వివేక్ దేబ్రాయ్ కమిటీ.**
- స్వతంత్ర భారతదేశంలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టినవారు : **ఆర్.కె. షణ్ముగం చెట్టి.**
- **ఆర్.కె.షణ్ముగం చెట్టి 1947 నవంబరు 26** న తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ఆదాయం **రూ.171 కోట్లు** మరియు ఖర్చు **194 కోట్లు.**
- గణతంత్ర భారతదేశంలో తొలి బడ్జెట్‌ను **జాన్ మథాయ్ 1950 ఫిబ్రవరి 28** న ప్రవేశపెట్టారు.
- మనదేశంలో ఎక్కువసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినవారు : **మొరార్జీ దేశాయ్ (10 సార్లు).**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 8985095599

✧ ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన వ్యక్తి : **కె.రోశయ్య.**

✧ బడ్జెటను ప్రవేశపెట్టిన తొలి ప్రధాని : **జవహర్ లాల్ నెహ్రూ.**

✧ బడ్జెట్‌ను ఎక్కువసార్లు ప్రవేశపెట్టిన ప్రధాని : **నెహ్రూ.**

✧ మనదేశంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళా ప్రధానమంత్రి : **ఇందిరా గాంధీ.**

✧ ప్రధానమంత్రి పదవిలో ఉంటూ ఆర్థికమంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టినవారు

1. జవహర్ లాల్ నెహ్రూ 1958-59 సం॥లో
2. ఇందిరాగాంధీ 1970-71 సం॥లో
3. రాజీవ్‌గాంధీ 1987-88 సం॥లో
4. మన్మోహన్ సింగ్ 2009-10 సం॥లో

✧ రాజ్యసభ సభ్యునిగా ఉంటూ ఆర్థికమంత్రి హోదాలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి వ్యక్తి - **ప్రణబ్ ముఖర్జీ.**

✧ తొలిసారిగా మధ్యంతర బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి : **సి.డి. దేశ్ ముఖ్ (1951-52).**

✧ ఆర్థిక మంత్రిత్వశాఖలో అంతర్భాగమైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనమిక్ ఎఫైర్స్ వారు బడ్జెట్‌ను చాలా గోప్యంగా తయారుచేస్తారు.

✧ బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి పనిదినాన ఆర్థికమంత్రి లోక్‌సభలో ప్రవేశపెడతారు.

✧ బడ్జెట్‌ను లోక్‌సభ ఆమోదించిన తర్వాత రాజ్యసభలో ప్రవేశపెడతారు. ఈ బడ్జెట్‌ను రాజ్యసభ 14 రోజుల లోపు ఆమోదించి తిరిగి పంపించాలి. లేనిచో రాజ్యసభ ఆమోదించినట్లుగానే పరిగణిస్తారు.

☛ **గమనిక :** రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళ : **మమతా బెనర్జీ.**

✧ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ముందు రోజు బడ్జెట్‌ను తయారుచేసిన సిబ్బందికి ఆర్థికమంత్రి విందు ఇస్తారు. దీన్ని **హల్వా వేడుక (Halwa Ceremony)** అంటారు.

✧ బడ్జెట్‌లో 3 భాగాలు కలవు. **1) సంఘటిత నిధి 2) ఆగంతుక నిధి 3) ప్రభుత్వ ఖాతా**

✻ **సంఘటిత నిధి :** ఆర్టికల్ 266 ప్రకారం పన్నులు, సుంకాలు, భారత ప్రభుత్వ రాబడులు, ప్రభుత్వం తీసుకున్న ఋణాలు ఈ నిధికి జమ చేయబడతాయి. ప్రభుత్వం వ్యయ నిమిత్తం డబ్బు తీసుకోవాలంటే పార్లమెంట్ అనుమతి తప్పనిసరి.

✻ **ఆగంతుక నిధి :** అత్యవసరంగా అనుకోని వ్యయం ఎదురైనపుడు రాష్ట్రపతి ఖర్చు చేసేందుకు ఉద్దేశించిందే **ఆగంతుక నిధి.** దీన్ని ఖర్చు చేసేటప్పుడు పార్లమెంట్ అనుమతి అవసరం లేదు.

## ☞ బడ్జెట్‌లోని భాగాలు

✧ బడ్జెట్‌లో రెండు భాగాలు ఉంటాయి. అవి : **1) రెవెన్యూ బడ్జెట్ 2) మూలధన బడ్జెట్**

**1) రెవెన్యూ బడ్జెట్ :** రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయానికి సంబంధించినదే **రెవెన్యూ బడ్జెట్.**

**2) మూలధన బడ్జెట్ :** మూలధన రాబడి, వ్యయానికి సంబంధించినదే **మూలధన బడ్జెట్.**

✧ మొత్తం రాబడి = రెవెన్యూ రాబడులు + మూలధన రాబడులు

✧ మొత్తం వ్యయం = రెవెన్యూ వ్యయం + మూలధన వ్యయం

## ➨ రెవెన్యూ రాబడులు

✧ వీటిలో పన్ను రాబడి, పన్నేతర రాబడి ఉంటాయి.

✧ వీటిలో పన్నుల నుండి అధిక రాబడి వస్తున్నది.

✧ పన్నులలో ప్రత్యక్ష పన్నులదే అధిక రాబడి.

✧ పన్నేతర రాబడిలో ప్రభుత్వ రంగ సంస్థల లాభాలు, డివిడెండ్లు, ప్రభుత్వానికి వచ్చే వడ్డీలు, వాణిజ్యపర లాభాలు ఉంటాయి.

## ➨ రెవెన్యూ వ్యయం

✧ రెవెన్యూ వ్యయంలో ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాలు ఉంటాయి.

✧ దీనిలో ప్రణాళికేతర వ్యయమే అధికంగా ఉంటుంది.

✧ ప్రణాళికేతర రెవెన్యూ వ్యయంలో వడ్డీ చెల్లింపులు, సబ్సిడీలు, రక్షణ ప్రధాన భాగాలుగా ఉంటాయి.

✧ ప్రణాళికా రెవెన్యూ వ్యయంలో కేంద్ర ప్రణాళికా వ్యయం, రాష్ట్రాలకు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రణాళికా సహాయం ఉంటాయి.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD, Ph: 89850 95595

## మూలధన రాబడులు

✧ ఇవి 2 రకాలు : **1) మార్కెట్ నుండి తీసుకునే రుణాలు, 2) ఋణేతర రాబడులు**

✧ ఈ రెండింటిలో మార్కెట్ నుండి తీసుకునే ఋణాలే అధికంగా ఉంటాయి.

✧ ఋణేతర రాబడులలో ప్రభుత్వ ఆస్తుల విక్రయం ద్వారా, ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా, గతంలో ప్రభుత్వం ఇచ్చిన రుణాలను వెనక్కి తీసుకోవడం ద్వారా రాబడిని సమకూర్చుకొనును.

## మూలధన వ్యయం

✧ ఇది ప్రణాళికేతర మూలధన వ్యయం, ప్రణాళికా మూలధన వ్యయం అని 2 రకాలు.

✧ ప్రణాళికేతర మూలధన వ్యయంలో రక్షణ మూలధన వ్యయం మరియు రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఇచ్చే రుణాలు ఉంటాయి.

## బడ్జెట్ రకాలు :

**1) బహుళ బడ్జెట్ :**

✧ ఆర్థిక వ్యవస్థలో ఒకటి కంటే ఎక్కువ బడ్జెట్‌లు ఉంటే దానిని **బహుళ బడ్జెట్** అంటారు.

✧ భారతదేశంలో 1924 తర్వాత రైల్వే బడ్జెట్‌ను, సాధారణ బడ్జెట్ నుండి విడదీసారు.

✧ ఈ విధానం 92 సంవత్సరాల పాటు కొనసాగి 2016 లో రద్దు చేశారు.

☛ **గమనిక :** రైల్వే బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్‌లో విలీనం చేసిన సం॥ : **2016**

✧ ఆంధ్రప్రదేశ్‌లో 2013-14 సం॥ నుండి వ్యవసాయ బడ్జెట్‌ను ప్రత్యేకంగా ప్రవేశపెడుతున్నారు.

☛ **గమనిక :** వ్యవసాయానికి ప్రత్యేకంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం : **కర్ణాటక** (2011-12లో)

**2) ఆధారిత / సాంప్రదాయ బడ్జెట్ :**

✧ గడిచిన సంవత్సరం కేటాయింపుల ఆధారంగా వర్తమాన సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపులు జరిగితే దానిని **ఆధారిత బడ్జెట్ లేదా సంప్రదాయ బడ్జెట్** అంటారు.

**3) శూన్య ఆధారిత బడ్జెట్ (Zero Based Budget) :**

✧ గత సంవత్సరం కేటాయింపులతో సంబంధం లేకుండా ప్రస్తుత అవసరాల దృష్ట్యా కేటాయింపులు చేస్తే దానిని **శూన్య ఆధారిత బడ్జెట్ లేదా Zero Based Budget** అంటారు.

✧ రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆర్థికమంత్రి అయిన **వి.పి.సింగ్** 1986-87 సం॥లో తొలిసారిగా శూన్య ఆధారిత బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కానీ ఈ విధానాన్ని 1990లో రద్దు చేశారు.

✧ ఆంధ్రప్రదేశ్‌లో శూన్య ఆధారిత బడ్జెట్‌ను 2000-01లో **యనమల రామకృష్ణుడు** ప్రవేశపెట్టారు.

✧ శూన్య ఆధారిత బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం : **మహారాష్ట్ర**

✧ శూన్య ఆధారిత బడ్జెట్‌లో 3 ప్రధాన సూత్రాలు కలవు.

1) కేటాయింపులు అవసరమో, కాదో నిర్ణయించుకుని కేటాయిస్తారు.

2) ప్రస్తుత సేవలు తగ్గకుండా, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గిస్తారు.

3) వనరుల కొరతను బట్టి, అధిక ప్రాధాన్యత గల రంగాలకు కేటాయింపులు చేస్తారు.

**4) సామర్థ్య ఆధారిత బడ్జెట్ (Performance Budget)**

✧ 1948 లో హూవర్ కమీషన్ సిఫారసు మేరకు అమెరికాలో తొలిసారిగా ప్రవేశపెట్టారు.

✧ 1960 లో అమెరికా వ్యవసాయశాఖ ఈ బడ్జెట్‌ను ఉపయోగించింది.

✧ 1968 లో పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసులపై కేంద్రంలో కొన్ని మంత్రిత్వశాఖల్లో ప్రవేశపెట్టారు.

✧ వీధులు, పథకాలు, కార్యకలాపాల ఆధారంగా వ్యయంచేసే బడ్జెట్‌ను **సామర్థ్య ఆధారిత బడ్జెట్** అంటారు.

✧ బడ్జెట్ కేటాయింపులతో పాటు నిధుల ద్వారా సాధించిన ప్రగతిని పార్లమెంట్‌కు తెలియజేయాలి.

☛ **గమనిక :** శాఖల పనితీరు, సామర్థ్యం, పథకాల ఆధారంగా కేటాయింపులు జరిపితే దానిని **సామర్థ్య ఆధారిత బడ్జెట్** అంటారు.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89858 95599

**5) కాలపరిమితి బడ్జెట్**

✧ నిర్ధిష్ట కాలానికి రూపొందించే బడ్జెట్‌ను **కాలపరిమితి బడ్జెట్** అంటారు.

**ఉదా :** భారత్‌లో బడ్జెట్ - 1 సం॥ అమెరికాలో బడ్జెట్ - 2 సం॥ సింగపూర్ లో బడ్జెట్ - 6 నెలలు

**6) తాత్కాలిక / మధ్యంతర బడ్జెట్ :**

✧ ప్రభుత్వం కొనసాగే వీలులేనప్పుడు, ఎన్నికలు దగ్గర పడినప్పుడు స్వల్ప కాలానికిగాను ఈ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.

✧ ఈ బడ్జెట్‌ను ఆపద్ధర్మ ప్రభుత్వాలు ప్రవేశపెడతాయి.

✧ సాధారణంగా తాత్కాలిక లేదా మధ్యంతర బడ్జెట్ కాలపరిమితి 2 నెలల నుండి 6 నెలలు.

✧ ఈ బడ్జెట్‌లో భారీ ప్రాజెక్టులు, పెట్టుబడులు మొదలగు వాటిపైన శ్రద్ధ వహించరు.

✧ ప్రభుత్వ తాత్కాలిక ఖర్చుల కోసం కేటాయింపులు చేస్తారు.

☛ **గమనిక :** ఈ బడ్జెట్‌లో వ్యయాలు మాత్రమే ఉంటాయి.

**ఉదా :** యుద్ధం, ప్రకృతి వైపరీత్యాలు, రాజకీయ స్థిరత్వం లేకపోవుట.

**7) బహిరంగ బడ్జెట్ :** ప్రజలకు బహిరంగపరిచి వారి సూచనలు, సలహాలు తీసుకుని వాటి మేరకు అవసరమైన మార్పులు చేసి చట్టసభలలో ప్రవేశపెట్టి ఆమోదం పొందే బడ్జెట్. ఈ రకమైన బడ్జెట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో 2002-03లో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు.

**8) ఔట్ కమింగ్ బడ్జెట్ (Outcoming Budget)**

✧ 2005 డిసెంబర్ 25న కేంద్ర ఆర్థిక మంత్రి పి.చిదంబరం తొలిసారి ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

✧ ప్రభుత్వ బడ్జెట్ విధానాల వల్ల అట్టడుగు వర్గాల వారికి ప్రతిఫలాలు ఎంత వరకూ అందుతున్నాయో సూచిస్తాయి.

✧ ఔట్‌కమింగ్ బడ్జెట్‌లో కేటాయింపులతో పాటు సాధించిన ప్రగతిని కూడా బడ్జెట్‌తోపాటు సమర్పించాలి.

**9) లింగ సంబంధిత బడ్జెట్ (Gender Based Budget)**

✧ దీని ఉద్దేశ్యం లింగ వివక్షను తగ్గించడం.

✧ స్త్రీల కోసం ప్రత్యేకంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మొదటి దేశం : **ఆస్ట్రేలియా** (1984లో).

✧ మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి, సాధికారతకు లింగ సంబంధిత బడ్జెట్ ఎక్కువగా ఉపయోగపడుతుంది.

✧ ఈ బడ్జెట్‌లో సంక్షేమ పథకాలలో స్త్రీలకు నిర్ధిష్ట శాతంలో నిధులను కేటాయిస్తారు.

✧ భారతదేశంలో ఈ బడ్జెట్‌ను 2006-07 సం॥ నుండి అమలుచేస్తున్నారు.

✧ ఆదాయ, వ్యయాలనుబట్టి బడ్జెట్ 3 రకాలు. అవి : **1) సంతులిత బడ్జెట్ 2) మిగులు బడ్జెట్ 3) లోటు బడ్జెట్**

**1) సంతులిత బడ్జెట్ :** ప్రభుత్వ ఆదాయం, ప్రభుత్వ ఖర్చు సమానంగా ఉంటే దానిని **సంతులిత బడ్జెట్** అంటారు.
ఆదాయం = వ్యయం.

**2) మిగులు బడ్జెట్ :** ప్రభుత్వ ఆదాయం కంటే వ్యయం తక్కువగా ఉంటే దానిని **మిగులు బడ్జెట్** అంటారు.
ఆదాయం > వ్యయం.

* సాంప్రదాయ ఆర్థికవేత్తలు మిగులు బడ్జెట్ ఉత్తమమైనదని అభిప్రాయపడ్డారు.
* 1929లో సంభవించిన ఆర్థికమాంద్యానికి ముందు ప్రపంచంలోని చాలా దేశాలు మిగులు బడ్జెట్ విధానాన్ని అనుసరించాయి.

**3) లోటు బడ్జెట్ :** ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉంటే దానిని **లోటు బడ్జెట్** అంటారు.

* భారత్‌లో ప్రస్తుతం లోటు బడ్జెట్ విధానాన్నే అనుసరిస్తున్నారు.

☛ **గమనిక :** లోటు బడ్జెట్‌ను సూచించిన ఆర్థికవేత్త : **జె.ఎమ్. కీన్స్.**

* ఆర్థిక మాంద్యాన్ని తొలగించడానికి జె.ఎమ్.కీన్స్ లోటు బడ్జెట్‌ను సూచించాడు.
* లోటు బడ్జెట్‌ను భర్తీ చేయడానికి ప్రభుత్వం i) అదనపు పన్నులు విధిస్తుంది.
ii) రుణాలను సేకరిస్తుంది. iii) అదనంగా కరెన్సీని ముద్రిస్తుంది.

✧ **జె.ఎమ్.కీన్స్** 1936లో తాను రచించిన General Theory of Employment, Interest & Money అనే గ్రంథంలో లోటు బడ్జెట్ గురించి వివరించాడు.

✧ బడ్జెలో ఆదాయానికి మించిన వ్యయం ఉంటే లోటు ఏర్పడుతుంది. ఈ లోటు వివిధ రకాలుగా ఉంటుంది. అవి

1) రెవెన్యూ లోటు (Revenue Deficit) 2) బడ్జెట్ లోటు (Budget Deficit)
3) కోశ లోటు (Fiscal Deficit) 4) ప్రాథమిక లోటు (Primary Deficit)
5) ద్రవీకరించిన లోటు (Monetised Deficit)

RIGHT CHOICE ACADEMY KHAIRAM, HYDERABAD Ph : 89859 95599

**1) రెవెన్యూ లోటు :** రెవెన్యూ ఖాతాలో రెవెన్యూ రాబడి కన్నా రెవెన్యూ వ్యయం ఎక్కువైతే రెవెన్యూ లోటు ఏర్పడును.

రెవెన్యూ లోటు = రెవెన్యూ వ్యయం - రెవెన్యూ రాబడి (లేదా)

(ప్రణాళిక + ప్రణాళికేతర రెవెన్యూ వ్యయం) - (పన్ను + పన్నేతర రాబడులు)

**2) బడ్జెట్ లోటు :** మొత్తం రాబడి కంటే మొత్తం వ్యయం ఎక్కువైతే బడ్జెట్ లోటు ఏర్పడును.

బడ్జెట్ లోటు = మొత్తం వ్యయం - మొత్తం రాబడులు (లేదా)

బడ్జెట్ లోటు = (రెవెన్యూ వ్యయం + మూలధన వ్యయం) - (రెవెన్యూ రాబడులు + మూలధన రాబడులు)

☛ **గమనిక :** 1) రెవెన్యూ లోటును మూలధన ఖాతా ద్వారా భర్తీ చేస్తారు.
2) బడ్జెట్ లోటును నూతన కరెన్సీ నోట్ల జారీ ద్వారా భర్తీ చేస్తారు.

**3) కోశ లోటు :**

* బడ్జెట్ లోటులో గల లోపాన్ని మొదటిసారిగా షెనాయ్, తర్వాత **సుబ్బయ్ చక్రవర్తి** ప్రస్తావించారు.
* బడ్జెట్ లోటును గడించేందుకు మూలధన రాబడులలో మార్కెట్ రుణాలను కలిపి చూపించేవారు.
* చక్రవర్తి కమిటీ ఈ మార్కెట్ రుణాలను మూలధన రాబడులలో చూపరాదనీ, ఫలితంగా బడ్జెట్ లోటును మార్కెట్ రుణాల ద్వారా భర్తీ చేసుకోవడానికి వీలు లేదనీ ప్రకటించింది.
* కోశ లోటును 1997-98 నుంచి గణిస్తున్నారు.
* బడ్జెట్ లోటు, రుణాల మొత్తాన్ని **కోశలోటు** అంటారు.

కోశ లోటు = బడ్జెట్ లోటు + మార్కెట్ రుణాలు

* కోశ లోటును భర్తీ చేయడానికి ప్రభుత్వం కరెన్సీని ముద్రిస్తుంది. కొత్తగా బుణాలు తీసుకుంటుంది.

**4) ప్రాథమిక లోటు :** కోశ లోటుకీ, వడ్డీ చెల్లింపులకీ మధ్యగల వ్యత్యాసాన్ని ప్రాథమిక లోటు అంటారు.

ప్రాథమిక లోటు = కోశ లోటు - వడ్డీ చెల్లింపులు

**5) ద్రవీకరించిన లోటు (Monetised Deficit) :**

* నూతన కరెన్సీని ముద్రించుట ద్వారా భర్తీ చేయబడే లోటును ద్రవీకరించిన లోటు అంటారు.
* 1997కు పూర్వం లోటును పూరించుకునేందుకు ప్రభుత్వం RBI వద్ద ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయాన్ని ఉపయోగించుకొనేది. దీనివల్ల ప్రభుత్వం విచ్చలవిడిగా రుణం వాడేది.
* 1997 నుండి Ways and Means Advances క్రింద తాత్కాలిక బుణాలు తీసుకునే సదుపాయం ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం పాత రుణం తీర్చినప్పుడే కొత్త రుణం ఇవ్వడం జరుగుతుంది.

## ➡ FRBM చట్టం - 2003

✧ FRBM అనగా Fiscal Responsibility and Budgetary Mangement అనగా విత్త బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ చట్టం.
✧ FRBM చట్టాన్ని 2003లో చేయగా 2004 జూన్ 5 నుండి అమలులోకి వచ్చింది.
✧ రెవెన్యూ లోటును పూర్తిగా తొలగించి, కోశ లోటును నియంత్రించి పన్ను-GDP నిష్పత్తిని పెంచే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 2003లో FRBM చట్టాన్ని చేసింది.
✧ FRBM చట్టం ప్రకారం రెవెన్యూ లోటును ప్రతీ సంవత్సరం 0.50% చొప్పున తగ్గిస్తూ 2008-09 నాటికి పూర్తిగా తొలగించారు.
✧ కోశలోటును ప్రతీ సంవత్సరం 0.50% చొప్పున తగ్గిస్తూ 2008-09 నాటికి 3%కి పరిమితం చేయాలి.
✧ FRBM చట్టాన్ని సమర్థంగా అమలుపరిచిన రాష్ట్రాలకు తక్కువ వడ్డీతో రుణాలు, రుణమాఫీ మొదలగు ప్రయోజనాలను కేంద్రం కల్పిస్తుంది.
✧ FRBM చట్టాన్ని అమలుచేసిన తొలి రాష్ట్రం : **ఆంధ్రప్రదేశ్.**
✧ FRBM చట్టాన్ని 13 రాష్ట్రాలు అమలు చేశాయి. అవి :
1) ఆంధ్రప్రదేశ్, 2) మధ్యప్రదేశ్, 3) హిమాచల్‌ప్రదేశ్, 4) ఉత్తరప్రదేశ్, 5) పశ్చిమబంగ, 6) జమ్ము కాశ్మీర్, 7) ఒడిశా, 8) అసోం, 9) రాజస్థాన్, 10) నాగాలాండ్, 11) సిక్కిం, 12) మహారాష్ట్ర, 13) మణిపూర్
✧ FRBM చట్టం ప్రస్తుత చైర్మన్ : **N.K. సింగ్.**
✧ **N.K.సింగ్ ప్యానెల్** కోశలోటును 2022 నాటికి 2.50 శాతానికి తగ్గించే చర్యలను సూచించింది.

## ➡ FRBM చట్టం - సమీక్ష

1) రెవెన్యూ లోటు 0 కి తగ్గించాలంటే ప్రభుత్వం సాంఘిక వ్యయాన్ని తగ్గించాల్సి వస్తుంది. దీనివల్ల విద్య, ఆరోగ్యంపై వ్యయం తగ్గిపోతుంది. 2) దీనివల్ల మూలధన వ్యయానికి, GDP కి మధ్య నిష్పత్తి తగ్గిపోతుంది.
3) దీనివల్ల మానవ వనరులు, అవస్థాపనా సదుపాయాలపై పెట్టుబడులు తగ్గవచ్చును.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 8985095599

# 9 అంతర్జాతీయ వ్యాపారం - సంస్థలు

## ☞ సాధారణ ఒప్పందం వ్యాపార సుంకం (GATT - General Agreement on Tariff and Trade) :

✧ 1929 లో ప్రపంచ ఆర్థిక మాంద్యం ఏర్పడిన తర్వాత వివిధ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను కాపాడుకోవడానికి దిగుమతులపై ఆంక్షలు విధించాయి.

✧ 1945 లో అమెరికా అంతర్జాతీయ వాణిజ్యాన్ని పెంపొందించి నిరుద్యోగాన్ని తగ్గించడానికి కొన్ని ప్రతిపాదనలు చేసింది.

✧ జెనీవాలో జరిగిన ఒప్పందం పై ఎన్ని దేశాలు ఎప్పుడు సంతకం చేశాయి ? **23 దేశాలు 1943 అక్టోబర్ 30**

☛ **గమనిక :** 1) GATT ఏర్పాటు : **1947 అక్టోబర్ 30.**
2) GATT పనిచేయడం ప్రారంభం : **1948 జనవరి 01.**
3) GATT ప్రధాన కార్యాలయం : **జెనీవా (స్విట్జర్లాండ్)**

✧ GATT మొదటి సమావేశం ఎక్కడ జరిగింది ? **జెనీవా** (దీనిని జెనీవా రౌండ్) అంటారు.

✧ GATT 8 వ రౌండ్ సమావేశం ఎక్కడ జరిగింది : **ఉరుగ్వేలో 1986** (దీనిని ఉరుగ్వే రౌండ్) అంటారు.

☛ **గమనిక :** 1) GATT నిర్వహించిన సమావేశాల్లో అత్యంత వివాదాస్పదమైన సమావేశం : **ఉరుగ్వే**
(దీనిలో గల 15 అంశాలలోని **14 అంశాలు వస్తువులకు** చెందినవి, **ఒక అంశం సేవలకు** చెందినది. ఈ సేవలకు చెందిన అంశం వివాదాస్పదంగా మారింది.)
2) ఉరుగ్వే సమావేశంలో సమర్పించిన ప్రతిపాదనలు : **డంకెల్ ప్రతిపాదనలు.**
3) అప్పటి GATT డైరెక్టర్ జనరల్ : **ఆర్థర్ డంకెల్**
4) ఈ సమావేశాల్లో జరిగిన చర్చల సారాంశాన్ని ఏమని అభివర్ణించారు ? **డంకెల్ డ్రాఫ్ట్**

### ✣ GATT యొక్క ఆశయాలు :

❁ గాట్ ఆశయాలు, కొన్ని ప్రాథమిక సూత్రాల ఆధారముగా రూపొందింపబడ్డాయి. వాటిని ఈ క్రింది అంశాల ద్వారా తెలుసుకోవచ్చు.

**ఎ) అత్యంత అభిమాన దేశం (Most Favoured Nation) (MFN) :**

❁ గాట్ ప్రాథమిక సూత్రాన్ని మొదటి ప్రకరణలో చేర్చారు. దీని ప్రకారం సభ్యదేశాలు తమ మధ్య విచక్షణారహితంగా ప్రవర్తించరాదు. అలాగే ఏ ఒక్కసభ్యదేశానికి మాత్రమే వర్తక ప్రయోజనాలను అందించరాదు.

❁ గాట్ సభ్యదేశాల్లో ఏదైనా ఒక దేశానికి సుంకాల రాయితిని కల్పించినట్లయితే MFN ప్రకారం మిగిలిన అన్ని దేశాలకు ఈ సౌకర్యాన్ని కల్పించాల్సి ఉంటుంది.

❁ ఒక సభ్య దేశంలోని పరిశ్రమలను రక్షించుకోవటానికి దిగుమతి కోటాను నిర్ణయిస్తే, మిగిలిన సభ్య దేశాలపై దిగుమతి కోటా విధించవలసి వుంటుంది.

**బి) టారిఫ్‌ల ద్వారా రక్షణ :** పరస్పర టారిఫ్ తగ్గింపులలో అనుకున్నంత సమతౌల్యాన్ని సాధించటమే దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం. సభ్యదేశాలు దిగుమతుల సుంకాలను నిర్ణయించిన రేటు కంటే పెంచకూడదు. ఈ నిర్ణయమైన టారిఫ్ రేటు మిగిలిన అన్ని సభ్యదేశాలకు ఒకే విధంగా వర్తిస్తుంది.

**సి) విచక్షణారహిత్యము, ఇచ్చిపుచ్చుకొను విధానము, పారదర్శకత :** అన్ని సభ్య దేశాలు ఈ క్రింది సూత్రాలను పాటించాలి.

❁ **విచక్షణా రాహిత్యము :** కొన్ని ప్రత్యేక మినహాయింపులను తప్పించి ఏదైనా ఒక కాంట్రాక్టింగ్ పార్టీ (సభ్యదేశం) మరొక సభ్యదేశంపై వ్యాపార ఆంక్షలు లేక ప్రత్యేక మినహాయింపులు ఇచ్చినపుడు అవి వెంటనే ఇతర సభ్యదేశాలకు కూడా అన్వయింపబడతాయి.

❁ **ఇచ్చి పుచ్చుకొను విధానము :** ఒక సభ్య దేశం మరొక సభ్యదేశము పై విధించే వ్యాపార నిబంధనలు లేక కల్పించే వ్యాపార రాయితీలను కల్పించినపుడు, అవతలి సభ్యదేశము కూడా ఈ దేశానికి వాటిని కల్పించవలసి ఉంటుంది.

RIGHT CHOICE ACADEMY KHAIRAM HYDERABAD PH: 89850 95599

❁ **పారదర్శకత :** సభ్య దేశాల మధ్య ఎటువంటి రహస్య ఒప్పందాలు ఉండరాదు. అన్ని అంశాలు పారదర్శకముగా అందరికి తెలిసే విధంగా ఉండాలి.

**డి) బహుళ పాక్షిక ఒప్పందములు (Multirateral Negatiations) :** అన్ని కాంట్రాక్టు పార్టీలకు వాటి బహుళ పాక్షిక ఒప్పందాలలో గాట్ ఒక వేదికగా పని చేస్తుంది. ఇది సభ్యుల మధ్య జరిగే ఒడంబడికల నిర్వహణ, సమన్వయం చేసే బాధ్యతలను నిర్వహిస్తుంది.

**ఇ) ఒప్పంద తగాదాల మండలి (Council of Settlement Disputes) :**

❁ గాట్ కాంట్రాక్ట్ పార్టీల తగాదాలను పరిష్కరించే ప్రయత్నం చేస్తుంది. తగాదాల ఫిర్యాదును స్వీకరించడం, సమాధానపర్చడం మరియు తగాదాల పరిష్కారానికి అంతిమ మార్గముగా ఉంటుంది. ఏదైనా సభ్యదేశం మరొక సభ్యదేశం గాట్ యొక్క నియమ, నిబంధనలను ఉల్లంఘించినట్లుగా గాట్ దృష్టికి తీసుకొని వస్తే, వెంటనే ఫిర్యాదును నిశ్చయించడం 860 సమస్యను ఒక స్వతంత్ర నిపుణుల సంఘానికి నివేదిస్తుంది.

✧ **GATT కు సంబంధించిన ముఖ్య నిబంధనలు :**

1) సుంకాలను తగ్గించుట.
2) పరిమాణాత్మక ఆంక్షలను ఎత్తివేయడం.
3) MEN (Most Favoured Nation) హోదాను అన్ని సభ్యదేశాలకు ఇవ్వడం.
4) దేశాల మధ్య తగాదాల పరిష్కారం.

✧ భారత్‌తో సహా 117 దేశాలు GATT రద్దుకు ఎప్పుడు ఎక్కడ సంతకాలు చేశారు ?
**1994 ఏప్రియల్‌లో మొరాకోలోని మారకేష్ నగరం**

✧ GATT రద్దు చేయబడిన సంవత్సరం : **1994 డిసెంబర్ 12**

✧ GATT స్థానంలో క్రొత్తగా ఏర్పడిన శాశ్వత, చట్టబద్ధమైన సంస్థ : **WTO**

✧ WTO ఏ సంవత్సరంలో అములోకి వచ్చింది ? **1995 జనవరి 1**

## ➡ WTO : (World Trade Organisation)


*Robert Azevedo*

✧ **WTO స్థాపన : 1995 జనవరి 01**

✧ కార్యాలయం : **జెనీవా (స్విట్జర్లాండ్)**

✧ **సభ్యదేశాల సంఖ్య :** 160 (160వ దేశం యెమన్)

✧ అధ్యక్షుడు : **రాబర్ట్ అజవిడో (బ్రెజిల్)**

✧ సాధారణంగా 2 సంవత్సరాలకు ఒకసారి సమావేశం అవుతాయి.

✧ ఈ సమావేశాలకు సభ్యదేశాల నుండి హాజరయ్యే వారు వాణిజ్య మంత్రులు

✧ WTO మొదటి అధ్యక్షుడు : **రినాటో రిగ్గరో**

✧ WTO అధ్యక్షుని పదవీకాలం : **6 సం॥లు**

✧ WTO అంతర్జాతీయ వ్యాపార **కాపలాదారు (Watch Dog of the World Trade)** గా పనిచేస్తుంది.

✧ WTO ఇప్పటి దాకా **9 సార్లు సమావేశం** నిర్వహించింది.

✧ WTO ఇప్పటి సమావేశం **1996లో సింగపూర్‌లో** జరిగింది.

✧ WTO ప్రస్తుత సమావేశం **2013లో ఇండోనేషియాలో** జరిగింది.

✣ **ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) లక్షణాలు :**

1) బహుళ పాక్షిక వ్యాపార ఒప్పందాలను నెరవేర్చడంలో ఇది ఒక ముఖ్య విభాగము.
2) దీనిలో ప్రపంచ వ్యాప్త సభ్యతం ఉంది. ప్రస్తుతం 160 సభ్యదేశాలు ఉన్నాయి.
3) సభ్యుల మధ్య ఫలవంతమైన చర్చలకు వారధి వంటిది. **(MTAS/PTAS)**
4) ఇది గాట్ కంటే విశాల పరిధి గలది.
5) ఇది ఒక పూర్తి స్థాయి అంతర్జాతీయ సంస్థ.
6) ఇందులోని సభ్యులందరు ఒక్కొక్క ఓటు కలిగి సమాన అవకాశాలు కలిగి ఉంటారు.
7) దీనికి చట్టబద్ధ హోదా కలదు. కావున సభ్యులందరు దీన్ని నిబంధనలను ఉల్లంఘించరాదు. అలా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

### ✣ ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) లక్ష్యాలు :

ఎ) **WTO** ప్రధాన లక్ష్యం – జీవన ప్రమాణాన్ని పెంచడం, సంపూర్ణ ఉద్యోగిత మరియు సుస్థిర వృద్ధి, ఉత్పత్తిని విస్తరించడం, వస్తుసేవల వ్యాపారాన్ని ప్రపంచదేశాలకు విస్తరింపచేయడం.

బి) సుస్థిరాభివృద్ధిని సాధించుటకు ప్రపంచ వనరులను అఖిలషనీయముగా సద్వినియోగ పరచుకొంటూ సుస్థిర ఆర్థికాభివృద్ధి అనే లక్ష్యానికి అనుగుణముగా వనరుల వినియోగం జరిగేటట్లు చూడడం.

సి) అంతర్జాతీయ వ్యాపారం వల్ల అభివృద్ధి చెందుతున్న తక్కువ అభివృద్ధి చెందిన దేశాలకు రావాల్సిన అందేలా చూడడం.

డి) సభ్యదేశాలను పరస్పర ఒప్పందాల ద్వారా అందరికి ప్రయోజనకరంగా ఉంటుందని ఒప్పించడం.

ఇ) ఒక సమగ్ర, నమ్మకమైన, మరియు నాణ్యతతో కూడిన బహుళ పాక్షిక వర్తక వ్యవస్థను అభివృద్ధిచేయడం.

### ✣ ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) విధులు :

➳ ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) క్రింది విధులను నిర్వహిస్తుంది.

ఎ) WTO, ప్రపంచ వ్యాపార ఒప్పందాల అమలు, పరిపాలన మరియు కార్యాచరణలో చొరవ తీసుకుంటుంది.

బి) WTO తన సభ్యదేశాలను, వ్యాపార ఒప్పందాల్లో ఒక వేదికగా ఉపయోగపడుతుంది.

సి) వ్యాపార తగాదాలను పరిష్కరిస్తుంది. డి) ఇది సభ్య దేశాల జాతీయ వ్యాపార విధానాలను పర్యవేక్షిస్తుంది.

ఇ) ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతికంగా శిక్షణను, ఇతర సహాయాలను చేస్తుంది.

ఎఫ్) ఇది IMF, IBRD మరియు దాని అనుబంధ సంస్థలతో శాంతియుత సహాయ సహకార సంబంధాన్ని కలిగి ఉంటుంది.

### ✣ ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాలు :

➳ WTO వ్యవస్థాపనలో ఉరుగ్వే రౌండు సమావేశం నుండి గ్రహింపబడిన వ్యవసాయ ఒప్పందాలు, మార్కెట్‌కు సంబంధించిన, సేవలకు సంబంధించిన ఒప్పందాలు మరియు తగాదాల పరిష్కార వ్యవస్థ మొదలైన అనేక ఒప్పందాలను కలిగి ఉన్నప్పటికి ట్రిమ్స్ (TRIMS) మరియు ట్రిప్స్ (TRIPS) అనునవి అత్యంత ప్రధాన మరియు వివాదస్పద ఒప్పందాలు. ఇప్పుడు వీటిని స్పష్టత కోసం పరిశీలిద్దాం.

❁ **వ్యాపార సంబంధిత పెట్టుబడుల ఒప్పందం (TRIMS) :** ఇది విదేశీ పెట్టుబడులను కూడా స్వదేశీయమైనదిగా భావించమని పిలుపునిస్తూ, అందుకు గల అన్నిపరిమాణాత్మక అడ్డంకులను తొలగిస్తుంది. ఇది దేశాల వర్తకం మధ్య గల పరిమాణాత్మక నిబంధనల తొలగింపుకు 5 చర్యలను సూచించినది. ఒక దేశం WTO లో సభ్యదేశముగా చేరిన వెంటనే తన దేశంలోకి విదేశీ పెట్టుబడులను అనుమతిస్తూ, WTO ప్రత్యేకంగా ప్రతిపాదించిన కొన్ని మినహాయింపులు కాకుండ మిగిలిన అన్ని అడ్డంకులను తొలగించాలి. ఇటువంటి చర్యలు ఏవైనా చేపడితే, ప్రకటించిన 90 రోజులలోపు దానిని WTO దృష్టికి తీసుకొని రావాలి.

❁ **వ్యాపార సంబంధ మేధోసంపత్తి హక్కులు (TRIPS) :** వ్యాపార సంబంధ మేధోసంపత్తి హక్కులు (TRIPS) అనునవి ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) నిర్వహింపబడే ఒక అంతర్జాతీయ ఒప్పందము. దీని ప్రకారము బహు విధాలుగా ఉండే మేధోసంపత్తి నియంత్రణకు కొన్ని కనీస ప్రమాణాలను నిర్ణయించి అన్ని సభ్యదేశాలు ఆ ప్రమాణాలను పాటించే విధంగా చర్యలు చేపడతారు. ఇది ఒక వ్యక్తి లేక వ్యాపార సంస్థ లేక ఒక దేశ మేధాసంపత్తిని ఇతరులు చట్టవ్యతిరేకముగా ఉపయోగించకుండ చట్టబద్ద రక్షణను కల్పిస్తుంది. ఇందులోనే పేటెంట్ హక్కులు, కాపీ రైట్‌లు, మరియు బహిర్గతం గాని సమాచారము వంటి అనేక అంశాలను కూడా కలుపుతూ దీని పరిధిని విస్తృత పర్చడం జరిగింది. ఇటువంటి వస్తు పేటెంట్ 20 సంవత్సరాల వరక ఉంటుంది. అలాగే కాపీ రైటులు మరియు ఇతర సంబంధిత హక్కుల విషయంలో రక్షణ 50 సంవత్సరాల వరకు కొనసాగుతుంది.

### ✣ ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) మరియు భారతదేశం :

➳ భారత ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) తో అనేక ఒప్పందాలను కుదుర్చుకున్నది. అందులో కొన్ని ముఖ్యమైన ఒప్పందాలు, దిగువ పేర్కొనబడినవి.

ఎ) WTO లో భారతదేశం సభ్యదేశంగా చేరిన తర్వాత 67 శాతం సుంకాల నిర్ణయాలకు బద్దురాలై ఉంది.

RICHER CHOICE ACADEMY
THANNEERU, HYDERABAD. PH: 89850 95589

బి) భారతదేశం యొక్క విదేశీ వ్యాపార చెల్లింపుల శేషములోని సంక్షోభం నుండి త్వరగా కోలుకోవాలని **'పరిమాణాత్మక నియంత్రణ'** విషయంలో WTO ప్రత్యేక అనుమతినిచ్చింది. కానీ WTO యొక్క సలహా మేరకు 2000 సంవత్సరంలో 714 అంశాలపై, 2001లో 715 అంశాలపై పరిమాణాత్మక నియంత్రణలు తొలగించడం జరిగింది.

సి) WTO లోని TRIPS ఒప్పందానికి అనువుగా, 1999లో భారత ప్రభుత్వం **"పేటెంట్ సవరణ చట్టాన్ని"** చేసింది.

డి) గాట్ ఒప్పందం కింద, భారతదేశం 33 రకాల కార్యకలాపాలలో విదేశీ సేవ నిర్వాహకులను దేశంలోకి అనుమతించింది.

ఇ) భారత ప్రభుత్వం 1998 లో చేసిన **"కస్టమ్స్ మూల్యాంకన నియమాల చట్టం"** ను WTO ఒప్పందాల మేరకు సరిచేయడం జరిగింది.

### ✣ GATT మరియు WTO మధ్య భేదాలు :

➳ **W.T.O** అనేది గాట్‌కు పొడగింపు కాదు. కానీ గాట్ తరువాత వచ్చిన ఒక శాశ్వత సంస్థ. ఇది గాట్ రద్దుచేయబడి క్రొత్తగా పునఃస్థాపింపబడి ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంది. ఈ రెండింటి మధ్యగల భేదాలు క్రింది విధముగా ఉన్నాయి.

| గాట్ (GATT) | ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) |
|---|---|
| 1. దీనికి చట్టబద్ధత లేదు. | 1. ఇది చట్టబద్ధమైనది. |
| 2. ఇది శాసనసభల ద్వారా గాని, ప్రభుత్వాల ద్వారా సృష్టింపబడలేదు. | 2. ఇది సభ్య దేశాల శాసనసభలు, ప్రభుత్వాలచే ఒక ఒప్పందం ప్రకారం ఏర్పాటు చేయబడింది. |
| 3. ఇది ఐక్యరాజ్యసమితి ఏజెంట్ కాదు. | 3. ఇది ఐక్యరాజ్య సమితిలో సహకార సంబంధాలు కలిగి ఉంటుంది. |
| 4. కొన్ని ఎంపిక చేయబడిన అంశాలలో బహుళ పాక్షిక ఒప్పందాలకు సంబంధించి కొన్ని నియమ నిబంధనలను కలిగి ఉంది. ప్రత్యేక విషయాలకు ప్రత్యేక ఒప్పందాలు కలిగి ఉంటుంది. కాని సభ్యులు దానికి ఖచ్చితంగా లోబడి ఉండాల్సిన పని లేదు. ఏ సభ్యదేశమైన ఒప్పందం బయటే ఉండిపోవచ్చు. కేవలం సంతకం చేసిన సభ్యులే అందుకు లోబడి ఉంటారు. | 4. ఇందులోని ఒప్పందాలు శాశ్వతమైనవి. మరియు సభ్య దేశాలన్ని తప్పని సరిగా వాటికి లోబడక తప్పదు. నిబంధనలను ఉల్లంఘించిన సభ్యదేశం పై ఇతర సభ్యులు క్రమశిక్షణ చర్యలను తీసుకోవచ్చు. |
| 5. గాట్ సభ్యదేశాల మధ్య తలెత్తే తగాదాల పై చర్చించగలదు. కాని సభ్యులు ఖచ్చితంగా తన నిర్ణయాన్ని పాటించేలా చెయ్యలేదు. | 5. **WTO** లోని తగాదాలను పరిష్కారణ యంత్రాంగం స్వయం చాలకము, వేగవంతం మరియు అన్ని దేశాలు నిర్ణయాలకు బదులై ఉండాలి. |
| 6. ప్రపంచ వర్తక సమస్యలను చర్చించుటకు ప్రతి దశాబ్దంలో సమావేశామయ్యే ఒక వేదికగా గాట్ పని చేస్తుంది. | 6. ఇది పటిష్ట నియమాలతో సక్రమంగా స్థాపించబడిన సంస్థ కాబట్టి ఒప్పంద నిర్ణయాలు కాలబద్ధతను కలిగి ఉంటాయి. |
| 7. గాట్ నియమాలు వస్తు వ్యాపారానికి మాత్రమే సంబంధించినవి. | 7. **WTO** వస్తుసేవల వాణిజ్యమే కాక మేధస్సుకు సంబంధించిన మేధోసంపత్తి హక్కులు మరియు అనేక ఒప్పందాలు కలిగి ఉంది. |
| 8. ఇది డైరెక్టర్ జనరల్ ద్వారా నిర్వహింపబడే ఒక చిన్న సెక్రటేరియట్‌ను మాత్రమే కలిగి ఉండేది. | 8. ఇది పెద్ద సెక్రటేరియట్‌ను కలిగి పెద్ద నిర్వహణ స్వరూపాన్ని కలిగి ఉంది. |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD, PH: 8985095599

## ➡ అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF - International Monetary Fund) :

- ✧ **1944 జూలై** లో అమెరికా దేశంలో **న్యూహాంప్‌షైర్** రాష్ట్రంలోని బ్రిట్టన్ ఉడ్స్ అనే నగరంలో **44 దేశాల** ప్రతినిధులు సమావేశం కావటం జరిగింది. దీనినే **బ్రిటన్ సమావేశం** అంటారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం **IMF, IBRD** అనే **2** సంస్థలను నెలకొల్పాలని తీర్మానించారు. వీటినే **"బ్రిట్టన్ ఉడ్స్ కవలలు"** అంటారు.
- ✧ IMF స్థాపన : **1945, డిసెంబరు 27**
- ✧ పని చేయటం : **1947 మార్చి 01**
- ✧ ప్రధాన కార్యాలయం : **వాషింగ్టన్ (అమెరికా)**
- ✧ సభ్యదేశాల సంఖ్య : **189** (189వ దేశం నౌరు)
- ✧ **IMF** అధ్యక్షుడు : **క్రిస్టిన్ లగార్డే** (ఫ్రాన్స్ దేశపు మహిళా ఆర్థిక మంత్రి)
- ✧ **IMF ముఖ్య ఉద్దేశ్యం :** సభ్యదేశాలకు ద్రవ్య సహకారం అందించటం. చెల్లింపు శేషంలో అసమతుల్యతను తగ్గించటం (స్వల్పకాలిక రుణాలు)
- ✧ **1970** వరకు **IMF** లో జరిగే లావాదేవీలను **అమెరికన్ డాలర్లలో** కొలిచేవారు. **1971** నుండి **SDR** లలో చెపుతున్నారు.
- ✧ అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) ప్రధాన ఆర్థికవేత్తగా నియమించబడిన ప్రముఖ భారతీయ అమెరికన్ అర్థశాస్త్ర నిపుణురాలు : **గీతా గోపీనాథ్**
- ✧ ఈ బాధ్యతల్లో ఉన్న **మరీస్ ఆబ్‌స్ట్ ఫెల్డ్ 2018 డిసెంబర్ 31** న పదవీ విరమణ చేశారు.
- ✧ ప్రధాన ఆర్థికవేత్తగా IMF పరిశోధక విభాగానికి డైరెక్టర్‌గానూ ఈమె సేవలదిస్తారు. గీతా గోపీనాథ్ నియామకం విషయాన్ని 2018 అక్టోబర్ 1 నే ఐఎమ్ఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టీన్ గార్డ్ ప్రకటించారు.

## ➡ Special Drawing Rights (SDR)

- ✧ అంతర్జాతీయ ద్రవ్యత్వ సమస్య నివారణకు 1969 లో SDR లను ప్రవేశపెట్టింది.
- ✧ వాణిజ్య బ్యాంకులు పరపతి ద్రవ్యాన్ని సృష్టించినట్లే IMF, SDR లను జారీ చేస్తుంది.
- ✧ SDR లను **పేపర్ గోల్డ్** అని అంటారు.

☛ **గమనిక :** IMF ప్రతీ సంవత్సరం వివిధ దేశాల అభివృద్ధిపై ప్రచురించే నివేదిక : **వరల్డ్ ఎకనమిక్ అవుట్‌లుక్**
IMF లో అత్యధిక కోటా కలిగిన దేం : **అమెరికా**

- ✧ **1 SDR = 0.888671** గ్రా॥ బంగారానికి సమానం.

## ➡ e-సనద్ పోర్టల్ మరియు నేషనల్ అకాడమిక్ డిపోజిటరీ :

- ✧ దేశంలో విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా మలుచుటకు కేంద్ర మానవవనరులశాఖ ఇటీవల ప్రారంభించిన పోర్టల్ ఏది? **- e-సనద్ పోర్టల్ మరియు నేషనల్ అకాడమిక్ డిపోజిటరి (NAD)**
- ✧ ఇటీవల కేంద్ర మానవవనరులశాఖ ప్రారంభించిన వ్యక్తిగతమైన, విద్యాపరమైన, లేదా వాణిజ్య పరమైన డాక్యుమెంట్‌లను బౌతికంగా కాకుండా డిజిటల్ రూపంలో సరిచూసుకోగలిగే పోర్టల్ ఏది? **- e-సనద్ పోర్టల్**
- ✧ e-సనద్ పోర్టల్‌ను ఎవరు రూపొందించారు? **- నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (NIC)**
- ✧ అకాడమిక్ అవార్డులు, సర్టిఫికేట్‌లు, డిగ్రీలు, మార్కుల జాబితాలు మొదలగు వాటిని ఎప్పుడైనా నిలవ చేసుకోగలిగే, ఎప్పుడైనా తిరిగి పొందగలిగే ఆన్‌లైన్ నిల్వచేసే కేంద్రం ఏది? **-నేషనల్ అకాడమిక్ డిపోజిటరీ (NAD)**
- ✧ **ప్రపంచంలో ఆరవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ - భారత్**
  - ✾ IMF యొక్క వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ (WEO) యొక్క 2018 ఏప్రిల్ నివేదిక ప్రకారం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా (2017 GDP ప్రకారం) ఇటీవల ఏ దేశం నిలిచింది? **- భారతదేశం**
  - ✾ IMF యొక్క వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ (WEO) యొక్క 2018 ఏప్రిల్ నివేదిక ప్రకారం భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థ పరిమాణం (2017 GDP ప్రకారం) ఎంత? **- 2.6 ట్రిలియన్ డాలర్లు**
  - ✾ ఏ దేశంను వెనుకకు నెట్టి భారతదేశం ప్రపంచంలో ఆరవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇటీవల నిలిచింది? **- ఫ్రాన్స్**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

* IMF యొక్క వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ (WEO) యొక్క 2018 ఏప్రిల్ నివేదిక ప్రకారం 2018 సంవత్సరంలో భారతదేశం ఆర్థిక వృద్ధిరేటు ఎంత శాతం ఉండవచ్చు? **- 7.4%**
* IMF యొక్క వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ (WEO) యొక్క 2018 ఏప్రిల్ నివేదిక ప్రకారం 2019 సంవత్సరంలో భారతదేశం ఆర్థిక వృద్ధిరేటు ఎంత శాతం ఉండవచ్చు? **- 7.8%**
* IMF యొక్క వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ (WEO) యొక్క 2018 ఏప్రిల్ నివేదిక ప్రకారం ప్రపంచంలో మొదటి పది స్థానాలలో నిలిచిన అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు

| దేశం | ర్యాంకు | ఆర్థికవ్యవస్థ పరిమాణం (US $ లలో GDP) (ట్రిలియన్ డాలర్లలో) |
|---|---|---|
| 1. యునైటెడ్ నేషన్స్ | 1 | 19.39 |
| 2. చైనా | 2 | 12.01 |
| 3. జపాన్ | 3 | 4.87 |
| 4. జర్మనీ | 4 | 3.68 |
| 5. యునైటెడ్ కింగ్ డమ్ | 5 | 2.62 |
| 6. ఇండియా | 6 | 2.61 |
| 7. ఫ్రాన్స్ | 7 | 2.58 |
| 8. బ్రెజిల్ | 8 | 2.05 |
| 9. ఇటలీ | 9 | 1.93 |
| 10. కెనడా | 10 | 1.65 |

☛ **గమనిక :** IMF ప్రతీ సంవత్సరం వివిధ దేశాల అభివృద్ధిపై ప్రచురించే నివేదిక : **వరల్డ్ ఎకనమిక్ అవుట్‌లుక్**
IMF లో అత్యధిక కోటా కలిగిన దేం : **అమెరికా**

## ➡ అంతర్జాతీయ పునర్నిర్మాణ బ్యాంకు :
## (IBRD - International Bank for Reconstruction and Development)

✧ IBRD స్థాపన : **1945 డిసెంబరు 27**
✧ పనిచేయటం : **1946 జనవరి 01**
✧ కేంద్ర కార్యాలయం : **వాషింగ్టన్ DC (అమెరికా)**
✧ సభ్యదేశాల సంఖ్య : **188 (188వ దేశం దక్షిణ సూడాన్)**
✧ IBRD ని **ప్రపంచ బ్యాంక్** అని కూడా అంటారు.
✧ IBRD అధ్యక్షుడు : **జిమ్ యాంగ్ కిమ్ (దక్షిణ కొరియా)** (2019 ఫిబ్రవరి 1న అధ్యక్ష పదవి నుండి వైదొలగనున్నారు)
✧ ఈయన తరువాత జిమ్ యాంగ్ కిమ్ స్థానంలో ప్రపంచ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి **(CEO) "క్రిస్టలినా జార్జివా"** తాత్కాలిక అధ్యక్షునిగా **2019, ఫిబ్రవరి 1** న భాద్యతలు స్వీకరించనున్నారు.
✧ **ఉద్దేశ్యం** : సభ్యదేశాలకు దీర్ఘకాలిక రుణాలు అందిస్తుంది.
✧ IBRDకి **4** అనుబంధ సంస్థలు కలవు. IBRD ఆర్థిక సంవత్సరం **జూలై 1** న ప్రారంభమై **జూలై 30** న ముగుస్తుంది.

1. **IFC** : 1956 - International Finance Corporation
2. **IDA** : 1960 - International Development Association
3. **ICSID** : 1966 - International Centre for Settlement Investment Dispute
4. **MIGA** : 1988 - Multilateral Investment Guarantee Association

✧ పై నాలుగు సంస్థల కేంద్ర కార్యాలయాలు **వాషింగ్టన్** లో కలవు.
✧ IBRD మరియు దాని అనుబంధ సంస్థలను కలిపి ఏమంటారు ? **వరల్డ్ బ్యాంక్ గ్రూప్**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

### ✠ UNCTAD (United Nations Conference on Trade and Development)

- ✧ UNCTAD ప్రధాన కేంద్రం : **జెనీవా (స్విట్జర్లాండ్).**
- ✧ UNCTAD ను స్థాపించిన సంవత్సరం : **1964.**

### ✠ OPEC :

- ✧ OPEC అనగా : **Organisation of the Petroleum Exporting countries.**
- ✧ OPEC ప్రధాన కేంద్రం : **వియన్నా (ఆస్ట్రియా).**
- ✧ OPEC లో సభ్యదేశాలు : **14.**

### ✠ APEC :

- ✧ APEC అనగా : **Asia Pacific Economic Cooperation.**
- ✧ APEC ప్రధాన కేంద్రం : **సింగపూర్**
- ✧ APEC ను స్థాపించిన వ్యక్తి : **బాబ్ హాక్.**
- ✧ APEC ను స్థాపించిన సం॥ : **1989.**
- ✧ APEC లో సభ్యదేశాల సంఖ్య : **21.**

### ➡ యూరోపియన్ యూనియన్ (EU) :

- ✧ EU స్థాపించబడిన సం॥ : **1999.**
- ✧ ప్రస్తుతం సభ్యదేశల సంఖ్య : **28.**
- ✧ EU ప్రధాన కేంద్రం : **బ్రస్సెల్స్.**
- ✧ EU నుంచి ఇటీవల వైదొలగిన దేశం : **బ్రిటన్.**

☛ **గమనిక :** EU నుండి బ్రిటన్ వైదొలగడాన్ని **బ్రెగ్జిట్** అంటారు.

### ✠ OECD :

- ✧ OECD అనగా Organisation for Economic Co-operation and Development.
- ✧ OECD ని స్థాపించిన సంవత్సరం : **1961.**
- ✧ OECD లో ప్రారంభ సభ్యదేశాల సంఖ్య : **35.**
- ✧ OECD ప్రధాన కేంద్రం : **పారిస్**
- ✧ OECD పూర్వనామం : **OEEC**

☛ **గమనిక :** OEEC అనగా **Organisation for European Economic Co-operation.**

### ✠ ASEAN :

- ✧ ASEAN అనగా Association of South East Asian Nations (ఆగ్నేయాసియా దేశాల కూటమి).
- ✧ ASEAN ప్రధాన కేంద్రం : **జకార్తా.**
- ✧ ASEAN స్థాపన : **1967.**
- ✧ సభ్యదేశాల సంఖ్య : **10.**

### ✠ SAARC :

- ✧ SAARC అనగా South Asian Association for Regional Cooperation (దక్షిణాసియా దేశాల కూటమి).
- ✧ SAARC ప్రధాన కేంద్రం : **ఖాట్మండు.**
- ✧ SAARC అధికార భాష : **ఆంగ్లము.**
- ✧ సార్క్‌ను స్థాపించిన సంవత్సరం : **1985.**
- ✧ సార్క్‌లో సభ్యదేశాలు : **8.**

అవి **1) భారత్, 2) పాకిస్తాన్, 3) బంగ్లాదేశ్, 4) నేపాల్, 5) శ్రీలంక, 6) భూటాన్, 7) మాల్దీవులు, 8) ఆఫ్ఘనిస్తాన్**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

### ✠ NAFTA :

- ✧ NAFTA అనగా **North American Free Trade Agreement.**
- ✧ NAFTA లో సభ్యదేశాలు : **అమెరికా, కెనడా, మెక్సికో.**
- ✧ NAFIA అమలులోకి వచ్చిన సంవత్సరం : **1994.**

### ✠ SAFTA :

- ✧ SAFTA అనగా **South Asian Free Trade Area.**
- ✧ SAFTA ఒప్పందాన్ని 2004 లో ఇస్లామాబాద్‌లో ఆమోదించారు.
- ✧ SAARC లో సభ్యదేశాలన్నీ SAFTA లో సభ్యత్వం కలిగి ఉన్నాయి.

### ✠ G5 దేశాల కూటమి

- ✧ G5 లో సభ్యదేశాలు : **బ్రెజిల్, చైనా, భారత్, మెక్సికో, దక్షిణాఫ్రికా.**
- ✧ G5 స్థాపన : **2005.**

### ✠ G8 దేశాల కూటమి

- ✧ G8 స్థాపన : **1975.**
- ✧ G8 లో సభ్యదేశాలు : **ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్, జపాన్, అమెరికా, కెనడా, ఇటలీ, రష్యా.**
- ✧ G8 ప్రధాన కేంద్రం : **న్యూయార్క్**
- ✧ G8 దేశాల 44 వ సమావేశం **2018 జూన్ 8** మరియు **9 వ** తేదీలలో కెనడాలోని **క్యూబెక్ నగరంలో** జరిగింది.

### ✠ G15 దేశాల కూటమి

- ✧ G15 స్థాపన : **1989.**
- ✧ G8 లో సభ్యదేశాలు : **అల్జీరియా, ఈజిప్ట్, కెన్యా, నైజీరియా, సెనెగల్, జింబాబ్వే, భారత్, ఇండోనేషియా, ఇరాన్, మలేషియా, శ్రీలంక, అర్జెంటీనా, బ్రెజిల్, చిలీ, జమైకా, మెక్సికో, పెరూ, వెనిజులా.**
- ✧ G15 దేశాల కూటమి ప్రధాన కేంద్రం : **జెనీవా (స్విట్జర్లాండ్)**

### ✠ BRICS కూటమి

- ✧ BRICS కూటమిలో సభ్యదేశాలు : **బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా.**
- ✧ BRICS ను స్థాపించినా సంవత్సరం : **2006.**
- ✧ BRICS మొదటి సమావేశం ఎకాటెరిన్‌బర్గ్ (రష్యా) లో 2009 లో జరిగింది.
- ✧ BRICS కూటమిలో దక్షిణాఫ్రికా చేరిన సంవత్సరం : **2010.**

### ➨ బ్రిక్స్ బ్యాంక్

- ✧ BRICS BANK ను స్థాపించిన సంవత్సరం : **2014.**
- ✧ బ్రిక్స్ బ్యాంక్ నూతన నామం : **న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్.**
- ✧ బ్రిక్స్ బ్యాంక్ ప్రధాన కేంద్రం : **షాంఘై (చైనా).**
- ✧ బ్రిక్స్ బ్యాంక్ ప్రస్తుత అధ్యక్షుడు : **కె.వి. కామత్.**
- ✧ బ్రిక్స్ బ్యాంక్ అధికార భాష : **ఆంగ్లము.**

### ➨ ఆసియా అభివృద్ధి బ్యాంక్ (Asian Development Bank - ADB)

- ✧ ADB స్థాపన : **1966.**
- ✧ ADB ప్రధాన కేంద్రం : **మనీలా (ఫిలిప్పీన్స్).**
- ✧ ADB లో సభ్యదేశాల సంఖ్య : **67.**
- ✧ ADB ప్రస్తుత అధ్యక్షుడు : **తకహికో నకావో.**
- ✧ ADB స్థాపన ఉద్దేశ్యం : **సామాజిక, ఆర్థిక, అభివృద్ధి.**

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. PH: 89859 95599

# 10 స్టాక్ మార్కెట్ (STOCK MARKET)

- వాటాలను అమ్మకాలు, కొనుగోలు చేసే మార్కెట్‌ను **స్టాక్ మార్కెట్** అంటారు.
- ప్రపంచంలో తొలి స్టాక్ మార్కెట్ **ఆమ్‌స్టర్‌డామ్ స్టాక్ ఎక్స్ఛేంజ్.** దీనిని 1602 లో **డచ్ ఈస్టిండియా కంపెనీ 1602** లో స్థాపించింది.
- **1773** లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన **లండన్ స్టాక్ మార్కెట్** ను ఇంగ్లాండ్‌లో ఏర్పాటు చేశారు.
- **1817** లో ప్రస్తుత ప్రపంచంలో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా గుర్తించబడిన **న్యూయార్క్ స్టాక్‌మార్కెట్‌ను అమెరికాలో** ఏర్పాటు చేశారు.
- **మూలధన మార్కెట్ :** కార్పొరేట్ సంస్థలకు, ప్రభుత్వరంగ సంస్థలకు దీర్ఘకాలిక మరియు మధ్యకాలిక రుణాలను అందించే మార్కెట్‌ను మూలధన మార్కెట్ అంటారు.
- **ద్రవ్య మార్కెట్ :** కార్పొరేట్ సంస్థలకు, మరియు ప్రభుత్వ రంగ సంస్థలకు స్వల్పకాలిక రుణాలను మార్కెట్‌ను ద్రవ్య మార్కెట్ అంటారు.
- **గవర్నమెంట్ మార్కెట్ :**
  - ఈ మార్కెట్‌ను **Gilt Edge** అని కూడా వ్యవహరిస్తారు.
  - Gilt Edge అనగా అత్యంత శ్రేష్టమైన, బంగారంతో సమానమైనదని అర్థం.
  - కేంద్ర ప్రభుత్వానికి తాత్కాలిక రుణాలు అవసరమైతే ట్రెజరీ బిల్లులు, ప్రభుత్వ సెక్యూరిటీలు, ప్రభుత్వరంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు జారీచేసి రుణాలు సేకరించే మార్కెట్‌ను Gilt Edge మార్కెట్ అంటారు.
  - ట్రెజరీ బిల్లులకు నిర్దిష్ట కాల పరిమితి ఉంటుంది.
  - ట్రెజరీ బిల్లులకు నిర్దిష్ట కాలపరిమితి ఉంటుంది.
  - ట్రెజరీ బిల్లులను కేంద్ర ప్రభుత్వం తరపున RBI జారీ చేస్తుంది.
  - ఈ మార్కెట్ ద్వారా కేంద్ర ప్రభుత్వం స్వల్పకాలిక ఋణాలను సేకరిస్తుంది.
- **కార్పొరేట్ మార్కెట్ :** కంపెనీ చట్టం ప్రకారం రిజిస్టర్ చేయబడిన సంస్థలను కార్పొరేట్ అని వ్యవహరిస్తారు. సాధారణంగా వీటి చివరన Limited అని వుంటుంది.
- **ప్రాథమిక మార్కెట్ :** కంపెనీలు తమకు అవసరమైన నిధులను వాటాలు జారీచేయడం ద్వారా, ఋణాలు సేకరించుట ద్వారా సహకరించు మార్కెట్‌ను ప్రాథమిక మార్కెట్ అంటారు. దేశంలో కంపెనీల అభివృద్ధికి బలమైన ప్రాథమిక మార్కెట్ సహకరిస్తుంది.
- **Initial Public Offer (IPO) :**
  - కంపెనీ తన జీవితకాలంలో మొదటిసారి ప్రజలకు వాటాలను జారీచేసి పెట్టుబడి లేదా మూలధనం సేకరించు విధానాన్ని **IPO** అంటారు.
  - కంపెనీలు ప్రకటనల ద్వారా తమ వాటాలను ప్రజలకు విక్రయిస్తాయి. ఇటువంటి ప్రకటనలను Prospectus అంటారు.
- **Followed Public Offer (FPO) :** కంపెనీ మొదటిసారి మినహా ప్రజలకు వాటాలను జారీచేసే విధానాన్ని **FPO** అంటారు.
- **Private Placement :** కంపెనీలు కేవలం గుర్తించబడిన వ్యక్తులకు, సంస్థలకు మాత్రమే వాటాలను జారీచేయు పద్ధతులను Private Placement అని అంటారు.
- **Rights to Issue :** ప్రస్తుతం గల వాటాదారులకు మాత్రమే మరలా వాటాలను విక్రయిస్తే **Rights to Issue** అంటారు.
- **ఋణపత్రాలు :** 1986 నుండి నేరుగా కంపెనీలు ప్రజల వద్ద నుండి ఋణాలను సేకరించుటకు అనుమతించారు. ఋణాలను బాండ్లు, డిబెంచర్లు, కమర్షియల్ పేపర్లు అను పేర్లతో ప్రజల వద్ద నుండి సేకరిస్తారు.
- **సెకండరీ మార్కెట్ :**
  - సాధారణ భాషలో దీన్ని షేర్ మార్కెట్ లేదా స్టాక్ మార్కెట్ లేదా స్టాక్ ఎక్స్ఛేంజ్ అని వ్యవహరిస్తారు.
  - ప్రాథమిక మార్కెట్‌లో పొందిన వాటాలు, ఋణపత్రాలను విక్రయించుటకు ఏర్పాటు చేయబడిన మార్కెట్‌లోనే **సెకండరీ మార్కెట్** అంటారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM HYDERABAD. Ph : 89850 95599

✵ బలమైన సెకండరీ మార్కెట్ ప్రాథమిక మార్కెట్‌ను ప్రోత్సహిస్తుంది.

✵ జాతీయ స్థాయిలో **5**, ప్రాంతీయ స్థాయిలో **21** ఎక్స్ఛేంజ్‌లు కలవు.

## ➡ Bombay Stock Exchange (BSE) :

✧ మన దేశంలో **తొలి స్టాక్ మార్కెట్‌ను 1875లో బాంబే**లో ప్రారంభించారు. (ఇది ఆసియాలోనే మొదటిగా ఏర్పాటు చేయబడిన స్టాక్ మార్కెట్)

✧ దీనిని బాంబేలోని **దలాల్ వీధిలో** కొంతమంది వ్యాపారస్థులు స్థాపించారు.

✧ 1986 లో BSE Sensex అనే పేరుతో ఒక సూచీని ప్రవేశపెట్టారు.

✧ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జరిగే లావాదేవీలను Sensex లలో కొలుస్తారు.

✧ Sensex అనగా **Sensitive Index**.

✧ Sensitive Index ద్వారా Sensitive 30 కంపెనీల వాటాల ధరలను పరిగణిస్తూ భార సగటు పద్ధతిలో ప్రతీ 15 సెకండ్లకు ఒకసారి లెక్కిస్తారు.

✧ సెన్సెక్స్ బేస్ ఇయర్ : **1978-79**.

✧ ప్రస్తుతం భారత్‌లో స్టాక్ మార్కెట్ల సంఖ్య : **25**.

☛ **గమనిక :** భారతదేశంలో అతిపురాతన స్టాక్ ఎక్స్ఛేంజ్ : **బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్.**

✧ BSE చిన్నతరహా కంపెనీలకు **Indo Next** అనే పేరుతో ప్రత్యేక సూచీని ప్రకటిస్తుంది.

✧ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ స్థాపకుడు : **ప్రేమ్‌చంద్ రామ్‌చంద్.**

✧ BSE ప్రస్తుత MD & CEO : **అశిష్ కుమార్ చౌహాన్**, ఛైర్మన్ - **ఎస్.రవి**

## ➡ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (National Stock Exchange - NSE)

✧ 1992 లో **నాదకర్ణి కమిటీ** సిఫారసుల మేరకు బొంబాయి ప్రధాన కేంద్రంగా స్థాపించారు.

✧ UTI, IDBI, LIC, PNB మొదలగు ఆర్థిక సంస్థలు NSE ని స్థాపించాయి.

✧ 1994 నుండి NSE లావాదేవీలను ప్రారంభించింది.

✧ షేర్ మార్కెట్‌లో కరెన్సీ ఫ్యూచర్‌ను మొదటగా ప్రవేశపెట్టింది.

✧ 1996 ఏప్రిల్ 1 నుండి NIFTY అనే పేరుతో సూచీని ప్రవేశపెట్టింది.

✧ NSE లో షేర్ల లావాదేవీలను NIFTY లలో కొలుస్తారు.

✧ NSE లో ఉన్న సూచీలు : **1) NIFTY 50  2) NIFTY NEXT 50  3) NIFTY 500**

✧ NSE ప్రస్తుత ఛైర్మన్ : **అశోక్ చావ్లా**

## ➡ MCX (Multi Commodity Exchange) :

✧ MCX ని స్థాపించిన సం॥ : **2003 నవంబర్ 10**.

✧ MCX ప్రధాన కేంద్రం : **ముంబయి**.

✧ MCX ప్రస్తుత ఛైర్మన్ : **సౌరవ్ చంద్ర.**

✧ MCX పై పూర్తి స్థాయి నియంత్రణ **Forward Markets Commission** కలిగి ఉంటుంది.

☛ **గమనిక :** 1) Forward Markets Commission ప్రధాన కేంద్రం : **ముంబయి**.
2) FMC ని స్థాపించిన సంవత్సరం : **1953**.

✧ MCX లలో Futures లేదా Futures Contracts ల యొక్క క్రయ విక్రయాలు జరుగుతాయి.

✧ భవిష్యత్‌కు సంబంధించి ప్రస్తుతం కొనుగోలుదారు, అమ్మకందారుల మధ్య జరిగే ఒప్పందాలను **Futures** అంటారు.

✧ చెరకు, నూనెగింజలు, పత్తి మొదలగు వాణిజ్య పంటలలో Futures ఒప్పందాలు జరుగుతుంటాయి.

✧ MCX-SX లిమిటెడ్ అక్టోబర్ 2008 లో SEBI ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజ్‌గా గుర్తించబడినది.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

## ➡ OTCEIL (Over the Counter Exchange of India Limited)

✧ 1990 లో బొంబాయి కేంద్రంగా స్థాపించారు.

✧ కేవలం చిన్నతరహా కంపెనీల వాటాలను విక్రయించేందుకు భారత ప్రభుత్వం ఈ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ను ప్రారంభించింది.

## ➡ ICSEIL (Inter Connected Stock Exchange of India Limited)

✧ 1998 లో **బొంబాయి** కేంద్రంగా స్థాపించబడింది.

✧ దేశంలోని అన్ని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లను ఆన్‌లైన్ విధానంలో అనుసంధానం చేసి లావాదేవీలను ప్రోత్సహిస్తుంది.

## ☞ స్టాక్ మార్కెట్ పదజాలం

✧ **BULL :** స్టాక్ మార్కెట్‌లలో వాటా ధరలు నిరంతరం పెరగడాన్ని **Bull ధోరణి** అంటారు.

✱ వాటాల ధరలను పెంచడానికి అధిక స్థాయిలో కొనుగోళ్ళను చేసే బ్రోకర్లను **Bull బ్రోకర్లు** అంటారు.

✧ **BEAR :** వాటాల ధరలు నిరంతరం తగ్గుతూ ఉంటే **Bear ధోరణి** అంటారు.

✱ వాటాల ధరలను తగ్గించి భవిష్యత్తులో తక్కువ ధరలకే మరలా వాటాలను కొనుగోలు చేయాలని అధికస్థాయిలో విక్రయించే బ్రోకర్లను **Bear బ్రోకర్లు** అంటారు.

✧ **STAG :** పబ్లిక్ ఇష్యూల ద్వారా లేదా అతి తక్కువ ధరల వద్ద భారీ స్థాయిలో వాటాలను కొనుగోలు చేసి ధరలు పెరిగినప్పుడు దశలవారీగా వాటాలను విక్రయిస్తూ లాభాలను పొందే పెట్టుబడిదారులను **Stag** అంటారు.

✧ **MELT DOWN :** వాటాల ధరలు వేగంగా తగ్గుతూ నష్టాలను నమోదు చేయడాన్ని **Melt Down** అంటారు.

✧ **BLUE CHIP SHARES :** స్వల్పకాలంలోనే అత్యధిక లాభాలను ఆర్జించే వాటాలు.

✧ **READY FORWARD DEAL :** ఒక బ్యాంకు మరొక బ్యాంకుకు స్వల్పకాలిక అవసరాలు తీర్చేందుకు సెక్యూరిటీ తీసుకుని ఇచ్చే మొత్తాన్ని Ready Forward Deal అంటారు.

✧ **DOUBLE READY FORWARD DEAL:** బ్యాంకులు, వివిధ రకాల సెక్యూరిటీలను వివిధ కాలవ్యవధి ఉన్న సెక్యూరిటీలకు ఒకేసారి విక్రయించడాన్ని Double Ready Forward Deal అంటారు.

✧ **INSIDER TRADING :** కంపెనీల గురించి ప్రచురితం కాని, ప్రజలకు అందుబాటులో లేని రహస్య సమాచారం ఆధారంగా ఆ కంపెనీలు సెక్యూరిటీలలో లావాదేవీలు నిర్వహించి లాభాలను సంపాదించడం కానీ, నష్టాలను నివారించుకోవడం గాని చేస్తే దానిని Insider Trading అంటారు. ఇది చట్టరీత్యా నేరం.

✧ **DIVIDEND (డివిడెండ్) :** కంపెనీ ఒక ఆర్థిక సంవత్సరంలో సంపాదించిన లాభాల నుండి కొంత భాగాన్ని వాటాదారులకు పంచడం జరుగుతుంది. దీనినే డివిడెండ్ అంటారు.

✧ **మ్యూచువల్ ఫండ్ కంపెనీ :** ప్రజల వద్ద నుండి యూనిట్ల రూపంలో డిపాజిట్ సేకరించి స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే ప్రత్యేక కంపెనీలు.

☛ **గమనిక :** భారత్‌లో మొట్టమొదటి మరియు అతిపెద్ద మ్యూచువల్ ఫండ్ కంపెనీ : **UTI.**

✧ **FII (Foreign Insitutional Investors) :**

✱ విదేశాలకు చెందిన ఆర్థిక సంస్థలు FII ద్వారా లైసెన్స్ పొంది దేశీయ స్టాక్ మార్కెట్‌లలో లావాదేవీలు నిర్వహించవచ్చు. వీరినే FII పెట్టుబడిదారులు అంటారు.

✱ FII పెట్టుబడులను హెడ్జ్ ఫండ్స్ (Hedge funds) అంటారు.

✱ FII పెట్టుబడిదారులను బటర్‌ఫ్లై ఇన్వెస్టర్స్ అంటారు.

✧ **P-Note (Participatory Note) :**

✱ విదేశాలలోని వ్యక్తులు నేరుగా దేశీయ మార్కెట్‌లలో వాటాలను లేదా పెట్టుబడులను సమకూర్చరాదు.

✱ విదేశీయులు FII ల ద్వారా పెట్టుబడులు పెట్టవచ్చు.

✱ ఇటువంటి విదేశీయులకు FII లు జారీచేయు పత్రాన్ని **P-Note** అంటారు.

✧ **ADR (American Depository Receipts) :** దేశీయ కంపెనీలు అమెరికాలో వాటాలను జారీ చేయు విధానాన్ని **ADR** అంటారు.

✧ **GDR (Global Depository Receipts) :** దేశీయ కం పెనీలు ఇతర దేశాలలో వాటాలను జారీచేసే విధానాన్ని **GDR** అంటారు.

BRIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. PH : 8385095399

✧ **ECB (External Commercial Borrowings) :** దేశీయ కార్పొరేట్ సంస్థలు విదేశాల నుండి తీసుకునే వాణిజ్యపరమైన దీర్ఘకాలిక రుణాలను ECB అంటారు.

✧ **FPI (Foreign Portfolio Investment) :** కె.ఎం.చంద్రశేఖర్ కమిటీ 2014 లో సిఫార్సు చేసింది.

✾ దీనిని SEBI మార్చి 25, 2014 న ఆమోదించింది.

✾ FPI ని 10 బిలియన్ డాలర్ల వరకు అనుమతిస్తారు.

✾ అది దాటితే దాన్ని FDI గా పరిగణించవలెను.

✧ **Stop-Loss-Order :** ఒక సెక్యూరిటీ ధర, రిజిస్టర్ ధరకు తగ్గినప్పుడు ఆ సెక్యూరిటీని అమ్మమని ఆర్డర్ చేయడం.

✧ **Fill or Kill :** అమ్మడం లేదా కొనడం.

✧ **Kerb Trading :** స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో సాధారణ వర్తక సమయం మించిన తర్వాత జరిగే అనధికారిక వర్తకం.

✧ **Sweet Equity :** ఉద్యోగులకు జారీ చేయు వాటాలు.

✧ **Circuit Breaker :** తాత్కాలికంగా లావాదేవీలను నిలిపివేయడం.

✧ **Cross Border Exchange :** భారతదేశంలో విదేశీ మారక ద్రవ్య వ్యాపారం.

**వివిధ దేశాల స్టాక్ ఎక్సేంజ్‌లు - వాటి సూచీలు**

| | | | |
|---|---|---|---|
| 1. జర్మనీ | మిడ్‌డాక్స్ | 6. సింగపూర్ | సిమెక్స్ (Simex) |
| 2. హాంకాంగ్ | హాంగ్‌సెంగ్ | 7. న్యూయార్క్ | డౌజోన్స్ (DowZones) |
| 3. Bombay | SENSEX | 8. షాంగై (చైనా) | SSE Index |
| 4. NSE | NIFTY | 9. దక్షిణ కొరియా | కోసి (KOSPI) |
| 5. టోక్యో | నిక్కి (Nikkie) | | |

☛ **గమనిక :** 1) స్టాక్ మార్కెట్‌లో ట్రేడ్ అయిన ఏదైనా కంపెనీ యొక్క విలువను ఏమని పిలుస్తారు? **మార్కెట్ కాపిటలైజేషన్ (లేదా) m-cap**

2) ఏదైనా కంపెనీ యొక్క మొత్తం షేర్లను ప్రస్తుతం వున్న షేర్ విలువతో గుణించగా వచ్చే విలువను ఏమని పిలుస్తారు ? **ఆ కంపెనీ యొక్క మార్కెట్ కాపిటలైజేషన్ (లేదా) m-cap**

3) భారతదేశానికి చెందిన మొట్టమొదటి 100 బిలియన్ డాలర్ల మార్కెట్ కాపిటలైజేషన్ సాఫ్ట్‌వేర్ కంపెనీగా TCS (టాటా కన్సల్టెన్సీ సర్వీస్ కంపెనీ) ఆవిర్భవించి ప్రపంచంలోని 100 అతి ఎక్కువ విలువైన కంపెనీలలో ఎన్నవ స్థానం పొందింది ? **97 స్థానం**

4) భారతదేశానికి చెందిన మొట్టమొదటి 100 బిలియన్ డాలర్ల మార్కెట్ కాపిటలైజేషన్ సాధించిన కంపెనీగా 2017వ సం॥లో ఏ కంపెనీ ఆవిర్భవించింది. **- ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్**

5) ప్రపంచంలో ఇంతవరకు 100 బిలియన్ డాలర్ల మార్కెట్ కాపిటలైజేషన్ సాధించిన కంపెనీలుగా ఎన్ని ఉన్నాయి ? - **96**

✧ *ప్రపంచంలో అత్యధిక మార్కెట్ కాపిటలైజేషన్ కలిగిన మొదటి పది కంపెనీలు :*

| కంపెనీ పేరు | మార్కెట్ కాపిలైజేషన్ విలువ (బిలియన్ డాలర్లలో) |
|---|---|
| 1. Apple | 877 |
| 2. Alphabet | 757 |
| 3. Amazon | 755 |
| 4. Microsoft | 740 |
| 5. Berkshire Hathaway | 494 |
| 6. Tencent Holding | 492 |
| 7. Facebook | 487 |
| 8. Alibaba | 465 |
| 9. JP Morgan Chase | 381 |
| 10. J & J | 342 |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 8985055559

# 11 విదేశీ వర్తకం (FOREIGN TRADE)

✧ ఒక దేశం మరొక దేశంతో కానీ, ఇతర దేశాలతో చేయు వ్యాపారాన్ని **విదేశీ వర్తకం** అంటారు. ఇందులో వస్తుసేవల ఎగుమతులు, దిగుమతులు ఉంటాయి.

✧ ప్రపంచ దేశాల మధ్య సహజ వనరుల్లో తేడాల వల్ల, మూలధన లభ్యతల తేడాల వల్ల, శ్రామికుల నైపుణ్యంలో తేడాల వల్ల అంతర్జాతీయ వ్యాపారం అనివార్యం అవుతుంది.

✧ ఒక దేశం విదేశాలతో వ్యాపారం చేయకుండా ఒంటరిగా ఉండిపోతే దానిని **'నియత ఆర్థిక వ్యవస్థ'** అంటారు.

✧ వ్యాపారవేత్తలు ఒక దేశం అధిక బంగారాన్ని కలిగి ఉండటం వల్ల ధనిక దేశంగా ఉండగలదని భావించి, విదేశీ వ్యాపారము ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని, ఎగుమతులను పెంచి బంగారాన్ని సంపాదించాలని, దిగుమతులను పరిమితం చేయాలని భావించారు. దీనిని వాణిజ్యవాదులు ఖండించారు.

✧ ఒక దేశం యొక్క సామర్థ్యం ఆ దేశంలోగల బంగారంపై కాకుండా, దేశంలోని వస్తు సేవలపై కూడా ఆధారపడి ఉంటుంది కాబట్టి స్వేచ్ఛా వ్యాపారం ద్వారా ఒక దేశ సంక్షేమాన్ని పెంచవచ్చని పేర్కొంటూ అంతర్జాతీయ వ్యాపారానికి ప్రాధాన్యతనిచ్చారు.

☛ **గమనిక :** 1) నిరపేక్ష వ్యయ సిద్ధాంతాన్ని ప్రవచించినవాడు - **ఆడంస్మిత్.**
2) తులనాత్మక వ్యయ సిద్ధాంతం - **రికార్డో**
3) అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతం - **హిక్సర్ & ఓట్లాస్.**

**ప్రపంచ వర్తకంలో భారత్ వాటా**

| సంవత్సరం | వాటా |
|---|---|
| 1757 | 30 |
| 1857 | 18 |
| 1950 | 1.8 |
| 2007-08 | 1.03 |
| 2008-09 | 1.3 |
| 2013-14 | 2 |
| 2016 | 2.21 |

✧ 2016-17 లో భారతదేశ ఎగుమతుల విలువ : **275.85 బిలియన్ అమెరికన్ డాలర్లు.**

✧ 2016-17 లో భారతదేశ దిగుమతుల విలువ : **384.35 బిలియన్ అమెరికన్ డాలర్లు.**

✧ వాణిజ్య లోటు Trade Deficit **108.50 బిలియన్ అమెరికన్ డాలర్లు.**

✧ **భారతదేశానికి ఎక్కువగా ఎగుమతులు చేస్తున్న దేశాలు :**
1) చైనా, 2) అమెరికా, 3) సౌదీ అరేబియా, 4) UAE, 5) స్విట్జర్లాండ్

✧ **భారతదేశం నుండి ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశాలు :**
1) అమెరికా, 2) UAE, 3) హాంకాంగ్, 4) చైనా, 5) UK

☛ **గమనిక :** భారతదేశంలో ఎక్కువగా విదేశీ వాణిజ్యం నిర్వహిస్తున్న దేశం : **చైనా.**

✧ **భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకునే వస్తువులు**
1) పెట్రోలియం & లూబ్రికెంట్స్ 2) ఎలక్ట్రానిక్ వస్తువులు 3) భారీ యంత్రాలు 4) బంగారం, వెండి
5) ముడి రత్నాలు, వజ్రాలు

✧ **భారత్ ఎక్కువగా ఎగుమతి చేయు వస్తువులు :**
1) బియ్యం 2) సుగంధ ద్రవ్యాలు 3) పట్టు 4) తేయాకు 5) ఇనుప ధాతువు 6) ముత్యాలు, రత్నాలు
7) పత్తి 8) కార్పెట్స్ 9) పంచదార 10) వస్త్రాలు 11) కాఫీ

✧ భారత్ భారీస్థాయిలో ముడిచమురును దిగుమతి చేసుకుని శుద్ధి చేయబడిన చమురు ఉత్పత్తులను ఎగుమతి చేయును.

✧ భారత్‌లో అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తి క్షేత్రం : **మంగళ (రాజస్థాన్).**

✧ ప్రపంచంలో అత్యధికంగా చమురును ఉత్పత్తిచేయు దేశం : **సౌదీ అరేబియా.**

✧ ప్రపంచంలో అత్యధికంగా చమురును వినియోగిస్తున్న దేశాలు : **చైనా, భారత్.**

✧ ప్రపంచంలో అతిపెద్ద చమురుశుద్ధి కేంద్రం (ఆయిల్ రిఫైనరీ) : **జామ్‌నగర్ (గుజరాత్).**

☛ **గమనిక :** ముడి చమురును బ్యారెల్‌లో కొలుస్తారు. **1 బ్యారెల్ = 159 లీటర్లు.**

✧ **విదేశీ వర్తకం వలన కలిగే ప్రయోజనాలు**
1) మీగులుగా ఉన్న వస్తువులను ఎగుమతి చేయవచ్చు.
2) వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవచ్చు.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph: 9885095599

3) ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.
4) విదేశీ కరెన్సీ లభిస్తుంది.
5) కొరతగా ఉన్న వస్తువులను దిగుమతి చేసుకోవచ్చు.
6) శ్రామిక శక్తిని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవచ్చు.
7) ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను దిగుమతి చేసుకోవచ్చు.
8) విదేశీ పెట్టుబడులను ఆకర్షించవచ్చు.
9) అంతర్జాతీయ స్థాయి గుర్తింపు వస్తుంది.

✧ **భారతదేశంలో ఎగుమతులు ఎక్కువగా చేస్తున్న రాష్ట్రాలు :** 1) మహారాష్ట్ర 2) గుజరాత్ 3) తమిళనాడు 4) కర్ణాటక

## ☞ అంతర్జాతీయ వర్తక సమూహాలు

### ➨ OECD (Organization for Economic Co-operation and Development)

✧ OECD ని 1961 లో స్థాపించారు.
✧ ప్రపంచ వాణిజ్యాన్ని అభివృద్ధి చేయడం దీని లక్ష్యం.
✧ OECD లోని సభ్యదేశాల సంఖ్య : **35**.
✧ OECD ప్రధాన కేంద్రం : **పారిస్ (ఫ్రాన్స్)**.
✧ OECD లో భారత్‌కు సభ్యత్వం లేదు.
✧ OECD అధికార భాషలు : **ఆంగ్లం మరియు ఫ్రెంచ్.**
✧ OECD ప్రస్తుత సెక్రటరీ : **జనరల్ జోస్ ఏంజెల్ గురియా**.
✧ OECD లోని సభ్యదేశాలన్నీ అభివృద్ధి చెందిన దేశాలే.
✧ 2017 గణాంకాల ప్రకారం ప్రపంచ మొత్తం GDP లో OECD సభ్యదేశాలు 62% వాటాను కలిగి ఉన్నాయి.
✧ ప్రపంచంలో ఎక్కువగా దిగుమతులు చేసుకుంటున్న దేశాల కూటమి OECD.
✧ ప్రపంచంలో ఎక్కువగా ఎగుమతులు చేస్తున్న దేశాల కూటమి OPEC.
✧ OPEC అనగా : Organisation of Petroleum Exporting Countries.

### ➨ OPEC :

✧ 1960 లో బాగ్దాద్‌లో **5** సభ్యదేశాలతో ఏర్పడింది.
✧ OPEC లో ప్రారంభ సభ్యదేశాలు 5. అవి **1) ఇరాన్ 2) ఇరాక్ 3) కువైట్ 4) సౌదీ అరేబియా 5) వెనిజులా**
✧ 1965 లో OPEC ప్రధాన కేంద్రాన్ని ఆస్ట్రియా రాజధాని వియన్నాకు మార్చారు.
✧ ప్రస్తుతం OPEC లో సభ్యదేశాలు : **14**.
✧ ప్రపంచంలోని మొత్తం చమురు ఉత్పత్తిలో OPEC దేశాల వాటా : **44%**.
✧ ప్రస్తుతం OPEC లో సభ్యదేశాలు : **14**. అవి
1) అల్జీరియా 2) అంగోలా 3) ఈక్వెడార్ 4) ఈక్వటోరియల్ గినియా 5) గబన్ 6) ఇరాన్ 7) ఇరాక్ 8) కువైట్
9) లిబియా 10) నైజీరియా 11) ఖతార్ 12) సౌదీ అరేబియా 13) UAE 14) వెనిజులా

### ➨ విదేశీ వర్తక శేషం (Balance of Trade - BOT)

✧ ఒక ఆర్థిక సంవత్సరంలో వస్తువుల ఎగుమతులు, దిగుమతుల విలువల మధ్య నికర తేడాను **విదేశీ వర్తక శేషం** లేదా **బ్యాలెన్స్ ఆఫ్ ట్రేడ్** అంటారు.
✧ విదేశీ వర్తక శేషాన్ని లెక్కించేటప్పుడు కేవలం వస్తువులను మాత్రమే పరిగణించాలి. సేవలను పరిగణించరాదు.
✧ విదేశీ వర్తక శేషం యొక్క నికర నిల్వ ఆధారంగా మనం 3 పరిస్థితులను గమనించవచ్చు. అవి
1) ఎగుమతుల విలువ దిగుమతుల విలువ కన్నా తక్కువగా ఉంటే దానిని విదేశీ వర్తక లోటు లేదా ఋణాత్మక BOT అంటారు.
2) ఎగుమతుల విలువ దిగుమతుల విలువ కాన్న ఎక్కువగా ఉంటే దానిని ధనాత్మక BOT లేదా విదేశీ వర్తక శేషం అంటారు.
3) ఎగుమతుల విలువ, దిగుమతుల విలువకు సమానంగా ఉంటే దానిని విదేశీ వర్తక సమతుల్యం లేదా BOT శూన్యంగా ఉంది అని అంటారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM. HYDERABAD. Ph: 89850 95599

✧ భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో BOT నికర నిల్వ ఋణాత్మకంగా ఉంటే అది ఆర్థిక ప్రగతిని మరింత వేగవంతం చేస్తూ ఉత్పత్తులు, ఉపాధులను పెంచడానికి సహకరిస్తుంది.

✧ పరిమిత స్థాయిలో BOT రుణాత్మకంగా ఉంటే ప్రభుత్వం రుణాత్మకతను తగ్గించుటకు ఎగుమతులను మరింతగా ప్రోత్సహించుట వలన దేశీయ ఉత్పత్తి, ఉత్పాదకత వేగంగా వృద్ధి చెందుతాయి.

✧ భారత్ యొక్క BOT రుణాత్మకత వేగంగా పెరుగుటకు గల కారణాలు

1) ఎగుమతులతో పోల్చితే దిగుమతులు వేగంగా పెరుగుట.
2) అధిక జనాభా వలన స్థానిక వినియోగం వేగంగా పెరగడంతో మిగులు ఉండుట లేదు.
3) 1951 నుండి ముడిచమురు, భారీ యంత్రాల దిగుమతులపై ఆధారపడుట వేగంగా పెరుగుతోంది.
4) అంతర్జాతీయ ముడిచమురు ధరలు పెరుగుట వలన దిగుమతుల విలువ వేగంగా వృద్ధి చెందుతోంది.
5) సాంప్రదాయక ఎగుమతులైన వస్త్రం, తోళ్ళ ఉత్పత్తులు, తేయాకు, సుగంధ ద్రవ్యాలు, వ్యవసాయ ఉత్పత్తులలో భారత్ వాటా తగ్గుట ఎగుమతులను ప్రభావితం చేసింది.
6) సోవియట్ రష్యా విచ్ఛిన్నం భారతదేశ ఎగుమతులను ప్రభావితం చేసింది.
7) చైనా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి దేశాల నుండి సాంప్రదాయ వస్తువుల విషయంలో భారత్‌కు పోటీ ఎక్కువగా ఉండడం.
8) దేశీయ పరిశ్రమల అధిక ఉత్పత్తి వ్యయం, అల్ప నాణ్యత.
9) హరిత విప్లవం వలన ఎరువుల వినియోగం అధికమై, ఎరువుల దిగుమతులు వేగంగా పెరిగాయి.
10) LPG సంస్కరణల అనంతరం ప్రభుత్వ జోక్యం తగ్గుటవలన రుణాత్మకత వేగంగా పెరుగుతుంది.

## ➡ ఎగుమతి కేంద్రాలు (Export Zones)

✧ భారత ప్రభుత్వం ఎగుమతులను ప్రోత్సహించడానికి దేశవ్యాప్తంగా 23 ఎగుమతి కేంద్రాలను గుర్తించింది. వీటిలో ముఖ్యమైనవి.

1) తిరువూరు (తమిళనాడు) – వస్త్రాలు (దేశంలో మొదటి వస్త్ర SEZ)
2) రాణి పేట/అంబూరు (తమిళనాడు) – తోళ్ళ శుద్ధి మరియు తోళ్ళ ఉత్పత్తులు
3) శివకాశి (తమిళనాడు) – అగ్గిపెట్టెలు, బాణసంచా
4) కాంచీపురం (తమిళనాడు) – పట్టు వస్త్రాలు
5) అలెప్పీ (కేరళ) – కొబ్బరినార ఉత్పత్తులు
6) విశాఖ (ఆంధ్రప్రదేశ్) – మత్స్య ఉత్పత్తులు
7) జలంధర్ (పంజాబ్) – క్రీడా వస్తువులు
8) పానిపట్టు (హర్యానా) – చేనేత వస్తువులు
9) ఆగ్రా (ఉత్తరప్రదేశ్) – లెదర్ షూస్
10) అంకలేశ్వర్ (గుజరాత్) – రసాయనాలు
11) సూరత్ – వజ్రాలను సానబెట్టుట మరియు బంగారు ఆభరణాల తయారీ
12) జామ్‌నగర్ (గుజరాత్) – ఇత్తడితో చేసిన పరికరాలు, **ఉదా :** నీళ్ళ కుళాయిలు
13) మొరాదాబాద్ (ఉత్తరప్రదేశ్) – ఇత్తడితో చేసిన బొమ్మలు, ఇతర వస్తువులు
14) అలీఘడ్ (ఉత్తరప్రదేశ్) – తాళాలు
15) కాన్పూర్ (ఉత్తరప్రదేశ్) – తోళ్ళ శుద్ధి, తోళ్ళ ఉత్పత్తులు

☛ **గమనిక :** భారత్‌లో అత్యంత కాలుష్య భరిత ప్రాంతంగా గుర్తింపు పొందిన ప్రాంతం : **కాన్పూర్.**

16) కాశ్మీర్ (జమ్ము కాశ్మీర్) – తివాచీలు

## ➡ ప్రత్యేక ఆర్థిక మండళ్ళు (Special Economic Zones - SEZ) :

✧ SEZ విధానం యొక్క ముఖ్య ఉద్దేశ్యము

ఎ) IT కంపెనీల అభివృద్ధి
బి) IT ఆధార ఎగుమతులను ప్రోత్సహించుట
సి) ప్రైవేటు రంగంలో భారీ పరిశ్రమల స్థాపన
డి) పారిశ్రామిక అవస్థాపనా సౌకర్యాలను కల్పించడం.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 8985395599

✧ భారత్ పారిశ్రామిక ప్రగతికి ప్రధాన అడ్డంకి పారిశ్రామిక అవస్థాపనా సౌకర్యాల కొరత.

✧ పరిశ్రమలకు యోగ్యంగా చదును చేయబడిన భూమి, తక్కువ ధరకే భూమి లభించుట, మంచినీరు, మురుగునీటి వసతి, నిరంతరం విద్యుత్ సరఫరా, రైలు-రోడ్డు మార్గములు, పన్ను రాయితీలు, తక్కువ వడ్డీకి రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు మొదలైన వాటిని **అవస్థాపన సౌకర్యాలు** అంటారు.

✧ SEZ ప్రాంతంలో ఇటువంటి సౌకర్యాలను కల్పించుట ద్వారా దేశీయ, విదేశీ, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించవచ్చు. తద్వారా వేగవంతమైన పారిశ్రామికీకరణ సాధించవచ్చు.

✧ 1965 లో కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఆసియాఖండంలోనే మొట్టమొదటి ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్ (EPZ) గుజరాత్‌లోని కాండ్లా వద్ద స్థాపించారు.

✧ EPZ ముఖ్య ఉద్దేశ్యం ఎగుమతులు చేసే పరిశ్రమలకు, కనీస అవస్థాపనా సౌకర్యాలు కల్పిస్తూ ప్రోత్సహించుట.

✧ EPZ లో కేవలం ఎగుమతులు చేసే పరిశ్రమలకు మాత్రమే అనుమతి ఉంటుంది.

✧ బొంబాయి, కొచ్చిన్, చెన్నై, విశాఖ, పశ్చిమబెంగాల్‌లోని హెయితా, ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా వద్ద EPZ లను స్థాపించారు.

✧ విశాఖ EPZ ను 1989 లో స్థాపించారు.

✧ 1980 లో మొదటిసారి చైనాలోని Shenghen ప్రాంతంలో SEZ ను స్థాపించారు.

✧ SEZ విధానం వలన చైనా వేగంగా పారిశ్రామికీకరణ సాధించింది.

✧ 2000 సం॥లో భారత ప్రభుత్వం SEZ పాలసీని ప్రకటించి EPZ లను SEZ లుగా మార్చడం జరిగింది.

✧ 2000 నవంబర్‌లో కాండ్లా EPZ ను SEZ గా మార్చారు.

✧ 2005 లో SEZ చట్టాన్ని ప్రవేశపెట్టగా 2006 ఫిబ్రవరి 10 నుండి అమలులోకి వచ్చింది.

✧ భారతప్రభుత్వం SEZ లను **'Growth Engines'** గా పేర్కొన్నది.

✧ SEZ లను Foreign Territory in India (దేశంలోని విదేశీ భూభాగం) అంటారు. కారణం - పన్నులు, సుంకాలు, భూసంబంధ రిజిస్ట్రేషన్ చట్టాలు, కార్మిక సంక్షేమ చట్టాలు మొదలైనవి ఈ ప్రాంతానికి వర్తించవు.

✧ SEZ లు ఎక్కువగా ఉన్న రాష్ట్రం : **మహారాష్ట్ర**

✧ SEZ లను నిషేధించిన రాష్ట్రం : **గోవా**

✧ కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ SEZ ల స్థాపనకు అనుమతులు జారీ చేస్తుంది.

✧ దేశంలో మొదటిసారి ప్రైవేటు సంస్థ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడిన SEZ : **కాండ్లా SEZ**

✧ దేశంలో మొదటి వ్యవసాయ పరిశ్రమలకు స్థాపించబడిన SEZ - **నెల్లూరు**.

✧ 2005 నుండి వరుసగా 10 సం॥లు పన్ను రాయితీలు, ఇతర ప్రోత్సాహకాలు SEZ లకు లభిస్తాయి.

✧ **SEZ లపై ఉన్న విమర్శలు :**

i) వ్యవసాయ భూములను వినియోగించడం.

ii) నష్టపరిహారం చెల్లింపు, ఉపాధిని చూపించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది.

iii) రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రోత్సహించుట.

iv) వ్యవసాయ ఉత్పత్తి తగ్గడం.

v) పన్ను ప్రయోజనాలను ఆశించి పాత కంపెనీలు SEZ ప్రాంతాలకు తరలుట వలన నూతన పరిశ్రమలు స్థాపించబడటం లేదు.

## ➨ విదేశీ వర్తక విధానం (Foreign Trade Policy)

✧ స్వాతంత్ర్యం రాకపూర్వం బ్రిటీష్ ప్రభుత్వం భారత్‌లో స్వేచ్ఛా వర్తక విధానాన్ని అనుసరిస్తూ బ్రిటీష్ పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకు, ఆహార పదార్థాలను అధికంగా ఎగమతి చేస్తూ బ్రిటీష్ పరిశ్రమల ఉత్పత్తులను అతి తక్కువ సుంకపు రేటుతో దిగుమతి చేసేది.

✧ ఈ విధానం దేశ పారిశ్రామిక ప్రగతిని పూర్తిగా నష్టపరిచింది.

✧ స్వాతంత్ర్యం అనంతరం భారత ప్రభుత్వం 1950 నుండి **అటార్కీ** లేదా 'Closed Economy' విధానాన్ని అనుసరిస్తూ 'Import Substitution Policy' కి అధిక ప్రాధాన్యత కల్పించింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM. HYDERABAD. Ph: 89850 95599

☛ **గమనిక :** ఇతర దేశాలతో అతి తక్కువ వర్తక సంబంధాలు గల వ్యవస్థలను **అటార్కీ** లేదా **Closed Economy** అంటారు.

✧ ఈ విధానం భారత్ విదేశీ వర్తకాన్ని, పారిశ్రామిక ప్రగతిని తీవ్రంగా నష్టపరిచింది.

✧ 1962 లో మొదలియార్ కమిటీ భారత్ ఇతర దేశాలతో మెరుగైన వర్తక సంబంధాలను కలిగి ఉండాలని సిఫారసు చేసింది.

✧ 1985-88 లో మొదటిసారి రాజీవ్‌గాంధీ ప్రభుత్వం కొన్ని సంస్కరణలను ప్రవేశపెడుతూ 3 సం॥ల కాలపరిమితి గల విధానాన్ని ప్రవేశపెట్టింది.

✧ 1992-97 లో పి.వి.నరసింహారావు ప్రభుత్వం LPG సంస్కరణల్లో భాగంగా 5 సం॥ల ఎగుమతి, దిగుమతి విధాన ప్రకటన చేసింది.

☛ **గమనిక :** తూర్పు ఆసియా దేశాలతో రాజకీయ, వర్తక, వాణిజ్య సంబంధాలను వృద్ధి చేయడానికి "లుక్ ఈస్ట్ పాలసీ" ని ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి : **పి.వి.నరసింహారావు.**

## 2015-2020 విదేశీ వాణిజ్య విధానము - ముఖ్యాంశాలు

✧ 2029 నాటికి పారిశ్రామికంగా తూర్పు, దక్షిణాసియా దేశాలతో పోటీపడాలనేది ప్రభుత్వ లక్ష్యం.

✧ ఇప్పుడున్న 15% తయారీరంగ వృద్ధిరేటును 17 శాతానికి, పారిశ్రామిక వృద్ధిరేటును 20.7 నుండి 25 శాతానికి పెంచాలి.

✧ 15 లక్షల నుండి 20 లక్షల ఎకరాలతో ల్యాండ్ బ్యాంక్. ఈ పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులన్నింటినీ 21 రోజుల్లోనే క్లియర్ చేసేలా పలు విభాగాలతో కూడిన అధికారులతో సింగిల్ డెస్క్ ఏర్పాటు.

✧ 2020 నాటికి ప్రపంచ వ్యాప్తంగా భారతదేశాన్ని ప్రాధాన్యత కలిగి భాగస్వామిగా రూపొందించాలి.

✧ 2020 నాటికి భారతదేశ ఎగుమతులను 900 బిలియన్ డాలర్లకు చేర్చాలి.

✧ భారత ఎగుమతులను ప్రపంచ ఎగుమతుల్లో 2% నుండి 3.5 శాతానికి పెంచాలి.

✧ ఇందులో ప్రవేశపెట్టిన నూతన పథకాలు

1) MEIS - Merchantised Exports from India Scheme.

2) SEIS - Service Exports from India Scheme%.

## భారతదేశ విదేశీ రుణం (Foreign Debt of India)

✧ 2017 మార్చి నాటికి భారతదేశ విదేశీ రుణం : **471.9 బిలియన్ అమెరికన్ డాలర్లు.**

✧ 2016 మార్చితో పోలిస్తే **13.1 బిలియన్ డాలర్లు (2.7%)** తగ్గినది.

✧ దీర్ఘకాల రుణాలైన NRI డిపాజిట్లు, వాణిజ్య రుణాలు తగ్గడమే దీనికి కారణం.

రుణంలో అంశాలు (Components of Debt)

1) విదేశీ వాణిజ్య రుణాలు (External commercial borrowings)

☛ **గమనిక :** భారతదేశ రుణంలో అతిపెద్ద వాటా - **విదేశీ వాణిజ్య రుణాలు.**

2) NRI డిపాజిట్లు - విదేశాలలో ఉన్న భారతీయులు భారత్‌లో డిపాజిట్ చేసినవి.

3) బహుళపక్ష రుణాలు (Multi lateral loans)

4) ద్వైపాక్షిక రుణాలు (Bilateral loans)

5) ఎగుమతి పరపతి (Export Credit)

6) IMF రుణాలు

7) దీర్ఘకాల రుణం - 20 సం॥లు పైబడిన కాలానికి (Long term Debt) తీసుకున్న రుణాలు.

8) స్వల్పకాల రుణం (Short term Debt) - ఒక సంవత్సర కాలానికి తీసుకున్నది.

✧ భారతదేశ రుణంలో అతిపెద్ద వాటా **విదేశీ వాణిజ్య రుణాలు (36.7%)**. రెండవ స్థానం **NRI డిపాజిట్లు (24.8%)**.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

✧ కేవలం ప్రభుత్వ రుణం 2017 మార్చి నాటికి **95.8 బిలియన్ డాలర్లు.** అనగా **20.3%**. దీనిని **సార్వభౌమాధికార రుణం (Sovereign Debt)** అంటారు.

✧ ప్రభుత్వ రుణం అత్యధికంగా SDR ల రూపంలో లభిస్తుంది.

✧ ప్రపంచ బ్యాంక్ అనుబంధ సంస్థలలో ఒకటైన IDA (International Development Association), SDR ల రూపంలో రుణం ఇస్తుంది. IDA దీర్ఘకాల రుణం ఇస్తుంది. ఈ రుణంపై వడ్డీ ఉండదు. ఈ రుణం అవసరం అనుకుంటే స్వదేశీ కరెన్సీ రూపంలో చెల్లించవచ్చు. అందుచేతనే IDA ఇచ్చే రుణాన్ని 'Soft Loan Window of the World' అని పిలుస్తారు.

## ➨ విదేశీ మారక నిల్వలు (Foreign Exchange Reserves)

✧ విదేశీ మారక నిల్వలలో భాగాలు

1) Foreign Currency Assets (విదేశీ కరెన్సీ నిల్వలు) 2) Gold (బంగారం)

3) IMF లోని స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (SDR) 4) IMF లోని రిజర్వు పొజిషన్

✧ ప్రపంచంలో కరెంటు ఖాతాలో లోటు ఉండి అధిక విదేశీ మారక నిల్వలు గల దేశాలలో బ్రెజిల్ తర్వాత భారత్ **2వ స్థానంలో** ఉంది.

✧ 2018 ఏప్రిల్ నాటికి భారతదేశ విదేశీమారక నిల్వలు రికార్డు స్థాయిలో ఇంతకు చేరాయని ఇటీవల RBI తెలిపింది?

**-424.864 బిలియన్ డాలర్లు**

✧ **2018 ఏప్రిల్ నాటికి భారతదేశ విదేశీ మారక నిల్వలు**

| | | |
|---|---|---|
| విదేశీ ద్రవ్య ఆస్తులు (ఫారిన్ కరెన్సీ అసెట్స్) | - | 399.776 బిలియన్ డాలర్లు |
| బంగారు నిల్వలు | - | 21.484 బిలియన్ డాలర్లు |
| IMF లోని SDRs | - | 1.534 బిలియన్ డాలర్లు |
| IMF లోని రిజర్వు పొజిషన్ | - | 2.070 బిలియన్ డాలర్లు |

## ➨ విదేశీ మూలధనము - సహాయము

✧ అల్పాభివృద్ధి దేశాలు తక్కువ ఆదాయం, తక్కువ మూలధన కల్పనతో బాధపడుతూ ఉంటాయి.

**ఉదా :** భారతదేశం రెండవ ప్రణాళికలో భారీ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చింది. సరిపడినన్ని నిధులు లేకపోవడంతో విదేశీ మూలధనంపై ఆధారపడింది.

✧ విదేశీ మూలధనంలో రాయితీ సహాయము లేదా రాయితీ లేని ప్రవాహాలు లేదా విదేశీ పెట్టుబడులు ఉంటాయి.

✧ రాయితీ సహాయంలో గ్రాంట్స్, తక్కువ వడ్డీ రేటుకు తీసుకునే దీర్ఘకాలిక రుణాలు ఉంటాయి. ఈ సహాయం ద్వైపాక్షికం (ప్రభుత్వం నుండి ప్రభుత్వానికి) ఉంటుంది. ప్రపంచ బ్యాంకు, IDA వంటి బహుళ పాక్షిక ఏజన్సీలతో ఉండవచ్చు. రుణం తిరిగి చెల్లించేటప్పుడు విదేశీ కరెన్సీలో చెల్లించాలి. అయితే కొన్ని రుణాలను స్వదేశీ కరెన్సీలో కూడా చెల్లించవచ్చు.

**ఉదా :** అమెరికా నుండి తీసుకున్న PL-480.

✧ రాయితీ లేని సహాయంలో బహిర్గత వాణిజ్య రుణాలు (ECB), ఇతర ప్రభుత్వాలు, బహుళ పక్ష సంస్థల నుండి తీసుకునే మార్కెట్ రుణాలు మరియు నాన్ రెసిడెంట్ యొక్క డిపాజిట్లు ఉంటాయి.

✧ విదేశీ పెట్టుబడులు అనేవి ముఖ్యంగా ప్రైవేటు విదేశీ భాగస్వామ్యం రూపంలో ఉండును. ఈ విదేశీ పెట్టుబడుల వలన సాంకేతిక నైపుణ్యం, యంత్రాలు, మూలధన వస్తువులు తీసుకుని రావడం వలన వెనుకబడిన దేశాలు లాభపడతాయి. దీనిలో ప్రధాన లోపం ఏమిటంటే దీనిలో వచ్చిన లాభాలు స్వదేశానికి తీసుకుపోతారు. పైగా వెనుకబడిన దేశాలు విదేశీ పెట్టుబడులపై విపరీతంగా ఆధారపడితే విదేశీయుల జోక్యం పెరిగిపోతుంది.

## ➨ విదేశీ మూలధనం - ఆవశ్యకత :

1) పారిశ్రామికీకరణ జరగాలంటే అధిక మూలధనం అవసరం. వెనుకబడిన దేశాలలో అధిక పేదరికం వలన పొదుపు తక్కువగా ఉండును. దీని వలన పొదుపుకి, పెట్టుబడికి మధ్య అంతరం ఏర్పడును. ఈ అంతరాన్ని విదేశీ మూలధనం ద్వారా భర్తీ చేయవచ్చు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 88850 95599

2) వెనుకబడిన దేశాలలో సాంకేతిక పరిజ్ఞానం అల్పంగా ఉంటుంది. పారిశ్రామికీకరణ జరగాలంటే సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి. ఇది విదేశీ పెట్టుబడులు, మూలధనం ద్వారా లభిస్తుంది.

3) వెనుకబడిన దేశాలలో సహజవనరులు అధికంగా ఉంటాయి. వీటిని పూర్తిగా వినియోగించుకోవాలంటే విదేశీ సహాయం అవసరం లేదా విదేశీ మూలధనం అవసరం.

4) వెనుకబడిన దేశాలలో ప్రైవేట్ వ్యవస్థాపకుల కొరత ఉంటుంది. విదేశీ పెట్టుబడుల వలన ఆ కొరత తీరుతుంది.

5) వెనుకబడిన దేశాలలో అవస్థాపనా సదుపాయాలు కొరతగా ఉంటాయి. విదేశీ పెట్టుబడుల వలన అవస్థాపనా సదుపాయాలు మెరుగుపడవచ్చు.

6) వెనుకబడిన దేశాలలో యంత్రాలు, మూలధన వస్తువులు, ముడిపదార్థాలు భారీగా దిగుమతి చేసుకోవడం వలన విదేశీ వ్యాపార చెల్లింపుల శేషంలో లోటు ఏర్పడుతుంది. విదేశీ మూలధనం ద్వారా దీనిని నివారించవచ్చు.

- ✧ మొదటి ప్రణాళికలో విదేశీ మూలధనం ఆశించిన స్థాయిలో ప్రవేశించలేదు.
- ✧ 1956 తర్వాత ప్రభుత్వ విధానం కొంత సరళీకరించబడింది. విదేశీయులకు పన్ను రాయితీని ఇచ్చారు.
- ✧ 1991 జులైలో ప్రకటించిన నూతన పారిశ్రామిక తీర్మానం ద్వారా విదేశీ పెట్టుబడుల విషయంలో ఎక్కువ మార్పు సంభవించింది.
- ✧ NRI లు పెట్టే పెట్టుబడులకు కూడా పన్ను రాయితీలు, కొంతకాలం లాభాలపై పన్ను విరామం (Tax Holiday), భారత కంపెనీలలో వాటాలను కొనుగోలు చేయడానికి అనుమతులు ఇవ్వడమైనది.
- ✧ 1991 నూతన ఫారిశ్రామిక తీర్మానం తర్వాత అత్యధిక ప్రాధాన్యత రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 51% వరకూ అనుమతించారు. ఇది తరువాత 74% కి చేరి ఆ తర్వాత 100% కి చేరింది.
- ✧ 1992 మేలో విదేశీ కంపెనీలు తమ ట్రేడ్‌మార్క్‌ను దేశంలో కూడా ఉపయోగించడానికి అనుమతించారు.
- ✧ FDI సరళీకరణలో భాగంగా e-కామర్స్ వ్యాపారానికి 100% అనుమతించారు. విద్యుత్ రంగంలో కూడా విదేశీ పెట్టుబడులపై గల పరిమితిని తొలగించారు. ఆయిల్ రిఫైనింగ్‌లో 100% FDI లను అనుమతించారు.
- ✧ 2004 లో పెట్రోలియం, ప్రోడక్ట్ మార్కెటింగ్‌లో FDI లను 100% అనుమతించారు.
- ✧ ప్రైవేటు సెక్టార్ బ్యాంకింగ్‌లో FDI లను 74% వరకు అనుమతించారు.
- ✧ 2012 లో సింగిల్ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్‌లో 51% వరకు FDI లను అనుమతించారు. కొన్ని షరతులపై 100% అనుమతించారు.
- ✧ 2013 లో FDI లను సరళీకరించి టెలికం రంగంలో గరిష్ట పరిమితిని ఎత్తివేసారు. ప్రైవేటు బీమా కంపెనీలకు పార్లమెంటు అనుమతితో 49% అనుమతించారు.
- ✧ 2014 లో టెలికం రంగంలో FDI లను 100% అనుమతించారు.
- ✧ 2016 మార్చిలో ఈ-కామర్స్‌లో 100% FDI లను అనుమతించారు.
- ✧ 2016 జూన్‌లో కేంద్ర కాబినెట్ పౌర విమానయానంలో 100%, రక్షణలో ఆటోమ్యాటిక్ ద్వారా 49%, ఔషధ రంగంలో 100%, ప్రసార సేవలలో 100%, ఆహార ఉత్పత్తుల్లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

☛ **గమనిక :** మనదేశంలో ఎక్కువ FDI లు పెడుతున్న దేశాల్లో మొదటి స్థానం **మారిషస్**, రెండవ స్థానం **సింగపూర్**.

RICHI CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph: 09850 95599

# 12 ఆర్థిక సంఘం (FINANCE COMMISSION)

✧ **ఆర్టికల్ 280** ప్రకారం రాష్ట్రపతి ప్రతీ 5 సం॥లకు ఒకసారి **ఆర్థిక సంఘం** ను ఏర్పాటు చేస్తారు.

✧ **చైర్మన్‌తో** పాటు నలుగురు సభ్యులు ఉంటారు.

## 15వ ఆర్థిక సంఘం

✧ 15వ ఆర్థిక సంఘ చైర్మన్‌గా **'ఎన్.కె.సింగ్' 27 నవంబర్ 2017** న నియామకం. 2017 డిసెంబర్‌లో విధివిధానాలను ప్రకటించెను. ఈ ఆర్థికసంఘం సిఫార్సులు **2020 ఏప్రియల్ 1** నుండి **2025 మార్చి 31** వరకు అమలులో ఉంటుంది.

➳ **ఆర్థిక సంఘంలో సభ్యులు :** 1) అజయ్ నారాయణ్ 2) అశోక్‌లాహిరి 3) రమేష్‌చాంద్ 4) అనూప్‌సింగ్

✧ కార్యదర్శి : **అరవింద్ మెహతా**

## 14వ ఆర్థిక సంఘం

✧ 14వ ఆర్థిక సంఘ చైర్మన్‌గా వై.వి.రెడ్డి **2013 జనవరి 2న నియామకం.** 2014 డిసెంబర్‌లో విధివిధానాలు ప్రకటించెను. ఇతని సిఫార్సులు **2015-20** వరకు అమలులో ఉంటాయి.

➳ **ఆర్థిక సంఘంలో సభ్యులు :** 1) అభిజిత్ సేన్ 2) సుష్మానాథ్ 3) గోవిందరావ్ 4) సుదీప్త మండల్

✧ కార్యదర్శి : **అజయ్ నారాయణ్.**

### ➡ ఆర్థిక సంఘం ముఖ్య ఉద్దేశ్యం :

✧ పన్ను రాబడులలో కేంద్ర, రాష్ట్రాల మధ్య వాటాను నిర్ణయిస్తుంది.

✧ రాష్ట్రాల మధ్య వాటాను నిర్ణయించేటప్పుడు జనాభా విస్తీర్ణము, ఆదాయము మొదలైన అంశాలను పరిగణిస్తారు.

✧ 14వ ఆర్థిక సంఘం ప్రకారం కేంద్ర పన్నుల ద్వారా వచ్చే రాబడిలో రాష్ట్రాల వాటా **42%** **కేంద్రం వాటా 58%.**

☛ **గమనిక :**
1) 11వ ఆర్థిక సంఘం ప్రకారం రాష్ట్రాల వాటా - **29.5%**
2) 12వ ఆర్థిక సంఘం ప్రకారం రాష్ట్రాల వాటా - **30.5%**
3) 13వ ఆర్థిక సంఘం ప్రకారం రాష్ట్రాల వాటా - **32%**
4) 14వ ఆర్థిక సంఘం ప్రకారం రాష్ట్రాల వాటా - **42%**

### ➡ 14వ ఆర్థిక సంఘం కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా :

| | | | |
|---|---|---|---|
| 1. ఉత్తరప్రదేశ్ | - 17.96% (అధిక వాటా) | 2. బీహార్ | - 9.67% |
| 3. మధ్యప్రదేశ్ | - 7.55% | 4. పశ్చిమబెంగాల్ | - 7.32% |
| 5. మహారాష్ట్ర | - 5.52% | 6. రాజస్థాన్ | - 5.50% |
| 7. కర్ణాటక | - 4.71% | 8. ఒడిశా | - 4.64% |
| 9. ఆంధ్రప్రదేశ్ | - 4.31% | 10. తెలంగాణ | - 4.02% |
| 11. గోవా | - 0.38% | 12. సిక్కిం | - 0.37% (తక్కువ వాటా) |

✧ దేశంలో 29 రాష్ట్రాలకు 2015-16 ఆర్థిక సంవత్సరానికి గాను **14వ** ఆర్థిక సంఘం రాష్ట్రాల వాటా క్రింద తొలివిడత **37,423** కోట్ల నిధులను **2015 ఏప్రిల్ 5న** కేంద్రం విడుదల చేసింది.

✧ ఆంధ్రప్రదేశ్‌కు **1,616.78 కోట్లు, తెలంగాణ 915.85 కోట్లు** విడుదలయ్యాయి.

✧ రాష్ట్రాల మధ్య పంచబడిన నిధులలో ఒక రాష్ట్రం వాటా నిర్ధారించటానికి **10వ ఆర్థిక సంఘం** వరకు **గాడ్గిల్ ఫార్ములాను** ఉపయోగించారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

## ➡ ఆర్థిక సంఘం ముఖ్య విధులు :

- ✧ కేంద్ర రాష్ట్రాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ మార్గదర్శక సూత్రాలు.
- ✧ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందించే సహాయక నిధుల మార్గదర్శక సూత్రాలు.
- ✧ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కేంద్రం మంజూరుచేసే సహాయక నిధుల మార్గదర్శక సూత్రాలు.
- ✧ కేంద్రం స్థానిక స్వపరిపాలన సంస్థలకు మంజూరుచేసే సహాయక నిధుల మార్గదర్శక సూత్రాలు.
- ✧ 14వ ఆర్థిక సంఘం నికర పన్ను రాబడిలో రాష్ట్రాల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి పెంచింది. ఈ నేపథ్యంలో 15వ ఆర్థిక సంఘం రాష్ట్రాల వాటాను సమీక్షించి తద్వారా కేంద్ర ప్రభుత్వ విత్త సామర్థ్యంపై ప్రభావాన్ని అంచనా వేయాల్సి ఉంటుంది. పన్ను పంపిణీ సూత్రం, గ్రాంట్-ఇన్ ఎయిడ్‌లకు సంబంధించిన సిఫారసులతోపాటు 15వ ఆర్థిక సంఘానికి కింది అంశాలు పరిశీలకాంశాలుగా ఉంటాయి.
- ✧ పన్ను పంపిణీ సూత్రంలో 2011 జనాభా గణాంకాలను వినియోగించడం (జనాభా కీలక ప్రాతిపదికగా ఉంటుంది).
- ✧ రెవెన్యూ లోటు, గ్రాంట్ల ఆవశ్యకతను సమీక్షించడం.
- ✧ 14 ఆర్థిక సంఘం నికర పన్ను రాబడిలో రాష్ట్రాల వాటా పెంపును సమీక్షించడం.
- ✧ **రాష్ట్రాలకు ప్రగతి ఆధారిత ప్రోత్సాహకాలను కింది అంశాల ఆధారంగా నిర్ణయించడం.**
  1. జీఎస్‌టీ అమల్లో భాగంగా ట్యాక్స్ నెట్‌కు సంబంధించి రాష్ట్రాల కృషి.
  2. భారత ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలు.
  3. డిజిటల్ ఎకానమీని ప్రోత్సహించడం.
  4. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్.
  5. పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ.
- ✧ 15వ ఆర్థిక సంఘం నిధుల పంపిణీలో 2011 జనాభా గణాంకాలను పరిగణలోకి తీసుకుంటే జనాభా నియంత్రణపై దృష్టిసారించిన రాష్ట్రాలకు కేంద్ర పన్నుల రాబడిలో లభించే వాటాలు తగ్గుతాయి. బాలికల్లో విద్యా ప్రమాణాల పెంపులో విఫలమైన బీఐఎంఏఆర్‌యూ రాష్ట్రాలు, ఇతర రాష్ట్రాలకు ఇచ్చే ప్రోత్సాహకాలు సైతం తగ్గుతాయి.
- ✧ 2011 జనాభా ప్రాతిపదికన నిధుల పంపిణీ జరిగితే.. ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ అధిక ప్రయోజనం పొందుతాయి. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.24,340 కోట్లు, తమిళనాడుకు రూ.22,497 కోట్లు, కేరళకు రూ.20,285 కోట్లు, కర్ణాటకకు రూ.8,373 కోట్లు తగ్గుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
- ✧ 2011 జనాభా ప్రాతిపదికన కేంద్ర పన్నుల రాబడిని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలనుకునే పద్ధతినే పార్లమెంటు సభ్యుల సంఖ్యలో అమలుచేస్తే ఉత్తరాది, దక్షిణాది మధ్య రాజకీయ సమతుల్యం దెబ్బతింటుంది. ఇదే జరిగితే పార్లమెంటులో, రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యం తగ్గుతుంది.
- ✧ రాష్ట్రాల మధ్య పంచబడిన నిధులలో ఒక రాష్ట్రం వాటా నిర్ధారించటానికి **10వ ఆర్థిక సంఘం** వరకు **గాడ్గిల్ ఫార్ములాను** ఉపయోగించారు.
- ✧ **11వ ఆర్థిక సంఘం** నుంచి **ముఖర్జీ ఫార్ములాను** ఉపయోగిస్తున్నారు.

| ప్రామాణికాంశం | ప్రాధాన్యత అంశం | ప్రామాణికాంశం | ప్రాధాన్యత అంశం |
|---|---|---|---|
| 1. జనాభా | **17.5%** | 2. జనాభా వర్గీకరణలో మార్పు | **10%** |
| 3. ఆదాయాంశం | **50%** | 4. విస్తీర్ణం | **15%** |
| 5. అటవీ విస్తీర్ణం | **7.5%** | | |

## ➡ ప్రతిపాదిక:

- ✧ FFC, New Horizontal Formula ను కేంద్రం నుండి రాష్ట్రానికి పన్నులను బదిలీ చేసేందుకు సూచించెను. దీనిలో రెండు నూతన అంశాలను (1. 2011 జనాభా, 2. అటవీ విస్తీర్ణం) చేర్చగా ఒక అంశాన్ని ఆర్థిక క్రమశిక్షణ చర్యలు (Fiscal Discipline) మినహాయించెను.
- ✧ ఇప్పటి వరకు **13 ఆర్థిక సంఘాల సిఫారసులు** అమలయ్యాయి.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 8985595599

## ఆర్థిక సంఘం చైర్మన్లు :

| చైర్మన్ పేరు | నియమించబడిన సంవత్సరం | నివేదిక సమర్పించిన సంవత్సరం | పనిచేసిన కాలం |
|---|---|---|---|
| 1. కె.సి.నియోగి | 1951 | 1952 | 1952-57 |
| 2. కె.సంతానం | 1956 | 1957 | 1957-62 |
| 3. ఎ.కె.చందా | 1960 | 1961 | 1962-66 |
| 4. పి.వి.రాజమన్నార్ | 1964 | 1965 | 1966- 69 |
| 5. మహావీర్ త్యాగి | 1968 | 1969 | 1969-74 |
| 6. కాసు బ్రహ్మానందరెడ్డి | 1972 | 1973 | 1974-79 |
| 7. జె.ఎం.షెలాట్ | 1977 | 1978 | 1979-84 |
| 8. వై.బి.చవాన్ | 1983 | 1984 | 1984-89 |
| 9. ఎస్.కె.పి.సాల్వే | 1987 | 1989 | 1989-95 |
| 10.కె.సి.పంత్ | 1992 | 1994 | 1995-2000 |
| 11. ఎ.ఎం. ఖుస్రో | 1998 | 2000 | 2000-2005 |
| 12. సి. రంగరాజన్ | 2003 | 2004 నవంబర్ 30 | 2005-2010 |
| 13. విజయ్ కేల్కర్ | 2007 | 2009 డిసెంబరు 30 | 2010-2015 |
| 14. వై.వి.రెడ్డి | 2013 జనవరి | 2014 డిసెంబరు | 2015-2020 |
| 15 ఎన్.కె.సింగ్ | 2020 | | 2020-2025 |

☛ **గమనిక :** 1) ఆర్థిక సంఘం రాజ్యాంగబద్ధమైనది కాగా, ప్రణాళికా సంఘం రాజ్యాంగేతర సంస్థ.
2) పన్నులలో అత్యధిక వాటా కేటాయించుట వలన రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా పథకాలు రూపొందించుకోవడానికి నిధులు కేటాయించుకోవడానికి స్వేచ్ఛ లభిస్తుందని అభిప్రాయపడెను. అయితే ఆర్థిక సంఘ సభ్యుడైన ప్రొ॥ అభిజిత్ సేన్ రాష్ట్రాల వాటాను 38% ఉంచాలని అభిప్రాయపడెను.

## పన్నులపై నియమించబడిన వివిధ కమిటీలు :

- ✧ **జాన్ మథాయ్ కమిటీ** (1953) – కార్పొరేషన్ పన్ను
- ✧ **కాల్డర్ కమిటీ** (1956) – బహుమతి, సంపద, వ్యయం, మూలధన ఆదాయంపై పన్నులు
- ✧ **మహావీర్ త్యాగీ కమిటీ** (1959) – ప్రత్యక్ష పన్నుల పరిశీలన
- ✧ **చందా కమిటీ** (1964) – పన్ను ఎగవేత నిరోధానికి సూచనలు
- ✧ **భూతలింగం కమిటీ** (1967) – పన్నుల విధానాల ఆధునికీకరణ
- ✧ **తివారీ కమిటీ** (1967) – కస్టమ్స్ డ్యూటీ
- ✧ **వాంఛూ కమిటీ** (1970) – ప్రత్యక్ష పన్నులు, పన్ను ఎగవేత మరియు నల్లధనం
- ✧ **కె.ఎన్.రాజ్ కమిటీ** (1972) – వ్యవసాయాదాయపై పన్ను
- ✧ **ఎల్.కె.ఝా కమిటీ** (1976-1978) – పరోక్ష పన్నులు (వ్యాట్‌ను సూచించెను)
- ✧ **చోక్సీ కమిటీ** (1977) – ప్రత్యక్ష పన్నుల సులభతరం & హేతుబద్ధీకరణ
- ✧ **రాజా చెల్లయ్య** (1991) – ప్రత్యక్ష, పరోక్ష పన్నులు (సేవా పన్నును సూచించెను)
- ✧ **రేఖీ కమిటీ** (1992) – పరోక్ష పన్నులు
- ✧ **పార్థసారథి సోం** (2001) – 10వ ప్రణాళికలో పన్ను సంస్కరణలకు సంబంధించి
- ✧ **విజయ్‌కేల్కర్ కమిటీ** (2002) – ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

☛ **గమనిక :** 2016-17 బడ్జెట్‌లో 5 సెస్‌ల ద్వారా 54,451 కోట్లు రాగలదని అంచనా

| | | |
|---|---|---|
| 1) కృషి కళ్యాణ్ సెస్ (కెకెసి) | - | 5,000 కోట్లు (0.5%) |
| 2) మౌళిక వసతుల సెస్ | - | 3,000 కోట్లు (1-4%) |
| 3) స్వచ్ఛ పర్యావరణ సెస్ | - | 26,148 కోట్లు (టన్నుకు 400 రూపాయలు) |
| 4) స్వచ్ఛ భారత్ సెస్ | - | 10,000 కోట్లు (0.5%) |
| 5) చమురు అభివృద్ధి సెస్ | - | 10,303 కోట్లు (20%) |

**1. కృషి కళ్యాణ్ సెస్ :**

✧ పన్ను పరిధిలోకి వచ్చే అన్ని సేవలపై **2016 జూన్ 1** నుండి **కృషి కళ్యాణ్ సెస్** విధిస్తారు. దీని ద్వారా వచ్చు ఆదాయం వ్యవసాయాభివృద్ధి, రైతుల సంక్షేమంకు ఉపయోగిస్తారు.

✧ **విమాన ప్రమాణం, హోటల్, రెస్టారెంట్, మొబైల్** ఇలా అన్ని పరిధిలోకి వచ్చే ఆదాయం సెస్‌లు **కృషి కళ్యాణ్ సెస్** కు వర్తిస్తుంది. ఇది **0.5%** వసూలు చేయబడును. దీని ద్వారా 5000 కోట్ల రూపాయల ఆదాయం రావచ్చని అంచనా.

**2. మౌళిక వసతుల సెస్ :**

✧ దేశంలో **కాలుష్యం, ట్రాఫిక్** సమస్య ఎక్కువగా ఉంది. అందుకే మౌళిక వసతుల సెస్‌ను ప్రారంభించారు. దీనిని 3 రేట్లలో విధిస్తారు.

1) చిన్న పెట్రోల్ కార్లు, ఎల్.పి.జి.కార్లపై : **1%**
2) డీజిల్ కార్లపై : **2.5%**
3) అధిక సామర్థ్యం గల వాహనాలపై : **4%**

**3. స్వచ్ఛ పర్యావరణ సెస్ :**

✧ బొగ్గు, లిగ్నైట్‌పై విధించే పన్నును **పర్యావరణ సెస్** అంటారు.

✧ బొగ్గు టన్నుపై **200 నుండి 300 రూ॥లు** సెస్‌లు పెంచాలి.

**4. స్వచ్ఛ భారత్ సుంకం :**

✧ అన్ని రకాల సేవలపై స్వచ్ఛ భారత్ సుంకం **0.5%** వసూలు చేస్తారు.

**5. చమురు అభివృద్ధి సెస్ :**

✧ చమురు కంపెనీల **20%** చమురు అభివృద్ధి **సెస్** వసూలు చేస్తారు.

➡ **ఇ - నివారణ్ :**

✧ పలు సమస్యల పరిష్కారానికి **ఇ-నివారణ్** అనే పేరుతో ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ వ్యవస్థను కేంద్ర ఆదాయ పన్నుశాఖ **2016, మే 17** న ప్రారంభించారు.

## పెద్ద నోట్ల రద్దు (Demonetisation)

✧ భారతదేశంలో తొలిసారి పెద్ద నోట్లు రద్దు చేసిన సంవత్సరం : **1946.**

✧ రెండవసారి **1978 లో జనతా ప్రభుత్వం** పెద్ద నోట్లను రద్దు చేసింది.

✧ రూ. 500, రూ. 1,000 నోట్లను రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోది **2016 నవంబర్ 8** రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

✧ పెద్ద నోట్ల రద్దు చేయుటకు గల కారణాలు నకిలీ నోట్లు, ఉగ్రవాదం, అవినీతి.

✧ రద్దయిన నోట్ల స్థానంలో రూ. 2,000, రూ. 500 కొత్త నోట్లు అందుబాటులోకి తెచ్చారు.

✧ రిజర్వు బ్యాంక్ ముద్రించిన అత్యంత విలువైన కరెన్సీ నోటు రూ. 10,000 నోటు.

✧ 1946 లో తొలిసారిగా రూ. 1,000, రూ. 10,000 నోట్లను రద్దు చేశారు.

✧ 1954 లో రూ. 1,000, 5,000, 10,000 నోట్లను తిరిగి ప్రవేశపెట్టారు. **1978 లో మొరార్జీ దేశాయ్** నాయకత్వంలోని జనతా ప్రభుత్వం ఈ నోట్లను రద్దు చేసింది.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

# 13 పేదరికం (POVERTY)

- పేదరికం అనేది ఒక సామాజికపరమైన అంశం.
- భారతదేశంలో పేదరికం, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ప్రధాన ఆర్థిక సామాజిక సమస్యలు. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి.
- పేదరికం అనేది **Pauper** (పౌపర్) అను **లాటిన్** పదం నుండి ఉద్భవించింది.
- **Poor (పూర్)** అనే ఆంగ్ల పదం నుండి **Poverty (పావర్టీ-పేదరికం)** పదం ఉద్భవించింది.
- **Pauper** అనగా ఉత్పత్తికి **పనికిరాని భూమి, పునరుత్పత్తి లేని పశుసంపద.** ప్రపంచంలో ఒక ప్రామాణిక నిర్వచనము లేదు.
- దేశంలో కనీస అవసరాలయిన ఆహారము, వస్త్రము, గృహవసతి పొందలేని స్థితిలో ఉంటే ఆ స్థితిని **'పేదరికం'** అంటారు.
- భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య : **'పేదరికం'**.
- **ఐక్యరాజ్య సమితి (UNO) ప్రకారం :** కనీస అవసరాలతో పాటుగా **స్వేచ్ఛా, సమానత్వం, గౌరవం** పొందలేని పరిస్థితి కూడా పేదరికం.
- "ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండేందుకు సౌకర్యాలు కొరవడడం, స్వేచ్ఛ, స్వాభిమానం ఇతరుల నుండి గౌరవం తగ్గడమే పేదరికం" **- మానవాభివృద్ధి నివేదిక (UNDP)**
- "పేదరికాన్ని అనుభవించేవాడి బాధను అంధుడు కూడా చూడగలడు" **- ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త అమర్త్యసేన్**
- **ప్రపంచ బ్యాంకు ప్రకారం :** కనీస జీవన ప్రమాణాన్ని కూడా పొందలేని పరిస్థితి పేదరికం.
- "పేదరికం అనే సముద్రంలో మనం ఒక్కరం ఒక దీవిలో సంతోషంగా జీవించలేం" **- ఎమ్.ఎస్ స్వామినాథన్**
- "భారతదేశం నిజమైన స్వాతంత్ర్యాన్ని పేదరికం నుండి బయటకు వచ్చినప్పుడే పొందగలరు" **- మహాత్మాగాంధీ**
- 4వ ప్రణాళికలో ఇందిరాగాంధీ పేదరికం తగ్గించడానికి **"గరీబీ హఠావో"** నినాదం ప్రకటించింది.
- **Trickle Down Theory :** ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నప్పుడు, అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాల వారికి చేరి పేదరికం తగ్గుతుందని ట్రికిల్‌డౌన్ సిద్ధాంతము తెలియజేస్తుంది.
- **వ్యక్తులు పొందే ఆదాయాన్ని ఆధారంగా పేదరికాన్ని 2 రకాలుగా విభజించవచ్చు.**
  1) నిరపేక్ష పేదరికం (Absolute Poverty) 2) సాపేక్ష పేదరికం (Relative Poverty)

## 1. నిరపేక్ష పేదరికం (Absolute Poverty) :

- కనీస అవసరాలు కూడా తీరనటువంటి స్థితిని **నిరపేక్ష పేదరికం** అంటారు.
- కనీస అవసరాల పరిమాణాన్ని మార్కెట్ ధరల ఆధారంగా లెక్కించి కనీస జీవన వినియోగాన్ని నిర్ధారిస్తారు.
- ఇది **అభివృద్ధి చెందుతున్న దేశాల (Developing countries)** లో ఎక్కువగా ఉంటుంది.
- నిరపేక్ష పేదరికాన్ని **"పరమ పేదరికం (లేదా) కఠిన పేదరికం/ సంపూర్ణ పేదరికం"** అంటారు.
  కనీస అవసరాలు అనగా ఆహారంతో పాటు, ఆహారేతర అంశాలు కూడా ఉంటాయి.
  1) వస్త్రాలు 2) గృహవసతి 3) ఆహారం 4) విద్య-వైద్య 5) మన్నికల గల వస్తువులు

## 2. సాపేక్ష పేదరికం (Relative Poverty) :

- సాపేక్ష పేదరికం అనేది ఆర్థిక అసమానతలను సూచిస్తుంది.
- ఆర్థిక వ్యవస్థలోని ఆదాయ స్థాయి, జీవన ప్రమాణం తక్కువగా ఉన్న ప్రజలను ఆదాయ స్థాయి, జీవన ప్రమాణం ఎక్కువగా ఉన్న ప్రజలతో పోల్చి తక్కువ ఆదాయం పొందుతున్న ప్రజలను సాపేక్ష పేదవారిగా పరిగణిస్తారు.
- జనాభాలో అత్యధిక ఆదాయం పొందే 5-10% జనాభా జీవన ప్రమాణంలో తక్కువ ఆదాయం పొందే **5-10%** జనాభా జీవన ప్రమాణంతో పోల్చి సాపేక్ష పేదరికాన్ని లెక్కిస్తారు.
- ఆదాయ పంపిణీలోని వ్యత్యాసాల ఆధారంగా నిర్ధారించే పేదరికాన్ని **'సాపేక్ష పేదరికం'** అంటారు.
- అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కువగా ఉంటుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 83850 95599

✧ ఆదాయాల సమనత్వం సాధించినపుడు సాపేక్ష పేదరికం అదృశ్యమవుతుంది.

✧ సాపేక్ష పేదరికాన్ని లారెంజ్ వక్రరేఖను ఉపయోగించి లెక్కిస్తారు.

### ➨ NSSO - 61 రౌండ్ (2004-05)

✧ పేదరికాన్ని రెండు రకాలుగా వర్గీకరించినది. 1. URP 2.MRP

#### 1. యూనిఫాం రీకాల్ పీరియడ్ (URP) :

✧ దేశంలోని పేదరికాన్ని అంచనా వేయడానికి **30 రోజులలోని 5 రకాల** ఆహారేతర వస్తువులను మినహాయించి అన్ని రకాల వస్తువులపై చేసిన వినియోగ వ్యయాన్ని లెక్కిస్తారు.

✧ 5 రకాల ఆహారేతర వస్తువులు అనగా **విద్య, వైద్య, వస్త్రాలు, మన్నిక గల వస్తువులు, పాదరక్షలు.**

#### 2. మిక్స్‌డ్ రీకాల్ పీరియడ్ (URP) :

✧ 30 రోజుల్లో ఇతర వస్తువులపైన చేసే ఖర్చు మరియు **365 రోజులలో 5 రకాల** ఆహారేతర వస్తువులపై చేసే ఖర్చును అంచనా వేస్తుంది.

| నిర్ధేశిత కాలం | భారతదేశం | గ్రామీణ | పట్టణ |
|---|---|---|---|
| URP | 27.5% | 28.3% | 25.7% |
| MRP | 21.8% | 21.8% | 21.7% |
| **నిర్ధేశిత కాలం** | **ఆంధ్రప్రదేశ్** | **గ్రామీణ** | **పట్టణ** |
| URP | 15.8% | 11.2% | 28% |
| MRP | 11.1% | 7.5% | 20.7% |

## పేదరికపు రేఖ (POVERTY LINE)

✧ ఒక వ్యక్తి జీవించడానికి కావలసిన కనీస జీవితావసరాలను నిర్ణయించి వాటిని పొందేందుకు చేయవలసిన కనీస వ్యయంను నిర్ధారిస్తారు. కనీస వ్యయమే దారిద్ర్య రేఖ. అంతకంటే తక్కువ వ్యయం చేసే వారిని **పేదరికపు రేఖకు దిగువన వున్నవారనీ (BPL - Below Poverty Line)** అంతకంటే ఎక్కువ వ్యయం చేసే వారిని పేదరిక రేఖకు పైన **(APL- Above Povety Line)** ఉన్నవారని పిలుస్తారు.

✧ భారతదేశంలో మొట్టమొదటిసారిగా పేదరికపు రేఖను **కాలరీల రూపంలో** లెక్కించినది : **దండేకర్ & రాథ్.**

✧ **1979**లో ప్రణాళికా సంఘం నియమించిన టాస్క్‌ఫోర్స్ బృందం పేదరికపు రేఖకు ప్రామాణికముగా **గ్రామాలలో రోజుకు 2400 కేలరీలు, పట్టణాలలో 2100 కేలరీల** శక్తి నిచ్చే ఆహారము తీసుకోవాలి. ఇంతకంటే తక్కువ కెలరీలు తీసుకుంటే పేదవారు.

☛ **గమనిక :** గ్రామాలు మరియు పట్టణాలలో సగటు 2300 కేలరీలు.

✧ 1960-61 **దండేకర్ & రథ్** ప్రకారం **2250 కేలరీల** తక్కువ ఆహారం తీసుకునేవారు పేదవారు.

### ➨ 1967- 68 సంవత్సరంలో పేదరికపు అంచనాలు :

✧ స్వాతంత్ర్యానికి పూర్వం **దాదాభాయ్ నౌరోజీ (ది గ్రాండ్ ఓల్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా).** తన **"పావర్టీ అండ్ అన్ బ్రిటీష్ రూల్ ఇన్ ఇండియా"** గ్రంథంలో ఇండియాలో పేదరికమును విశ్లేషిస్తూ **జైలు ఖైదీల సగటు ఆహార వ్యయం** పరిగణించారు. కావున ఈ పద్ధతి **జైలు వ్యయాల పద్ధతి (Jail cost of living)** అంటారు.

#### 1. దండేకర్ & రథ్ :

✧ పేదరికాన్ని Poverty in India అంచనా వేశారు.

✧ **1960-61** ధరలలో నెలసరి తలసరి వినియోగ వ్యయం (MPCE - Monthly per capital Expenditure) గ్రామాల్లో **రూ. 15.** పట్టణాల్లో **రూ. 22.50** వీరు తీసుకొనిరి.

RIGHT CHOICE ACADEMY KHAMMAM - HYDERABAD PH: 89850 95599

✧ దీని ప్రకారం భారతదేశంలో పేదరికం **41 శాతంగా** ఉంది.

✧ వీరు **2250 కేలరీలు** ప్రాతిపదికగా రూపొందించారు.

**2. మిన్హాస్ ప్రకారం :**

✧ **Planning and the poor** గ్రంథంలో పేదరికాన్ని అంచనా వేశారు.

✧ 1960-61 ధరల్లో వార్షిక వ్యయం **ప్రజలకు రూ.240** కనీస వ్యయం నిర్ణయించారు.

✧ ఇతని ప్రకారం 1967-68 సంవత్సరంలో **37.1%** మంది పేదరికపు రేఖ క్రింద నివసిస్తున్నారు.

**3. P.D. ఓజా ప్రకారం :**

✧ 1960-61 ధరలలో **గ్రామీణ ప్రాంతంలోని** ప్రజలకు నెలసరి వ్యయం **రూ.15** పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు నెలసరి వ్యయం **రూ.18** తీసుకొని పేదరికాన్ని అంచనా వేయటం జరిగింది.

✧ ఇతని ప్రకారం 1967-68 సం॥లో **44%** మంది ప్రజలు పేదరికపు రేఖ క్రింద నివసిస్తున్నారు.

**4. బర్దాస్ ప్రకారం :**

✧ 1960-61 ధరలలో **రూ.15** తలసరి వ్యయం తీసుకుని పేదరికాన్ని అంచనా వేయటం జరిగింది.

✧ ఇతని ప్రకారం 1967-68 సం॥లో **54%** మంది ప్రజలు పేదరికపు రేఖ క్రింద నివసిస్తున్నారు.

**5. అహ్లువాలియా ప్రకారం :**

✧ 1960-61 ధరలలో **గ్రామీణ ప్రాంతంలోని** ప్రజలకు నెలసరి వ్యయం **రూ.15 పట్టణ ప్రాంతం** లోని ప్రజలకు **రూ.20** తీసుకుని పేదరికాన్ని అంచనా వేయటం జరిగింది.

✧ ఇతని ప్రకారం **56.5%** మంది ప్రజలు పేదరికపు రేఖ క్రింద నివసిస్తున్నారు.

➡ **సురేష్ తెందూల్కర్ అంచనాలు :**

✧ **2005 డిసెంబర్** లో పేదరికపు అంచనా పద్ధతిని సమీక్షించుటకు ప్రణాళికా సంఘం సురేష్ టెందూల్కర్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ **2009 డిసెంబరులో నివేదిక** ఇవ్వటం జరిగింది.

✧ ఈ కమిటీ గ్రామీణ ప్రాంతంలోని ప్రజల నెలసరి వ్యయం **రూ.447** (రోజుకు రూ.28)

✧ పట్టణ ప్రాంతంలోని ప్రజల నెలసరి వ్యయం **రూ.579** (రోజుకు రూ.32)

✧ ఈ కమిటీ ప్రకారం 2004-05 సంవత్సరంలో భారత్‌లో పేదరికం : **37.2%**

✧ గ్రామీణ పేదరికం : **41%**. పట్టణ పేదరికం : **25.7%**

✧ అధిక పేదరికం గల రాష్ట్రం : **ఒడిశా 57%.** తక్కువ పేదరికం గల రాష్ట్రం : **నాగాలాండ్ 9%.**

✧ **2004-15 సురేష్ తెందూల్కర్ కమిటీ** ప్రకారం సంయుక్త ఆంధ్రప్రదేశ్ పేదరికం : **29.9%**

✧ ఆంధ్రప్రదేశ్‌లో **గ్రామీణ పేదరికం 32.3%** ఆంధ్రప్రదేశ్ **పట్టణ పేదరికం 23.4%**

☛ **గమనిక :** భవిష్యత్తులో పేదరికపు అంచనాలకు MRP - Mixed Recall Period పద్ధతిని మాత్రమే ఉపయోగించాలనేది ఈ కమిటీ యొక్క ప్రధాన సిఫారసు.

➡ **సురేష్ తెందూల్కర్ అంచనా 2011 - 12 :**

✧ సురేష్ తెందూల్కర్ కమిటీ ప్రమాణాలను ఆధారంగా తీసుకుని **2011-12** సం॥లో **NSSO 68వ రౌండ్** ప్రకారం తలసరి వినియోగ వ్యయం తీసుకుని **పేదరికం** అంచనా వేశారు.

✾ 2011-12 లో MPCE తీసుకున్న **రూ. 816 గ్రామీణ ప్రాంతం**

✾ 2011-12లో MPCE తీసుకున్న **రూ. 1000 పట్టణ ప్రాంతం**

✧ **NSSO 68వ రౌండ్ (2011-12) ప్రకారం**

ఇండియా పేదరికం : 21.9%

గ్రామీణ పేదరికం : 25.7%

పట్టణ పేదరికం : 13.7%

BRIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

✧ **68వ రౌండ్ ప్రకారం అత్యధిక పేదరిక శాతం గల రాష్ట్రం**

1. ఛత్తీస్‌ఘడ్ : 39.93%
2. దాద్రానగర్ : 39.31%
3. జార్ఖండ్ : 36.96%

✧ **తక్కువ పేదరికం గలది :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. అండమాన్ నికోబార్ దీవులు | : | 1% | 4. కేరళ | : | 7.05% |
| 2. లక్షదీవులు | : | 2.77% | 5. హిమాచల్‌ప్రదేశ్ | : | 8.06% |
| 3. గోవా | : | 5.09% | 6. సిక్కిం | : | 8.09% |

✧ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం : 9.2%
గ్రామీణ పేదరికం : 10.96%
పట్టణ పేదరికం : 5.8%

☛ **గమనిక :** 1) భారతదేశంలో అధిక పేదరికం కలిగిన కేంద్ర పాలిత ప్రాంతం - దాద్రానగర్ హవేలి (39.31%)
2) భారతదేశంలో తక్కువ పేదరికం కలిగిన కేంద్ర పాలిత ప్రాంతం - అండమాన్ నికోబార్ దీవులు (1%)

## ➡ రంగరాజన్ కమిటీ :

✧ 2012 మే 23న సురేష్ టెండూల్కర్ కొలమాన పద్ధతిని సమీక్షించుటకు ప్రణాళిక సంఘం సి.రంగరాజన్ అధ్యక్షతన ఎక్స్‌పర్ట్ గ్రూప్‌ను నియమించినది. 2014 జూన్‌లో నివేదిక సమర్పించారు. (2011-12 డేటా ఆధారంగా)

* ఛైర్మన్ : **రంగరాజన్**
* కన్వీనర్ : **కె.ఎల్.దత్**
* మెంబర్స్ : **1) ఎస్.మహేంద్రదేవ్ 2) మహేశ్ వ్యాస్ 3) కె.సుందరం**

✧ ఇండియాలో గ్రామీణ MPCE (Money Percapita Consumption expenditure) - **రూ. 972** (5 గురు సభ్యులు గల కుటుంబానికి నెలకు 4860)

✧ ఇండియాలో పట్టణ MPCE : **రూ.1407** (5 గురు సభ్యులు గల కుటుంబానికి నెలకు 7030)

✧ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ : **1031.74** పైసలు (రూరల్)

✧ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ : **1370.81** పైసలు (అర్బన్)

### ➡ రంగరాజన్ నివేదిక ప్రకారం :

1. భారత్‌లో పేదరికం : **29.5%**
2. గ్రామీణ పేదరికం : **30.9%**
3. పట్టణ పేదరికం : **26.4%**
4. ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం : **13.7%**
5. గ్రామీణ పేదరికం : **12.7%**
6. పట్టణ పేదరికం : **15.6%**

✧ **రంగరాజన్ నివేదికలో పేదరిక శాతం ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు :**

1. ఛత్తీస్‌ఘడ్ : **47.9%**
2. మణిపూర్ : **46.7%**
3. ఒడిశా : **45.9%**
4. మధ్యప్రదేశ్ : **44.3%**
5. జార్ఖండ్ : **42.4%**

### ➡ పేదరికం తక్కువగా ఉన్న ప్రాంతాలు :

1. అండమాన్‌నికోబార్ దీవులు : **6%**
2. గోవా : **6.3%**
3. లక్షదీప్ : **6.5%**
4. పాండిచ్చేరి : **7.7%**
5. హిమాచల్‌ప్రదేశ్ : **10.9%**

## ➡ లాక్డావాలా :

✧ **1993** లో లాక్డావాలా అధ్యక్షతన పేదరికంపై నిపుణుల కమిటీని నియమించారు. ఈ కమిటీ రాష్ట్రాల మధ్య ఉండే ధరల వ్యత్యాసం బట్టి ఆయా రాష్ట్రాలు ప్రత్యేక వినియోగదారుల ధరల సూచి ఆధారంగా పేదరికాన్ని గణించాలని సూచించింది.

✧ ప్రస్తుతం ఇండియాలో **"లక్డావాలా"** ఫార్ములా ఆధారంగా పేదరికాన్ని గణిస్తున్నారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

✧ NSSO వారి 27వ రౌండ్‌లో (1973-74) పేదరిక శాతం : **55%** (పేదలు 32 కోట్లు)
✧ NSSO వారి 50వ రౌండ్‌లో (1993-94) పేదరిక శాతం : **36%** (పేదలు 32 కోట్లు)
✧ NSSO వారి 61వ రౌండ్‌లో (2004-05) పేదరిక శాతం : **27.5%** (పేదలు 30 కోట్లు)
✧ NSSO వారి 66వ రౌండ్‌లో (2009-10) పేదరిక శాతం : **29.8%** (పేదలు 35 కోట్లు)
✧ NSSO వారి 68వ రౌండ్‌లో (2011-12) పేదరిక శాతం : **21.9%** (పేదలు 26.97 కోట్లు)
✧ రంగరాజన్ కమిటీ 2011-12 ప్రకారం పేదరికం శాతం : **29.5%** (పేదలు 36.3 కోట్లు)

### ➡ సక్సేనా కమిటీ :

✧ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ 2004లో గ్రామీణ ప్రాంతాలలో పేదరికాన్ని అంచనా వేయడానికి ఎన్.సి.సక్సేనా నేతృత్వంలో నిపుణుల కమిటీని నియమించింది.
✧ ఈ కమిటీ సర్వే ప్రకారం ఆదివాసీ, గిరిజన, వివక్షకు గురైన ఎస్సీ వర్గాలు, మహిళలు, ఇళ్ళు లేనివారు. అందరినీ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిగా గుర్తించాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది.
✧ ఈ లెక్కన దేశవ్యాప్తంగా 50% మంది ప్రజలు దారిద్ర్యరేఖ దిగువకు వస్తారు.

### ➡ అర్జున్ సేన్ గుప్తా కమిటీ :

✧ ఈ కమిటీ అసంఘటిత కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసింది.
✧ రోజుకు 20 రూ॥ కూడా ఖర్చు చేయలేని పేదలు దేశంలో 77% మంది ఉన్నారని వెల్లడించింది.

## పేదరికమును లెక్కించే పద్ధతులు

✧ **ఈ పద్ధతులు 4 :**

1. తల లెక్కింపు పద్ధతి : **దండేకర్ & రాథ్**
2. గిని ఇండెక్స్ : **గిని** రూపొందించారు. దీనిని **లారెంజ్** అనే ఆర్థికవేత్త అభివృద్ధి చేశాడు.
3. పి-ఇండెక్స్ : **ఎ.కె.సేన్**
4. పావర్టీ గ్యాప్ ఇండెక్స్ : **గౌరవ్ దత్ & మార్టిన్ రావోలియన్**

### 1. తల లెక్కింపు పద్ధతి (HCR - Head Count Ratio) :

✧ ఈ పద్ధతిని ఉపయోగించినది **"దండేకర్ & రథ్"**
✧ దీనిలో పేదరికపు రేఖ ఆధారముగా పేదవారి సంఖ్యను లెక్కించి వారిని మొత్తం జనాభాలో శాతముగా చెప్పటాన్ని ఈ పద్ధతి అంటారు. నిరపేక్ష పేదరికాన్ని లెక్కించటానికి పద్ధతి అనువైనది.

$$HCR = \frac{\text{BPL జనాభా}}{\text{మొత్తం జనాభా}} \times 100$$

✧ ఇండియాలో పేదరికాన్ని లెక్కించుటకు HCR పద్ధతినే ఉపయోగిస్తున్నారు. పేదరికపు రేఖ దిగువన వుండే జనాభా యొక్క ఆదాయ పంపిణీ గురించి ఇది తెలుపదు.

ఉదా: పేదరికపు రేఖగా రూ.500ల ఆదాయాన్ని నిర్ణయిస్తే రూ.499 ఆదాయం కలవారిని, రూ.400 ఆదాయం కలవారిని, రూ.50 ఆదాయం కలవారిని ఒకే తీరుగా పరిగణిస్తుంది. వాస్తవానికి వీరంత పేదవారు అయినప్పటికి వారు అనుభవించే పేదరికపు తీవ్రతలో వ్యత్యాసం ఉంది. దీనిని HCR పద్ధతి విచక్షణ చేయలేదు.

$$H = q/n100$$

H = తలల లెక్కింపు
q = పేదరికంలో ఉన్న ప్రజలు
n = మొత్తం జనాభా

RIGHT CHOICE ACADEMY KRISHNAMAM. HYDERABAD. PH : 90850 95599

## 2. GINI - INDEX :

- ✧ దీనిని రూపొందించినది **గిని** కాగా అభివృద్ధిపరిచినది **లారెంజ్.**
- ✧ లారెంజ్ గిని-ఇండెక్స్ ఆధారంగా **లారెంజ్ వక్రరేఖ** ను నిర్మించాడు.
- ✧ లారెంజ్ వక్రరేఖ **ఆదాయ అసమానతలను** తెలియజేస్తుంది.
- ✧ గిని - ఇండెక్స్ ద్వారా **సాపేక్ష పేదరికంను** లెక్కించవచ్చు.
- ✧ కుటుంబాల ఆదాయం పంపిణీని బట్టి **గిని - ఇండెక్స్**ను లెక్కిస్తారు.
- ✧ గిని - ఇండెక్స్ స్కేల్ : **0-1.**
- ✧ గిని - ఇండెక్స్ విలువ : 0 కు దగ్గరగా ఉంటే అసమానతలు తక్కువ ఉన్నాయని 1 కి దగ్గరగా ఉంటే ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయని అర్థం.

## 3. P - INDEX : పేదరికపు సూచి

- ✧ ఈ సూచిని ఉపయోగించినది : **ఎ.కె.సేన్**
- ✧ Poorest of the Poor ను గుర్తించుటకు **Sen-Index** రూపొందించారు.
- ✧ HCR పద్ధతిలోని లోపాలను సరిదిద్దుటకు **A.K.Sen, P-Index** ను రూపొందించాడు.
- ✧ పేదవారి ఆదాయాలలో వుండే అంతరాల ఆధారంగా పేదరికపు తీవ్రతను బట్టి వారిని శ్రేణికరిస్తుంది.
- ✧ పేదవర్గంలో పేదరికపు రేఖకు దగ్గరగా ఉండే కొంత మంది పేదవారిని పేదరికపు రేఖపై తరలించటం కన్నా అట్టడుగున ఉన్న నిరుపేదలను దృష్టిలో వుంచుకుని వారికి ప్రయోనం చేకూర్చటం సాంఘికంగా లాభదాయకం అని **సేన్** భావించాడు.
- ✧ పేదరికు రేఖకు దూరంగా ఉన్నవారిని పైకి తీసుకొస్తారు.

## 4. Poverty Gap Index : పేదరికపు వ్యత్యాసపు సూచి

- ✧ దీనిని రూపొందించినది **ప్రపంచ బ్యాంకు** చెందిన ఆర్థిక వేత్తలయిన **గౌరవ్‌దత్, మార్టిన్ రావల్లియన్**
- ✧ జాతీయ పేదరిక రేఖ విలువలకు, వివిధ రాష్ట్రాలలోని సగటు MPCE కి మధ్య గల వ్యత్యాసమును బట్టి రాష్ట్రాలలో పేదరిక సాంద్రతను లెక్కించానికి Poverty Gap Index ఉపయోగపడుతుంది.

$$\text{పేదరికపు వ్యత్యాసం} = \frac{\text{దారిద్రపు రేఖ - BPL ప్రజల సగటు ఆదాయం}}{\text{దారిద్ర్యపు రేఖ}}$$

## 5. Muti Dimensional Poverty Index :

- ✧ ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం మరియు UNDP వారు కలిసి దీన్ని అభివృద్ధి చేశారు.
- ✧ దీనిలో ఆయుర్దాయం, అక్షరాస్యత, జీవన ప్రమాణం ఆధారంగా దీన్ని రూపొందిస్తారు.

### ➡ పేదరికం పెరగటానికి కారణాలు :

- ✱ జనాభా పెరుగుదల
- ✱ మూఢనమ్మకాలు
- ✱ ఆర్థిక శక్తి కేంద్రీకరణ
- ✱ సహజ వనరుల అల్పవినియోగం
- ✱ వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాధకత
- ✱ నిరుద్యోగిత పెరుగుదల
- ✱ మూలధన కొరత
- ✱ విచక్షణా రహితమైన యాత్రీకరణ
- ✱ ఆర్థిక అసమానతలు
- ✱ అల్ప వృద్ధిరేటు
- ✱ ద్రవ్యోల్బణం పెరుగుదల
- ✱ సరిపడని అభివృద్ధి వ్యూహం

### ➡ పేదరికాన్ని తగ్గించే చర్యలు :

1) గ్రామీణ ఉపాధి పథకాలు
2) పట్టణ ఉపాధి పథకాలు
3) సామాజిక భద్రతా పథకాలు
4) ఇతర పథకాలు

RIGHT CHOICE ACADEMY KHAIRTABAD, HYDERABAD. Ph : 8985095599

## 1. గ్రామీణ ఉపాధి పథకాలు :

✧ ఇవి రెండు రకాలు ఎ) వేతన ఉపాధి పథకాలు బి) స్వయం ఉపాధి పథకాలు

**ఎ) వేతన ఉపాధి పథకాలు :**

✧ ఉద్యమిత్వ సామర్థ్యం లేని వ్యక్తులకు వ్యవసాయ పనులు లేని కాలంలో ఉపాధిని అందించటంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికపై అవస్థాపన సౌకర్యాల నిర్మాణానికి ఉద్దేశించబడినవే వేతన ఉపాధి పథకాలు.

| | | |
|---|---|---|
| 1) FFWS - 1977 | 2) NREP - 1980 | 3) RLEGP - 1983 |
| 4) JRY - 1989 | 5) JGSY - 1999 | 6) EAS - 1993 |
| 7) SGRY - 2001 | 8) NFFWP - 2004 | 9) NREGS - 2006 |
| 10) MGNREGS - 2009 | | |

**బి) స్వయం ఉపాధి పథకాలు :**

| | | |
|---|---|---|
| 1) IRDP - 1978-80 | 2) TRYSEM - 1979 | 3) DWACRA - 1982 |
| 4) MWS - 1988 | 5) SITRA - 1992 | 6) GKY - 1997 |
| 7) SGSY - 1999 | | |

## 2. పట్టణ ఉపాధి పథకాలు :

✧ పట్టణాలలో స్వయం, ఉపాధి, వేతన ఉపాధి పథకాలు ఒక్కటే.

| | | |
|---|---|---|
| 1) SEPUP - 1986 | 2) NRY - 1989 | 3) UBSP - 1990 |
| 4) PMIUPEP - 1995 | 5) SJSRY - 1997 | 6) VAMBAY - 2001 |
| 7) JNNURM - 2005 | 8) RAY - 2011 | |

## ➨ సామాజిక భద్రతా పథకాలు :

**NSAP :** National Social Assistance Programme (జాతీయ సామాజిక సహాయక పథకం - 1995)

✧ ఇది **100%** కేంద్ర ప్రభుత్వం పథకం. దీనిలో 3 భాగాలు కలవు.

A) NOAPS B) NFBS C) NMBS

**A) NOAPS :**

✧ 1995లో ప్రారంభించిన NOAPS ను **2007** నుండి **ఇందిరాగాంధీ NOAPS** గా పిలుస్తున్నారు. (తెలంగాణలో ఆసరా, ఆంధ్రప్రదేశ్ ఎన్.టి.ఆర్. భరోసా)

**B) NFBS : National Family Benefit Scheme**

✧ కుటుంబాలలో ప్రధాన ఆహార సంపాదకుడు మరణిస్తే ఆ కుటుంబానికి **రూ.10,000** వరకు ఆర్థిక సహాయం అందిస్తారు. అర్హత **వయస్సు (18-64)**

**C) NMBS : National Maternity Benefit Scheme**

✧ ఉమ్మడి రాష్ట్రంలో **ఆపద్బంధు** పథకం క్రింద ఆకస్మిక మరణాలకు **1 లక్ష** ఇచ్చేవారు. తరువాత దీన్ని **రూ.50,000** తగ్గించారు.

✧ **19 సం॥లు** దాటిన స్త్రీకి ఇద్దరు పిల్లల వరకు కాన్పుల సమయంలో **రూ.500** ఆర్థిక సహాయం అందిస్తారు.

1) అన్నపూర్ణ (2000) : ఎటువంటి ఆధారం లేని వృద్ధులకు 10 కేజీల బియ్యం ఉచితంగా కల్పిస్తారు.
2) AABY (2007) : భూమి లేని వారికి భీమా కల్పించేందుకు
3) RSBY (2007) : అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు ఆరోగ్య భీమా
4) ఉజ్వల పథకం (2007) : వ్యభిచార వృత్తి నుండి విముక్తి పొందినవారికి పునరావాసం.

## ➨ ఇతర పథకాలు :

| | | |
|---|---|---|
| 1) CDP - 1952 | 2) SFDA - 1974 | 3) DPAP - 1973 |
| 4) CADP - 1974 | 5) MNP - 1974 | 6) TPP - 1975 |
| 7) RWP - 1970 | 8) MFALA - 1973 | 9) DDP - 1977 |
| 10) BNP - 2005 | | |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89559 95599

## ➡ భారత్‌లో 27.5 శాతానికి తగిన పేదరికం

✧ భారత్‌లో 2005-06 నుంచి 2015-16 మధ్య కాలంలో 54.7 శాతంగా ఉన్న బహుముఖ పేదరికం 27.5 శాతానికి తగ్గింది. ఈ మేరకు ప్రపంచ బహుముఖ పేదరిక సూచీ (ఎంపీఐ)-2018ని ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ), ఆక్స్‌ఫర్డ్ పేదరిక, మానవవనరుల అభివృద్ధి నివేదిక (ఓపీహెచ్‌ఐ)లు సెప్టెంబర్ 20న సంయుక్తంగా విడుదల చేశాయి.

✧ ఎంపీఐ-2018 ప్రకారం బహుముఖ పేదరికం ప్రముఖంగా బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో ఉంది. ఈ నాలుగు రాష్ట్రాల్లో దాదాపు 19.6 కోట్ల మంది పేదలు ఉన్నారు.

✧ బహుముఖ పేదరికాన్ని తగ్గించడంలో జార్ఖండ్ ముందంజలో ఉండగా ఢిల్లీ, కేరళ, గోవాల్లో బహుముఖ పేదరికం తక్కువగా ఉంది. బహుముఖ పేదరికానికి ప్రధాన కారణం పోషకాహార లోపం.

✧ భారత్‌లో ప్రస్తుతం 36.4 కోట్ల మందికి ఆరోగ్యం, పోషకాహారం, పాఠశాల విద్య, పారిశుధ్యం వంటి సౌకర్యాలు అందడం లేదు.

✧ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 130 కోట్ల మంది ప్రజలు బహూరూపక పేదరికంలో ఉండగా వీరిలో 46% మంది తీవ్రమైన పేదరికంలో ఉన్నారు.

✧ ఆసియా దేశాలైన నేపాల్ (35.3%), బంగ్లాదేశ్ (43.9%), పాకిస్తాన్ (43.9%)లలో కూడా ఎక్కువ బహుముఖ పేదరికం ఉంది.

✧ **పేదరిక నివారణా చర్యలు:**

- ✾ జనాభాను తగ్గించుట
- ✾ అక్షరాస్యతను పెంచడం
- ✾ ఆదాయ అసమానతలను తగ్గించుట
- ✾ వృద్ధిని వేగవంతం చేయడం
- ✾ గ్రామీణ పారిశ్రామికీకరణ
- ✾ భూసంస్కరణలు అమలుచేయడం

✧ **జనాభాపరంగా పేదరికం ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు:**

1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్ 3) మధ్యప్రదేశ్ 4) మహారాష్ట్ర 5) పశ్చిమ బంగ

✧ **జనాభాపరంగా పేదరికం తక్కువగా ఉన్న రాష్ట్రాలు:**

1) సిక్కిం 2) గోవా

✧ **పేదరికం శాతం ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు:**

1) చత్తీస్‌ఘడ్ 2) జార్ఖండ్ 3) మణిపూర్ 4) బీహార్ 5) అరుణాచల్‌ప్రదేశ్

✧ **పేదరికం శాతం తక్కువగా ఉన్న రాష్ట్రాలు:**

1) గోవా 2) కేరళ 3) హిమాచల్‌ప్రదేశ్

***2013లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం***

| | | |
|---|---|---|
| 1. దేశంలో పేదరికం ఎక్కువగా గల రాష్ట్రం | ఛత్తీస్‌ఘడ్ | 39.93% |
| 2. దేశంలో పేదరికం తక్కువగా గల రాష్ట్రం | గోవా | 5.09% |
| 3. దేశంలో పేదరికం ఎక్కువగా గల కేంద్రపాలిత ప్రాంతం | దాద్రానగర్ హవేలి | 39.31% |
| 4. దేశంలో పేదరికం తక్కువగా గల కేంద్రపాలిత ప్రాంతం | అండమాన్ నికోబార్ దీవులు | 1% |
| 5. దేశంలో పేదరిక శాతం | | 21.92% |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 88850 95599

# 14 నిరుద్యోగం (UNEMPLOYMENT)

✧ అమలులో ఉన్న వేతన రేటు వద్ద ఒక వ్యక్తికి పని చేయాలనే కోరికతో పాటు పనిచేయగలిగే శక్తి కూడా ఉన్నప్పటికి పని లభించని పరిస్థితిని **నిరుద్యోగిత** అంటారు.

✧ నిరుద్యోగం, పేదరికం అంచనాలను ప్రతి **4, 5 సం॥లకు** ఒకసారి అంచనా వేస్తారు.

✧ 15 సం॥ల నుండి 60 సం॥ల లోపు వయస్సు ఉన్న జనాభాను ఉత్పాదక జనాభా అంటారు.

✧ ఉత్పాదక జనాభాలో పనిచేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ పని దొరకని స్థితిని నిరుద్యోగం అంటారు.

✧ దేశంలో నిరుద్యోగ అంచనాలను NSSO తయారుచేస్తుంది.

☛ **గమనిక :** 1) NSSO ను **1950** లో స్థాపించటం జరిగింది.
2) దీని కార్యాలయం **కలకత్తాలో** ఉంది.

✧ ఒక సంవత్సర కాలంలో 183 రోజులు లేదా అంతకు మించి ఉపాధి పొందిన వ్యక్తులను **ప్రధాన శ్రామికులు (Main Workers)** అంటారు. (6 నెలలకు మించి)

✧ ఒక సంవత్సర కాలంలో 183 రోజులు కన్నా తక్కువ పనిదినాలు ఉపాధి పొందిన శ్రామికులను **ఉపాంత శ్రామికులు (Marginal Workers)** అంటారు. (6 నెలల కన్నా తక్కువ)

✧ నిరుద్యోగం అనేది అన్ని దేశాలలో, అన్ని కాలాల్లో ఒకే విధంగా ఉండదు. దేశంలో కాలాన్ని బట్టి నిరుద్యోగ సమస్య రూపాలు మారవచ్చు మరియు అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలో నిరుద్యోగం వివిధ రకాలుగా ఉంటుంది.

✧ "నిరుద్యోగం అనేది సమస్యలకే సమస్య" అని అన్నవాడు **వి.వి.గిరి.**

✧ శ్రామిక శక్తి నుండి పని శక్తిని తీసివేస్తే నిరుద్యోగిత వస్తుంది.

## ➡ నిరుద్యోగం - రకాలు (Types of Unemployment) :

### 1) అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం (Structural Employment) :

✧ మార్కెట్‌లో ఉన్న వేతనానికి పని చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికి పని దొరకనటువంటి స్థితిని **అనిచ్ఛాపూర్వక నిరుద్యోగం** అంటారు.

✧ సార్థక డిమాండ్ కొరత వల్ల ఈ రకమైన నిరుద్యోగం ఏర్పడుతుంది.

✧ ఉత్పత్తి అయిన వస్తువులకు తగినంత డిమాండ్ లేకపోవటం వల్ల ఈ నిరుద్యోగం ఏర్పడుతుంది. దీనినే **సార్థక డిమాండ్ కొరత** అంటారు.

✧ సార్థక డిమాండ్ వల్ల ఉత్పత్తికి ప్రోత్సాహం తగ్గి శ్రామికులు ఉద్యోగవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

✧ ఇటువంటి నిరుద్యోగం అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువగా ఉంటుంది.

✧ జె.ఎమ్.కీన్స్ ప్రకారం ఈ నిరుద్యోగాన్ని 3 మార్గాల ద్వారా పరిష్కరించవచ్చు.
1) ప్రభుత్వ పెట్టుబడి పెంచడం ద్వారా 2) ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా
3) సార్థక డిమాండ్ పెంచడం ద్వారా

### 2) ఇచ్ఛాపూర్వక/స్వచ్ఛంద/ఐచ్ఛిక నిరుద్యోగం (Voluntary Unemployment) :

✧ మార్కెట్‌లో ఉన్న వేతనానికి పని చేయడానికి ఇష్టపడని వారిని **స్వచ్ఛంద నిరుద్యోగులు** అంటారు.

✧ అధిక **ధనవంతులు, అధిక విద్యావంతులు, అధిక సోమరితనంకు అలవాటు** పడటం.

✧ ఈ నిరుద్యోగం అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కువ ఉంటుంది.

### 3) ప్రచ్ఛన్న నిరుద్యోగం (Disguised Unemployment) :

✧ **'ఆర్థర్ లూయిస్'** మొదటి సారిగా ఈ పదం ఉపయోగించగా, అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యత కల్పించిన ఆర్థికవేత్త - **రగ్నార్ నర్క్స్**

RIGHT CHOICE ACADEMY KHAIRAM, HYDERABAD. Ph : 63850 95599

✧ ఉత్పత్తి ప్రక్రియల్లో అవసరమయ్యే శ్రామికులకంటే ఎక్కువ మంది ఉన్నట్లయితే దానిని ప్రచ్ఛన్న నిరుద్యోగిత అంటారు.
✧ ఇది వ్యవసాయ రంగంలో సంభవిస్తుంది.
✧ ఒక వ్యక్తి చేయవలసిన పనిని అదనపు వ్యక్తులు చేసినట్లయితే దానిని **ప్రచ్ఛన్న నిరుద్యోగం** అంటారు.
✧ ప్రచ్ఛన్న నిరుద్యోగుల ఉపాంత ఉప్పాదకత - **శూన్యం.**

**4) ఋతు సంబంధం/కాలిక నిరుద్యోగిత (Seasonal Unemployment):**

✧ వ్యవసాయరంగంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది.
✧ వ్యవసాయరంగంలో కొన్ని ఋతువులలో పని లభించి, మరికొన్ని కాలలోని పని లభించకపోవడం **ఋతు సంబంధం నిరుద్యోగం.**
**ఉదా:** నైరుతి ఋతుపవనకాలంలో విత్తనాలు నాటేటప్పుడు, ఎరువుల వేసేటపుడు 6-8 నెలల కాలంలో పని లభిస్తుంది. మిగిలిన కాలంలో పని లభించదు.
**ఉదా:** Sugar Factory లో చెరకు లభించిన **6 నెలలో** మాత్రమే పని లభిస్తుంది.

**5. సంఘృష్ట/ఘర్షణ (Frictional Unemployment):**

✧ దీనిని **"వరిపిడి, తాత్కాలిక నిరుద్యోగం"** అంటారు.
✧ ఒక శ్రామికుడు ఒక పరిశ్రమ నుండి మరొక పరిశ్రమకు మారే సమయంలో కొంత కాలం నిరుద్యోగిగా ఉంటాడు. ఆ నిరుద్యోగాన్ని **సంఘృష్ట నిరుద్యోగం** అంటారు.

**6. చక్రీయ నిరుద్యోగం (Cyclical Unemployment):**

✧ వ్యాపార చక్రాల వల్ల సంభవించే నిరుద్యోగం. ఉదా: **ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం**
✧ ఆర్థికమాంద్య కాలంలో ధరలు తగ్గటం వల్ల వ్యాపారస్తులకు నష్టాలు సంభవించి పరిశ్రమలు మూతపడి నిరుద్యోగం పెరగును.
✧ ఈ నిరుద్యోగం ఎక్కువగా అభివృద్ధి చెందిన దేశాలలో ఉంటుంది.
✧ వస్తువులకు డిమాండ్ పడిపోవటం వలన ఈ రకమైన నిరుద్యోగం ఏర్పడును.

**7. వ్యవస్థపరమైన/బహిరంగ నిరుద్యోగం (Structural/open Unemployment):**

✧ దేశ ఆర్థిక వ్యవస్థలో గల లోపాల వలన ఏర్పడు నిరుద్యోగం, దీర్ఘకాలం పాటు నిరుద్యోగిగా ఉండదు.
**ఉదా: జనాభా విస్ఫోటనం, నైపుణ్య కొరత, నిరక్షరాస్యత, పెట్టుబడుల కొరత** మొదలగునవి.
✧ గత 40-50 సం॥ల నుండి జనాభా పెరిగిన కొద్ది ఉపాధి పెరగనటువంటి స్థితిని బహిరంగ నిరుద్యోగం అంటారు. (లేక) శ్రామిక సప్లై కంటే శ్రామిక డిమాండ్ తక్కువగా ఉండటం వల్ల సంభవించే నిరుద్యోగం.

**8. విద్యావంతులలో నిరుద్యోగం (Educated Unemployment):**

✧ ఆర్థికాభివృద్ధి జరిగిన కొద్ది విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కళాకారులు, పాఠశాలల సంఖ్య పెరిగి చదువుకునేవారు ఎక్కువ కావడం వల్ల ఉపాధి లేక నిరుద్యోగులుగా ఉండే స్థితిని విద్యావంతులు నిరుద్యోగిత అంటారు.
✧ విద్యావంతులు పెరిగినంత వేగంగా ఉద్యోగ అవకాశాలు పెరగకపోవడం వల్ల ఈ నిరుద్యోగం ఏర్పడుతుంది.
✧ విద్యను అభ్యసించి, శిక్షణ పొంది నైపుణ్యత కలిగి ఉన్నప్పటికీ ఉద్యోగం దొరకనట్లయితే ఈ నిరుద్యోగం ఏర్పడుతుంది.
✧ **ఈ నిరుద్యోగం ఏర్పడటానికి కారణాలు :**
1) లోపభూయిష్టమైన విద్యా విధానం
2) వృత్తి విద్యలో శిక్షణ లేకపోవడం
3) సాంకేతికపరమైన శిక్షణ లోపం
4) ఆర్థిక వృద్ధి నెమ్మదిగా పెరగడం
5) మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యావిధానాలు లేకపోవడం.
✧ భారతదేశంలో రోజువారీ నిరుద్యోగిత శాతం ఎక్కువగా ఉంది.
✧ భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత శాతం ఎక్కువగా ఉంది. అయితే సంఖ్యాపరంగా చూస్తే నిరుద్యోగుల సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD PH: 89850 95599

## 9. శ్రామిక శక్తి (Laboure Force) :

✧ ప్రతి 1000 మంది జనాభాలో ఎంత మంది శ్రామికులు ఉన్నారో తెలియజేస్తుంది.

✧ 15-60 సం॥రాల వయస్సు కలిగి పనిచేసే సామర్థ్యం, కోరిక ఉండి మార్కెట్‌లో లభించే వేతనం వద్ద పని చేయుటకు సిద్ధంగా ఉన్న శ్రామికశక్తి అంటారు.

$$\text{శ్రామిక శక్తి రేటు} = \frac{\text{ఉద్యోగుల సంఖ్య + నిరుద్యోగుల సంఖ్య}}{\text{మొత్తం జనాభా}} \times 100$$

## 10. పని శక్తి (Work Force) :

✧ ప్రతీ 1000 మంది జనాభాలో ఎంతమంది పనిలో పాల్గొంటున్నారో తెలియజేస్తుంది. పనిచేస్తున్న వారిని పనిశక్తిగా గుర్తిస్తున్నారు.

$$\text{పని శక్తి రేటు} = \frac{\text{ఉద్యోగుల సంఖ్య}}{\text{మొత్తం జనాభా}} \times 100$$

✧ నిరుద్యోగం = శ్రామిక శక్తి = పని శక్తి

$$\text{నిరుద్యోగిత రేటు} = \frac{\text{నిరుద్యోగుల సంఖ్య}}{\text{శ్రామిక సంఖ్య}} \times 100$$

✧ ప్రపంచీకరణ అనే వ్యవస్థతో ప్రభావితమైన వారికెవరికైనా ఉద్యోగ రహిత అభివృద్ధి అనేది ఆనంద రహిత అభివృద్ధే అవుతుంది. వారి బాధను తొలగించడానికి మనం వ్యవసాయ రంగం ద్వారా అర్థవంతమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**- ఎమ్.ఎన్. స్వామినాథన్**

✧ నిరుద్యోగుల సంఖ్యను లెక్కించడానికి సాధారణ స్థితి నిరుద్యోగిత ఉపయోగిస్తారు.

✧ నిరుద్యోగిత రేటును లెక్కించడానికి రోజువారీ నిరుద్యోగితను ఉపయోగిస్తారు.

☛ **గమనిక :** 1) దేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉన్న రాష్ట్రం : **త్రిపుర**
2) తక్కువగా ఉన్న రాష్ట్రం : **గుజరాత్**

## 9. సాంకేతిక నిరుద్యోగం (Technical Unemployment) :

✧ సాంకేతిక విద్యను అభ్యసించినప్పటికి ఉద్యోగాలు దొరకనటువంటి స్థితిని సాంకేతిక **నిరుద్యోగం** అంటారు.
**ఉదా:** B.Tech, ITI, C.A, విద్యార్థులు

✧ వివిధ రంగాలలో నూతన సాంకేతిక విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల సంభవించే నిరుద్యోగం
**ఉదా:** వ్యవసాయ రంగంలో యాంత్రికరణ, సేవ రంగంలో కంప్యూటర్లు.

✱ Auto లో రావటంతో రిక్షా లాగేవారు ఉపాధిని కోల్పోయారు.

✱ Computer రాకతో Type Institute ను నిర్వహించేవారు ఉపాధిని కోల్పోయారు.

## 10. అల్ప ఉద్యోగిత (Under Employment) :

✧ ఒక వ్యక్తి సామర్థ్యానికి తగిన పని దొరకనటువంటి స్థితిని ఈ రకమైన **నిరుద్యోగం** అంటారు.
**ఉదా :** P.G. చదివిన విద్యార్థి ప్రైవేటు పాఠశాలలో పనిచేయటం
B.Tech విద్యార్థి గుమస్తాగా పనిచేయటం.

✧ NSSO ప్రకారం అల్ప ఉద్యోగి అనగా వారానికి 14 గంటల కంటే తక్కువ పనిచేయటం.

✧ 1973లో నిరుద్యోగంపై భగవతి కమిటీ వేయటం జరిగింది. ఈ కమిటీ సిఫారసులకు అనుగుణంగా నిరుద్యోగాన్ని 3 రకాలుగా వర్గీకరించడం జరిగింది.

1. **రోజువారి నిరుద్యోగం CDS (Current Daily Status) :** ఒక్క రోజులో ఒక గంట కూడ పని దొరకనటువంటి స్థితి.
2. **వారం వారి నిరుద్యోగం CWS (Current weekly Status) :** వారం రోజులలో అనగా 7 రోజులలో ఏ ఒక్క రోజు కూడా పని దొరకనటువంటి స్థితి.
3. **సాధారణ స్థితి నిరుద్యోగం US (Usuas Status) :** సం॥లో ఏ ఒక్క రోజు కూడా పని దొరకని వాళ్ళు సాధారణ నిరుద్యోగులుగా పరిగణిస్తారు.

RIGHT CHOICE ACADEMY PHANIMAMA, HYDERABAD. Ph: 89850 95599

✧ **NSSO – 66 వ రౌండ్ 2009-10 అంచనాలు :**

| నిరుద్యోగిత శాతం | గ్రామీణ | పట్టణం | మొత్తం |
|---|---|---|---|
| రోజువారీ నిరుద్యోగం | 6.8 | 5.8 | 6.6% |
| వారం వారీ నిరుద్యోగం | 3.3 | 4.2 | 3.6% |
| సాధారణ నిరుద్యోగం | 1.6 | 3.6 | 2% |

✾ ఇండియాలో రోజువారీ నిరుద్యోగిత శాతం ఎక్కువగా ఉంది.

✧ **NSSO – 68 వ రౌండ్ 2011-12 అంచనాలు :**

| నిరుద్యోగిత శాతం | గ్రామీణ | పట్టణం | మొత్తం |
|---|---|---|---|
| రోజువారీ నిరుద్యోగం | 5.7 | 5.5 | 5.6% |
| వారం వారీ నిరుద్యోగం | 3.4 | 4.4 | 3.7% |
| సాధారణ నిరుద్యోగం | 1.7 | 3.4 | 2.2% |

✧ **నిరుద్యోగం పెరగటానికి కారణాలు :**

1. వ్యవసాయ రంగంపై అధిక జనాభా ఆధారపడడం.
2. సరైన విద్యా విధాన లోపం, శిక్షణా వసతుల కొరత
3. వనరుల దుర్వినియోగం
4. శ్రామిక శక్తిలో పెరుగుదల.
5. మూలధనం కొరత, పరిశ్రమలు, మౌలికరంగాల స్వల్ప వృద్ధి.
6. గ్రామీణ జనాభా పట్టణాలకు వసలపోవడం
7. మూలధన సాంద్రత పద్ధతులు అవలంభించటం
8. ప్రాంతీయ, ఆదాయ వంపిణీలో అసమానతలు
9. మందకొడిగా జరిగే అభివృద్ధి
10. నవ్య ఆర్థిక సరళీకరణ విధానాలు

✧ **నిరుద్యోగం వల్ల భారత ఆర్థిక వ్యవస్థపై ఏర్పడే దుష్ఫలితాలు :**

1. మానవ వనరులను కోల్పోవడం
2. రాజకీయ అస్థిరత ఏర్పడుతుంది.
3. నక్సలిజం, రౌడీయిజం, దొంగతనాలు వంటి సాంఘిక సమస్యలు ఏర్పడవచ్చు.
4. పేదరికం పెరుగుతుంది.
5. నైపుణ్య శక్తి ఉపయోగం లేకుండా పోతుంది.

✧ **నిరుద్యోగ నిర్మూలన చర్యలు :**

1. శ్రమ సాంద్రతా పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వడం
2. వ్యవసాయేతర రంగాలలో ఉపాధి కల్పన పెరగాలి
3. విద్యావిధానంలో మార్పులు
4. వృత్తి విద్య, స్వయం ఉపాధిని ప్రోత్సహించాలి
5. వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధి
6. జనాభా నియంత్రణ
7. పారిశ్రామిక అభివృద్ధిని అన్ని ప్రాంతాలలో చేయాలి.
8. వేతన ఉపాధి పథకాలు అమలు చేయటం
9. ప్రాంతీయాభివృద్ధి పథకాలు అమలుచేయటం.
10. వ్యవసాయ సేవా కేంద్రాలను ఏర్పాటుచేయాలి.

**ఉపాధి ఎక్కువగా కల్పిస్తున్న రంగాలు**

| | |
|---|---|
| 1. వ్యవసాయ రంగం | 52.10% |
| 2. ఉత్పాదక రంగం | 12.11% |
| 3. వ్యాపారం, హోటళ్ళు, రెస్టారెంట్లు, పర్యాటక రంగం | 11.15% |
| 4. సామాజిక సేవలు | 9.16% |
| 5. నిర్మాణ రంగం | 4.44% |

✧ అసంఘటిత రంగంలో ప్రభుత్వ రంగం కంటే ప్రైవేట్ రంగం ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తుంది.
✧ ప్రైవేటు రంగంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పించేది వ్యవసాయ రంగం.
✧ ప్రభుత్వ రంగంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పించేది రైల్వేలు.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph: 8985095599

# 15 భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ నేపథ్యంలో నూతన సవాళ్ళు

- ప్రస్తుతం ప్రపంచంలో **3 రకాల ఆర్థిక వ్యవస్థలు** కలవు.
  అవి : 1) పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ : **బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా**
  2) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ : **రష్యా, చైనా, దక్షిణకొరియా, క్యూబా, వెనుజుల (తూర్పు యూరప్ దేశాలు)**
  3) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ : **భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్.**

☛ **గమనిక : 1991 ఆర్థిక సంక్షోభం** నుండి భారత్‌లో **ప్రైవేట్ రంగ ప్రోత్సాహం** పెరిగి **ఆర్థిక సంస్కరణలు** ప్రవేశపెట్టి **మిశ్రమ ఆర్థిక వ్యవస్థ** ను **మార్కెటింగ్ ఆర్థిక వ్యవస్థ** గా రూపు మార్చారు.

## ❖ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ (Capital Economy) :

- వస్తువుల యొక్క ఉత్పత్తి, పంపిణీ ప్రైవేట్ వ్యక్తులే నిర్వహిస్తూ పూర్తిస్వేచ్ఛ, పూర్తి పోటీగల లాభార్జన ధ్యేయంతో నడిచే ఒక అనియంత్రిత ప్రణాళికా రహిత వ్యవస్థనే **పెట్టుబడిదారీ వ్యవస్థ** అంటారు.
  **ఉదా : అమెరికా, బ్రిటన్.**

☛ **గమనిక :** గ్లోబలైజేషన్ అనే కారణంచేత సామ్యవాద దేశాలలో వినియోగదారులు దిగుమతులు అనే అవకాశాన్ని పొందారు.

- 1929 వరకు ప్రపంచవ్యాప్తంగా అమలుచేయబడి ప్రోత్సహించబడిన ఆర్థిక వ్యవస్థ : **పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ.**
- 1929-33 సం॥లలో **ఆర్థికమాంధ్యం** ఏర్పడి అమెరికా, యూరప్‌లను తీవ్రంగా ప్రభావం చేసింది.

☛ **గమనిక :** ఆర్థిక మాంధ్యం ప్రభావం లేని ఏకైక దేశం : **రష్యా (ప్రభుత్వ నియంత్రణగల ఆర్థికవ్యవస్థ ఉండడం)**

- దీని యొక్క ప్రధాన ధ్యేయం లాభాపేక్ష. ఈ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ పాత్ర నామమాత్రంగా ఉంటుంది.
- ఈ వ్యవస్థలో ప్రభుత్వ ఆధ్వర్యంలో **దేశ రక్షణ, కరెన్సీ ముద్రణ, ప్రజాభద్రత, శాంతిభద్రత, విదేశీ వ్యవహారాలు** మొ॥ మాత్రమే ఉండి మిగిలిన అన్ని రంగాలు ప్రైవేట్ వ్యక్తులే నిర్వహిస్తారు.
- ఈ ఆర్థిక వ్యవస్థలో ప్రధానపాత్ర వహించేది : **ధరల యంత్రాంగం.**

## ❖ ఆడమ్ స్మిత్ (16 జూన్, 1723 - 17 జులై, 1790) :

- 1766లో రాజకీయ అర్థశాస్త్రం నుండి అర్థశాస్త్రాన్ని వేరుచేసి అర్థశాస్త్రాన్ని ఒక ప్రత్యేక శాస్త్రంగా తీర్చిదిద్దినది : **ఆడమ్‌స్మిత్**
- ఇతను **ఇంగ్లాండ్** దేశానికి చెందిన **అర్థశాస్త్రవేత్త.**
- అర్థశాస్త్ర పితామహుడు (Father of the Economics) : **ఆడమ్‌స్మిత్**
- ఆడమ్‌స్మిత్ 1776 లో రచించిన గ్రంథం : **జాతుల సంపద (An Inquiry into the Nature and Causes of Wealth of Nations).**
- ఆడమ్‌స్మిత్ రచించిన ఇతర గ్రంథం : **The Theory of Moral Sentiments (1759)**
- జాతుల సంపద గ్రంథంలో ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం వుండరాదని, నియంత్రణ లేని ఒక స్వేచ్ఛా ఆర్థికవ్యవస్థ ఉండాలని తెలియజేసెను.

☛ **గమనిక :** 1) స్వేచ్ఛాయుత వర్తక వాణిజ్యాలను, ఎగుమతి, దిగుమతులను ప్రోత్సహించుట వలన దేశ సంపద అధికమై ఆర్థిక ప్రగతి జరుగుతుందని అభిప్రాయపడిన ఆర్థికవేత్త : **ఆడమ్‌స్మిత్**

## ❖ అదృశ్య హస్తం :


- ధరల యంత్రాంగంలో ప్రధానపాత్ర వహించే అదృశ్యహస్తంను **ఆడమ్‌స్మిత్ Leiz Fair** విధానంగా వర్ణించారు.
- **ఫ్రెంచ్ భాష** లో **Leiz Fair** అనగా : **అపరిమితమైన స్వేచ్ఛ.**
- ఈ విధానం వల్ల **స్వేచ్ఛా వర్తకం** అభివృద్ధి చెందుతుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 98850 95599

- **Leiz Fair** వల్ల ఒక **వ్యక్తి సంపద, దేశ సంపద** అభివృద్ధి చెందుతాయి. అందువల్ల దీనినే **అదృశ్య హస్తం** అంటారు.
- Leiz Fair పాలసీ విధానమును ప్రవేశపెట్టినది : **ఆడమ్‌స్మిత్**
- ఆడమ్‌స్మిత్ సిద్ధాంతాలే తరువాత కాలంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను సృష్టించాయి.

## ❖ 1813 ఛార్టర్ చట్టం :

- ఈ చట్టం ద్వారా ఈస్టిండియా కంపెనీ భారత్‌లో తొలిసారిగా **Leiz Fair** విధానంను ప్రవేశపెట్టింది.



జె.ఎమ్.కీన్స్

## ❖ జె.ఎమ్.కీన్స్ :

- ఇతనిని **ఆధునిక అర్థశాస్త్ర పితామహుడు** అంటారు.
- పెట్టుబడిదారీ విధానంలో అపరిమిత స్వేచ్ఛ మంచిదికాదని గుర్తించి పరిమిత స్థాయిలో ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని సూచించినది : **జె.ఎమ్.కీన్స్**
- జె.ఎమ్.కీన్స్ యొక్క గ్రంథాలు : **1) End of Leiz Fair**
  **2) General Theory of Employment Interest and Money (1936)**
- ఇతని సిద్ధాంతం ఆధారంగా 1935 నుండి అమెరికా దేశ ప్రభుత్వం పరిమిత ప్రభుత్వ నియంత్రణా విధానం అమలుచేయడం మొదలుపెట్టింది.

## ❖ సామ్యవాద ఆర్థిక వ్యవస్థ (Socialistic Economy) :

- ఉత్పత్తికారకాలైన భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపకత, సాంకేతిక పరిజ్ఞానం ప్రభుత్వ ఆధీనంలో ఉంటూ దేశ సంపదను జాతీయ ఆస్థిగా ఉంచే ఒక ప్రణాళికయుతమైన నియంత్రిత విధానమే : **సామ్యవాద ఆర్థిక వ్యవస్థ.**
  **ఉదా : రష్యా**
- 1) భూమికి - భాటకం 2) వ్యవస్థాపకునికి - లాభం 3) శ్రామికునికి - వేతనం
  4) మూలధనానికి - వడ్డీ 5) సాంకేతిక పరిజ్ఞానానికి - రాయల్టీ లభించును.
- కేంద్రంలో ఒక పెద్ద సంస్థ ద్వారా దేశసంపదను దేశంలో పేదరికాన్ని నిర్మూలించడానికి దేశ ప్రజలందరికీ అవస్థాపనా సౌకర్యాలు కల్పించడానికి ఏర్పాటుచేసి సాంఘిక సంక్షేమాన్ని అభివృద్ధిచేసే వ్యవస్థను **సామ్యవాద ఆర్థిక వ్యవస్థ** అంటారు.
- ఈ ఆర్థిక వ్యవస్థలో ప్రధానపాత్ర వహించేది : **ప్రణాళికా సంఘం.**
- ఈ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం : **శ్రేయోరాజ్య స్థాపన.**

## ❖ మిశ్రమ ఆర్థిక వ్యవస్థ (Mixed Economy) :

- ప్రభుత్వ, ప్రైవేటు రంగాల కలయిక వలన ఏర్పడే **ఆర్థికవ్యవస్థ.**
- భారతదేశంలో కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రణాళికా సంఘం ఉంటూ, దేశ అభివృద్ధికి ప్రైవేట్ రంగాన్ని కూడా ప్రోత్సహించారు. కనుక ఇది **మిశ్రమ ఆర్థికవ్యవస్థ.**
- **జె.యమ్.కీన్స్** వంటివారు ఆర్థికవ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ ఎంతోకొంత ఉండాలని, జోక్యరహిత విధానంలో లోపాలు ఉన్నాయని తెలియజేసెను. ఈయన మిశ్రమ ఆర్థికవ్యవస్థకు ప్రాధాన్యతను ఇచ్చెను.

## ❖ మార్కెట్ ఆర్థిక వ్యవస్థ (Market Economy) :

- **1990** నాటికి భారత్‌లో ప్రైవేట్ విధానంపై ఆంక్షలు ఎక్కువ కావడం వల్ల ప్రభుత్వరంగంలో అసమర్థత వల్ల విదేశీ మారక నిల్వలు కొరత ఏర్పడి **ఆర్థిక సంక్షోభం** ఏర్పడింది.
- ప్రపంచ బ్యాంక్ సలహా మేరకు భారత్ **1991** నుండి మార్కెట్ రంగ ఆర్థిక వ్యవస్థను అమలుచేస్తుంది.
- మార్కెట్ రంగ ఆర్థిక వ్యవస్థ అనగా మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో భాగంగా ఉండి సరళీకరణ విధానాల్లో భాగంగా పెట్టుబడిదారీ విధాన లక్షణాల ఆధిక్యతతో ప్రైవేట్ రంగానికి ప్రాముఖ్యతనిచ్చే ఆర్థికవ్యవస్థను **మార్కెట్‌రంగ ఆర్థిక వ్యవస్థ** అంటారు.
  **ఉదా : చైనా, భారత్**
- భారత్‌లో 1991 కి ముందు ఆర్థికవ్యవస్థ : **మిశ్రమ ఆర్థిక వ్యవస్థ.**
- భారత్‌లో 1991 కి తరువాత ఆర్థికవ్యవస్థ : **మార్కెట్ రంగ ఆర్థిక వ్యవస్థ.**
- మార్కెట్ రంగ ఆర్థిక వ్యవస్థలో భాగంగా ప్రవేశపెట్టినవి : **ఆర్థిక సంస్కరణలు (Economical Reforms).**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89859 95599

## ❖ ప్రపంచ ఆర్థికవ్యవస్థల పరిణామక్రమం - తీరు తెన్నులు :

- **1935** నుండి **అమెరికా, యూరప్ దేశాలు** పరిమిత స్థాయిలో ఆర్థిక వ్యవస్థను నియంత్రించడం ప్రారంభించాయి.
- **1947** వరకు మనదేశంలో బ్రిటీష్ ప్రభుత్వం **స్వేచ్ఛావర్తక వాణిజ్య విధానాన్ని, పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను** అనుసరించింది.
- స్వాతంత్ర్యానంతరం 1948లో **మొదటి పారిశ్రామిక తీర్మానం** లో **మిశ్రమ ఆర్థికవ్యవస్థ** ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రభుత్వానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది.
- **1985-89**లో **రాజీవ్‌గాంధీ** మొదటిసారిగా **పారిశ్రామిక రంగంలో** సంస్కరణలు ప్రారంభించారు. కాని తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు.

### ✣ వాషింగ్టన్ కన్సెన్సస్ :

1) **1989** లో **U.S.A.** కు చెందిన **జేమ్స్ విలియంసన్** లాటిన్ అమెరికా దేశాలను **ఆర్థిక సంక్షోభం** నుండి రక్షించుటకు **'వాషింగ్టన్ కన్సెన్సస్'** అను **నూతన ఆర్థిక విధానాన్ని** ప్రతిపాదించాడు.

2) సంక్షోభంలో గల దేశాలను రక్షించుటకు **ప్రపంచ బ్యాంక్, U.S.A.** ప్రతిపాదించిన విధానాలనే **'వాషింగ్టన్ కన్సెన్సస్'** అంటారు.

3) ఈ విధానాన్ని అమలుచేసే బాధ్యత **ప్రపంచ బ్యాంక్** చేపట్టింది.


జేమ్స్ విలియంసన్

❁ **అంశాలు :**

1) ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించటం.
2) విదేశీ కంపెనీలను, విదేశీ పెట్టుబడులను ఆహ్వానించటం.
3) పన్నులు, బ్యాంకింగ్, బీమా మొదలైన రంగాలలో ప్రభుత్వ నియంత్రణలను తొలగించడం.

### ✣ భారత్‌లో ఆర్థిక సంక్షోభం ఏర్పడటానికి గల కారణాలు :

1) **1990 సోవియట్ రష్యా విచ్ఛిన్నం** కావడం వలన మనదేశంలో **25% ఎగుమతులు** క్షీణించినవి.
2) **గల్ఫ్ యుద్ధం** వలన పెట్రోలియం ధరలు పెరిగాయి. దీనితో **1990-91** లో భారతదేశంలో **ఆర్థిక సంక్షోభం** ఏర్పడినది.

- 1990 లో Organisation for Economic Cooperation and Development (OECD) ప్రకటించిన నియమాలు పబ్లిక్‌రంగ సంస్థలకు ప్రైవేటుపరం చేయటం అభివృద్ధి చెందుతున్న దేశాలకు మార్గదర్శకమైంది.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ - రంగాలు

- భారతదేశ ఆర్థికవ్యవస్థను **"అభివృద్ధిచెందుతున్న ఆర్థికవ్యవస్థ"** అంటారు.
- భారతదేశ ఆర్థికవ్యవస్థను అధ్యయనం చేయడానికి **3 ప్రధాన రంగాలుగా, 13 ఉపరంగాలుగా** వర్గీకరించారు.
  1) ప్రాథమిక రంగం (వ్యవసాయ రంగం), 2) ద్వితీయ రంగం (పారిశ్రామిక రంగం), 3) తృతీయ రంగం (సేవల రంగం)

☛ **గమనిక :** 1) ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకరంగం : **వ్యవసాయరంగం**
2) పారిశ్రామికరంగం, సేవారంగాల అభివృద్ధికి మూలాధారం : **వ్యవసాయరంగం**

## ❖ ప్రాథమిక రంగం (వ్యవసాయ రంగం) (Agricultural Sector) :

- వ్యవసాయరంగంలో ప్రధానంగా **4 ఉపరంగాలు** ఉంటాయి.
  1) వ్యవసాయం 2) మత్స్య పరిశ్రమ 3) గనుల త్రవ్వకం 4) అటవీ సంపద

## ❖ ద్వితీయ రంగం (పారిశ్రామిక రంగం) (Industrial Sector) :

- దీనిలో ప్రధానంగా **3 ఉపరంగాలు** ఉంటాయి.
  1) నమోదు అయిన, నమోదుకాని ఉత్పత్తులు 2) నిర్మాణం 3) విద్యుత్, గ్యాస్, నీటిసరఫరా

## ❖ తృతీయ రంగం (సేవల రంగం) (Service Sector) :

- దీనిలో ప్రధానంగా **6 ఉపరంగాలు** ఉంటాయి. 1) రవాణా, నిల్వసమాచారం, 2) వర్తకం, రెస్టారెంట్స్, హోటల్స్, 3) బ్యాంకింగ్, బీమా రంగం, 4) రియల్ ఎస్టేట్, గృహసంబంధ ఆస్తులు, 5) ప్రభుత్వ సేవల రంగం, రక్షణ, 6) ఇతర సేవలు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

# భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు (Economic Reforms in India)

- 1991 జూన్ వరకు భారతదేశం **"నిర్భంద ఆర్థిక విధానాన్ని"** అనుసరించి అనేక కీలక పరిశ్రమల స్థాపనలో ప్రైవేట్ రంగాన్ని మినహాయించింది.
- భారత ప్రభుత్వం 1991లో **"నూతన ఆర్థిక సంస్కరణలు (New Economic Reforms)"** ప్రవేశపెట్టడానికి అనేక ఆర్థిక, రాజకీయ పరిస్థితులు దోహదం చేశాయి.

☛ **గమనిక :** 1) భారతదేశంలో నూతన ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టినవారు : **పి.వి.నరసింహారావు & మన్మోహన్‌సింగ్**
2) నూతన ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన తేది : **1991 జూలై 23.**
3) మొదట సరళీకృత ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టినవారు : **రాజీవ్‌గాంధీ (1985-86)**
4) నూతన ఆర్థిక సంస్కరణల నమూనా : **LPG నమూనా (సరళీకరణ - ప్రైవేటీకరణ - ప్రపంచీకరణ)**

## ❖ సంస్కరణలకు పూర్వం భారత ఆర్థిక వ్యవస్థ స్వరూపం :

### 1. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ :

- 1984లో పారిశ్రామిక తీర్మానం మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాది వేసింది.
- 1956లో చేసిన పారిశ్రామిక తీర్మానం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది.

☛ **గమనిక :** భారత **"ఆర్థిక రాజ్యాంగం"** గా పేర్కొనబడే పారిశ్రామిక తీర్మానం : **1956 పారిశ్రామిక తీర్మానం**

- 1955, 1956, 1969, 1972, 1980లలో వివిధ బ్యాంకులు, బీమా సంస్థలను జాతీయ చేయడం ద్వారా ప్రభుత్వరంగాన్ని విస్తరించడం జరిగింది.

### 2. విదేశీ మూలధనం, పెట్టుబడి :

- 1991కి పూర్వం విదేశీపెట్టుబడులపై ఆంక్షలు ఉండేవి.
- విదేశీయులు భారతదేశంలో సగం కంటే తక్కువ శాతం మాత్రమే పెట్టుబడులు పెట్టాలని, యాజమాన్యం భారతీయుల చేతులో ఉండాలని ఆంక్షలు ఉండేవి.

### 3. ప్రభుత్వరంగ సంస్థల విస్తరణ :

- 1949 జనవరి 1 న రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) ను జాతీయం చేశారు.
- 1955 జూన్ 2 న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) ను జాతీయం చేశారు.
- 1956 జనవరి 19 న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) ను జాతీయం చేశారు.
- 1969 జూలై 19 న 14 వాణిజ్య బ్యాంక్‌లను జాతీయం చేశారు.
- 1972 నవంబర్ 22 న జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (GIC) ను జాతీయం చేశారు.
- 1980 ఏప్రిల్ 15 న 500 కోట్ల రూపాయల డిపాజిట్‌ను కలిగిన 6 బ్యాంక్‌లను జాతీయం చేశారు.
- 1950-51 లో 5 ప్రభుత్వరంగ సంస్థలు ఉండేవి. రోజురోజుకూ పెరుగుతూ వచ్చి 1991 నాటికి 237కి చేరాయి.

### 4. విదేశీ వ్యాపార విధానం :

- 1990 కు పూర్వం దిగుమతులకు ప్రాధాన్యం ఇచ్చెను. చిన్న పరిశ్రమలకు కూడా సరి అయిన రక్షణ కల్పించలేదు. ఫలితంగా మన వస్తువులు అంతర్జాతీయ విపణిలో సరిఅయిన పోటీని ఇవ్వలేకపోయాయి.
- 1956 లో State Trading Corporation లను స్థాపించుటద్వారా విదేశీ వ్యాపారం క్రమబద్ధీకరించబడింది.
- 1963లో Mineral & Metals Trading Corporation ను స్థాపించుట ద్వారా లోహాల వ్యాపారంను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.

### 5. ప్రైవేటు రంగంపై ఆధిపత్యం :

- L, P, Q (Licence Laws, Permit Laws, Quota Laws) వంటి విధానాల ద్వారా ప్రైవేటు రంగాన్ని నియంత్రించెను.
- **1951** లో Industrial Development and Regulation Act ద్వారా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టెను.
- **1969** లో **MRTP** చట్టము (Monopolies and Restrictive Trade Practices Act) ను ప్రవేశపెట్టి పరిశ్రమలను విస్తరించాలన్నా, స్థలాన్ని మార్పిడి చేయాలన్నా ముందు అనుమతి పొందాలి అనే నిబంధన ద్వారా నియంత్రించెను.
- **1973** లో **FERA** (Foreign Exchange Regulation Act) ను తీసుకొచ్చారు.

RIGHT CHOICE ACADEMY
HANMAKONDA, HYDERABAD. Ph : 8985095599

## ❖ భారతప్రభుత్వం నూతన ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టుటకు గల కారణాలు :

- ద్రవ్యలోటు విపరీతంగా పెరిగిపోవడం (8.4%)
- వ్యాపార చెల్లింపుల శేషములో ప్రతికూలత (17,367 కోట్లు -1990-91 నాటికి)
- 1990లో సంభవించిన గల్ఫ్ విపత్తు, పెట్రోలియం భారం ఆర్థిక పరిస్థితిపై పెనుభారాన్ని మోపడం.
- విదేశీమారకం గణనీయంగా పడిపోవడం (1 బిలియన్ డాలర్లకు).
- చైనా ప్రైవేట్ పెట్టుబడులకు ద్వారాలు తెరచి వృద్ధి పథంలో పయనించడం.
- ఉత్తర కొరియా, తూర్పు ఐరోపా దేశాలు ప్రభుత్వ నియంత్రణా వ్యవస్థను కలిగి అల్పవృద్ధి రేటులో ఉండగా, దక్షిణ కొరియా, పశ్చిమ ఐరోపా దేశాలు మార్కెట్ ఆర్థిక వ్యవస్థకు ప్రాధాన్యం ఇచ్చి అధిక వృద్ధిని సాధించుట.
- మలేషియా, థాయ్‌లాండ్, సింగపూర్ దేశాలు మార్కెట్ ఆర్థిక వ్యవస్థవైపు పయనించి ఆర్థిక వృద్ధివైపు దూసుకుపోవడం.
- ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం రెండంకెల సంఖ్యకు చేరుట (1990-91లో 17%)
- ప్రభుత్వ రంగానికి నష్టాలు, అసమర్థ పనితీరు.

### ✣ ప్రభుత్వరంగం విఫలంచెందడానికి కారణాలు :

1) అవినీతి పెరగడం
2) ఉద్యోగులలో బాధ్యతారాహిత్యం
3) యాజమాన్యాల అసమర్థత
4) వృధాలు ఎక్కువగా ఉండడం
5) అవసరానికి మించిన సిబ్బంది నియామకం
6) ప్రైవేటు రంగానికి ఆధరణ పెరగడం
7) ప్రైవేటురంగ సంస్థల లాభాలరేటు 1990లో 20% అయితే ప్రభుత్వరంగ సంస్థల లాభాలు 1990లో కేవలం 12% మాత్రమే
8) ప్రపంచ బ్యాంకు తన ఆర్థిక సహాయం పొందాలంటే, సంస్కరణలు ప్రవేశపెట్టవల్సిందేనని బలవంతం చేయడం.

❁ **అంతర్జాతీయ ద్రవ్యనిధి (International Monitory Fund) విధించిన నియమాలు :**

1) రూపాయి మారక విలువను తగ్గించమనడం (22% పరిమితంగా)
2) ఎక్సైజ్ సుంకాన్ని 20%పెంచి రెవెన్యూలోటును తగ్గించడం.
3) దిగుమతి సుంకాన్ని 130% నుండి 30%నికి తగ్గించడం.
4) ప్రభుత్వ ప్రణాళికేతర వ్యయాన్ని సంవత్సరానికి 10% తగ్గించడం.

## ❖ భారతప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు :

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ప్రధాని **పి.వి.నరసింహారావు** మరియు ఆర్థికమంత్రి **డా॥ మన్మోహన్‌సింగ్‌లు** నూతన ఆర్థిక సంస్కరణలలో భాగంగా నూతన పారిశ్రామిక విధాన తీర్మానాన్ని **24-7-1991** న ప్రకటించారు.
- పై ప్రకటనను **3 ముఖ్యాంశాల** ద్వారా తెలుపవచ్చును.

**1) సరళీకరణ (Liberalisation)** **2) ప్రైవేటీకరణ (Privatisation)** **3) ప్రపంచీకరణ (Globalisation)**

## 1. సరళీకరణ (Liberalisation)

❁ సరళీకరణ అనగా **"సత్వర ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే నిమిత్తం నియంత్రణల తొలగింపు"**

❁ సాంఘిక మరియు ఆర్థిక విధానాలలో గతంలో ఉన్న నియంత్రణలను సడలించడం.

❁ ప్రభుత్వ వ్యాపారంలో సరళీకరణను ప్రవేశపెట్టడమంటే సుంకాలను తగ్గించి, సబ్సిడీలను మరియు ఇతర అడ్డంకులను తొలగించి దేశాల మధ్య వస్తు సేవల ప్రవాహాన్ని పెంచడం.

❁ ఈ సరళీకరణ విధానాలు **1991 జూలై 24** నుండి నూతన పారిశ్రామిక విధానంలో భాగంగా అమలులోకి వచ్చాయి.

### ✣ సరళీకరణ అంశాలు :

❁ ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం పరిధిలోకి వచ్చిన పారిశ్రామిక సంస్థల గరిష్ఠ పరిమితిని తొలగించడం.

❁ ఎగుమతి సుంకాలను తగ్గించడం.

❁ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి వున్న అవరోధాలను తొలగించడం, దేశీయ ఉద్యమదారులకు MRTP చట్ట నిబంధనల నుంచి విముక్తిని కల్పించడం.

❁ నష్టాలలో కూరుకుపోయిన, తక్కువ లాభాలతో పనిచేసే ప్రభుత్వరంగ సంస్థలను కుదించడం లేదా అమ్మివేయడం.

❁ **బ్రాడ్‌బ్యాండింగ్ లైసెన్సింగ్** విధానంను ప్రవేశపెట్టటం ద్వారా పరిశ్రమలు ఒకే రకం ఉత్పత్తి విధానాలకు తిరిగి ప్రత్యేకముగా లైసెన్సులను పొందనవసరం లేదు.

LIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 8885 95599

❁ **1973** లో ప్రవేశపెట్టిన **FERA**(Foreign Exchange Regulation Act ) ను **FEMA**( Foreign Exchange Management Act) తో పునఃస్థాపించబడింది. FEMA తన విధులను జూన్ 1, 2000 నుండి పనిచేయడం ప్రారంభించినది. ఇది విదేశీ వ్యాపారాన్ని, చెల్లింపులను ప్రోత్సహిస్తూ, విదేశీ మారక ద్రవ్య మార్కెట్ల క్రమబద్ధమైన అభివృద్ధి మరియు నిర్వహణకోసం విదేశీ మారక చట్టాలన్నింటిని క్రోడీకరించి, సవరణలను చేపట్టే లక్ష్యంతో రూపాంతరం చెందింది. (విదేశీ చెల్లింపులను సరళీకరించడం)

1) **పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం :** ప్రభుత్వం తన సరళీకరణ ప్రక్రియలో ముఖ్యమైన భాగముగా 18 పరిశ్రమలకు తప్ప మిగిలిన అన్ని పరిశ్రమలకు లైసెన్సులను రద్దు చేసింది. క్రమంగా ఈ సంఖ్య ఇంకా తగ్గి 5 కు చేరింది.
   ఎ) ఆల్కహాల్ పదార్థాలు  బి) సిగరెట్లు  సి) రక్షణ ఉత్పత్తులు
   డి) పారిశ్రామిక ప్రేలుడు పదార్థాలు  ఇ) ప్రమాదకర రసాయనాలు

☛ **గమనిక :** ప్రస్తుతానికి రక్షణ సామాగ్రి, అణువిద్యుత్ ఉత్పత్తి, రైల్వే రవాణా వంటి 3 రంగాలకు కుదించబడింది.

2) **విదేశీ సాంకేతిక విధానం :** భారత పారిశ్రామిక రంగంలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడానికి ప్రభుత్వం కొన్ని నిర్ధిష్ట నియమాలతో అధిక ప్రాధాన్యత రంగాలలో సాంకేతిక ఒప్పందాలను అనుమతించింది.

3) **ప్రభుత్వరంగ విధానం :**
   ఎ) ఖాయిలాపడిన పరిశ్రమల పునరుద్ధరణ, పునర్నిర్మాణం Board for Industrial and Financial Reconstruction (BIFR) కు ప్రభుత్వం అప్పజెప్పింది.
   బి) ప్రభుత్వ రంగంలో వున్న మిగిలిన సంస్థలకు Momorandum of Understanding (MOU) ద్వారా అత్యున్నత యాజమాన్య స్వయం ప్రతిపత్తిని కల్పించింది.

4) **MRTP చట్టం (1969) సవరణ :**
   ఎ) 1991లో చేపట్టిన సరళీకృత ఆర్థిక విధానాలలో భాగంగా MRTP చట్టాన్ని సవరించి నిబంధనలను సరళతరం చేశారు.
   బి) పారిశ్రామిక సంస్థల గరిష్ట ఆస్థుల పరిమితి అయిన 100 కోట్లను ఎత్తివేయడమే కాకుండా ముందస్తు అనుమతి పొందే విధానాన్ని కూడా రద్దు చేశారు.
   సి) అన్ని రంగాలలోకి ప్రవేశించేందుకు పారిశ్రామిక కంపెనీలకు అనుమతినిచ్చారు.

☛ **గమనిక :** MRT2P చట్టం తన ప్రాధాన్యతను కోల్పోవడంతో రాఘవన్ కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం రూపొందించిన కొత్త చట్టం : **Competition Commission of India (CCI) - 2003.**

5) **విదేశీ పెట్టుబడి విధానం :**
   ఎ) కొత్త పారిశ్రామిక విధానం విదేశీ పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానాల ప్రాధాన్యతను గుర్తించి అత్యధిక ప్రాధాన్యత గల రంగాలలో 51% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు (FDI) అనుమతిని ఇచ్చారు.
   బి) విదేశీ మూలధనం 1991-92లో US $ 133 మి.నుంచి 2011-12లో US $ 50, 126 మి.కి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు US $ 129 మి. నుంచి US $ 32,955 మి.కి పెరిగాయి.
   సి) మనదేశంలో నిలకడగా గల ఆర్థిక కార్యకలాపాలను, ప్రోత్సాహకరమైన పెట్టుబడి వాతావరణం, కార్పోరేటు రంగం ఘనీతీరు, పెట్టుబడిదార్ల ధనాత్మక ఆలోచనా సరళి కారణంగా విదేశీ పెట్టుబడులు పెరుగుతున్నాయని కేంద్రబ్యాంకు పేర్కొంది.
   డి) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించటంలో మనదేశం చైనా తరువాత స్థానంలో ఉందని UNCTAD - World Investment Prospect Survey 2007-09 పేర్కొంది.
   ఎఫ్) కాని మొత్తం విదేశీ పెట్టుబడులలో మన వాటా 2006-07 సంవత్సరంలో 4.6% మాత్రమే ఉండటం గమనించదగ్గ అంశం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ముఖ్యంగా టెలికమ్యూనికేషన్స్ దీర్ఘకాలిక మన్నిక గల వినియోగ వస్తువుల పరిశ్రమలో జరిగాయి.
   జి) విదేశీ మూలధనం వల్ల సత్వర ఆర్థికాభివృద్ధి జరిగినా, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. కానీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు నిలకడగా ఉండవు. వీటిపైన ఆధారపడటం వల్ల ఆర్థిక స్థిరత్వం లోపిస్తుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89850 95599

## భారతదేశంలో విదేశీ పెట్టుబడుల ప్రవాహం (అమెరికా మిలియన్ డాలర్లలో)

| సం॥రం | ప్రత్యక్ష పెట్టుబడి | | పోర్ట్‌ఫోలియో పెట్టుబడి | | (పరోక్ష పెట్టుబడి) | | మొత్తం విదేశీ |
|---|---|---|---|---|---|---|---|
| | విదేశీయులు | NRI లు | మొత్తం | FIIS | ఇతరులు | మొత్తం | పెట్టుబడి |
| 1991-92 | 66 | 63 | 129 | 4 | 0 | 4 | 133 |
| 1999-2000 | 1581 | 574 | 2155 | 2135 | 891 | 3026 | 5181 |
| 2004-05 | 5121 | 930 | 6051 | 8686 | 629 | 9315 | 15366 |
| 2007-08 | 17,708 | 17,127 | 34,335 | 20,328 | 6943 | 27,271 | 62,106 |
| 2008-09 | 19,840 | 17,998 | 37,838 | -15,017 | 1162 | -13,376 | 70,139 |
| 2009-10 | 18,773 | 18,990 | 37,763 | 29,422 | 2049 | 31,471 | 58,495 |
| 2010-11 | 14,030 | 12,994 | 27,024 | 29,422 | 2049 | 31,471 | 58,495 |
| 2011-12 | 26,126 | 20,427 | 46,553 | 16,813 | 378 | 17,191 | 63,724 |
| 2012-13 | 20,893 | 15,967 | 36,860 | 27,583 | 187 | 27,770 | 64,630 |
| 2013-14 | 21,177 | 14,869 | 36,046 | 5001 | 20 | 5029 | 41,075 |
| 2014-15 | 22,054 | 22,823 | 44,877 | 40,923 | - | 40,923 | 85,214 |
| 2015-16 (31 మే, 2015 వరకు) | - | - | 9457 | - | - | 3129 | - |

❁ **విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI) ప్రస్తుత ధోరణి :**

1) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆర్థిక వృద్ధికి ఒక ముఖ్యమైన చోదకశక్తి వంటిది. ఇవి ఉత్పాదకత పెంపుదలకు దోహదం చేయడంతో పాటు **"రుణరహిత ఆర్థిక వనరులు, ఉపాధి కల్పన"**కు తోడ్పడతాయి.

2) విదేశీ ఈక్విటీ ఇన్‌ఫ్లోలు కూడా **2014 ఏప్రిల్ - నవంబర్** మధ్యకాలంలో **18.9 డాలర్లు** వుండగా, **2015 ఏప్రిల్ - నవంబర్‌లో 31%** పెరిగి **24.8 బి॥డా॥** చేరాయి.

3) **2000** సంవత్సరం ఏప్రిల్ నుంచి **2014 నవంబర్** వరకు దేశంలోకి వచ్చిన మొత్తం ఎఫ్‌డిఐలు : **350.9 బి॥డా॥**

4) **2014** వ సంవత్సరానికి ఐ.రా.స. వాణిజ్య పెట్టుబడుల సంస్థ (UNCTAD) విడుదల చేసిన ప్రపంచ పెట్టుబడుల నివేదిక **2015** ప్రకారం ప్రపంచ ఎఫ్‌డిఐల సేకరణలో భారతదేశ స్థానం : **9**

5) బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా దక్షిణాఫ్రికా) దేశాలలో 50 బి॥డా॥ ఎఫ్‌డిఐలను దాటని ఏకైక దేశం : **ఇండియా.**

6) **2015-16** దేశంలోనికి ప్రవేశించిన ఎఫ్‌డిఐల విలువ : **40 బి॥డా॥**

7) **47.4%** విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రూపంలోను, మిగిలిన **52.6%** పోర్ట్‌ఫోలియో పెట్టుబడి రూపంలో మనదేశానికి పెట్టుబడులు సమకూరుతున్నాయి.

### 2000-2015 మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దేశాలవారీగా

| | ఏప్రిల్ - జూన్ 2015 మధ్య విదేశీ పెట్టుబడి | | శాతాలలో (%) |
|---|---|---|---|
| | కోట్ల రూ॥ | అమెరికన్ డాలర్లు బిలియన్‌లో | |
| 1. మారిషస్ | 4,38,892 | 89,644 | 35 |
| 2. సింగపూర్ | 1,90,477 | 35,861 | 14 |
| 3. యునైటెడ్ కింగ్‌డం | 1,10,409 | 22,329 | 9 |
| 4. జపాన్ | 96,312 | 18,811 | 7 |
| 5. నెదర్లాండ్స్ | 81,381 | 15,323 | 6 |
| 6. అమెరికా | 70,839 | 14,378 | 6 |
| 7. జర్మనీ | 42,007 | 8,198 | 3 |
| 8. సైప్రస్ | 39,971 | 8,140 | 3 |
| 9. ఫ్రాన్స్ | 23,465 | 4651 | 2 |
| 10. స్విట్జర్లాండ్ | 15,812 | 3,139 | 1 |

☛ **గమనిక :** 1) 2000-15 మధ్య భారతదేశానికి అత్యధిక FDI లను సమకూర్చిన దేశాలు :
ఎ) మారిషస్ (35%) బి) సింగపూర్ (14%) సి) యు.కె. (9%) డి) జపాన్ (7%)

RIGHT CHOICE ACADEMY, HAMMAM, HYDERABAD Ph: 89850 95599

### విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి - వివిధ రంగాలు :

➤ సంస్కరణల ప్రక్రియలో భాగంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానం క్రమంగా అనుమతించటం, సరళీకరించటం జరిగింది. ఆటోమేటిక్ మార్గంలో అధిక పరిశ్రమలలో నిరంతర ప్రతిపాదిక మీద జరుగుతూ వచ్చింది. బహుళ బ్రాండు చిల్లర వర్తకంలో 51 శాతం వరకు ఈ పెట్టుబడులను ఈ మధ్యకాలంలో అనుమతించటం జరిగింది. సింగిల్ బ్రాండ్ రిటైల్ వర్తకంలో 49 శాతం వరకు, బ్రాడ్ కాస్టింగ్ రంగంలో 49 శాతం వరకు అనుమతించడం జరిగింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రధానంగా రసాయనాలు, యంత్రాలు - పనిముట్లు, పెట్రోలియం ఉత్పత్తులు, విద్యుచ్ఛక్తి పరిశ్రమలలో అధికంగా ఉంటోంది. కింది పట్టిక ఇందుకు సబంధించిన వివరాలను తెలియజేస్తుంది.

**2000-2015 (జూన్) మధ్య వివిధ రంగాలలో FDI లు**

| రంగం | 2000-2015 మధ్య విదేశీ పెట్టుబడులు | | శాతం (US డాలర్లలో) |
|---|---|---|---|
| | కోట్ల రూ॥ | అమెరికన్ మిలియన్ డాలర్లు | % |
| 1. సేవారంగం | 2,09,578 | 43,350 | 17 |
| 2. నిర్మాణ రంగం | 1,13,355 | 24,098 | 9 |
| 3. కంప్యూటర్ (సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్) | 89,481 | 17,575 | 7 |
| 4. టెలికమ్యూనికేషన్లు | 86,609 | 17,453 | 7 |
| 5. ఆటోమొబైల్స్ | 70,906 | 13,477 | 5 |
| 6. డ్రగ్స్ ఫార్మా | 66,652 | 13,336 | 5 |
| 7. ఎరువులు మినహా రసాయనాలు | 50,909 | 10,588 | 4 |
| 8. ట్రేడింగ్ | 49,479 | 8958 | 4 |
| 9. విద్యుత్ | 48,357 | 9828 | 4 |
| 10. మెటలర్జికల్ పరిశ్రమ | 41,992 | 8680 | 3 |

☛ **గమనిక : గత 15 సంవత్సరాల గణాంకాలు - FDI ల వివరాలు :**
1) **FDI** లలో ప్రథమస్థానం పొందిన రంగం : **సేవలరంగం (17.6%)**
2) **FDI** లలో ద్వితీయ స్థానం పొందిన రంగం : **నిర్మాణరంగం (8.8%)**
3) **FDI** లలో తృతీయ స్థానం పొందిన రంగం : **టెలికమ్యూనికేషన్స్ (6.6%)**
4) **FDI** లలో చతుర్థ (4) స్థానం పొందిన రంగం : **ఆటోమొబైల్ పరిశ్రమ (5.2%)**

➤ **స్వయం ప్రతిపత్తి :** ఆర్థిక సంస్కరణలో భాగంగా లాభాలను ఆర్జిస్తూ తమతమ రంగాలలో పాత్ర పోషిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలకు స్వయంప్రతిపత్తిని ఇవ్వాలని నిర్ణయించారు.
ఎ) నవరత్న బి) మహారత్న సి) మినీరత్న
**ఎ) నవరత్న :** 1997లో మొదటిసారి 9 సంస్థలకు స్వయంప్రతిపత్తిని కల్పించారు. వీటినే **"నవరత్న హోదా"** కలిగిన సంస్థలుగా ప్రకటించారు. అవి
1) IOC 2) HPCL 3) ONGC 4) BPCL 5) VSNL 6) IPCL
7) SAIL 8) NTPC 9) BHEL

☛ **గమనిక :** 1) IPCL, VSNL లను ప్రైవేటీకరించారు.
2) IPCL ను రిలయన్స్‌కు, VSNL ను టాటాకు అమ్మారు.
3) 2016 ఏప్రిల్ 30 నాటికి దేశంలో నవరత్న హోదా పొందిన సంస్థల సంఖ్య : **17.**
**ప్రస్తుతం దేశంలో గల నవరత్న హోదా పొందిన సంస్థలు :**
1) GAIL 2) MTNL 3) NALCO 4) BEL 5) HAL 6) PFC
7) NMDC 8) SCIL 9) PGCIL 10) CCIL 11) RECL
12) Oil India 13) Rastria Ispath Nigam Ltd., 14) PFCL
15) Naively Lignite Corporation 16) NBCC 17) EIL

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 83850 95599

# పలు రంగాల్లో 100 శాతం ఎఫ్‌డిఐలకు కేంద్రం ఆమోదం

దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (FDI) అనుమతించే విషయంలో కేంద్ర ప్రభుత్వం **2016 జూన్ 20** న కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. అందులో భాగంగా ఈ క్రింది విభాగాలకు నేరుగా **100% FDI** లకు అనుమతినిచ్చింది.

## 1) విమానయానం

దేశీయ విమానయాన కంపెనీల ఈక్విటీలో 100 శాతం ఎఫ్‌డిఐలకు ప్రభుత్వం అనుమతిచ్చింది. అయితే, విదేశీ విమానయాన కంపెనీలకు ఈ అవకాశం లేదు. వేరే రంగాలకు చెందిన కంపెనీలకే ఈ వెసులుబాటు కల్పించారు. 49% ఆటోమేటిక్ మార్గంలో పెట్టుబడి పెట్టుకోవచ్చు. అంతకు మించితే మాత్రం ప్రభుత్వ అనుమతి పొందాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ విమానయాన రంగంలో 49% వరకే ఎఫ్‌డిఐలకు అవకాశం ఉంది.

## 2) రక్షణరంగం

**మేకిన్ ఇండియా** లో భాగంగా రక్షణ రంగంలో మరింత FDI అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా దేశీయ ఆయుధ ఉత్పత్తి కంపెనీ ఈక్విటీలో ఏదైనా విదేశీ కంపెనీ **49 శాతానికి** మించి వాటా తీసుకోదలిస్తే, ఉన్న ఆంక్షలను కొంత సడలించారు. ఇప్పటి వరకు ఏదైనా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం బదలాయించే విదేశీ కంపెనీలకే ఈ వెసులుబాటు ఉండేది. ఇపుడు **'అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం'** అన్న పదాన్ని తొలగించారు. దానికి బదులుగా **ఆధునిక** లేదా **ఇతర కారణాలు** అని చేర్చారు. కొత్తగా **1959** నాటి చిన్నతరహా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి తయారీ చట్టం కిందికి వచ్చే ఉత్పత్తులకు కూడా ఎఫ్‌డిఐ పరిమితి వర్తిస్తుంది.

## 3) సింగిల్‌బ్రాండ్ రిటైల్ రంగం

సింగిల్ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్‌లో ఇప్పటికే వంద శాతం పెట్టుబడులకు అనుమతి ఉంది. దేశంలో సింగిల్ బ్రాండ్ (ఒకే బ్రాండ్ పేరుతో దుకాణాలు) పేరుతో ఏర్పాటు చేసే దుకాణాలు స్థానికంగానే **30 శాతం** వరకు ముడిసరుకులు సమకూర్చు కోవాలన్న నిబంధనకు మూడేళ్ల మినహాయింపు కల్పించింది. అలాగే, **స్టేట్ ఆఫ్ ఆర్ట్ కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీల** (ప్రత్యేకమైన సాంకేతికతతో ఉన్నవి)కు **ఐదేళ్ల సడలింపు** ఇచ్చింది. దీంతో **ఆపిల్, ఐకియా** వంటి అంతర్జాతీయ సంస్థలు ఇండియాలో స్టోర్లను ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం అయింది.

## 4) ఫార్మా రంగం

దేశీయ ఫార్మా రంగాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే దిశగా ఆటోమేటిక్ మార్గంలో 74% ఎఫ్‌డీఐలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో విదేశీ సంస్థలు భారతీయ ఫార్మా కంపెనీల్లో (బ్రౌన్‌ఫీల్డ్) ప్రభుత్వ అనుమతి లేకుండానే ఏకంగా 74% వాటా వరకూ సొంతం చేసుకోవచ్చు. అంతకుమించి 100% వరకు వాటాల కొనుగోలుకు మాత్రం ప్రభుత్వం నుంచి అనుమతి పొందాలి. ఇంతకు ముందు కూడా దేశీయ ఫార్మా కంపెనీల్లో 100% ఎఫ్‌డీఐలకు అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వ అనుమతి తప్పకుండా తీసుకోవాలనే నిబంధన ఉంది. తాజాగా దాన్ని ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఇక గ్రీన్ ఫీల్డ్ ఫార్మా (నూతనంగా ఏర్పాటుచేసే) కంపెనీల్లో ఆటోమేటిక్ మార్గంలో 100% ఎఫ్‌డీఐలకు గతంలోనే ప్రభుత్వం అనుమతించింది.

## 5) ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు

ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల్లోకి వచ్చే ఎఫ్‌డీఐల పరిమితిని 74 శాతానికి పెంచారు. ఇందులో 49 శాతం వరకు నేరుగా ఎంట్రీ కల్పించారు. ఒకవేళ 74%కి పెంచుకోవాలంటే మాత్రం ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

## 6) బ్రాడ్‌కాస్టింగ్ క్యారేజ్ సర్వీసులు

ఈ రంగంలో పలు విభాగాల్లోకి (టెలిపోర్టులు, డిటీహెచ్, కేబుల్ నెట్‌వర్క్ మొబైల్ టీవీ, హెడెన్డ్ ఇన్‌ది స్కై బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్) 100 శాతం విదేశీ పెట్టుబడులకు నేరుగా ఎంట్రీ కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అయితే సంస్థల్లో 49 శాతం కంటే అధిక పెట్టుబడులు పెట్టడం ద్వారా యాజమాన్య నియంత్రణ దక్కించుకోవాలనే ఫారిన్ ఇన్వెస్టర్ల విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎఫ్ఐపీబీ) నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుంది.

## 7) ఆహారోత్పత్తుల వర్తకం

ఆహారోత్పత్తుల మార్కెటింగ్ రంగంలో 100 శాతం ఎఫ్‌డిఐలకి ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ కంపెనీలు ఇ-కామర్స్ ద్వారా కూడా తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవచ్చు.

## 8) పశుసంరక్షణ

ప్రస్తుత నిబంధన ప్రకారం ఈ రంగంలో నిర్దిష్ట షరతులకు లోబడి 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెట్టేందుకు అనుమతి ఉంది. ఈ షరతులను సైతం మినహాయిస్తున్నట్లు తాజాగా కేంద్రం స్పష్టం చేసింది.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph: 09850 95599

**బి) మహారత్న హోదా :** గత 3 సంవత్సరాలలో క్రమం తప్పకుండా రూ.5000 కోట్ల కంటే ఎక్కువ వార్షిక లాభాలను ఆర్జిస్తున్న నవరత్న సంస్థలకు మహారత్న హోదా ఇవ్వాలని నిర్ణయించారు.

☛ **గమనిక :** 1) 2010 మే నెలలో మహారత్న హోదా పొందిన సంస్థలు : 1) IOC Ltd., 2) NTPC Ltd., 3) SAIL 4) BHEL 5) GAIL

2) 2016 ఏప్రిల్ 30 నాటికి మహారత్నా హోదా పొందిన సంస్థల సంఖ్య : 7

1) Bharat Heavy Electricals Limited.
2) Coal India Limited.
3) GAIL (India) Limited.
4) Indian Oil Corporation Limited.
5) NTPC Limited.
6) Steel Authority of India Limited.
7) Oil & Natural Gas Corporation Limited.

**సి) మినీరత్న హోదా :** 1997 సం॥లో మినీరత్న-1, మినీరత్న-2 క్రింద కొన్ని సంస్థలకు స్వయం ప్రతిపత్తిని కల్పించారు.

**1) మినీరత్న-1 :** గతంలోని 3 సం॥లలో ఏదైనా ఒక సంవత్సరం కనీసం 30 కోట్ల వార్షిక లాభం ఆర్జించిన సంస్థలు.

**2) మినీరత్న-2 :** గత 3 సం॥లుగా లాభాలను ఆర్జించిన సంస్థలు.

☛ **గమనిక :** 1) 2016 ఏప్రిల్ 30 నాటికి భారతదేశంలో గల మినీరత్న హోదా పొందిన సంస్థల సంఖ్య : **73 (మినీరత్న-1(56) + మినీరత్న-2 (17)**

## 2. ప్రైవేటీకరణ (Privatisation)

- 1970 చివరి అంకంలో అధికారంలోనికి వచ్చిన రోనాల్డ్ రీగన్ (అమెరికా), **మార్గరెట్ థాచర్** (ఇంగ్లాండ్)లు తమ దేశాల ఆర్థిక వ్యవస్థలను చక్కదిద్దడానికి విధాన ప్రక్షాళన చేయడం ఆరంభించారు. వీరు చేపట్టిన సంస్కరణలు ప్రపంచమంతటా **"రీగనిజమ్", "థాచరిజమ్"** గా ప్రాముఖ్యతను పొందాయి. ఫలితంగా ప్రపంచదేశాలన్నీ ప్రైవేటు రంగంవైపు తమ పయనాన్ని కొనసాగించడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.
- 1990లో రష్యా తూర్పు యూరప్ దేశాలలో సామ్యవాద వ్యవస్థ పతనం, కమ్యూనిస్టు చైనా, చేపట్టిన మార్కెట్ సామ్యవాదం (Market Socialism) ప్రైవేటీకరణ వాదానికి బలం చేకూర్చింది.
- ప్రపంచవ్యాప్తంగా పబ్లిక్ రంగ సంస్థలు కొనసాగించటానికి ప్రభుత్వం సబ్సిడీలు భరించలేని భారం అయ్యాయి. **పోలెండు**లో 1988లో సబ్సిడీలు GDPలో 5.5% నుంచి 1989లో 9.2%కి, **యుగోస్లోవియా**లో **5.7%** నుంచి **9%**కి పెరగటం, **ఆసియా, ఆఫ్రికాదేశాలు** కూడా ఇదే పరిస్థితి ఎదుర్కోవటంతో ఈ సంస్థలను ప్రైవేటీకరణ ద్వారా మాత్రమే పునరుజ్జీవనం చేయగలమన్న తాత్వికవాదానికి నాంది పలికింది.
- పబ్లిక్ రంగ సంస్థల యాజమాన్యం ఆస్తులు ప్రైవేటుపరం చేయటం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.
- ప్రభుత్వాల ఆర్థిక సంక్షోభం చక్కదిద్దటానికి స్వల్పకాలిక పరిష్కారంగా గుర్తించిన ప్రైవేటీకరణ, పబ్లిక్ రంగసంస్థలకు ఆర్థిక సుస్థిరత, విత్త మార్కెట్ల అభివృద్ధితోపాటు, ఆదాయపంపిణీలో ధనాత్మక మార్పులను అందిస్తుందన్న నమ్మకం ఏర్పడింది.
- ప్రైవేటీకరణను అమలుచేయటం అనుకున్నంత సులభంకాదు. ఈ ప్రక్రియను విభిన్న దృక్పథాలుగల **రెండు అశ్వాలు** పూన్చిన బండితో ఆర్థికవేత్తలు పోల్చారు.
  - **మొదటి అశ్వం :** స్థిరభావాలు లేని, నమ్మదగని రాజకీయ ఒత్తిడులకు లొంగేదని,
  - **రెండవ అశ్వం :** ఆర్థిక అంశాలు పంటపట్టించుకుని, వేగం లేకుండా స్థిరత్వంతో కూడినదని అభిప్రాయపడ్డారు.
  - భిన్నదిక్కులకు లాగే ఈ అశ్వాలు పూన్చిన బండి లాగటానికి నైపుణ్యం, నిర్వహణ సామర్థ్యంగా గల సారథికి మాత్రమే సాధ్యమవుతుందని, గరుకుగా పెద్దపెద్ద రాళ్ళతో గల ఈ మార్గం చూడటానికి పూలు, ఇసుక రేణువులు పరచినట్టు సుగమంగా కనిపిస్తుందని, దీనిని ముందుకు నడిపే సారథి అలసిపోయి మార్గమధ్యంలో విరమించుకునే పరిస్థితి ఏర్పడవచ్చని ఆర్థికవేత్తలు హెచ్చరించారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 8985095599

➳ ప్రైవేటీకరణను ప్రోత్సహించే అంశాలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

**1) సూక్ష్మ అంశాలు :**

ఎ) ప్రైవేటురంగ సంస్థలు వాటాదార్లకు (Share hoders) సంజాయిషీ లెక్కలు చెప్పవలసి ఉంటుంది. ఈ కారణంగా బాధ్యతగల ప్రైవేటు సంస్థలు మార్కెట్ పోటీ ఎదుర్కోవటానికి కార్యనిర్వహణ, పనితీరు మెరుగుపరుచుకోవలసి ఉంటుంది. పబ్లిక్ వ్యయంతో ఏకస్వామ్యాలుగా పరిచేసే సంస్థల నిర్వాహకులను ప్రశ్నించే అవకాశం ఉండదు.

బి) రాజకీయ ఒత్తిడిలు, అధికార్ల అజమాయిషీ, నిర్ణయాధికారంలో జాప్యాలు నివారించి సంస్థ సామర్థ్యం మెరుగుపరచడానికి ప్రైవేటీకరణ ఒకటే మార్గం. యాజమాన్య నైపుణ్యం, నిర్వహణ సామర్థ్యం మెరుగుపడి ఈ సంస్థలు లాభాలను ఆర్జించగలవు.

**2) స్థూల అంశాలు :**

ఎ) ప్రైవేటురంగం, మార్కెట్ల ఆధారిత విధానాలను అవలంభించే అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలు అంతర్జాతీయ ఆర్థిక/విత్త సంస్థలలో నిర్ణయాధికారం కలిగి ఉండటం.

బి) రాజకీయ ఒత్తిడులు, అధికార్ల నియంత్రణా భారంతో పబ్లిక్‌రంగ సంస్థలు నిర్దిష్టంగా పేర్కొనబడని సాంఘిక లక్ష్యాలు సాధించటానికి పనిచేయటం కారణంగా వాణిజ్యపరంగా నష్టాలు ఎదుర్కొనటం.

సి) పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు (Board of Directors), మేనేజింగ్ డైరెక్టర్లు (Managing Directors) నియామకాలలో రాజకీయ, ఒత్తిడుల వల్ల సుస్థిరత, నైపుణ్యం గల సమర్థవంతమైన యాజమాన్యం కొరవడటం.

డి) పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు ఎంపికచేసే ప్రాంతాలు సాంకేతిక నిర్ణయాల వంటి అంశాలు సంస్థ దీర్ఘకాల మనుగడ లక్ష్యం విస్మరించటం, నిర్వహణలో లోపాలు, లోపభూయిష్టమైన ధరల విధానం ప్రభుత్వం ఏకస్వామ్యాలుగా ఈ సంస్థలు పనిచేయటం, నిర్ణయాధికారం కేంద్రీకృతమవటం.

➳ ప్రభుత్వం ఉత్పాదక కార్యకలాపాలను ప్రభుత్వ రంగం నుండి ప్రైవేటు రంగానికి బదిలీచేసే ప్రక్రియను **"ప్రైవేటీకరణ"** అంటారు.

➳ ప్రభుత్వరంగంలోని సంస్థల యాజమాన్యం లేదా విధి నిర్వహణలో ప్రైవేటు రంగాన్ని కూడా ఆహ్వానించడాన్ని **"ప్రైవేటీకరణ"** అంటారు.

☛ **గమనిక :** 1) ప్రైవేటీకరణ అనే పదాన్ని మొదటిసారిగా 1969లో ఉపయోగించినది : **పీటర్ డ్రక్కర్**
2) పీటర్ డ్రక్కర్ ప్రైవేటీకరణ గురించి వివరించిన గ్రంథం : **The Age of Discontinuity**

❁ **ప్రైవేటీకరణకు వివిధ దేశాలలో గల పేర్లు :**

1) ఇండియా - Disinvestment (పెట్టుబడుల ఉపసంహరణ)
2) ఇంగ్లాండ్ - Denationalisation
3) ఆస్ట్రేలియా - Privatisation
4) బొలీవియా - Industrial Transition
5) బ్రెజిల్ - Destatisation
6) న్యూజిలాండ్ - Assets Sales Programme

❁ **ప్రైవేటీకరణ ఉద్దేశ్యం :**

1) ప్రభుత్వం పరిపాలనలో భారాన్ని తగ్గించుకోవడం.
2) ప్రైవేట్ రంగంలో దేశీయ, విదేశీ పెట్టుబడులు అనుమతించడం.
3) ప్రభుత్వ రాబడిని పెంచడం.
4) సామాన్య ప్రదేశానికి యాజమాన్య హక్కుల బదిలి.

❁ **ప్రైవేటీకరణ రకాలు :**

1) విధాన నిర్ణయాల్లో స్వయం ప్రతిపత్తి.
2) ఉమ్మడి వ్యాపారం (భాగస్వామ్యం)
3) యాజమాన్య బదిలి
4) లీజింగ్
5) పునర్‌నిర్మాణం
6) యాజమాన్యం పూర్తి ప్రైవేటీకరణ

❁ ప్రైవేటీకరణనే భారతదేశంలో పెట్టుబడుల ఉపసంహరణలుగా పిలుస్తున్నారు.

❁ ప్రభుతరంగ సంస్థల వాటాలను పాక్షికంగా, పూర్తిగా ప్రైవేట్ రంగానికి అమ్మడాన్ని పెట్టుబడుల ఉపసంహరణ అంటారు.

❁ 1991-92 సం॥లో మనదేశంలో ప్రైవేటీకరణ ప్రారంభం అయింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89859 95559

### ✣ తాత్కాలిక బడ్జెట్ :

- 1991-92లో ఆర్థికమంత్రి బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పిస్తూ, ప్రభుత్వరంగ సంస్థల వాటాలను 20% ప్రైవేట్ రంగానికి అమ్మి వేస్తున్నామని ప్రకటించడం జరిగింది.

### ✣ కనీస జాతీయ సాధారణ పథకం :

- యు.పి.ఎ. ప్రభుత్వం 2004 సం॥లో దీనిని ప్రకటించింది.
- ఎన్.సి.ఎమ్.పి.లో చేర్చబడిన అంశం, లాభసాటిగా నడిచే ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చెయ్యరాదు.
- నవరత్న హోదా పొందిన కంపెనీల మూలధన మార్కెట్ నుండి, నిధులను సమకూర్చుకోవాలి. అనే అంశాన్ని చేర్చడం జరిగింది.

### ✣ జాతీయ పెట్టుబడి నిధి :

- యు.పి.ఎ. గవర్నమెంట్ దీన్ని 2005లో ప్రారంభించింది.
  **ముఖ్య ఉద్దేశ్యం :** ప్రభుత్వరంగ సంస్థల వాటాలను అమ్మడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఈ నిధికి జమా చేయ్యడం.
- ఈ నిధి నుండి 75 శాతం సాంఘిక సంక్షేమానికి ఖర్చుపెట్టి, మిగతా 25 శాతం ప్రభుత్వరంగ సంస్థలపునరుద్ధరణకు ఖర్చు చేయాలి.
- 1991-92 సం॥లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం 2,500 కోట్లు కాగా, 3,038 కోట్లు ఆర్జించింది.
- 2014-15 సం॥లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం : **58.425 కోట్లు** కాగా కుదించినది **43,425 కోట్లు**
- 2015-16 బడ్జెట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం : **69,500 కోట్లు** కాగా కుదించినది **41,000 కోట్లు**
- 2016-17 బడ్జెట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం : **56,000 కోట్లు**

☛ **గమనిక :** జాతీయ పెట్టుబడి అవస్థాపనా నిధికి ఇటీవల CEO నియమితులయినది : **సుజాయ్‌బోస్.**

- **ప్రైవేటీకరణలో భాగంగా ఉండే అంశాలు :**
  1) కాంట్రాక్టింగ్, లీజ్, ఫ్రాంఛైజీల ఏర్పాటు, అవుట్‌సోర్సింగ్‌కు వెళ్ళడం.
  2) జాతీయీకరణకు స్వస్తి పలకడం.
  3) ఉత్పాదక కార్యక్రమాలను ప్రభుత్వ రంగం నుండి ప్రైవేటు రంగానికి బదిలీచేయడం.
  4) ప్రభుత్వరంగంలోని సంస్థల యాజమాన్యాలకు ప్రైవేటు రంగాన్ని ఆహ్వానించడం.
  5) పెట్టుబడుల ఉపసంహరణ.
- **పెట్టుబడుల ఉపసంహరణ :**
  1) భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక మిశ్రమ ఆర్థిక విధానాన్ని అనుసరించి ప్రభుత్వం భారీసంఖ్యలో పరిశ్రమలను స్థాపించింది.
  2) 1950వ దశాబ్దంలో భారీ పెట్టుబడులు పెట్టే ప్రైవేట్ సంస్థలు లేవు.
  3) ప్రభుత్వరంగ సంస్థలు ఎక్కువ సంఖ్యలలో నష్టాలలోనే ఉన్నాయి. దీనికి అవినీతి, రాజకీయ జోక్యం, అసమర్థత వంటి కారణాలు కలవు.
  4) 1980 ప్రారంభం నుండి ప్రభుత్వరంగ పనితీరుపై సందేహాలు మొదలయ్యాయి.
  5) 1991 జూలై 24న ప్రకటించిన ప్రభుత్వరంగ సంస్థల పనితీరులో పారిశ్రామిక విధానంలో మార్కెట్ క్రమశిక్షణను తీసుకురావాలంటే తప్పనిసరిగా పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని ప్రకటించారు.
  6) 1990-91లో చంద్రశేఖర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పెట్టుబడుల ఉపసంహరణకు నాంది పలికింది.
- **పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలు :**
  ❁ ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణలో మార్కెట్‌పరమైన క్రమశిక్షణ ప్రవేశపెట్టి, ఆ సంస్థల సామర్థ్యం పెంచాలనే లక్ష్యంతో మొదట డిజిన్వెస్ట్‌మెంట్ ప్రకటించిన ప్రభుత్వం తరువాత ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ప్రభుత్వశాఖను ఏర్పాటుచేసింది. ఆ శాఖ కింద ప్రాథమిక లక్ష్యాలను పేర్కొంది.
  1) వ్యూహాత్మకం కాని అనేక ప్రభుత్వరంగ సంస్థల వద్ద భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక ప్రాధాన్యత గల ప్రాథమిక ఆరోగ్యం, ప్రాథమిక విద్య, కుటుంబ సంక్షేమం, సాంఘిక, ఆర్థిక అవస్థాపనా అవసరాల కోసం మళ్ళించడం.
  2) ఆర్థికంగా నిలదొక్కుకోలేని ప్రభుత్వరంగ సంస్థలకు భవిష్యత్తులో ప్రభుత్వ వనరులు కేటాయించకుండా నిరోధించడం.
  3) నానాటికి మితిమీరిపోతున్న ప్రభుత్వ రుణభారాన్ని తగ్గించడం.
  4) స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ప్రైవేట్ రుణభారాన్ని తగ్గించడం.
  5) ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న మానవ వనరులను, వాటి సమయం, శక్తి సామర్థ్యాలను అత్యధిక ప్రాధాన్యత గల సాంఘిక రంగాలలో వినియోగించుకోవడం.

RIGHT CHOICE ACADEMY KHAIRATABAD, HYDERABAD Ph : 89850 95599

## ✣ రంగరాజన్ కమీటీ :




➵ **1992 నవంబర్‌లో** కేంద్ర ప్రభుత్వం **సి.రంగరాజన్** నేతృత్వంలో పెట్టుబడుల ఉపసంహరణ కమిటీని నియమించింది. ఈ కమిటీ తన నివేదికను **26 జూన్ 1993** న సమర్పించింది.

**కమిటీ సూచన :**

1) వ్యూహాత్మక పరిశ్రమల్లో ప్రభుత్వ వాటా **51 శాతం** ఉండాలి. **49 శాతం** విక్రయించుకోవచ్చు అని సూచించింది.
2) **పి.ఎస్.యులను** కార్పోరేటీకరించాలి. సరైన **రుణ ఈక్విటీ** నిష్పత్తిలో **పి.ఎస్.యుల** ఆర్థిక స్థితిగతులను పునర్‌నిర్మించాలి. సంబంధిత రంగాలలో అవసరమైతే **స్వతంత్ర రెగ్యులేటరీ కమీషన్** ను ఏర్పాటు చేయాలి.
3) **పి.ఎస్.యుల** కార్మికులకు, ఉద్యోగులకు ప్రాధాన్యతా వాటాల జారీకి ఒక పథకాన్ని రూపొందించాలి.
4) ఉపసంహరణ ప్రక్రియ ద్వారా లభించే ఆదాయంలో **10%** మొత్తాన్ని **పి.ఎస్.యుల** అభివృద్ధికి కేటాయించాలి.
5) సంస్కరణల కార్యాచరణను పర్యవేక్షించడానికి వీలుగా ప్రభుత్వరంగ సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణపై ఒక స్థాయీ సంఘాన్ని ఏర్పాటుచేయాలి.
6) కేంద్రప్రభుత్వం రంగరాజన్ కమిటీ చేసిన సిఫార్సులను యథాతథంగా ఆమోదిస్తూ పెట్టుబడుల ఉపసంహరణ కమీషన్‌ను ఏర్పాటుచేసింది.

## ✣ పెట్టుబడుల ఉపసంహరణ కమీషన్ (జి.వి.రామకృష్ణ) :



➵ **1996 ఆగస్టు 23** లో పెట్టుబడుల ఉపసంహరణపై **జి.వి. రామక్రిష్ణ** నేతృత్వంలో కమిటీ వెయ్యడం జరిగింది.

➵ ఈ కమీషన్ ప్రభుత్వరంగ సంస్థల వాటాలను విదేశీయులకు అమ్మాలని సిఫార్సు చేసింది.

➵ **ఈ కమీషన్ యొక్క ముఖ్యమైన విధి :** ఏ ప్రభుత్వరంగ సంస్థలోని వాటాలను ఏ పద్ధతిలో ఎంతవరకు విక్రయించాలో నిర్ణయించడం.

➵ ఈ కమీషన్ ప్రభుత్వరంగ సంస్థలను **1) కోర్ గ్రూప్ 2) నాన్‌కోర్ గ్రూప్‌లు** గా విభజించింది.

➵ కోర్ గ్రూప్‌లో ప్రభుత్వరంగ సంస్థలే ప్రాధాన్యతను కలిగివుంటే వాటిని కోర్‌గ్రూప్‌లో చేర్చింది. వీటిలో **49%** వాటాలు విక్రయించవచ్చునని సిఫార్స్ చేసింది. నాన్‌కోర్ గ్రూప్‌లో **74%** వాటాను విక్రయించుకోవచ్చని పేర్కొంది.

➵ **రామకృష్ణ కమీషన్ సిఫార్స్** లు అనుసరించి **1996-1997** నుండి భారత ప్రభుత్వం **'గ్లోబల్ డిపాజిట్స్ రిసీప్ట్స్'** రూపంలో ప్రభుత్వరంగ సంస్థల వాటాలను విదేశీయులకు అమ్ముతుంది.

➵ **1999** లో పెట్టుబడుల ఉపసంహరణశాఖను ఏర్పాటు చేయ్యడం జరిగింది.

➵ పెట్టుబడుల శాఖను **2004** లో **యు.పి.ఎ. గవర్నమెంట్** రద్దుచేసింది.

☛ **గమనిక :** పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిగా పనిచేసిన వ్యక్తి : **అరుణ్‌శౌరి.**

## ✣ వ్యూహాత్మకం, వ్యూహాత్మకం కాని సంస్థలు :

➵ 1999 మార్చి 16న ప్రభుత్వ రంగ సంస్థలను 2 రకాలుగా వర్గీకరించారు.

1) వ్యూహాత్మకమైనవి. **ఉదా :** ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, యుద్ధవిమానాలు, యుద్ధ నౌకలు, అణుశక్తి, రైలు రవాణా.
2) వ్యూహాత్మకం కానివి : ఇతర ప్రభుత్వరంగ సంస్థలు.

➵ 1999 డిసెంబర్‌లో పెట్టుబడుల కొరకు ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటుచేశారు. వాటాల ధరలు నిర్ణయించడం, ఉపసంహరణ ప్రక్రియలోని నిబంధనలు, షరతులు రూపొందించడం ఈ శాఖ యొక్క విధాన నిర్ణయాలు. ఈ నిర్ణయాలను క్యాబినేట్ ఆమోదించాలి.

## ✣ పెట్టుబడుల ఉపసంహరణ కమీషన్ పునర్‌వ్యవస్థీకరణ :



ఆర్. హెచ్. పాటిల్.

➵ **జూలై 2001** లో పెట్టుబడుల ఉపసంహరణను పునర్‌వ్యవస్థీకరించి ఒక కమీషన్‌ను ఏర్పాటుచేశారు. ఈ కమీషన్‌కు ఛైర్మన్ **డాక్టర్ ఆర్. హెచ్. పాటిల్.**

➵ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్‌గా, క్లియరింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాకు ఛైర్మన్‌గా పాటిల్ పనిచేశారు.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

## ✣ పార్లమెంట్ ఉభయసభల సమావేశం :

➳ **2002** లో పార్లమెంట్ ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, అభివృద్ధికి ఆస్కారం ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను పునరుద్ధరించి అభివృద్ధికి ఆస్కారం లేని ప్రభుత్వరంగ సంస్థలను మూసివేస్తామని **సిఫార్స్** చెయ్యడం జరిగింది. లేదా ప్రభుత్వరంగ సంస్థల్లో ఈక్విటీని **26%** కి తగ్గించాలని సూచించింది. ఇది ప్రైవేటీకరణకు దారితీసింది.

☛ **గమనిక :** 1) జూలై 24, 1991 నాటి పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం ప్రభుత్వం కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల నుండి పెట్టుబడులను ఉపసంహరించుకుంది. అవి

ఎ) జాతీయ థర్మల్‌శక్తి సహకార సంస్థ (NTPC)
బి) మారుతి ఉద్యోగ లిమిటెడ్ (MUL)
సి) భారత పవర్ గ్రిడ్ సహకార సంస్థ (PGCI)
డి) ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ (EIL)
ఇ) భారతీయ బొగ్గు సంస్థ (CIL)
ఎఫ్) భారతీయ నౌకా సంస్థ (SCIL)
ఐ) గ్రామీణ విద్యుత్తు సహకార సంస్థ (RECL)

➳ **పెట్టుబడుల ఉపసంహరణల - అనుకూల వాదనలు :**

1) ప్రభుత్వరంగంలో కొన్ని సందర్భాలలో ముఖ్య అధికారి పోస్ట్ ఖాళీగా ఉండటంతో నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం ఉంటుంది.
2) విస్తృతపరమైన అనుభవజ్ఞులు ఉండటంతో విత్త క్రమశిక్షణ పాటిస్తారు.
3) లాభార్జనను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటాయి.
4) ప్రైవేటు రంగం వినియోగదారులకు మెరుగైన సేవలు అందించును.
5) ప్రైవేటు రంగానికి బాధ్యతలు ఉంటాయి.
6) రాజకీయ నాయకుల జోక్యం ఉండదు.

➳ **ప్రైవేటీకరణ పెట్టుబడుల ఉపసంహరణ - ప్రతికూల వాదలు :**

1) పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులు బడ్జెట్‌లో కోశలోటును తగ్గించడానికి ఉపయోగిస్తారు.
2) పెట్టుబడుల ఉపసంహరణకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించకుండానే ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణకు ఉపక్రమించింది.
3) రాజకీయ జోక్యం వల్ల ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు తక్కువ ధరకు విక్రయించవచ్చు.
4) లాభాలు అర్జిస్తున్న సంస్థలకు ప్రైవేటీకరణను వర్తింపచేయడం సరికాదని అరుణ్‌ఘోష్ పేర్కొనెను.
5) పెట్టుబడుల ఉపసంహరణ పారదర్శకంగా జరగడం లేదు.
6) ప్రైవేటురంగం ఎక్కువ లాభాలు వచ్చే వస్తువులనే ఉత్పత్తి చేస్తాయి.
7) ఆర్థిక వాతావరణాన్ని మెరుగుపరుచుకుంటూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరదని బిమల్‌జలాన్ పేర్కొనెను.
8) కొనుగోలు శక్తి సామర్థ్యం ఎక్కువగా ఉన్న వినియోగ వస్తువుల ఉత్పత్తికి ఆసక్తి చూపును.
9) మొదట్లో నష్టాలు ఎదుర్కొంటున్న సంస్థలకు ప్రైవేటీకరిస్తామన్నా, ప్రభుత్వం లాభాలు ఆర్జిస్తున్న సంస్థలకు కూడా వర్తింపజేయడం విమర్శ.
10) ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు నిరుద్యోగులుగా మారారు. (శ్రామికుల ఖర్చు తగ్గించుట వల్ల)
11) ప్రైవేటు రంగంలో పారిశ్రామిక తగాదాలు ఎక్కువగా ఉంటాయి.
12) పెట్టుబడుల ఉపసంహరణ వల్ల ప్రభుత్వ ఏకస్వామ్యాలు ప్రైవేట్ ఏకస్వామ్యాలుగా మార్చవచ్చు.
13) పెట్టుబడుల ఉపసంహరణలో ఉత్తమ ధరలు పొందటానికి పోటీతత్వ వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించలేదు.

## ✣ మానవాభివృద్ధి నివేదిక (Human Development Report) - 1993 :

**ప్రైవేటీకరణపై చేసిన సూచనలు :**

➳ స్వల్పకాలం రాబడులు, ఆదాయం పెంచటానికి ప్రైవేటీకరణ చేపట్టరాదు. ఈ చర్యవల్ల ప్రభుత్వానికి ఆదాయం చేకూరినా, ప్రైవేట్ సంస్థలు అధిక ధరలు, సరియైన సదుపాయాలు కల్పించకపోవటం వల్ల వినియోగదార్లకు నష్టాలు కలగవచ్చు.

➳ ఆస్తుల అమ్మకం, లంచగొండితనం, వ్యక్తిగత లాభాలు, ఒత్తిడులు లేకుండా పోటీ ద్వారా నిర్ణయం జరగాలి. ధర నిర్ణయంలో సంస్థ లావాదేవీలలో ప్రమేయంలేని సంస్థలు, వ్యక్తుల ప్రమేయం మాత్రమే ఉండాలి.

➳ ప్రైవేటీకరణ ద్వారా చేకూరే ఆదాయం స్వల్పకాలంలో ప్రభుత్వ ద్రవ్యలోటు పూరించి రుణాలు తీర్చటానికి ఉపయోగపడ్డా, భావితరాల వారికి ఆస్తులను మిగల్చదు.

➳ మూలధన మార్కెట్లలో ప్రభుత్వ సంస్థల ఆస్తులు అమ్మటం లాభదాయకమైనా వెనుకబడిన దేశాలలో మూలధన మార్కెట్లు అభివృద్ధి చెందకపోవటం వల్ల ఇది సాధ్యంకాదు. ప్రైవేటీకరణ ప్రభుత్వ ఆదాయం పెంచటంతోపాటు ప్రజా సంక్షేమం, జాతీయ ప్రయోజనాలకు భంగం కలిగించకూడదు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 99850 95599

- ప్రైవేటీకరణలో ముఖ్య అంశం శ్రామిక సంక్షేమం. యాజమాన్యంలో శ్రామికులు పాల్గొనే విధంగా శిక్షణ ఇవ్వటం, శ్రామికులను తప్పనిసరిగా తొలగించవలసినవస్తే వారికి తగిన భద్రత కల్పించటం, నూతన యాజమాన్యం నుంచి శ్రామికుల భద్రత గురించి తగిన హామీ పొందటం తప్పనిసరి.
- ప్రైవేటీకరణ సాంకేతికపరమైన చర్య మాత్రమే కాదు. రాజ్యాంగ విధానాల కనుగుణంగా అందరికీ అమోదయోగ్యంగా జరగవలసిన రాజకీయ ప్రక్రియ.

## ✣ భారతదేశంలో ప్రైవేట్ రంగం :

- **1956** పారిశ్రామిక తీర్మానం ప్రకారం A - జాబితాలోని 17 పరిశ్రమలను ప్రభుత్వరంగానికి కేటాయించడం జరిగింది. B - జాబితాలోని 12 పరిశ్రమలలో క్రొత్త సంస్థలను ప్రభుత్వమే నెలకొల్పుతుంది. మిగిలిన పరిశ్రమలన్నింటిని C - జాబితాలో చేర్చటం జరిగింది. వీటిని ఆ పరిశ్రమలు ప్రైవేట్ రంగంలో స్థాపించుకోవచ్చు లేదా కొనసాగించవచ్చు. ఆ పరిశ్రమలు ప్రైవేట్ రంగంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్రోత్సాహాన్ని సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. అయితే ప్రైవేట్ రంగం ప్రణాళికా లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించింది.
- **1951** పరిశ్రమలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం తదితర నిబంధనల ప్రకారం ప్రైవేటురంగ సంస్థల ఏర్పాటును, నిర్వహణను ప్రభుత్వం క్రమబద్ధీకరించి నియంత్రణ చేస్తూ వచ్చింది. లైసెన్సింగ్ విధానం అమలుజరపబడింది.
- **1957 నుంచి 1991** వరకు ప్రభుత్వ సంస్థల సంఖ్య **74** నుంచి **1179** కు పెరిగితే ప్రైవేటు రంగ సంస్థల సంఖ్య **29,283** నుంచి **2,19,542** కు పెరిగింది. ఆ విధంగా ప్రభుత్వరంగ సంస్థలు **15.9 రెట్లు** పెరిగితే ప్రైవేటు రంగ సంస్థలు **7.5 రెట్లు** మాత్రమే పెరిగాయి.
- ప్రభుత్వరంగం మౌలిక మూలధన వస్తువుల రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చింది. ప్రైవేటు రంగంలో వినియోగ వస్తుపరిశ్రమలు అధికంగా అభివృద్ధి చెందాయి. ప్రైవేటు రంగంలో ఏకస్వామ్య ధోరణులు పెరిగాయి.
- ఆర్థిక స్తోమత కేంద్రీకరణ జరిగింది. **1960** లో ప్రభుత్వం **మహలనోబిస్** అధ్యక్షతన (Concentration of Economic Power) ఒక సంఘాన్ని నియమించి ఆర్థికస్తోమత కేంద్రీకరణపై నివేదిక కోరింది.
- **1964** లో నివేదిక సమర్పించడం జరిగింది. కేంద్రీకరణ అధికంగా ఉందని ఆ నివేదిక తెలియజేసినందువల్ల, **1964 ఏప్రిల్** లో కేంద్రప్రభుత్వం **కె.సి.దాస్‌గుప్తా** అధ్యక్షతన **ఏకస్వామ్యాల విచారణ సంఘం (Monopolies Enquiry Committee)** నియమించింది.
- **1969** లో **ఏకస్వామ్యాలు నిరోధక వ్యాపార పద్ధతుల చట్టం (Monopolic and Restrictive Trade Practice Act)** చేయబడింది.
- **1970** లో MRTP కమిషన్‌ను నెలకొల్పడం జరిగింది. **2002** లో MRTP చట్టం బదులుగా **కాంపిటీషన్ చట్టం** చేయబడింది.
- 1991 వరకు ప్రభుత్వ రంగమే అధిక ప్రాధాన్యత కలిగిన రంగం కింద కొనసాగినప్పటికీ ఆ సంవత్సరంలో ప్రకటించిన నూతన ఆర్థిక విధానం ఫలితంగా అప్పటినుంచి ప్రభుత్వరంగ తగ్గించి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం జరుగుతున్నది. కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరించబడ్డాయి. పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది. క్రమంగా ప్రైవేటు రంగం ఆధిక్యత సంపాదించుకుంటుంది.
- మొత్తం సంస్థల సంఖ్యలో ప్రభుత్వరంగం వాటా 11.8% కాగా ప్రైవేటు రంగం వాటా 83.8% అయితే స్థిరమూలధన పరంగా ప్రభుత్వరంగానిదే ఆధిక్యత. ప్రైవేటు సంస్థల మొత్తం స్థిర మూలధనం విలువలో **79.2 శాతం.**

## ❖ సంయుక్త రంగం (Joint Sector) :

- స్వాతంత్ర్యానికి ముందు **మైసూరు, హైదరాబాద్** సంస్థానాలలో అనేక పారిశ్రామిక సంస్థలను సంయుక్తంగా ఏర్పాటుచేయడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రభుత్వ భాగస్వామ్యంలో **టాటా సంస్థ, ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్** స్థాపించింది. కానీ **1956 పారిశ్రామిక విధాన తీర్మానం** తరువాత మనదేశంలో నిజమైన సంయుక్త రంగానికి బీజాలు ఏర్పడ్డాయని చెప్పవచ్చు.
- సంయుక్త రంగంలో స్థాపించబడిన పరిశ్రమలు :
  **1) కొచ్చిన్ రిఫైనరీస్ - 1963**
  **2) మద్రాస్ రిఫైనరీస్, మద్రాసు ఫెర్టిలైజర్స్ - 1965**
  **4) గుజరాత్ స్టేట్ ఫెర్టిలైజర్ కంపెనీ - 1966**
- **1969** లో **దత్ కమిటీ** గా పిలువబడే పారిశ్రామిక **లైసెన్సింగ్ విచారణ సంఘం** సంయుక్తరంగం ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ప్రధానమైన ప్రైవేటు సంస్థలను క్రమంగా సంయుక్తరంగం పరిధిలోకి తేవాలని సూచించింది. పెద్ద పారిశ్రామిక కుటుంబాల చేతిలో ఆర్థికస్తోమత కేంద్రీకరణ నివారించడానికి సంయుక్తరంగం దోహదపడుతుందని **దత్ కమిటీ** భావించింది. **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు** కొన్ని సంస్థలను ప్రైవేటురంగంతో కలిసి స్థాపించడం జరిగింది.

HIGH CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph: 89850 05599

## ❖ విదేశీ రంగం :

- ఒకదేశ ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో **విదేశీ మూలధనం** అత్యంత కీలకపాత్ర వహిస్తుంది. కొన్ని విదేశీ సంస్థలు **ప్రత్యక్షంగా పెట్టుబడి పెట్టడం** గానీ, **రుణాలు** గానీ, **గ్రాంట్ల** రూపంలో నిధులు సమకూర్చడం గానీ చేయవచ్చు. స్వదేశీ సంస్థలతో అనుబంధంగా పనిచేయవచ్చు.
- ఏదేమైనా అభివృద్ధి చెందుతున్నదేశాలలో **పారిశ్రామికీకరణ, తద్వారా ఆర్థికాభివృద్ధి** వేగవంతంగా జరగాలంటే తొలి దశలలో **యంత్రాలు, పరికరాలు, సాంకేతిక విజ్ఞానం, ముడిపదార్థాలు, దిగుమతి** చేసుకోవలసి వస్తుంది.
- ఇందుకోసం **విదేశీమారక ద్రవ్యం** కావాలి. ఎగుమతుల ద్వారా **విదేశీమారక ద్రవ్యం** సంపాదించుకోవటానికి పరిమితులు ఉంటాయి. పైగా భారీ ఎత్తున పారిశ్రామికీకరణ చేపట్టడానికి స్వదేశంలో మూలధన కల్పన అల్పస్థాయిలో ఉన్నందువల్ల విదేశీ మూలధనం మీద ఆధారపడవలసి వస్తుంది.

## ❖ విదేశీ మూలధనం ఆవశ్యకత :





- కింది పరిస్థితుల వల్ల విదేశీ మూలధనం అవసరం అవుతుంది.
  1) ఉద్యమదారులలో నష్టభయ సంసిద్ధత లోపం.
  2) సత్వర ఆర్థికాభివృద్ధి కోసం అవస్థాపనా నిర్మాణంకోసం పెట్టుబడుల ఆవశ్యకత.
  3) వ్యాపార చెల్లింపుల శేషంలో ప్రతికూలతను ఎదుర్కోవటం.
  4) యంత్రాలు, పరికరాలు, ముడిపదార్థాల దిగుమతి ఆవశ్యకత.
  5) సహజ వనరులను ప్రయోజనకరంగా ఉపయోగించుకోవలసిన అవసరం.
  6) స్వదేశంలో అల్పస్థాయి మూలధన కల్పన, నిధుల కొరత.
  7) ఆధునిక సాంకేతిక విజ్ఞానం దిగుమతి ఆవశ్యకత.

## ❖ విదేశీ మూలధనం రకాలు :

- **విదేశీ మూలధనం (Foreign Investment)** అనేక రూపాలలో సమకూరుతుంది.
  1) **అంతర్జాతీయ విత్త సంస్థల నుంచి రుణాలు :** అంతర్జాతీయ ద్రవ్యనిధి **(IMF),** ఎయిర్ ఇండియా కన్సార్టియం, ఆసియా అభివృద్ధి బ్యాంక్ **(ADB),** ప్రపంచబ్యాంక్ **(WB)** మొదలైన సంస్థల నుంచి రుణాలు పొందవచ్చు.
  2) **భాగస్వామ్యం (Collaboration) :** స్వదేశీ సంస్థలతో వ్యాపార ఒప్పందాల ద్వారా భాగస్వామ్యంలో చేరవచ్చు.
  3) **విదేశీ బ్యాంకుల నుంచి రుణాలు :** విదేశీ బాంకులు, ఇతర విత్తసంస్థల నుంచి రుణాలు పొందవచ్చు.
  4) **ప్రత్యక్ష పెట్టుబడులు (Foreign Direct Investment (FDI) :** విదేశీ సంస్థలు ప్రత్యక్షంగా ప్రవేశించి తమ పెట్టుబడులతో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు స్థాపించవచ్చు లేదా కొన్ని పెద్ద విదేశీ సంస్థలు వాటి బ్రాంచీలను ఏర్పాటు చేయవచ్చు.
  5) **ప్రభుత్వాల మధ్య రుణాలు :** స్వదేశీ ప్రభుత్వం విదేశీ ప్రభుత్వాల నుంచి రుణాలు సేకరించవచ్చు. సహాయక గ్రాంట్లు పొందవచ్చు.
  6) **పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (Portfolio Investment) :** స్వదేశంలోని పారిశ్రామిక వ్యాపారసంస్థల వాటాలు డిబెంచర్లలో విదేశీసంస్థలు పెట్టుబడి పెట్టవచ్చు. విత్త సంస్థలలో పెట్టుబడి పెట్టవచ్చు.

## ❖ బహుళజాతి సంస్థలు (MNCS) :



- ఒక దేశంలో ప్రధాన కార్యాలయం కలిగి అనేక దేశాలలో ఉత్పత్తి వ్యాపార కార్యక్రమాలు నిర్వహించే సంస్థలను **బహుళజాతి సంస్థలు (Multinational Corporations)** లేదా **Transnational Corporations** అని కూడా అంటారు.
  **ఉదా : రాయల్ ఆఫ్రికన్ కంపెనీ, హడ్సన్ బే కంపెనీ, ఈస్ట్ ఇండియా కంపెనీ** మొదలైన అతిపెద్ద వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తులను అనేక దేశాలలో విక్రయించడం, ఆయా దేశాల నుంచి ముడిపదార్థాలను కొనుగోలు చేయడంతో వాణిజ్యేతర కాలంలో బహుళజాతి సంస్థలు ఏర్పడటం ప్రారంభమైంది.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph : 8985095599

- ఇవి అనేక దేశాలలో, అనేక రంగాలతో తమ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉంటాయి. అనుబంధ సంస్థల ద్వారా కూడా తమ వ్యాపారాన్ని నిర్వహిస్తూ ఉంటాయి.
- ప్రపంచ వ్యాప్తంగా ఈనాడు **40,000 బహుళజాతి సంస్థలు, 2,50,000 అనుబంధ సంస్థల** ద్వారా పనిచేస్తున్నాయి. **1982** వ సంవత్సరంలో **4200 సంస్థల** విక్రయాలు ప్రపంచ స్థూలదేశీయ ఉత్పత్తిలో **242 శాతాని** కి సమానం కాగా ఇది **1998** లో **28.3 శాతాని** కి పెరిగింది. ఆ **200 సంస్థల** మొత్తం విక్రయం **7.1 ట్రిలియన్ డాలర్లకు** సమానం. **182 దేశాల స్థూల జాతీయోత్పత్తుల** కు సమానం.
- **బహుళజాతి సంస్థల పెరుగుదలకు కారణాలు :**
  1) ఆ సంస్థల మార్కెట్ పరిధి విస్తరించడం.
  2) అధిక వనరులు కలిగి ఉండటం, ఒక దేశంలో నిధులను మరొక దేశంలో ఉపయోగించుకునే అవకాశం, అంతర్జాతీయ మూలధన మార్కెట్ల నుంచి నిధులు సేకరించగల శక్తి మొదలైన ద్రవ్యపరమైన ఆధిక్యతలు.
  3) వస్తువుల అమ్మకం కోసం ప్రకటనలు చేసే విధానం, సంస్థకున్న పేరు ప్రతిష్టలు, తాజా మార్కెట్ సమాచారం కలిగి ఉండటం మొదలైన మార్కెట్ ఆధిక్యతలు.
  4) ఆధునిక సాంకేతిక విజ్ఞానం కలిగి ఉండటం, నాణ్యత, అంతర్జాతీయ పోటీని తట్టుకోగల శక్తి మొదలైన సాంకేతిక ఆధిక్యతలు.
  5) నవకల్పనలు ప్రవేశపెట్టడం.
- **బహుళజాతి సంస్థలపట్ల దేశీయ సంస్థలకు వ్యతిరేకత ఉండటానికి కారణాలు :**
  1) **రాయల్టీలు, సాంకేతిక చెల్లింపులు, లాభాల** రూపంలో పెద్ద మొత్తాలు విదేశాలకు తరలిపోతాయి.
  2) **అతిగా ప్రకటనలు** చేయడం, **అనవసరంగా వస్తు వైవిధ్యం** ప్రవేశపెట్టడం, **అధిక లాభాలు ఆర్జించడం** మొదలైన అంశాలలో దేశీయ పరిశ్రమలకు పోటీగా తయారై, వాటి ఉనికిని దెబ్బతీస్తాయి.
  3) **విత్తపరంగా, సాంకేతికపరంగా** ఆ సంస్థలకున్న ఆధిక్యత వల్ల అవి దేశీయ ఆర్థిక విధాన నిర్ణయాన్ని ప్రభావితం చేయవచ్చు. ఆ **దేశాల ఆర్థిక సార్వభౌమత్వానికి భంగం** వాటిల్లవచ్చు.
  4) బహుళజాతి సంస్థలు తమ సొంత దేశాలలో నిర్వహించే పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలపై అవి చేసే వ్యయాన్ని **దేశీయనుబంధ సంస్థలపై** రుద్దుతాయి.
  5) ఆ సంస్థలు దేశీయ పారిశ్రామిక రంగానికి బదిలీచేసే మూలధన సాంద్ర సాంకేతిక ఉత్పత్తి, నిర్వహణ పద్ధతుల వల్ల అధిక శ్రామిక జనాభా గల అభివృద్ధి చెందుతున్న దేశాలలో **నిరుద్యోగ సమస్య** మరింత తీవ్రతరం అవుతుంది.

### ✠ బహుళజాతి సంస్థల నియంత్రణకు అవసరమగు చర్యలు :

**1) Foreign Exchange Regulation Act (FERA) - 1973 :**

- **భారతదేశంలో 1973** లో ప్రభుత్వం విదేశీ మారక ద్రవ్య క్రమబద్ధీకరణ చట్టం (FERA) ప్రవేశపెట్టింది.
- **1974 జనవరి 1** నుండి అది అమలులోకి వచ్చింది. ఇది నేరుగా బహుళజాతి సంస్థల వ్యవహారాలకు సంబంధించింది.
- ఈ చట్టం ప్రకారం **విదేశీ ఈక్విటీ 40 శాతం** కంటే ఎక్కువ ఉన్న **నాన్‌బ్యాంకింగ్ విదేశీశాఖలు, అనుబంధశాఖలు** ప్రభుత్వ అనుమతి లేకుండా కొత్త సంస్థలు ఏర్పాటు చేయడంగానీ, ప్రస్తుతం ఉన్న సంస్థల వాటాలు కొనడంగాని, ఇతర సంస్థలను **మొత్తంగా గానీ, పాక్షికంగా గానీ, స్వాధీనం చేసుకోవడంగానీ** చేయకూడదు.

- **1991, 1992, 1993** లలో ఈ చట్టం పరిధిలోని సంస్థలకు అనేక మినహాయింపులు ఇవ్వబడ్డాయి. కాలానుగుణంగా ఈ చట్టంలో కొన్ని మార్పులు చేస్తూ వచ్చారు.

**2) Foreign Exchange Management Act (FEMA) - 1999 :**

- **1991 నూతన పారిశ్రామిక విధానం** తరువాత **1999** లో **FERA** స్థానంలో **విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం (FEMA)** చేశారు.
- అభివృద్ధి చెందుతున్న దేశాలు సత్వర పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి విదేశీ మూలధనం అవసరమే అయినా విదేశీ పెట్టుబడుల వల్ల స్వదేశీ సంస్థలు తమ ఉనికిని కోల్పోయే పరిస్థితి రాకూడదు.
- అన్ని రంగాలలోకి, ముఖ్యంగా దేశీయ పరిశ్రమలు సొంతంగా ఉత్పత్తి చేయగల వస్తురంగంలోకి, వినియోగ వస్తురంగంలోకి విదేశీ పెట్టుబడులు అనుమతించడం వల్ల స్వదేశీ ఉద్యమదారులు, ముఖ్యంగా **చిన్న పరిశ్రమలు** తీవ్ర నష్టాలకు గురయ్యే అవకాశం ఎక్కువ. పోటీ పేరుతో వాటి మూసివేత మంచిదికాదు.

HIGH CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 8985095599

# ప్రత్యేక ఆర్థిక మండళ్ళు (SPECIAL ECONOMIC ZONES)

- దేశంలో కొన్ని ప్రత్యేక భౌగోళిక ప్రాంతాలను పారిశ్రామిక ప్రాంతాలుగా గుర్తించి, మిగిలిన ప్రాంతాల కన్నా అక్కడ సరళమైన ఆర్థిక విధానాలు, నిబంధనలను అనుసరించే ప్రాంతాలను **"ప్రత్యేక ఆర్థిక మండళ్ళు"** అంటారు.
- అంతర్జాతీయ వాణిజ్యలోటును సరిదిద్దేందుకు **1978-79** వ సంవత్సరంలో, భారతదేశంలో **ఎగుమతి ప్రోత్సాహకాల చట్టం** తీసుకురాబడింది.
- **ఇటలీ** దేశ నమూనా ఆధారంగా చేయబడిన ఈ చట్టం ప్రకారం భారతదేశంలో **8** (EPZ - Export Processing Zone) లు ప్రారంభించబడ్డాయి.
- **2004** వ సంవత్సరంలో చైనా దేశం **"ప్రత్యేక ఆర్థిక మండళ్ళ"** ను ఏర్పాటుచేసి, **అంతర్జాతీయ వాణిజ్యం** నందు ప్రముఖ దేశంగా ఎదిగింది. దీనిని ఆదర్శంగా తీసుకున్న **భారతదేశం 2005** వ సంవత్సరంలో **సెజ్ చట్టాన్ని** తీసుకువచ్చింది.

☛ **గమనిక :** 1) ప్రత్యేక ఆర్థిక మండలి చట్టం అమలులోనికి వచ్చిన సంవత్సరం : **ఫిబ్రవరి 10, 2006.**
2) ఆసియా ఖండంలో ప్రపంచశ్రేణి ఆధునిక సదుపాయాలతో నెలకొల్పబడిన మొదటి EPZ : **కాండ్లా (గుజరాత్) - 1965.**

- ఈ చట్టం ప్రకారం **ప్రత్యేక ఆర్థిక మండలి** అనగా ఎటువంటి **అనుమతులు, లైసెన్సులు** మరియు **నియమనిబంధనల** అవసరం లేకుండా **ఉత్పాదక, వాణిజ్య** మరియు **సేవా సంస్థలు** ఒక ప్రత్యేక ప్రాంతంలో ఏర్పాటు చేయబడడం.
- ఈ మండళ్లలో ఏర్పాటు చేయబడిన సంస్థలకు, కేంద్ర ప్రభుత్వం అనేక **రాయితీలను** కల్పిస్తుంది. **మొదటి 5** సంవత్సరాలకు **100% కార్పోరేట్** మరియు **ఆదాయపు పన్నులు** మినహాయించబడతాయి.
- ఆ తర్వాత 5 సంవత్సరాలకు ఆదాయపు పన్ను మూలధన పన్ను **కనీస ప్రత్యామ్నాయ పన్నులు 50%** మినహాయించబడతాయి.

## ❖ సెజ్‌ల లక్ష్యాలు :

- దేశంలో ఆర్థిక కార్యకలాపాల జోరును పెంచడం.
- ఎగుమతులను పెంచడం.
- పెటుబడులను ఆకర్షించడం.
- అవస్థాపనా సౌకర్యాలను పెంపొందింపజేయడం.
- ఉపాధి అవకాశాలను వృద్ధిపరచడం.

## ❖ సెజ్‌ల నియమనిబంధనలు :

- **సింగిల్ విండో క్లియరెన్స్,** ప్రత్యేక ఆర్థిక మండళ్ళలో ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటును ఆమోదించే యంత్రాంగం.
- ప్రత్యేక ఆర్థిక మండళ్ళల యూనిట్లకు, ఈ మండళ్ళలను అభివృద్ధి చేసేవారికి ఆదాయపన్నులో రాయితీ కల్పించడం.
- ప్రత్యేక ఆర్థిక మండళ్ళను అభివృద్ధి చేసేవారికి మొత్తం 15 సం॥లలో 10 సం॥ల పాటు ఆదాయంపన్ను చెల్లింపులో నూటికి నూరు శాతం మినహాయింపునివ్వడం.

## ❖ సెజ్‌ల వలన ప్రయోజనాలు :

- సెజ్‌ల వల్ల స్థాపకులకు పన్నుల రాయితీలు, తక్కువ ధరలకు లేదా తక్కువ అద్దెలకు ప్రామాణీకృత కర్మాగారాలు లేదా స్థలాలు, మౌళిక సౌకర్యాల కల్పన సత్వరం జరగడం, సింగిల్ విండో విధానం ద్వారా అన్ని అనుమతులు లభించడం, పరిశ్రమల స్థాపనలో సరళీకృత విధానాలు, దేశంలో పెట్టుబడుల రంగంలో ఉన్న అనేక నిబంధనల సడలింపు మొదలైన అంశాలు లబ్ధిని చేకూర్చును.
- సెజ్‌ల ఏర్పాటువలన **ఉత్పాదక, వాణిజ్య** మరియు **సేవారంగాలు** విస్తరించి **ఉపాధి అవకాశాలు** పెరుగుతాయి.
- సెజ్‌ల ఏర్పాటు వలన **విదేశీ పెట్టుబడుల ప్రవాహం** పెరిగి, **ఆర్థికవ్యవస్థ వృద్ధిరేటు** పుంజుకుంటుంది.
- వెనుకబడిన ప్రాంతాల్లో సెజ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా **ప్రాంతీయ సమానాభివృద్ధి** జరుగుతుంది.
- **ఉత్పాదక, వాణిజ్య** మరియు **సేవా రంగాల పరిశ్రమలు** విస్తరించడం వలన వాటి అనుబంధ మరియు అనుషంగిక పరిశ్రమలు కూడా విస్తరిస్తాయి. ఇతర దేశాల నుండి వచ్చే విదేశీ పెట్టుబడులతో పాటు సాంకేతిక పరిజ్ఞానం కూడా మనదేశానికి బదిలీ అవుతుంది.
- **2014 మార్చి** నాటికి **566 సెజ్‌లకు** ప్రాథమిక అనుమతులు లభించగా, వాటిలో **388 సెజ్‌లు** నోటిపై అయ్యాయి. కాగా **184 సెజ్‌లు** ఎగుమతులను చేస్తున్నాయి. **2014 మార్చి** చివరి నాటికి సెజ్‌లలో మొత్తం పెట్టుబడులు **2,96,663 కోట్ల** రూపాయలుగా ఉండగా, మొత్తం ఉపాధి పొందిన వారి సంఖ్య **12,83,309** గా ఉంది. **2013-14** ఆర్థిక సంవత్సరంలో మొత్తం సెజ్‌ల ద్వారా జరిగిన ఎగుమతులు **4,94,077 కోట్లుగా** ఉంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 8985095599

## ❖ ప్రత్యేక ఆర్థిక మండళ్ళపై వీరప్ప మొయిలీ నివేదిక :



వీరప్ప మొయిలీ

➵ దేశంలో ప్రస్తుతం అలజడి కలిగిస్తున్న సెజ్‌లపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి **వీరప్ప మొయిలీ** కేంద్ర ప్రభుత్వానికి **16 పేజీల నివేదికను 26 జనవరి, 2007** న సమర్పించారు.

✣ **ముఖ్యాంశాలు :**

1) సెజ్‌ల వలన భారీస్థాయిలో ప్రజలు నిర్వాసితులు కావడంతో ప్రభుత్వానికి రాజకీయంగా నష్టం కలిగే అవకాశం కలదు.
2) సెజ్‌లు ప్రధానంగా మెట్రో నగరాల చుట్టుప్రక్కల కేంద్రీకృతం కావడంతో చిన్నచిన్న ప్రాంతాలు నగరాలలో మౌలిక సదుపాయాల కల్పన క్రిందకు రాకుండా పోతుంది. ఫలితంగా సామాజిక అంతరాలు పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడవచ్చు.
3) భూములు కోల్పోయిన వారికి సరియైన మార్కెట్ ధర, పునరావాస ప్యాకెజ్ లభించటం లేదు. దీనికోసం 1894 నాటి భూసేకరణ చట్టానికి సవరణలు చేయాలి.
4) పంజాబులాంటి చోట్ల భూసేకరణ వలన సేద్యపు భూమిశాతం తగ్గి దేశ ఆహారభద్రత ప్రమాదంలో పడిపోయే అవకాశం కలదు.

## ✣ ప్రత్యేక ఆర్థిక మండళ్ళు - ఫలితాలు :

**1) ఎగుమతులు :**

❁ ప్రస్తుతం దేశంలో ఎగుమతులను చేస్తున్న సెజ్‌ల సంఖ్య : 130 (75 ఐ.టి. + 16 మల్టీ ప్రొడక్ట్స్ + 39 ఇతర విభాగాలు.
❁ సెజ్‌ల ద్వారా 2009-10 లో జరిగిన ఎగుమతుల విలువ : **2,20,711 కోట్లు**
❁ సెజ్‌ల ద్వారా 2012-13 లో జరిగిన ఎగుమతుల విలువ : **4,76,159 కోట్లు**
❁ సెజ్‌ల ద్వారా 2013-14 లో జరిగిన ఎగుమతుల విలువ : **4,49,077 కోట్లు**

☛ **గమనిక : ఎఫ్‌డీఐ :** 2015 ఏప్రిల్-నవంబరులో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 31% పెరిగి 24.8 బిలియన్ డాలర్ల (రూ.1.68 లక్షల కోట్లు)కు చేరాయని ఆర్థిక సర్వే తెలిపింది. కిందటి ఏడాది ఇదే సమయంలో ఎఫ్‌డీఐ 18.9 బిలియన్ డాలర్లు (రూ.1.22 లక్షల కోట్లు) గా ఉంది. స్వేచ్ఛా, సరళీకృత ఎఫ్‌డీఐ విధానాలు సులువుగా వ్యాపారం చేసుకునే వాతావరణాన్ని దేశంలో సృష్టించడం కోసం ప్రభుత్వం పలు సంస్కరణలు చేపట్టిందని సర్వే కితాబునిచ్చింది. ఏప్రిల్-నవంబరులో వచ్చిన ఎఫ్‌డీఐల్లో దాదాపు 60% సింగపూర్, మారిషస్ లాంటి చిన్న దేశాల నుంచి వచ్చినవే. 2014లో ప్రవేశపెట్టిన 'భారత్‌లో తయారీ'లో భాగంగా Make in India, Digital India, Skill India వంటి పథకాలు ప్రారంభం వల్ల అక్టోబరు 14 - జూన్ 15 మధ్య 40% మేర ఎఫ్‌డీఐలు పెరిగాయి.

**EXPORT PERFORMANCE OF SEZS IN INDIA**

| Year | Sezs Export (Value Rupees in Crores) | Percentage increase in Sezs export | India Export (Value Rupees in Crores) | Percentage increase in India export | Share of Sezs export in Indian Export |
|---|---|---|---|---|---|
| 2005-06 | 22840 | | 456418 | | 5.00 |
| 2006-07 | 34615 | 51.6 | 571779 | 25.3 | 6.05 |
| 2007-08 | 66638 | 92.5 | 655864 | 14.7 | 10.16 |
| 2008-09 | 99689 | 49.6 | 840755 | 28.2 | 11.86 |
| 2009-10 | 220712 | 121.4 | 845534 | 0.6 | 26.10 |
| 2010-11 | 315868 | 43.1 | 1142922 | 35.2 | 27.64 |
| 2011-12 | 364478 | 15.4 | 1468959 | 28.5 | 24.81 |
| 2012-13 | 476159 | 30.6 | 1634318 | 11.3 | 29.14 |
| 2013-14 | 494077 | 3.8 | 1905011 | 16.6 | 25.94 |
| 2014-15 | 463000 | -6.3 | 1897026 | -0.4 | 24.41 |

**Source:** Annual Report 2014-15, Department of Commerce, Ministry of Commerce and Industry, Government of India, Handbook of Statistics on Indian Economy, Reserve Bank of India.

RIGHT CHOICE ACADEMY YHAMMAM HYDERABAD Ph:9985095599

☛ **గమనిక :** 1) 2-9-2016 నాటికి నమోదైన సెజ్‌ల సంఖ్య : **408**
2) 2-9-2016 నాటికి గుర్తించబడిన సెజ్‌ల సంఖ్య : **328 + (7 సెంట్రల్ గవర్నమెంట్ + 11 స్టేట్ ప్రైవేట్ సెజ్‌లు)**
3) ప్రస్తుతం దేశంలో పనిచేస్తున్న సెజ్‌ల సంఖ్య : **204**
4) 204 సెజ్‌లలో నమోదైన యూనిట్ల సంఖ్య : **4,166**

**2) ఉపాధి అవకాశాలు :** సెజ్‌ల ద్వారా **15,91,381** మందికి ఉపాధి అవకాశాలు లభించాయి.

**State-wise distribution of approved SEZs**

**State-wise distribution of approved SEZs (As on 10 March 2015)**

| State/Union Territory | Formal Approvals | In-principle approvals | Notified SEZs | Exporting SEZs |
|---|---|---|---|---|
| (Central Govt. + State Govt./Pvt. SEZs + notified SEZs under the SEZ Act, 2005) | | | | |
| Andhra Pradesh | 33 | 4 | 29 | 19 |
| Chandigarh | 2 | 0 | 2 | 2 |
| Chhattisgarh | 2 | 1 | 1 | 1 |
| Delhi | 2 | 0 | 0 | 0 |
| Goa | 7 | 0 | 3 | 0 |
| Gujarat | 31 | 4 | 27 | 18 |
| Haryana | 29 | 3 | 25 | 6 |
| Jharkhand | 1 | 0 | 1 | 0 |
| Karnataka | 59 | 0 | 39 | 25 |
| Kerala | 32 | 0 | 25 | 14 |
| Madhya Pradesh | 13 | 1 | 8 | 2 |
| Maharashtra | 61 | 9 | 51 | 25 |
| Manipur | 1 | 0 | 1 | 0 |
| Nagaland | 2 | 0 | 2 | 0 |
| Odisha | 21 | 1 | 4 | 2 |
| Puducherry | 1 | 1 | 0 | 0 |
| Punjab | 4 | 0 | 2 | 2 |
| Rajasthan | 9 | 1 | 8 | 4 |
| Tamil Nadu | 54 | 4 | 50 | 36 |
| Telangana | 48 | 0 | 42 | 25 |
| Uttar Pradesh | 25 | 1 | 22 | 11 |
| West Bengal | 12 | 2 | 5 | 7 |
| **Total** | **436** | **32** | **347** | **199** |

**3. పెట్టుబడులు :** సెజ్‌ల ద్వారా **31 మార్చి, 2016** నాటికి దేశంలోనికి తరలివచ్చిన పెట్టుబడులు విలువ : **3,76,494 కోట్లు.**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

## 3. ప్రపంచీకరణ (Globalisation)

- ఒకదేశ ఆర్థిక వ్యవస్థను ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థలతో అనుసంధానంచేసి ప్రపంచాన్ని ఒక కుగ్రామం **(Global Village)** గా మార్చే విధానాన్ని **"ప్రపంచీకరణ"** అంటారు.
- **వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి** ఎలాంటి **అవరోధాలు** ఏర్పడకుండా **ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను** అనుసంధానంచేసే ప్రక్రియను **"ప్రపంచీకరణ"** అంటారు.
- **ప్రపంచీకరణ జరిగే అంశాల పరిధి :**
  1) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించటం.
  2) శ్రామిక గమనశీలతను పెంచటానికి అనుకూలంగా ప్రోత్సహించటం.
  3) వాణిజ్య అవరోధాలు తగ్గించి వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఇబ్బందులు తొలగించటం.
  4) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించటం.
- అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు పై అంశాల ఆధారంగా ప్రపంచం మొత్తాన్ని ఒక గ్రామంగా పరిగణిస్తున్నాయి. ఈ దేశాలు ప్రపంచీకరణ ప్రక్రియలో **శ్రామిక గమనశీలతను** ప్రస్తావించాయి.
- **ప్రపంచ ఆర్థిక సంస్థలు, ప్రపంచబ్యాంక్ (International Bank for Reconstruction and Development - IBRD), అంతర్జాతీయ ద్రవ్యనిధి (International Monetary Fund - IMF), ప్రపంచ వాణిజ్య సంస్థ (World Trade Organisation - WTO)** ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించినా **"ప్రపంచ శ్రామిక సంస్థ (International Labour Organisation - ILO)"** ఇదే అంశాన్ని నొక్కి వక్కాణించినా, అభివృద్ధి చెందిన దేశాలు దీనికి అనుకూలంగా స్పందించకపోవటం ఈ దేశాల సంకుచిత స్వభావాన్ని సూచిస్తోంది.
- "విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాలిక మూలధన ప్రవాహం, అంతర్జాతీయ శ్రామికుల గమనశీలత, విదేశీ సాంకేతికం, అంతర్జాతీయ వ్యాపారం మొదలయిన వాటి ద్వారా ప్రపంచంలోని వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంఘటితపరచడాన్ని ప్రపంచీకరణ" : **ఆచార్య భగవతి**
- భారత ఆర్థిక వ్యవస్థను, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనుసంధానం చేయడాన్ని **"ప్రపంచీకరణం"** అంటారు.
- సాంప్రదాయ అర్థశాస్త్రవేత్తలు ప్రతిపాదించిన **తులనాత్మక వ్యయ సిద్ధాంతం** ప్రపంచీకరణకు ఆధారం, అంతర్జాతీయ, వ్యాపారం ప్రత్యేకీకరణ వాణిజ్యం పెంపొందించి ఆర్థిక వ్యవస్థలకు **గరిష్ట లాభాలను** ఆర్థించగలదు.
- అర్థశాస్త్రవేత్తలు, దిగుమతి ప్రత్యామ్నాయవృద్ధి నమూనాకు బదులుగా **ఎగుమతి ప్రాధాన్యత గల వృద్ధి నమూనా** కు ప్రాతినిధ్యం పెంచాలని భావించారు.
- సామ్రాజ్యవాదాన్ని విస్తరింపచేసే **ఇంగ్లాండు** వాణిజ్యం పెంపొందించుకోవటానికి ఎగుమతులు ప్రోత్సహించే **స్వేచ్ఛా వ్యాపారం, దిగుమతులపై** అధిక సుంకాలు విధించి **రక్షిత విధానం** అమలుచేసింది.
- ఈ విధానాన్నే అమలుచేసి ఇంగ్లాండ్ **వలస రాజ్యాల మూలధనం, సంపద, వనరులు** కొల్లగొట్టి సంపద పెంచుకోవటానికి తోడ్పడింది.

### ❖ ప్రపంచీకరణ వల్ల లాభాలు :

1) వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మూలధన విస్తరణకు తోడ్పడి **విదేశీ రుణభారం** తగ్గిస్తుంది.
2) అభివృద్ధి చెందిన దేశాలు తమ వద్ద ఉన్న **సాంకేతిక విజ్ఞానాన్ని** వెనుకబడిన దేశాలకు కాలవిలంబన లేకుండా అందిస్తుంది.
3) వెనుకబడిన దేశాలు తమ **ఉత్పత్తులు ఎగుమతి** చేసి, అభివృద్ధి చెందిన దేశాల నుంచి **వినియోగ వస్తువులు దిగుమతి** చేసుకునే అవకాశం కల్పిస్తుంది.
4) వెనుకబడిన దేశాలకు **అంతర్జాతీయ ప్రమాణాల స్థాయికి ఉత్పత్తి, వస్తు నైపుణ్యం** పెంపొందించుకోవటానికి తోడ్పడుతుంది.
5) **రవాణా, సమాచార వ్యయాలు, సుంకాలు** తగ్గించి జాతీయాదాయంలో **విదేశీ వ్యాపారం** వాటా పెంచుతుంది.

- సూక్ష్మంగా చెప్పాలంటే ప్రపంచీకరణ వెనుకబడిన దేశాల అభివృద్ధికి అవసరమయ్యే **సాంకేతిక విజ్ఞానం, మూలధన ప్రవాహాన్ని** సుగమంచేసి **ఆధునికీకరణ, ఉత్పాదకత పెంపుదల, ఉద్యోగితా విస్తరణ** ద్వారా **పేదరికం** నిర్మూలించే సాధనం.

### ❖ ప్రపంచీకరణకు ఉండవలసిన నిబంధనలు :

- వ్యాపార స్వేచ్ఛ ఉండాలి. (అనవసరమైన ప్రభుత్వ నిబంధనలు ఉండరాదు).
- ప్రభుత్వ ప్రోత్సాహకము (దేశంలో మంచి అవస్థాపనా సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలి), పోటీతత్వము ఉండాలి.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM HYDERABAD PH: 9985095599

## ❖ భారత్‌లో ప్రపంచీకరణ (మూలధనానికి) :

- **రాజీవ్‌గాంధీ** కాలంలో విదేశస్తులకి కల్పించిన రాయితీల వలన **1980** లో ప్రపంచీకరణకు **బీజం** పడింది. కొన్ని రంగాలలో **MNCs** ని అనుమతించెను.
- దిగుమతులను కొంతవరకు సులభతరం చేసెను. **1991** లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన **ఆర్థిక సంస్కరణలు** ప్రపంచీకరణకు నిజమైన బాట వేసెను.

## ❖ ప్రపంచీకరణకు ప్రతికూల అంశాలు :

- **నాసిరకపు అవస్థాపనా సదుపాయాలు (Poor Infrastrcuture)**
- **నిరుద్యోగితా భయము** (ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడానికి చొరవ తీసుకోలేదు).
- **MNCs** తో పోలిస్తే భారత వ్యాపార సంస్థలు **చిన్నవి** గా ఉన్నాయి. (వాటితో మనవి పోటీపడలేవు).
- **Research and Development** పై తక్కువ పెట్టుబడి పెట్టడం.

## ❖ అనుకూల అంశాలు :

1. **మానవ వనరులు :** తక్కువ వ్యయంతో పనిచేయడానికి సిద్ధపడే **శ్రామికులు, సాంకేతిక నిపుణులు** ఎక్కువగా ఉన్నారు. **23 సం॥ల లోపు** ఉన్న యువత అధికంగా ఉండుట.
2. స్వదేశీ మార్కెట్ల విస్తరణకి అవకాశం.
3. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయుల అనుభవం, నైపుణ్యం మనకి **సంపద** గా ఉపయోగపడుతుంది.
4. **విదేశీ సంస్కరణలు.**

- **1991-92** నుండి **2012-13** వరకు భారత్ వచ్చిన **FDI** ల విలువ : **9,52,575 కోట్లు.**
- **2000-2013** లో FDI లు ఎక్కువగా వచ్చిన రంగాలు **Services 19%.**
- **2000-2013** లు మధ్య FDI లు ఎక్కువగా తీసుకువచ్చిన దేశాలు : **1) మారిషస్ 2) సింగపూర్.**
- **2013-15** కి **Unctad (UN Conference on Trade and Development)** సర్వేలో **2013-15** మధ్య **MNC**లు పెట్టుబడిని పెట్టడానికి ప్రపంచంలో, భారత్‌ను **మూడవ ముఖ్య దేశంగా** పేర్కొనెను.
- **159** దేశాల కంపెనీలు సర్వేలు చేశాయి. ఈ సర్వేలో **అమెరికా, చైనా** తరువాత ఇండియాయే పెట్టుబడులు పెట్టడానికి ముఖ్యమైన ప్రదేశంగా పేర్కొనెను.

## ❖ విదేశీమారక నిర్వహణలో సంస్కరణలు :

- సంస్కరణలలో భాగంగా **1992-93** బడ్జెట్‌లో **LERMS (Liberalised Exchange Rate Management System)** ను ప్రవేశపెట్టెను. **విదేశీమారక ద్రవ్యం** పొందిన వ్యక్తులు **60%** బహిరంగ మార్కెట్లో అమ్ముకోవచ్చు (రూపాయిలకి). మిగతా **40%** విదేశీమారక ద్రవ్యాన్ని **RBI** కి అమ్మాలి. (RBI నిర్ణయించిన రేటుకి). అందుకే దీనిని **రూపాయి పాక్షిక మార్పిడి (On Trade Account)** అని పిలుస్తారు.
- **1993-94** లో రూపాయికి పూర్తి మార్పిడి ఇచ్చాము (On Trade account లో ఇచ్చారు)
- **1994-95** లో బడ్జెట్‌లో రూపాయికి పూర్తి మార్పిడి ఇచ్చారు (On Current account లో ఇచ్చారు)
- **Capital account లో రూపాయికి పూర్తి మార్పిడిపై పరిశీలనకు తారాపోర్ కమిటీ సిఫార్సులు :**
  1) కోశలోటు 3.5కి తగ్గించాలి. 2) ద్రవ్యోల్బణం 3 నుండి 5%కి మధ్య ఉండాలి.
  3) CRR ని 3%కి తగ్గించాలి. 4) NPA ని 5%కి తగ్గించాలి.
- ఈ పరిస్థితులు ఉంటే రూపాయికి మూలధన మార్పిడి ఇవ్వమని ఆయన కోరెను. కాని భారత్ వీటిని **Reach** అవ్వలేదు.
- మరలా **తారాపూర్ కమిటీని** 2006లో నియమించారు.
- మూడు దఫాలుగా రూపాయికి పూర్తిమార్పిడి ఇవ్వాలని పేర్కొనెను.
  1) 1st దఫా - 2006 నుండి 2007లో 2) 2nd దఫా - 2007-09లో 3) 3rd దఫా - 2011 నుండి
- మూలధన ఖాతాలో రూపాయికి మార్పిడి పాక్షికంగా ఇవ్వడం జరిగింది.

## ❖ ప్రపంచీకరణ వలన కలుగు నష్టాలు :

- బహుళజాతి సంస్థల ప్రభావం పెరుగుదల.
- దేశీయ పరిశ్రమలు దెబ్బతినడం.
- దేశంలోని చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు దెబ్బతినడం.
- ద్రవ్యోల్బణ పరిస్థితులకు దారి తీయడం.
- ప్రజల మధ్య ఆదాయ సంపదలలో అసమానతలు పెరగడం.
- దేశంలో ప్రాంతీయ వ్యత్యాసాలు పెరగడం.
- దేశ సార్వభౌమ అధికారం ప్రపంచ దేశాలకు తాకట్టు పెట్టడం.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 89850 95599

## ❖ ప్రపంచీకరణ అనుకూల అంశాలు :

1. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు వనరుల కేటాయింపు సామర్థ్యాన్ని, పెంచుకోవటానికి, మూలధన ఉత్పత్తి నిష్పత్తిని తగ్గించడానికి, శ్రామికుల ఉత్పాదకతను దాని ద్వారా చివరకు ఆర్థికాభివృద్ధిని సాధించడానికి ప్రపంచీకరణ తోడ్పడుతుంది.
2. విదేశీ మూలధనాన్ని రాబట్టడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కూడా దేశంలోకి ప్రవేశిస్తుంది.
3. ప్రపంచ పోటీతత్వం పెరిగి సంస్థలు నాణ్యమైన వస్తువులను తక్కువ ధరలకే అందించే పరిస్థితి ఏర్పడుతుంది.
4. స్వదేశీ వస్తువులు ఇప్పుడు దేశ రాజకీయ సరిహద్దులకు పరిమితం కాబడవు. కాబట్టి మార్కెట్ల విస్తరణ జరుగుతుంది.
5. దేశీయంగా ఉత్పత్తి అవకాశాలు విపరీతంగా పెరగటంతో, ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయి.
6. వినియోగదారులకు వివిధ రకాల వస్తువులు అందుబాటులోకి వచ్చి వినియోగదారుని అభిమతం అత్యంత ప్రాధాన్యత అంశముగా మారుతుంది.
7. విదేశీ మూలధనం, విదేశీ బ్యాంక్‌ల వల్ల పోటీ నెలకొని స్వదేశీ బ్యాంకింగ్ సామర్థ్యం, విత్తరంగ పనితీరు మెరుగుపడుతుంది, ఋణావకాశాలు పెరుగుతాయి.

## ❖ ప్రపంచీకరణ ప్రతీకూల అంశాలు :

1. ప్రపంచీకరణ వల్ల ప్రపంచ స్థాయిలో ఆర్థికశక్తి పునర్విభజన జరిగి అది రాజకీయ శక్తి పునర్విభజనకు కూడా దారి తీయవచ్చును.
2. ఒక నివేదిక అభిప్రాయపడినట్లు, ప్రపంచీకరణ వల్ల దగ్గర అవుతాయి అనుకున్న దేశాలు ఇంకా దూరమవుతున్నాయి.
3. నిర్మాణాత్మక, విషయాత్మక సర్దుబాట్లు జరుపవలసిందిగా దేశాలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుంది.
4. ప్రభుత్వం తన ప్రజలను ముందు రాబోయే అనిశ్చిత ప్రయోజనాల కొరకు బాధలను ఓర్చుకోవాలని సలహా ఇవ్వడం హాస్యాస్పదం.
5. అందరూ ఊహించినట్లుగా ప్రపంచీకరణ అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశాలకు ఎక్కువ ఉపయోగపడకుండ అభివృద్ధి చెందుతున్న దేశాలకే ప్రయోజనాలు చేకూరుస్తున్నది. ఇదే విషయం అనేక అంతర్జాతీయ సదస్సులలో భారతదేశం పలుమార్లు ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది.

## ❖ ప్రపంచీకరణకు తీసుకోబడిన చర్యలు :

➳ ప్రపంచీకరణకు తీసుకోబడిన చర్యలు ప్రపంచీకరణ అనే లక్ష్యాన్ని చేరుకోవటానికి, ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకుంది.


1) రూపాయి యొక్క విలువ 1991 మరియు 1994లో ప్రయత్నపూర్వకముగా తగ్గించడం జరిగింది.
2) కరెంటు అకౌంట్‌లో రూపాయి పూర్తి కన్వర్టబిలిటికి చర్యలు చేపట్టిరి. అలాగే మూలధన అకౌంట్‌లో కూడా పాక్షిక కన్వర్టబిలిటీకి చర్యలు మొదలయ్యాయి.
3) 2007లో దిగుమతి సుంకాన్ని 90 శాతం నుండి 10 శాతానికి తగ్గించి, తద్వారా దిగుమతులలో సరళీకరణను ప్రవేశపెట్టిరి.
4) విదేశీ ప్రత్యక్ష మూలధనానికి గల అడ్డంకులను తొలగించడం జరిగింది. వివిధ పరిశ్రమలలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులను (FDI) 26%, 49%, 51%, 74%, 100% వరకు కూడా అంగీకరించబడింది.

## ❖ భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రపంచీకరణ ప్రభావం :

1. 1991లో ప్రపంచ ఎగుమతులలో భారతదేశం వాటా 0.53% వుండగా 2013 నాటికి 1.7% కు పెరిగింది
2. విదేశీ ద్రవ్యనిధులు 1 బిలియన్ యు.యస్. డాలర్ల స్థాయి నుండి 2015, ఫిబ్రవరి అంతానికి 333 బిలియన్ యూ.యస్. డాలర్లకు పెరిగాయి.
3. ఎగుమతుల ద్వారా ఆర్జించిన ద్రవ్యం, 65% మేరకు దిగుమతుల చెల్లింపులకు సరిపోవుచున్నవి.
4. దేశం యొక్క కరెంటు ద్రవ్యలోటుపై నియంత్రణ సాధ్యం అవుతున్నది.
5. విదేశీ రుణ పెరుగుదల రేటు సంస్కరణల ముందు కంటే బాగా తగ్గుదల చూపుతున్నవి.
6. అంతర్జాతీయంగా భారతదేశం పై నమ్మకం పెరిగింది.
7. భారతదేశ వినియోగదారులు ఇప్పుడు వివిధ నాణ్యమైన వస్తువులను తక్కువ ధరలకే సొంతం చేసుకుంటున్నారు.
8. ప్రపంచీకరణ వల్ల ఉద్యోగపరిస్థితి క్షీణించడం జరిగింది. ఉద్యోగాల వృద్ధిరేటు ప్రపంచీకరణ పూర్వం ఉన్న 2% నుండి 0.98% కి పడిపోయినది.
9. ప్రభుత్వంపై బహుళ జాతి సంస్థలు (MNC's), అంతర్జాతీయ ద్రవ్య సంస్థ (IMF) మరియు ప్రపంచబ్యాంక్ (World Bank) ల ఒత్తిడి పెరగడంతో ప్రభుత్వం కొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టింది. వాటి ఫలితంగా అనేక చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలు మూతపడుచున్నవి.
10. ప్రపంచీకరణ వల్ల ప్రజలమధ్య ఆదాయ అసమానతలు, అదేవిధముగా ప్రాంతీయ అసమానతలు కూడా పెరుగుచున్నాయి.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 8886 95599

# ఆర్థిక సంస్కరణలు - ఫలితాలు




- **ప్రపంచ శ్రామిక సంస్థ (ILO)** ప్రపంచీకరణ మానవ జాతి సంక్షేమం స్వాతంత్రం పెంపొందించి ప్రజాస్వామ్యం, స్థానిక ప్రజల అభివృద్ధికి తోడ్పడే సాధనమని పేర్కొంది.
- 2001 సంవత్సరం అర్థశాస్త్ర నోబుల్ బహుమతి గ్రహీత **Dr. Stiglitz** ప్రపంచీకరణ అందరికీ సమానంగా లబ్ధి చేకూర్చటంలేదని, ఈ నమూనాలు రూపొందించి అమలు చేయటంలో కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా అమలుకావటం, చాలామంది ప్రభావితం కావటం అనే అంశంగా మారాలని పేర్కొన్నారు.
- మనదేశంలో అమలుచేసిన సంస్కరణల అనుభవం అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలకు ప్రపంచీకరణ పరిష్కారంకాదని, దీనివల్ల పేదరికం, సంపూర్ణ ఉద్యోగిత, ప్రాంతీయ అసమానతలు తొలగించటం, సాంఘిక న్యాయం లక్ష్యాలు సాధించటం దుర్లభమని తెలుపుతోంది.
- ప్రాంతీయ, దేశీయ సమస్యల వైవిధ్యం దృష్ట్యా ప్రపంచీకరణ ప్రక్రియ వీటికి అనుకూలంగా మలచుకునే విధాన రూపకల్పన అమలులో తగిన జాగ్రత్త వహించవలసి ఉంటుంది.

## ❖ సంస్కరణలు ఆవశ్యకత :

### 1. తక్కువ అసంతృప్తి వృద్ధిరేటు :

- సంస్కరణలకు పూర్వం భారత్‌లో వృద్ధిరేటు అల్పంగా ఉంది మరియు అసంతృప్తికరంగా ఉంది. దీనికి కారణం PSU ల ఆవశ్యకత, అసమర్థత, ప్రైవేటు రంగంపై విపరీత నియంత్రణ.

### 2. ఇతర దేశాల అనుభవం :

- చైనా ప్రైవేటు పెట్టుబడులకు ద్వారాలు తెరిచి వృద్ధి పథంలో పయనిస్తుంది.
- ఉత్తరకొరియా, తూర్పుఐరోపా దేశాలు ప్రభుత్వ నియంత్రణా వ్యవస్థను కలిగి అల్ప వృద్ధిరేటులో ఉండగా, దక్షిణ కొరియా, పశ్చిమ ఐరోపా దేశాలు మార్కెట్ ఆర్థిక వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చి అధిక వృద్ధిని కలిగియున్నాయి.
- మలేషియా, థాయిలాండ్, సింగపూర్‌లు మార్కెట్ ఆర్థిక వ్యవస్థవైపు పయనించి అధిక వృద్ధితో ముందుకు పోతున్నవి. దీనితో భారత ఆర్థిక వ్యవస్థ ఆలోచించాల్సిన సమయమొచ్చింది.

### 3. ప్రభుత్వ సంస్థల అసమర్థత :

ప్రభుత్వరంగ సంస్థలలో అసమర్థ యాజమాన్యం, వారి ఉత్పాదకతతో సంబంధం లేకుండా జీతాలివ్వడం, ఉద్యోగులలో పని సంస్కృతి కొరవడటం వలన ప్రభుత్వ సంస్థలు ఎక్కువగా నష్టాలలో నడిచేవి.

### 4. ద్రవ్యోల్బణం :

**1990-91** లో ద్రవ్యోల్బణం రెండంకెల సంఖ్య సుమారు **17%** కు చేరుకుంది.

### 5. కోశలోటు :


అంతర్గత రుణాలు పెరుగుట, ప్రణాళికేతర వ్యయం, వడ్డీ చెల్లింపులు పెరగడం, మరోవైపు పన్ను రాబడి వ్యయం పెరిగినంత వేగంగా పెరగకపోవడం వలన **కోశలోటు** ఏర్పడింది. **1991** నాటికి కోశలోటు **6.6%** కి చేరింది.

### 6. BOPలో సంక్షోభం :

- కోశలోటును భర్తీచేసుకొనేందుకు విదేశాల నుండి అధికంగా రుణాలు స్వీకరించడం, దిగుమతులు భారీగా పెరగడం, దానికనుగుణంగా ఎగుమతులు పెరగకపోవడం వలన **BOP** నందు సంక్షోభం ఏర్పడింది.
- విదేశీ మారకపు నిల్వలు **15 రోజుల** దిగుమతులకు కూడా సరిపడగా లేవు.
- **1991** లో భారత విదేశీ మారక నిల్వలు **5.8 B$.**
- **1991** నాటికి ఎగుమతి అర్జనలో 30% రుణసేవలకై పోతుంది.
- **1991** ఆర్థిక సంక్షోభానికి ప్రధాన కారణం BOPలో ఏర్పడిన సంక్షోభమే.
- **1990** లో గల్ఫ్ సంక్షోభం కూడా మన **BOP** పై ప్రతికూల ప్రభావం చూపింది.
- **IMF** ఇచ్చిన సలహామేరకు, **మన్మోహన్‌సింగ్ (FM), P.V. నరసింహారావు (PM)** Combination లో ఆర్థికసంస్కరణలను తీసుకువచ్చారు.

LIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. PH : 89850 95599

## ✣ లక్ష్యాలు :



- కోశలోటును తగ్గించుట.
- ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రైవేటు రంగానికి అప్పగించుట.
- పారిశ్రామిక లైసెన్సుల ఎత్తివేత.
- విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించుట.
- విదేశీ వ్యాపారంలో **Tarriff** లు, **Quota** ల ఎత్తివేత మొదలగునవి.

## ✣ 1991 నాటికి భారత ఆర్థిక వ్యవస్థలో కనబడే లక్షణాలు :

1) దిగుమతులపై ఆంక్షలు
2) లైసెన్సింగ్ విధానం
3) ప్రభుత్వరంగ ఆధిపత్యంలో ఎక్కువ పరిశ్రమలు ఉండటం.
4) MNCS పై ఆంక్షలు
5) Stock Exchange పై ప్రభుత్వ నియంత్రణ
6) బాంకులపై ప్రభుత్వ నియంత్రణ
7) అధిక పన్నులు
8) MRTP ఆంక్షలు

## ✣ కారణాలు :

1) పారిశ్రామిక రంగం ఖాయిలాపడటం.
2) ఎగుమతులు తగ్గుట, దిగుమతులు అధికమగుట.
3) పెట్టుబడుల కొరత, అధిక నిరుద్యోగం.
4) బ్యాంకింగ్ స్టాక్ మార్కెట్లలో సంక్షోభం.
5) ముడి చమురు ధర పెరగటం.
6) ఉత్పత్తి, ఉత్పాదకత తక్కువగా నమోదు కావటం.
7) **R.B.I.** వద్ద విదేశీ మారక నిల్వలు కేవలం **1.2 మిలియన్ డాలర్లు** మాత్రమే కలవు.

- ఈ కారణాల చేతనే అధికారంలోకి వచ్చిన **పి.వి. నరసింహారావు 1991** లో **LPG నమూనా** పేరుతో నూతన సంస్కరణలను ప్రారంభించాడు. ఈ నూతన ఆర్థిక సంస్కరణలనే **రావు - సింగ్ నమూనా** అంటారు.

☛ **గమనిక :** 1) L అనగా Liberalisation - **సరళీకరణ**
2) P అనగా Privatisation - **ప్రైవేటీకరణ**
3) G అనగా Globalisation - **ప్రపంచీకరణ**

## ❖ 1991 - ఆర్థిక సంస్కరణలలో భాగాలు :

- మొదట సరళీకృత ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టినవారు : **రాజీవ్‌గాంధీ (1985-86)**
- నూతన ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టినవారు : **పి.వి.నరసింహారావు, మన్మోహన్‌సింగ్ (23 జూలై 1991)**
- సంస్కరణలు ప్రభావం చూపే అంశాలు : **అభివృద్ధి, పేదరికం.**
- సామాజిక అభివృద్ధిలో ఇమిడి ఉండే అంశాలు : **విద్య, వైద్య రంగాలు, సామాజిక పరివర్తన, సామాజిక భద్రత.**

## ✣ రాజీవ్‌గాంధీ కాలంలో ఆర్థిక సంస్కరణలు :



- ఆధునిక భావాలు కలిగిన వ్యక్తి కావడంతో అధికారంలోకి వచ్చిన తరువాత
  1. దిగుమతులను సరళీకరణ
  2. లైసెన్సులను సరళీకరణ
- ఆర్థిక వ్యవస్థలో **ఉత్పాదక సామర్థ్యాన్ని** పెంచాలని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని **రాజీవ్ ప్రభుత్వం** భావించింది.
- **MRTP** పై గల ఆంక్షలను సరళీకరించారు.
- ఇండియాలో ఆర్థిక సంస్కరణలు నాంది పలికింది : **రాజీవ్‌గాంధీ.**
- **1985** లో ప్రైవేటీకరణ ద్వారా ఆధునిక సాంకేతిక విజ్ఞానం ఉపయోగించి, నిర్మితశక్తి సంపూర్ణంగా వినియోగించటం, ఉత్పాదకత పెంచటం ముఖ్య లక్ష్యాలుగా **నూతన ఆర్థిక విధానం** ప్రవేశపెట్టారు.
- **1984** లో ప్రధానమంత్రి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రైవేటు రంగం చేపట్టవలసిన అనేక కార్యకలాపాలు పబ్లిక్ రంగం చేపట్టిందని, పబ్లిక్ రంగాన్ని ప్రైవేటురంగం మొగ్గుచూపని కార్యకలాపాలకు పరిమితం చేయాలని, ప్రైవేటురంగం ప్రాతినిధ్యం పెంచటం వల్ల **ఆర్థికవ్యవస్థ స్వతంత్రంగా వృద్ధి చెందుతుందని** పేర్కొన్నారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89558 95599

- తద్వారా ఉత్పాదకత పెరుగుదల, ఆధునీకరణ మరియు నిర్మితశక్తి పూర్తిస్థాయిలో వినియోగించబడతాయిని ఆశించారు. అయితే **1984** సంస్కరణలు ఆశించిన ఫలితాలనందించలేదు.
- ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడ్డ ఆర్థిక సంక్షోభం కారణంగా **1991** లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రైవేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది.
- పబ్లిక్‌రంగ సంస్థల మూలధనంపై వచ్చే రాబడి రేటు, నిర్మిత శక్తి ఉపయోగితా సామర్థ్యంరేటు తక్కువగా ఉండటం, జాతీయ ఆదాయంలో పొదుపురేటు తగ్గటం, అవసరాన్ని మించి శ్రామిక నియామకాలు అధికార్ల జోక్యం నియంత్రణవల్ల మందకొడిగా కొనసాగుతున్న సంస్థలు, అనుపయుక్తంగా ఉన్న యంత్రసామాగ్రి, మూలధనం వృధా అవటం వంటి అంశాల ఆధారంగా పబ్లిక్‌రంగ సంస్థలు ప్రైవేటీకరించాలని నిశ్చయించామని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ వల్ల ఈ సంస్థల పనితీరు మెరుగుపడి, పోటీతత్వం పెరుగుతుందని భావించారు.

### ✣ నూతన ఆర్థిక విధానం :

- ప్రైవేటు రంగానికి పెద్ద పీటవేసి, ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహించటానికి అనుగుణంగా పన్నులు, లైసెన్సింగ్, విదేశీ వ్యాపార విధానాలలో సంస్కరణలు, నిబంధనలు, నియంత్రణలు తొలగించటం, ప్రభుత్వ పాలనా విధానం సరళీకృతంచేసి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, బహుళ జాతీయ సంస్థలను ఆకర్షించటం వంటి మార్పులు చేపట్టారు.
- ఈ మార్పులు దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులు పెంచి ఆధునికీకరణ ద్వారా గరిష్ట ఆర్థికవృద్ధి, ఉద్యోగితా విస్తరణ సాధించగలమని భావించారు.
- కార్పోరేట్ రంగం, బహుళ జాతీయ సంస్థలు ప్రోత్సహించటానికి అమలుపరచిన నూతన ఆర్థిక విధానంలో గుర్తించతగ్గ అంశాలు లైసెన్సింగు విధానాలను సరళతరం చేయటం, ఏకస్వామ్య సంస్థలకు లైసెన్సులు అమలుపరచే పద్ధతులు మార్పుచేయటం, ప్రభుత్వరంగ సంస్థలు ఉత్పత్తిచేసే వస్తువుల నిర్ణీత ధరలకు ఉత్పత్తి పరిమాణాన్ని సవరించటం.
- ఈ విధానాన్ని అమలు చేయలేకపోయినా ఆశించిన విధంగా ఆర్థికాభివృద్ధికి సంస్కరణలు అవసరమన్న వాస్తవాన్ని గుర్తింపచేశాయి.
- 1984-85 కాలంలో చేపట్టిన సంస్కరణలు ఆశించిన ఫలితాలను అందించలేదు. వాణిజ్య శేషంలోటు తగ్గించటం లక్ష్యం సాధించలేకపోగా ఈ లోటు ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలం 1985-90లో సాలీన సగటున రూ. 5930 కోట్ల నుంచి ఏడవ ప్రణాళికా కాలంలో 1985-90లో రూ. 10,840 కోట్లకు పెరిగింది.
- విదేశాల నుంచి వచ్చే **అదృశ్య ఖాతా రాబడి (Invisible Revenue Account)** రూ. 19,070 కోట్ల నుంచి రూ. 15,890 కోట్లకు తగ్గి వ్యాపార చెల్లింపుల శేషం ఓటు పెరిగింది.
- చెల్లింపుల శేషం సంక్షోభం చక్కదిద్దటానికి ప్రభుత్వం అంతర్జాతీయ విత్త సంస్థలు, ప్రపంచబ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధిని $ 7 బిలియన్ల రుణ సహాయాన్ని అర్థించింది.
- రుణ సహాయం మంజూరు చేయటానికి ఈ సంస్థలు బేషరతుగా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి సంస్కరణలు చేపట్టాలని నిర్దేశించాయి.
- **నూతన ఆర్థిక విధానం 1991 : 1991, జూన్ 23** న అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ స్థూల ఆర్థిక అసమతౌల్యాన్ని చక్కదిద్ది ఆర్థిక స్థిరీకరణ సాధించటానికి అనేక సంస్కరణలు చేపట్టింది.
- ఆర్థిక విధానంలో చేపట్టిన మార్పులు కోల్పోయిన అంతర్గత, అంతర్జాతీయ విశ్వాసం, పునరుద్ధరింపచేసి కార్పోరేటు రంగం, విదేశీ పెట్టుబడులు పెంచుతాయని, ప్రభుత్వ ద్రవ్యంలో స్థిరత్వం ఏర్పడుతుందని భావించారు.
- ద్రవ్య విధానం ద్రవ్యోల్బణ పరిస్థితులను చక్కదిద్ది పెట్టుబడులు ప్రోత్సహించే విధంగా వడ్డీరేటు పెంచారు. దిగుమతులకు చెల్లించటానికి అవసరమైన విదేశీమారక ద్రవ్యం సమకూర్చుకోవటానికి మన ఎగుమతులకు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ పెరిగే విధంగా రూపాయి మారకం విలువ **22%** సవరించి, వాణిజ్య విధానాన్ని సరళీకృతం చేశారు.
- నాటి విత్తమంత్రి **మన్మోహన్‌సింగ్ IMF** కు సమర్పించిన సంస్కరణల మెమొరాండం అంతర్జాతీయ పోటీకి అనుగుణంగా పరిశ్రమలలో ఉత్పత్తి సామర్థ్యం పెంచటం, విదేశీ పెట్టుబడులు ప్రోత్సహించి సాంకేతిక విజ్ఞానాన్ని ఇంకా ఎక్కువగా ఉపయోగించటం, పబ్లిక్‌రంగ సంస్థల నిర్వహణ మెరుగుపరచటానికి ప్రవేశపెట్టే సంస్కరణల వంటి చర్యలవల్ల ఆర్థికవ్యవస్థ చైతన్యవంతమవుతుందని భావించారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 83830 95599

❁ **నూతన ఆర్థిక విధానం లక్ష్యాలు :**

1) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించటం.
2) పేదరికపు రేఖ దిగువ ఉన్న జనాభాను తగ్గించటం.
3) వెనుకబడిన, అభివృద్ధి చెందిన ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు తగ్గించి ప్రాంతీయ సమానత్వం సాధించటం.
4) ఆర్థికవృద్ధి రేటు పెంచటం.
5) సంపూర్ణ ఉద్యోగిత సాధించటానికి ఉపాధి విస్తరణ



## ✣ P.V. నరసింహారావు ఆధ్వర్యంలో ప్రారంభించబడిన సంస్కరణలు :

❁ 1980వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ నూతన ఆర్థిక సంస్కరణలు, సరియైన ఫలితాలు ఇవ్వలేదు. వ్యాపార సమతౌల్యంలో లోటు పెరిగెను.

❁ సేవల వ్యాపారంలో కూడా మిగులు తగ్గినది. దీనివలన BOPలో సంక్షోభం పెరిగినది. ఈ సంక్షోభాన్ని తగ్గించుకోవడానికి సుమారు 7 బిలియన్లు అవసరమైనాయి.

❁ ఈ 7 బిలియన్ల కోసం IMF ని, IBRD లను రుణం కోరెను. అవి భారత ఆర్థికవ్యవస్థలో లోపాలను తొలగించమని సలహా ఇచ్చెను. మన్మోహన్‌సింగ్ IMF కి ఒక నివేదిక సమర్పించారు. ఆ నివేదికలో ఆర్థికవ్యవస్థలో సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, పారిశ్రామిక రంగంలో అంతర్జాతీయ వ్యాపారంలో పోటీని పెంచడానికి, విదేశీ పెట్టుబడులు మూలధనాన్ని ఉపయోగించు కోవడానికి, ప్రభుత్వరంగ సామర్థ్యాన్ని పెంచేందుకు, ఆధునికీకరణకు చర్యలను తీసుకుంటామని నివేదించెను.

❁ **1980-81** లో కోశలోటు **5.1%, 1990-91** లో కోశలోటు **7.8%** కి చేరడంతో ఈ లోటుని సర్దుబాటు చేయడం కోసం రుణం తీసుకోవాల్సి వచ్చింది.

## ✣ రుణం :

❁ **1980-81** లో రుణశాతం : దేశ GDP లో **30%**

❁ **1990-91** లో రుణశాతం : దేశ GDP లో **50%**

## ✣ విదేశీ రుణం :

❁ **1980-81** లో విదేశీ రుణ శాతం : **12%**

❁ **1990-91** లో విదేశీ రుణ శాతం : **23%**

## ✣ ద్రవ్యోల్బణం :

❁ **1990-91** లో ద్రవోల్బణ రేటు : **10%.**

❁ **1980-81** లో ద్రవ్యోల్బణ రేటు : **6.7%**

❁ ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో గల్ఫ్ సంక్షోభం ఏర్పడినది. దీనితో ముడిచమురు ధరలు పెరిగాయి.

❁ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు రకాలుగా పిలుస్తారు.

1) స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు (Macro Economic Stabilisation Measures), స్వల్పకాలిక చర్యలు (Demand Management)
2) నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు (Structural Adjustment Policy) దీర్ఘకాలిక చర్య సప్లయివైపు చర్యలు అని పిలుస్తారు.

## ✣ స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు :

❁ ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించినవి.

**ఎ) ద్రవ్యోల్బణాన్ని తగ్గించుట :** ద్రవ్య సప్లయిని తగ్గించుట ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రయత్నం చేసెను. **1990** నాటికి **10%** **1996** నాటికి **5%** కి చేరింది.

**బి) కోశపరమైన సరుబాటు చర్యలు :** పన్ను రాబడిని పెంచేందుకు, **1991** లో **రాజా చెల్లయ్య కమిటీ** నియమించారు.

❁ ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు **2000** లో **గీతాకృష్ణన్ కమీషన్** నియమించారు.

❁ పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలగు వాటిపై usercharge లను విధించెను. (2016-17) బడ్జెట్‌లో కోశలోటు, **3.5%** ఉండగలదని అంచనా వేసెను) కోశలోటు తగ్గించేందుకు **2003** లో **FRBM** చట్టాన్ని ప్రవేశపెట్టెను.

**సి) BOP లో సర్దుబాట్లు :** BOP లో లోటును తగ్గించేందుకు రూపాయి మూల్యహీనీకరణ (Devaluation) చేసెను.

❁ **1992-93** లో LERMS ప్రవేశపెట్టెను. (Liberised Exchange Rate Management System) ఫలితంగా 1991 మార్చిలో 2.2 B$ గా ఉన్న విదేశీ మారకద్రవ్యం 350 B$ లుకు పైగా చేరినవి.

KEMI CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD, Ph: 8985095599

### ✣ నిర్మాణాత్మక సర్దుబాటు తీర్మానం (Structural Adjustment Policy):

- దీనిలో భాగంగా **డా. మన్మోహన్‌సింగ్ గారు** LPG (Liberalisation Privatisation, Globalisation) ని ప్రవేశపెట్టెను.

## ❖ సంస్కరణల ముఖ్య అంశాలు:

### ✣ కోశ విధానం:

- నూతన ఆర్థిక విధానంలో **12.5%** గా ఉన్న ప్రభుత్వ ద్రవ్యలోటును **1990** దశాబ్ద మధ్యానికి **4%** కి తగ్గించటం లక్ష్యంగా **పబ్లిక్ వ్యయాన్ని** నియంత్రించటం, కేంద్ర రాష్ట్ర **ప్రభుత్వాల వ్యయాలు** అదుపుచేయటం, ప్రభుత్వం ఇచ్చే వివిధ **సబ్సిడీలు** తగ్గించడం వంటి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.
- ప్రభుత్వ ఆదాయంలో పన్నులు, ఇతర రాబడులు పెంచడటంతోపాటు ప్రభుత్వం నిర్ణయించే ప్రాతినిధ్యం గల వస్తువుల సాపేక్ష ధరలు మార్కెట్ డిమాండ్, సప్లయ్‌కి అనుగుణంగా మార్పుచేయాలని ప్రభుత్వ రాబడి, వ్యయంలో చేపట్టే పై సంస్కరణలు ప్రభుత్వ విత్త నిర్వహణ సమర్థత పెంచి లోటు తగ్గించగలదని భావించారు.
- కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలతో పోలిస్తే రాష్ట్ర సంస్థలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. రాష్ట్ర సంస్థలలో **విద్యుత్తు బోర్డు, రోడ్డు రవాణా సంస్థల** పనితీరు మెరుగుపరచటం, కేంద్ర సంస్థలకు బడ్జెట్ సహాయం తగ్గించటం వంటి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.
- ఈ చర్యలు ప్రభుత్వరంగ సంస్థల సామర్థ్యం, లాభార్ధన మెరుగుపరుస్తుందని ఆశించారు.

### ✣ ద్రవ్య విధానం:

- ద్రవ్యోల్బణం, వ్యాపార చెల్లింపులలోటు తగ్గించే విధంగా **పరిమిత పరపతి విధానం** అమలుచేయాలని నిర్ణయించారు.

### ✣ ధరల విధానం:

- బడ్జెట్ సబ్సిడీలు తగ్గించటం, ధరల నిర్మాణం అనుకూలంగా (Price Flexibility) మలచుకోవటానికి ప్రాతినిధ్యం గల వస్తువుల అధికారిక ధరలు పెంచాలని నిర్ణయించారు.
- **పెట్రోలియమ్ ఉత్పత్తులు, ఎరువులు, బస్సులు, రైల్వేల ఛార్జీలు, చక్కెర, వ్యవసాయ ఉత్పత్తుల** ధరలు పెంచటం వల్ల సబ్సిడీల భారం తగ్గి ప్రభుత్వం వ్యయంలోటు తగ్గుతుంది.
- ప్రభుత్వ రంగ సంస్థలకు మార్కెట్ పోకడలకు అనుగుణంగా **ధరల విధానం** అమలుపరచటానికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

### ✣ విదేశీ విధానం:

- దిగుమతులను అదుపుచేయటం ద్వారా దిగుమతుల స్థిరీకరణ సాధించి విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం లోటును జాతీయాదాయంలో **2%** కి తగ్గించాలని నిర్ణయించారు.

## ❖ సాంఘిక విధానం:

- సంక్షోభ పరిస్థితులు, నూల ఆర్థిక అసమతాల్యం చక్కదిద్దటానికి చేపట్టే మార్పులవల్ల ప్రజలు ఇబ్బందులు పడవలసి వస్తుందని గుర్తించి ఈ మార్పులు వారి ఆమోదయోగ్యంగా ఉండేవిధంగా సంస్కరణలకు **మానవతా కోణాన్ని జోడించాలని** నిశ్చయించారు.
- ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయటానికి చేపట్టే ఈ సంస్కరణలకు **పేదరిక నిర్మూలనా లక్ష్యం** జోడించారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సప్లయ్, ప్రాథమిక విద్య, ఉపాంత సన్నకారు రైతుల సహాయ పథకాలు **స్త్రీ శిశు సంక్షేమ కార్యక్రమాలు, షెడ్యూల్డు తెగలు, కులాలు, బడుగువర్గాల ప్రజల సంక్షేమానికి ప్రత్యేక ఉపాధి పథకాలు, అవస్థాపనాభివృద్ధికి** ప్రభుత్వ వ్యయంలో కేటాయింపులు పెంచాలని నిర్ణయించారు.

## ❖ పారిశ్రామిక సంస్కరణలు:

➙ నియంత్రిత వ్యవస్థ భారీ పెట్టుబడులు, వ్యవస్థాపన, పరిశ్రమల విస్తరణపై ఆంక్షలు విధిస్తూ పారిశ్రామిక అభివృద్ధిని కుంటుపరుస్తోందని భావించి **1991 పారిశ్రామిక విధాన తీర్మానం** ఈ కింది అంశాలు పొందుపరిచింది.

1) దేశరక్షణ, పర్యావరణం, భారీ దిగుమతులపై ఆధారపడే **15** పరిశ్రమలకు మాత్రం లైసెన్సింగ్ విధానం కొనసాగిస్తూ మిగిలిన పరిశ్రమలకు లైసెన్సింగ్ విధానం రద్దుచేయటం. ఈ మార్పువల్ల పరిశ్రమల స్థాపన, ఉత్పత్తి పరిమాణం విస్తరణకు లైసెన్సులు పొందనవసరంలేదు.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph: 89850 95599

2) ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, అభివృద్ధిలో విధించే నియంత్రణలు భారీ పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి నూతన పారిశ్రామిక విధాన తీర్మానం ఈ నియంత్రణ తొలగించింది. నూతన పరిశ్రమల స్థాపన, విస్తరణ, వైవిధ్యం గల వస్తువులను ఉత్పత్తి చేయటం వంటి అంశాలలో **భారీ పరిశ్రమలు, పారిశ్రామిక కుటుంబాలు లైసెన్సులు** పొందనవసరంలేదు.

3) మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితంచేసి, ఇతర పరిశ్రమలలో **ప్రైవేటు పెట్టుబడులు** ప్రోత్సహించటం.

## మొదటితరం సంస్కరణలు

### ఎ) సరళీకృత విధాన సంస్కరణలు :

1. **లైసెన్సింగ్ ఉపసంహరణ :** మొదటి **18 పరిశ్రమలకు** తప్ప మిగిలిన అన్ని పరిశ్రమలకు లైసెన్సులు అవసరం లేదు. క్రమంగా ఐదింటికి తగ్గింపు.

   ఎ) దేశ రక్షణ  సి) పారిశ్రామిక పేలుడు పదార్థాలు

   బి) ప్రమాదకర రసాయనాలు  డి) పొగాకు పదార్థాలు  ఇ) మత్తు పానీయాలు.

2. ఏకస్వామ్య నియంత్రణ చట్టం పరిధిలోకి వచ్చిన పరిశ్రమల గరిష్టపరిమితి **రూ.100 కోట్ల** నుండి తగ్గించారు.
   - MRTP(Mono Restrictice Trade Practice Act) చేయబడిన సంవత్సరం : **1969**
   - MRTP కి సిఫార్సుచేసిన కమిటీ : **శ్రీ మహలనోబిస్** (ఏకస్వామ్య పరిశీలన కమిటీ అధ్యక్షుడు)
   - MRTP రద్దు చేసిన సంవత్సరం : **1999**
   - MRTP స్థానంలో కొత్తగా నియమించబడిన చట్టం :**CCI (Competitive Commission of India)**
   - **CCI** ని ఏర్పాటుచేసిన సంవత్సరం : **2002**
   - **CCI** ని సిఫార్సుచేసిన కమిటీ : **ఎస్.వి.ఎస్. రాఘవన్ కమిటీ**
   - **CCI ప్రకారం :** 1) ఆరోగ్యకరమైన పోటీని పెంచడం.
     2) పోటీవలన కలిగే దుష్ప్రభావాలను తొలగించుట.
     3) శీఘ్రతర వృద్ధికి, సమ్మిళిత వృద్ధికి తోడ్పడం.

3. **ఫెరా (FERA) ను తొలగింపు :**
   - FERA అనగా **విదేశీమారక ద్రవ్య నియంత్రణ చట్టం** (Foreign Exchange Regulating Act).
   - FERA ను ప్రతిపాదించిన కమిటీ : **శ్రీదత్ కమిటీ**
   - FERA ను రద్దు చేసిన సంవత్సరం : **2000**
   - FERA ఉల్లంఘన నేరానికి గల పేరు : **హవాలా.** ఇది ఒక క్రిమినల్ నేరం.
   - FERA స్థానంలో అమలులోనికి వచ్చిన నూతన చట్టం : **FEMA (జూన్ 1వ 2000)**
   - FEMA అనగా : **Foreign Exchange Management Act**
   - FEMA ఉల్లంఘన నేరానికి గల పేరు : **మనీలాండరింగ్.** ఇది ఒక సివిల్ నేరం.

### ఫెమా (FEMA) అంశాలు :

ఎ) దేశానికంతటికీ వర్తిస్తుంది.

బి) దేశం బయట సంస్థలకు, కార్యాలయాలకు, ఏజెన్సీలకు భారతీయుల యాజమాన్య నియంత్రణలో వుండే వాటికి వర్తిస్తుంది.

సి) ఏ భారతీయుడైన సంస్థలను ఇతర దేశాలలో ఏర్పాటు చేసుకోవచ్చు.

డి) ఏ విదేశీస్తుడయిన సంస్థలను మన దేశంలో ఏర్పాటు చేయవచ్చు.

ఇ) కానీ నియమ నిబంధనలకు లోబడి ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

☛ **గమనిక :** మనీలాండరింగ్ చట్టం చేయబడిన సంవత్సరం : **1999**

4. బ్రాడ్ బ్యాండింగ్ లైసెన్సింగ్ విధానం ప్రవేశపెట్టబడినది.

➳ దీని ప్రకారం ఒక బ్రాండ్‌లో ఉత్పత్తులుచేస్తే అదే బ్రాండ్‌లో రకరకాల వస్తువుల చేసుకొనడానికి లైసెన్సులు పొందనవసరం లేదు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

## ❖ ప్రపంచీకరణ చర్యలు :

1. **1991** లో రూపాయి విలువను **21 శాతం** తగ్గించారు. తదుపరి **1994** లో **27 శాతం** తగ్గించారు.
2. **కరెన్సీ కన్వర్ట్‌బిలిటీ అనుమతి :**
   - పాక్షిక మార్పిడికి అనుమతిని చేపట్టిన సంవత్సరం : **1992-93**
   - 1992 పూర్వం 100 శాతం కరెన్సీని అధికారిక రేటు ప్రకారమే మార్చుకోవాలి.
   - 1992-93 నుండి 60% మార్కెట్ రేటు ప్రకారం, 1992-93 నుండి 40% అధికారపు రేటు ప్రకారం అనుమతించారు.
   - పూర్ణ మార్పిడికి అనుమతి : **19.08.1994** అనగా **100 శాతం** మార్కెట్ రేటు ప్రకారం కరెన్సీని ఇతర కరెన్సీలలోనికి మార్చుకొనవచ్చును.

## ✤ మూలధన ఖాతాలు మార్పిడి :


ఎస్.ఎస్. తారాపూర్

- దీనిని పరిశీలించడానికి భారత ప్రభుత్వం. **1997** లో **ఎస్.ఎస్.తారాపూర్** అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది.
- రెండవ కమిటీ కూడ **ఎస్.ఎస్. తారాపూర్** అధ్యక్షతన **2006** లో ఏర్పాటయినది - **ద్రవ్యలోటు, ద్రవ్యోల్బణము రెవెన్యూలోటు, విదేశీమారక చెల్లింపుల లోటు** పరిమితంగా ఉండటానికి **2007** లో అనుమతించవచ్చునని సూచించినది.

## సి) బ్యాంకింగ్ సంస్కరణలు :

- ఇంతవరకు RBI పరపతి నియంత్రణలో పరిమాణాత్మక సాధనాలుగా
  1) బ్యాంక్ రేటు (BR)
  2) చట్టబద్ధ ద్రవ్యత్వ నిష్పత్తి (SLR)
  3) నగదు నిల్వల నిష్పత్తి (CRR)
  4) బహిరంగ మార్కెట్ వ్యవహారాలు మాత్రమే వుండేవి.
- ఆర్థిక సంస్కరణలో భాగంగా క్రింది రేట్లు ప్రవేశపెట్టారు.

### 1. రెపో రేటు :

- RBI వద్ద షెడ్యూల్డ్ బ్యాంకులు తీసుకొనే అల్పకాలిక రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటు.
- 1992 లో ప్రవేశపెట్టారు.

☛ **గమనిక :** ప్రస్తుతం రెపో రేటు : 6.25% (4-10-2016)

### 2. రివర్స్ రెపోరేటు :

- షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు తమ వద్దనున్న విస్తృత నిధులను ఆర్‌బీఐ వద్ద డిపాజిట్‌గా వుంచడం వలన ఆరీబీఐ బ్యాంకులకు చెల్లించే రేటు.
- దీని ప్రవేశపెట్టిన సంవత్సరం : **1996**

☛ **గమనిక :** 1) ప్రస్తుతం రివర్స్ రెపో రేటు : **5.75%**
2) ప్రస్తుతం గల CRR రేటు : **4% (9-2-2013)**
3) ప్రస్తుతం గల SLR రేటు : **20.75% (4-10-2016)**
4) ప్రస్తుతం గల మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటి (MSF) : **6.75% (4-10-2016)**

### 3. నరసింహం కమిటీ సిఫార్సులతో అమలైన సంస్కరణలు :

- 1991 లోను, 1998 లోను నరసింహం కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం క్రింది బ్యాంకింగ్ సంస్కరణలను ప్రవేశపెట్టినది.
  ఎ) SLR ను 38.5% నుండి 21.5% తగ్గించింది. (ప్రస్తుతం 20.75% (4-10-2016))
  బి) CRR ను 15% నుండి 4 శాతానికి తగ్గించారు. ప్రస్తుతం 4% కొనసాగుతుంది.
  సి) మూలధన పర్యాప్త నిష్పత్తి (CAR) అనగా బ్యాంకులు తమ ఆస్థిలో కనీసం 8% నుండి 10% వరకు ఖాతాదారుల భద్రత కోసం మూలధన నిధులుగా వుంచుకోవాలి. (ప్రస్తుతం 12% (జూలై 27, 2010))
  డి) కనీసం 20% మూలధనాన్ని షేర్లు, బాండ్లు విక్రయంలో సమకూర్చుకొనే స్వేచ్ఛ బ్యాంకులకు యివ్వబడింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 99850 95353

ఇ) 20% విదేశీ పెట్టుబడులు, 40% NRI నిధులతో కొత్త ప్రైవేటు బ్యాంకులను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించారు.

ఎఫ్) మూడు జిల్లాల పరిధిలో (LAB) లోకల్ ఏరియా బ్యాంకులు ప్రైవేటురంగంలో ఏర్పాటుకు అవకాశం **1996-97** నుండి కల్పించారు.

జి) 1993 లో రుణ వసూలు చట్టం తెచ్చి **ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటుకు** అవకాశం.

1) కోల్‌కతా 2) జైపూర్ 3) అహ్మదాబాద్ 4) బెంగళూరు 5) ఢిల్లీ 6) చెన్నైలలో ఏర్పడ్డాయి

హెచ్) బొంబాయి (ముంబయ్) పట్టణంలో **అప్పిలేట్ ట్రిబ్యునల్** ఏర్పాటుచేశారు.

ఐ) వైవిధ్య బ్యాంకింగ్ వ్యవస్థకు అవకాశం కల్పించారు.

1) సామాజిక బ్యాంకింగ్, 2) మర్చెంట్ బ్యాంకింగ్, 3) మ్యూచువల్ ఫండ్స్, 4) రిటైల్ బ్యాంకింగ్

5) ఇంటర్నెట్ బ్యాంకింగ్, 6) మ్యూచువల్ నిధులు, 7) వెంచర్ క్యాపిటల్ నిధులు, 8) ఏటీఎంల ఏర్పాటు

➳ **1995** లో **అంబుడ్స్‌మెన్ కేంద్రాల ఏర్పాటు** - ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించడానికి - **1995** లో **11 కేంద్రాలు**, **2015** నాటికి **15** కు పెరిగినవి.

| అవి | | | | | |
|---|---|---|---|---|---|
| | 1) అహ్మదాబాద్ | 2) బెంగళూరు | 3) భోపాల్ | 4) భువనేశ్వర్ | 5) చండీఘర్ |
| | 6) చెన్నై | 7) గౌహతి | 8) హైదరాబాద్ | 9) జైపూర్ | 10) కాన్పూర్ |
| | 11) కోల్‌కతా | 12) ముంబాయి | 13) న్యూఢిల్లీ | 14) పాట్నా | 15) తిరువనంతపురం |

## ❖ పన్నుల సంస్కరణలు :

1. **రాజా చెల్లయ్య కమిటీ సిఫార్సుల** తో **1991** నుండి విలువ ఆధారితపన్ను (VAT) విధానం **ఎక్సైజ్ సుంకం** మదింపులో భాగంగా ప్రవేశపెట్టారు.

☛ **గమనిక :** 1) VAT ను మొట్టమొదటి సారిగా అమలుపరచిన రాష్ట్రం : **హర్యానా (2 ఏప్రిల్, 2003)**

2) పన్నుల సంస్కరణలలో భాగంగా **2017 ఏప్రిల్ 1** నుంచి అమలు చేయబోతున్న కొత్త విధానం : **GST (Goods and Services Tax)** (122వ రాజ్యాంగ సవరణ)

2. **1994** లో సేవాపన్ను (సర్వీస్ ట్యాక్స్) ను ప్రవేశపెట్టారు. మొదట 3 సేవలలో సర్వీస్‌టాక్స్‌ను ప్రవేశపెట్టారు.
**1) టెలిఫోన్ 2) స్టాక్ బ్రోకర్ 3) బీమా** (ప్రస్తుతం **119** సేవలకు విస్తరించారు).

☛ **గమనిక :** 1) 1994 లో సేవాపన్నును ప్రవేశపెట్టమని సిఫార్సు చేసిన కమిటీ : **శ్రీ రస్తోగి కమిటీ**

2) 2015 నవంబర్ నుండి సేవాపన్నుపై 0.5% స్వచ్ఛభారత్ సెస్‌ను, 2016 జూన్1నుంచి జి.ఎస్.టి అమలు అయ్యేలోగా మరో 0.5% కృషికణ్యాళ్ యోజన సెస్‌తో కలిపి సేవాపన్నును 15%గా మార్చారు.

3. **1996** సంవత్సర **బడ్జెట్** నుండి **కనీస ప్రత్యామ్నాయ పన్ను** (Minimum Alternative Tax - MAT) ను **'0'** కార్పోరేషన్ పన్ను చెల్లింపు పరిధిలో ఉన్న వారిపై విధించారు.
4. **2000-01** బడ్జెట్‌లో మోడ్‌వ్యాట్‌ను **సెంట్రల్ వాల్యూ యాడెడ్ ట్యాక్స్** (CENVAT) గా మార్చి ఒకే పన్నులో ప్రవేశపెట్టారు.
5. **మూలధన మార్కెట్ సంస్కరణలు :** 1993లో **శ్రీ మల్హోత్రా కమిటీ** సిఫార్సులతో బీమారంగాన్ని ప్రవైటీకరించారు.
2000 సంవత్సరంలో IRDA (Insurance Regulatory Development Authority) ని ఏర్పాటుచేసి, బీమారంగం పర్యవేక్షణకు తెచ్చారు. బీమా రంగంలో 26 శాతం MDI ని అనుమతించారు. (ప్రస్తుతం దీనిని 49 శాతంకి పెంచారు.)
6. **సంస్కరణలు - ఆర్థికవృద్ధి :** సంస్కరణలు ప్రవేశపెట్టిన మొదటి రెండు సంవత్సరాలు 1991-93 లో చేసిన కృషి వలన 1993-97 సంవత్సరాలలో జాతీయ ఆదాయ వృద్ధిరేటు 7% నికి పెరిగింది.

☛ **గమనిక :**

| | | |
|---|---|---|
| 1) 1980-90 దశాబ్దంలో GDP వృద్ధిరేటు | : | **5.2%** |
| 2) 1991-2001 దశాబ్దంలో GDP వృద్ధిరేటు | : | **5.8%** |
| 3) 2001-2004 సంవత్సరాలలో GDP వృద్ధిరేటు | : | **6%** |
| 4) 2004-2013 దశాబ్దంలో GDP వృద్ధిరేటు | : | **7.9%** |

7. **పేదరిక నిర్మూలన :** సంస్కరణలు ముఖ్య ఉద్దేశ్యం అయిన : **పేదరిక నిర్మూలన.**

❁ 41వ Indian Society of Labour Economics లో మాజీ ప్రణాళికా సంఘం సభ్యులు S.P. Gupta 1982-83, 1990-94 మధ్యకాలంలో జాతీయ ఆదాయ వృద్ధిరేటు **5.6%**గా ఉండి పేదరికం **3.1%**నికి తగ్గిందని, 1990-91, 1997-98 సంవత్సరాలలో జాతీయ ఆదాయ వృద్ధిరేటు 5.7% కంటే ఎక్కువగా ఉన్నా పేదరికం కేవలం 1% తగ్గడాన్ని గుర్తించి, సంస్కరణల ఫలాలు కేవలం ధనిక ఆదాయ వర్గాలకు మాత్రమే లబ్ధి చేకూర్చి పేదరికాన్ని తగ్గించడంలో విఫలమయ్యాయని అభిప్రాయపడెను.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 09880 95599

❁ సంస్కరణల తరువాత కాలంలో పేదరికం తగ్గింపు అనే అంశాన్ని ఆధారంగా చేసుకొని **దా॥ గౌరవదత్** మూడు సూచీలను ప్రవేశపెట్టి ఈ పేదరికాన్ని లెక్కించారు.

☛ **గమనిక :** Poverty Gap అనే పదాన్ని మొదటిసారిగా ఉపయోగించినవారు : **గౌరవదత్ మరియు రావల్లియన్**

**సూచీలు :**

1) తలల లెక్కింపు సూచీ సంఖ్య (Head Count Index)
2) పేదరికపు వ్యత్యాసం (Poverty Gap)
3) స్క్వేర్డ్ పేదరిక వ్యత్యాసం (Squared Poverty Gap)





➵ **పరిశోధన అంశాలు :**


1) **1980** మధ్యకాలానికి ప్రజల జీవన ప్రమాణాలలో వ్యత్యాసాలు ప్రస్ఫుటమయ్యాయి. **1973-74, 1986-87** మధ్యకాలంలో గ్రామీణ, పట్టణ పేదరికం గణనీయంగా తగ్గింది.
2) గ్రామీణ పేదరికం అంచనాలు **1991** లో **తలల లెక్కింపు సూచీ సంఖ్య (Head Count Index) 2.7%** గా, పేదరికపు వ్యత్యాసం **4.5%** గా, **స్క్వేర్డ్ పేదరికపు వ్యత్యాసం (Squared Poverty Gap) 5.9%** గా ఉన్నాయి. తరువాత కాలంలో ఎలాంటి మార్పులేకుండా శూన్యానికి సమానంగా ఉన్నాయి.
3) పట్టణ ప్రాంతాలతో పేదరికం **1990** దశాబ్దం మధ్యకాలం వరకు లెక్కింపు ప్రకారం **2.2%** పేదరికపు వ్యత్యాసంతో **2.8%**, స్క్వేర్డ్ పేదరికపు వ్యత్యాసంతో **3.1%** తగ్గింది. పేదరికం అంచనాకు ఉపయోగించిన పై మూడు నిష్పత్తులు సంస్కరణల తరువాత కాలంలో అదే రేటులో తగ్గాయి.
4) సంస్కరణల ఫలాలు పట్టణ ప్రాంతాలకు చెందటం వలన **పట్టణ పేదరికం గణనీయంగా** తగ్గింది. సంస్కరణల ప్రభావం గ్రామీణ ప్రాంతాలకు విస్తరించకపోవడం వల్ల గ్రామీణ పేదరికంలో ఎలాంటి మార్పులేదు.

❁ ఆర్థిక సంస్కరణల వల్ల అల్పాదాయ వర్గాల జాతీయాదాయంలో చెప్పుకోదగ్గ పెరుగుదల లేదు. ధనికాదాయ వర్గాలకు చేకూరి వృద్ధి ఫలాలు గ్రామీణ పేదల వరకు చేరటం లేదు.

❁ **జగదీష్ భగవతి, టి.ఎన్.శ్రీనివాసన్, దీపక్‌లాల్ (Jagadish Bhagawathi, TN. Srinivasan, Deepaklal)** వంటి **అర్థశాస్త్రవేత్తలు 1991 ఆర్థిక సంస్కరణలు** పేదరికాన్ని తగ్గించాయని పేర్కొన్నారు.


*జగదీష్ భగవతి*


*టి.ఎన్.శ్రీనివాసన్*


*దీపక్‌లాల్*

❁ **ఎన్.పి.గుప్తా, టెండూల్కర్, సుందరం** పేదరికంపై జరిపిన పరిశోధనలు సంస్కరణల వల్ల పట్టణ ప్రాంతాలలో పేదరికం స్వల్పంగా తగ్గినా, గ్రామీణ పేదరికం, మొత్తం దేశంలో పేదరికం పెరిగిందని తెలిపారు.

❁ **NSSO 61వ రౌండు 2004-05** సంవత్సరంలో (Uniform Recall Period (URP), Mixed Recall Period (RMP)) ను ఉపయోగించి పేదరికపు రేఖ దిగువ జనాభాను లెక్కించింది.

❁ **URP** పద్ధతి అంచనాల ప్రకారం :
1) పేదరికపు రేఖ దిగువన గల జనాభా : **1993-94** లో **36%**
2) పేదరికపు రేఖ దిగువన గల జనాభా : **2009-10** లో **27.5%** (తగ్గింది).

❁ **MRP** పద్ధతి అంచనాల ప్రకారం :
1) పేదరికపు రేఖ దిగువ జనాభా : 1999-2000 లో 26.1%
2) పేదరికపు రేఖ దిగువ జనాభా : 2004-05 లో 21.8% (తగ్గింది)

☛ **గమనిక :** **2011-2012** లో భారతదేశంలో పేదరికం : **21.9%** (గ్రామాలలో **25.7%**, పట్టణాలలో **13.7%** పేదవారున్నారు). **గౌరవదత్ రావల్లియన్**

➵ ప్రపంచ బ్యాంక్ అంచనాలు **2011-12** లో ఇండియాలో పేదరిక శాతం : **12.4%** **(అమెరికా డాలర్ ప్రామాణికంగా)**

**8. ఉపాధి కల్పన :**

➵ సంస్కరణలు జాతీయాదాయం వృద్ధిరేటును పెంచినా పేదరిక నిర్మూలనకు తోడ్పడలేదు. మనదేశంలో **పేదరికం, నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగితకు** సంబంధించిన అంశాలు.

➵ సంస్కరణలు మూలధన సాంద్రతను ప్రోత్సహించాయి. ఉపాధి అవకాశాలు **1983** లో **3,026** లక్షల నుంచి **1990-91** లో **3,568** లక్షలకు **1997-98** నాటికి **3,929** లక్షలకు విస్తరించాయి.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph: 89859 93599

- **1983-91** సం॥లకు సంఘటిత రంగ ఉద్యోగితా రేటు **1.73%**, అసంఘటిత రంగంలో **2.41%**, సగటున **2.39%**గా ఉంది. ఉపాధి విస్తరణ రేటు జనాభా వృద్ధిరేటుకు సమానంగా ఉంది. ఉపాధి విస్తరణ ఇదే స్థాయిలో కొనసాగితే నిరుద్యోగుల సంఖ్య తగ్గటానికి అవకాశం ఉంది.
- **1990-91, 1997-98** సంఘటిత రంగంలో ఉద్యోగితా వృద్ధిరేటు **0.60%**, అసంఘటిత రంగంలో **1.1%** సగటున **1%** కి తగ్గింది. ఉద్యోగితా వృద్ధిరేటు జాతీయాదాయం వృద్ధి పేదరికం నిర్మూలనకు తోడ్పడుతుందన్న వాదం వాస్తవ దూరమని సూచిస్తోంది.
- ఉద్యోగితావృద్ధి పేదరికం రేటు మధ్య ధనాత్మక సంబంధం ఉంది. **1980** లో జాతీయాదాయం వృద్ధిరేటు తక్కువగా ఉన్నా పేదరికం గణనీయంగా తగ్గింది. **1990** లో ఉద్యోగితా వృద్ధిరేటు తక్కువగా ఉండటంవల్ల **పేదరికం** తగ్గలేదు.

☛ **గమనిక :** 1) NSSO వారి 68వ రౌండ్ ప్రకారం దేశంలో పేదరిక శాతం : **21.9%**
2) రంగరాజన్ కమిటీ (2012) నివేదిక ప్రకారం దేశంలో పేదరిక శాతం : 29.5%

## 9. పేదరికం & నిరుద్యోగిత (Poverty and Unemployment) :

- పేదరికం, జనాభా, ఉద్యోగిత వివరాలు 1983-97 సం॥రాల మధ్య క్రింది విధంగా కలవు.

| వివరాలు | 1983 | 1990-91 | 1997 |
|---|---|---|---|
| పేదరికం దిగువ జనాభా శాతం | 44.48 | 35.11 | 37.23 |
| జనాభా పరిమాణం | 323 | 291 | 349 |
| ఉద్యోగితా వ్యాకోచం | 0.41 | 0.6 | 0.1 |

- NSSO 68వ రౌండ్ (2011-12) ప్రకారం భారతదేశంలో నిరుద్యోగం శాతంలో

| | పురుషులు | స్త్రీలు | మొత్తం |
|---|---|---|---|
| సాధారణ స్థితి నిరుద్యోగితా రేటు | 2.2 | 2.4 | 2.2 |
| వారంవారీ స్థితి నిరుద్యోగితా రేటు | 3.5 | 4.3 | 3.7 |
| రోజువారి స్థితి నిరుద్యోగితా రేటు | 5.3 | 6.7 | 5.6 |

- **1983** తో పోలిస్తే **1990-91** సంవత్సరంలో పేదరికం గణనీయంగా తగ్గింది. **1997** లో పేదరిక రేఖ దిగువ జనాభా **2.12%** పెరిగినా పేదల సంఖ్య **291** మి. నుంచి **349** మి.కు పెరగటం ఆందోళన కలిగిస్తోంది.
- NSSO ప్రస్తుతం ఉన్న రౌండ్ : **74వ రౌండ్ (జూన్ 25-జూలై 13,14 - 2016)**

**National Statistical Commission**

| Name of the Member | Position |
|---|---|
| Dr. Radha Binod Barman | Chairman |
| Dr. Rajiv Mehta | Member |
| Dr. Manoj Panda | Member |

- రాబోయే **15 సంవత్సరాల** లో శ్రామికుల వృద్ధిరేటు **2.4%** గా ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి.
- సంస్కరణలు మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఉపయోగించి మన్నికగల వినియోగ వస్తువులైన **టి.వి., రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండీషనర్, కార్ల ఉత్పత్తిని** పెంచింది.
- శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఉపయోగించి ఉపాధి విస్తరణకు తోడ్పడే సగటు మానవునికి అవసరమైన నిత్యావసర వస్తువుల ఉత్పత్తి విస్తరించలేదు.
- ప్రపంచబ్యాంక్ ఉపాధ్యక్షుడు **జోసఫ్‌స్టిజ్ (Joseph Stigliz)** ప్రపంచబ్యాంక్ విధానాలను విమర్శిస్తూ **సాంఘిక, న్యాయం, సమానత్వం, పేదరికం నిర్మూలన** లక్ష్యాలకు అనుగుణంగా ప్రపంచబ్యాంక్ విధానాలు మారాలని పేర్కొన్నారు.

☛ **గమనిక :** 1) ప్రపంచబ్యాంక్ ప్రస్తుత అధ్యక్షుడు : **Jim Yong Kim (South Korea)** (2019 ఫిబ్రవరి 1న అధ్యక్ష పదవి నుండి వైదొలగనున్నారు)
2) ఈయన తరువాత జిమ్ యాంగ్ కిమ్ స్థానంలో ప్రపంచ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి **(CEO) "క్రిస్టలినా జార్జివా"** తాత్కాలిక అధ్యక్షునిగా **2019, ఫిబ్రవరి 1** న భాద్యతలు స్వీకరించనున్నారు.

## 10. సంఘటిత రంగ శ్రామికులపై ప్రభావం :

- నూతన ఆర్థిక విధానంలో అమలుపరచిన సంస్కరణలు **శ్రామిక సంక్షేమాన్ని** విస్మరించాయి. **1981-90** దశాబ్దంలో పరిశ్రమలలో **402.1 మి.** శ్రామిక దినాలు కోల్పోగా, **1991-2000** లో **230.2 మి.** శ్రామిక దినాలు మాత్రం నష్టమయ్యాయి.

LIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

- ఈ గణంకాలు సంస్కరణల తర్వాత కాలంలో పారిశ్రామిక సంబంధాలు మెరుగయ్యాయని సూచించినా, **లాకౌట్‌ల** వల్ల పరిశ్రమలు మూతపడటం **46.2%** నుంచి **60.2%** నికి, **2001-06** సంవత్సరాలలో **74.5%** కి పెరిగింది.
- లాకౌట్‌ల వల్ల నష్టమైన శ్రామిక దినాలు శ్రామికుల పోరాటం వల్ల కాకుండా వ్యవస్థాపకుల నిర్లక్ష్యం వలన జరిగింది.
- ప్రైవేటీకరణకు భయపడి **శ్రామికులు సమ్మెలు, పోరాటాలు తగ్గించినా,** సంస్కరణల పేరున వ్యవస్థాపకులు భద్రతగల శాశ్వత శ్రామికులను తొలగించి వారి స్థానంలో తాత్కాలిక ఉద్యోగులను నియమించారు.
- **1687** సంస్థలు మూసివేయటం వల్ల **1.20 లక్షల శ్రామికులు ఉపాధి అవకాశాలు** కోల్పోయారు. ఈ కాలంలో **లే ఆఫ్** (పనిలేకపోవటం వల్ల శ్రామికులను తొలగించటం) వల్ల **4.91 లక్షలు, రిట్రెంచ్‌మెంట్** (ప్రభుత్వ అదనపు వ్యయాన్ని తగ్గించడం కోసం ఉద్యోగాల కోత) వల్ల **20,720 శ్రామికుల ఉపాధి** కోల్పోయారు. తాత్కాలిక శ్రామికులు **1988** లో **31.2%** నుంచి **1998** లో **37%**కి పెరిగి **2010** లో **33.5%** గా ఉన్నారు. ప్రభుత్వం **శ్రామికుల తొలగింపు విధానం (Exit Policy9)** ప్రకటించకపోయినా పబ్లిక్, ప్రైవేటురంగ సంస్థల పెట్టుబడిదారీ మనస్తత్వం సంఘటిత శ్రామికులను తక్కువస్థాయి ఆదాయం గల ఉపాధి భద్రతలేని తాత్కాలిక శ్రామికుల స్థాయికి దిగజార్చింది.
- పబ్లిక్ రంగంలో ఉపాధి కల్పనా రేటు **1983-84** లో **1.53%** నుంచి **1993-94, 2004-05** లో **0.3%** కి తగ్గింది. ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పనా రేటు **0.44%** నుంచి **3.58%** కి పెరిగింది.

## 11. ఉత్పత్తి పెరుగుదల, నిజ వేతనం :

- వేతనాలు పెంచమని ఆందోళనచేసినంతగా శ్రామికులు ఉత్పత్తిస్థాయి సామర్థ్యం పెంచటానికి కృషి చేయటంలేదన్నది పారిశ్రామికవేత్తల చిరకాల వాదన.
- ఈ వాదనలో వాస్తవాలు పరిశీలించటానికి **షరీఫ్, గోంబర్ 1999** లో శ్రామికుల నిజవేతనాలు, ఉత్పాదకత ఉద్యోగస్తుల వేతనాల గణాంకాలు అధ్యయనం చేశారు.
- ఈ విశ్లేషణ నిజవేతనాలు సాలీనా సగటున **1983-88** మధ్యకాలంలో **3.16%** నుంచి **1988-94** లో **3.32%** కి, **1983-84, 1987-88** లో **7.0%** కి పెరిగాయని తెలుపుతోంది.
- **1987-88, 1993-94** సంవత్సరాలకు శ్రామిక సామర్థ్యం **3.32%** పెరిగినా నిజవేతనాలను కేవలం **1.0%** పెంచి పారిశ్రామిక వేత్తలు **2.32%** అదనపు శ్రామికశక్తిని మిగుల్చుకున్నారు.
- పరిశ్రమ ఆస్తిగా భావించవలసిన శ్రామికులను తమ సంపద పెంచుకునే పరికరంగా పారిశ్రామికవేత్తలు వాడుకోవటాన్ని **శ్రామిక సంఘాలు, న్యాయస్థానాలు** తప్పుపట్టినా, వారి దృక్పథంలో మార్పులేదు.
- జాతీయాదాయంలో అధిక వాటాను అందించే పారిశ్రామిక రంగంలో ఇలాంటి మార్పు చోటుచేసుకోవటం ఆర్థికవ్యవస్థ మనుగడకు ఆరోగ్యదాయకంకాదు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో **సాంఘిక భద్రతకు, శ్రామిక సంక్షేమానికి** అవకాశం తక్కువగా ఉంటుంది.
- ఇలాంటి దేశాలలో కనీస ఆదాయాలు, వసతులలో సంఘటిత రంగ ఉపాధి శ్రామికులను తొలగించటం జరిగింది. ఉపాధి కోల్పోయిన శ్రామికులకు కనీస అవసరాలు తీరని పరిస్థితి ఎదురవుతుంది.
- సంస్కరణలు మానవతా దృక్పథంతో శ్రామిక సంక్షేమానికి అమలుచేసి శ్రామిక భద్రతకు చర్యలు చేపట్టామని ప్రభుత్వం పేర్కొన్నా చేపట్టిన చర్యలు **శ్రామిక సంక్షేమం సంపూర్ణ ఉద్యోగిత లక్ష్యాలకు** పూర్తిగా భిన్నంగా తయారయినది.

## 12. వ్యవసాయరంగం :

- సంస్కరణల అమలుపై ముఖ్యమైన విమర్శ : **ఆహారధాన్యాలు పారిశ్రామిక ముడిపదార్థాలను అందించే వ్యవసాయరంగాన్ని విస్మరించటం.**
- ఆహారధాన్యాలు, పారిశ్రామిక ముడిపదార్థాల కొరత, ద్రవ్యోల్బణాన్ని తీవ్రతరం చేస్తుంది.
- ఆహారధాన్యాల ఉత్పత్తి : 1) 1980-81 : **129.6 మి.టన్నులు**
  2) 1990-91 : **176.4 మి.టన్నులు.**

☛ **గమనిక :** సాలీనా ఆహార ధాన్యాల వృద్ధిరేటు : **1.3%**

RIGHT CHOICE ACADEMY
HANAMAM, HYDERABAD. Ph : 89850 95599

- సంస్కరణలు అమలుచేసిన **18** సంవత్సరాలలో ఆహారధాన్యాల ఉత్పత్తి సగటున **1.6%** పెరిగి **2008-09** నాటికి **234 మి. టన్నులకు** చేరింది.

☛ **గమనిక : మే 9, 2016** నాటికి మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి : **252.23 మి.టన్నులు**

- జనాభావృద్ధి రేటు కంటే ఆహారధాన్యాల వృద్ధిరేటు తక్కువగా ఉండటం రాబోయే దశాబ్దంలో తీవ్ర ఆహారధాన్యాల కొరత ఏర్పడవచ్చని శాస్త్రజ్ఞులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- వ్యవసాయరంగం వృద్ధిరేటు తొమ్మిదవ ప్రణాళికలో **2.1%**. పదవ ప్రణాళికలో **2.21%**, పదకొండవ ప్రణాళికలో **2.3%**, పన్నెండవ ప్రణాళిక తొలి నాలుగు సంవత్సరాలలో వ్యవసాయ వృద్ధిరేటు 1.6% గా నమోదైంది.
- ఈ వ్యవసాయరంగ పడుదుడుకులకు కారణం : **అల్పస్థాయి పెట్టుబడులు, అవస్థాపనా సౌకర్యాల కొరత, లోటు వర్షపాతం, అననుకూల వాతావరణం, గోధుమ, వరి** పంటల భూసారం తగ్గటంతో ఉత్పాదకత తగ్గింది.
- రసాయన ఎరువుల వాడకంలో సంతులనం పెంచటం, విత్తనాల లభ్యత, వ్యవసాయదార్లకు తగిన ప్రోత్సాహకాలు లభించకపోవటం, రైతులు పంటలు కోయగానే అమ్మవలసిన పరిస్థితులు, వ్యవసాయ రంగంలో మందకొడి ఏర్పడింది.
- **58%** జనాభా ఆధారపడ్డ వ్యవసాయ రంగ పెట్టుబడులు **GDP**లో **3%** కంటే తక్కువగా ఉన్నాయి.
- భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, వరదలు అరికట్టడం వంటి గ్రామీణాభివృద్ధికి పబ్లిక్‌రంగ పెట్టుబడులు తగ్గించి, సాంప్రదాయ నీటివనరుల అభివృద్ధికి ప్రైవేటుపరంగా జరిగాలి.
- వ్యవసాయరంగంలో **గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల సౌకర్యాల** విస్తరణకు పబ్లిక్‌రంగ పెట్టుబడులు **1993-94** సంవత్సరంలో రూ. **4,967** కోట్లు నుంచి **2002-03** సంవత్సరంలో **రూ. 4,359** కోట్లకు (12.3%) తగ్గాయి.
- వ్యవసాయాభివృద్ధికి **NABARD** సంస్థ అందించే రుణాలలో **30%** మాత్రమే ఉపయోగించగలిగారు, గ్రామీణ అవస్థాపన, అభివృద్ధి కేటాయింపులు **రూ.13,500 కోట్లు** అనుపయుక్తంగా ఉన్నాయి.
- ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు **GDP**లో **36.5%** కి పెరిగితే వ్యవసాయరంగ పెట్టుబడులు **2.8%** పెరిగాయి. వ్యవసాయరంగంలో పబ్లిక్ పెట్టుబడులు తగ్గటానికి ఇంకొక ముఖ్యకారణం **ఎరువులు, విద్యుచ్ఛక్తి, నీటిపారుదల** మొ॥ వ్యవసాయ ఉత్పాదితాలకు వాస్తవ బడ్జెట్‌లో సబ్సిడీల వాటా పెరగటమని **1999-2000 ఆర్థిక విశ్లేషణ** పేర్కొంది.
- వెనుకబడిన రాష్ట్రాల ఆహారధాన్యాల ఉత్పత్తి జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. హరిత విప్లవ రాష్ట్రాలు **పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్** రాష్ట్రాల భూములు సారాన్ని కోల్పోయినా, తూర్పు ప్రాంతాలలో ప్రైవేటు పెట్టుబడుల కారణంగా సేద్యభూములకు నీటిపారుదల సౌకర్యాలు విస్తరించటం కొంత ఊరట కలిగించే అంశమని **1997** లో **భల్లా, జి.బి.సింగ్** పేర్కొన్నారు.



*జి.బి.సింగ్*

- పాతికేళ్ళ సంస్కరణల అనంతరం వ్యవసాయ రంగం దారణంగా తిరోగమిస్తుంది. మిగిలిన వర్గాల ఆదాయంతో పోల్చుకుంటే రైతుల ఆదాయం పెరగటం లేదు. ఫలితంగా రైతుల యొక్క ఆత్మహత్యలు పెరిగిపోవడమే ఈ రంగంలోని ప్రతికూలతకు పెద్ద నిదర్శనం.
- భారత రైతు **"అప్పుల్లో పుట్టి - అప్పుల్లో పెరిగి - అప్పుల్లోనే చనిపోతాడు"** అనే నానుడికి మరెంతో దూరంలో లేదనే వాస్తవ సత్యం నేటి వ్యవసాయరంగ తిరోగమనం తెలియజేస్తుంది.

## 13. పారిశ్రామికాభివృద్ధి :

- పరిశ్రమలు, ఉత్పత్తి రంగాల విస్తరణకు అడ్డుపడుతూ విదేశీ, ప్రైవేట్ పెట్టుబడులను నియంత్రిస్తున్న "లైసెన్స్ రాజ్" సమస్యను తొలగించడం పైనే ఆర్థిక సంస్కరణలు ప్రధానంగా దృష్టి సారించాయి.
- లైసెన్స్ రాజ్ విధానం వలన 1990వ దశాబ్దానికి ముందు దేశంలో అధికార యంత్రాంగంలో అంతులేని జాప్యాలు, అవినీతి, కొన్ని సంస్థల గుత్తాధిపత్యం పరిశ్రమల విస్తరణకు అడుగడుగునా అడ్డుపడ్డాయి.
- ఆర్థిక సంస్కరణల ద్వారా 18 రకాల పరిశ్రమలు రక్షణ, వ్యూహాత్మక, భద్రత మినహా మిగతా వాటికి లైసెన్సింగ్ విధానాన్ని తొలగించారు. తద్వారా పరిశ్రమల విస్తరణ, ఉత్పత్తి రంగంలో వృద్ధి సాధ్యపడ్డాయి.
- అంతర్జాతీయంగా శరవేగంగా వృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించడమే కాకుండా అనేక బహుళజాతి కంపెనీలకు గమ్యస్థానంగా, సేవలరంగంలో ప్రపంచంలో మొదటి వరుసలో ఒకటి నిలుస్తుంది.
- ఆర్థిక సంస్కరణలకు ముందు 2వ పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధి పునాదులు వేయడం జరిగింది. ఈ కాలంలోనే బిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా వంటి భారీ ఇనుము ఉక్కు కర్మాగారాలు స్థాపించబడ్డాయి.

KHAMMAM, HYDERABAD. Ph: 89858 95599

- 11 పంచవర్ష ప్రణాళికలలో దాదాపు 55% ప్రణాళికా వ్యయాన్ని పారిశ్రామికాభివృద్ధికి కేటాయించారు.
- **1981-82, 1990-92** పారిశ్రామిక వృద్ధి ఉత్పత్తి సూచీ వృద్ధిరేటు సగటున **7.8%** నుంచి **1993-94, 2002-03** మధ్యకాలంలో **5.8%** కి తగ్గింది. ఉత్పత్తి రంగంలో వృద్ధిరేటు **7.6%** నుంచి **6.9%** కి, విద్యుచ్ఛక్తి వృద్ధిరేటు **9.0%** నుంచి **5.7%** కి తగ్గింది.
- అదేవిధంగా గనుల రంగం వృద్ధిరేటు **8.3%** నుంచి **3.8%** నికి, మూలధన వస్తువుల వృద్ధిరేటు **13.9%** నుంచి **10.1%** కి, మన్నిక గల వినియోగ వస్తువుల ఉత్పత్తి వృద్ధిరేటు **11.5%** నుంచి **6.1%** తగ్గటం సంస్కరణలు పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఎంతవరకు తోడ్పడ్డాయన్నది సందేహాస్పద అంశంగా మారింది.
- **1980** వ దశాబ్దంలో **7.8%** గా ఉన్న పారిశ్రామిక వృద్ధిరేటు **1993-94, 2004-05** మధ్యకాలంలో **7.1%** గా ఉంది. పారిశ్రామిక వృద్ధిరేటు **2007-08** లో **8.5%** నుంచి **2008-09** లో **2.4** కి తగ్గింది.
- దీనికి కారణం **ఉత్పత్తి, గనుల రంగం, విద్యుత్తుతో** పాటు **6 కీలక పరిశ్రమలు ముడిచమురు, పెట్రోలియమ్ రిఫైనరీస్, బొగ్గు, విద్యుత్తు, సిమెంటు, స్టీలు రంగాల వృద్ధిరేట్లు 3%** కంటే తక్కువగా ఉండటం.
- **2004-05, 2010-11** మధ్యకాలంలో ఈ పరిశ్రమల పనితీరు మెరుగుపడటంతో **పారిశ్రామికాభివృద్ధి రేటు 7.9%** కి పెరిగింది.
- **2014-15 ఏప్రిల్ - డిసెంబర్** మధ్యకాలంలో 2.6% వృద్ధి సాధించిన పారిశ్రామిక ఉత్పత్తి సూచీ **2015-16 ఏప్రిల్ - డిసెంబర్** కాలంలో **3.1% వృద్ధిని** నమోదు చేసింది.
- ప్రభుత్వం Ease of Doing Business, Make in India, Inverst India, National e-governence, e-biz mission Mode Project వంటి అనేక కార్యక్రమాల ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

## 14. పబ్లిక్‌రంగ సంస్థలు :

- అమెరికాలో ఆర్థిక మాంద్యం **1929** లో తలెత్తటంవల్ల ప్రభుత్వరంగం గురించి ఖర్చు మొదలైంది.
- తీవ్ర ఆర్థిక మాంద్య పరిస్థితులను చక్కదిద్దటానికి ప్రభుత్వ పెట్టుబడులు అవసరం అని **జె.ఎం.కీన్స్** అనే ఆర్థిక శాస్త్రవేత్త పేర్కొన్నారు.
- భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, శ్రేయోరాజ్య స్థాపన ప్రభుత్వ రంగానికి బలాన్ని చేకూర్చే అంశాలు దృష్ట్యా ప్రణాళికల ద్వారా పురోగతిని సాధించటం మరియు భారతదేశం, రష్యాను ఆదర్శంగా తీసుకొని ప్రణాళికలను ప్రారంభించటం, ప్రభుత్వరంగం పరిశ్రమలను స్థాపించటానికి దోహదం చేసింది.
- 1956 పారిశ్రామిక తీర్మానం కూడా **"సామ్యవాదం"** గురించి పేర్కొనటం ప్రభుత్వ రంగానికి బలోపేతం చేయాల్సిన అవసరం లభించింది.

### ❖ ప్రభుత్వరంగం :

- పారిశ్రామిక, వ్యవసాయ విత్త, వాణిజ్య సంస్థల్లో ప్రభుత్వమే యాజమాన్యంగా, నిర్వహణగా వుండటం. ఏ సంస్థ మూలధనంలో అయితే ప్రభుత్వానికి 51% లేదా అంతకంటే ఎక్కువ వాటా ఉంటే దానిని ప్రభుత్వరంగ సంస్థగా పరిగణిస్తారు. ఈ సంస్థల నిర్వహణ బాధ్యత ప్రభుత్వానిదే.

### ✤ ప్రభుత్వరంగం యొక్క అవసరం :

- అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారీ పరిశ్రమల స్థాపనకు పెట్టుబడి అధికం. కనుక ప్రైవేట్ రంగం అంతగా పెట్టుబడి పెట్టదు. కాబట్టి ప్రభుత్వమే పారిశ్రామికవేత్త కావాలి.
- పారిశ్రామికీకరణకు నిధుల సేకరణ అవసరం. నిధుల సేకరణలో ప్రైవేట్ రంగంపై అనేక పరిమితులు వుంటాయి. ప్రభుత్వానికి అలాంటి సమస్య వుండదు.
- సామ్యవాద సమాజ స్థాపనకు ప్రభుత్వరంగం అవసరం.
- ప్రాంతీయ అసమానతల తొలగింపుకు, సంతులిత ప్రాంతీయాభివృద్ధికి ప్రభుత్వరంగం అవసరం.
- రక్షణ రంగానికి సంబంధించిన సామాగ్రి ప్రభుత్వ రంగంలోనే ఉండాలి.
- ప్రభుత్వరంగం వల్ల కృత్రిమ కొరతలు ఏర్పడవు, ధరలు పెరగవు.
- ప్రభుత్వరంగం బలోపేతం కావటం అంటే భారత ప్రణాళికల లక్ష్యం నెరవేరింది అని చెప్పటమే.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD, PH: 8985095590

### ✣ ప్రభుత్వరంగ సంస్థలను క్రింది విధంగా వర్గీకరిస్తాం :

- **శాఖాపరమైన సంస్థలు :** ఒకశాఖ ఆధీనంలో వుంటాయి. సంబంధిత మంత్రి బాధ్యత వహిస్తాడు.
  **ఉదా :** రైల్వే, తపాలా.
- **కార్పోరేషన్లు :** ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటు చేయబడతాయి.
  **ఉదా :** రోడ్డు రవాణా కార్పోరేషన్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్
- **ప్రభుత్వ కంపెనీలు :** కంపెనీల చట్టం ప్రకారం ఏర్పాటు చేయబడతాయి.
  **ఉదా :** హిందూస్థాన్ మెషిన్ టూల్స్ లిమిటెడ్

### ✣ నికర దేశీయోత్పత్తిలో ప్రభుత్వ రంగం వాటా :

- 1950-51లో 7.5% ప్రస్తుత ధరలలో, 1993-94లో 23.4% ప్రస్తుత ధరలలో, 2009-10లో 21.2% ప్రస్తుత ధరలలో
- ప్రభుత్వరంగంలో 2011 సం॥లో 175 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తుంది. 1990-91 నుండి ప్రైవేట్‌రంగ పొదుపు ప్రభుత్వరంగ పొదుపు కంటే ఎక్కువగా ఉంది.

### ✣ కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలు :

- భారతదేశ వృద్ధి ప్రక్రియలు కేంద్ర ప్రభుత్వరంగ పరిశ్రమలు (Central Public Sector Enterprises (CPSE)) గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి.
- **2015 డిసెంబర్** నాటికి **298** కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో 235 నిర్వహణలో ఉండగా 63 నిర్మాణంలో ఉన్నాయి.
- **2014-15** లో లాభాల్లో ఉన్న మొత్తం **157 కేంద్ర ప్రభుత్వరంగ పరిశ్రమల** రంగాల మొత్తం నికర లాభం **రూ.1,30,363 కోట్లు.**
- **2014-15** లో నష్టాల్లో ఉన్న 77 కేంద్ర ప్రభుత్వరంగ పరిశ్రమల నికర నష్టం **రూ.27,360 కోట్లు.**
- **2014-15** లో 1) ONGC Limited 2) Coal India Ltd. 3) NTPC Ltd. 4) National Mineral Development Corporation (NMDC) Ltd. 5) Power Finance Corporation Ltd. అనే 5 కేంద్రప్రభుత్వ రంగ పరిశ్రమలు నికర లాభాన్ని ఆర్జించిన మొదటి 5 సంస్థలుగా నిలిచాయి.
- నష్టాల్లో మొదటి స్థానంలో ఉన్న 5 సంస్థలు.
  1) భారత సంచార నిగమ్ లిమిటెడ్ (BSNL) 2) ఎయిర్ ఇండియా లిమిటెడ్ (AIL)
  3) మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ (MTNL) 4) హిందూస్థాన్ ఫోటో ఫిలిమ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ (HPFMC)
  5) మంగళూరు రిఫైనరీ మరియు పెట్రోకెమికల్స్ లిమిటెడ్ (MRPL)
- కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలు కేంద్ర ఖజానాకు డివిడెండ్ చెల్లింపులు, ప్రభుత్వ రుణాలపై వడ్డీ, పన్నులు, సుంకాలు చెల్లింపుల రూపంలో పెద్ద ఎత్తున నిధులు అందజేస్తున్నాయి.
- అయితే వీటి ద్వారా కేంద్ర ఖజానాకు వచ్చే నిధులు 2013-14లో రూ.2,20,981 కోట్లు ఉండగా, 2014-15 లో రూ.2,00,584 కోట్లకు పడిపోయింది. ఫలితంగా కేంద్రం దశలవారీగా పెట్టుబడుల ఉపసంహరణను చేపడుతుంది.
- పబ్లిక్‌రంగ సంస్థల **ఆస్తుల డిసిన్వెస్ట్‌మెంట్** ద్వారా అంచనావేసిన రాబడులు, వాస్తవంగా చేకూరిన ఆదాయాన్ని చూపిస్తుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89850 95599

## ✣ Maharatna CPSEs

1. Bharat Heavy Electricals Limited
2. Coal India Limited
3. GAIL (India) Limited
4. Indian Oil Corporation Limited
5. NTPC Limited
6. Oil & Natural Gas Corporation Limited
7. Steel Authority of India Limited

## ✣ Navratna CPSEs

1. Bharat Electronics Limited
2. Bharat Petroleum Corporation Limited
3. Container Corporation of India Limited
4. Engineers India Limited
5. Hindustan Aeronautics Limited
6. Hindustan Petroleum Corporation Limited
7. Mahanagar Telephone Nigam Limited
8. National Aluminium Company Limited
9. National Buildings Construction Corporation Limited
10. NMDC Limited
11. Neyveli Lignite Corporation Limited
12. Oil India Limited
13. Power Finance Corporation Limited
14. Power Grid Corporation of India Limited
15. Rashtriya Ispat Nigam Limited
16. Rural Electrification Corporation Limited
17. Shipping Corporation of India Limited

## ✣ Miniratna Category - I CPSEs

1. Airports Authority of India
2. Antrix Corporation Limited
3. Balmer Lawrie & Co. Limited
4. Bharat Coking Coal Limited
5. Bharat Dynamics Limited
6. BEML Limited
7. Bharat Sanchar Nigam Limited
8. Bridge & Roof Company (India) Limited
9. Central Warehousing Corporation
10. Central Coalfields Limited
11. Chennai Petroleum Corporation Limited
12. Cochin Shipyard Limited
13. Dredging Corporation of India Limited
14. Kamarajar Port Limited
15. Garden Reach Shipbuilders & Engineers Limited
16. Goa Shipyard Limited
17. Hindustan Copper Limited
18. HLL Lifecare Limited
19. Hindustan Newsprint Limited
20. Hindustan Paper Corporation Limited
21. Housing & Urban Development Corporation Limited
22. HSCC (India) Limited
23. India Tourism Development Corporation Limited
24. Indian Rare Earths Limited
25. Indian Railway Catering & Tourism Corporation Limited
26. Indian Renewable Energy Development Agency Limited
27. India Trade Promotion Organization
28. IRCON International Limited
29. KIOCL Limited
30. Mazagaon Dock Limited
31. Mahanadi Coalfields Limited
32. Manganese Ore (India) Limited
33. Mangalore Refinery & Petrochemical Limited
34. Mishra Dhatu Nigam Limited
35. MMTC Limited
36. MSTC Limited
37. National Fertilizers Limited
38. National Small Industries Corporation Limited
39. National Seeds Corporation
40. NHPC Limited
41. Northern Coalfields Limited
42. North Eastern Electric Power Corporation Limited
43. Numaligarh Refinery Limited
44. ONGC Videsh Limited
45. Pawan Hans Helicopters Limited
46. Projects & Development India Limited
47. Railtel Corporation of India Limited
48. Rail Vikas Nigam Limited
49. Rashtriya Chemicals & Fertilizers Limited
50. RITES Limited
51. SJVN Limited
52. South Eastern Coalfields Limited
53. Security Printing and Minting Corporation of India Limited
54. State Trading Corporation of India Limited
55. Telecommunications Consultants India Limited
56. THDC India Limited
57. Western Coalfields Limited
58. WAPCOS Limited

## ✣ Miniratna Category-II CPSEs

59. Bharat Pumps & Compressors Limited
60. Broadcast Engineering Consultants (I) Limited
61. Central Mine Planning & Design Institute Limited
62. Central Railside Warehouse Company Limited
63. Ed.CIL (India) Limited
64. Engineering Projects (India) Limited
65. FCI Aravali Gypsum & Minerals India Limited
66. Ferro Scrap Nigam Limited
67. HMT (International) Limited
68. Indian Medicines & Pharmaceuticals Corporation Limited
69. MECON Limited
70. Mineral Exploration Corporation Limited
71. National Film Development Corporation Limited
72. PEC Limited
73. Rajasthan Electronics & Instruments Limited

BEST CHOICE ACADEMY KHAWAJA HYDERABAD 89550 95599

### ✣ పబ్లిక్‌రంగ పరిశ్రమలు - తీరుతెన్నులు :

- **1993-94** నుండి **2003-04** మధ్యకాలంలో పబ్లిక్‌రంగ సంస్థల మూలధనంలో స్థూల లాభాలు **11.6%** నుంచి **21.9%** కి, నికరలాభాలు **2.8%** నుంచి **11.7%** కి, మూలధనం ఒక యూనిట్‌కు విలువ ఆధారిత (Value added) **0.26** నుంచి **0.44** కి పెరిగింది.
- పై సమాచారం పబ్లిక్‌రంగ సంస్థల సమర్థత, పనితీరు మెరుగుపడిందని విలువల కూడిక సూచించినా పనితీరు మెరుగ్గా ఉన్న సంస్థల ప్రైవేటీకరణ సమంజసం కాదన్న వాదం బలంగా వినిపిస్తోంది.
- **2005 - 06** సంవత్సరంలో **ప్రభుత్వం 102 పబ్లిక్ రంగ సంస్థలతో ఒప్పందం (Memorandum of Understanding - MOU)** కుదుర్చుకుంది. ఈ సంస్థలలో **44 సంస్థలు** సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, మరొక **36 సంస్థల** పనితీరు చాలా బాగుందని, **14 సంస్థల** పనితీరు బాగానే ఉందని గణాంక సమాచారం తెలియజేస్తుంది.
- **1991-92** నుంచి **2013-14** ఇరవై రెండు సంవత్సరాలలో **కేంద్ర పబ్లిక్ రంగ సంస్థలు** (CPSU)లలో పెట్టుబడి **రూ. 99,330 కోట్ల** నుంచి **రూ. 6,66,848** కి సగటున **9.5%** కి పెరిగింది.
- ఈ సంస్థలలో **డిసిన్వెస్ట్‌మెంట్** ద్వారా సమకూరిన రాబడి **రూ. 1,00,265 కోట్లు,** ఇది మొత్తం **CPCU** పెట్టుబడులలో **15.03%** గా ఉంది.
- ప్రైవేటైజేషన్ ద్వారా **2000 మార్చి** నాటికి ఆరు రాష్ట్రాలు : **గుజరాత్, మహారాష్ట్ర కర్నాటక, ఉత్తరప్రదేశ్, వెస్ట్‌బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలలో రూ. 1,62,068 కోట్లు** చేకూరింది. అందులో **రూ. 1,03,084 కోట్లు వెస్ట్‌బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల సంస్థల** నుంచి చేకూరింది.
- **222 రాష్ట్ర సంస్థలను** ప్రైవేటీకరణకు ఎంపికచేసి **124 సంస్థల** ప్రైవేటీకరణ **68 సంస్థలు** మూసివేయటం జరిగింది. **2006 అక్టోబర్** వరకు నష్టాలను ఎదుర్కొంటున్న **66 CPSU** లని **బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ అండ్ రికన్‌స్ట్రక్షన్** (BIFR)కు పంపిస్తే అందులో **36 సంస్థల పునరుజ్జీవనానికి** మార్గదర్శకాలు సూచించారు. ఈ సంస్థలలో **21 సంస్థలకు** ప్రభుత్వం **రూ. 5160 కోట్లు** మంజూరుచేసింది.
- **అవస్థాపన :** సంస్కరణల అమలు తరువాత ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక చర్యల కారణంగా **స్టీలు, సిమెంటు పరిశ్రమల** ఉత్పత్తి సామర్థ్యం, ఉత్పత్తి పరిమాణం గణనీయంగా పెరిగింది.
- **విద్యుత్తు, బొగ్గు, పెట్రోలు** ఉత్పత్తులలో చెప్పుకోదగ్గంత మార్పు కనిపించలేదు. అవస్థాపనా రంగంలో ప్రభుత్వం పెట్టుబడులు పెరగకపోవటం, **ప్రైవేటురంగంలో దేశీయ, విదేశీ పెట్టుబడులను** ఈ రంగం ఆకర్షించలేకపోవటం కారణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగలేదు.

## 15. విదేశీ వ్యాపారం :

- **1985** లో ప్రవేశపెట్టిన సరళీకృత విధానాలు విదేశీ వ్యాపారంలో ఆశించిన ఫలితాలను అందించలేదు. **1991** లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రపంచీకరణ వేగాన్ని పెంచే విధంగా విదేశీ వ్యాపారం పెంచటానికి వాణిజ్య ఆంక్షలు, పరిమాణాత్మక నియంత్రణలు తొలగించాలని నిర్ణయించింది.
- విదేశీ వ్యాపారంలో ఈ మార్పులు ఎగుమతులను పెంచి, పారిశ్రామికీకరణానికి అవసరమయ్యే దిగుమతుల చెల్లింపులకు అవసరమైన విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూరుస్తుందని ఆశించారు.
- భారతదేశ ఎగుమతులు 2005-06 లో 100 బి.డా. కంటే తక్కువగా ఉండేవి.
- 2011-12 నాటికి 3 రెట్లుకు పైగా పెరిగి 300 బి.డా.కు చేరుకున్నాయి. దీనికి పెట్రోలియం ఆయిల్, కందెనలు, Non POL ఎగుమతులు దోహదం చేశాయి.
- అదే సమయంలో దిగుమతులు కూడా వేగంగా పెరిగాయి. దీనితో 2011-12 మరియు 2013-14 లో వర్తక లోటు ఘననీయంగా పెరిగింది. దీనికి కారణం ప్రపంచ సరుకుల ధరలు పెరుగుదల.
- 1991లో నూతన పారిశ్రామిక విధానం ప్రకటించిన తరువాత భారతదేశంలోకి విదేశీ పెట్టుబడి వేగంగా వచ్చింది. ఇందులో మొత్తం విదేశీ పెట్టుబడి 1991-92లో 133 మి.అ.డా. నుంచి 2009-10లో 58.495 మి.అ.డా.కు పెరిగింది. 2014-15 నాటికి 85,214 మి.అ.డాకు పెరిగాయి. పెరుగుదల 640 రెట్లు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి శాతం 98 నుంచి 52 శాతానికి తగ్గింది. పోర్ట్‌ఫోలియో పెట్టుబడి 3 శాతం నుంచి 48 శాతానికి పెరిగింది. 1991-92 నుంచి 2007-08 వరకు అధిక రేటులో పెరిగిన విదేశీ పెట్టుబడులు 2008-09 సంవత్సరాలలో ప్రపంచ ఆర్థిక తిరోగమన పరిస్థితుల నేపథ్యంలో గణనీయంగా తగ్గిపోయాయి.

BEST CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95959

- 13,855 అ.మి.డా. పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల **(FII)** వెనుకకు తరలిపోయాయి. అయితే భారతదేశం ఆర్థిక తిరోగమన పరిస్థితి నుంచి త్వరగా కోలుకున్నందువల్ల మరల 2009-08లో విదేశీ పెట్టుబడులు 69557 మి.అ.డా.కు పెరిగాయి. 2014-2015లో ఇవి 85,214 మి.డా. చేరుకున్నాయి.
- మనదేశంలో వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు **(FDI)** ఈ మధ్యకాలంలో అధికంగా మారిషస్ నుంచి వస్తున్నాయి. 2007-08లో 40.5 శాతం వరకు ఆ దేశం నుంచి వచ్చినవే. సింగపూర్ నుంచి 7.1 శాతం, ఇంగ్లండ్ నుంచి 6.6 శాతం, అమెరికా నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మన దేశంలోకి వచ్చాయి.
- 1991-92 లో భారతదేశ జి.డి.పిలో విదేశీ వర్తకపు వాటా 13.9% ఉండేది. 2004-05లో 27% కి చేరుకుంది.
- 2013-14 లో 41% పెరిగింది. అయితే ఎగుమతులు, దిగుమతులు నెమ్మదించడంతో 2014-15లో 37.1% తగ్గింది.
- 2014 డిసెంబర్ నుండి భారతదేశ ఎగుమతులు నిరంతరం పడిపోతూ వున్నాయి.
- 2015-16 ఆర్థిక సం॥లో ఏప్రిల్ - జనవరి కాలంలో భారతదేశ ఎగుమతులు క్రితం సంవత్సరం ఇదే కాలంతో పోల్చుకుంటే 17.6 శాతం తగ్గి, 217.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.
- ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ సన్నగిల్లడం, ప్రపంచ సరుకుల ధరలు తక్కువగా ఉండటం, ముఖ్యంగా పెట్రోలియం ధరలు గణనీయంగా పడిపోవడం ఎగుమతుల తగ్గుదలకు కారణమయ్యాయి.
- ఎగుమతుల తగ్గుదలతో పెట్రోలియం, చమురు, కందెనల ఎగుమతులు 55.0 శాతం వాటా కలిగి ఉండగా, ఇంజనీరింగ్ గూడ్స్ 24.0 శాతం పడిపోయాయి.
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థ యొక్క ధోరణితో పాటు దేశీయ ఆర్థిక కార్యకలాపాల్లో కూడా మందగమనం నెలకొనడంతో 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ - జనవరి మధ్య కాలంలో దిగుమతులు 15.5 శాతం మేర పడిపోయి 324.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.
- 2015-16 ఆర్థిక సంవత్సరంలో దిగుమతులు గణనీయంగా పడిపోవడానికి పిఓఎల్ దిగుమతులు దిగువ స్థాయిలో ఉండటమే ప్రధాన కారణం.
- 2014-15 ఏప్రిల్ - జనవరి కాలంలో 124.8 బిలియన్ డాలర్లుగా ఉన్న పెట్రోలియం, చమురు, కందెనలు () దిగుమతులు అంతర్జాతీయ ముడిచమురు ధరల్లో భారీ పతనం కారణంగా 2015-16 ఏప్రిల్ - జనవరి కాలంలో 41.4 శాతం తగ్గిపోయి, 73.1 బిలియన్ డాలర్లకు వచ్చాయి.
- నాన్ పిఓఎల్ దిగుమతులు 259.1 బిలియన్ డాలర్ల నుండి 3.0 శాతం తగ్గిపోయి 251.4 బిలియన్ డాలర్లకు పడిపోయాయి.
- బంగారం మరియు వెండి దిగుమతులు 2014-15 ఏప్రిల్ - జనవరి కాలంలో 31.3 బిలియన్ డాలర్లు ఉండగా, 2015-16 ఏప్రిల్ - జనవరి కాలంలో 5.1 శాతం పెరిగి 32.9 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరంలో ఆరు నెలలపాటు బంగారం దిగుమతులపై ఆంక్షలు ఉన్నప్పటికీ ఇంత మొత్తంలో దిగుమతులు జరగడం గమనించవలసిన విషయం.
- 2014-15 ఏప్రిల్ - జనవరి కాలంలో విదేశీ వర్తకపు లోటు 119.6 బిలియన్ డాలర్లు ఉండగా, 2015-16 ఏప్రిల్ - జనవరి కాలంలో 106.8 బిలియన్ డాలర్లకు పడిపోయింది.

☛ **గమనిక :** 1) FIRB(Foreign Investment Promotion Board) విదేశీ పెట్టుబడులను అనుమంతించిన తరువాత పెట్టుబడుల అనుమతి పెట్టాలి.
2) 2004 నుండి ఇంటర్నెట్ ద్వారా విదేశీ పెట్టుబడులు కూడా అనుమతిస్తున్నారు.

### ✣ విదేశీ వర్తక విధానం 2015-20 ముఖ్యాంశాలు :

- 2015 ఏప్రిల్ 1న మ్యానుఫ్యాక్చరింగ్, సేవల ఎగుమతుల రెండింటిపై కేంద్రీకరిస్తూ, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను మెరుగుపరుస్తూ 2015-20 మధ్య కాలానికి నూతన విదేశీ వర్తక విధానాన్ని ప్రకటించింది.
- **భారతదేశం నుండి విదేశీ ఎగుమతుల పథకం MEIS (Merchandise Export from India Scheme ) :** ఇంతకు ముందు ఉన్న (Focus Product Scheme, Market Linked Focus Product Scheme, Focus Market Scheme, Agri. Infrastructure Incentive Scrip, VKGUY) మొ॥ విదేశీ వర్తక విధానంలోని ఆరు విభిన్న పథకాలను విలీనంచేసి, భారతదేశ విదేశీ ఎగుమతుల పథకం (Merchandise Export from India Scheme (MEIS)) అనే ఒక పథకాన్ని రూపొందించడం జరిగింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph : 09850 95599

- భారతదేశ ఎగుమతులు జరిగే దేశాలను మూడు కేటగిరీలుగా వర్గీకరించడం జరిగింది. అవి :
  1) కేటగిరీ ఎ : సాంప్రదాయ మార్కెట్లు
  2) కేటగిరీ బి : వర్ధమాన (లేదా ఎదుగుతున్న) & కేంద్రీకరించబడ్డ మార్కెట్లు
  3) కేటగిరీ సి : ఇతర మార్కెట్లు
- కేంద్రప్రభుత్వం ఎంఇఐఎస్ పథకాన్ని 2015 అక్టోబర్ 29న మరో 110 కొత్త వస్తువులను జతచేయడం ద్వారా విస్తరించింది. 2228 వస్తువుల ప్రోత్సాహక రేటు/దేశాల కవరేజీని పెంచింది.
- **భారతదేశం నుండి సేవల ఎగుమతి పథకం (Service Export from India Scheme) :** భారతదేశ నుండి అందించబడ్డ పథకం (Served from India Scheme (SFIS)) స్థానంలో భారతదేశం నుండి సేవల ఎగుమతి పథకాన్ని (Service Export from India Scheme (SEIS)) ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం భారతీయ సర్వీసు ప్రొవైడర్లకు కాకుండా భారతదేశంలో ఉన్న సర్వీసు ప్రొవైడర్లకు వర్తిస్తుంది. దీనివల్ల భారతదేశం నుండి సేవలు అందిస్తున్న సర్వీసు ప్రొవైడర్లందరికీ ప్రోత్సాహకాలు అందుతాయి.

### ✣ వర్తక విధానం :

- ఎగుమతులు పడిపోతున్న నేపథ్యంలో ఎగుమతులను ప్రోత్సహించేందుకు 2015-16 బడ్జెట్‌లో, నూతన విదేశీ వర్తక విధానంలో కేంద్ర ప్రభుత్వం పలు రకాల చర్యలను ప్రకటించింది.
- 2015-16 ఏప్రిల్ 1 న మ్యానుఫ్యాక్చరింగ్, సేవల ఎగుమతుల రెండింటిపై కేంద్రీకరిస్తూ, **'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'**ను మెరుగుపరుస్తూ 2015-20 మధ్యకాలానికి నూతన విదేశీ వర్తక విధానాన్ని ప్రకటించింది.
- నూతన విదేశీ వర్తక విధానం **2019-20** నాటికి భారతదేశ ఎగుమతులను **900 బిలియన్ డాలర్లకు** పెంచాలని లక్ష్యంగా నిర్దేశించింది.

### ✣ Foreign Investment Promotion Board (FIPB) :

➵ విదేశీ పెట్టుబడుల ప్రతిపాదనను పరిశీలించి అనుమతించేందుకు దీనిని ఏర్పాటు చేశారు.

**భారతదేశంలో విదేశీ పెట్టుబడుల ప్రవాహం (యుయస్ మిలియన్ డాలర్లు)**

| సంవత్సరం | ప్రత్యక్ష పెట్టుబడి | | | పోర్ట్‌ఫోలియో పెట్టుబడి | | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | విదేశీయులు | NRI లు | మొత్తం | FIIS | ఇతరులు | మొత్తం | విదేశీ పెట్టుబడులు |
| 1991-92 | 66 | 63 | 129 | 4 | 0 | 4 | 133 |
| 1999-2000 | 1581 | 574 | 2155 | 2135 | 891 | 3026 | 5181 |
| 2004-2005 | 5121 | 930 | 6051 | 8686 | 629 | 9315 | 15366 |
| 2007-2008 | 17708 | 17127 | 34335 | 20328 | 6943 | 27271 | 62106 |
| 2008-2009 | 19840 | 17988 | 37338 | -15017 | 1162 | -13376 | 70139 |
| 2012-2013 | 20893 | 15967 | 36860 | 27583 | 187 | 27770 | 64630 |
| 2013-2014 | 21177 | 14869 | 36046 | 5001 | 20 | 5029 | 41075 |
| 2014-2015 | 22054 | 22823 | 44877 | 40923 | - | 40923 | 85214 |
| 2015-2016 2015 మే 31 వరకు | | | 9457 | | | 3129 | |

## ❖ సాంఘిక అవస్థాపన, జననాణ్యత :

➵ **ఆర్థికాభివృద్ధికి కొలమానాలు :** జననాణ్యతను సూచించే జీవితకాలం, అక్షరాస్యత, జననాలు, మరణాలు, శిశుమరణాల రేటు.

➵ అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోలిస్తే **ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల** లో మానవాభివృద్ధి సూచీ


RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 8985095599

సంఖ్యకు ఆధారమైన పై కొలమానాలు చాలా తక్కువగా ఉండటం గమనించదగ్గ అంశం.

- జననాణ్యత పెరగాలంటే సాంఘిక రంగాలైన **విద్యా, వైద్య రంగాల పెట్టుబడులు** పెంచవలసి ఉంటుంది. దీర్ఘకాలిక, అల్ప లాభాలను అందించే ఈ రంగాలపై ప్రభుత్వాలు మొగ్గుచూపవు.
- **డాక్టర్ ఎన్.జె.కురియన్ :** సంస్కరణల ప్రభావంపై చేసిన పరిశీలన **1991** నుంచి చేపట్టిన ఆర్థిక సంస్కరణలు అభివృద్ధి చెందిన, వెనుకబడిన రాష్ట్రాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు పెంచాయని, అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఆర్థిక, సాంఘిక అవస్థాపనాభివృద్ధి హెచ్చుస్థాయిలో జరిగిందని, వెనుకబడిన రాష్ట్రాలలో వనరుల కొరతవల్ల అవస్థాపనాభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు.


డాక్టర్ ఎన్.జె. కురియన్

- సంస్కరణల అమలు పబ్లిక్ రంగ పెట్టుబడులను గణనీయంగా తగ్గించి పబ్లిక్ వ్యయాన్ని తగ్గించగలిగింది. దానికి ప్రత్యామ్నాయంగా జరగవలసిన ప్రైవేటు పెట్టుబడులు ఆశించిన స్థాయిలో పెరగలేదని గణాంక విశ్లేషణల సమాచారం తెలుపుతున్నది.
- పబ్లిక్ రంగ పెట్టుబడులు తగ్గటం వల్ల వెనకబడిన రాష్ట్రాలలో అవస్థాపనాభివృద్ధి దెబ్బతిని రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పరిశోధనలు తెలుపుతున్నాయి.
- ప్రపంచ దేశాలతో పోటీపడే అత్యంత నైపుణ్యం గల సాంకేతిక నిపుణులు, గరిష్ట పరిమాణం నిరక్షరాస్యులతో కూడిన భారతదేశం వంటి ద్వంద్వ వ్యవస్థలో పేదరికం, తాగునీరు పౌష్టికాహారలోపం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, బడుగువర్గాల ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపరచవలసిన బాధ్యత ప్రభుత్వందని **మాజీ రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్** పేర్కొన్నారు.


కె.ఆర్. నారాయణన్

- ఆర్థిక సమానత్వం, ఆర్థికవృద్ధి-సాంఘిక న్యాయం రెండు లక్ష్యాలను సాధించవలసి ఉంటుందని **ప్రధాని మన్మోహన్‌సింగ్** పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధి లక్ష్యసాధనకు అమలుచేసే పథకాలు ఉపాధి విస్తరణ, పేదరిక నిర్మూలన, జననాణ్యత మెరుగుపరచడంపై కృషి చేయవలసి ఉంటుంది.
- The Economic and Political Weekly (EPW) Research Foundation. మనదేశంలో ఆర్థిక సంస్కరణల లోపాలను ఐదు అంశాలుగా విభజించింది. అవి
  1) సంస్కరణల అమలుకు అవసరమైన అవగాహన లేకపోవడం.
  2) సంస్కరణల అమలులో తొందరపాటు.
  3) సంస్కరణల వ్యూహంలో మానవతా దృక్పథం లోపించటం.
  4) విస్తృత అభివృద్ధి వ్యూహం లోపించటం.
  5) సంస్కరణల క్రమం సక్రమంగా లేకపోవడం.
- మనదేశంలో రెండవ ప్రణాళిక నుంచి అమలుపరచిన ప్రభుత్వ నియంత్రణలు మార్కెట్ల అభివృద్ధికి నిరోధకాలుగా మారాయి. అంసపూర్ణ మార్కెట్ల పనితీరు సంస్కరణల అమలుకు ప్రతిబంధకంగా మారింది.
- ఆర్థిక సంస్కరణల అమలుద్వారా ప్రభుత్వ విత్తలోటు గణనీయంగా తగ్గుతుందని, ప్రైవేటు పెట్టుబడులు పెరుగుతాయని, విదేశీ మూలధన ఆగమనంతో సత్వర ఆర్థికవృద్ధి జరుగుతుందని భావించారు.
- ఆశించిన మేరకు ప్రైవేటు రంగం వ్యయం పెంచకపోవటం ఆర్థిక వ్యవస్థపై రుణాత్మక ప్రభావం చూపింది. సంస్కరణల అమలువల్ల మూలధన వస్తువుల దిగుమతులు సులువుగా చేసుకునే అవకాశం కలగటంతో దేశీయ మూలధన ఉత్పత్తి కుంటుపడింది.
- సంస్కరణల అమలువల్ల పారిశ్రామిక ఉత్పత్తి ముఖ్యంగా మూలధన వస్తూత్పత్తి తగ్గిందని, దీనికి కారణం అమలుపరచిన విధానాల రూపకల్పన, అమలులో లోపాలు తొందరపాటు నిర్ణయాలని విశ్లేషణలు సూచిస్తున్నాయి.
- ఈ కారణంగా ఆర్థిక అసమానతలు, పేదరికం ఎక్కువగా ఉన్న మనదేశంలో ప్రభుత్వం సాంఘిక రంగాలు **విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, తాగునీటిలో** భారీ పెట్టుబడులు చేయవలసి ఉంటుందని పేర్కొంది.
- జననాణ్యత, మానవాభివృద్ధి అంశాలు పబ్లిక్ రంగానికి చెందాలని, వీటిలో ప్రైవేటు, పబ్లిక్ పార్టనర్‌షిప్ పనికి రాదని, పబ్లిక్ వ్యయం నిర్దేశాత్మక వర్గాలకు లబ్ధి చేకూర్చే విధంగా పథకాలు అమలుచేయవలసి ఉంటుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89850 95599

## ❖ ఆర్థిక సంస్కరణలు- సాంఘిక అవస్థాపన, ఆరోగ్యం, పరిశుభ్రత జనజీవనంపై ప్రభావాలు :

- 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో సుమారు 70% ప్రజలు గ్రామాలు, మురికివాడలలో నివసిస్తున్నారు. అందువల్లనే భారతదేశంలో నీటి సంబంధిత, కీటకాల ద్వారా వచ్చే వ్యాధులు అధికంగా ఉంటున్నాయి. దీనికి ప్రాథమిక పారిశుద్ధ్య వసతులు, సురక్షితం కాని నీరు, అపరిశుభ్రమైన జీవన పరిస్థితులు తోడై వ్యాధులు ప్రభలుతున్నాయి.
- 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో కేవలం 46.6 శాతం కుటుంబాలకు మాత్రమే తమ ఇంటి పరిధిలో తాగునీటి వసతి ఉంది.
- 43.5 శాతం కుటుంబాలకు మాత్రమే నల్లా నీరు అందుబాటులో ఉంది.
- 50 శాతం కంటే తక్కువ కుటుంబాలకు మాత్రమే తమ ఇంటిలో మరుగుదొడ్డి వసతి ఉంది.
- తాగునీరు, మరుగుదొడ్డి వంటి వసతుల కల్పనలో రాష్ట్రాల మధ్య చాలా అంతరం ఉంటోంది. కేరళలో 95 శాతం, మిజోరాంలో 91 శాతం, మణిపూర్‌లో 89 శాతం కుటుంబాలకు మరుగుదొడ్డి సౌకర్యం ఉండగా, బీహార్, చత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలలో 25 శాతం కంటే తక్కువ కుటుంబాలకు మాత్రమే మరుగుదొడ్డి వసతి ఉంది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం బీహార్‌లో 77 శాతం, చత్తీస్‌గఢ్‌లో 75 శాతం, జార్ఖండ్‌లో 78 శాతం, ఒడిశాలో 78 శాతం కుటుంబాలకు మరుగుదొడ్డి వసతి లేదు.
- ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో స్వచ్ఛభారత మిషన్ (గ్రామీణ) 2019 అక్టోబర్ 2 నాటికి సార్వత్రిక పారిశుద్ధ్యాన్ని సాధించాలని, బహిరంగ మల విసర్జనను పూర్తిగా తొలగించాలని తీవ్ర కృషి చేయడం జరుగుతోంది.
- స్వచ్ఛభారత మిషన్ కింద 2014 అక్టోబర్ 2 నుండి 2015 అక్టోబర్ 2 మధ్య మొదటి సంవత్సరంలో 88 లక్షల మరుగుదొడ్లను నిర్మించడం జరిగింది. ఈ మిషన్ కింద ఇప్పటికి 122 లక్షలకు పైగా మరుగుదొడ్లను గ్రామీణ ప్రాంతాలలో నిర్మించడం జరిగింది.
- NSSO డేటా ప్రకారం పారిశుద్ధ్య కవరేజీ 40.60 శాతం ఉండగా, 2015 డిసెంబర్ 31 నాటికి 48.8 శాతానికి పెరిగింది.
- గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి లభ్యతను మెరుగుపరిచేందుకు జాతీయ గ్రామీణ తాగునీటి కార్యక్రమం (National Rural Drinking Water Programme (NRDWP)) కింద ప్రపంచ బ్యాంకు సాయంతో మొత్తం రూ.6000 కోట్ల వ్యయంతో అల్పాదాయ రాష్ట్రాలలో గ్రామీణ నీటి సరఫరా & పారిశుద్ధ్య ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. దీని కింద నాలుగు అల్పాదాయ రాష్ట్రాలైన అస్సాం, బీహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్‌లలో 7.8 మిలియన్ల గ్రామీణ జనాభాకు వారంలో 24 గంటలు పైపుల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తారు.
- 1980 నుండి 2014 మధ్య భారతదేశ స్థూల జాతీయ ఆదాయం, తలసరి ఆదాయాలు 338% పెరిగాయి. ఇదే కాలంలో సగటు జీవితకాలం 14.1 సం॥లు, సగటున పాఠశాలలో గడిపే కాలం 3.5 సం॥లు పెరగడం గమనించదగ్గ విషయం.
- 6 నెలలు నుండి 19 సం॥ల లోపు పిల్లలు, పునరుత్పత్తి వయసులో ఉన్న మహిళలు, గర్భిణీ, బాలింత మహిళల్లో రక్తహీనతను రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఐరన్ ప్లస్ ఇనిషియేటివ్ (National Iron Plus Initiative) అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది.
- గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ఉచిత ఆరోగ్య సేవలు అందించడానికి **"జాతీయ ఆరోగ్య మిషన్"** NHM (National Health Mission) కింద అనే చర్యలు చేపట్టడం జరుగుతుంది.
- ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలకు తోడు కేంద్ర ప్రభుత్వ 2013 రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (RBSK), 2014లో రాష్ట్రీయ కిశోర స్వస్థ్య కార్యక్రమం RKSK (Rashtriya Kishor Swasthya Karyakram) అనే పథకాలను ప్రారంభించింది.
- జాతీయ ఆరోగ్య మిషన్ కింద ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచిత ఔషధాలను అందజేసే ప్రయత్నాలను తీవ్రతరం చేసింది.
- నాణ్యమైన జనరిక్ ఔషధాలను రాష్ట్రాలతో కలసి చౌక ధరలకు అందించేందుకు 'జన ఔషధి పథకం'ను ప్రారంభించడం జరిగింది.

RICHI CHOICE ACADEMY KHAMMAM HYDERABAD PH: 09959595593

## రెండవ తరం సంస్కరణలు

➡ రెండవ తరం సంస్కరణలలో రెండు భాగాలు కలవు.
ఎ) మొదటి తరం సంస్కరణల కొనసాగింపు
బి) నూతనంగా ప్రవేశపెట్టిన సంస్కరణలు

### నూతనంగా ప్రవేశపెట్టిన సంస్కరణలు :

➡ మొదటి తరం సంస్కరణలు విస్మరించిన అంశాలపై రెండవ తరం దృష్టి సారించింది.
1. సాంఘిక భద్రతా సంస్కరణలు 2. పర్యావరణ కొనసాగింపు సంస్కరణలు 3. విద్యా సంబంధ సంస్కరణలు.

**1. శ్రామిక సంస్కరణలు :**

- దీనిలో కార్మికుల చట్టాల్లో సరళత్వం తీసుకొచ్చారు. అనగా కార్మికుల నియామకంలోను, తొలగింపులోను యజమానికి స్వేచ్ఛ ఇచ్చెను.

**2. వ్యవసాయరంగ సంస్కరణలు :**

- 2000 సం॥లో నూతన వ్యవసాయ విధానం ప్రకటించి వ్యవసాయ వృద్ధిరేటును 4% సాధించాలని నిర్దేశించెను.
- వ్యవసాయరంగంలోకి ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడులను ప్రోత్సహించెను.
- వ్యవసాయ వస్తువుల తరలింపులపై ఆంక్షలు ఎత్తివేసెను.
- వ్యవసాయ వస్తువులలో Future Trading కి అవకాశం కల్పించెను.
- Agriculture Export Zones (AEZ) ను ప్రోత్సహించెను.

**3. రాష్ట్రాలకు సంస్కరణల విస్తరింపు :**

- FRBM Act ను రాష్ట్రాలకు విస్తరించుట.
- VAT ను రాష్ట్రాలకు విస్తరించుట.

**4. LEGAL SYSTEM:**

- నూతన ఆర్థిక సంస్కరణల్లో భాగంగా మన చట్టాలను తాజాపరచడం జరిగెను.
  **ఉదా :** MRTP చట్టం స్థానంలో "పోటీ చట్టం
  SICA చట్టం స్థానంలో 'కంపెనీ సవరణ బిల్లు చట్టం
  పాత పన్నుల స్థానంలో క్రొత్తగా 'GST చట్టం'

**5. మార్కెట్ సంస్కరణలు :**

1) పాలిత ధరల విధానంలో మార్పు APM (Administrative Price Mechanism), కిరోసిన్, LPG లకు మినహా అన్నింటిపై కంట్రోల్ ధరల విధానం ఎత్తివేత.
2) ప్రజా పంపిణీ వ్యవస్థలో TPDS (Targeted Public Distriction System) లక్ష్య ప్రజాపంపిణీ వ్యవస్థను 1997లో ప్రవేశపెట్టి 2001 నుండి బాగా విస్తరించారు.

**6. న్యాయ సంస్కరణలు :** IPC (Indian Pinal Code), శ్రామిక చట్టాలు, ఫైబర్ చట్టాలలో మార్పులు తెచ్చారు.

## మూడవ తరం సంస్కరణలు

**1. బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు :**

ఎ) **2002** లో SARFA ESI చట్టం Securitisation and Reconstruction of Financial Asset Enforcement of Security interest నిరర్థక ఆస్తులను వేలంవేసి తగ్గించుకొనే అవకాశం.

బి) **2010** M.S.F. (Marginal Standing Family) ని కల్పించారు. బ్యాంకులు తమ లయబిలిటీలో 1 శాతం ఫోర్ట్‌మైట్ రుణంగా రుణంగా యివ్వవచ్చు. దీనిని **2011** లో బ్యాంక్ రేటులో అనుసంధానం చేయడం జరిగింది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

**2. విత్తరంగం సంస్కరణలు :**

ఎ) **2003** లో **శ్రీ విజయ్‌కేల్కర్ కమిటీ** సిఫార్సులతో FRBM చట్టం తెచ్చారు. (Physical Responsibility & Budget Management Act).

- దీని ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెవెన్యూ లోటును '0' కు, ఆర్థికలోటును '3%' కి తగ్గించి పరిమితం చేయాలి.

బి) శ్రీ విజయ్‌కేల్కర్ సిఫార్సులలో జీఎస్‌టీ (వస్తు సేవల పన్ను) బిల్లును ప్రతిపాదించారు. కేంద్ర రాష్ట్రాలలో కస్టమ్స్‌సుంకం తప్ప మిగిలిన పరోక్ష పనులలో ఏక పన్ను వ్యవస్థను ప్రవేశపెట్టడం.

సి) సుస్థిర వృద్ధి, సమ్మిళిత వృద్ధికి ప్రాముఖ్యతనివ్వడం జరిగినది.

**3. నల్ల డబ్బు ప్రభావం - అవనీతి కుంభకోణాలు :**

- లెక్కలోనికి రాని ఆదాయం 20% పైన ఆదాయ సమాంతర ఆర్థిక వ్యవస్థను నడుపుతున్నది.
- నల్లబజార్లు, దొంగ నిల్వలు కూడా ధనవంతమైన వాణిజ్యవేత్తలకు అసాధారణ లాభాలను చేకూర్చుతున్నవి.
- **గత రెండు దశాబ్ద కాలాలలో వెలుగులోనికి వచ్చిన అవినీతి కుంభకోణాలు :**

| | | |
|---|---|---|
| 1. | Indian Coal Allocation Scam – 2012 | – 1,86,000 Crore |
| 2. | 2G Spectrum Scam – 2008 | – 1,76,000 Crore |
| 3. | Wakf Board Land Scam – 2012 | – 1.50,000 Crore |
| 4. | Commonwealth Games Scam – 2010 | – 70,000 Crore |
| 5. | Telgi Scam – 2002 | – 20,000 Crore |
| 6. | Satyam Scam – 2009 | – 14,000 Crore |
| 7. | Bofors Scam – 1980s & 90s | – 100 to 200 Crore |
| 8. | The Fodder Scam – 1990s | – 1,000 Crore |
| 9. | The Hawala Scandal – 1990-91 | – 100 Crore |
| 10. | Harshad Mehta & Ketan Parekh Stock Market Scam – 1992 | – 5000 Crore Combined |

- ఆర్థిక సంస్కరణలు పేదలకు ఫలాలనివ్వటంలో విఫలమయి, రాజకీయ నాయకులకు, పారిశ్రామికవేత్తలకు తొత్తుగా మారినాయనే అపవాదును మూటగట్టుకున్నాయి.
- దేశంలో అవినీతి, కుంభకోణాలను నిర్మూలించి ఆర్థిక సంస్థల ఫలితాలను నిజమైన పేదలకు చేరినప్పుడే వారు సర్వతోముఖాభివృద్ధిని సాధించగలరు.

☛ **గమనిక :** 1) గత 2½ సం॥ల కాలంలో ఎటువంటి అవినీతి, కుంభకోణాలు వెలుగులోకి రాకపోవడం మరియు ఇటీవలే ప్రధాని 8-10-2016న నల్లధనంపై పోరాటంలో భాగంగా పెద్దనోట్లను రద్దుచేయడం గర్వించదగ్గ విషయం.

## ✣ ఆర్థిక సంస్కరణలకు 25 ఏళ్ళు :

- 1991 జూలైలో అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు ఆర్థిక సంస్కరణలకు పునాది వేశారు. దీనిలో భాగంగా ఆర్థిక వ్యవస్థపై నియంత్రణను హేతుబద్ధంగా మార్చి, ప్రైవేటు రంగానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి వివిధ రంగాలు, వ్యవస్థల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడం, తద్వారా దేశంలో అత్యంత సామాన్య వర్గాల ప్రజలందరికీ ప్రయోజనాలు కలిగే చేయడం లక్ష్యంతో వీటిని ప్రారంభించారు.

☛ **గమనిక :** ఆర్థిక సంస్కరణలకు **"2016 జూన్ 21"** నాటికి సరిగ్గా **25 ఏళ్ళు** నిండినవి.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. PH: 89850 95599

# 16 ఆర్థికాభివృద్ధి (ECONOMIC DEVELOPMENT)

- దేశంలో ఉత్పత్తి పెరుగుదలతోపాటు వ్యవస్థాపూర్వక సాంకేతిక మార్పులతో కూడిన గుణాత్మక మార్పును **ఆర్థికాభివృద్ధి** అంటారు.
- **ఆర్థికాభివృద్ధి** = ఆర్థికవృద్ధి + పేదవారికి అనుకూలంగా వనరుల పంపిణీ = ఆర్థికవృద్ధి + సంక్షేమం
- ఆర్థికాభివృద్ధిని ఆర్థిక వ్యవస్థలో పరిమాణాత్మక, గుణాత్మక మార్పుగా పేర్కొనవచ్చు. **మానవ మూలధనం, మౌలిక సౌకర్యాలు, ప్రాంతీయ పోటీ తత్వం, భద్రత, అక్షరాస్యత, ఆరోగ్య ప్రమాణాలు** లాంటి బహుళ అంశాల్లో అభివృద్ధి సాధించడం ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో భాగంగా ఉంటుంది.
- ఆర్థికాభివృద్ధి, ఆర్థిక వృద్ధి మధ్య స్పష్టమైన వ్యత్యాసాలున్నాయి. **ఆర్థిక, సాంఘిక శ్రేయస్సులో భాగంగా ఆర్థికాభివృద్ధి మొదటి దశలో** ప్రభుత్వ జోక్యం అవసరమవుతుంది.
- ఆర్థిక వృద్ధి ప్రక్రియ అనేది **మార్కెట్ ఉత్పాదకత, స్థూల దేశీయోత్పత్తి** పెరుగుదలకు సంబంధించింది. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త **'అమర్త్యసేన్'** ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ఆర్థికవృద్ధిని ఒక అంశంగా వర్ణించారు.

## ☞ ఆర్థికాభివృద్ధి విధానాలు :

- ధరల స్థిరత్వం, అధిక ఉద్యోగిత, సుస్థిరవృద్ధి సాధన మొదలైనవి ప్రభుత్వ ఆర్థిక లక్ష్యాల్లో భాగంగా ఉంటాయి. వీటి సాధనలో ద్రవ్య విధానం, కోశ విధానం, విత్త సంస్థల నియంత్రణ, వాణిజ్యం, పన్నుల విధానం ప్రధాన పాత్ర పోషిస్తాయి.
- వస్థాపనా సౌకర్యాలైన హైవేస్, పార్కులు, గృహ వసతి, విద్య తదితర సదుపాయాల కల్పనతో పాటు నేరాలను నిర్మూలించడానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టడం కూడా ఆర్థికాభివృద్ధి విధానాల్లో భాగం.
- ఉపాధి కల్పన, శ్రామిక శక్తి అభివృద్ధి, చిన్న వ్యాపారాల అభివృద్ధి, వ్యాపార విస్తరణ, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ చేసుకోవడం, రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసం అవలంబించే విధానాలు ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి.
- అంతర్జాతీయ వాణిజ్యం, వినిమయ రేటు అనేవి ఆర్థికాభివృద్ధిలో ప్రధానమైన అంశాలు. కరెన్సీ విలువలు తరచుగా ఒడుదొడుకులకు గురవడం వల్ల ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు వాణిజ్య మిగులు లేదా లోటును ఎదుర్కొంటున్నాయి. ఈ స్థితి ఆర్థికాభివృద్ధిపై ప్రభావం చూపుతోంది.
- ఆర్థిక కోణంలో చూసినప్పుడు ప్రపంచవ్యాప్తంగా నిర్దిష్ట ప్రదేశానికి ప్రాధాన్యం ఉంది. ఒక దేశం లేదా అందులోని ప్రత్యేక ప్రదేశం కాంపిటీటివ్ అడ్వాంటేజ్‌కు ఒక ముఖ్య సాధనంగా నిలిచిన పరిస్థితులు ఉండటమే దీనికి కారణం. మూడో ప్రపంచ దేశాలు ఆర్థికాభివృద్ధి ప్రక్రియ వేగవంతంపై దృష్టి సారించాయి.
- ఒక దేశ స్థూల జాతీయోత్పత్తి అధిక రేటులో పెరిగినప్పటికీ అంటే అధిక ఆర్థికవృద్ధి సాధించినప్పటికీ దాని ఫలితాలు దేశంలో తక్కువ మందికి మాత్రమే అందవచ్చు. ఫలితంగా మిగిలిన ప్రజలు పేదరికంలో ఉంటారు.
- స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల వల్ల ప్రాంతీయ సమతౌల్య అభివృద్ధి సాధ్యం కాకపోవచ్చు. కొన్ని దేశాల్లో గ్రామీణ - పట్టణ ప్రాంతాలు, వివిధ సామాజిక వర్గాల మధ్య అసమానతలు పెరగవచ్చు. దీంతో ప్రజల ఆదాయంలో వ్యత్యాసాలు అధికమవుతాయి. ఈ కారణంగా అన్ని వర్గాల వారి శ్రేయస్సు మెరుగుపడదు. ఈ విధమైన స్థితిని ఆర్థికాభివృద్ధిగా పరిగణించలేం.
- ఆదాయ అసమానతల నిర్మూలన పేదరికం, నిరుద్యోగం తగ్గింపు విద్య, ఆరోగ్య ప్రమాణాల మెరుగుదల అవస్థాపనా సౌకర్యాల అభివృద్ధితో పాటు అధిక పారిశ్రామికీకరణ లాంటి అంశాలను ఆర్థికాభివృద్ధిలో భాగంగా పరిగణనలోకి తీసుకుంటారు.
- ఆర్థికవృద్ధి జాతీయోత్పత్తిలో పరిమాణాత్మక మార్పును మాత్రమే తెలుపుతుంది. ఆర్థిక వ్యవస్థలో జాతీయాదాయ పెరుగుదలతో పాటు సంస్థా పూర్వక, సాంకేతిక మార్పులతో కూడిన గుణాత్మక మార్పును ఆర్థికాభివృద్ధి వెల్లడిస్తుంది.
- నిర్దిష్ట ప్రాంతం లేదా ఒక దేశంలో సాపేక్ష ఆర్థిక పురోగతిని పరిశీలించడానికి ఆర్థికవేత్తలు అనేక స్థూల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సూచీలను ఉపయోగించారు. అవి:

| | | |
|---|---|---|
| 1. తలసరి స్థూల దేశీయోత్పత్తి | 2. ఆదాయ పంపిణీ | 3. అక్షరాస్యత, విద్య |
| 4. ఆరోగ్య సంరక్షణ అందుబాటు | 5. సామాజిక భద్రత, పింఛన్లు | 6. ఆధునిక రవాణా వ్యవస్థ |

## ☞ గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్ (GNHI) :

- ఒక దేశ ప్రగతిని కొలవడానికి స్థూల దేశీయోత్పత్తికి ప్రత్యామ్నాయంగా **'గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్'** ను తీసుకోవచ్చు. దేశ పురోగతిని అంచనా వేయడంలో జీడీపీ లాంటి ఒకే కొలమానంపై ఆధారపడటానికి బదులుగా జీఎన్‌హెచ్ఐని పరిగణనలోకి తీసుకోవడం కొంతవరకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ప్రజల **ఆధ్యాత్మిక, భౌతిక, సాంఘిక, పర్యావరణ** అంశాలతో పాటు ఆరోగ్యం తదితరాలు ఇమిడి ఉంటాయి.
- జీఎన్‌హెచ్ఐ కొలమానంలో పర్యావరణం ఒక ముఖ్య కారకంగా ఉంటుంది. **'గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్'** అనేది ఆర్థిక

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH: 8985095599

వ్యవస్థలోని ఆర్థిక ఉత్పత్తి విలువను మాత్రమే కాకుండా నికర పర్యావరణ ప్రభావం పౌరుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రగతి, ప్రజల మానసిక, భౌతిక ఆరోగ్యం కార్పొరేట్ల బలం రాజకీయ వ్యవస్థ మొదలైనవాటి గురించి వెల్లడిస్తుంది.

✤ గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ ఇండెక్స్ ఆధారంగా సుస్థిర అభివృద్ధిలో భాగంగా ప్రగతికి సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తూ ఆర్థికేతర అంశమైన శ్రేయస్సుకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని **'సెంటర్ ఫర్ భూటాన్ స్టడీస్'** అభిప్రాయపడింది.

✤ జీఎన్‌హెచ్‌ఐలో ఉండే ముఖ్యమైన అంశాలు (Domains) :

1. ఆరోగ్యం
2. పర్యావరణ వైవిధ్యం, సామర్థ్యం
3. మానసిక శ్రేయస్సు
4. సామాజిక ప్రగతి
5. జీవన ప్రమాణాలు
6. కాలం వినియోగం
7. సాంస్కృతిక వైవిధ్యం, సామర్థ్యం
8. సుపరిపాలన
9. విద్య

✤ 1972లో **జిగ్మే సింఘ్యే వాంగ్‌చుక్ జీఎన్‌హెచ్ సూచీని** ప్రతిపాదించారు. భూటాన్ ప్రగతికి ప్రామాణికంగా స్థూల దేశీయోత్పత్తికి బదులు గ్రాస్ **నేషనల్ హ్యాపీనెస్** కొలమానాన్ని ఉపయోగించడం ప్రయోజనకరమని ఆయన సూచించారు. **33 సూచీలను 9 డొమైన్ల** కింద విభజించి ఈ సూచీని రూపొందించారు.

✤ ఈ ఇండెక్స్‌ను రూపొందించడంలో **అల్కైర-ఫోస్టర్** పద్ధతిని వినియోగించారు. అన్ని **డొమైన్లకు** ఒకేవిధమైన **వెయిటేజీ** ఇచ్చారు. ప్రతి **డొమైన్** లోనూ లక్షిత సూచీలకు **అధిక వెయిటేజీ, సెల్ఫ్ రిపోర్టెడ్ సూచీలకు తక్కువ వెయిటేజీ** ఇచ్చారు.

✤ జీఎన్‌హెచ్‌ఐ ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి:

1. సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడం.
2. సాంస్కృతిక విలువలను కాపాడుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం.
3. సహజ పర్యావరణాన్ని పరిరక్షించడం.
4. సుపరిపాలన స్థాపన

✤ **'సెంటర్ ఫర్ భూటాన్ స్టడీస్'** సర్వేకు అవసరమైన ప్రశ్నావళిని మెరుగుపరుచుకొని గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ సర్వేను మొదటిసారిగా **2007 డిసెంబర్** లో నిర్వహించింది.

✤ సర్వే బడ్జెట్‌లో వ్యయ పరిమితి దృష్ట్యా 12 జిల్లాల్లో మాత్రమే ఈ సర్వే నిర్వహించారు. ఇందులో శాంపుల్ పరిమాణాన్ని 950కి పరిమితం చేశారు. రెండో సర్వే **ఏప్రిల్ 2010** లో ప్రారంభమై **డిసెంబర్ 2010** లో ముగిసింది. అన్ని ప్రాంతాల్లో సర్వే నిర్వహించడం ద్వారా ఇందులో **7142 శాంపుల్స్** తీసుకున్నారు.

## ➡ ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే అంశాలు :

✤ **1951**లో **భారత్‌లో 72 శాతం** శ్రామిక శక్తివ్యవసాయంపై ఆధారపడగా, ప్రస్తుతం ఈ మొత్తం **49 శాతానికి** తగ్గింది. ఇదే సమయంలో పారిశ్రామిక, సేవా రంగాలపై ఆధారపడే శ్రామిక శక్తి పెరిగింది. ఇప్పటికీ ఆర్థికాభివృద్ధి కేవలం ఆర్థిక పరమైన అంశాల వల్ల మాత్రమే కాకుండా సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ అంశాల వల్ల కూడా ప్రభావితమవుతుంది.

✤ భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ప్రజల **సంప్రదాయ విలువలు, మత ఆచారాలు, సాంఘిక వ్యవస్థ** ఆర్థికాభివృద్ధికి సహకరించేలా లేవు. ఉత్పత్తి కారకాల మధ్య **గమనశీలత, సాంకేతిక పరిజ్ఞానం** తక్కువగా ఉండటం తదితర కారణాల వల్ల మూలధనాన్ని వినియోగించుకునే శక్తి పరిమితం.

✤ స్వాతంత్ర్యం వచ్చాక మొదటి మూడు దశాబ్దాల్లో భారతదేశ తలసరి ఆదాయం సగటు వార్షిక వృద్ధి ఒక శాతం మాత్రమే.

✤ **1980** వ దశకం మధ్య భాగంలో ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల నెమ్మదిగా మార్కెట్లపై ఆంక్షలు తొలగాయి. **1991** తర్వాత సంస్కరణలు వేగవంతం కావడంతో భారత్ స్వేచ్ఛాయుత మార్కెట్ వ్యవస్థగా రూపొందింది.

## ☞ భారత్‌లో ఆర్థికాభివృద్ధి ప్రక్రియ :

✤ ఆర్థిక సంస్కరణలు వేగవంతం కావడంతో భారత జీడీపీ గణనీయంగా పెరిగింది. ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం **2015** లో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి **2.3 ట్రిలియన్ డాలర్లు.** ఈ ఏడాది తొలి త్రైమాసికంలో **భారత్ జీడీపీ 7.5 శాతం** వృద్ధి చెందగా, **చైనా వృద్ధి 7 శాతం** మాత్రమే. మన దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది.

✤ **2013-14** లో జీడీపీ **6.9 శాతం** వృద్ధి చెందగా, **2014-15 లో 7.3 శాతం** వృద్ధి చెందింది. **2014-15** లో భారత్‌లో సేవారంగం **10.1 శాతం, తయారీ రంగం 7.1 శాతం, వ్యవసాయ రంగం 0.2** శాతం చొప్పున వృద్ధి చెందాయి.

✤ సంస్కరణల అనంతర కాలంలో పేదరిక రేటు అంతగా తగ్గలేదు. సామాజికాభివృద్ధికి సంబంధించి ఆర్థికేతర కోణాల్లోనూ అంతగా ప్రగతి లేదు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95559

✤ పౌష్టికాహార లోపం ఉన్న అయిదేళ్ల లోపు చిన్నారుల సంఖ్య పెరుగుతోంది. **'2015 ఫోర్బ్స్ గ్లోబల్ 2000'** కంపెనీల జాబితాలో **56 భారతీయ సంస్థలు** స్థానం సంపాదించాయి.

✤ **రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓఎన్‌జీసీ, ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా స్టీల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ, టీసీఎస్** లాంటి సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి.

✤ **'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్-2015'** లో భారత్ **142 వ** స్థానంలో ఉండటం కొంత ఆందోళన కలిగించే పరిణామం. ఈ సూచీలో **చైనా 90, రష్యా 62, బ్రెజిల్ 120వ స్థానాలను** దక్కించుకున్నాయి.

✤ **'ఇండెక్స్ ఆఫ్ ఎకనమిక్ ఫ్రీడమ్-2015'** లో భారత్ **128 వ** స్థానంలో నిలిచింది. ఈ సూచీలో **హాంకాంగ్, సింగపూర్ తొలి** రెండు స్థానాల్లో ఉండగా, **చైనా 139, రష్యా 143వ** స్థానాల్లో ఉన్నాయి.

✤ ఆర్థికపరమైన, ఆర్థికేతర అంశాలు ఆర్థికాభివృద్ధిని నిర్ణయిస్తాయి.

### ➡ ఆర్థికపరమైన అంశాలు :

1) మూలధన కల్పన 2) సహజ వనరులు 3) వ్యవసాయ రంగంలో విక్రయం కాగల మిగులు
4) విదేశీ వాణిజ్యం 5) మూలధన - ఉత్పత్తి నిష్పత్తి

### ➡ ఆర్థికేతర అంశాలు :

1) మానవ వనరులు 2) సాంకేతిక విజ్ఞానం, సాధారణ విద్య 3) రాజకీయ స్వేచ్ఛ
4) అవినీతి 5) అభివృద్ధి సాధించాలనే కోరిక

### ➡ మూలధన కల్పన :

✤ ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో మూలధన కల్పన ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఉత్పత్తికి అవసరమైన భౌతిక పునరుత్పాదక కారకాల రాశే మూలధనం.

✤ ఉత్పత్తి కోసం యంత్రాలు, పరికరాలను అధిక మొత్తంలో వినియోగించుకోవాలంటే మూలధన కల్పన రేటును పెంచాలి. అభివృద్ధి చెందిన దేశాలు ముఖ్యంగా **జపాన్** త్వరితగతిన ఆర్థిక వృద్ధి సాధించడానికి అధిక మూలధన కల్పన రేటే కారణం.

✤ భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మూలధన కల్పన రేటు తక్కువ. నిర్బంధ డిపాజిట్ పథకాలు, అంతగా అవసరం లేని (conspicuous) వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, పెద్ద మొత్తంలో ఎఫ్‌డీఐలను ఆకర్షించటం, డబ్ల్యూటీవో నియమావళికి లోబడి వినియోగ వస్తువుల దిగుమతులపై ఆంక్షలు విధించడం ద్వారా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు స్థూల దేశీయ పొదుపు రేటు పెంచుకోవాలి. తద్వారా అధిక మూలధన కల్పన సాధ్యమవుతుంది.

### ➡ మూలధన - ఉత్పత్తి నిష్పత్తి :

✤ ఆర్థికాభివృద్ధి సాధనకు మూలధన-ఉత్పత్తి నిష్పత్తిని ఒక ముఖ్య కారకంగా పేర్కొనవచ్చు. ప్రతి యూనిట్ ఉత్పత్తికి అవసరమైన మూలధన యూనిట్ల సంఖ్యను మూలధన-ఉత్పత్తి నిష్పత్తి తెలుపుతుంది. ఇది నిర్ణీత కాలంలో వివిధ రంగాల్లో మూలధన ఉత్పాదకతను తెలుపుతుంది.

✤ మూలధన-ఉత్పత్తి నిష్పత్తి ఆర్థికాభివృద్ధి దశపై ఆధారపడి ఉంటుంది. ఒక ఆర్థిక వ్యవస్థలో జాతీయాదాయ వృద్ధి రేటును మూలధన-ఉత్పత్తి నిష్పత్తి, జాతీయ పొదుపు నిష్పత్తి తెలుపుతాయి.

### ➡ స్థూల జాతీయోత్పత్తి వృద్ధి :

✤ స్థూల జాతీయోత్పత్తి వృద్ధి సమీకరణం **హారడ్-డోమర్** నమూనాకు చెందింది. ఈ సమీకరణం ప్రకారం జీఎన్‌పీ వృద్ధి.. పొదుపు నిష్పత్తికి అనులోమానుపాతంలో, మూలధన-ఉత్పత్తి నిష్పత్తికి విలోమానుపాతంలో ఉంటుంది.

✤ జాతీయాదాయంలో అధిక వృద్ధిరేటు సాధనకు ఆర్థిక వ్యవస్థ పెట్టుబడి రేటు పెంచాలి, మూలధన-ఉత్పత్తి నిష్పత్తిని తగ్గించుకోవాలి.

### ➡ సహజ వనరుల వినియోగం :

✤ సహజ వనరుల లభ్యత, అభిలషణీయ వినియోగం ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. సహజ వనరుల కొరత లేకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే దేశాలు వేగంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తాయి.

✤ సహజ వనరుల అభిలషణీయ వినియోగంలేని దేశాల్లో ఆర్థికాభివృద్ధి సాధ్యపడదు. సహజ వనరుల లభ్యత అధికంగా ఉన్నప్పటికీ, ఆయా వనరుల అల్పవినియోగం కారణంగా ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఆర్థికాభివృద్ధి ప్రక్రియ వేగవంతం కాలేదు.

✤ భూమి కొరత ఉన్నప్పటికీ **బ్రిటన్, ఫ్రాన్స్** లు తమ వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించుకున్నాయి. సహజ వనరుల లభ్యత తక్కువగా ఉన్నా జపాన్‌లో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందింది.

RIGHT CHOICE ACADEMY KHAIRAM, HYDERABAD Ph: 89850 95599

✤ ఖనిజాలు, ముడి సరుకుల దిగుమతి ద్వారా బ్రిటన్ తన పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరిచింది. **ప్రొఫెసర్ లూయిస్** అభిప్రాయం ప్రకారం... అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో వెనుకబడటానికి ఆయా దేశాల్లో సహజ వనరులను వినియోగించుకోలేక పోవడం, అల్ప వినియోగం, దుర్వినియోగమే కారణం.

✤ ఆర్థికంగా, సాంకేతిక విజ్ఞాన పరంగా ఆయా దేశాలు వెనుకబడి ఉన్నందువల్ల సహజ వనరులను అఖిలషణీయంగా వినియోగించుకోలేక పోతున్నాయని **లూయిస్** అభిప్రాయపడ్డారు.

➡ **వ్యవసాయ రంగంలో విక్రయమయ్యే మిగులు :**

✤ వ్యవసాయ ఉత్పాదకతతోపాటు ఉత్పత్తి పెరుగుదల ఆర్థికాభివృద్ధిని నిర్ణయిస్తుంది. వ్యవసాయ రంగంలో విక్రయమయ్యే మిగులు అధికంగా ఉండటం ముఖ్యంగా గమనించాల్సిన విషయం.

✤ రైతు తన కుటుంబ అవసరాలకు పోనూ మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన ఉత్పత్తిని విక్రయం కాగల మిగులుగా భావిస్తాం. పట్టణీకరణ పెరుగుతోన్న నేపథ్యంలో ఆహార ధాన్యాల డిమాండ్ పెరుగుతోంది.

✤ డిమాండ్‌కు సరిపడా ఆహార ధాన్యాలు లభించకపోతే ఆహార ధాన్యాల కొరత ఏర్పడి వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

➡ **విదేశీ వాణిజ్యంలోని స్థితిగతులు :**

✤ విదేశీ వాణిజ్యంలో ప్రగతి ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేస్తుంది. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రాథమిక ఉత్పత్తుల ఎగుమతులకు సంబంధించి తులనాత్మక వ్యయ ప్రయోజనం కలిగి ఉంటాయి.

✤ అభివృద్ధి చెందిన దేశాలు తయారీ ఉత్పత్తుల ఎగుమతులకు సంబంధించి తులనాత్మక వ్యయ ప్రయోజనాన్ని కలిగి ఉంటాయి. ప్రాథమిక ఉత్పత్తుల విలువ తక్కువగా ఉండి తయారీ ఉత్పత్తుల విలువ ఎక్కువగా ఉండటం వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు వర్తక నిబంధనల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.

✤ స్వాతంత్ర్యానంతరం రెండేళ్లు మినహా భారత్ వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రాథమిక ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ అధిక విలువ ఉన్న తయారీ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటాయి. తద్వారా ఆయా దేశాలు చెల్లింపుల శేషంలో లోటు ఎదుర్కొంటాయి. ఫలితంగా ఈ దేశాలు విదేశీ మారక ద్రవ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు ప్రభుత్వాలు అవలంభించే విధానాలు ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేస్తాయి.

➡ **సాంకేతిక పరిజ్ఞానం :**

✤ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం... ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే ముఖ్య కారకం. సాంకేతిక ప్రగతి ద్వారా ఆయా దేశాలు ఆర్థిక ప్రయోజనాలు పొందుతాయి. సంస్థలు అంతర్గత, బహిర్గత ప్రయోజనాలు పొందుతాయి.

✤ నవకల్పనలకు అవకాశం ఏర్పడి పెద్ద ఎత్తున నవ కల్పనలను వినియోగించుకునే అవకాశాలు ఆర్థికాభివృద్ధి రేటును పెంపొందిస్తాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిన కారణంగా మూలధన వస్తువుల ఉత్పాదకత పెరుగుతుంది.

✤ **ప్రొఫెసర్ శామ్యూల్ సన్** అభిప్రాయంలో అధిక పెట్టుబడులు పెట్టే దేశం కంటే అధిక నవ కల్పనలు చేయగల దేశం త్వరితగతంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తుంది. సాంకేతిక ప్రగతి మూలధన పొదుపు, శ్రామిక పొదుపు స్థిరంగా ఉంటుంది.

✤ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సాంకేతిక ప్రగతి ద్వారా ఆర్థికాభివృద్ధి జరగాలంటే **'పరిశోధన, అభివృద్ధి'** పై ప్రభుత్వ రంగ పెట్టుబడులు పెరగాలి. దేశ అవసరాలకు అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలు అవలంభించినప్పుడు ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.

➡ **బహిర్గత అంశాలు :**

✤ ప్రపంచీకరణ నేపథ్యంలో ఒక దేశ ఆర్థికాభివృద్ధిని బాహ్య అంశాలు ప్రభావితం చేస్తాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురుధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, యూరో దేశాల సంక్షోభం, యువాన్ మూల్యహీనీకరణ ప్రభావం ప్రపంచంలోని ఇతర దేశాల ఆర్థికాభివృద్ధిపై ప్రభావం చూపుతున్నాయి. నిర్ణీత స్థాయిలో లభ్యమయ్యే విదేశీ వనరులు ఒక దేశ ఆర్థికాభివృద్ధి స్థాయిని నిర్ణయిస్తాయి.

➡ **వృత్తి నిర్మాణత :**

✤ ఒక దేశంలోని శ్రామిక జనాభా వృత్తి నిర్మాణతను ఆర్థికాభివృద్ధి నిర్ణయించే ప్రధాన కారకంగా పేర్కొనవచ్చు. వ్యవసాయ రంగంపై అధిక శ్రామిక శక్తి ఆధారపడటం ఆర్థికాభివృద్ధికి ప్రతిబంధకంగా ఉంటుంది.

✤ వ్యవసాయంపై పెరుగుతున్న శ్రామిక జనాభా ఒత్తిడిని ద్వితీయ, తృతీయ రంగాలకు తరలించగలిగినప్పుడు ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

# 17 బీమా రంగం (INSURANCE SECTOR)

✤ బీమా రంగాన్ని రెండు రకాలుగా విభజించవచ్చును.
1) జీవిత బీమా రంగం (Life Insurance) 2) సాధారణ బీమా రంగం (General Insurance)

## 1. జీవిత బీమా రంగం (Life Insurance) :

✤ **'1818'** లో కలకత్తాలో ఏర్పడిన **'ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ'** ద్వారా మనదేశంలో **'జీవిత బీమా రంగం'** ప్రారంభమైనది.
✤ 1956, సెప్టెంబర్ 1 న ప్రైవేట్ రంగంలో ఉన్న **LIB** (Life Insurance Business) ని **LIC** (Life Insurance Corporation) గా జాతీయం చేశారు.

☛ **గమనిక :** 1) LIC ప్రధాన కార్యాలయం గల ప్రదేశం : **ముంబాయి**
2) LIC ప్రస్తుత చైర్మన్ : **M. R. Kumar**
3) LIC మేనేజింగ్ డైరెక్టర్స్ : **శ్రీమతి ఉషా సాంగ్వాన్**
4) LIC ముఖ్య ఉద్దేశం : **కుటుంబంలో ఆదాయం సంపాదించే వ్యక్తి అకాల మరణం జరిగితే ఆ కుటుంబంలో వ్యక్తులకు బీమా కల్పిస్తుంది.**
5) Website : www.licindia.in

## 2. సాధారణ బీమా రంగం (General Insurance) :

➳ **1972 లో** సాధారణ బీమా పథకం (GIC - Genaral Insurance Corporation) జాతీయంచేశారు.
➳ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ : **Alice Vaidyan**
➳ G.I.C. website : **www.gicofindia.com**

☛ **గమనిక :** 1) **GIC అమలులోకి వచ్చిన సం॥ - 1978** నుంచి అమలులోనికి వచ్చింది.
2) దీని ముఖ్య ఉద్దేశ్యం : **ఆస్తినష్టం సంభవిస్తే బీమా కల్పిస్తుంది.**
3) దీని ప్రస్తుత చైర్మన్ : **Alice Vaidyan**
4) దీనికి **4 అనుబంధ బీమా కంపెనీలు** ఉన్నాయి.

| S.No. | Company | Head Quarter | Established Year | C & C.M.D | Website |
|---|---|---|---|---|---|
| 1. | National Insurance Company | Kolkata | 1906 | K. Sanath Kumar | www.nationalinsuranceindia.com |
| 2. | United Insurance Company | Chennai | 1938 | Sri A. Hoda | uiic.co.in/home |
| 3. | Oriental Insurance Company | New Delhi | 1947 | Mr.Balwanth Singh & Mr.Gopakumar | www.orientialinsurance.org.in |
| 4. | New India Assurance Companey | Mumbai | 1919 | G.Srinivasan | www.newindia.co.in |

➳ పై **4 కంపెనీలను 2000** సం॥లో కలిపి **GIPSA (General Insurance Public Sector Association)** గా ఏర్పాటుచేశారు.
➳ **ముఖ్య ఉద్దేశ్యం :** బలహీనవర్గాల వారికి విధించే వడ్డీరేట్లు తక్కువగా ఉండాలి.
✤ బీమారంగంలో పనితీరును మెరుగుపరచడానికి తగిన సిఫార్సులు చేసేందుకై **1993**లో నియమింపబడిన కమిటీ : **R.S.మల్హోత్రా కమిటీ.**

➡ **మల్హోత్రా కమిటీ సిఫార్సులు :**

1) బీమా రంగాన్ని సరళీకరించి ప్రైవేటు రంగానికి స్థానం కల్పించడం.
2) పునర్‌వ్యవస్థీకరణ ద్వారా GIC అసోసియేటెడ్ కంపెనీలు నాల్గింటికి స్వతంత్రను ఇవ్వాలి.

LIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

3) బీమా రంగాన్ని నియంత్రించేందుకు SEBI తరహాలో **Insurance Regulatory Development Authority (IRDA)** ని ఏర్పాటుచేయాలి.

➡ **Insurance Regulatory Development Authority (IRDA) :**

✤ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంవత్సరము : **19 ఏప్రిల్, 2000.**

➡ **IRDA విధులు :**

1. పాలసీదారుల ప్రయోజనాలను పరిరక్షించడం.
2. క్రమబద్ధమైన అభివృద్ధిని సాధించేలా బీమారంగాన్ని నియంత్రించడం.

☛ **గమనిక :** రైతులకు రుణాలు అందించే ఉద్దేశ్యంతో **అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్** ను ఏర్పాటుచేసిన సంవత్సరం : **డిసెంబర్ 2002.**

# 18 సామాజిక రంగం (SOCIAL SECTOR)

✤ ఒక దేశ ఆర్థిక పనితీరు **జిడిపి, తలసరి ఆదాయాలను** బట్టే కాకుండా, **విద్య, ఆరోగ్యం, గృహవసతి, గృహ సౌకర్యాలు, ఉపాధి స్థాయిలు, పౌరుల ఉద్యోగిత, పేదల శాతం, పేదల సంఖ్య** వంటి సామాజిక అంశాలు, **పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, అక్షరాస్యత నిష్పత్తులు, మరణరేట్లు, వ్యాధి నిరోధక టీకాల వ్యాప్తి, ప్రధాన వ్యాధుల నియంత్రణ, సురక్షిత తాగునీటి లభ్యత, మరుగుదొడ్లు** వంటి మానవవృద్ధి సూచీని నిర్ణయించే అంశాలను బట్టి కూడా నిర్ణయించబడుతుంది.

✤ ఈ మొత్తం ఆర్థిక అభివృద్ధి మహిళలతో సహా బలహీన, అణగారిన వర్గాలన్నింటిని, రాష్ట్రాలన్నింటిని పరిగణనలోకి తీసుకుంటుంది.

✤ సామాజిక వసతుల కల్పన అనేది ఒకదేశ ఆర్థిక అభివృద్ధిలో గణనీయమైన పాత్ర కలిగి ఉంటుంది.

✤ విద్య మరియు ఆరోగ్యం అనేవి ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రభావితం చేస్తాయని నిరూపించబడింది.

✤ విద్య, నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్), ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో శిక్షణ, కల్పన రూపంలో మానవ మూలధనం (human capital) పై ఖర్చు చేయడం శ్రామిక శక్తి ఉత్పాదకతను, ప్రజల సంక్షేమాన్ని పెంపొందిస్తుంది.

➡ **విద్య (Education) :**

✤ విద్యను రాష్ట్ర జాబితా నుండి ఉమ్మడి జాబితాలోకి చేర్చిన రాజ్యాంగ సవరణ : **42వ రాజ్యాంగ సవరణ ద్వారా (1976లో)**

✤ జాతీయ విద్యా విధానం మొదటిసారిగా రూపొందించబడిన సంవత్సరం : **1986**

✤ సార్వత్రిక విద్య అనే నినాదం అమలులోకి వచ్చిన సంవత్సరం : **1988**

✤ సర్వశిక్షా అభియాన్ (SSA) అనే పథకం ప్రారంభించిన సంవత్సరం : **2001**

✤ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం : **1995**

✤ ప్రస్తుతము విద్యా సంస్థలపై విధించే పన్ను (Education cess) యొక్క ముఖ్య ఉద్దేశ్యం : **కేంద్ర ప్రభుత్వంచే ఏర్పడిన ప్రారంభిక్ శిక్ష కోష్ (PSK) అనే సొసైటీ ద్వారా ఈ డబ్బును విద్యాభివృద్ధి కొరకు ఉపయోగిస్తారు.**

✤ కేంద్ర నిధులతో ఏర్పాడిన జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమము ప్రారంభమైన సంవత్సరం : **1994**

✤ మహిళా సమాఖ్య కార్యక్రమము (Education for women's equality) ప్రారంభమైన సంవత్సరం : **1989**

✤ **సర్వశిక్ష అభియాన్ (SSA) పథకం యొక్క ముఖ్య లక్ష్యాలు :**

1) 2005 నాటికల్లా 6-14 సం॥ల మధ్య ఉన్న వారందరూ సూళ్ళలో చేరాలి.

2) ప్రాథమిక విద్య స్థాయి (Primary) వరకు వున్న లింగ వ్యత్యాసాలను **2007** నాటికి, ప్రాథమిక విద్యాస్థాయి (Elementary) వరకు వున్న లింగ వ్యత్యాసాలను **2010** నాటికి నిర్మూలించడం.

3) **2010 నాటికి 100 శాతం ఎన్‌రోల్‌మెంట్** వుండటం. 4) నాణ్యవంతమైన ప్రాథమిక విద్యను అందించడం.

✤ జాతీయ అక్షరాస్యత మిషన్ (National Literacy mission) ఏర్పడిన సంవత్సరం : **1988**

✤ జాతీయ అక్షరాస్యత మిషన్ యొక్క ముఖ్య లక్ష్యం : **2007 నాటికి 75 శాతం అక్షరాస్యతను సాధించటం**

✤ వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, తెగల ఆర్థిక, విద్యా వికాసం కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధను చూపాలని తెలియజేసే రాజ్యాంగంలోని ఆర్టికల్ : **46 (ఆదేశ సూత్రాలు)**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 99859 95595

- ఈ లక్ష్యాలను సాధించుటకు రాజ్యాంగంలో ప్రత్యేకంగా పొందుపర్చబడిన నిబంధనలు & షెడ్యూల్స్ : **Art 330, 332, 335, 338 నుండి 342 వరకు మరియు 5, 6 షెడ్యూల్స్**
- 6-14 సం॥ మధ్యగల బాలలకు ఉచిత విద్యను అందించటం ఒక ప్రాథమిక హక్కుగా తెలియజేసే రాజ్యాంగ సవరణ : **86 వ రాజ్యాంగ సవరణ చట్టం-2002, డిసెంబరు 13.**
- రాజ్యాంగంలోని **21-ఎ ఆర్టికల్** లో పొందుపరచిన ప్రాథమిక హక్కు : **ఉచిత విద్యను అందించడం (6 నుంచి 14 సం॥ల మధ్యగల బాలబాలికలకు)**
- **శిక్ష కర్మి ప్రాజెక్టు** (SKP) అనే పథకము వెనుకబడిన తరగతులు, SC, ST విద్యార్థులకు విద్యనందించటానికి సంబంధించింది. ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రాష్ట్రం : **రాజస్థాన్**
- **నవోదయ విద్యాలయాలు** ప్రారంభించబడిన సంవత్సరం : **1985-86**
- **కేంద్రీయ విద్యాలయాలు** ప్రారంభించబడిన సంవత్సరం : **1962**
- **యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ (UGC)** 1956 పార్లమెంట్ చట్టం ద్వారా చట్టబద్ధతను పొందింది. ఐతే UGC సంస్థ స్థాపించిన సంవత్సరం : **1953**
- **కాపీరైట్స్ (Copy Right)** చట్టం చేయబడిన సంవత్సరం : **1957**
- **రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్** ను ప్రారంభించబడిన సంవత్సరం : **2009**
- భారత్‌లో ప్రాథమిక విద్య హక్కుపై చేసిన చట్టం ఎప్పటి నుండి అమలులోనికి వచ్చింది : **2010 ఏప్రిల్ 1**
- భారతదేశంలో **2010-11** నాటికి గుర్తింపు పొందిన వివిధ విద్యాసంస్థలు : **85.50 లక్షలు**
- భారతదేశంలో జాతీయ ప్రాధాన్యత పొందిన పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు సంఖ్య : **436**
- భారతదేశంలో జూనియర్ కళాశాలలు సంఖ్య : **71,814**
- **1951-52** లో వర్తమాన ధరల వద్ద కారక వ్యయ జి.డి.పి. (కోట్ల రూపాయలలో) : **10,080 కోట్లు**
- **2010-11** లో వర్తమాన ధరల వద్ద కారక వ్యయ జి.డి.పి (కోట్ల రూపాయలలో) : **రూ.71,57,412 కోట్లు**
- **2010-11** లో వర్తమాన ధరల వద్ద విద్యా రంగ కేటాయింపులు : **రూ.2,72,137.44 కోట్లు**
- **11వ పంచవర్ష ప్రణాళిక** కాలంలో సర్వశిక్ష అభియాన్ పథకానికి కేటాయించిన మొత్తం : **71,000 కోట్లు**

## ➡ ఆరోగ్యం (Health) :

- **జననీ సురక్ష యోజన** (JSY) పథకం ప్రారంభించబడిన సంవత్సరం : **2005, ఏప్రిల్ 12**
- **జననీ సురక్ష యోజన** (JSY) పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం : **ప్రసూతి, శిశుమరణాలను తగ్గించవచ్చనే ఉద్దేశంతో గర్భిణీ స్త్రీలు ఆస్పత్రులలో ప్రసవించడాన్ని ఈ పథకం ప్రోత్సహిస్తుంది.**
- వందేమాతరమనే పథకం ప్రారంభించబడిన సంవత్సరం : **2004 ఫిబ్రవరి 9**
- వందేమాతరమనే పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం : **ప్రసూతి మరణాలను తగ్గించాలనే ఉద్దేశంతో గర్భిణీ స్త్రీలకు ఉచిత చికిత్స, కౌన్సిలింగ్ తదితర సౌకర్యాలను అందించడం.**
- ప్లాస్మోడియమ్ ఫాల్సీఫెరమ్ అనే వైరస్ ద్వారా వ్యాప్తి చెందే మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించబడిన సంవత్సరం : **1953**
- **'క్యూలెక్స్ ఫాటిగన్స్'** అనే దోమకాటు వల్ల వచ్చే **ఫైలేరియా (బోధ కాలు)** జాతీయ నిర్మూలన కార్యక్రమం ప్రారంభించబడిన సంవత్సరం : **1955**
- ఏడిస్ ఈజెప్టి **(Aedes Aegypti)** దోమ వల్ల వచ్చే **డెంగ్యూ జ్వరం** మన దేశంలో మొదటిసారిగా ప్రబలిన ప్రదేశం : **కోల్‌కత్తా (1963)**
- **జాతీయ క్షయ (టివి) వ్యాధి నిర్మూలన కార్యక్రమం** ప్రారంభించబడిన సంవత్సరం : **1962**
- **కుష్ఠు వ్యాధి (లెప్రసీ) నిర్మూలన కార్యక్రమం** ప్రారంభించబడిన సంవత్సరం : **1955**
- **జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం** ప్రారంభించబడిన సంవత్సరం : **1976**
- **జాతీయ ఎయిడ్స్ నివారణ కార్యక్రమం** ప్రారంభించబడిన సంవత్సరం : **1992**
- **నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ కార్యక్రమం** ప్రారంభించబడిన సంవత్సరం : **1975-76**
- **పల్స్ పోలియో కార్యక్రమం** ప్రారంభించబడిన సంవత్సరం : **1995-96**
- **జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకము** ప్రారంభించబడిన సంవత్సరం : **2005-06**
- **భారతీయ సంప్రదాయక వైద్య** విధానాలను ప్రోత్సహించుటకు ఏర్పడిన శాఖ పేరు : **ఆయుష్ (ఆయుర్వేద, యోగ, సహజసిద్ధ, యునాని మరియు హోమియోపతి)**
- భారతదేశంలో ప్రణాళికబద్ధమైన అభివృద్ధి ప్రారంభమైనప్పటి నుంచి పేదరిక నిర్మూలనతో పాటు సామాజిక అభివృద్ధి : **పంచవర్ష ప్రణాళికల - ముఖ్య ఉద్దేశాలుగా కొనసాగుతున్నాయి.**
- **1951** లో భారత్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు/ ఉపకేంద్రాలు సంఖ్య : **725**

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. PH: 83850 95599

- **2011-12** లో భారత్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు/ ఉపకేంద్రాలు సంఖ్య : **1,76,820**
- **2011-12** లో భారత్‌లో గల నర్సుల సంఖ్య : **18,94,968**
- **1951** లో నమోదయి పోలియో కేసులు సంఖ్య : **29,709**
- **2011-12** లో నమోదయిన పోలియో కేసులు సంఖ్య : **సున్నా**
- ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) భారతదేశాన్ని **"పోలియో రహిత దేశంగా"** ప్రకటించిన సంవత్సరం : **2013, జనవరి 13**
- **2011** జనవరి 13న భారత్‌లో చివరిగా ఏ రాష్ట్రంలో పోలియో కేసు నమోదు అయిన రాష్ట్రం : **పశ్చిమ బెంగాల్**
- భారత్‌లో 1951 సంవత్సరంలో సగటున ప్రతి స్త్రీకి పుట్టే పిల్లల సంఖ్య : **6.0**
- **2010** సంవత్సరం నాటికి భారత్‌లో సగటున ప్రతి స్త్రీకి పుట్టే పిల్లల సంఖ్య : **2.5**
- **1951** సంవత్సరంలో భారత్‌లో సహజ జననాలరేటు : **40.8**
- **2011** సంవత్సరం నాటికి భారత్‌లో జననాల రేటు : **21.8**
- **నేషనల్ రూరల్ హెల్త్ మిషన్** ను ప్రారంభించిన సంవత్సరం : **2005**
- **ASHA**(Accredited Social Health Activist) అనగా : **శ్రేష్టమైన సామాజిక ఆరోగ్య కార్యకర్త**
- 2012 సెప్టెంబరు నాటికి భారత్‌లో గల ఆశా (Accredited Social Health Activist) కార్యకర్తల సంఖ్య : **8.84 లక్షలు**
- భారత్‌లో ఏర్పాటుచేసిన సాంఘిక ఆరోగ్య కేంద్రాల సంఖ్య : **245**
- జననీ శిశు సురక్షా కార్యక్రమంను ఏ సంవత్సరంలో ప్రారంభించిన సంవత్సరం : **2011 జూన్ 1**
- భారత్‌లో **12వ పంచవర్ష ప్రణాళికలో (2017 లోపు)** శిశుమరణాల రేటు 1000 మందికి తగ్గించాలని పెట్టుకున్న లక్ష్యం :**25 మందికి**
- **12వ పంచవర్ష ప్రణాళికలో** లింగ నిష్పత్తి లక్ష్యం : **950**
- **మాతృ మరణాల రేటును** పన్నెండవ ప్రణాళికా అంతానికి ప్రతి వెయ్యి మంది జననాలకు తగ్గించాల్సిన లక్ష్యంగా : **1 కి**
- **మొత్తం ఫలదీకరణ రేటు** తగ్గించాల్సిన లక్ష్యం : **2.1%**
- **పోషకాహార లోపం** గల 3 సంవత్సరాలలోపు పిల్లలను 2017 సంవత్సరానికల్లా తగ్గించాల్సిన శాతం : **27%**
- భారతదేశం 10 లక్షల కంటే ఎక్కువ జనాభాను కలిగి ఉన్న పట్టణాల సంఖ్య : **35**
- **UNICEF** : United Nations International Children's Education Fund.
- భారత ప్రభుత్వం **"జాతీయ నీటి సరఫరా, పారిశుధ్య పథకాన్ని"** ప్రారంభించిన సంవత్సరం : **1954**
- ఏ సంవత్సరం నుండి వేగత్వరితమైన గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని అమలుపరిచిన సంవత్సరం : **1992-93**
- పన్నెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో (2012-17) తాగు నీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన మొత్తం : **2,30,408 కోట్లు**
- **11వ పంచవర్ష ప్రణాళికా** కాలంలో అందించిన రక్షిత త్రాగునీరు నివాస ప్రాంతాల సంఖ్య : **6,65,052**
- **భారత్ నిర్మాణ్ పథకంలో** భాగంగా త్రాగునీరుకు కేటాయింపులు : **10,500 కోట్లు**
- **2006 మార్చి 21** వరకు వేగత్వరితమైన గ్రామీణ నీటి సరఫరా పథకం అమలుకు కేటాయింపులు : **66,000 కోట్లు**
- పదకొండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టిన నీటి సరఫరా మురికి నీటి కాలువలు, నీటి కాలువలు, దృఢవ్యర్థ పదార్థాల యాజామాన్య ప్రాజెక్టుల సంఖ్య : **1053**
- (2012-17) 12 వ పంచవర్ష ప్రణాళికా కాలంలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య ప్రాజెక్టులకు కేటాయింపులు : **99,187 కోట్లు**
- **అహ్లువాలియా కమిటీ** ప్రకారం 12వ ప్రణాళిక నుంచి పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు కేటాయింపులు : **3,20,908 కోట్లు**
- **2012 జులై - డిసెంబర్‌లో** NSS చేపట్టిన తాగునీటి, పారిశుద్ధ్యంపై నివేదికను విడుదల చేసిన సంవత్సరం : **2013 డిసెంబర్**
- **2012 అంచనా** ప్రకారం భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో 1000 మంది జనాభా త్రాగునీరు పొందుతున్నవారి సంఖ్య : **885**
- **2008-09** సం॥లో భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరమంతా తగినంత తాగునీరు పొందుతున్న గృహస్తుల శాతం :**86.2%**
- **2012** గణాంకాల ప్రకారం పట్టణ ప్రాంతాల్లో గృహస్తులు తగినంత త్రాగునీరు సరఫరాను పొందేవారి శాతం : **89.6%**
- **2008-09** సం॥లో మొత్తం గ్రామీణ ప్రాంతాల్లోని గృహస్తులలో తమ గృహవరణంలోనే తాగునీటిని పొందగలిగేవారి శాతం : **40.5%**
- **2012** సం॥లో భారతదేశం మొత్తం గ్రామీణ ప్రాంతాల్లోని గృహస్తులకు త్రాగునీరు గృహవరణంలోనే లభించేవారి శాతం : **46.1%**
- అత్యధికంగా పట్టణ ప్రాంతాల్లో ఇంటి ఆవరణంలోనే తాగునీరు పొందగలిగేవారున్న రాష్ట్రం : **హిమాచల్ ప్రదేశ్ (94.4%)**
- భాతరదేశ గ్రామీణ ప్రాంతాల్లో 1000 మంది గృహస్తుల్లో తాగునీటిని శుభ్రపరచి తాగుతున్నవారి సంఖ్య : **323**
- వివిధ పెద్ద రాష్ట్రాల పట్టణ ప్రాంతాల్లో శుభ్రపరచిన నీటిని సేవించే వారి సంఖ్య అత్యధికంగా ఉన్న రాష్ట్రం : **కేరళ (90.1%)**
- భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో గృహస్తులకు మొత్తం గృహకార్యకలాపాలకు తగినంత నీటిని పొందగలిగేవారి సంఖ్య : **860**
- **యన్.యస్.యస్.ఒ** (నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం) భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో 1000 మంది గృహస్తులలో ప్రతిరోజు కుళాయిల ద్వారా నీటిని పొందగలుగుతున్న వారి సంఖ్య : **753**
- ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐక్యరాజ్య సమితి పిల్లల నిధి ఉమ్మడిగా ఏ సంవత్సరంలో విడుదల చేసిన ప్రపంచ నీటి సరఫరా, పారిశుద్ధ్యం మదింపు నివేదికలో పారిశద్ధ్యం అనే భావనను నిర్వచనం చేసింది : **2000**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89850 95599

- **2008-09** వ సంవత్సరం భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు లేని వారు ప్రతి వెయ్యి మందిలో ఎంత మంది ఉన్నారు : **652**
- **జాతీయ నమూనా సర్వే ప్రకారం** (2012)లో భారత్‌లో పూర్తిగా మరుగుదొడ్లు కలిగిన రాష్ట్రం : **కేరళ**
- భారత ప్రభుత్వం సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం ప్రారంభించిన సంవత్సరం : **1999**
- **నిర్మల్ గ్రామ్ పురస్కార్** ను ప్రవేశపెట్టిన సంవత్సరం : **2005**
- 2008-09 ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి, యునిసెఫ్ అంచనా ప్రకారం ప్రపంచంలో ఇంకా బహిరంగ మలమూత్ర స్థావనం చేసే వాళ్ళు భారత్‌లో గల శాతం : **58%**
- **పన్నెండవ పంచవర్ష ప్రణాళికా** కాలంలో భారత్‌లో 50% గ్రామ పంచాయితీలు నిర్మల్ గ్రామపంచాయతీ హోదాను పొందాలని లక్ష్యంగా పెట్టుకున్న సంవత్సరం : **2017**
- వ్యక్తులకు గాని సహకార గృహనిర్మాణ సంస్థలకు గాని పునర్నిత్త సౌకర్యాన్ని కల్పించే సంస్థ : **నాబార్డ్**
- HUDCO : **హౌస్సింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (గృహ-పట్టణ అభివృద్ధి కార్పొరేషన్)**
- ఇందిరా ఆవాస్ యోజన పథకంను ప్రారంభించిన సంవత్సరం : **1985**
- ఇందిరా ఆవాస్ యోజన పథకం కోసం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు భరించే ఖర్చు నిష్పత్తి : **72 : 25**
- 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఇందిరా ఆవాస్ యోజన పథకం ద్వారా నిర్మించబడిన గృహాల సంఖ్య : **124.56 లక్షల గృహాలు**
- పదకొండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో **ఇందిరా ఆవాస్ యోజన పథకం** కోసం వినియోగించిన మొత్తం నిధులు : **53,002.19 కోట్లు**
- జాతీయ నమూనా సర్వే కార్యాలయం గల ప్రదేశం : **న్యూఢిల్లీ**
- భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా పక్కా గృహ నిర్మాణం కలిగిన జనాభా గల రాష్ట్రం : **ఉత్తరాఖండ్**
- ప్రతి 1000 భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో గాలి, వెలుతురు పొందగలిగే ఇళ్ళను నిర్మించుకొన్న వారి సంఖ్య : **263**
- కేరళ గ్రామీణ ప్రాంతంలో సగటు ఇంటి నేల వైశాల్యం అత్యధికంగా : **64.01 చదరపు మీటర్లు**
- భారతదేశంలో అత్యధికంగా గృహస్తులు ప్రత్యేక వంటగదిని కలిగిన రాష్ట్రం : **కేరళ (939)**
- భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి నేల సగటు వైశాల్యం గ్రామీణ ప్రాంతాల్లో : **40.03 చ.మీ.**
- భారతదేశ పట్టణ ప్రాంతాల్లో ఇంటినేల సగటు వైశాల్యం పట్టణ ప్రాంతాల్లో : **39.20 చదరపు మీటర్లు.**
- భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు సౌకర్యం లేనివారి శాతం : **60%**
- భారతదేశంలో పట్టణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు సౌకర్యం లేనివారి శాతం : **9.0%**
- భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో 1000 మంది గృహస్తులలో ప్రతిరోజు కుళాయిల ద్వారా నీటిని పొందుతున్న వారి సంఖ్య : **753**
- భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వెయ్యి మంది గృహస్తులకు తగినంత నీటిని పొందగలుగుతున్నవారి సంఖ్య : **860**
- భారత్‌లో అత్యధికంగా శుభ్రపరచిన నీటిని త్రాగుతున్న రాష్ట్రం : **గుజరాత్ (65.4%)**
- భారత్‌లో అత్యధిక పట్టణ ప్రాంతాల్లో శుభ్రపరచిన నీటిని త్రాగుతున్న రాష్ట్రం : **కేరళ (90.1%)**

## ☞ సామాజిక వ్యయ రంగ ధోరణులు :

- GDP శాతం పరంగా 2008-09 నుండి 2014-15 వరకు విద్యపై చేసే వ్యయం : **సుమారు 3%**
- 2013-14 సామాజిక సేవలపై చేసిన మొత్తం వ్యయంలో విద్యపై చేసిన వ్యయం : **11.6%**
- 2013-14 సామాజిక సేవలపై చేసిన మొత్తం వ్యయంలో ఆరోగ్యంపై చేసిన వ్యయం : **4.6%**
- రాష్ట్రస్థాయిలో విద్యపై 2013-14లలో మొత్తం రాష్ట్రం మూలధన వ్యయంలో అధికంగా ఖర్చుచేసిన రాష్ట్రం : **తమిళనాడు (12%)**
- రాష్ట్రస్థాయిలో విద్యపై 2013-14లలో మొత్తం రాష్ట్రం మూలధన వ్యయంలో అధికంగా ఖర్చుచేసిన రెండవ రాష్ట్రం : **ఉత్తరప్రదేశ్(8.67%)**
- రాష్ట్రస్థాయిలో విద్యపై 2013-14లలో మొత్తం రాష్ట్రం మూలధన వ్యయంలో అధికంగా ఖర్చుచేసిన మూడవ రాష్ట్రం : **గుజరాత్(6.67%)**
- తలసరి విద్యార్థిపై అత్యధికంగా విద్య కొరకు వ్యయం చేసిన రాష్ట్రాలు : **1) సిక్కిం & గోవా(రూ.2000) 2) తమిళనాడు(రూ.726)**
- 5 సం॥లలోపు శిశుమరణాల శాతం 1990లో 126 ఉండగా 2013లో 49కి తగ్గెను.
- 6 నెలల నుండి 19 సం॥ల లోపు పిల్లలు, పునరుత్పత్తి వయస్సులో ఉన్న మహిళలు, గర్భిణీ, బాలింత మహిళలలో రక్త హీనతను రూపుమాపేందుకు కేంద్రప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం : **నేషనల్ ఐరన్ ప్లస్ ఇనిషియేటివ్.**
- **2011 జనాభా లెక్కల ప్రకారం** బీహార్‌లో 77%, ఛత్తీస్‌ఘడ్‌లో 75%, జార్ఖండ్‌లో 78%, ఒడిషాలో 78% కుటుంబాలకు మరుగుదొడ్డి వసతి లేదు.
- **మానవాభివృద్ధి నివేదిక 2015 ప్రకారం** 188 దేశాలకు గాను భారతదేశం 130వ ర్యాంకులో నిలిచింది.
- **1980 నుండి 2014 మధ్య** భారతదేశ స్థూల జాతీయ ఆదాయ తలసరి ఆదాయం 338% పెరగగా సగటు జీవిత కాలం 14.1 సంవత్సరాలు, సగటున పాఠశాలలో గడిపే కాలం 3.5 సం॥లు పెరిగాయి.
- 2014లో భారతదేశ స్థాయిలో బ్యాంక్ అకౌంట్‌లు కలిగిన మహిళల శాతం : 25% నికి పెరిగింది. (గ్రామీణ ప్రాంతం 26.9%, పట్టణ ప్రాంతం 27.2%)
- మెట్రోపాలిటన్ ప్రాంతాలలో 29.7% మహిళలు మాత్రమే షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులలో అకౌంట్లు కలిగి ఉన్నారు.

RGH CHOPRA ACADEMY
KHAIRAM, HYDERABAD. Ph: 09850 95599

# 19 ప్రభుత్వ విత్తము (PUBLIC FINANCE)

## ☞ పరిచయం (Introduction) :

- ✧ ఆర్యుల కాలం నుండి పన్నులు వసూలు చేసే విధానం అమలులో ఉంది. ఈ ఆర్యుల కాలంలో **'బలి'** అనే పన్నులు వసూలు చేసేవారు.
- ✧ కౌటిల్యుని అర్థశాస్త్రం పన్నుల వ్యవస్థ గురించి విస్తృతంగా పేర్కొన్నది.
- ✧ Tax అనే పదం Taxo అనే లాటిన్ పదం నుండి ఆవిర్భవించింది.
- ✧ Taxo అనగా **అంచనా వేయగలను** అని అర్థం.
- ✧ ఆర్థికవేత్తల ప్రకారం ప్రతిఫలాలను ఆశించకుండా ప్రభుత్వానికి చట్ట ప్రకారం చెల్లించే ద్రవ్యాన్ని పన్ను అంటారు.
- ✧ సెలిగ్మన్ అనే ఆర్థికవేత్త అభిప్రాయం ప్రకారం పౌరుడు తనకు సంక్రమించిన ప్రత్యేక సదుపాయాలు, ప్రయోజనాలతో సంబంధం లేకుండా ప్రజలందరి శ్రేయస్సు కోసం ప్రభుత్వానికి నిర్బంధంగా చెల్లించే మొత్తమే పన్ను.
- ✧ QUID PRO QUO నియమం వర్తించని లావాదేవీని **పన్ను** అంటారు.
- ✧ QUID PROQUO అనే లాటిన్ పదానికి అర్థం Something for Something అనగా ప్రతి ద్రవ్య లావాదేవీ వెనుక ప్రతిఫలాపేక్ష ఉంటుంది. కానీ పన్నులకు ప్రతిఫలాపేక్ష ఉండదు.
- ✧ భారత ప్రభుత్వం అభివృద్ధి, సమానత్వం, స్థిరత్వం అనే లక్ష్యాలతో పన్నులను విధిస్తుంది.
- ✧ ప్రభుత్వానికి లభించే ప్రధాన ఆదాయ మార్గం పన్నులు.
- ✧ బలమైన, మెరుగైన సమాజాన్ని నిర్మించుటకు పన్నుల వ్యవస్థ సహకరిస్తుందని కౌటిల్యుడు పేర్కొన్నాడు.
- ✧ ప్రభుత్వ విత్త శాస్త్రం అంటే ప్రభుత్వం రాబట్టిన నిధులను ప్రభుత్వ ఖర్చుల నిమిత్తం వాడుటయే.
- ✧ 1929 లో సంభవించిన ఆర్థిక మాంద్యంతో ప్రభుత్వ వ్యయం యొక్క ప్రాధాన్యత పెరిగింది.

➡ **ప్రభుత్వ రాబడి :** ప్రభుత్వ రాబడి మార్గాలు 2 రకాలు. **1) పన్ను రాబడి** **2) పన్నేతర రాబడి**

### 1. పన్ను రాబడి :

- ✧ ప్రభుత్వానికి పన్నులు విధించడం ద్వారా వచ్చే రాబడి"
- ✧ తనకు సంక్రమించిన ప్రయోజనంతో సంబంధం లేకుండా ప్రజలందరి ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేసే వ్యయానికి వ్యక్తులు, సంస్థలు చేసే నిర్బంధ చెల్లింపులే పన్ను అని సెలిగ్మన్ అనే ఆర్థికవేత్త నిర్వచించాడు.
- ✧ ప్రభుత్వం జోక్యం చేసుకుని ధరలను నియంత్రించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

✤ **పన్ను లక్షణాలు :** 1) పన్నులు అనేవి నిర్బంధ చెల్లింపులు. 2) ప్రజల ఇష్టాయిష్టాలతో సంబంధం ఉండదు.
3) పన్ను చెల్లింపులో ప్రత్యక్ష ప్రతిఫలం లేదు. 4) ప్రజల సామాన్య ప్రయోజనాల కోసం విధించబడును.
5) పన్ను చెల్లింపులో త్యాగం ఇమిడి ఉంది.

### 2. పన్నేతర రాబడి

1. ఫీజులు 2. ప్రభుత్వ రంగ సంస్థల లాభాలు 3. జరిమానా, పెనాల్టీలు
4. భూములు, ప్రభుత్వ ఆస్తుల నుండి వచ్చే రాబడి 5. గ్రాంట్లు, విరాళాలు
6. ప్రభుత్వ వాణిజ్య ఆదాయాలు 7. ప్రత్యేక విధింపు 8. ఎస్చీట్స్ (Escheats)

✤ **ఫీజులు :** ప్రభుత్వ సేవల ద్వారా ప్రత్యేక ప్రయోజనం పొందేవారు నిర్బంధంగా చెల్లించేది.
**లక్షణాలు :** 1) ఫీజు చెల్లించేవారికి సమాన ప్రతిఫలం ఉంటుంది. అనగా **Quid Pro Quo** నియమం వర్తిస్తుంది.
2) సేవలకు అయ్యే వ్యయం బట్టి ఫీజులు నిర్ణయిస్తారు.

✤ **పన్నుకీ - ఫీజుకీ తేడా :**

- ✧ పన్నులు చెల్లింపు సామర్థ్యం ఆధారంగానూ, ఫీజులు అని అందించే ప్రయోజనాన్ని బట్టి విధించడం జరుగుతుంది.
- ✧ ఫీజులు ప్రత్యేక సౌకర్యం కోసం, పన్నులు సమాజ సంక్షేమం కోసం చెల్లించబడతాయి.
- ✧ ఫీజు ఆ సేవను అందజేయుటకు సరిపడినంతగా ఉంటుంది. పన్ను విషయంలో అలా కొలవలేము.

✤ **జరిమానాలు, పెనాల్టీలు :**

- ✧ వ్యక్తులు ప్రభుత్వ ఒప్పందాలను ఉల్లంఘించినపుడు వారిపై జరిమానాలు విధించబడును.
- ✧ నేరాలు అరికట్టడమే దీని ఉద్దేశ్యం కానీ ప్రభుత్వ రాబడిని పెంచుకోవడం కాదు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM HYDERABAD. PH: 83850 95599

✣ **గ్రాంట్లు :** ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వానికి అందించే ద్రవ్య సహాయాన్ని గ్రాంటు అంటారు.
**ఉదా :** విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి
✾ కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే గ్రాంట్లు, విదేశాలు కేంద్రానికి ఇచ్చే గ్రాంట్లు.

✣ **అభివృద్ధి పన్ను :** ప్రభుత్వం ఏదైనా అభివృద్ధి కార్యక్రమం చేపట్టినపుడు దాని ద్వారా ప్రయోజనం పొందేవారి నుండి దశలవారీగా వసూలు చేసేది. **ఉదా :** Toll Tax.

✣ **ప్రత్యేక విధింపు :** ప్రభుత్వం తలపెట్టిన పనుల వల్ల ఆస్తుల విలువ పెరిగితే ఆస్తి యజమాని నుండి వారు పొందిన లాభానికి అనుపాతంలో ఆ పనికి అయ్యే ఖర్చును రాబట్టడానికి ఏకమొత్తంగా ప్రభుత్వ వసూలు చేసేదే ప్రత్యేక విధింపు.
**ఉదా :** నీటిపారుదల ప్రాజెక్టు నిర్మిస్తే దానికి ఇరువైపులా భూముల విలువ పెరగవచ్చు. ఆ ఆస్తి యజమాని నుండి దీన్ని వసూలు చేస్తారు. దీనిలో Quid Pro Quo నియమం ఉంటుంది.

✣ **ఎసీట్స్ (Escheats) :** చట్టబద్ధమైన వారసులు లేకుండా ఎటువంటి వీలునామా రాయకుండా వ్యక్తులు మరణించినపుడు వారి సంపదను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. దీన్నే ఎస్చీట్స్ అంటారు.

➡ **పన్నుల వర్గీకరణ :**

**1. పురోగామి పన్నుల వ్యవస్థ :**

✧ ధనికులపై అధిక పన్ను భారం, అల్పాదాయ వర్గాలకు తక్కువ పన్ను భారం ఉంటుంది.
✧ ఆదాయం పెరిగే కొలది పన్ను చెల్లింపు భారం పెరుగుతుంది.
✧ సాంఘిక న్యాయం, సమసమాజ స్థాపన అనే లక్ష్యాలతో పురోగామీ పన్నులు విధించబడతాయి.
✧ భారతదేశంలో విధించే ప్రత్యక్ష పన్నులు పురోగామీ పన్నుల విధానాన్ని అనుసరిస్తాయి.

**2. తిరోగామి పన్నుల వ్యవస్థ :**

✧ ధనికులపై తక్కువ పన్ను భారం వుంటుంది. ఆదాయం తగ్గే కొలది పన్ను చెల్లింపు భారం అధికమవుతుంది.
✧ ఆదాయం పెరిగే కొలది పన్ను భారం తగ్గుతుంది.
✧ ప్రపంచంలో ఈ రకమైన పన్నులు సాధారణంగా విధించరు.
✧ 1981 లో శ్రీమతి ఇందిరాగాంధీ పారిశ్రామిక ఉత్పత్తులను ప్రోత్సహించుటకు ఈ రకమైన ప్రత్యేక పన్నును ప్రవేశపెట్టారు (1984 లో రద్దు చేయబడింది).

➡ **అనుపాత పన్నులు (Proportional Taxes)**

✧ ఆదాయం, హోదాలతో సంబంధం లేకుండా నిర్దిష్ట పన్ను రేటుగల వ్యవస్థ.
✧ భారత్‌లో విధించే పరోక్ష పన్నులు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి.

➡ **డిగ్రెసివ్ పన్ను :**

✧ ఆదాయం పెరిగిన కొద్దీ పన్ను రేటు తగ్గడాన్ని **డిగ్రెసివ్ పన్ను** అంటారు.
✧ పన్ను భారాన్ని భరించేవారిని బట్టి పన్నులు 2 రకాలు, 1) ప్రత్యక్ష పన్ను 2) పరోక్ష పన్ను
✧ వ్యక్తి పన్ను చెల్లించడం వల్ల కోల్పోయే ద్రవ్యమునే ద్రవ్య భారం అంటారు. ఈ ద్రవ్యభారం 2 రకాలు.
1) పన్ను ఆరంభ భారం 2) తుది భారం
✧ ప్రభుత్వం పన్ను విధించినపుడు దాన్ని మొదటగా చెల్లించిన వ్యక్తి భరించే భారమే పన్ను తొలి భారం.
✧ పన్నును చివరికి ఎవరు చెల్లిస్తారో లేదా ఎవరు భరిస్తారో ఆ భారమే అంతిమభారం.
**ఉదా :** 1) రాష్ట్ర ప్రభుత్వం అమ్మకం పన్ను విధిస్తే మొదటిసారి వస్తువును అమ్మేవారు దాని తొలిభారం భరించగా, వస్తువుల్ని కొనుగోలు చేసిన వినియోగదారుడు తుది భారాన్ని భరించును.
2) వినోద పన్ను యొక్క తొలి భారాన్ని థియేటర్ యజమాని, తుది భారాన్ని ప్రేక్షకుడు భరించును.
3) సేవా పన్ను యొక్క తొలి భారాన్ని సేవలు అందించేవారు, తుది భారాన్ని వినియోగదారుడు భరించును.

**1. ప్రత్యక్ష పన్ను (Direct Tax)**

✧ పన్ను యొక్క తొలి, తుది భారాలను ఒకే వ్యక్తి భరిస్తే అనగా పన్ను భారాన్ని బదిలీ చేయుటకు వీలు లేకపోతే అది ప్రత్యక్ష పన్ను
**ఉదా :** 1. ఆదాయపు పన్ను 2. బహుమతి పన్ను 3. కార్పొరేట్ పన్ను 4. స్టాంప్ డ్యూటీ
5. సంపద పన్ను 6. వడ్డీ పన్ను 7. వృత్తి పన్ను 8. ఎస్టేట్ డ్యూటీ
9. వ్యయ పన్ను 10. క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ 11. ఫ్రింజ్ బెనిఫిట్ ట్యాక్స్

☛ **గమనిక :** ఒక కంపెనీ తన ఉద్యగులకు అందించే సౌకర్యాలపై ప్రభుత్వం విధించే పన్ను **ఫ్రింజ్ బెనిఫిట్ ట్యాక్స్.**

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph : 89850 95599

## 2. పరోక్ష పన్ను

✧ పన్ను తొలి భారం ఒకరిపైన, అంతిమ భారం మరొకరి పైనా పడితే, అనగా పన్ను భారాన్ని బదిలీ చేయడానికి వీలుంటే అది పరోక్ష పన్ను.

**ఉదా :** 1. కేంద్ర ఎక్సైజ్ సుంకం 2. కస్టమ్స్ సుంకాలు 3. రాష్ట్ర అమ్మకపు పన్ను
4. రాష్ట్ర ఎక్సైజ్ సుంకం 5. మోటారు వాహనాలపై పన్ను 6. కేంద్ర సేవా పన్ను
7. విద్యుచ్ఛక్తిపై పన్ను 8. వినోదపు పన్ను
9. ఆక్ట్రాయ్ పన్ను (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోకి వస్తువులు ప్రవేశించినపుడు విధించే పన్ను)

### ✤ ప్రత్యక్ష పన్నులు – ప్రముఖుల నిర్వచనాలు :

✧ పన్ను భాగాన్ని బదిలీ చేయడానికి వీలుకాని పన్ను – **పి.ఇ. టేలర్**
✧ ఆదాయం ఆధారంగా విధించే పన్ను – **ఎ.ఆర్. ఫ్రెస్ట్**
✧ ఆదిమ భారం, అంతిమ భారం ఒకే వ్యక్తిపై ఉండే పన్ను – **జె.ఎస్. మిల్**

### ✤ ప్రత్యక్ష పన్నుల యొక్క సుగుణాలు :

1) ఆదాయ అసమానతలను తగ్గిస్తాయి. 2) ఆదాయ పంపిణీని మెరుగుపరచవచ్చు. 3) వీటికి వ్యాకోచత్వం ఎక్కువ
4) రాబడిని ఖచ్చితంగా అంచనా వేయవచ్చు. 5) వీటిని వసూలు చేయడానికి అయ్యే ఖర్చు తక్కువ.

### ✤ పత్యక్ష పన్నుల లోపాలు :

1) పన్ను ఎగవేతకు ఆస్కారం ఎక్కువ ఉంటుంది. 2) ఈ పన్నులు పొదుపు చేయాలనే కోరికను తగ్గిస్తాయి.
3) అధికారులు పన్ను వసూలు చేసేటప్పుడు అధికార దుర్వినియోగానికి పాల్పడతారు.
4) ప్రత్యక్ష పన్నుల చట్టాలు ప్రజలకు సులభంగా అర్థం కావు.
5) ఈ పన్నుల పరిధిలోకి కొద్దిమంది మాత్రమే రావడం వలన ఆదాయం తక్కువగా వస్తుంది.

### ✤ పరోక్ష పన్నులు – ప్రముఖుల నిర్వచనాలు :

✧ పన్ను భారాన్ని బదిలీ చేయడానికి వీలున్న పన్ను – **పి.ఇ. టేలర్**
✧ వ్యయం ఆధారంగా విధించే పన్ను పరోక్ష పన్ను – **ఎ.ఆర్. ఫ్రెస్ట్**
✧ ఆరంభ భారం ఒకరిపైన, అంతిమ భారం మరొకరి పైన పడే పన్ను – **జె.ఎస్. మిల్**

### ✤ పరోక్ష పన్నుల సుగుణాలు :

1) పన్నులు చెల్లిస్తున్నామన్న భావన కలగదు. 2) పన్ను ఎగవేతకు అవకాశం లేదు.
3) హానికర వస్తువుల వినియోగాన్ని తగ్గించవచ్చు. 4) ఈ పన్నులను అన్ని వర్గాల ప్రజలు చెల్లిస్తారు.
5) పరోక్ష పన్నులు పొదుపు, పెట్టుబడులను ప్రోత్సహిస్తాయి.

### ✤ పరోక్ష పన్నుల లోపాలు :

1) ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. 2) సమతా నియమాన్ని పాటించవు. 3) పన్ను వసూలు వ్యయం అధికం.

### ➡ ఆదాయపు పన్ను (Income Tax)

✧ ప్రపంచంలో మొదటిసారిగా 1798 లో ఇంగ్లాండ్‌లో ఆదాయపు పన్నును ప్రవేశపెట్టారు.
✧ మనదేశంలో ఆదాయపు పన్ను చట్టం ప్రవేశపెట్టిన సంవత్సరం 1860 (జేమ్స్ విల్సన్).
✧ ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టాన్ని 1961 లో ప్రవేశపెట్టారు.
✧ **5 రకాల** ఆదాయాలపై ఆదాయపు పన్ను విధిస్తారు.
1) జీతభత్యాలు 2) ఇళ్ళ అద్దెల ద్వారా లభించే ఆదాయం
3) మూలధన రాబడులపై పన్నులు 4) వృత్తి, వ్యాపారం ద్వారా లభించే ఆదాయం
5) ఇతర మార్గాలు. **ఉదా :** గుర్రం పందేలు, లాటరీలు, టీవీ షోల ద్వారా లభించే ఆదాయం.
✧ ఆదాయపు పన్నును చెల్లించే సామర్థ్యం ఆధారంగా విధిస్తారు. ✧ మనదేశంలో ఆదాయపు పన్ను పురోగామి ప్రత్యక్ష పన్ను.
✧ రాబడిలో కార్పొరేట్ పన్ను తర్వాత **రెండవ స్థానం** ఆదాయపు పన్నుదే.
✧ **Tax Avoidance :** చట్టబద్ధంగా ప్రభుత్వం ఇచ్చిన మినహాయింపును చూపి పన్ను పరిధి నుండి తప్పించుకోవడాన్ని Tax Avoidance అంటారు.
✧ **Tax Evasion :** చట్ట వ్యతిరేకంగా తప్పుడు లెక్కలు చూపించి పన్ను ఎగవేయడాన్ని **Tax Evasion** అంటారు.

**నిర్ధిష్ట పన్ను (Specific Tax) :** వస్తువు బరువు లేదా నాణ్యతను బట్టి పన్నులు విధించడాన్ని **నిర్ధిష్ట పన్ను** అంటారు.

### ➡ అడ్వలోరం (Advalorem)

✧ వస్తువు యొక్క విలువనుబట్టి ఆ విలువలో ఎంతో కొంత శాతం పన్ను విధించడాన్ని **అడ్వలోరం** అంటారు.
✧ వస్తువు ధర పెరిగేకొద్దీ అడ్వలోరం పన్ను విలువ పెరుగుతూ వుంటుంది.

RIGHT CHOICE ACADEMY KHAIRAM, HYDERABAD. Ph : 89550 95599

### ➡ లాఫర్ వక్రరేఖ

- ✧ పన్ను రేటుకీ, పన్ను రాబడికి మధ్యగల సంబంధాన్ని తెలియజేస్తుంది.
- ✧ పన్ను రేటు పెరిగిన కొద్దీ పన్ను రాబడి ఒక పరిమితి వరకూ పెరుగుతుంది. ఒక పరిమితి దాటిన తర్వాత పన్ను రేటు పెరిగితే పన్ను రాబడి పెరగడానికి బదులుగా తగ్గుతుంది.
- ✧ అంటే పన్ను రేటుకీ, పన్ను రాబడికీ మొదట ధనాత్మక సంబంధం, తర్వాత రుణాత్మక సంబంధం ఉంది.

### ➡ CESS (Center of Experimental Social Services)

- ✧ CESS అనగా Tax on Tax. పన్నుపై విధించబడే అదనపు పన్ను.
- ✧ CESS ను ఏదైనా ఒక ప్రత్యేక అవసరానికి నిధులను సేకరించడానికి విధిస్తారు.
- ✧ CESS ద్వారా లభించే నిధులను కేవలం విద్యారంగ అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేయవలెను.

### ✤ కృషి కళ్యాణ్ సెస్

- ✧ 2016 జూన్ 1 నుండి అమలులోకి వచ్చింది.
- ✧ వ్యవసాయరంగాన్ని అభివృద్ధిచేయుటకు ఈ సెసను ఖర్చు చేస్తారు. ✧ కృషి కళ్యాణ్ సెస్ 0.50%.

### ✤ కార్పొరేషన్ ట్యాక్స్ (Corporation Tax)

- ✧ భారత కంపెనీల ఆదాయం పై సర్‌టాక్స్ పేరుతో పన్ను ప్రవేశపెట్టారు.
- ✧ దీనిని 1965-66 నుంచి కార్పొరేషన్ పన్నుగా పిలుస్తున్నారు.
- ✧ రిజిస్టర్ అయిన కంపెనీలు, కార్పొరేషన్ల ఆదాయంపై విధించే పన్ను కార్పొరేషన్ పన్ను.
- ✧ ప్రస్తుతం ఎక్కువ ఆదాయం కార్పొరేషన్ పన్ను ద్వారా వస్తోంది.
- ✧ విదేశీ కంపెనీలపై 40% కార్పొరేషన్ పన్ను విధిస్తున్నారు.
- ✧ రాజా చెల్లయ్య కమిటీ తన పన్ను సంస్కరణలలో కార్పొరేషన్ ట్యాక్స్ ను తగ్గించాలని సిఫార్సు చేసింది.

### ➡ ఎగ్జిట్ పన్ను (Exit Tax)

- ✧ దేశీయంగా ఉన్నత చదువులు చదివిన తర్వాత ఇతర దేశాలలో ఉద్యోగాలు చేయడానికి వెళ్ళేవారిపై విధించే పన్నును **ఎగ్జిట్ పన్ను** అంటారు.
- ✧ ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ లాంటి కళాశాలల్లో చదివి ఆ చదువులో ఇతర దేశాలలో ఉద్యోగాలు చేయడానికి వెళ్ళే గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లపై ఎగ్జిట్ పన్ను విధించాలని కేంద్ర మానవ వనరుల శాఖ సిఫార్సు చేసింది.

### ➡ భత్యాలపై పన్ను (Fringe Benefit Tax)

- ✧ కార్పొరేట్ సంస్థలు, కంపెనీలు తమ ఉద్యోగులకు అదనంగా కల్పించే భత్యాలు, సదుపాయాలపై విధించే పన్ను.
- ✧ దీనిని 2005-06 లో తొలిసారిగా ప్రవేశపెట్టారు. ✧ దీనిని యజమానులే చెల్లించాలి.
- ✧ 2007-08 లో ఈ పన్ను పరిధిలోకి కంపెనీలు ఉద్యోగులకు కేటాయించే షేర్లను కూడా తీసుకువచ్చారు.

### ✤ కేంద్ర ఎక్సైజ్ సుంకం (Central Exise Duty)

- ✧ దీన్ని 1894 లో ప్రవేశపెట్టారు. ✧ దేశంలో వస్తూత్పత్తి పై దీన్ని విధిస్తారు. ✧ ఉత్పత్తిదారుడు సుంకాన్ని చెల్లించవలెను.
- ✧ రాజ్యాంగం ప్రకారం ఆల్కహాల్, నల్లమందు మినహా నూతనంగా ఉత్పత్తి చేయబడే ప్రతీ వస్తువుపై కేంద్ర ప్రభుత్వం సుంకాన్ని విధిస్తుంది.
- ✧ ఈ సుంకం ఎగవేత అధికంగా ఉండటంతో 1978 లో ఎల్.కె. కమిటీ MANVAT (Manufacturing Valute Added Tax) అనే పేరుతో నూతన విధానాన్ని సిఫార్సు చేసింది. కానీ దీనిని ప్రభుత్వం ఆమోదించలేదు.
- ✧ 986 ఏప్రిల్‌లో భారత ప్రభుత్వం MODVAT (Modified Value Added Tax) ను ప్రవేశపెట్టింది.
- ✧ 2000 సం॥ ఏప్రిల్ నుండి రాజా చెల్లయ్య కమిటీ సిఫార్సుల మేరకు MODVAT ను CENVAT (Central Value Added Tax) గా మార్పు చేశారు.

### ✤ కస్టమ్స్ సుంకం (Customs Duty)

- ✧ కస్టమ్స్ సుంకం అనగా ఎగుమతి, దిగుమతి సుంకం. ✧ ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన సుంకం కస్టమ్స్ సుంకం.
- ✧ వస్తువును బట్టి, దేశాన్ని బట్టి సుంకపు రేటు నిర్ణయిస్తారు. ✧ 1972 లో ఆధునిక కస్టమ్స్ చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

### ➡ సేవా పన్ను (Service Tax)

- ✧ సేవా పన్నును రాజా చెల్లయ్య కమిటీ సిఫారసు చేసింది.
- ✧ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా 1994-95 లో 3 సేవలపై (టెలికామ్, బీమా, స్టాక్ బ్రోకరేజ్) సేవా పన్ను ప్రవేశపెట్టారు.
- ✧ మొత్తం పన్ను రాబడిలో సేవా పన్నుల వాటా 13% పైనే ఉంది.
- ✧ 2006-07 నుండి సేవా పన్ను పైన 2% విద్యా సెస్ ప్రవేశపెట్టారు.
- ✧ **2017 జులై 1** నుండి GST అమలులోకి రావడంతో సేవా పన్ను దానిలో భాగమైంది.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD Ph : 09850 95599

### ✣ స్వచ్ఛ భారత్ సెస్

✧ సేవా పన్ను పరిధిలోకి వచ్చే అన్ని సేవల పైన స్వచ్ఛభారత్ సెస్‌ను 0.50% గా 2015 నవంబర్ 15 నుండి విధిస్తున్నారు.
✧ దీని నుండి వచ్చే మొత్తాన్ని స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు ఉపయోగిస్తారు.
✧ ఈ నిధులు కేంద్రానికి చెందుతాయి. ఇవి రాష్ట్రాలకు పంపిణీ చేయబడవు.

## ➡ వస్తు సేవల పన్ను (Goods and Services Tax - GST)

✧ GST ని అమలు చేసిన తొలి దేశం : **ఫ్రాన్స్**
✧ GST ని ఎన్ని దేశాలు అమలు చేస్తున్నాయి : **160**
✧ GST నినాదం : **ఒకే దేశం - ఒకే పన్ను - ఒకే మార్కెట్.**
✧ GST ఎప్పటి నుండి అమలులోకి వచ్చింది : **2017 జులై 1**
✧ GST అనేది పరోక్ష పన్నుల చరిత్రలోనే అతిపెద్ద సంస్కరణగా చెప్పవచ్చు.
✧ 2000 సం॥లో భారత్‌లో మొదటిసారిగా GST కోసం ప్రతిపాదన ఎవరు చేశారు : **అసిమ్‌దాస్ గుప్తా**
✧ 2003లో **అటల్‌బిహారీ వాజ్‌పేయి** ప్రభుత్వం పన్నుల సంస్కరణలను వేగవంతం చేయడానికి ఎవరి అధ్యక్షతన ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేశారు : **విజయ్‌కేల్కర్**
✧ GST కి సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు ఎన్నవది : **122 వది.**
✧ GST కి సంబంధించిన రాజ్యాంగ సవరణ చట్టం ఎన్నవది : **101 వది.**
✧ 101 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాష్ట్రపతి ఆమోదంతో GST చట్టరూపం ఎప్పుడు దాల్చింది : **2016 సెప్టెంబర్ 8**
✧ GST ని ఆమోదించిన మొదటి రాష్ట్రం : **అసోం.**
✧ GST ని ఆమోదించిన చివరి రాష్ట్రం : **జమ్ము-కాశ్మీర్.**
✧ GST బిల్లును రాజ్యసభ ఆమోదించిన రోజు : **2016 ఆగస్ట్ 3.**
✧ GST బిల్లును లోక్‌సభ ఆమోదించిన రోజు : **2016 ఆగస్ట్ 8.**
✧ GST అమలులోకి రావడం వల్ల కేంద్ర స్థాయిలో ఉన్న పరోక్ష పన్నులైన **సేవాపన్ను, కేంద్ర ఎక్సైజ్ సుంకం, అదనపు ఎక్సైజ్ సుంకం, కస్టమ్స్ సుంకాలు** GST లో విలీనం అయ్యాయి.

## ➡ GST మండలి (GST Council)

✧ GST బిల్లు ప్రకారం ఈ చట్టం అమలులోకి వచ్చిన 60 రోజుల లోపు రాష్ట్రపతి GST కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి.
✧ GST కౌన్సిల్ గురించి వివరించే రాజ్యాంగ నిబంధన **279(A).**
✧ GST మండలికి కేంద్ర ఆర్థికమంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తారు.
✧ కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి మరియు అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులు GST కౌన్సిల్లో సభ్యులుగా ఉంటారు.
✧ GST మండలి నిర్ణయాలు 3/4 వ వంతు మెజార్టీతో అమలులోకి వస్తాయి. 1/3 వంతు ఓట్లు కేంద్రానికి, 2/3 వ వంతు ఓట్లు రాష్ట్రానికి ఉంటాయి.
✧ GST మండలి సచివాలయం ఎక్కడ ఉంది : **న్యూ ఢిల్లీ**
✧ కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి GST మండలికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.
✧ కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్ బోర్డు అధ్యక్షులు శాశ్వత ఆహ్వానితులుగా వ్యవహరిస్తారు. అయితే వీరికి ఓటింగ్ హక్కు ఉండదు.

### ✣ GST లో విలీనం అయ్యే పన్నులు

**1. కేంద్ర స్థాయిలో విలీనం అయ్యే పన్నులు**

1) కేంద్ర ఎక్సైజ్ సుంకం 2) అదనపు ఎక్సైజ్ సుంకం 3) కస్టమ్స్ పన్నులపై విధించే అదనపు సుంకాలు
4) సేవా పన్ను 5) వస్తువులు మరియు సేవలపై విధించే సర్‌ఛార్జ్ మరియు సెస్

**2. రాష్ట్ర స్థాయిలో విలీనం అయ్యే పన్నులు**

1) రాష్ట్ర అమ్మకపు పన్ను లేదా VAT 2) కేంద్ర అమ్మకపు పన్ను 3) వినోదపు పన్ను
4) ఆక్ట్రాయ్ పన్ను లేదా ప్రవేశ పన్ను 5) విలాస పన్ను (Luxury Tax) 6) కొనుగోలు పన్ను (Purchase Tax)
7) లాటరీ, బెట్టింగ్, గ్యాంబ్లింగ్ పై విధించే పన్ను 8) ప్రకటనలపై పన్ను
9) రాష్ట్ర వస్తు, సేవలకి సంబంధించి రాష్ట్ర సెస్, సర్‌ఛార్జెస్

### ✣ GST మినహాయింపులు

✧ మానవ వినియోగానికి ఉపయోగించే ఆల్కహాల్, విద్యుత్, రియల్ ఎస్టేట్‌లను GST నుంచి మినహాయించారు.
✧ పెట్రోలియం ఉత్పత్తులు, హైస్పీడ్ డీజిల్, సహజ వాయువు, విమాన ఇంధనాలపై GST విధించబడదు.

### ✣ GST అమలు

✧ కేంద్ర, రాష్ట్రాల ప్రయోజనాలకు అనుగుణంగా GST ని రెండు భాగాలుగా అమలు చేస్తారు.
1) Central GST (C-GST) 2) State GST (S-GST)
✧ అనగా కేంద్ర, రాష్ట్రాలు రెండూ ఒకేసారి GST ని విధిస్తాయి. ప్రతీ వస్తు సేవల సప్లయిపై రెండు పన్నులు విధించబడతాయి.
✧ కేంద్రం C-GST ని విధించి వసూలు చేయగా, రాష్ట్రం S-GST ని విధించి వసూలు చేస్తుంది.

### ✣ GST పన్ను రేట్లు

✧ GST పన్ను రేట్లను కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఆధ్వర్యంలో **2016 నవంబర్ 3** న నిర్వహించబడిన GST కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించారు.
✧ దీనిలో **5, 12, 18, 28%** గా నాలుగు స్లాబ్‌లను నిర్ణయించారు.

LIGHT THOUGHT ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph: 99850 95595

✧ GST అమలులోకి వచ్చిన తర్వాత రాష్ట్రాలకు జరిగే నష్టాన్ని భర్తీ చేయడానికి ప్రత్యేక సెస్ విధించాలని నిర్ణయించారు.
✧ పొగాకు, పాన్ మసాలా, విలాసవంతమైన కార్లపై సెస్ వేసి ఆ మొత్తంతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
✧ రాష్ట్రాలకు నష్టపరిహారంగా రూ. 50,000 కోట్లు అవుతుందని అంచనా వేసారు.
✧ బంగారము, బంగారు ఆభరణాలపై 3% పన్ను విధించారు.
✧ విలువైన రాళ్ళు, ముడి వజ్రాలపై 0.25% పన్ను విధించారు.

✤ **0% పన్ను (Zero Tax)**

✧ కొన్ని వస్తువులు మరియు సేవలపైన పన్ను విధించలేదు.
**ఉదా :** జనుము, జనుపనార, తాజా మాంసం, గ్రుడ్లు, చేపలు, తాజా పండ్లు, కూరగాయలు, బ్రెడ్, ఉప్పు, పాలు, మజ్జిగ, సహజమైన తేనె, చికెన్, స్టాంపులు, జ్యుడిషియల్ పేపర్లు, వార్తా పత్రికలు, గాజులు, ఆహారధాన్యాలు మొ॥నవి.
✧ రూ. 100 కంటే తక్కువ టారిఫ్ గల హోటళ్ళు, లాడ్జిలపై సేవా పన్ను **'0'**.

✤ **5% పన్ను**

✧ రూ. 1,000 కంటే తక్కువ విలువ కల్గిన వజ్రాలు, ప్యాక్ట్ వస్తువులు, రూ. 500 కంటే తక్కువ విలువ కల్గిన పాదరక్షలు, బ్రాండెడ్ పన్నీరు, బ్రాండెడ్ కాని ఆయుర్వేద మందులు, రోటీ, గిల్టు నగలు, పంచదార, చట్నీ పౌడర్, ప్లెయాష్ బ్రిక్స్, శాస్త్రీయ పరికరాలు మొదలగునవి.
**సేవలు :** రైల్వే, విమాన ప్రయాణానికి సంబంధించిన సేవలపై, చిన్న రెస్టారెంట్లపై (రూ. 50 లక్షలు వరకు టర్నోవర్ కల్గినవి) 5% సేవా పన్ను విధిస్తారు.

✤ **12% పన్ను**

✧ రూ. 1,000 కంటే ఎక్కువ విలువ కలిగిన వస్త్రాలు
✧ పండ్ల రసాలు, కుట్టు మిషన్లు, నోటు పుస్తకాలు
✧ బ్రాండెడ్ ఆయుర్వేద మందులు, టూత్ పౌడర్, చెస్ బోర్డ్, క్యారంబోర్డ్, కర్రీ పేస్ట్, డయాబెటిక్ ఫుడ్, ప్రింటింగ్ ఇంక్, హ్యాండ్ బ్యాగులు, వెట్ గ్రైండర్స్ మొదలైనవి.
**సేవలు :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే లాటరీలు, వర్క్ కాంట్రాక్ట్ బిజినెస్, ఎయిర్ టికెట్ మొదలైనవి. రూ. 7,500 కంటే ఎక్కువ రూమ్ టారిఫ్ మొదలైనవి. మేథోసంపత్తి హక్కుల బదిలీపై 12% సేవా పన్ను విధించారు.

✤ **18% పన్ను రేట్లు**

✧ చూయింగ్ గమ్, మార్బుల్, గ్రానైట్, టైల్స్, మేకప్ ప్రిపరేషన్ వస్తువులు, షేవింగ్ క్రీములు, పాదరక్షలు, ఫర్నిచర్, షవర్ బాత్‌లు, సింక్‌లు, వాల్ పేపర్లు, మైకా వస్తువులు, సిరామిక్ పైపులు, నేమ్ ప్లేట్లు, ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్లు, సంగీత పరికరాలు, సిగరెట్ లైటర్లు మొదలైనవి.
**సేవలు :** ఏసి రెస్టారెంట్లు, మద్యం సరఫరాచేసే ఏసి హోటళ్ళు, రూ. 2,500 నుండి 7,500 మధ్య గదుల అద్దె వసూలు చేసే ఫైవ్‌స్టార్ హోటళ్ళు మొ॥నవి.

✤ **28% పన్ను**

✧ మొలాసిస్, పాన్ మసాలా, పొగాకు, సిగరెట్లు, పెయింట్లు, పుట్టీ, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్‌లు, వాక్యూమ్ క్లీనర్లు, హెయిర్ క్లిప్‌లు, డిజిటల్ కేమెరాలు, వీడియో కెమెరాలు, మానిటర్లు, ప్రొజెక్టర్లు, మోటారు సైకిళ్ళు, ఏసిలు, విమానాలు, వీడియో గేమ్‌లు, సువాసన ద్రవ్యాలు మొ॥నవి.
**సేవలు :** IPL క్రికెట్ మ్యాచ్‌లు, థీమ్ పార్క్‌లపై 28% పన్ను విధిస్తారు.
✧ ఆర్టికల్ 246A ప్రకారం GST 3 రకాలు.
1) CGST – కేంద్రం విధించే GST 2) SGST – రాష్ట్రం విధించే GST 3) IGST (Integrated Goods and Services Tax)
✧ రెండు రాష్ట్రాల మధ్య లావాదేవీలపై కేంద్రం విధించు GST ని IGST అంటారు.
✧ ఒక రాష్ట్రంలో ఒక వస్తువును తయారుచేసి మరొక రాష్ట్రంలో అమ్మితే IGST విధిస్తారు. SGST చెల్లించనవసరం లేదు.
✧ GST వలన రాష్ట్రాలకు రాబడి తగ్గితే, ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వమే భర్తీ చేస్తుంది.
✧ మొదటి 3 సంవత్సరాలు 100% నష్టాన్ని భర్తీ చేస్తుంది.
4వ సంవత్సరం 75%, 5వ సంవత్సరం 50%
✧ GST అమలు కారణంగా రాష్ట్రాలు కోల్పోయే ఆదాయాన్ని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ లెక్కిస్తారు.
✧ GST దినోత్సవం – **జులై 1**
✧ దేశ వ్యాప్తంగా GST ని సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు GST నెట్‌వర్క్‌ను ప్రారంభించాయి.
✧ GSTN లో ప్రైవేటు వ్యక్తుల వాటా – **51%**.
✧ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా – **49%**

✤ **GST వలన కలిగే ప్రయోజనాలు**

✧ దేశవ్యాప్తంగా ఏకపన్ను విధానం అమలవుతుంది.
✧ ప్రజలపై పన్నుల భారం తగ్గుతుంది.
✧ ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది.
✧ పన్నుల వసూలులో పారదర్శకత ఉంటుంది.

| పన్ను స్లాబ్స్ | పన్ను వర్తించే వస్తువులు, సేవలు |
|---|---|
| 0% | 7% |
| 5% | 14% |
| 12% | 17% |
| 18% | 43% |
| 28% | 19% |

RIGHT CHOICE ACADEMY
PHAMNAM HYDERABAD Ph: 69850 95599

# 20 జనాభా (POPULATION)

✧ ఒక నిర్ధిష్ట ప్రాంతంలో తమలో తాము అంతఃప్రజనను జరుపుకొనే ప్రజా సమూహమే **"జనాభా".**

✧ జనాభా లెక్కల సేకరణ అనగా **"Door to Door Survey"**, ద్వారా శాస్త్రీయ పద్ధతిలో జనాభా మరియు దాని అనుబంధ అంశాలను సేకరించే పద్ధతి.

✧ జనాభా లెక్కలపై అధ్యయనం చేసే శాస్త్రం : **"డెమోగ్రఫీ"**

✧ భారతదేశంలో జనాభా లెక్కలను **"సెన్సెస్"** అంటారు.

✧ భారతదేశంలో జనాభా లెక్కలను లెక్కించు విధానం : **"డెసినియల్ సెన్సెస్"**




☛ **గమనిక :** 1) ప్రపంచ జనాభా దినోత్సవం : **జూలై 11.**

2) 2018 ప్రపంచ జనాభా దినోత్సవం థీమ్ - **Family planning is a human right**

3) ప్రపంచ జనాభా దినోత్సవం ఎవరు ప్రారంభించారు? **యునైటెడ్ నేషన్స్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం**

4) ప్రపంచ జనాభా దినోత్సవం ను యునైటెడ్‌నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (UNDP) ఎప్పుడు ప్రారంభించింది? **1989**

5) ఏ కారణంతో UNDP 1989 జూలై 11 వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంను ప్రారంభించింది? **1987 జూలై 11 నాటికి ప్రపంచ జనాభా 5 బిలియన్ లకు చేరటాన్ని పురస్కరించుకొని**

6) జూలై 11 వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంను నిర్వహించాలని ఎవరి సలహాను అనుసరించి UNDP ప్రపంచ జనాభా దినోత్సవం ను ప్రారంభించింది? **డాక్టర్ KC జకారియా (ప్రపంచబ్యాంకు లో సీనియర్ డెమోగ్రాఫర్)**

7) ప్రస్తుతం ప్రపంచ జనాభా ఎంతగా ఉన్నది? **750 కోట్లు (2016 ఫిబ్రవరి 6 నాటికి)**

8) ప్రపంచ జనాభా దినోత్సవం ఎవరు ప్రారంభించారు? **యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం**

✧ భారతదేశంలో జనాభా లెక్కలను **"గృహ మంత్రిత్వశాఖ (హోమ్ మినిస్ట్రీ)"** నిర్వహిస్తుంది.

✧ జనాభా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన ఆర్థికవేత్త - **T.R. మాల్థస్.**

✧ భారతదేశంలో మొదటిసారిగా **లార్డ్‌మేయో** కాలంలో **1872** సం॥లో **జనాభా సేకరణ** ప్రారంభం అయింది.

✧ మన దేశంలో ప్రతి **10 సం॥లకు** ఒకసారి జనాభా లెక్కలను **1881** సం॥ నుంచి సేకరిస్తున్నారు.

✧ జనాభా లెక్కలు అనే అంశం **కేంద్ర జాబితా** లోనిది. రాజ్యాంగంలోని **11వ భాగంలో గల 246వ నిబంధనలో** కేంద్ర జాబితాలోని అంశంగా పేర్కొన్నారు.

✧ **1901** సం॥లో భారతదేశం యొక్క జనాభా : **23.88 కోట్లు.**

✧ భారత గొప్ప జనాభా విభాజక సం॥గా **1921** ని పిలుస్తారు. 1921లో జనాభా : **25.18** కోట్లు ఉంది.

✧ స్వాతంత్ర్యానంతరం మొదటి జనాభా లెక్కలు **1951** నుంచి సేకరించారు. **1951** నుంచి 2011 మధ్య **7 సార్లు** జనాభాను లెక్కించారు.

✧ స్వాతంత్ర్యం రావటానికి పూర్వం **7 సార్లు** జనాభాను లెక్కించారు. ప్రపంచ జనాభాలో భారత్ జనాభా శాతం **17.5%** కల్గి ఉంది.

✧ **1971 నుంచి 2011** వరకు నిర్వహించిన జనాభా లెక్కలు : **15వ జనాభా లెక్కలు.**

✧ ఆధునిక జనాభా లెక్కల విధానంను ప్రవేశపెట్టిన దేశం : **ఇంగ్లాండ్.**

✧ 2011 జనాభా లెక్కల కమీషనర్ : **డా॥ చంద్రమౌళీ.**

✧ 2011 జనాభా లెక్కల సేకరణ : **2010 ఏప్రిల్ 1** నుంచి ప్రారంభమైంది.

✧ 2011 మార్చి 1తో పూర్తి అయినాయి. ఈ జనాభా లెక్కలులో 35 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి.




✧ జనాభా లెక్కల యొక్క నినాదం : **'మన జనాభా లెక్కలు, మన భవిష్యత్తు'**

✧ ఈ జనాభా లెక్కల కోసం పాల్గొన్న ఉద్యోగుల సంఖ్య : **22 లక్షలు.**

✧ జనగణనకు అయిన ఖర్చు - **2200 కోట్లు.**

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. PH: 89850 95599

✧ **ప్రపంచంలో అధిక జనాభా గల దేశాలు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | చైనా | - **134.06 కోట్లు** | 6. | పాకిస్థాన్ | - **18.52 కోట్లు** |
| 2. | ఇండియా | - **121.02 కోట్లు** | 7. | బంగ్లాదేశ్ | - **16.44 కోట్లు** |
| 3. | USA | - **30.89 కోట్లు** | 8. | నైజీరియా | - **15.83 కోట్లు** |
| 4. | ఇండోనేషియా | - **23.77 కోట్లు** | 9. | రష్యా | - **14.04 కోట్లు** |
| 5. | బ్రెజిల్ | - **19.09 కోట్లు** | 10. | జపాన్ | - **12.81 కోట్లు.** |

✧ ప్రపంచంలో అతి తక్కువ జనాభా గల దేశం : **వాటికన్ సిటి.**
✧ జనాభాలో మొదటి పది దేశాలలో అధిక జనసాంద్రత కలిగినది : **బంగ్లాదేశ్**
✧ మొదటి 10 దేశాలలో జనాభా వృద్ధిరేటు నైజీరియాలో **26.8%** కలదు. ✧ అల్పజనాభా వృద్ధి రేటు : **రష్యా (-4.29%)**
✧ 2001-11 మధ్య భారతదేశంలో అదనంగా పెరిగిన జనాభా : **18.14 కోట్లు** (బ్రెజిల్ జనాభా కంటే కొంచెం తక్కువ)
✧ ప్రపంచంలో ప్రతి ఆరుగురులో ఒకరు **భారతీయుడే.**
✧ 1950 లో ప్రపంచ జనాభాలో చైనా జనాభా వాటా : **22%**, ఇండియా జనాభా వాటా : **14.2%**. నేడు చైనా **19.5%**, ఇండియా **17.5%** గా మారెను.
✧ భారత దేశ జనాభా అమెరికా కంటే 4 రెట్లు, బ్రెజిల్ కన్నా 6 రెట్లు జనాభాను కల్గి ఉంది.
✧ **2011 జనాభా లెక్కల** ప్రకారం భారత జనాభా - **121.05.71.573 కోట్లు.**
  ➵ దీనిలో పురుషుల జనాభా : **62,31,22,843 కోట్లు**
  ➵ దీనిలో మహిళల జనాభా : **58,74,48,730 కోట్లు.**
✧ ఆర్థికాభివృద్ధి కేవలం భౌతికమైన సహజ వనరులపైనే గాక మానవ వనరుల మీద కూడా ఆధారపడుతుంది.
✧ దేశంలోని జనాభా, వారి **విద్యా ప్రమాణాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం, విధానాలు, నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు, ఆదాయ పంపిణీ** మొదలైన వాటిని మానవ వనరులుగా చెప్పవచ్చు.
✧ జనాభా పెరుగుదల రేటు కొన్ని దేశాల ఆర్థికాభివృద్ధిని ఆటంకపరుస్తుందని తెలుస్తుంది.
✧ జనాభా పరిమాణం బట్టి జనాభా **3** రకాలు

**1. అల్ప జనాభా :** ఒక దేశ విస్తీర్ణతకు సరిపోని జనాభాను అల్పజనాభా అంటారు. ఇలాంటి దేశాల్లో మానవ వనరుల కొరత ఏర్పడి ఆర్థికాభివద్ధి మందగిస్తుంది. **ఉదా:** రష్యా, ఆస్ట్రేలియా, అరబ్‌దేశాలు

**2. అభిలషణీయ జనాభా :** ఒక దేశానికి సరిపడే జనాభాను అభిలషణీయ జనాభా అంటారు. అభిలషణీయ జనాభా ఉన్నట్లయితే ఆ దేశ ఆర్థికాభివృద్ధికి సహాయపడుతుంది. **ఉదా:** అభివృద్ధి చెందిన దేశాలు

**3. అధిక జనాభా :** ఒక దేశ భూభాగం కన్నా జనాభా ఎక్కువగా ఉంటే దానిని అధిక జనాభాగా పేర్కొనవచ్చు. ఫలితంగా ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగిత ఏర్పడుతుంది. దీనిలో మానవ వనరులు వృథా అవుతాయి.
**ఉదా:** భారతదేశం, పాకిస్థాన్, బంగ్లాదేశ్ మొదలైన అభివృద్ధి చెందుతున్న దేశాలు.

## ❖ భారతదేశంలో జనాభా పెరుగుదల జనాభా పరిణామ సిద్ధాంతం ( Demographic TransitionTheory)

✧ జనాభా సిద్ధాంతాల్లో **మాల్థస్-జనాభా సిద్ధాంతం** చాలా ముఖ్యమైనది.
✧ పెరుగుతున్న పేదరికం, నిరుద్యోగిత, అనారోగ్యం దాని మూలంగా వ్యాధిగ్రస్తులు కావటం వంటి సమస్యకు జనాభా పెరుగుదల కారణమని అభిప్రాయపడి **'జనసంఖ్య'** సిద్ధాంతాన్ని తీసుకువచ్చాడు.
✧ ఈ సిద్ధాంతం ద్వారా జనన, మరణాల రేటుకు, ఆర్థికాభివృద్ధిలోని మార్పులకు మధ్యగల సంబంధాన్ని తెలుసుకోవచ్చు. ఈ సిద్ధాంతాన్ని మాల్థస్ ప్రతిపాదించాడు. జనాభా పరిణామ సిద్ధాంతాన్ని **నాలుగు దశలుగా** విభజించవచ్చు.

**1) మొదటి దశ :**

✱ ఈ దశలో జననాల రేటుతోపాటు మరణాల రేటు అధికంగా ఉంటుంది. ఈ దశలో ఆర్థికాభివృద్ధి స్థాయి తక్కువగా, వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం ఉంటుంది.
✱ ఈ దశ భారత్‌లో 1921కి పూర్వం ఉంది. అధిక జనాభా ఉండటం వల్ల పౌష్టికాహారం, వైద్యసదుపాయం ప్రతి ఒక్కరికి అందకపోవడంతో మరణాల రేటు అధికంగా ఉంటుంది. నిరక్షరాస్యత, మూఢాచారాలు, కుటుంబ నియంత్రణ మార్గాలపై అవగాహన లేకపోవడం వల్ల జననాల రేటు కూడా అధికంగా ఉంటుంది.
✱ మొదటి దశలో అధిక మరణాలు, అధిక జననాలు ఉండటం వల్ల కొంత కాలం జనాభా స్థిరంగా ఉంటుంది.
✱ ఈ దశను వెనుకబడిన దేశాలు ఎదుర్కొంటాయి. మొదటి దశ నుంచి రెండో దశకు వెళ్లడానికి ఈ దేశాలు ప్రయత్నం చేస్తాయి.

**2) రెండో దశ :**

✱ మరణాల రేటు తక్కువగాను, జననాల రేటు అధికంగాను ఈ దశలో ఉంటుంది. ఆర్థికాభివృద్ధి ప్రారంభం కావడంతో ప్రజల ఆదాయం పెరగడం ఫలితంగా ప్రజలకు పౌష్టికాహారం లభ్యత, ఆరోగ్య సదుపాయాలు దగ్గరవుతాయి. కలరా,

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 09850295599

మశూచి వంటి వాటిని ప్రభుత్వం అరికట్టడం వలన మరణాల రేటు తగ్గుతుంది.

* నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు, కుటుంబ నియంత్రణపై ఇంకా అవగాహన రాకపోవడంతో జననాల రేటు రెండో దశలో అధికంగా ఉంటుంది. అల్పమరణాలు, అధిక జననాల రేట్లవల్ల జనాభా పెరుగుదల రేటు ఇంకా ఎక్కువ అవుతుంది. దీన్నే ఆర్థికవేత్తలు **'జనాభా విస్ఫోటనం'** అంటారు.
* ఈ దశలో ఉన్న దేశాలు అధిక జనాభా వల్ల ఏర్పడే సమస్యలను ఎదుర్కొంటాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో రెండో దశ లక్షణాలు కనబడతాయి (ప్రస్తుతం భారతదేశంలో రెండో దశ కనబడుతుంది).

**3) మూడో దశ :** జననాలు, మరణాల రేటు తక్కువగా ఉంటుంది. ఆధునికీకరణ, నగరీకరణ, విద్యావ్యాప్తి, పారిశ్రామికీకరణ వల్ల జననాల రేటు తగ్గిపోతుంది. అధిక జనాభాతో ఏర్పడే సమస్యలను ప్రజలు గుర్తించి కుటుంబ నియంత్రణను అమలుపరుస్తారు. పౌష్టికాహార లభ్యత, ఆరోగ్య సదుపాయాలు, అభివృద్ధి చెందడంతో మరణాల రేటు తగ్గిపోతుంది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఈ దశ క్లిష్టతరమైనది. ఈ దశలో జనాభా వలన ఏర్పడే సమస్యలు ఉత్పన్నం కావు.

**4) నాలుగో దశ :** ఈ దశలో జనన, మరణాల రేట్ల మధ్య సమన్వయం సాధించి రెండింటిని తగ్గించే ప్రయత్నాలు జరుగుతాయి. విజ్ఞాన శాస్త్రాభివృద్ధి వల్ల వైద్య సౌకర్యాలు విస్తరించి మనిషి సగటు జీవితకాలం పెరిగి మరణాల రేటు గణనీయంగా తగ్గుతుంది. చిన్న కుటుంబం, కుటుంబ సంక్షేమం, సుఖజీవనానికి కుటుంబ నియంత్రణ పాటించడంవల్ల జననాల రేటు గణనీయంగా తగ్గుతుంది. జనాభా పెరుగుదల రేటు ఈ దశలో స్థిరత్వాన్ని పొందుతుంది. దీనితో ఆర్థికాభివృద్ధి జరిగి ప్రజల జీవన ప్రమాణ రేటు పెరుగుతుంది.

**ప్రపంచ వ్యాప్తంగా జనాభా పరిస్థితి**

✧ 1830లో **ఒక బిలియన్** గా ఉన్న ప్రపంచ జనాభా 1930 నాటికి **2 బిలియన్లకు**, 1960 నాటికి **3 బిలియన్లకు**, 1975 నాటికి **4 బిలియన్లకు,** 1987 నాటికి **5 బిలియన్లకు** చేరుకుంది.

☛ **గమనిక :** 1) ప్రపంచ జనాభా దినోత్సవం : **జూలై 11.1987 ఐదవ బిలియన్ బేబీ** జన్మించింది.
2) ప్రపంచ జనాభా 6 బిలియన్లకు చేరుకున్న **12 అక్టోబర్ 1999** ని ఐక్యరాజ్యసమితి **'డే ఆఫ్ సిక్స్ బిలియన్'** గా ప్రకటించింది.
3) ప్రపంచ జనాభా ఒక అంచనా దృష్ట్యా 2022 నాటికి **ఎనిమిది బిలియన్లకు** చేరుకోవచ్చని అంచనా వేశాయి.
4) **పాపులేషన్ డివిజన్ "U.S"** తన 2003 నివేదికలో **2050** నాటికి ప్రపంచ జనాభా **8.9 బిలియన్లకు** చేరుకోవచ్చని అంచనా వేసింది.

**భారత్‌లో జనాభా పరిస్థితి**

✧ మన దేశంలో జనాభా లెక్కల సేకరణ 1872లో ప్రారంభమైంది. అయితే 1891 నుంచి మాత్రం పూర్తిస్థాయిలో క్రమంతప్పకుండా సేకరిస్తున్నారు.

✧ 20వ శతాబ్దం తొలినాళ్లలో (1901) 23.04 కోట్లుగా ఉన్న భారత జనాభా 1991 నాటికి 84.63 కోట్లు, 2001 నాటికి 102.70, 2011 నాటికి 121.05 కోట్లకు చేరుకుంది.

**భారతదేశ జనాభా పెరుగుదల**

✧ ప్రపంచ భూభాగంలో మనదేశం 2.4శాతం ఉంటే 2001 జనాభా లెక్కల ప్రకారం ప్రపంచ జనాభాలో 16.7శాతం జనాభాను మనదేశం కలిగి ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రపంచ జనాభాలో 17.5శాతం జనాభాను మనదేశం కలిగిఉంది.

✧ జనాభా పెరుగుదల వల్ల మనదేశంలో జనాభా విస్ఫోటనం ఏర్పడినది. ప్రతి 1000 మందికి జననాలు 21.4గా ఉంటే, మరణాలు 7.1గా ఉన్నది. వీటి మధ్య అంతరం పెరగడంతో జనాభా పెరుగుదల రేటు క్రమంగా తగ్గి మళ్లీ 1921 నుంచి జనాభా పెరుగుదల రేటు వేగంగా పెరిగింది. అందువల్ల 1921 సంవత్సరాన్ని **' మహా విభాజక సంవత్సరం'** అంటారు.

✧ **మొదటి దశ (1891-1921)**

* 30 ఏండ్లలో భారతదేశ జనాభా 1.5 కోట్లు మాత్రమే పెరిగింది. ఈ కాలంలో వార్షిక వృద్ధిరేటు 0.19 శాతమే. జనన, మరణరేట్లు రెండూ అధికంగా ఉండటంతో జనాభా పెద్దగా పెరగలేదు. అందువల్ల ఈ దశను **'స్తబ్ధతతో కూడిన జనాభా' (Stagnant Population Period)** అంటారు.
* 1911తో పోలిస్తే 1921లో జనాభా తగ్గింది. అంటే 1921లో **రుణాత్మక వృద్ధి** నమోదయింది. **1918లో ఇన్‌ఫ్లూయెంజ** వల్ల జనాభా తగ్గింది.
* 1921కి పూర్వం జనాభా పెరుగుదలలోని ఒడిదుడుకులు అంతమై, 1921 తర్వాత జనాభా నిరంతరం పెరుగుతూ వచ్చింది. అందుకే 1921ని **'గ్రేట్ డివైడింగ్ ఇయర్' (మహావిభాజక సంవత్సరం)** అంటారు.

✧ **రెండో దశ (1921-51)-** ఈ దశలో భారతదేశ జనాభా **11 కోట్లు** పెరిగింది. వార్షిక వృద్ధిరేటు **1.22శాతం**. ఈ దశలో జనాభా నెమ్మదిగా పెరగడంతో దీన్ని **'క్రమవృద్ధి'** అంటారు. జనాభా పరిమాణ సిద్ధాంతంలో భారతదేశం రెండో దశలోకి ప్రవేశించింది.

✧ **మూడో దశ (1951-81)-** ఈ దశలో భారతదేశ జనాభా 32 కోట్లకు పెరిగింది. జనన రేటులోని తగ్గుదల కంటే మరణరేటులోని

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 80850 95599

తగ్గుదల అధికంగా ఉండటంతో జనాభా పెరిగింది. అంటే **'జనాభా విస్ఫోటనం' (Population Explosion)** సంభవించింది. జనాభా వేగంగా పెరిగే ఈ దశను **'సత్వర అధికవృద్ధి' (Rapid High Growth)** అంటారు.

✧ 1951 నుంచి జనాభా **దశాబ్ద పెరుగుదల రేటు 20శాతం** పైన నమోదుకావడంతో **1951** ను **చిన్న విభాజక సంవత్సరం (Small divide year)** అని అంటారు.

✧ **నాలుగో దశ (1981-2001)-** 1981-91 మధ్య జనాభా **16 కోట్లు** పెరిగి, వార్షిక వృద్ధిరేటు **2.11 శాతం** గా నమోదయింది.

✧ 1991-2001 మధ్య **18.3కోట్లు** జనాభా పెరిగి, వార్షిక వృద్ధిరేటు **1.9 శాతం** గా నమోదయింది.

✧ 2001-11 మధ్య **18.1 కోట్లు** జనాభా పెరిగి, వార్షిక వృద్ధిరేటు **1.64 శాతం** గా నమోదయింది.

✧ ఈ 30 ఏండ్లలో జనాభా **52.8 కోట్లు** పెరిగింది. వార్షిక వృద్ధిరేటు **1.84 శాతం** గా నమోదయింది.

✧ ఈదశలో జనాభా పెరుగుదల ఉన్నప్పటికీ జనాభా పెరుగుదల రేటు తగ్గింది. అందుకే ఈ దశను **'తగ్గుతుందనే సంకేతాలతో కూడిన అధిక వృద్ధి' (High Growth with definite sings of slowing down)** అని అంటారు.

✧ **భారతదేశంలో అధిక జనాభా గల రాష్ట్రాలు :**

| రాష్ట్రాలు | జనసంఖ్య | దేశంలో రాష్ట్రాల జనాభా శాతం |
|---|---|---|
| 1. ఉత్తరప్రదేశ్ | 19.98 కోట్లు | 16.50% |
| 2. మహారాష్ట్ర | 11.24 కోట్లు | 9.28% |
| 3. బీహార్ | 10.41 కోట్లు | 8.60% |
| 4. పశ్చిమబెంగాల్ | 9.13 కోట్లు | 7.54% |
| 5. మధ్యప్రదేశ్ | 7.26 కోట్లు | 6.00% |
| 6. తమిళనాడు | 7.21 కోట్లు | 5.96% |

**Note :** దేశ జనాభాలో ఆంధ్రప్రదేశ్‌లో 4.04% కల్గి ఉండి, ఇది 4.9 కోట్ల జనాభాను కల్గి ఉంది.

✧ **అతి తక్కువ జనాభా గల రాష్ట్రాలు :**

| రాష్ట్రం | జనసంఖ్య | రాష్ట్రం | జనసంఖ్య |
|---|---|---|---|
| 1. సిక్కిం | 6.11 లక్షలు | 2. మిజోరాం | 10.97 లక్షలు |
| 3. అరుణాచల్‌ప్రదేశ్ | 13.83 లక్షలు | 4. గోవా | 14.58 లక్షలు |
| 5. నాగాలాండ్ | 19.78 లక్షలు | | |

☛ **గమనిక :** 1) ఉత్తరప్రదేశ్ జనాభా బ్రెజిల్ జనాభా కంటే ఎక్కువ.
2) **ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర** జనాభా ప్రపంచ జనాభాలో **3వ** పెద్ద దేశమైన **అమెరికా** జనాభా కంటే ఎక్కువ.
3) దేశ జనాభాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనాభా 2001లో **7.41%** కాగా, 2011లో **7%**
4) 2011 జనాభా లెక్కలలో 100 మిలియన్ల (10 కోట్ల) క్లబ్‌లో **ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్** రాష్ట్రాలు ఉన్నాయి.
5) అధిక జనాభా గల జిల్లా : **థానే** (మహారాష్ట్ర - 1.10 కోట్లు)
6) అల్ప జనాభా గల జిల్లా : **ది బాంగ్ వ్యాలీ** (అరుణాచల్‌ప్రదేశ్ - 7,900)
7) 2001లో దేశంలో గల జిల్లాలు : **593.** 2011 నాటికి **640** పెరిగెను.
8) 1991-2001 మధ్య కాలంలో దేశంలో పెరిగిన జనాభా : **18.23 కోట్లు.**
9) 2001-11 మధ్య కాలంలో దేశంలో పెరిగిన జనాభా : **18.19 కోట్లు.**

✧ కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లతో కూడిన దక్షిణ భారతదేశ జనాభా 1991లో దేశ జనాభాలో **22.5%** ఉండేది. 2011 నాటికి **20.8%** నికి తగ్గింది. ఈ తగ్గుదల ఆర్థికవ్యవస్థకు మంచి పరిణామమే అయిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో దక్షిణాదివారి ప్రాతినిధ్యం తగ్గిపోయే ప్రమాదముంది.

## ❖ కేంద్రపాలిత ప్రాంతాలు :

✧ **అధిక జనాభా గల కేంద్రపాలిత ప్రాంతాలు :**

1) ఢిల్లీ - 1.68 కోట్లు
2) పాండిచ్చేరి - 12.47 లక్షలు
3) చండీఘడ్ - 10.55 లక్షలు
4) అండమాన్ నికోబార్ దీవులు - 3.80 లక్షలు

RIGHT CHOICE ACADEMY KHAIRATABAD, HYDERABAD Ph: 89850 95599

✧ **అత్యల్ప జనాభా గల కేంద్రపాలిత ప్రాంతాలు :**
1) లక్షదీవులు - 64.473 కోట్లు
2) డయ్యూడామన్ - 2.43 లక్షలు
3) దాద్రానగర్ హవేలీ - 3.43 లక్షలు

✧ **అధిక జనాభా వృద్ధిరేటు గల కేంద్రపాలిత ప్రాంతాలు :**
1) దాద్రానగర్ హవేలీ - 55.9%
2) డయ్యూడామన్ - 53.8/%

✧ **తక్కువ జనాభా వృద్ధిరేటు గల కేంద్రపాలిత ప్రాంతాలు :**
1) లక్షదీవులు - 6.3%
2) అండమాన్ నికోబార్ దీవులు - 6.8%

✧ **0-6 సంవత్సరాల పిల్లల జనాభా :**

2011 జనాభా లెక్కలలో బాలుర జనాభా :
**8.5 కోట్లు** (13.8% దేశ పురుష జనాభాలో)
2011 జనాభా లెక్కలలో బాలికల జనాభా :
**7.87 కోట్లు** (13.4%)
2011 జనాభా లెక్కలలో బాలబాలికల జనాభా :
**16.447 కోట్లు** (మొత్తం జనాభాలో 13.6%)
2011లో గ్రామాలలో బాలబాలికల జనాభా :
**12.13 కోట్లు** (గ్రామ జనాభాలో 14.6%)
2011లో పట్టణాలలో పిల్లల జనాభా :
**4.32 కోట్లు** (పట్టణ జనాభాలో 11.58%)

✧ **అధిక పిల్లలు గల రాష్ట్రాలు :**
1) ఉత్తరప్రదేశ్ - 3.079 కోట్లు
2) బీహార్ - 1.91 కోట్లు
3) మహారాష్ట్ర - 1.33 కోట్లు
4) మధ్యప్రదేశ్ - 1.08 కోట్లు
5) పశ్చిమబంగా - 1.05 కోట్లు

✧ **తక్కువ పిల్లలు గల రాష్ట్రాలు :**
1) సిక్కిం - 64,111
2) గోవా - 1.44 లక్షలు
3) మిజోరాం - 1.68 లక్షలు

✧ **పిల్లలు జనాభా అధికంగా గల కేంద్రపాలిత ప్రాంతాలు :**
1) ఢిల్లీ - 20.12 లక్షలు
2) పాండిచ్చేరి - 1.32 లక్షలు
3) చండీఘడ్ - 1.19 లక్షలు
4) దాద్రానగర్ హవేలీ - 50,895

✧ **పిల్లలు జనాభా అల్ప గల కేంద్రపాలిత ప్రాంతాలు :**
1) లక్షదీవులు - 7,255
2) అండమాన్ నికోబార్ దీవులు - 40,878
3) డామన్‌డయ్యూ - 26,934

☛ **గమనిక :** 2001లో దేశ జనాభాలో పిల్లల జనాభా శాతం 15.9% అది 2011 నాటికి 13.6% నికి తగ్గెను.

✧ గ్రామాల్లో పిల్లల జనాభా : **14.6%,**
✧ పట్టణాలలో పిల్లల జనాభా : **11.5%**
✧ గ్రామాలలో కంటే పట్టణాలలో పిల్లల జనాభా తక్కువగా ఉంది.
✧ బాలురలో పిల్లల జనాభా : **13.8%**
✧ బాలికల్లో పిల్లల జనాభా : **13.4%**
✧ బాలికల్లో పిల్లల జనాభా శాతం తక్కువగా ఉంది.

✧ **పిల్లలు జనాభా శాతం అధికంగా గల రాష్ట్రాలు :**
1) మేఘాలయా - 19.2
2) బీహార్ - 12
3) జార్ఖండ్ - 16.3

✧ **పిల్లలు జనాభా శాతం అల్పంగా గల రాష్ట్రాలు :**
1) గోవా - 9.9
2) తమిళనాడు - 10.3
3) కేరళ - 10.4
4) సిక్కిం - 10.5

✧ **పిల్లలు జనాభా శాతం అధికంగా గల కేంద్రపాలిత ప్రాంతాలు**
1) దాద్రానగర్ హవేలీ - 14.8
2) ఢిల్లీ - 12
3) చండీఘడ్ - 11.3
4) లక్షదీవులు - 11.3

✧ **పిల్లలు జనాభా శాతం అల్పంగా గల కేంద్రపాలిత ప్రాంతాలు**
1) పాండిచ్చేరి - 10.6
2) అండమాన్ నికోబార్ దీవులు - 10.7
3) డామన్ డయ్యూ - 11.1
4) సిక్కిం - 10.5

## ❖ జనాభా వృద్ధిరేటు రేటు :

✧ ఒక నిర్దిష్ట కాలంలో రెండు కాలాలలో పెరిగే జనాభాను **"జనాభా వృద్ధి"** అంటారు.
✧ జనాభా వృద్ధిని 10 సంవత్సరాలకు గణిస్తే అది **"దశాబ్ధ వృద్ధిరేటు"**, సంవత్సరానికి గణిస్తే అది **"వార్షిక వృద్ధిరేటు"**.
✧ **సహజ వృద్ధిరేటు :** వలసలను మినహాయించి జనన రేటుకీ, మరణ రేటుకీ మధ్యగల వ్యత్యాసాన్ని తెలిపేది **"సహజ వృద్ధిరేటు"**.
సహజ వృద్ధిరేటు = జనన రేటు - మరణరేటు
✧ **వలస వృద్ధిరేటు :** సహజ అంశాలను మినహాయించి లోపలికి వలస వచ్చినవారికి, బయటకు వలస పోయిన వారికి మధ్య గల తేడా.
**వలస వృద్ధిరేటు = లోపలికి వలసలు - బయటికి వలసలు**
✧ **వాస్తవ వృద్ధిరేటు :** సహజ అంశాలను, వలస అంశాలను కలిపి తీసుకుంటే వాస్తవ వృద్ధిరేటు వస్తుంది.
**వాసవ వృద్ధిరేటు = (జనన రేటు - మరణ రేటు) + (వచ్చిన వలసలు - పోయిన వలసలు)**
✧ రెండు కాలాల మధ్య జనాభా పెరిగితే అది **"ధనాత్మక జనాభా వృద్ధిరేటు"**.
✧ జనాభా తగ్గితే అది **"ఋణాత్మక జనాభా వృద్ధిరేటు"**
✧ భారతదేశంలో 1921లో మాత్రమే ఋణాత్మక వృద్ధిరేటు నమోదయింది. మిగిలిన అన్ని సందర్భాలలోను ధనాత్మక వృద్ధిరేటు నమోదయింది.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

✧ జనాభా వృద్ధిరేటు అన్ని దశకాలలో ఏకరీతిన లేదు.
**ఉదా :** 1941-51 మధ్య వార్షిక రేటు 1.2%, 1951-61 మధ్య 1.96%గాను, 1991-2001 మధ్య 1.97%గాను, 2011-2011 మధ్య 1.64% నమోదయింది.
✧ 2001-11 మధ్య పురుష జనాభా వృద్ధిరేటు : **17.1%**
✧ 2001-11 మధ్య స్త్రీ జనాభా వృద్ధిరేటు : **18.3**
✧ 2001-11 మధ్య దేశ జనాభా వృద్ధిరేటు : **17.7 (2001లో 21.54)**
✧ 2001-11 మధ్య వార్షిక వృద్ధిరేటు : **1.6 (2001లో 1.97)**
✧ దేశ జనాభాలో పురుష జనాభా ఎక్కువ. కాని వృద్ధిరేటులో మాత్రం స్త్రీ జనాభా ఎక్కువ.
✧ 2001-11 మధ్య గ్రామీణ జనాభా వృద్ధిరేటు : **12.3%**
✧ 2001-11 మధ్య పట్టణ జనాభా వృద్ధిరేటు : **31.8%**
✧ 2001-11 మధ్య దేశ జనాభా వృద్ధిరేటు : **17.7%**
✧ దేశ జనాభాలో గ్రామీణ జనాభా ఎక్కువ, కానీ వృద్ధిరేటులో మాత్రం పట్టణ వృద్ధిరేటు ఎక్కువ.
✧ గ్రామాలలో స్త్రీ జనాభా వృద్ధి కంటే పురుషుల జనాభా వృద్ధి తక్కువగా ఉంది.
✧ పట్టణాలలో స్త్రీ జనాభా వృద్ధి కంటే పురుషుల జనాభా వృద్ధి తక్కువగా ఉంది.

| సంవత్సరం | జనాభా (కోట్లు) | పెరిగిన (కోట్లలలో) | దశాబ్ధివృద్ధి | వార్షిక వృద్ధి |
|---|---|---|---|---|
| 2001 | 102.87 | 18.23 | 21.54% | 1.97% |
| 2011 | 121.06 | 18.19 | 17.7% | 1.609% |

✧ **అధిక జనాభా వృద్ధిరేటు గల రాష్ట్రాలు :**
1. మేఘాలయ - 27.9% 2. అరుణాచల్‌ప్రదేశ్ - 26.03% 3. బీహార్ - 25.4%
4. జమ్మూ కాశ్మీర్ - 23.6% 5. మిజోరాం - 23.5%

✧ **తక్కువ జనాభా వృద్ధిరేటు గల రాష్ట్రాలు :**
1. నాగాలాండ్ - -0.6% 2. కేరళ -4.9% 3. గోవా - 8.2%

✧ **అధిక జనాభా వృద్ధిరేటు గల కేంద్రపాలిత ప్రాంతాలు :**
1. దాద్రానగర్ హవేలీ - 55.9% 2. డామన్‌డయ్యూ - 53.8% 3. పాండిచ్చేరి - 28.1%

✧ **అల్ప జనాభా వృద్ధిరేటు గల కేంద్రపాలిత ప్రాంతాలు :**
1. లక్షదీవులు - 6.3% 2.అండమాన్ నికోబార్ దీవులు - 6.9% 3. చండీఘర్ - 17.2%

☛ **గమనిక :** 1) జనాభా పెరుగుదలను ఉత్తర భారత రాష్ట్రాల కంటే దక్షిణభారత రాష్ట్రాలే అధికంగా నియంత్రించ గలిగాయి.
2) 2001 లో అధిక జనాభా వృద్ధిరేటు గల రాష్ట్రం : **నాగాలాండ్ (64.5%)** 2011లో ఋణాత్మక వృద్ధిరేటును నమోదుచేసుకోవడం విశేషం.
3) పెద్ద రాష్ట్రాలలో అధిక జనాభా వృద్ధిరేటు గల రాష్ట్రం : **బీహార్ (25.4%)**
4) 14 రాష్ట్రాలలో కేంద్రపాలిత ప్రాంతాలలో జనాభా వృద్ధిరేటు 20% కంటే ఎక్కువగా నమోదయింది.
5) 2011 జనాభా లెక్కల ప్రకారం అధిక జనాభా వృద్ధిగల జిల్లా : **కురుంగ్‌కుమె (అరుణాచల్‌ప్రదేశ్ (111%))**
6) 2011 జనాభా లెక్కల ప్రకారం తక్కువ జనాభా వృద్ధిగల జిల్లా : **లాంగ్‌లెంగ్ (నాగాలాండ్ (-58%))**
7) గ్రామీణ జనాభా వృద్ధి అధికంగా గల రాష్ట్రం : **మేఘాలయ**

## ❖ జనసాంద్రత :

✧ ఒక చదరపు కిలోమీటరుకు నివసించే జనాభాను **'జనసాంద్రత'** అంటారు.
✧ జనసాంద్రత = మొత్తం జనాభా / మొత్తం విస్తీర్ణం.
✧ ఉత్తర భారతదేశంలో గంగానదీ పరీవాహప్రాంతం వల్ల సారవంతమైన భూముల వల్ల అధిక జనసాంద్రత కనిపిస్తుంది. **ఉదా :** పశ్చిమబంగ, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్
✧ హిమాలయ పర్వత ప్రాంతాలు, గిరిజన మరియు ఎడారి ప్రాంతాలు నివాసయోగ్యానికి వీలులేక పోవటంతో తక్కువ జనసాంద్రతను కలిగి వున్నాయి.
**ఉదా :** అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం, సిక్కిం, మణిపూర్.

| సంవత్సరం | జనసాంద్రత |
|---|---|
| 1901 | 77 |
| 1951 | 117 |
| 1991 | 267 |
| 2001 | 325 |
| 2011 | 382 |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95699

✧ మొదటి 50 సంవత్సరాలలో పెరగిన జనసాంద్రత కంటే చివరి 10 సంవత్సరాలలో పెరిగిన జనసాంద్రత ఎక్కువగా ఉంది.

✧ 2001తో పోలిస్తే 2011లో చదరపు కిలోమీటరుకు పెరిగిన జనసంఖ్య 58 నుంచి 57కు తగ్గింది.

✧ **అధిక జనసాంద్రత గల రాష్ట్రాలు :**

| | | | |
|---|---|---|---|
| 1. బీహార్ | - 1106 | 3. కేరళ | - 860 |
| 2. పశ్చిమబంగ | - 1028 | 4. ఉత్తరప్రదేశ్ | - 829 |

✧ **అతి తక్కువ జనసాంద్రత గల రాష్ట్రాలు :**

| | | | |
|---|---|---|---|
| 1. అరుణాచల్‌ప్రదేశ్ | - 17 | 3. సిక్కిం | - 86 |
| 2. మిజోరాం | - 52 | 4. మణిపూర్ | - 115 |

☛ **గమనిక :** 1) 2001 జనాభా లెక్కల ప్రకారం జనసాంద్రతలో మొదటి స్థానం గల రాష్ట్రం : **పశ్చిమబంగ**
2) 2001 జనాభా లెక్కల ప్రకారం జనసాంద్రతలో రెండవ స్థానం గల రాష్ట్రం : **బీహార్**
3) 2011 జనాభా లెక్కల ప్రకారం జనసాంద్రతలో మొదటి స్థానం గల రాష్ట్రం : **బీహార్**
4) అధిక జనసాంద్రత గల రాష్ట్రాలలో కేరళ మినహా మిగిలిన రాష్ట్రాలు ఉత్తర భారత రాష్ట్రాలు.
5) తక్కువ జనసాంద్రత గల రాష్ట్రాలన్ని ఈశాన్య మరియు హిమాలయ పర్వత ప్రాంతాలు.

✧ **అధిక జనసాంద్రత గల కేంద్రపాలిత ప్రాంతాలు :**

| | | | |
|---|---|---|---|
| 1. ఢిల్లీ | - 11,320 | 2. చండీఘర్ | - 9,258 |

✧ **అల్ప జనసాంద్రత గల కేంద్రపాలిత ప్రాంతాలు :**

| | | | |
|---|---|---|---|
| 1. అండమాన్ నికోబార్ దీవులు | - 46 | 2. దాద్రానగర్ హవేలీ | - 700 |

✧ అధిక జనసాంద్రత గల జిల్లా : **నార్త్ ఈస్ట్ ఢిల్లీ (37,346)**

✧ అల్ప జనసాంద్రత గల జిల్లా : **ది బాంగ్ వ్యాలి** (అరుణాచల్‌ప్రదేశ్)

## ❖ స్త్రీ, పురుష నిష్పత్తి (Sex ratio) :

✧ ప్రతి 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్యను తెలిపేది : **స్త్రీ, పురుష నిష్పత్తి (Sex ratio)**

$$\text{స్త్రీ, పురుష నిష్పత్తి} = \frac{\text{మొత్తం స్త్రీల సంఖ్య}}{\text{మొత్తం పురుషుల సంఖ్య}} \times 1000$$

భారతదేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి 1901 నుండి 1991 వరకు (1951, 1981 మినహా) తగ్గుతూ వచ్చింది.

✧ 1991 తో పోలిస్తే 2001లో స్త్రీ పురుష నిష్పత్తి కొంత పెరిగి 1937కి చేరింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఇది 943 కు చేరింది.

| స్త్రీ, పురుష నిష్పత్తి | | |
|---|---|---|
| 1901 | 972 | 0.972 |
| 1951 | 946 | 0.946 |
| 1991 | 927 | 0.927 |
| 2001 | 933 | 0.933 |
| 2011 | 943 | 0.943 |

☛ **గమనిక :** భారతదేశంలో తగ్గుతున్న స్త్రీలను అమర్త్యసేన్ ఏమని వ్యాఖ్యానించాడు ? **Missing Women in India**

✧ **భారతదేశంలో స్త్రీ నిష్పత్తి తగ్గటానికి కారణాలు :**

1) అధిక పేదరికం
2) కాన్పు సమయంలో స్త్రీ మరణాలు
3) ఆడపిల్లలను భారంగా భావించడం
4) బాలికలలో IMR ఎక్కువ
5) కౌమార దశలో సమస్యల వల్ల స్త్రీల మరణాలు
6) లింగ నిర్ధారణ పరీక్ష ద్వారా భ్రూణ హత్యలు

✧ భారతదేశంలో పురుషుల కంటే స్త్రీలపై ఆరోగ్య సంరక్షణ తక్కువగా ఉన్నదని, అందుకే స్త్రీ నిష్పత్తి పడిపోతుందని పేర్కొన్నవాడు : **లీలావిసారియా**

✧ భారతదేశంలో 1971 **"గర్భస్రావక చట్టం (Medical Termination of Pragnency Act)"** రూపొందించారు. దీని వలన కూడా ఆడ శిశువుల భ్రూణ హత్యలకు దోహదమైనది.

✧ దేశవ్యాప్తంగా చూస్తే ఉత్తర భారత్ కంటే దక్షిణ భారత్‌లోనే స్త్రీ పురుష నిష్పత్తి అధికంగా ఉంది.

RIGHT CHOICE ACADEMY KHAMMAM. HYDERABAD. Ph : 89850 95599

✧ కేరళలో 1961 నుంచి స్త్రీ పురుష నిష్పత్తి స్త్రీలకు అనుకూలంగా ఉంది.

✧ **కేరళలో అధిక స్త్రీ పురుష నిష్పత్తికి కారణం :** స్త్రీలలో అధిక అక్షరాస్యత, ఎక్కువ ప్రాంతాలలో మాతృస్వామ్య కుటుంబాలు ఉండటం.

✧ ఆర్థికంగా ముదంజలో ఉన్న పంజాబ్, హర్యానాలు వ్యవసాయ రాష్ట్రాలు కావడం వల్ల వ్యవసాయంలో పనిచేసేందుకు స్త్రీల కంటే పురుషులనే ఎక్కువగా కోరుకొనుట వలన ఆ రాష్ట్రాలలో కూడా స్త్రీ పురుష నిష్పత్తి తక్కువగా ఉంది.

| ప్రాంతం | 2001 | 2011 | మార్పు |
|---|---|---|---|
| గ్రామీణ | 946 | 949 | +3 |
| పట్టణ | 900 | 929 | +29 |
| ఇండియా | 933 | 943 | +10 |

✧ **అధిక లింగ నిష్పత్తి గల రాష్ట్రాలు :**

1. కేరళ - 1084
2. తమిళనాడు - 996
3. మణిపూర్ - 992
4. చత్తీస్‌ఘడ్ - 991

✧ **అతి తక్కువ లింగ నిష్పత్తి గల రాష్ట్రాలు :**

1. హర్యానా - 879
2. జమ్మూ & కాశ్మీర్ - 889
3. సిక్కిం - 890
4. పంజాబ్ - 895
5. ఉత్తరప్రదేశ్ - 912

✧ **అధిక లింగ నిష్పత్తి గల కేంద్రపాలిత ప్రాంతాలు :**

1. పాండిచ్చేరి - 1037
2. లక్షదీవులు - 947
3. అండమాన్ నికోబార్ దీవులు - 876
4. ఢిల్లీ - 868

✧ **అతి తక్కువ లింగ నిష్పత్తి గల కేంద్రపాలిత ప్రాంతాలు :**

1. డామన్ డయ్యూ - 618
2. దాద్రానగర్ హవేలీ - 774
3. చండీఘడ్ - 818

✧ **అధిక స్త్రీ పురుష నిష్పత్తి గల జిల్లాలు :**

1. పాండిచ్చేరిలో మహే - 1176
2. ఉత్తరాఖండ్‌లోని ఆల్మోరా - 1142

✧ **అల్ప స్త్రీ పురుష నిష్పత్తి గల జిల్లా :**

1. డామన్ డయ్యూలోని డామన్ - 533

## ❖ పిల్లల లింగ నిష్పత్తి :

✧ 0-6 సం॥ల మధ్యగల ప్రతి 1000 మంది బాలురకు గల బాలికల నిష్పత్తిని తెలియజేసేదే **"పిల్లల లింగ నిష్పత్తి"**

✧ పిల్లల లింగ నిష్పత్తి 1945లో 945 కాగా 2001లో 927, 2011లో 919 గా ఉంది.

| ప్రాంతం | 2001 | 2011 | మార్పు |
|---|---|---|---|
| గ్రామీణ | 934 | 923 | (-)11 |
| పట్టణ | 906 | 905 | (-)1 |
| ఇండియా | 927 | 919 | (-)8 |

✧ **అధిక పిల్లల లింగ నిష్పత్తి గల రాష్ట్రాలు :**

1. అరుణాచల్‌ప్రదేశ్ - 972
2. మేఘాలయ - 970
3. మిజోరాం - 970
4. ఛత్తీస్‌ఘడ్ - 969
5. కేరళ - 964

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

✧ **అల్ప పిల్లల లింగ నిష్పత్తి గల రాష్ట్రాలు :**

1. హర్యానా - 834
2. పంజాబ్ - 846
3. జమ్మూ కాశ్మీర్ - 862
4. రాజస్థాన్ - 888

✧ **అధిక పిల్లల లింగ నిష్పత్తి గల కేంద్రపాలిత ప్రాంతాలు :**

1. అండమాన్ నికోబార్ దీవులు - 968
2. పాండిచ్చేరి - 967
3. దాద్రానగర్ హవేలి - 926
4. లక్షదీవులు - 911

✧ **అల్ప పిల్లల లింగ నిష్పత్తి గల కేంద్రపాలిత ప్రాంతాలు :**

1. ఢిల్లీ - 871
2. ఛండీఘర్ - 880
3. డామన్ డయ్యూ - 904

Note

✧ గ్రామీణ ప్రాంతాలలో పిల్లల లింగ నిష్పత్తి ఎక్కువ గల రాష్ట్రం : **ఛత్తీస్‌ఘడ్ (977/1000)**
✧ గ్రామీణ ప్రాంతాలలో పిల్లల లింగ నిష్పత్తి తక్కువ గల రాష్ట్రం : **హర్యానా (835/1000)**
✧ పట్టణ ప్రాంతాలలో పిల్లల లింగ నిష్పత్తి ఎక్కువ గల రాష్ట్రం : **మిజోరాం (974/1000)**
✧ పట్టణ ప్రాంతాలలో పిల్లల లింగ నిష్పత్తి తక్కువ గల రాష్ట్రం : **హర్యా (832/1000)**

## ❖ అక్షరాస్యత :

✧ ఒక వ్యక్తి ఏదైనా భాషలో అవగాహనతో కూడుకొని చదవడం, రాయడం చేయగలిగే శక్తిని **"అక్షరాస్యత"** అంటారు.
✧ భారతదేశంలో 1981 వ సం॥ నుండి 7 సం॥ల పైన ఉన్నవారిని అక్షరాస్యులుగా పరిగణిస్తున్నారు.
✧ అక్షరాస్యత రేటు = $\frac{\text{7 సం॥ల పైన ఉన్న జనాభాలో అక్షరాస్యుల సంఖ్య}}{\text{7 సం॥ల పైన ఉన్న జనాభా}} \times 100$
✧ భారతదేశంలో 1901లో అక్షరాస్యత **5.5%** మాత్రమే. నాడు స్త్రీ అక్షరాస్యత **1%** కంటే తక్కువ.
✧ భారతదేశంలో 1951 జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత **18%** పెరిగింది.
✧ భారతదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత : **73%.**
✧ 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో అక్షరాస్యుల సంఖ్య : **76.36 కోట్లు.**
  * పురుష అక్షరాస్యుల సంఖ్య : **43.47 కోట్లు (80.9%)**
  * స్త్రీ అక్షరాస్యుల సంఖ్య : **32.88 కోట్లు (64.6%)**
✧ 2001తో పోలిస్తే 2011 నాటికి అదనంగా పెరిగిన అక్షరాస్యుల సంఖ్య : **20.28 కోట్లు.**
✧ 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామీణ అక్షరాస్యుల సంఖ్య : **48.26 కోట్లు (67.8%)**
2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ అక్షరాస్యుల సంఖ్య : **28.08 కోట్లు (84.1%)**
2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం అక్షరాస్యుల సంఖ్య : **76.36 కోట్లు (73%)**
2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామీణ పురుష అక్షరాస్యుల సంఖ్య : **28.13 కోట్లు (77.2%)**
2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ పురుష అక్షరాస్యుల సంఖ్య : **15.24 కోట్లు (88.8%)**
2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామీణ మహిళ అక్షరాస్యుల సంఖ్య : **20.14 కోట్లు (57.9%)**
2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ మహిళ అక్షరాస్యుల సంఖ్య : **12.74 కోట్లు (79.1%)**

☛ **గమనిక :** 1) స్త్రీలలో కంటే పురుషుల్లో అక్షరాస్యులు ఎక్కువ.
2) పట్టణాల్లో కంటే గ్రామాల్లో అక్షరాస్యులు ఎక్కువ.

✧ **అధిక అక్షరాస్యులు గల రాష్ట్రాలు** : 1. ఉత్తరప్రదేశ్ 2. మహారాష్ట్ర
✧ **అల్ప అక్షరాస్యులు గల రాష్ట్రాలు** : 1. సిక్కిం 2. అరుణాచల్‌ప్రదేశ్
✧ **అధిక అక్షరాస్యులు గల కేంద్రపాలిత ప్రాంతాలు** : 1. ఢిల్లీ 2. ఛండీఘర్
✧ **అల్ప అక్షరాస్యులు గల కేంద్రపాలిత ప్రాంతాలు** : 1. లక్షదీవులు 2. డామన్ డయ్యు

RIGHT CHOICE ACADEMY THANNAM, HYDERABAD Ph : 89850 95599

✧ అధిక గ్రామీణ అక్షరాస్యులు గల రాష్ట్రాలు : 1. ఉత్తరప్రదేశ్ 2. బీహార్

✧ అల్ప గ్రామీణ అక్షరాస్యులు గల రాష్ట్రాలు : 1. సిక్కిం 2. మిజోరం

✧ అధిక పట్టణ అక్షరాస్యులు గల రాష్ట్రాలు : 1. మహారాష్ట్ర 2. ఉత్తరప్రదేశ్

✧ అల్ప పట్టణ అక్షరాస్యులు గల రాష్ట్రాలు : 1. సిక్కిం 2. అరుణాచల్‌ప్రదేశ్

✧ పురుషుల్లోను, స్త్రీలలోను అధిక అక్షరాస్యులు గల రాష్ట్రం : 1. ఉత్తరప్రదేశ్

✧ అల్ప అక్షరాస్యులు గల రాష్ట్రం : 1. సిక్కిం

**బి) అక్షరాస్యత రేటు :**

| సం॥ | అక్షరాస్యత | పురుషులు | స్త్రీలు | అంతరం | గ్రామీణ | పట్టణ | అంతరం |
|---|---|---|---|---|---|---|---|
| 2001 | 64.8 | 75.3 | 53.7 | 21.5 | 58.7 | 79.9 | 21.2 |
| 2011 | 72.98 | 80.88 | 64.63 | 16.3 | 67.8 | 84.1 | 16.3 |
| Difference | +8.2 | +5.6 | +10.9 | | +9.1 | +4.1 | |

✧ 2011లో భారత అక్షరాస్యత శాతం : **72.98 (73%)**

✧ పురుష అక్షరాస్యత శాతం : **80.88 (80.9%)**

✧ స్త్రీ అక్షరాస్యత శాతం : **64.6%**

✧ **అధిక అక్షరాస్యత గల రాష్ట్రాలు**

1. కేరళ - 94% 3. గోవా - 88.7%
2. మిజోరాం - 91.3% 4. త్రిపుర - 87.2%

✧ **అల్ప అక్షరాస్యత గల రాష్ట్రాలు**

1. బీహార్ - 61.8% (35వ స్థానం) 4. జార్ఖండ్ - 66.4% (32వ స్థానం)
2. అరుణాచల్‌ప్రదేశ్ - 65.4% (34వ స్థానం) 5. ఆంధ్రప్రదేశ్ - 67% (31వ స్థానం)
3. రాజస్థాన్ - 66.1% (33వ స్థానం)

✧ **అధిక అక్షరాస్యత గల కేంద్రపాలిత ప్రాంతం**

1. లక్షదీవులు - 91.8% 2. డామన్ డయ్యూ - 87.1%

✧ **తక్కువ అక్షరాస్యత గల కేంద్రపాలిత ప్రాంతం**

1. దాద్రానగర్ హావేలి - 76.2% 2. పాండిచ్చేరి - 85.8%

✧ **గ్రామీణ అక్షరాస్యత అధికంగా గల రాష్ట్రం**

1. కేరళ - 93.0% 2. గోవా - 86.6%

✧ **గ్రామీణ అక్షరాస్యత తక్కువగా గల రాష్ట్రం**

1. బీహార్ - 59.8% 2. అరుణాచల్‌ప్రదేశ్ - 59.9%

✧ **పట్టణ అక్షరాస్యత అధికంగా గల రాష్ట్రం**

1. మిజోరాం - 97.6% 2. కేరళ - 95.1%

✧ **పట్టణ అక్షరాస్యత తక్కువగా గల రాష్ట్రం**

1. యు.పి. - 75.1% 2. బీహార్ - 76.9%

✧ **అధిక అక్షరాస్యులు గల రాష్ట్రాలు** : 1. ఉత్తరప్రదేశ్ 2. మహారాష్ట్ర

✧ **అధిక గ్రామీణ అక్షరాస్యత గల కేం.ప్రాంతం** : 1. లక్షదీవులు

✧ **అల్ప గ్రామీణ అక్షరాస్యత గల కేం.ప్రాంతం** : 1. దాద్రానగర్ హావేలి

✧ **అధిక పట్టణ అక్షరాస్యతగల కేం. ప్రాంతం** : 1. లక్షదీవులు

✧ **అల్ప పట్టణ అక్షరాస్యత గల కేం.ప్రాంతం** : 1. చంఢీగర్

✧ **పురుషుల్లో అక్షరాస్యత అధికంగా గల రాష్ట్రం** : 1. కేరళ - 96.1

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

✧ **అక్షరాస్యత తక్కువగా గల రాష్ట్రం** : 1. బీహార్ - 71.2
✧ **స్త్రీలల్లో అక్షరాస్యత అధికంగా గల రాష్ట్రం** : 1. కేరళ - 92.1
✧ **అక్షరాస్యత తక్కువగా గల రాష్ట్రం** : 1. బీహార్ - 51.5
✧ పురుషుల్లో & స్త్రీలలో అక్షరాస్యత అధికంగా గల కేంద్రపాలిత ప్రాంతం - **లక్షదీవులు.**
✧ పురుషుల్లో & స్త్రీలలో అక్షరాస్యత తక్కువగా గల కేంద్రప్రాలితప్రాంతం - **దాద్రానగర్ హావేలి.**

## ❖ పట్టణీకరణ :

✧ పట్టణీకరణ అనేది అభివృద్ధి ప్రక్రియలో భాగమే. వెనుకబడిన సమాజంలో పట్టణీకరణ నెమ్మదిగా ఉంటుంది. గ్రామాల నుంచి పట్టణాలకువలస వచ్చే వారికి ఉపాధిని అందించలేవు. గ్రామాలలో ఉన్న ఆర్థిక, సాంఘిక ఒత్తిళ్లు గ్రామాల నుండి కొంతమంది వ్యక్తులను బయటకు నెట్టివేసినప్పటికీ పట్టణాలు వారిని ఆకర్షించలేవు. అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థలో పట్టణాలు ఉపాధిని కల్పించడంతో గ్రామాల నుంచి వలస వచ్చేవారిని ఆకర్షించును. దేశ జనాభాలో పట్టణ జనాభా శాతం అధికంగా ఉన్నప్పుడు కూడా పట్టణీకరణ ప్రక్రియ నెమ్మదిస్తుంది.
✧ 1901లో పట్టణ జనాభా శాతం 11 కాగా, 1951 నాటికి 17.3% కి, 2011 నాటికి 31.2 శాతానికి పెరిగెను.
✧ భారత్‌లో పట్టణ జనాభా శాతం పెరుగుతున్నప్పటికీ, అభివృద్ధి చెందిన దేశాలతో (ఆస్ట్రేలియాలో 91%, ఇంగ్లాండ్‌లో 89%) పోలిస్తే తక్కువగానే ఉన్నది.

| సం. | గ్రామీణ జనాభా % | పట్టణ జనాభా % పెరుగుదల రేటు | పట్టణ జనాభా జనాభా నిష్పత్తి | పట్టణ, గ్రామీణ సంఖ్య | పట్టణాల |
|---|---|---|---|---|---|
| 1901 | 89 | 11 | - | 1:8.1 | 1827 |
| 1951 | 82.7 | 17.3 | 43.2 | - | - |
| 2001 | 72.2 | 27.8 | 31.2 | - | - |
| 2011 | 68.86 | 31.14 | 31.8 | 1:2.2 | 7935 |

✧ 1901 నుండి 1951 మధ్య పట్టణీకరణ **10.9 నుండి 17.3 శాతానికి** పెరిగెను.
✧ ప్రణాళిక ప్రక్రియ ప్రారంభం నాటికి ప్రతి ఆరుగురిలో ఒకరు పట్టణాలలో నివశిస్తున్నారు.
✧ 1901-11 మధ్య పట్టణాలలో కంటే గ్రామాలలో జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా ఉంది.
✧ 1921 నుంచి పట్టణాలలో జనాభా రేటు ఎక్కువగా నమోదైంది. ఫలితంగా పట్టణీకరణ పెరుగుతూ వచ్చింది.
✧ 1941-51 మధ్య పట్టణ, గ్రామీణ జనాభా వృద్ధి వ్యత్యాసం **32.4** గా నమోదైంది.
✧ 1961లో 18% శాతంగా ఉన్న పట్టణీకరణ 2011 నాటికి 31.2 శాతానికి పెరిగెను. అంటే నేడు ప్రతి ముగ్గురులో ఒకరి కంటే తక్కువగా పట్టణాలలో నివశిస్తున్నారు. 2030 నాటికి 42% నికి పెరగగలదని అంచనా.
✧ 2011 నాటికి గ్రామీణ పట్టణ జనాభా నిష్పత్తి - **68.8 : 31.2**
✧ 2001 నాటికి గ్రామీణ పట్టణ జనాభా నిష్పత్తి - **72.2 : 27.8**
✧ 2001-11 మధ్య పట్టణ జనాభా వృద్ధి **31.8%** కాగా, గ్రామీణ జనాభా వృద్ధి **12.2%**. 1971-81ల మధ్య పట్టణ జనాభా వృద్ధి **(46.8%)** అధికంగా నమోదైంది.
✧ భారతదేశంలో పట్టణ జనాభా శాతం పెరుగుతున్నప్పటికి, పట్టణ జనాభా పెరుగుదల రేటు 1981 తర్వాత తగ్గుచున్నది.
✧ పట్టణ జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా నమోదు అయిన సం॥ 1981 (46.8)
✧ పట్టణ, గ్రామీణ జనాభా నిష్పత్తి తగ్గుతూ వస్తుంది.
✧ 2001లో 5,161గా ఉన్న పట్టణాలు 2011 నాటికి 7,935కి చేరినవి. గత పది దశాబ్దాలలో 2,541 పట్టణాలు పెరగగా ఈ ఒక్క దశాబ్దంలో 2,774 పట్టణాలు పెరిగినవి. దీనికి ప్రధాన కారణం సెన్సెస్ పట్టణాలు పెరగడమే. 2011లో 90% పట్టణాలు పెరుగుదలకు కారణం సెన్సెస్ పట్టణాలు పెరగడమే.

**Statutory Towns :** మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు, కంటోన్‌మెంట్ బోర్డ్‌లు గుర్తించబడిన పట్టణ ప్రాంతాలు.

**Census Towns** : 1971 జనాభా లెక్కల నుండి పట్టణాలను ఈ విధంగా నిర్వచించెను.

HIGH CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89859 95599

ఎ) మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, కంటోన్‌మెంట్ బోర్డులు లేదా నోటిఫై చేయబడిన పట్టణాలు వీటిని స్టాట్యుటరీ పట్టణాలు అందురు

బి) క్రింది లక్షణాలు గల ప్రాంతాలు

1. కనీస జనాభా 5000 వుండాలి.
2. పనిచేసే పురుషుల్లో 75% మంది వ్యవసాయేతర రంగాల్లో పనిచేయాలి.
3. చదరపు కిలో మీటరుకు 400 మంది నివసించాలి.

**UA (Urban Agglomerations) :** ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పట్టణాలు నిరంతరాయంగా విస్తరిస్తూ, శివారు ప్రాంతాల్ని తమలో చేర్చుకుంటూ విస్తరించే పట్టణాలు. 1951 జనాభా లెక్కలలో పక్కపక్కనే ఉన్న పట్టణాలను Town Group గా పేర్కొనెను. 1971 జనాభా లెక్కలలో UA అనే భావనను పరిచయం చేసెను. దీనిలో ఒక నగరం, దానిని అనుకుని ఉన్న పట్టణాలు రోజురోజుకు విస్తరిస్తుంటాయి.

✧ భారత్‌లో పట్టణాలను 6 రకాలుగా విడదీస్తారు.

1) 5000 లోపు జనాభా వుంటే - 6వ తరగతి పట్టణం
2) 5000-10,000 మధ్య జనాభా - 5వ తరగతి పట్టణం
3) 10,000-20,000 జనాభా - 4వ తరగతి పట్టణం
4) 20,000-50,000 జనాభా - 3వ తరగతి పట్టణం
5) 50,000-1 లక్ష జనాభా - 2వ తరగతి పట్టణం
6) 1 లక్ష పైన జనాభా - 1వ తరగతి పట్టణం

✧ మొదటి తరగతి పట్టణాలను నగరాలందరు. 2వ తరగతి, 3వ తరగతి పట్టణాలను మధ్యతరగతి పట్టణాలని, 4, 5, 6వ తరగతి పట్టణాలను చిన్న తరహా పట్టణాలని పిలుస్తారు. పట్టణాలలో జనాభా పెరుగుట వల్ల, వలసలు వలన 2వ తరగతి పట్టణాలు నగరాలుగా మారుచున్నవి.

✧ 2011లో మొదటి తరగతి పట్టణాలు 468, మొత్తం పట్టణాలలో వీటి శాతం 6%, కానీ మొత్తం పట్టణ జనాభాలో 70% జనాభా మొదటి తరగతి పట్టణాల్లోనే కలదు.

| | | |
|---|---|---|
| పట్టణం | : | 1 లక్ష కంటే తక్కువ జనాభా |
| నగరం | : | 1 లక్ష పైన జనాభా |
| మెట్రో నగరం | : | 10 లక్షలు - 50 లక్షలు జనాభా |
| మెగా నగరం | : | 50 లక్షలు పైన జనాభా |
| UN మెగా నగరం | : | కోటి జనాభా పైన |

✧ **కాస్మో నగరం :** వివిధ దేశాల ప్రజలు ఒక నగరంలో నివసిస్తే దాన్ని **కాస్మోపాలిటిన్ సిటి** అంటారు.

**ఉదా :** న్యూఢిల్లీ

**మెట్రో నగరాలు (లేదా) (మిలియన్ ప్లస్ సిటీస్) :** 1901లో కలకత్తా ఒక్కటే మెట్రో నగరం ఉండేది. 1971 నాటికి 9, 2001 నాటికి 35కి పెరిగినవి. 2011 నాటికి 53 కి చేరినవి. పట్టణ జనాభాలో 43% ఇక్కడే నివసిస్తున్నారు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | గ్రేటర్ ముంబాయి | : 18.414 మిలియన్లు. | 7 | అహ్మదాబాద్ | : 6.4 మిలియన్లు |
| 2 | ఢిల్లీ | : 16.314 మిలియన్లు | 8 | వడోదర | : 6.3 మిలియన్లు |
| 3 | కోల్‌కతా | : 14.1 మిలియన్లు | 9 | పూణే | : 5.04 మిలియన్లు |
| 4 | చెన్నై | : 8.7 మిలియన్లు | 25 | విశాఖపట్టణం | : 1.7 మిలియన్లు |
| 5 | బెంగుళూర్ | : 8.5 మిలియన్లు | 31 | విజయవాడ | : 1.49 మిలియన్లు |
| 6 | హైద్రాబాద్ | : 7.749 మిలియన్లు | 53. | తిరుచిరాపల్లి | : 1.0 మిలియన్ |

✧ 2001 జనాభా లెక్కల్లో మెగా సిటీలు 6 వుండేవి. 2011 నాటికీ 9కి పెరిగినవి కొత్తగా చేరినవి అహ్మదాబాద్, వడోదర, పూణే

✧ **పూర్వ ఆంధ్రప్రదేశ్‌లో మెట్రోనగరాలు :** 3 హైద్రాబాద్, విశాఖ, విజయవాడ. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ, విజయవాడలు కలవు.

✧ **అధిక పట్టణ జనాభా శాతం గల రాష్ట్రాలు**

| | | | |
|---|---|---|---|
| 1. గోవా | - 62.2% | 6. గుజరాత్ | - 42.6% |
| 2. మిజోరాం | - 52.1% | 7. కర్ణాటక | - 38.7% |
| 3. తమిళనాడు | - 48.4% | 8. పంజాబ్ | - 37.5% |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89650 95599

4. కేరళ - 47.7%
5. మహారాష్ట్ర - 45.2%
9. హర్యానా - 34.9%

✧ **తక్కువ పట్టణ జనాభాశాతం గల రాష్ట్రాలు**

1. హిమాచల్ ప్రదేశ్ - 10%
2. బీహార్ - 11.3%
3. అస్సాం - 14.1%
4. ఒడిశా - 16.7%

**అధిక పట్టణీకరణ శాతం గల కేం. ప్రాంతాలు**

1. ఢిల్లీ - 97.5%
2. చండీగర్ - 97.3%
3. లక్ష దీవులు - 78.1%
4. డామన్ డయ్యూ - 75.2%

**అల్ప పట్టణీకరణ శాతం గల కేం.ప్రాంతాలు**

1. అండమాన్ నికోబార్ - 37.7
2. దాద్రానగర్ హవేలీ - 46.7
3. పాండిచ్చేరి - 68.3%

☛ **గమనిక :** దక్షిణ భారత రాష్ట్రాల్లో తక్కువ పట్టణీకరణ శాతం గల రాష్ట్రం - **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్**

## ❖ మెగా నగరాలు :

✧ UNO నిర్వచనం ప్రకారం కోటి జనాభా దాటితే అది మెగా నగరం. దీని ప్రకారం మనదేశంలో 3 మెగా నగరాలున్నవి.

✧ 2001తో పోలిస్తే 2011లో ఈ మూడు మెగా నగరాలలోనూ జనాభా వృద్ధిరేటు తగ్గినది.

✧ ఈ మూడు మెగా నగరాలలో నివశించే జనాభా మొత్తం పట్టణ జనాభాలో 13 శాతం.

✧ 2011 జనాభా లెక్కల ప్రకారం కోటి జనాభా కంటే ఎక్కువ జనాభా కల్గిన నగరాలు 3.

1. గ్రేటర్ ముంబాయి 2. ఢిల్లీ, 3. కోల్‌కతా

✧ **గ్రేటర్ ముంబాయి జనాభా** - 18.4 మిలియన్లు.

✧ **ఢిల్లీ :** 2011 జనాభా లెక్కల్లో ఢిల్లీ అధిక జనాభాగల నగరాల్లో 3వ స్థానం నుంచి 2వ స్థానానికి చేరెను. దీని జనాభా **16.3 మిలియన్లు.**

✧ **కోల్‌కతా :** అధిక జనాభా కల్గిన 8వ నగరం కలకత్తా. దీని జనాభా **14.1 మిలియన్లు.**

✧ **గ్రామీణ జనాభాలో మొదటి 3 రాష్ట్రాలు** : 1. ఉత్తరప్రదేశ్ 2. బీహార్ 3. పశ్చిమబెంగాల్

✧ **గ్రామీణ జనాభా తక్కువగా ఉన్న 2 రాష్ట్రాలు** : 1. సిక్కిం 2. మిజోరాం 3. గోవా

✧ **పట్టణ జనాభాలో మొదటి 3 రాష్ట్రాలు** : 1. మహారాష్ట్ర 2. ఉత్తరప్రదేశ్ 3. తమిళనాడు

✧ **పట్టణ జనాభా తక్కువగా గల 3 రాష్ట్రాలు** : 1. సిక్కిం 2. అరుణాచల్‌ప్రదేశ్ 3. మిజోరాం

☛ **గమనిక :** 1) గ్రామాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం - **ఉత్తరప్రదేశ్ (97,714)**
2) గ్రామాలు తక్కువగా ఉన్న రాష్ట్రం - **గోవా (320)**

## ❖ మతాల వారీగా జనాభా :

| మతం | జనాభా (కోట్లలో) | శాతం | వృద్ధిరేటు |
|---|---|---|---|
| హిందువులు | 96.63 | 79.8 | 16.8 |
| ముస్లింలు | 17.22 | 14.23 | 24.6 |
| క్రైస్తవులు | 2.78 | 2.3 | 15.5 |
| సిక్కులు | 2.08 | 1.72 | 8.4 |
| బౌద్దులు | 0.84 | 0.7 | 6.1 |
| జైనులు | 0.45 | 0.37 | 5.4 |
| ఇతర మతాల వారు | 0.79 | 0.66 | - |
| ఏ మతమూ చెప్పనివారు | 0.29 | 0.24 | - |

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph : 09850 95599

- ✧ భారతదేశంలో మతాల వారీగా జనాభాను పరిశీలిస్తే హిందువులు > ముస్లింలు > క్రైస్తవులు > సిక్కులు
- ✧ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత హిందూ జనాభా శాతం 80% కంటే తక్కువగా నమోదవడం ఇదే ప్రథమం.
- ✧ 2001 జనాభా లెక్కల్లో జనాభా 102 కోట్లలో హిందువులు 82.75 కోట్లు (80.45%) కాగా, 2011 నాటికి భారతదేశ జనాభా 121.09 కోట్లలో హిందువులు 96.63 కోట్లు (79.8%)కి పెరిగిరి. కానీ మొత్తం జనాభాలో 2001 నుండి 2011 నాటికి హిందూ జనాభా శాతం 0.7% పాయింట్లు తగ్గెను.
- ✧ 2001లో ముస్లింలు 13.8 కోట్లు (13.4%). 2011 నాటికి 17.22 కోట్లు (14.2%)కు పెరిగెను. అనగా 0.8% పాయింట్లు పెరిగేను. ముస్లింల జన సంఖ్య, జనాభా శాతం రెండూ పెరిగెను.
- ✧ 2011 జనాభా లెక్కల్లో హిందూ జనాభా శాతం తగ్గగా ముస్లిం జనాభా శాతం పెరిగెను.
- ✧ వృద్ధిరేటును పరిశీలిస్తే ముస్లిం జనాభా వృద్ధిరేటు ఎక్కువగా ఉంది. దేశ జనాభా వృద్ధి రేటు 17.7% కాగా, ముస్లిం జనాభా వృద్ధిరేటు (24.6%). అంటే జాతీయ జనాభా వృద్ధికంటే ముస్లింలో జనాభా వృద్ధి ఎక్కువ.
- ✧ భారతదేశంలో 2011 జనాభా లెక్కల్లో ముస్లిం జనాభా వాటా పెరగగా, ఇతర మతాల జనాభా వాటా తగ్గడం గాని, సమానంగానైనా ఉండడం గాని జరిగింది.
- ✧ అత్యధిక జనాభా వృద్ధిరేటు గల మతం ముస్లిం మతం కాగా, తక్కువ జనాభా వృద్ధిరేటు గల మతం జైనులు.
- ✧ అస్సాంలో భారీగా ముస్లిం జనాభా పెరుగుదల నమోదైంది. 2001లో 30.9% ముస్లిం జనాభా ఉండగా 2011 నాటికి 34.2%నికి చేరింది. పశ్చిమబెంగాల్‌లో కూడా 25.2% నుండి 27 శాతానికి పెరిగెను. దీనికి కారణం బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వలసలే.
- ✧ హిందువులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కాగా, హిందూ జనాభా శాతం ఎక్కువ ఉన్న రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్ (95.1%)
- ✧ ముస్లింలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కాగా, ముస్లింల జనాభా శాతం ఎక్కువగా ఉన్న రాష్ట్రం జమ్మూ కాశ్మీర్ (68.3%)
  - ✱ కేంద్రపాలిత ప్రాంతాలలో ముస్లింల శాతం ఎక్కువగా ఉన్నది లక్షదీవులు(96.5).
  - ✱ సెక్స్ రేషియో ఎక్కువగా గల మతం క్రైస్తవ మతం
  - ✱ క్రైస్తవ జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రం కేరళ కాగా, క్రైస్తవ జనాభా శాతం ఎక్కువగా ఉన్న రాష్ట్రం నాగాలాండ్ (87.93)
  - ✱ సిక్కు జనాభా, జనాభా శాతంలోనూ పంజాబ్ ప్రథమ స్థానంలో ఉంది. పంజాబ్‌లో 57.69 శాతం సిక్కు జనాభా కలదు.
  - ✱ హిందువులు 28 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మెజార్టీని కలిగి ఉండగా, ముస్లింలు రెండింటిలో (లక్షదీవులు 96.58%, జమ్మూ కాశ్మీర్ 63.31%), క్రైస్తవులు నాలుగింటిలో (నాగాలాండ్ 87.93%, మిజోరాం 87.16%, మేఘాలయా 74.59%, అరుణాచల్‌ప్రదేశ్ 30.26%) సిక్కులు ఒక రాష్ట్రం (పంజాబ్ 57.69%)లో మెజారిటీగా ఉన్నారు.
  - ✱ పట్టణాలకంటే (74.82%), గ్రామాల్లోనే హిందూ జనాభా శాతం (82%) అధికంగా ఉంది.
  - ✱ 7 రాష్ట్రాలలో సిక్కు జనాభా రుణాత్మకంగా నమోదైంది. (పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, మణిపూర్, అసోం, త్రిపుర, మిజోరాం, జార్ఖండ్)
  - ✱ బౌద్ధులు 6 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో రుణాత్మక వృద్ధి నమోదు చేసుకొనెను.
  - ✱ గుజరాత్‌లో ముస్లిం జనాభా 34.5 శాతం తగ్గెను.

**వివిధ మతాలు – జనాభా శాతం :**

2015 ఆగస్టు 25న రిజిస్ట్రర్ జనరల్ వారు మత ప్రాతిపదికన జనాభా వివరాలను విడుదల చేసెను.

- ✧ **ఎ) హిందువులు :**
  - ✱ 1941లో మొత్తం జనాభాలో హిందువులు 66%. 1951 నాటికి 84%నకు పెరిగింది.
  - ✱ 2001కి హిందూ జనాభా శాతం కొద్దిగా తగ్గుతూ వచ్చి 2011 నాటికి 79.8 శాతానికి చేరెను.
  - ✱ నాగాలాండ్, మిజోరాం, పంజాబ్, మేఘాలయా, జమ్ముకాశ్మీర్, అరుణాచల్‌ప్రదేశ్, లక్షదీవులులో హిందువులు మైనార్టీలుగా ఉన్నారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph: 89850 95599

- ❋ హిందూ జనాభా అధికంగా గల రాష్ట్రం : **ఉత్తరప్రదేశ్**
- ❋ హిందూ జనాభా తక్కువగా గల రాష్ట్రం : **మిజోరాం**
- ❋ హిందూ జనాభా శాతం అధికంగా గల రాష్ట్రం : **హిమాచల్ ప్రదేశ్ (95.1%)**
- ❋ హిందూ జనాభా తక్కువగా గల రాష్ట్రం : **మిజోరాం (2.75%)**

✧ **బి) ముస్లింలు :**

- ❋ ముస్లిం జనాభా అధికంగా గల రాష్ట్రం : **ఉత్తరప్రదేశ్**
- ❋ ముస్లిం జనాభా శాతం అధికంగా గల రాష్ట్రం : **జమ్మూ &కాశ్మీర్ (68.3%)**
- ❋ ముస్లిం జనాభా తక్కువగా గల రాష్ట్రం : **మిజోరాం (1.35%)**

✧ **సి) క్రైస్తవులు :**

- ❋ క్రైస్తవ జనాభా అధికంగా గల రాష్ట్రం : **కేరళ**
- ❋ క్రైస్తవ జనాభా శాతం అధికంగా గల రాష్ట్రం : **నాగాలాండ్ (87.93%)**

✧ **డి) సిక్కులు :**

- ❋ సిక్కు జనాభా అధికంగా గల రాష్ట్రం : **పంజాబ్**
- ❋ సిక్కు జనాభా శాతం అధికంగా గల రాష్ట్రం : **పంజాబ్ (57.69%)**
- ❋ పంజాబ్‌లో సిక్కులు మెజార్టీ ప్రజలు

✧ **ఇ) బౌద్ధులు :**

- ❋ బౌద్ధ జనాభా అధికంగా గల రాష్ట్రం : **మహారాష్ట్ర**
- ❋ బౌద్ధ తక్కువగా గల రాష్ట్రం : **గోవా**
- ❋ బౌద్ధ జనాభా శాతం అధికంగా గల రాష్ట్రం : **సిక్కిం (27.39%)**

✧ **ఎఫ్) జైనులు :**

- ❋ జైన జనాభా అధికంగా గల రాష్ట్రం : **మహారాష్ట్ర**
- ❋ జైన జనాభా శాతం అధికంగా గల రాష్ట్రం : **మహారాష్ట్ర (1.25%)**

☛ **గమనిక :** 1) జైనులు జనాభా శాతంలోనూ, సంఖ్యలోనూ మహారాష్ట్రదే ప్రథమ స్థానం.
2) బౌద్ధులు, జైనులు దేశంలో ఏ రాష్ట్రంలోనూ మెజార్టీలు కారు.

## ❖ SC జనాభా :

31 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో SC కులాల వారు వున్నట్లు Notify చేసెను.

✧ **SC జనాభా లేని రాష్ట్రాలు :** 1. నాగాలాండ్ 2. అరుణాచల్ ప్రదేశ్

✧ **SC జనాభా లేని కేంద్రపాలిత రాష్ట్రాలు :** 1. లక్షదీవులు 2. అండమాన్ నికోబార్ దీవులు

| అంశము | 2001 | 2011 | పెరిగిన జనాభా | మార్పు |
|---|---|---|---|---|
| పురుషులు | 8.61 కోట్లు | 10.35 కోట్లు | 1.74 కోట్లు | 20.3% |
| స్త్రీలు | 8.05 కోట్లు | 9.79 కోట్లు | 1.78 కోట్లు | 21.5% |
| **మొత్తం** | **16.66 కోట్లు** | **20.14 కోట్లు** | **5.48 కోట్లు** | **20.8%** |

✧ 2011లో పురుషులలో పెరుగుదల కంటే స్త్రీలలో పెరుగుదల ఎక్కువగా వుంది.

✧ **మొత్తం జనాభాలో ఎస్.సి. జనాభా శాతం :**

పురుష జనాభా : 10.35 కోట్లు (16.6%)
మహిళల జనాభా : 9.78 కోట్లు (16.7%)
ఎస్.సి. జనాభా : 20.14 కోట్లు (16.6%)
2001లో ఎస్.సి. జనాభా శాతం : 16.2%. 2011 నాటికి 16.6%కి పెరిగెను.

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

ఎస్.సి. జనాభా (గ్రామాలలో) : 15.38 కోట్లు. మొత్తం గ్రామీణ జనాభాలో : 18.3%.

ఎస్.సి. జనాభా (పట్టణాలలో) : 4.75 కోట్లు. మొత్తం పట్టణ జనాభాలో : 12.6%.

✧ **అధిక ఎస్.సి. జనాభా గల రాష్ట్రాలు :**

1. ఉత్తరప్రదేశ్ - 4.14 కోట్లు
2. పశ్చిమ బెంగాల్ - 2.14 కోట్లు
3. బీహార్ - 1.65 కోట్లు
4. తమిళనాడు - 1.44 కోట్లు
5. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ - 1.38 కోట్లు

✧ **అల్ప ఎస్.సి. జనాభా గల రాష్ట్రాలు**

1. మిజోరాం - 1218
2. మేఘాలయా - 17,355
3. గోవా - 25,449

✧ **అధిక ఎస్.సి. జనాభా గల కేంద్రపాలిత ప్రాంతాలు**

1. చండీఘర్ - 1.99 లక్షలు
2. పాండిచ్చేరి - 1.96 లక్షలు

✧ **అల్ప ఎస్.సి.జనాభా గల కేంద్రపాలిత ప్రాంతాలు**

1. డామన్ డయ్యూ - 6124
2. దాద్రానగర్ హావేలీ - 6186

✧ **ఎస్.సి. జనాభా శాతం అధికంగా గల రాష్ట్రాలు**

1. పంజాబ్ - 31.9
2. హిమాచల్ ప్రదేశ్ - 25.2
3. పశ్చిమబంగ - 23.5
4. ఉత్తరప్రదేశ్ - 20.7
5. హర్యానా - 20.2

✧ **ఎస్.సి. జనాభా శాతం అల్పంగా గల రాష్ట్రాలు**

1. మిజోరం - 0.1
2. మేఘాలయా - 0.6
3. గోవా - 1.7

✧ **ఎస్.సి.జనాభా శాతం అధికంగా గల కేంద్రపాలిత ప్రాంతాలు**

1. చంఢీగర్ - 18.9
2. ఢిల్లీ - 16.8

✧ **ఎస్.సి.జనాభా శాతం అల్పంగా గల కేంద్రపాలిత ప్రాంతాలు**

1. దాద్రానగర్ హావేలీ - 1.8
2. డామన్ డయ్యూ - 2.5

## ❖ ST జనాభా :

✧ 2011 జనాభా లెక్కల్లో 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్.టి. జనాభా వున్నట్లు గుర్తించెను.

✧ **ఎస్.టి. జనాభా లేని రాష్ట్రాలు :** 1. పంజాబ్ 2. హర్యానా

✧ **ఎస్.టి. జనాభా లేని కేంద్రపాలిత ప్రాంతాలు :** 1. చంఢీగర్ 2. ఢిల్లీ 3. పాండిచ్చేరి

| | 2001 | 2011 | మార్పు |
|---|---|---|---|
| పురుషులు | 4.26 కోట్లు | 5.24 కోట్లు | 0.98 |
| స్త్రీలు | 4.17 కోట్లు | 5.19 కోట్లు | 1.02 |
| **మొత్తం** | **8.43 కోట్లు (8.2%)** | **10.43 కోట్లు (8.6%)** | **2 కోట్లు (23.7% పెరుగుదల)** |

✧ 2011లో ఎస్.టి. గ్రామీణ జనాభా : **9. 38 కోట్లు (గ్రామీణ జనాభాలో 11.3%)**

✧ ఎస్.టి. పట్టణ జనాభా : **1.04 కోట్లు (మొత్తం పట్టణ జనాభాలో 2.8%)**

✧ ఎస్.టి. జనాభా : **10.43 కోట్లు (మొత్తం జనాభాలో 8.6%)**

✧ 2001తో పోలిస్తే 2011 నాటికి అదనంగా పెరిగిన ఎస్.టి. జనాభా 2 కోట్లు,

✧ 2011లో పురుషులలో కంటే **(22.9%)**, మహిళలలో పెరుగుదల శాతం **(24.4%)** ఎక్కువగా వుంది.

✧ దేశంలో మొత్తం మార్పు : **23.7%.**

✧ 2001లో 8.2%గా వున్న ఎస్.టి. జనాభా 2011 నాటికి 8.6% నికి పెరిగింది.

BIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

✧ **ఎస్.టి జనాభా అధికంగా గల రాష్ట్రాలు**

1. మధ్యప్రదేశ్ - 1.53 కోట్లు
2. మహారాష్ట్ర - 1.05 కోట్లు
3. ఒరిస్సా - 1.21 కోట్లు
4. రాజస్థాన్
5. గుజరాత్

✧ **ఎస్.టి జనాభా అల్పంగా గల రాష్ట్రాలు**

1. గోవా - 1.49 లక్షలు
2. సిక్కిం - 2.06 లక్షలు

✧ **ఎస్.టి. జనాభా అధికంగా వున్న కేంద్రపాలిత ప్రాంతాలు**

1. దాద్రానగర్ హావేలీ - 1.78 లక్షలు
2. లక్షదీవులు - 61,000

✧ **ఎస్.టి. జనాభా అల్పంగా వున్న కేంద్రపాలిత ప్రాంతాలు**

1. డామన్ డయ్యూ - 15,363
2. అండమాన్ నికోబార్ దీవులు - 28,530

✧ **ఎస్.టి. జనాభా శాతం అధికంగా గల రాష్ట్రాలు**

1. మిజోరాం - 94.4%
2. నాగాలాండ్ - 86.5%
3. మేఘాలయా - 86.1%
4. అరుణాచల్ ప్రదేశ్ - 68.%

✧ **ఎస్.టి. జనాభా శాతం అల్పంగా గల రాష్ట్రాలు**

1. ఉత్తరప్రదేశ్ - 0.6%
2. తమిళనాడు - 1.1%
3. బీహార్ - 1.3%
4. కేరళ - 1.5%
5. ఉత్తరాఖండ్ - 2.9%

✧ **అధికంగా గల కేంద్రపాలిత ప్రాంతాలు**

1. లక్షదీవులు - 948
2. దాద్రానగర్ హావేలీ - 52

✧ **అల్పంగా గల కేంద్రపాలిత ప్రాంతాలు**

1. డామన్ డయ్యూ
2. అండమాన్ నికోబార్ దీవులు

✧ **ఎస్.సి జనాభాలో వివిధ రాష్ట్రాల వాటా**

1. ఉత్తరప్రదేశ్ - 20.5%
2. పశ్చిమబంగ - 10.7%
3. బీహార్ - 8.2%
4. తమిళనాడు - 7.2%
5. ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి) - 6.9%

✧ **ఎస్.టి. జనాభాలో వివిధ రాష్ట్రాల వాటా**

1. మధ్యప్రదేశ్ - 14.7%
2. మహారాష్ట్ర - 10.1%
3. ఒరిస్సా - 9.2%
4. రాజస్థాన్ - 8.9%
5. గుజరాత్ - 8.6%
6. జార్ఖండ్ - 8.3%
7. ఛత్తీస్‌ఘడ్ - 7.5%
8. ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి) - 5.7%

## ❖ WPR-Workforce Participation Rate :

✧ మొత్తం జనాభాలో పనిచేసే జనాభాను తెలియజేసేది "W.P.R"

✧ భారత్‌లో 1981 నుండి ఈ W.P.R పెరుగుతూ వస్తోంది. అయినప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే W.P.R తక్కువగా ఉంది.

✧ W.P.R 1981 - 36.7%, 1991 - 37.7%, 2001 - 39.1%, 2011 - 39.8%

✧ 2011 నాటికీ, భారత W.P.R. 39.8%కి చేరింది.

✧ పనిచేసేవారిని వివిధ రకాలుగా విభజిస్తారు.

**ఎ) ప్రధాన & ఉపాంత పనివారు:**

✾ సం॥నకు 183 రోజులు అంతకంటే ఎక్కువ ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొంటే వారు **"ప్రధాన పనివారు".**

✾ 183రోజుల కంటే తక్కువ రోజులు పాల్గొంటే వారు **"ఉపాంత పనివారు".**

RIGHT CHOICE ACADEMY KHAMMAM HYDERABAD. Ph : 89850 95599

✧ CENSUS - 2011లో ప్రధాన పనివారు 75.2%, ఉపాంత పనివారు 24.8%. అయితే మొత్తం పనివారిలో ప్రధాన పనివారి శాతం తగ్గుతూ వస్తోంది. వృద్ధిరేటు కూడా ప్రధాన పనివారు కంటే ఉపాంత పనివారులోనే అధికంగా ఉన్నది.

**బి) గ్రామీణ & పట్టణ ప్రాంతాల్లో పనివారు:**

✱ గ్రామాల్లో W.P.R.. అధికం (41.8%). కాగా, పట్టణాల్లో W.P.R.. 35.2% మాత్రమే.

**సి) పురుషులు & స్త్రీలు:**

✱ పురుషుల్లో W.P.R.. ఎక్కువ. పురుషుల W.P.R.. 53.3%, కాగా, స్త్రీల W.P.R.. 25.5%. అయితే వృద్ధిరేటు స్త్రీలలోనే ఎక్కువ.

☛ **గమనిక :** పట్టణాల్లో W.P.R. తక్కువ ఉండటానికి కారణం పట్టణాల్లో పనిచేయాలంటే అధిక విద్యార్హతలు, నైపుణ్యం అవసరం. మరియు తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివిస్తూ ఉంటారు.

**డి) ఆధారపడ్డ రంగం బట్టి పనివారు 4 రకాలు :**

✱ వ్యవసాయదారులు (24.6%), వ్యవసాయ కూలీలు (30.0%), గృహ పరిశ్రమల్లో పనివారు (3.8%), ఇతర రంగాల్లో పనివారు (41.6%).

$$W.P.R = \frac{\text{మొత్తం పనివారు}}{\text{మొత్తం జనాభా}} \times 100$$

| | పనిచేయనివారు | పనిచేసేవారు | మొత్తం జనాభా | W.P.R. |
|---|---|---|---|---|
| గ్రామాలు | 48.49 కోట్లు | 34.86 కోట్లు | 83.34 కోట్లు | 41.8% |
| పట్టణాలు | 24.39 కోట్లు | 13.31 కోట్లు | 37.71 కోట్లు | 35.3% |
| **మొత్తం** | **72.88 కోట్లు** | **48.17 కోట్లు** | **21.06 కోట్లు** | **39.8%** |

✧ ప్రతి 100 మంది జనాభాకు పనిచేసే వారి సంఖ్యను తెలియజేసేది W.P.R

✧ **అధిక W.P.R. గల రాష్ట్రాలు**

1. హిమచల్ ప్రదేశ్ - 51.9%
2. సిక్కిం - 50.5%
3. నాగాలాండ్ - 49.2%
4. ఛత్తీస్‌ఘడ్ - 47.7%

✧ **అల్ప W.P.R. గల రాష్ట్రాలు**

1. ఉత్తరప్రదేశ్ - 32.9%
2. బీహార్ - 33.4%
3. జమ్ముకాశ్మీర్ - 34.5%

✧ **అధిక W.P.R. గల కేంద్రపాలిత ప్రాంతం** 1. డామన్ డయ్యూ - 49.9%

✧ **అల్ప W.P.R. గల కేంద్రపాలిత ప్రాంతం** 1. లక్ష్యదీవులు - 29.1%

❖ **మహిళల్లో WPR Ranking :**

✧ **అధిక W.P.R. గల రాష్ట్రాలు**

1. హిమచల్ ప్రదేశ్ - 44.8%
2. నాగాలాండ్ - 44.7%

✧ **అల్ప W.P.R. గల రాష్ట్రాలు** 1. పంజాబ్ - 13.9

✧ **పనిచేసేవారు రకాలు :**

**ఎ) ప్రధాన పనివారు (Main Workers)** : సం॥నికి 183రోజులు అంతకంటే ఎక్కువగా ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొంటే వారు ప్రధాన పనివారు. (6నెలలు గానీ అంతకంటే ఎక్కువగాని)

**బి) ఉపాంత పనివారు (Marginal Workers):** 183రోజుల కంటే తక్కువ రోజులు ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొంటే, వారు ఉపాంత పనివారు. (6 నెలల కంటే తక్కువ కాలం)

✧ 2011 జనాభా లెక్కల్లో మొదటిసారిగా ఉపాంత పనివారిని 2 రకాలుగా విభజించిరి.

1) 3 నెలలలోపు పనిచేసేవారు 2) 3-6 నెలల మధ్యలో పనిచేసేవారు. ఈ విధంగా విడదీస్తే, 3 నెలల నుంచి 6నెలలలోపు పనిచేసే వర్గంవారే ఎక్కువ వున్నారు.

✧ 2011 జనాభా లెక్కల్లో Main Workers 75.2% (-2.6 తగ్గాను)

✧ Main Workers లో స్త్రీ శాతం కంటే పురుషుల శాతమే ఎక్కువ. అయితే 2001తో పోలిస్తే 2011 నాటికి వీరి శాతం తక్కువ.

LIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 83850 95599

✧ 2011లో Marginal Workers 24.8% (2001తో పోలిస్తే 2.6 పెరిగెను) ఉపాంత పనివారిలో పురుషుల కంటే స్త్రీల శాతమే ఎక్కువగా వుంది. అయితే 2001తో పోలిస్తే 2011లో స్త్రీ WPR శాతం తగ్గిను.

☛ **గమనిక :** 1) 2001-2011 మధ్య WPR లో అత్యధిక పెరుగుదల : **నాగాలాండ్ (6.6)**
2) 2001-2011 మధ్య WPR లో అత్యధిక తగ్గుదల : **మిజోరాం**

✧ 2011లో 9 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో WPR తగ్గినది. అత్యధిక తగ్గుదల మిజోరాంలో నమోదు అయ్యింది.

✧ **Category of Workers :**

ఆధారపడ్డ రంగం బట్టీ పనిచేసేవారిని 4 రకాలుగా విడదీయవచ్చు.

1. వ్యవసాయదారులు - 11.87 కోట్లు (24.6%)
2. వ్యవసాయ కూలీలు - 14.43 కోట్లు (30%)
3. గృహ పరిశ్రమల్లో పనివారు - 1.83 కోట్లు (3.8%)
4. ఇతర పనివారు -20.04 కోట్లు (41.6%)

**మొత్తం పనివారు - 48.17 కోట్లు (100%)**

✧ 2011లో వ్యవసాయదారుల శాతం 31.7 నుండి 24.6కి తగ్గాను (-7.1).
✧ 2011లో వ్యవసాయ కూలీలు 26.5 నుంచి 30కి పెరిగెను (+3.5)
✧ గృహ పరిశ్రమల్లో పనిచేసేవారు 4.2 నుంచి 3.8కి తగ్గాను (-0.4).
✧ ఇతర పనివారు 37.6 నుండి 41.6కి పెరిగెను

☛ **గమనిక :** 1) 2001లో వ్యవసాయరంగంపై ఆధారపడ్డవారు : **58.2%**
2) 2011లో వ్యవసాయంపై ఆధారపడ్డవారు : **54.6%**
3) మొత్తం మీద వ్యవసాయంపై ఆధారపడ్డవారు : **3.6%**

## ◆ National Population Register (NPR):

✧ భారత ప్రభుత్వం దేశానికి జాతీయ జనాభా రిజిస్టర్ ని ఏర్పాటు చేయుదలిచెను. దేశ నివాసితులు దీనిలో నమోదవుతారు. దేశంలోని ప్రతి పౌరుడు తప్పని సరిగా దీనిలో నమోదవ్వాలి.
✧ నేషనల్ రిజిస్టర్ ఆఫ్ ఇండియన్ సిటిజన్స్(NRIC) ని సరియైన పరిశీలన తర్వాత సిద్ధం చేస్తారు. NPR లో సేకరించిన సమాచారాన్ని Unique Identification Authority of India(UIDAI) కి పంపిస్తారు. దీని వల్ల రెండు సార్లు లెక్కింపు సమస్య తొలగిపోవచ్చు. కారణం దీనిని ఆధార్ తో సరిపోలుస్తారు.
✧ NPR అనేది ప్రభుత్వ ప్రయోజనాలు, సేవలు, ఎంపిక చేయబడ్డ సమూహానికి అందించడానికి మరియు సరైన ప్రణాళికను రూపొందించుకోవడానికి ఉపయోగపడును.

## ◆ UIDAI:

✧ ప్రణాళికా సంఘానికి అనుకొని ఉన్న సంస్థ UIDAI. 2009 జనవరిలో దీనిని ఏర్పాటు చేసిరి. ఇది దేశ ప్రజలకు Unique Identity నంబరును జారీ చేయును. 12 అంకెల ఆధార్ నంబరును ఇది జారీ చేస్తుంది. దీనికి చైర్మన్‌గా కేబినెట్ హోదా కలిగిన వ్యక్తి ఉంటాడు. **నందన్ నీలేఖని** దీనికి మొదటి చైర్మన్ గా 2009-2014 మధ్య వ్యవహరించిరి. ప్రస్తుతం దీని చైర్మన్ జె. సత్యనారాయణ, CEO గా **డాక్టర్ ఎ.బి. పాండే** వ్యవహరిస్తున్నారు.

✧ **Houseless Population:**

✱ Houseless Population శాతం ఎక్కువగా వున్న ప్రాంతం - **చండీఘర్ (0.39)**
✱ Houseless Population శాతం తక్కువగా వున్నది - **మిజోరాం (0.01)**
✱ 2011లో మొత్తం House holds **24.94 కోట్లు** (గ్రామాల్లో 16.85 కోట్లు, పట్టణాల్లో 8.08 కోట్లు) గృహాలు లేని కుటుంబాలు : **4.49 లక్షలు (0.18%)**

✧ 2011లో భారత జనాభా : **121.06 కోట్లు.** House less population : **17.72 Laks** (0.15%)
✧ 2011లో అక్షరాస్యత శాతం : **73.** గృహాలు లేని జనాభాలో అక్షరాస్యత శాతం : **39.2**
✧ 2011లో W.P.R. : **39.8** గృహాలు లేని జనాభాలో W.P.R. శాతం : **51.9**
✧ 2011 నాటికి సురక్షిత మంచినీటి శాతం కల్గిన కుటుంబాలు(ఇండియాలో) **85.5%** (గ్రామాల్లో 82.7%, పట్టణాల్లో 91.4%)
✧ 2011 నాటికి సురక్షిత మంచినీటి శాతం ఎక్కువగా గల్గిన రాష్ట్రాలు: **1) ఛండీగర్ (99.3%) 2) డామన్ డయ్యూ (98.7%)**
✧ 2011 నాటికి సురక్షిత మంచినీటి శాతం తక్కువగా గల్గిన రాష్ట్రాలు : **1) లక్ష్యదీవులు (22.8) 2) కేరళ (33. 5)**

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. Ph : 89850 95599

✧ దేశ GDP లో సాంఘిక సేవలపై చేసే వ్యయశాతం 2014-15లో **6.7%**
విద్యపై చేసే వ్యయం 3.1%, ఆరోగ్యంపై చేసే వ్యయం 1.2%గా ఉంది.

☛ **గమనిక :** 1) 2013లో భారత Total Fertility Rate 2.3
2) ప్రధాన రాష్ట్రాల్లో అధిక TFR గల రాష్ట్రం బీహార్ (3.4)
3) అల్ప TFR గల రాష్ట్రం పశ్చిమబెంగాల్ (1.6)

## ❖ జనాభా పెరుగుదలను నియంత్రించే అంశాలు :

### 1. ఆర్థికాంశాలు :

✧ **పారిశ్రామిక రంగాల విస్తరణ :** పారిశ్రామిక రంగంలో ఉపాధి ఎంత అవసరమో అంతమందికే ఉపాధిని అందించును. కాబట్టి పారిశ్రామిక రంగంలో కుటుంబ సభ్యులను పరిమితం చేసుకుంటారు. పైగా పరిమితం కుటుంబం వల్ల జీవన ప్రమాణం పెరుగును.

✧ **ఆదాయ సమపంపిణీ :** పేదవారు పిల్లలను తమ ఆస్తులుగా భావిస్తారు. పేదలకు ప్రభుత్వం అదనంగా భూమిని ఇచ్చుట లేదా ఆదాయాన్ని పునఃపంపిణీ చేయుట వంటి చర్యలు చేపట్టుట వల్ల వారి జీవన ప్రమాణం పెరుగుటతో పేదరికం తగ్గువచ్చు. కుటుంబ సభ్యుల సంఖ్య పట్ల పేదల వైఖరిలో మార్పు రావచ్చు.

✧ **పేదరిక నిర్మూలన :** ఉపాధి అవకాశాల కల్పన: పట్టణాలలో ప్రభుత్వం అవస్థాపనా సదుపాయాలు పెంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తే పట్టణ ప్రజల వైఖరులు పరిమిత కుటుంబానికి అనుకూలంగా ఉంటుంది కాబట్టి జనాభా తగ్గును.

### 2. సాంఘికాంశాలు :

✧ **అక్షరాస్యతను పెంచడం:** కుటుంబం, వివాహం, పిల్లల సంఖ్య మొదలగు అంశాలపై ప్రజల వైఖరిని మార్చేది విద్య మాత్రమే. కాబట్టి విద్యాస్థాయి పెరిగే కొద్దీ మూఢనమ్మకాలు తగ్గిపోవును. హేతువాదం పెరుగును. పరిమిత కుటుంబాన్ని వాంఛించును. మహిళల అక్షరాస్యతకు సంతానోత్పత్తి రేటుకు సంబంధం ఉంటుంది. స్త్రీ అక్షరాస్యత పెరిగే కొద్దీ సంతానోత్పత్తి రేటు తగ్గును.

✧ **స్త్రీ విద్యాస్థాయిని పెంచడం :** స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసాలుండుట వల్ల కుటుంబ పరిమాణం పెరుగుచున్నది. కుమారుడు కొరకు ఎదురుచూస్తూ కుటుంబ పరిమాణం పెంచుతున్నారు. స్త్రీ పట్ల వివక్షత పోయిన యెడల కుటుంబ పరిమాణం తగ్గగలదు.

✧ **కనీస వివాహ వయస్సును పెంచడం :** 1978లో స్త్రీ పురుషుల వివాహ వయస్సుని 18, 21. సంవత్సరాలకు పెంచినప్పటికీ బాల్యవివాహాలు కొనసాగుతున్నవి. కాబట్టి విద్య ద్వారా ప్రజల ఆలోచనలో మార్పు తీసుకువచ్చి 21 సంవత్సరాలు పైనే వివాహం జరిగేటట్లు ప్రోత్సహించాలి.

### 3. కుటుంబ నియంత్రణా కార్యక్రమాలు :

✧ చైనాలో ఒక సంతానం అనే నిబంధన రావడంతో చైనా గణనీయంగా జనాభా పెరుగుదల రేటును తగ్గించుకోగలిగింది. ఐక్యరాజ్య సమితి జనాభా నిధి వారి నివేదికలో 1990-2011 మధ్య చైనాలో 85% వివాహిత మహిళలు కుటుంబ నియంత్రణ సాధనాలు ఉపయోగించిరి అని పేర్కొనెను.

✧ భారతదేశంతో పోలిస్తే శ్రీలంకలో కూడా కుటుంబ నియంత్రణ సాధనాలు ఉపయోగించే వారి శాతం ఎక్కువగా ఉంది. మనదేశంలో కేరళ తమిళనాడు, గోవాలు మినహాయించి మిగిలిన ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ సాధనాలపై అంత జాగృతి లేదు. కాబట్టి కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలు కొరకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

✧ సమాచారాన్ని, ప్రోత్సాహకాలను అందించడం, కుటుంబ నియంత్రణ కేంద్రాలు స్థాపించడం.

✧ కుటుంబ నియంత్రణపై పరిశోధన మొదలగు చర్యలు చేపట్టాలి.

## ❖ జనాభా విధానము (Population Policy) :

✧ కుటుంబ నియంత్రణా కార్యక్రమంను అధికారికంగా అమలు చేసిన తొలిదేశం - **భారతదేశం (1952)**

☛ **గమనిక :** కుటుంబ నియంత్రణా కార్యక్రమం యొక్క థీమ్ : **"అవకాశం బట్టి పిల్లలు అనికాక అవసరం బట్టి పిల్లలు"**

✧ మొదటి ప్రణాళికలో కుటుంబ నియంత్రణకు **65 లక్షలు** కేటాయించారు.

✧ 1950వ దశకంలో కుటుంబ నియంత్రణా కార్యక్రమాన్ని దేశంలో కొన్ని ప్రధాన ప్రాంతాలకు పరిమితం చేసెను. అందుకే దీన్ని **"Clinical Approach"** అందురు.

✧ 1960వ దశకం (3వ ప్రణాళిక)లో మరికొన్ని ప్రాంతాలకు విస్తరించి **"Extension Approach"** గా అమలుపరిచెను.

✧ ప్రజలు తమకు నచ్చిన కుటుంబ నియంత్రణ విధానాన్ని ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తూ వాణిజ్య వస్తువులు విక్రయించే దుకాణాల ద్వారా గర్భనిరోధక సాధనాలను పంపిణీ చేశారు.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD Ph: 89850 95599

✧ దీనినే **"Cafe-Teria Approach"** అంటారు.
✧ 1966లో పూర్తిస్థాయి కుటుంబ నియంత్రణాశాఖ ఏర్పాటు చేశారు.
✧ 1971లో గర్భస్రావాలను చట్టబద్ధం చేయడం జరిగింది.
✧ 1976 కి ముందు ప్రభుత్వం కుటుంబ నియంత్రణా కార్యక్రమాలు చేపట్టడానికి ప్రజలను స్వచ్ఛందంగా ప్రోత్సహించేది. 1976లో దీనిని విడిచిపెట్టెను.
✧ విద్యను విస్తరించుట ద్వారా జనాభాను నియంత్రించాలని ఆశించినప్పటికీ సంతృప్తికర ఫలితాలు లేకపోవడంతో నాటి ప్రధాని ఇందిర సాహసోపేతమైన విధానం ప్రకటించారు. ఇదే మొదటి **"జాతీయ జనాభా విధానం - 1976".**
  ✱ దీనిలో 15 నుండి 18కి బాలికల వివాహ వయస్సును 18 నుండి 21కి బాలుర వివాహవయస్సును పెంచెను.
  ✱ నియోజక వర్గాల పరిధిని **1971- CENSUS** ప్రాతిపదికనే 2001 వరకు కొనసాగునని **42వ రాజ్యాంగ సవరణ** చేయడం జరిగింది.
✧ జనతా ప్రభుత్వ కాలంలో కుటుంబనియంత్రణశాఖను **"కుటుంబ సంక్షేమ శాఖ"** గా పేరు మార్చేను.
✧ 1991 - కరుణాకరన్ అధ్యక్షతన జనాభాపై కమిటీ ఏర్పాటు. 1993లో నివేదిక సమర్పించింది. ఈ కమిటీ ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారిని కేంద్ర రాష్ట్ర చట్టసభలకు పోటీచేసే అవకాశం ఇవ్వరాదని సూచించేను. ఈ నియమం ప్రస్తుతం స్థానికసంస్థలకు అమల్లో ఉంది.
✧ 8వ ప్రణాళికలో తొలిసారిగా జనాభా పెరుగుదల రేటును తగ్గించుట ఒక ప్రధాన లక్ష్యంగా నిర్దేశించారు. దీనిలో భాగంగా **వికేంద్రీకృత కుటుంబ నియంత్రణా కార్యక్రమం** అమలు చేశారు.
✧ ఎం.ఎస్.స్వామినాథన్ కమిటీ సిఫారసులపై (2వ సారి) **"జాతీయ జనాభా విధానం-2000"** ప్రకటించారు. దీనిలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించారు.
  ఎ) ప్రజల అవసరాలకు అనుగుణంగా కుటుంబ నియంత్రణా సాధనాలందించుట, ఆరోగ్య అవస్థాపనా సౌకర్యాల కల్పన స్వల్పకాలిక లక్ష్యం.
  బి) సంతానోత్పత్తి రేటు తగ్గించడం మధ్యకాలిక లక్ష్యం.
  సి) 2045 నాటికి జనాభాను స్థిరీకరించడం దీర్ఘకాలిక లక్ష్యం.
  **దీనిలో భాగంగా**
  1) MMRని ప్రతి లక్ష జననాలకు 100 కంటే తక్కువ ఉండాలని,
  2) IMRని ప్రతి వెయ్యికి 30 కంటే తక్కువ ఉండాలని,
  3) బాలికలలో 20 సం॥ పైన వివాహాన్ని ప్రోత్సహించాలని సూచించెను.
  4) వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టాలి.
✧ నియోజకవర్గాల పునర్విభజన మరో 25 సం॥లు (2026 వరకు) 1971- CENSUS ప్రాతిపదికనే జరుగును.
✧ మే 11, 2000 న భారత జనాభా **100 కోట్లు** చేరింది. (1 బిలియన్ బేబీ : ఆస్థా) దీంతో ప్రధాని అధ్యక్షతన 2000లో జాతీయ జనాభా కమీషన్ ఏర్పాటు చేశారు.
✧ దీని ప్రధానోద్దేశ్యం BIMARU రాష్ట్రాల్లో జనాభా వృద్ధిని తగ్గించడం. **'BIMARU'** పదాన్ని **ఆశిష్ ఘోష్** ఉపయోగించారు.
✧ జనాభా స్థిరీకరణకు రూ. 100 కోట్లతో జనాభా స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశారు. 2003లో దీన్ని **'జనసంఖ్య స్థితకోష్'** గా పేరు మార్చడం జరిగింది.
✧ **10వ ప్రణాళికలో జనాభాకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు:**
  ✱ జనాభా పెరుగుదల రేటు 21.5 నుండి 16.2 కి తగ్గించడం (2011 నాటికి)
  ✱ IMR ను 10వ ప్రణాళిక అంతానికి 45 కి, 11వ ప్రణాళిక అంతానికి 28 కి తీసుకురావాలి.
  ✱ MMR ను 10వ ప్రణాళిక చివరినాటికి **'2'** కు (ప్రతీ 1000 సజీవ జననాలకు), 11వ ప్రణాళిక చివరినాటికి **'1'** కు తగ్గించడం.
  ✱ సురక్షిత ప్రసవాల శాతాన్ని **42 నుండి 80 శాతానికి** పెంచడం.
  ✱ జననరేటు 10వ ప్రణాళిక అంతానికి 21 కి తగ్గించడం.
✧ **11వ ప్రణాళిక లక్ష్యాలు :**
  ✱ MMR ని 1కి, IMR ని 28 కి, TFR ని 2.1 కి తగ్గించాలి.
  ✱ 0-3 సం॥ల పిల్లలలో పౌష్టికాహారలోపాన్ని ప్రస్తుత స్థాయినుండి సగానికి తగ్గించాలి.
  ✱ రక్తహీనతను బాలికలు, మహిళలలో 50% తగ్గించాలి.
  ✱ 0-6 సం॥ల వయస్సు గల జనాభాలో 2012 నాటికి Sex Ratio ని 935కి 2017 నాటికి 950 కి పెంచాలి.

☛ **గమనిక :** 1) అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం (ILD) - **సెప్టెంబర్ 8**
2) అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం (ILD) సెప్టెంబర్ 8 న ప్రారంభించిన ఎవరు ? **UNESCO**
3) UNESCO అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సం (ILD) సెప్టెంబర్ 8న ఎప్పుడు ప్రారంభించింది ? **1966**
4) అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం (ILD)-2018 యొక్క థీమ్ - **"అక్షరాస్యత మరియు నైపుణ్యాల అభివృద్ధి"**

RIGHT CHOICE ACADEMY
KHAMMAM, HYDERABAD. Ph : 8985095599

✧ **నూతన జాతీయ ఆరోగ్య విధానము (2017) :** 2025 నాటికి లక్ష్యాలు

- ✵ ఆయుర్దాయం 67.5 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలకు పెంచాలి
- ✵ 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాలను 23కి తగ్గించాలి.
- ✵ TFR 2.1కి తగ్గించాలి, 2019 నాటికి IMR ను 28కి, 2020 నాటికి MMR ను సున్నాకి తగ్గించాలి.
- ✵ 2017 చివరినాటికి బోదకాలు, కాలాఅజర్ వ్యాధిని, 2018 నాటికి కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలి.
- ✵ GDP లో ఆరోగ్య రంగానికి 2.5% కేటాయించాలి.

## ❖ ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఫ్యామిలీస్ :




✧ ప్రపంచవ్యాప్తంగా **2018 మే 15** న ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఫ్యామిలీస్‌ను నిర్వహించారు.

✧ 2019 ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఫ్యామిలీస్ థీమ్ - **""Families and Climate Action: Focus on SDG13".**

## ❖ నేషనల్ ఓటర్స్ డే :

✧ దేశవ్యాప్తంగా **జనవరి 25న నేషనల్ ఓటర్స్ డే** ను ఎలక్షన్ కమిషన్ ఏర్పాటుకు గుర్తుగా నిర్వహిస్తారు.

✧ **1950 జనవరి 25** న **ఎలక్షన్ కమిషన్** ను ఏర్పాటు చేశారు.

✧ **2019 నేషనల్ ఓటర్స్ డే యొక్క థీమ్** - 'No Voter to be Left Behind'

✧ **మొదటి నేషనల్ ఓటర్స్ డేను 2011** లో నిర్వహించారు.

✧ మొదటి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ - **సుకుమార్ సేన్**




## ❖ ప్రపంచ నివాస దినోత్సవం (World Habitat Day) 2018: 1 అక్టోబర్

✧ ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం అక్టోబర్ మొదటి సోమవారం : **వరల్డ్ హబిటట్ డే**

✧ 2018 అక్టోబర్ 1 Theme : **Municipal Solid Waste Management.**




## ❖ 2027 నాటికి ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశంగా భారత్ : ఐక్యరాజ్యసమితి

✧ 2027 నాటికి ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశంగా భారత్ అవతరిస్తుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది.

✧ ఐరాసకి చెందిన ఆర్థిక సామాజిక వ్యవహారాల సంస్థకు అనుబంధంగా ఉండే జనాభా విభాగం **'ప్రపంచ జనాభా అంచనాలు-2019'** నివేదిక ప్రకారం 2027 నాటికి చైనా జనాభాను భారత్ దాటేస్తుంది.

**ఐరాస నివేదికలోని ముఖ్యాంశాలు..**

✧ ప్రస్తుతం భారత్ జనాభా 137 కోట్లయితే, చైనా జనాభా 143 కోట్లుగా ఉంది.

✧ ప్రపంచవ్యాప్తంగా జనాభా 2019-50 మధ్య నాటికి మరో 200 కోట్లు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

✧ ప్రస్తుత ప్రపంచ జనాభా770 కోట్ల నుంచి 2050 నాటికి 970 కోట్లకు చేరుకోవచ్చు.

✧ 2010 నుంచి లెక్కలు తీస్తే 27 దేశాల్లో జనాభా ఒక్క శాతం తగ్గుతూ వస్తోంది. కొన్ని దేశాల్లో రికార్డు స్థాయిలో జనాభా తగ్గిపోవడానికి సంతాన సాఫల్యత తగ్గిపోవడం, ఒక దేశం నుంచి మరో దేశానికి వలసలు పెరిగిపోవడమే కారణం.

✧ 2050 నాటికి చైనాలో జనాభా అత్యధికంగా తగ్గిపోతుంది. ఏకంగా 2.2 శాతం తగ్గుదల ఉంటుంది. అంటే చైనా జనాభా 3.14 కోట్లు తగ్గితే అదే సమయంలో భారత్‌లో జనాభా 27.3 కోట్లు పెరగనుంది.

✧ 2050 నాటికి జనాభా పెరిగే తొమ్మిది దేశాల జాబితాలో భారత్ మొదటి స్థానంలో నిలుస్తుంది.

✧ 2050 నాటికి 65 ఏళ్లకు పైబడిన వారు చాలా ఎక్కువగా ఉంటారు. ప్రస్తుతం ప్రతీ 11 మందిలో ఒకరు 65 ఏళ్లకు పైబడి ఉంటే 2050 నాటికి ప్రతీ ఆరుగురిలో ఒకరు 65 ఏళ్ల వయసు దాటినవారే ఉంటారు.

✧ **2027 నాటికి అత్యధిక జనాభా కలిగిన మొదటి 5 దేశాలు**

| దేశం | జనాభా | దేశం | జనాభా |
|---|---|---|---|
| భారత్ | 150 కోట్లు | చైనా | 110 కోట్లు |
| నైజీరియా | 73.3 కోట్లు | అమెరికా | 43.4 కోట్లు |
| పాకిస్తాన్ | 40.3 కోట్లు | | |

HIGH CHOICE ACADEMY
KPA MAM, HYDERABAD. Ph : 09850 99 599

# 21 మానవాభివృద్ధి నివేదిక

## ☞ మానవాభివృద్ధి సూచిక (HDI) :

- ఒక దేశ అభివృద్ధిని కొలిచేందుకు తలసరి ఆదాయానికి ప్రత్యామ్నాయంగా మానవాభివృద్ధి సూచి (Human Development Index) ని ఉపయోగిస్తున్నారు. తలసరి ఆదాయం, ఆయుఃప్రమాణం, విద్య ఆధారంగా ఈ సూచీని నిర్ణయిస్తారు.
- 1979 లో PQ.L.I. ప్రకటించిన 11 సంవత్సరాల తరువాత ఐక్యరాజ్య సమితికి చెందిన UNDP వారు 1990 నుంచి HDI ను రూపొందించి, ప్రపంచ దేశాలలో మానవాభివృద్ధిని, స్థాయిలను తెలిపే నివేదికను ప్రతి సంవత్సరం విడుదల చేస్తున్నారు.
- దేశానికి నిజమైన సంపద ఆ దేశంలోని ప్రజలే. ప్రజల స్వేచ్ఛను, ఎంపికలను విస్తృతపరచడమే ఆర్థికాభివృద్ధి ముఖ్య లక్ష్యం. మానవాభివృద్ధిని సంక్షిప్తంగా కొలిచే సాధనమే ఈ సూచిక.
- **"ప్రజల ఎంపికలను విస్తృతం చేయడంతో పాటు ప్రజా శ్రేయస్సును పెంపొందించే క్రమాన్ని"** మానవాభివృద్ధి అని **"మహబూబ్ ఉల్ హక్"** నిర్వచించెను.
- 1990 నుంచి HDR ను UNDP వారు ప్రచురిస్తున్నారు. మొదట HDR లో UNDP వారు HDI ని ప్రచురించిరి. ఇది **Mahbub-Ul-Haq** ఆధ్వర్యంలో రూపొందించబడెను.
- **HDI :**
  - 1990 లో దీనిని రూపొందించెను.
  - HDI రూపకల్పనలో పాకిస్థాన్‌కు చెందిన ఆర్థిక శాస్త్రవేత్త **మహబూబ్-ఉల్-హక్, రిచర్డ్ జాలీ, గుస్తావ్ రానీష్, మేఘనాద్ దేశాయ్,** సంక్షేమ ఆర్థికవేత్త నోబెల్ బహుమతి గ్రహీత **అమర్త్యసేన్‌ల** కృషి ఉంది.
  - అయినప్పటికీ **'HDI రూపశిల్పి'** గా **మహబూబ్-ఉల్-హక్** ని పేర్కొంటారు.

  **i) తలసరి ఆదాయం :** కనీస వస్తువులు, సేవలు కొనుగోలు చేయడానికి తగిన శక్తి కలిగి ఉన్నదో లేదో ఇది తెలుపుతుంది.

  **ii) ఆయుఃప్రమాణం :** జనన సమయంలోనే ఆయుఃప్రమాణం ప్రాతిపదికగా దీర్ఘాయుస్సును లెక్కగడతారు. ఆరోగ్య రంగంలో, పోషకాహార స్థాయిలో, శిశు మరణాల స్థాయిలో ఎటువంటి ప్రగతి సాధించారో తెలుపుతుంది.

  **iii) విద్య :** ఇది విద్యార్థన చేస్తున్న సంవత్సరాలు, వ్యక్తులు, విద్య కొరకు సమకూర్చిన కనీస వసతుల గురించి తెలుపుతుంది. వయోజన విద్య ప్రాథమిక, మాధ్యమిక విద్యాస్థాయి, పాఠశాలలో విద్యార్థుల పేరు నమోదు ప్రాతిపదికగా విజ్ఞాన స్థాయిని అంచనా వేస్తుంది.
- **హెచ్.డి.ఐ.ని లెక్కింపు విధానం :** హెచ్.డి.ఐ.ని లెక్కించడానికి ముందు ఆయుఃప్రమాణ సూచీ, విద్యాస్థాయి సూచీ (అక్షరాస్యతా సూచీ, పాఠశాలల్లో పిల్లల నమోదు సూచీ), ఆదాయం సూచీ వంటి మూడు కీలక అంశాలకు సంబంధించిన సూచీలు తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మూడు రంగాలలో సాధించిన ప్రగతిని ఈ కింది సూత్రం ప్రాతిపదికగా లెక్కిస్తారు.

$$\text{పరిమాణ సూచిక} = \frac{\text{వాస్తవిక విలువ} - \text{కనిష్ట విలువ}}{\text{గరిష్ట విలువ} - \text{కనిష్ట విలువ}}$$

## మానవాభివృద్ధి నివేదిక-2018

- జీవన ప్రమాణ సూచీని వాస్తవ తలసరి ఆదాయం ద్వారా గణిస్తారు. అమెరికన్ డాలర్లలో కొనుగోలు శక్తితో సమానత, పర్చేజింగ్ పవర్ పారిటీ (పీపీపీ) ఆధారంగా లెక్కిస్తారు. పీపీపీ కనిష్ఠ విలువ 100 డాలర్లు, గరిష్ఠ విలువ 40,000 డాలర్లు.
- ప్రతి ఏడాది ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా ఉన్న యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్-UNDP (ఐక్యరాజ్యసమితి అభివృద్ధి పథకం) హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్-HDI (మానవాభివృద్ధి సూచిక)ను ప్రచురిస్తుంది. గత ఏడాది ప్రచురించిన 160 పేజీల నివేదికలో ఆరు అధ్యాయాలున్నాయి. యువతకు అవకాశాలు కల్పించాలి అనే ఇతివృత్తంతో 2017, సెప్టెంబర్ 14న UNDP అడ్మినిస్ట్రేటర్ అచిమ్ స్టీనర్ విడుదల చేసిన నివేదికలో భారత్ 130వ స్థానంలో నిలిచింది. 2016తో పోల్చితే ఒక్క స్థానమే మెరుగుపడినప్పటికీ ఆసియాలో అభివృద్ధికి మారుపేరుగా భారత్ నిలిచింది. అత్యుత్తమ అభివృద్ధితో నార్వే ప్రథమ స్థానంలో ఉండగా నైగర్ చివరలో 189వ స్థానంలో ఉంది. మొత్తం 193 ఐక్యరాజ్యసమితి సభ్య దేశాల్లో 189 దేశాలను పరిగణనలోకి తీసుకుని స్పష్టమైన అంచనాలతో ఈ నివేదికను రూపొందించారు.
- స్థూల జాతీయ తలసరి ఆదాయం ఆధారంగా జీవన ప్రమాణాన్ని, ఆయుర్దాయం ఆధారంగా ఆరోగ్యాన్ని, పాఠశాల విద్య ఆధారంగా విద్యను అంచనావేసి ఐక్యరాజ్య సమితి HDI నివేదికను రూపొందిస్తుంది. ఈ మూడు అంశాల ఆధారంగా ఆయా దేశాలు సాధించిన ప్రగతిని పరిగణనలోకి తీసుకుని వాటికి 0 నుంచి 1 వరకు పాయింట్లు ఇస్తారు. మానవాభివృద్ధి సూచిక ధ్యేయం ప్రతి మనిషి లెక్కలోకి రావాలి. పేద-ధనిక తేడా లేకుండా ప్రతి ప్రాణి సమానం. ప్రస్తుత కాలంలో స్థూల జాతీయోత్పత్తికి ప్రత్యామ్నాయంగా మానవాభివృద్ధి సూచికను ఆధారం చేసుకుని ఒక దేశ ఆర్థికాభివృద్ధిని అంచనా వేస్తున్నారు. విద్య, ఆరోగ్యం, సగటు జీవితకాలం,

RIGHT CHOICE ACADEMY
NYAPAMAM, HYDERABAD. PH: 89850 95599

శిశు మరణాలు, పేదరికం వంటి జీవన ప్రమాణాలు మానవాభివృద్ధి సూచిక రూపకల్పనకు ప్రాతిపదికలు. ఒక దేశం మానవాభివృద్ధిలో సాధించిన సగటు పురోభివృద్ధిని మానవాభివృద్ధి సూచిక తెలియజేస్తుంది.

- ✤ మహబూబ్ ఉల్‌హక్ (పాకిస్థాన్) రూపొందించిన హెచ్‌డీఐ ఆధారంగా యూఎన్‌డీపీలో ఈ మానవాభివృద్ధి సూచికను ప్రవేశపెట్టారు.
- ✤ ప్రజల ఎంపికలను విస్తృతం చేయడంతోపాటు, ప్రజా శ్రేయస్సును పెంపొందించే క్రమాన్ని మానవాభివృద్ధిగా మహబూబ్ ఉల్‌హక్ పేర్కొన్నారు. మానవాభివృద్ధి సూచిక రూపకల్పనలో అర్థశాస్త్రంలో నోబెల్ ప్రైజ్ (1998) అందుకున్న అమర్త్యసేన్ భావాలు కనిపిస్తాయి.
- ✤ మానవాభివృద్ధి సూచిక మూడు రకాలైన మానవాభివృద్ధి సంబంధ ప్రాథమిక సగటు అంశాలను లెక్కిస్తుంది.
- ✤ దీర్ఘకాలిక ఆరోగ్యవంతమైన ఆయుర్దాయాన్ని అంచనా వేస్తుంది.
- ✤ పరిజ్ఞానం, వయోజన విద్య ద్వారా 2/3 వంతు భారత్వం ఇచ్చి అంచనా వేసి 1/3 వంతు భారత్వం స్థూల విద్యార్థుల నిష్పత్తి ద్వారా లెక్కిస్తారు.
- ✤ ఉన్నత జీవన ప్రమాణాన్ని అమెరికా డాలర్లతో స్థూల దేశీయ తలసరి ఉత్పత్తి ద్వారా అంచనా వేస్తారు. దీన్ని పర్చేజింగ్ పవర్ పారిటీ (పీపీపీ) ఆధారంగా గణిస్తారు. పీపీపీనే అమెరికన్ డాలర్లలో కొనుగోలు శక్తి సమానత అంటారు.
- ✤ మానవాభివృద్ధి సూచికను లెక్కించే ముందు మూడు అంశాల్లో ప్రతిదానికి ఒక దిశను నిర్ణయించి ప్రతి సూచికకు కనిష్ఠ గరిష్ఠ విలువలు లెక్కిస్తారు.
- ✤ ప్రతి అంశం ప్రదర్శనను 0 నుంచి 100 మధ్య విలువలు ఇచ్చి లెక్కగడుతారు.

| అంశాలు | గరిష్ఠవిలువ | కనిష్ఠవిలువ |
|---|---|---|
| ఆయుర్దాయం | 100 ఏండ్లు | 25 ఏండ్లు |
| వయోజన అక్షరాస్యత రేటు | 100 | 0 |
| స్థూల నమోదు నిష్పత్తి | 100 | 0 |
| స్థూల దేశీయ తలసరి ఉత్పత్తి | 100 | 0 |

- ✤ **మానవాభవృద్ధి సూచీ (HDI) :** ఆయుర్దాయం సూచీ పుట్టినప్పటి నుంచి గణిస్తారు. దీనిలో తీసుకునే విలువలు కనిష్ఠం 25, గరిష్ఠం 100.

**అక్షరాస్యత సూచీ (ఎడ్యుకేషనల్ అటెయిన్‌మెంట్ ఇండెక్స్-EAI)**

1. వయోజన అక్షరాస్యతకు 2/3 వంతు విలువ ఇస్తారు.
2. ఉమ్మడి నమోదు నిష్పత్తి 1/3 వంతు విలువ ఇస్తారు.
3. పై రెండింటికి కూడా కనిష్ఠ విలువ 0 శాతం, గరిష్ఠ విలువ 100 శాతంగా తీసుకుంటారు.

**జీవన ప్రమాణ సూచీ (స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-SLI)**

- ✤ జీవన ప్రమాణ సూచీని వాస్తవ తలసరి ఆదాయం ద్వారా గణిస్తారు. అమెరికన్ డాలర్లలో కొనుగోలు శక్తితో సమానత, పర్చేజింగ్ పవర్ పారిటీ (పీపీపీ) ఆధారంగా లెక్కిస్తారు. పీపీపీ కనిష్ఠ విలువ 100 డాలర్లు, గరిష్ఠ విలువ 40,000 డాలర్లు.
- ✤ హెచ్‌డీఐ-0 విలువ అతి తక్కువ స్థితిని సూచిస్తుంది.
- ✤ హెచ్‌డీఐ-1 విలువ ఎక్కువ స్థితిని సూచిస్తుంది.
- ✤ హెచ్‌డీఐ-2010 రిపోర్టులో కొత్తగా మూడు సూచీలు ప్రవేశపెట్టారు.
  1) అసమానతలు మిళితమైన మానవాభివృద్ధి సూచీ (ది ఇనీక్వాలిటీ అడ్జెస్టెడ్)
  2) లింగ సంబంధిత అసమానత సూచీ (ది జెండర్ ఇనీక్వాలిటీ ఇండెక్స్)
  3) బహుముఖ పేదరిక సూచీ.
- ✤ 2014లో మానవాభివృద్ధి నివేదిక తొలిసారిగా స్త్రీ, పురుష అభివృద్ధి సూచీ (జెండర్ డెవలప్‌మెంట్ ఇండెక్స్)ని రూపొందించినది. ప్రపంచవ్యాప్తంగా స్త్రీ, పురుషుల మధ్య తారతమ్యతను లెక్కించింది.
- ✤ మన దేశంలో మానవాభివృద్ధి సూచీని నీతి ఆయోగ్ (గతంలో ప్రణాళిక సంఘం) రూపొందిస్తుంది. నీతి ఆయోగ్ హెచ్‌డీఐ తీసుకునే అంశాలను పరిగణలోకి తీసుకుని నివేదిక రూపొందిస్తుంది.
- ✤ దేశంలో తొలిసారి మానవాభివృద్ధి సూచీని రూపొందించిన రాష్ట్రం **మధ్యప్రదేశ్.**

| వివిధ ఏడాదుల్లో | మానవాభివృద్ధి సూచీ |
|---|---|
| 1981 | 0.320 |
| 1991 | 0.381 |
| 2001 | 0.472 |
| 2017 | 0.640 |

RIGHT CHOICE ACADEMY
KHAMMAM. HYDERABAD. PH: 89850 95599

- ప్రపంచవ్యాప్తంగా మానవాభివృద్ధి మూడు రెట్లు అయ్యింది. 1990లో 500 కోట్లు ఉన్న జనాభా 2017 నాటికి 750 కోట్లకు పెరిగింది. తక్కువ అభివృద్ధి చెందుతున్న వారు 300 కోట్ల నుంచి 92.6 కోట్లకు తగ్గారు. అంటే 1990లో 60% ఉన్నవారు ప్రస్తుతం 12 శాతానికి తగ్గారు. ఎక్కువ, అతి ఎక్కువ అభివృద్ధి చెందినవారు 120 కోట్ల నుంచి మూడు రెట్లు పెరిగి 380 కోట్లకు చేరారు.
- ఆయుర్దాయం, తలసరి ఆదాయం
- ఎక్కువ మంది చదువుకోవడంవల్ల ప్రపంచవ్యాప్తంగా హెచ్‌డీఐ విలువ 22 శాతం పెరిగింది. తలసరి ఆదాయం 27 ఏండ్లలో ఏకంగా 266 శాతం పెరిగింది.
- హెచ్‌డీఐ విలువ తక్కువగా ఉన్న దేశాల్లో 60 ఏండ్లు జీవిస్తారని అంచనావేయగా, అధిక హెచ్‌డీఐ ఉన్న దేశాల్లో 80 ఏండ్లు జీవిస్తారని అంచనావేశారు.

## మానవాభివృద్ధి సూచీలో భారత్ :

- దక్షిణాసియాలో అన్ని దేశాల సగటు హెచ్‌డీఐ 0.638 అయితే, భారత్‌ది మాత్రం 0.640 గా ఉంది.
- 1990లో భారతీయ హెచ్‌డీఐ విలువ 0.427 ఉండగా 2017 నాటికి అది 0.640కు పెరిగింది.
- 1990లో భారతీయుల ఆయుఃప్రమాణం 57.9 ఏండ్లు ఉంటే, 2017 నాటికి ఏకంగా 11 ఏండ్లు పెరిగి 70 ఏండ్లకు చేరువైంది. ప్రస్తుతం మన భారతీయుల ఆయుఃప్రమాణం 68.8 ఏండ్లు, పురుషుల ఆయుఃప్రమాణం 67.3 ఏండ్లు, స్త్రీల ఆయుఃప్రమాణం 70.4 ఏండ్లు.
- 1990లో తలసరి ఆదాయం రూ. 1,29,957 కాగా, 2017 నాటికి రూ.4,58,083కు చేరుకుంది. పురుషుల తలసరి ఆదాయం రూ.7,01,509 ఉండగా స్త్రీల తలసరి ఆదాయం రూ.1,96,269.
- దేశంలో మాతృమరణాల నిష్పత్తి ప్రతి లక్ష మందికి 1.74.
- శిశు జననాల రేటు : 23.1%. ✤ పార్లమెంటులో మహిళల శాతం : 11.6%
- సగటున పాఠశాల విద్య మూడేండ్ల నుంచి రెట్టింపై 6.4 ఏండ్లకు చేరుకుంది. పాఠశాల విద్య వయస్సులవారీగా బాలికలకు 12.9, బాలురకు 11.9
- అన్ని విషయాల్లో ముందంజలో ఉన్న భారత్ లింగసమానత్వం విషయంలో చాలా వెనుకబడి ఉన్నది. ఈ విషయంలో అంతర్జాతీయ సగటు కంటే భారత సగటు 26.8% తక్కువగా ఉన్నది.
- లింగ సమానత్వ సూచీలో భారత్ 160 దేశాల్లో 127వ స్థానంలో ఉన్నది.
- మాధ్యమిక విద్య చదివిన వారిలో పురుషులు 64% ఉండగా, స్త్రీలు 39% మాత్రమే ఉన్నారు.
- శ్రామికశక్తిలో పురుషుల వాటా 78.8% ఉండగా, మహిళల వాటా 27.2% మాత్రమే ఉంది.

## సార్క్ దేశాలు - HDI 2017

- తాజా మానవాభివృద్ధి నివేదికలో SAARC (సార్క్ దేశాలు HDI ర్యాంకుల్లో శ్రీలంక 71వ ర్యాంకుతో అధిక మానవాభివృద్ధి దేశాలలో కొనసాగగా మాల్దీవులు (101వ ర్యాంకు), భారతదేశం (130వ ర్యాంకు) భూటాన్ (134వ ర్యాంకు), బంగ్లాదేశ్ SAARC (186వ ర్యాంకు), పాకిస్తాన్ (150వ ర్యాంకు)లు మధ్యస్థ మానవాభివృద్ధి దేశాల గ్రూపులో కొనసాగుతున్నాయి. అలాగే ఆఫ్ఘనిస్తాన్ 168వ ర్యాంకుతో అల్ప మానవాభివృద్ధి దేశాలు గ్రూపులో కొనసాగుతుంది.
- తాజా HDI లో– మాల్దీవులు, భారతదేశం, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్లు తమ ర్యాంకుల్ని గత సంవత్సరంతో పోలిస్తే మెరుగుపరుచుకోగా శ్రీలంక, భూటాన్, నేపాల్, పాకిస్తాన్‌లు తమ ర్యాంకుల్ని దిగజార్చుకోవడం జరిగింది.

| దేశం | HDI 2017 ర్యాంకు | HDI 2017 విలువ | HDI 2016 ర్యాంకు |
|---|---|---|---|
| రష్యా | 76 | 0.770 | 73 |
| మాల్దీవులు | 101 | 0.717 | 105 |
| ఇండియా | 130 | 0.640 | 131 |
| భూటాన్ | 134 | 0.612 | 132 |
| బంగ్లాదేశ్ | 136 | 0. 608 | 139 |
| నేపాల్ | 149 | 0.574 | 144 |
| పాకిస్థాన్ | 150 | 0. 562 | 147 |
| ఆఫ్ఘనిస్తాన్ | 168 | 0.498 | 169 |

- తాజా మానవాభివృద్ధి నివేదిక 2017లో దక్షిణాసియా సగటు HDI విలువ 0.638గా ఉంది. ఇది భారతదేశం HDI విలువ 0.640 కంటే తక్కువగా ఉంది.
- 2017 మానవాభివృద్ధి సూచీ ప్రకారం 2017లో భారతదేశం యొక్క పొరుగుదేశాలు మరియు భారతదేశంతో కూటములుగా ఉన్న దేశాలలో వివిధ సూచీకలు, అసమానతల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

RIGHT CHOICE ACADEMY KHAMMAM, HYDERABAD. PH : 89850 95599

రాష్ట్రంలో అత్యున్నత ఫ్యాకల్టీలచే

రూపొందించబడిన

# "రైట్‌ఛాయిస్ స్టడీమెటీరియల్"

కావల్సినవారు సంప్రదించగలరు.

# RIGHT CHOICE ACADEMY

Khammam, Hyderabad.

Ph : 89850 95599